4. C

Telugu Classics – Popular Edition Series.

# పారిజాతాపహరణము

(నంది తిమ్మనార్య కృతము)

శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్య

రచియించిన

పరిమళోల్లాసమను వ్యాఖ్యానముతో గూడినది




ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్-500 004

CT

A KABB ಕು 133 B 1143

Telugu Classics – Popular Edition Series.

# పారిజాతాపహరణము

(నంది తిమ్మనార్య కృతము)

శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్య

రచియించిన

పరిమళోల్లాసమను వ్యాఖ్యానముతో గూడినది




ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్-500 004.


ప్ర థమ ముద్రణ
పింగళ 1978
ప్రతులు 1000

వెల : రూ. 15.00

Paper used for the printing of this book was made available by the Government of India at concessional rate.

ము ద్ర ణ :
తరణి ప్రెస్,
సికింద్రాబాదు-500 003.

C



శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్య

D

# తొలిపలుకు

ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ తెలుగుభాషలోని ప్రాచీన సాహిత్యము అందరికి అందుబాటులో నుండునట్లుగా ముద్రించి ప్రకటింప వలెనని నిశ్చయించినది. తెలుగుభాషలోని పూర్వగ్రంథసముదాయము ఈనాడు పాఠకులకు సక్రమముగా సరసమైన ధరకు లభ్యమగుటలేదు. ఈ లోటును దీర్చి ప్రాచీన గ్రంథసంచయమును విడివిడిగా ప్రకటించుటకు సాహిత్యఅకాడమీ తీర్మానించినది.

కే. శే. నాగపూడి కుప్పుస్వామయ్యగారు నంది తిమ్మన రచించిన పారిజాతాపహరణమునకు పరిమళోల్లాసమను చక్కని వ్యాఖ్య వ్రాసియున్నారు. అదినిజముగా పారిజాతమునకు పరిమళము వంటిదే. 1929లో మొదట అచ్చయిన ఈప్రసిద్ధ వ్యాఖ్యానము నేడందరికిని అందుబాటులో లేదు.

కుప్పుస్వామయ్యగారి మనుమలు శ్రీఎన్. రామనాథఆయ్యర్ వారి తాతగారి గ్రంథమును అకాడమీపక్షాన ముద్రించి ప్రకటించుటకు అంగీకరించినారు. శ్రీఅయ్యర్ గారికి అకాడమీ పక్షాన ధన్యవాదములు.

హైదరాబాద్ — దేవులపల్లి రామానుజరావు

26_1_78 — కార్యదర్శి.

శ్రీ ర స్తు

శ్రీగణాధిపతయే నమః

శ్రీశారదాంబాయై నమః

# పారిజాతాపహరణ
# మహాకావ్య వ్యాఖ్యానమగు
## పరిమళోల్లాసమునకుఁ
## బీఠిక

శ్రీ కాంతామణికిన్ నురద్రుసుమముం
బ్రేమంబుతో నియ్య న
స్తోకామర్షముఁ జెంది మానసమునన్
శోకించుసత్యాసతిన్
నాకానీతముఁ బారిజాతనగముం
దా నిచ్చ యూరార్చనా
శ్రీకృష్ణున్ మునివంద్యుఁ బుణ్యచరితున్
సేవింతు నశ్రాంతమున్.

క. ప్రతిపదవిన్యాసచమ
త్కృతియుతమై సరసవచనమృదుసంశ్లేషాం
చితమై భావోదయరం
జితమై యీకావ్యరమణి చెలువారుఁ గడున్. 2

తే. సరసకవిమానసాహ్లాదకరమ్మదూ క్తి
భరణమై నీరసగ్రంథపఠనమ్మదిత
మోదసహృదయహృదయసంభూతతాప
హారణ మై పారిజాతాపహరణ మమరు. 3

క. వలికపురపుఁ బలుకులు పలు
కులఁ దేనియ లొలుకఁ జెలువుకులుకులు దొలఁకం
బలుకువెలఁది కఱపిన చిలు
కలపలుకులు నందితిమ్మకవివరు పలుకుల్. 4

సీ. కొమరారు పారిజాతమహీరుహావతంస
కుసుమాళి పలపులఁ గొల్లవెట్టి
పలుకుఁదొయ్యలిముద్దు లొలుకు విపంచికా
కలరవంబులతోడఁ జెలిమిచేసి
శారదాచరణాంబుజ స్ఫురన్మంజీర
మృదురవంబులతోడ మేలమాడి
యసురాలయంబున నరుదారు నమృతంబు
తియ్యదనంబుతో వియ్య మంది

తే. సొరఁతములు గుఱాళింప సరససుభగ
కోమలతయు శ్రావ్యతయును గొమరు మిగుల
మధురరసములు చిప్పిల మంజుసరణి
నందితిమ్మనపల్కు లానంద మొసఁగు. 5

సీ. సురలలో హరిరూప హారునిచందంబున
నగములలో మేరునగముమాడ్కి
గ్రహములలోన సారసమిత్రుకైవడిఁ
దారలలో సుధాధాముపగిది
నదులలో జాహ్నవీనదియొప్పిదంబునఁ
గవులలో వాల్మీకికవివడువున
రసముల శృంగారరసము విధంబున
వర్ణంబులను శుక్లవర్ణముగతి.

తే. నిలను నవతారములలోనఁ గృష్ణులీలఁ
దరులలోఁ బారిజాతంబు కరణి భక్త
గణములో నారదునిపోల్కిఁ గావ్యసమితి
నాంధ్రమునఁ బారిజాతాపహరణ మలరు. 6

సీ. ఏ మహీనాథుండు భూమీశమణిమౌళి
నీరాజితాంఘ్రివంశేరుహుండు
ఏ పండితవతంసుఁ డిలలోని పండిత
వ్రాతంబునకుఁ బారిజాతానగము
ఏకవీశ్వరుఁ డిద్ధపాకోద్యదామ కథ
మాల్యదా కావ్యనిర్మాణ చణుఁడు
ఏ వంద్యచరితుండు శ్రీవేంకటేశ్వర
పాదారవిందైకభజనరతుఁడు.

తే. ఏరసికలోకవర్యుఁడు పారిజాత
హరణముఖ సత్కృతిస్వామియై విశాల
శాశ్వతయశఁబుచేఁ గ్రాలు జగతినట్టి
కృష్ణరాయని గీర్తింతు నెసఁగు పేర్మి. 7

క. వాసిగ నీ కావ్యమునకు
వ్రాసితి నా నేర్పుకొలఁది వ్యాఖ్యానంబున్
భాసిలు నిలం బరిమళో
ల్లాసం బనుపేర రసికులకు ముద మొదవన్. 8

క. తెలిసిన వానిని వ్రాసితిఁ
దెలిసినవని తలఁచి వ్రాసితిం దెలియక నా
తెలియమిఁ బొలసిన నలుసులఁ
దెలిపెదరని తెలఁతు లెస్స తెలిసినవారిన్. 9

ఆంధ్రకవితాపారంగతు లగు నన్నయ తిక్కన యెఱ్ఱాప్రెగ్గడ భాస్కరుఁడు బమ్మెరపోతన మున్నగు కవినాథులు తొలుత నీభాషయందు జనులకు నుత్తమధర్మం బులు బోధించు పురాణాదులు లేమించేసి భారతరామాయణభాగవతములను సంస్కృత భాషయందుండి యాంధ్రీకరించి లోకోత్తర కీర్తినిలయులై యాంధ్రలోకంబునకుఁ బరమోపకారంబు చేసి యున్నారు. వారిలో నన్నయ, తిక్కన యెఱ్ఱాప్రెగ్గడ యను మువ్వురుదేవతలలో హరి హర హిరణ్యగర్భు లనియెడు మూర్తిత్రయముంబోలెఁ గవి త్రయం బనం బరఁగుచు నద్దేవతలు సకలప్రపంచంబున కాధారులై వెలయుకరణి నాంధ్రభాషా ప్రపంచంబునకు జీవాధారులై వెలయుచున్నవారు. తద్రచితము లగు భారత హరివంశగ్రంథములే యాంధ్రభాష కూఁతగొమ్మలై యలరారెడు.

అమ్మహాగ్రంథములు పురాణేతిహాసము లైనను దత్కర్తలు సంస్కృతమునందు వాల్మీకివ్యాసులచందంబున నందందు సందర్భములు పొసఁగినచోటులఁ గేవలానంద సం ధాయకంబులగు వర్ణనాదులను మనోహరంబుగాఁ జేసియేయున్నారు. పిదపఁ గొండొక కాలమునకుఁ గ్రమంబున మహీపాలురకుఁ గావ్యశైలియందభిరుచి యొదవఁదద్రంజనార్థ ము వారికాలంబున నుండిన యాంధ్రకవినాథులగు శ్రీనాథాదు లెఱ్ఱాప్రెగ్గడవిరచిత మగు లక్ష్మీనృసింహపురాణమునుమాడ్కిని భీమేశ్వరపురాణము కాశీఖండము లోనగు పురాణక థలను గావ్యరీతిని రచియించుటయ కాక శృంగారనైషధము భోజరాజీయము మొదలగు కేవలకావ్యములను వ్రాసిరి.

పదంపడి సంస్కృతాంధ్రములందు విశేషపాండిత్యంబు గలిగి మహీశ్వరుఁ డయ్యుఁ గవీశ్వరుఁడై సుకవిజాతంబునకుఁ బారిజాతమహీజాతంబై యాంధ్రభోజుండినఁ గీర్తి గాంచిన కృష్ణదేవరాయ మహారాజుకాలంబునఁ గేవలకావ్యశైలిని గ్రంథములు రచియించుట యన్నరనాథునకుఁ బ్రీతికరంబను తలంపునఁ గవీశ్వరులు ప్రబంధములను రచియింపఁ దొడంగిరి. అట్టికావ్యము లల్లసాని పెద్దనార్యకృతమగు మనుచరిత్రము నంది తిమ్మనార్య విరచితంబగు పారిజాతాపహరణము మున్నగునవి. కృష్ణరాయఁడు మహాకవి యగుటచేఁ దానును నాముక్తమాల్యదయను మహాకావ్యమును రచియించెను.*

---

*ఆముక్తమాల్యద కృష్ణరాయవిరచితము కానోప దనియు దాని నల్లసాని పెద్ద నార్యుఁడో యొండొక మహాకవియో వ్రాసియుండ నోవు ననియుఁ బండితులలో నొక వాదము బహుకాలమునుండి నెగడుచున్నది. కాని యక్కావ్యమునఁగృష్ణరాయ కృత మనియే చెప్పఁబడియుండుటచేఁ దద్రచితము కాదని వాదించువారలే తమవాదమును

ధూర్జటి కాళహస్తిమాహాత్మ్యమును వ్రాసెను. అనంతర మచిరకాలంబుననే రామరాజుభూషణుఁడు వసుచరిత్రమును బింగళసూరన కళాపూర్ణోదయము ప్రభావతీప్రద్యుమ్నము మొదలగు నుత్తమకావ్యములను రచించి పొగడ్తఁగాంచిరి. వారికిఁ బిమ్మట కవివుంగవులు గతానుగతికులై యిమ్మార్గముననే సంచరించుచుఁ బ్రాయికఁబుగాఁ గేవలప్రబంధములనే వ్రాయుచువచ్చిరి. వానింగూర్చి యిచ్చట ముచ్చటించుట యనవసరము.

ఇప్పగిది నాంధ్రభాషయందుఁ బెక్కులు ప్రబంధము లుప్పతిల్లినను వానిలోఁ బ్రధానము లనియు నుత్తమోత్తమకావ్యము లనియుఁ బండితు లొక్కరీతిని బేర్కొనునవి మనుచరిత్రము, వసుచరిత్రమాముక్తమాల్యద, పారిజాతాపహరణము, శృంగారనైషధమను నీయేనుకావ్యములు. ఇవియేతెనుఁగున బంచమహాకావ్యము లనఁబడు. కొందఱు శృంగార నైషధమునకు మాఱుగాఁ గాశీఖండమును గొందఱు పాండురంగ మాహాత్మ్యమును మఱికొందఱు రాఘవపాండవీయమును నెన్నుదురు. కాని మొదటి నాలుగుమహాకావ్యములను గూర్చి పండితులలో నభిప్రాయభేదము లేదు.

పారిజాతాపహరణమహాకావ్యమును వ్రాసిన నంది తిమ్మన జీవితాదులు నించుక వివరించెద. వివులముగాఁ దెలిసికొనఁగోరువా రాంధ్రకవులచరిత్రమువలన నెఱుంగనగు. కృష్ణదేవరాయలు క్రీస్తుశకము 1509 వ సంవత్సరము మొదలు 1530 వ సంవత్సరము వఱకు రాజ్యముచేసెను గావున నంది తిమ్మకవి యాకాలమున జీవించి యుండె

---

సోపపత్తికంబుగా సిద్ధాంతీకరింపవలసి యుండి. మనుచరిత్రశైలిని దీసిశైలిని బోల్చి పరికింప నీశైలులందుఁ జాలభేదములు గన్పట్టుటచే నిది పెద్దనార్యకృతము కానోపదని నిర్ణయముగాఁ జెప్పవచ్చును. కృష్ణరాయ లాముక్తమాల్యదయం దనేక గ్రంథములు తాను రచించినట్లు చెప్పికొనియున్నాఁడు. అతఁడు కవి గానిచోఁ దా నన్ని గ్రంథములు రచించినటు లసత్యము వచియించునా. 'కవితాశ్రీలోలుఁడు,' 'కర్ణకుండలితరసాఖండ కవికావ్య,' 'విద్యాఖేలనభోజ,' 'భోజక్షమాపతివిద్యాపరిపాకా' యని యల్లసాని పెద్దకవీంద్రుండును, 'గవితాప్రావీణ్యఫణీశ' యని నంది తిమ్మకవీశ్వరుండును గృష్ణదేవరాయ మహీనాథుని వినుతించియున్నారు. కావున నతడు గొప్పకవివరునఁ డనుటకు సందియము లేదు. రచనాతారతమ్యముచే నాముక్తమాల్యద పెద్దనార్యవిరచితము గాదని స్పష్టమగుట చేతను నితరు లెవరును దానిని రచించినట్లు ప్రవాదము లేనికారణంబునను గృష్ణరాయఁడు కవితానిర్మాణవిచక్షణుఁ డని పెద్దనార్యతిమ్మనార్యులు నుడివియుండుటచేతను నాగ్రంథమును దాను రచించినట్లు చెప్పికొని యుండుటచేతను నాముక్తమాల్యదను గృష్ణరాయుఁడే రచియించె ననుట్ల తెల్లము. ఈవిషయమును నిచ్చట విపులముగాఁ జర్చించుట యత్యంతతాండవమ్ము.

ననియు సీ కావ్యమును 1516-1520 సంవత్సరముల నడుమ రచియించి యుండనోపు ననియుఁ జరిత్రకారులు వ్రాసియున్నారు.

ఇతఁ డార్వేలనియోగిబ్రాహ్మణుఁడు. కౌశికగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. సింగామాత్యునకును దిమ్మాంబకును బుత్త్రిఁడు మలయమారుత కవీంద్రునకు మేన ల్లుఁడు. శివభక్తుఁడు. ఈవిషయములను గవియే చెప్పి యున్నాఁడు.

సీ. కౌశికగోత్రవిఖ్యాతుఁ డాపస్తంబసూత్రుఁ డార్వేలపవిత్రకులుఁడు
నందిసింగామాత్యునకును దిమ్మాంబకుఁ దనయుండు సకలవిద్యావివేక
చతురుఁడు మలయమారుతకవీంద్రునకు మేనల్లుండు కృష్ణరాయక్షితీశ
కరుణాసమాలబ్ధఘనచతురంతయానమహాగ్రహారసన్మానయుతుఁడు

తే. తిమ్మయార్యుండు శివపరాధీనమతి యఘోరశిష్యుండు పారిజాత
హరణ మనుకావ్య మొకరించె నంధ్రభాష నాదివాకరతారాసుధాకరముగ.

పారిజాతాపహరణము 5-106.

నందితిమ్మకవికి ముక్కుతిమ్మనయని యొకనామాంతరము సుప్రసిద్ధమై వాడు కలోనున్నది. దానికిఁ గారణ మక్కువివరుఁడు చక్కనివనితామణిముక్కును వర్ణించి

కా. నానానూనవితానవాసనల నానందించుసారంగ మే
లా నన్నొల్లదటంచు గంధఫలి బల్కాఁకం దపంబంది యో
షానాసాకృతిఁ బూని సర్వసుమనస్సారభ్యసంవాసియై
పూనెం బ్రేక్షణమాలికామధుకరీవుంజంబు లిర్వంకలన్.

అనుపద్యమును జెప్పఁగా దానిచమత్కారముంగాంచి రామరాజభూషణుఁడు తన వసు చరిత్రమునందుఁ జేర్చుకొనెననియు దీనిచే ముక్కుతిమ్మనయను పేరుగలిగె ననియు నొక ప్రవాదము గలదు. కాని యది విశ్వాసార్హముగాదు. పైపద్యముశైలివలననే యది నంది తిమ్మనది కాదనియు రామరాజభూషణకృతమే యనియుఁ దెల్లం బయ్యెడు. ముక్కు పొడుగుగా నుండుటచే నీ పేరు గలిగెనని కొంద అందురు. ఇదియే నిజము గానోపునని తోఁచెడు. కారణ మెయ్యదియైనను నిక్కవిచంద్రునకు ముక్కు తిమ్మన యనుప్రసిద్ధనామము గలుగుట నిక్కము. 'ముక్కుతిమ్మనార్యముద్దుపల్కు' అను ప్రాచీన పండితపరంపరాగతవచనమే ధీనికి నిదర్శనము.

ఇటులే యితఁడు పారిజాతాపహరణమును రచియించుట కొకకారణము పెద్దల నాఁటినుండి విననయ్యెడు. కృష్ణదేవరాయ లొకరేయి యంతిపురమున నిజకాంత యగు రుతిమలదేవితో నేకాంతంబున నుండుతఱి నాసతి యతని దెసం గొండొకప్రణయాపరాధము గావింపగా నమ్మహీపతి కుపితుండై లేచి చని యమ్మగువమొగంబుఁ జూడకుండె

ననియు వారినిరువురిం గలువుట క్తె తదీయమిత్రుఁడును గవీశ్వరుండును బెద్దవాఁడునుసగు నందితిమ్మనయిమ్మహాకావ్యమును రచియించి యతనికింవినిపింపఁ బ్రథమాశ్వాసాంత మునఁ గల 'పాటలగంధి...' 'జలజాతాసన...' 'కోపనపదహతి...' 'ననుభవదీ య...' అను నీపద్యంబులను విని కృష్ణరాయలు కోపంబు విడనాడి తనసతిం జేరిసుఖం బుండెననియుఁ జెప్పుదురు.

ఆంధ్రపంచమహాకావ్యములలో మనుచరిత్రము. వసుచరిత్ర, ముక్తమాల్యద, శృంగారనైషధ, మను నీ నాలుగింటికిఁ బండితులు వ్యాఖ్యానములు వ్రాసి ప్రకటించి యున్నారు. రాఘవ పాండవీయము పంచకావ్యములలో నొకటి యని యెన్నఁబడినను దానికిని ప్రాచీన పండిత వ్యాఖ్యానము గలదు. కాని యెల్లవారును నాంధ్రపంచమహా కావ్యములలో నొకటి యని యంగీకరించుచుఁ బఠించుచున్న పారిజాతాపహరణమున కేలొకో యిఁదాఁక నెవ్వరును వ్యాఖ్యానము వ్రాయఁదలంపరైరి. ఇది సుబోధమని తలంచి వ్రాయరైరనినచో సామాన్యముగా నర్థములు పీడని ప్రకరణము లిం దెన్నో యో కలవు. ఎవరును దీనికి వ్యాఖ్యానము వ్రాయమికిఁ గారణము నన్ను ధన్యఁజేయవలయు నను తలంపునఁగాఁబోలు నని తలంచుచున్నాను.

పిన్నటనాఁటనుండి పారిజాతాపహరణ కావ్యమునై నాకు మక్కువ యెక్కువ. ఇమ్మహాకావ్యంబును జదువఁ జదువ దీనిపై నా కభిరుచి నానాఁట మిక్కుట మగుచు నచ్చెను. దీనికిఁ బండితోత్తము లెవ్వరైనను వ్యాఖ్యానము చేయుదురొకో యని పెద్దకాలము తద్దయు నిరీక్షించుచుంటిఁ గాని యొక్కరును జేయరైరి అంతట దీనికి వ్యాఖ్యానము వ్రాయుతలంపు క్రమఁబున నా మనంబునఁ బొటమరించి చిగురించుచుండె ఇట్లు కతిపయకాలంబుసనుడు మదీయ మిత్రులగు పలువుర ప్రేరణంబున నల్పజ్ఞుఁడనగు నే నిప్పనికిఁ గడంగుట తగదని యెదలోఁ దలంపక సాహసంబున నీ వ్యాఖ్యానము వ్రాయఁబూని కొండొక కాలంబునకుఁ బూర్తికావించితి.

ఈ గ్రంథమునకు ముద్రితాదర్శములు నాలుగేను గలవు కాని వానిలో నుత్త మంబులని నామదికిఁదోఁచినవి రెండు. ఒకటి పల్లూరు జమీందారువా రగు శ్రీ మన్నాగ మహీశ్వరునిచే ననేకాంధ్ర గ్రంథములను దొలుదొల్త బహుళవ్యయ ప్రయాసములతో నచ్చువేయించి యాంధ్రలోకంబున కుపకారంబు చేసిన వావిళ్ల రామస్వామి శాస్త్రుల ముద్రాక్షరశాలలో దుర్మతి (1861) సంవత్సరమునం దచ్చు వేయింపఁబడినది. ఇది యనేకాంధ్రగ్రంథపరిశీలనము చేసి శబ్దరత్నాకర మను నకారాది నిఘంటువును రచించి యాంధ్ర జనులకు మహోపకృతి గావించిన బహుజనపురి సీతారామాచార్యులవారు పఠించుచుండిన పుస్తకము. దీనియందు వారు గావించిన సవరణలందందుఁగలవు. మఱి యొకటి మదీయ మిత్రులును బండితోత్తము లని పొగడ్తగాంచినవారును మహో

పాధ్యాయ కలాప్రపూర్ణ బిరుదాంచితులును నగు వేదము వేంకటరాయ శాస్త్రిలవారీ గ్రంథమున ననేకములగు సవరణలు గావించి స్వకీయ ముద్రాక్షరశాలలో ముద్రింపించి నది. ఈ రెండాదర్శములలోను నపపాఠము లనేకములు గానంబడుటచే నింకను ప్రాచీన తాళపత్ర లిఖిత గ్రంథములు సంపాదింపఁ బ్రయత్నించితిం గాని యెక్కడను నొక్కటియుఁ జిక్కదయ్యె.

కావునఁ బై కనిన రెండాదర్శములే నాకాధారము లయ్యెను. ఈ రెంటియందును దప్పులని తోఁచినవానిని నాబుద్ధికి సమంజసమనియుఁ గవిహృదయంబనియు స్ఫురించిన తెఱంగున సాహసించి సవరించితి. ఉన్న పాఠములకుఁ గవిహృదయం బెఱింగి యర్థ వివరణము చేయుట యటులుండఁగా నపపాఠములు కానంబడినపుడు సాధుపాఠ నిర్ణ యంబు సేయుటయందు గోచరించు కష్టం బింతయని చెప్పవలయునే.

అప్పగిది నేను గవిహృదయ నిర్ధారణముచేసి కావించిన సవరణలను గొన్నింటిని బండితాఖండలులును గీర్తిశేషులును నగు వేదము వేంకటరాయశాస్త్రిలకును మఱి కొందరు విద్వాంసులకును జూప వారెల్లరు నాసవరణలను సమీచీనంబులని యామో దించిరి. ఈ సవరణలను (అ) గుఱుతుగల యనుబంధములోఁ దెలిపియున్నాను. ఇంకను బై కనిన యాదర్శములు రెంటను పాఠభేదములు గానంబడినపుడు నామనంబు నకు లెస్సయని తోఁచిన పాఠములను స్వీకరించితి. వీనిని (ఆ) గురుతుగల యనుబంధ ములో సూచించి యున్నాఁడను. వీనిలోను నా చేసిన సవరణలు కొన్ని గలవు. సంస్కృత వ్యాకరణ శాస్త్ర సాధ్యమగు పదములు గొన్నింటికి సూత్రసహితముగా రూపనిష్పత్తులు వివరించి వానిని (ఇ) గుఱుతుగల యనుబంధములోఁ దెలిపినాఁడను. వాని న్యాయాపద్యముల వ్యాఖ్యానములలోనే లిఖింపరాదా యని కొందఱడిగిరి. కాని యవి సామాన్య జనులకు నిరుపయోగములై పానకములోఁ బుడకలవలెఁ గ్లేశకరంబులై యుండునని తలఁచి యచ్చటచ్చట వివరింపక వానిని దెలియఁగోరు వారికై ప్రత్యేక ముగా వ్రాసితి.

ఈ వ్యాఖ్యానమునందుఁ జేర్చుకొనఁదగు నంశములను (ఈ) గుఱుతు గల యనుబంధములో వివరించితి.

## ఈ వ్యాఖ్యానము వ్రాయుటయందు నే నవలంబించిన నియమము లను వివరించెద.

1. సామాన్యముగా సులభమగు పద్యములకు వ్యాఖ్యానము వ్రాయకయే సుగమ మని వదలితి. (చూ. 1-46-1-51.)

2. పద్యములలోను గద్యములలోను సులభము లని నాకుఁ దోఁచిన పదముల కర్థములు వ్రాయనైతి. సమాసముల కర్థము వ్రాయునపుడు వానియందలి సులభ పద

ములకును నర్థము వ్రాయవలసి వచ్చుటచే వ్రాసితి. అతనికిన్ - ఆ నారద మహర్షికి; చని - పోయి; ఇచ్చి - ఒసఁగి; అప్పుడు - ఆ సమయంబున; మగడు - పెనిమిటి; అంభోజేక్షణలు - స్త్రీలు; ఇట్టిపదముల కర్థములు వ్రాయుట వ్యర్థమని నా తలంపు.

3. ప్రాయికముగా నన్వయక్రమముననే యర్థ వివరణము గావించుచు మూలము నందలి కఠిన పదములకు సులభ పదములతోనే యర్థములు వ్రాసితిని.

4. వర్ణనలు మొదలగు కఠినములగు పట్టులలోఁ బ్రతిపదార్థములును దాత్పర్యములును విపులముగా వివరించితి.

5. ఎందేని పద్యములలో విశేషాంశములు వక్తవ్యములని నాకుఁ దోఁచినవాని నాయా పద్యముల వ్యాఖ్యానముల కడపట వ్రాసితిని. అట్టి పట్టులలో (వి) యను గుఱుతు పెట్టఁబడియున్నది.

6. పెక్కుచోటుల నా చేసిన యర్థములకు నిఘంటు ప్రమాణములను నితర గ్రంథ ప్రమాణములను నుదాహరించితి.

7. ఆయా చోటుల నలంకారములను ధ్వనులు మున్నగువానిని సూచించితింగాని వాని లక్షణములను విద్యార్థు లలంకార శాస్త్రము వలన నెఱుంగఁ గలరను తలంపున లిఖింపక విడిచితి.

8. ఆయా వృత్తములకు ఛందోలక్షణములు సంగ్రహముగా వివరించితి.

9 అనేక స్థములలో సంస్కృత గ్రంథములలో నుండి ప్రమాణవచనముల నుదాహరించి యున్నాను. వానికిని దెలుఁగునఁ దాత్పర్యములు వ్రాసినచో సులభముగాఁ దెలియునని కొందఱు నుడివిరి. కాని గ్రంథవిస్తర భయంబుచే వ్రాయనైతి. వానిని జిజ్ఞాసువు లించుక ప్రయత్నముతోఁ దెలిసికొనఁగలరు. ఇక్కాలంబునఁ దెలుఁగుచదువు వారికి సంస్కృత భాషాజ్ఞాన మావశ్యకముగాదని కొందరు దానిదెస ననాదరంబు సేయుదురు. వారి మాటలతో నేమికాని యాంధ్రగ్రంథ పరిజ్ఞానంబునకు సంస్కృతభాషా జ్ఞాన మత్యంతావశ్యకమని యాగ్రంథములను జదువు వారికిని గవిత్వము చేయువారికిని దప్పక గోచరించును. అనేక విషయములు సంస్కృత గ్రంథములలో నున్నవి కాని తెలుఁగు భాషయందు లేవు. కావున వ్యాఖ్యానము సేయునపుడు సంస్కృతగ్రంథముల నుండి ప్రమాణ వాక్యముల నుదాహరింపవలసియే యుండును. అవి ధారణార్హములై యుండును.

10. సంస్కృత షష్ఠితత్పురుష సమాసముల కర్థములు వ్రాయునపుడు కర్మార్థ మున వచ్చిన షష్ఠివిభక్తులకుఁ దెలుఁగున నావిభక్తులతో నర్థము వ్రాసినచోఁ జదువుటకు సొంపుగా నుండదను తలంపున నట్టితావులలోఁ దఱుచుగా ద్వితీయా విభక్తులతోనే యర్థము వ్రాసితి.

ఉదాహరణము:-

తరసాస్వాదన (1-29) - మాంసము యొక్క తినుటయందు - అని వ్రాసిన జదువుటకు లెస్సగా నుండదను తలంపున మాంసమును దినుటయందు-అని లిఖించితి.

పణాదాన (1-95) - పందెపు సొమ్మును గ్రహించుటయందు;
కుంభిత్రాణ (2-56) - ఏనుగును రక్షించుటయందు;
పృథుకస్వాపక్రియా (2-65) - బిడ్డలను నిద్రపుచ్చు కార్యమునందలి;
జగత్త్రయీనిర్మితి (3-38) - మల్లోకములను సృజించు కార్యమునందు;

దైత్యవిధ్వంసన (3-41) - రాక్షసులను జంపుటయందు;
కొన్నియెడల షష్ఠీ విభక్తితోనే యర్థము వ్రాసితి.
బలీంద్ర నిర్బంధన (2-53)- బలిచక్రవర్తియొక్క చెఱబెట్టు కార్యమునందు;
ప్రసూనాసవార్పణ (3-44) - పుష్ప మద్యము యొక్క అర్పించుటవలన;
ఈ నియంబులు కొన్ని యెడల దప్పియునుండవచ్చును

మహాపండిత సార్వభౌముండును వ్యాఖ్యాన చక్రవర్తియునగు మల్లినాథసూరి కాళిదాస విరచితములగు రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, (మాఘ కావ్య మనంబడు) శిశుపాలవధము, (భారవికృతం బగు) కిరాతార్జునీయము, (శ్రీ హర్ష కృత మగు) నైషధము అనునీ మహాకావ్యములకు వ్యాఖ్యానములు వ్రాసి లోకులకు బరమోపకారము చేసియున్నాడు గదా. మల్లినాథుని మాడ్క నిరంకుశముగా వ్యాఖ్యానము వ్రాయ దదీయపాదరజంబును బోలని నాబోటి వానికి దరమా. అయినను నప్పండితోత్తము డవలంబించిన పద్ధతిని నేననుసరింప బూనితినని మాత్రము వాక్రువ్వగలను. అతని వ్యాఖ్యానములలో నుండి పెక్కు లుదాహృత వచనంబులు నేను గైకొని మదీయ వ్యాఖ్యానములో జేర్చితి.

అతడు సులభపదములకును గొన్ని చోటుల నర్థములువ్రాసెను. కొన్ని సులభ పదములకు గఠిన పదములతో నర్థములు వ్రాసెను. వీని కుదాహరణములు కొన్ని చూపెద.

కుమారః-బాలకః (రఘువంశము 4-37) అంతం-అవసానం (మేఘసందేశము 2-55)
సురాః-దేవాః ( ,, 10-35) కంపనేన-అవధూతనేన ( ,, 8-30)
ముదం-ఆనందం (మాఘకావ్యము 8-72) గురోః-పురోధసః (కుమారసంభవము 7-81)
శుక్లైః-శుభ్రైః (కిరాతార్జునీయము 5-42) మౌనస్య-వాగ్యమనవ్రతస్య (నైషధము 3-30)
కృతైః-నిర్మితైః ( ,, 8-1) కంఠం-గ్రీవాం ( ,, ,, )

ఇట్లు వ్రాసియునికి న్యూనతయని నేను వచియింపను. వ్యాఖ్యానము వ్రాయుధోరణిలో నిట్టివి లిఖింపఁబడుట సహజము. ఇట్టివి మదీయవ్యాఖ్యానమునందును గల వని యెఱంగి మల్లినాథసూరిని శరణు సొచ్చితి.

## ఈ కావ్యమునందలి కథను సంగ్రహముగా వివరించెద

శ్రీకృష్ణుఁడొకనాఁడు రుక్మిణీదేవిగృహంబున నుండఁగా నారదమహర్షి యచ్చటికి వచ్చి వారిచేఁ బూజితుఁడై యొక పారిజాతపుష్పమును గృష్ణునికిచ్చెను. అతఁడు రుక్మిణియింట నున్న కారణంబున దాని నద్దేవికిచ్చెను. దీని నెఱింగి సత్యభామ యీసుఁజెంది మగనిపైఁగోపించి దుఃఖించుచుండఁగాఁ గృష్ణుఁడామె ననునయించి యొక పుష్పమునకై నీవు వగవనేల పారిజాతవృక్షమునే నీయింటికిఁ దెచ్చి నాటించెద నని చెప్పఁగా సత్యభామ సంతసించి కాంతునికి మజ్జనాద్యుపచారములు సేయఁదొడంగె. అచ్చటికి నారదుండును వచ్చిన నందఱును భుజించినపదంపడి నారదునితోఁ గృష్ణుఁడు నరకాసురుం డపహరించినకుండలముల నదితి కిచ్చుటకై నేను మీ వెంటనే యమరావతికి వత్తునని యింద్రునితోఁ జెప్పుమని వీడ్కొలిపె

అమ్మఱునాఁడు కృష్ణుఁడు సత్యభామసహితుండై గరుత్మంతు నెక్కి యమరావతికిఁబోయి దేవేంద్రుని మన్ననలు వడసి సతీయుతుండై నందనోద్యానంబునకుఁ జని కొంతసేపు విహరించి యారేయి కడపి మఱునాఁడుద్యానవనంబునకుఁబోయి పారిజాత వృక్షమును బెల్లగించి గరుత్మంతునిపైఁ బెట్టెను. వనపాలకు లావృత్తాంతము నింద్రునితోఁ జెప్పఁగా నతఁడు తన సేనలతో వచ్చి కృష్ణునితో యుద్ధముచేసి యోడి యతనికి శరణాగతుండై యీవృక్షంబును నీవు భూమికిఁ గొనిపోయి నీ యిచ్చకు వచ్చినంతకాలము పెట్టుకొనియుండు మని చెప్పిన గృష్ణుకు దానిందెచ్చి సత్యభామ యింట నాటించెను.

వెడియు నారదుండు వారికడకువచ్చి సత్యభామతోఁబుణ్యకవ్రతమును జేయు మని బోధింప నద్దేవి యా వ్రతము నాచరించి వ్రతాంగముగా నాకల్పవృక్షమును దన భర్తతోఁగూడఁజేర్చి నారదునికే దానమిచ్చి మఱల నమ్మహాముని వరునివలనఁగైకొని సకలసుఖంబు లనుభవించెను.

ఈ యుపాఖ్యానము సంస్కృతహరివంశమునందు 128 మొదలు 140 వఱకుఁ బదియునెనిమిదియధ్యాయములలో విపులముగాఁ జెప్పఁబడియున్నది. ఆ కథనే గైకొని నందితిమ్మకవి పారిజాతాపహరణమహాకావ్యమును వ్రాసెను. మూలగ్రంథముతోని చాలాభాగముల ననుసరించియే యీకవివరుఁడు వ్రాసినను బెక్కుచోటులలోఁ గథలను మార్చియు సంక్షేపముచేసియు బొత్తిగా వదలియు లేనివర్ణనాదులను విస్తరించి

పెంచియు భేదములు గావించెను అతఁడేల యటులొనర్చెనని యడుగుట యసంగతము. పురాణకథను నితివృత్తముగా గైకొని చమత్కృతికి రసవుష్టికిని వలయునటులు స్వతంత్రతతోఁ గావ్యములు రచియించుటయే యుత్తమకవుల సంప్రదాయము. కుమారసంభవము, శిశుపాలవధము మొదలగు మహాకావ్యము లీపద్ధతినే రచింపఁబడినవి ప్రాయికముగా మహాకవులు త్తమ పురుషుల చరిత్రములనే తమకావ్యముల కితివృత్తము లుగాఁ గైకొందురు. మనకవి పురుషోత్తముఁడగు కృష్ణునిచరిత్రమును గైకొనియె. దీనికిఁ గారణ మేమనఁగాఁ గావ్యనిర్మాణమునకు ముఖ్యప్రయోజనము సహృదయుల హృదయంబులం దానందంబుఁ బొందించుటయే యైనను భగవంతుని చారిత్రము నైనచోఁ బారలౌకిక సుఖాపాదనంబు నగు ననుటయే భగవత్స్మరణ సహితంబుగా నానందంబు ననుభవించుటకంటె శ్రేయం బొండు గలదే.

సంస్కృత హరివంశమును నందితిమ్మకవి తనకావ్యములో ననుసరించిన పట్టులను (ఉ) గుఱుతుగల యనుబంధములోఁ దెలిపియున్నాను. ఈ గ్రంథములలోఁ గల కథాభేదముల గొన్నిటిని (ఊ) గుర్తుగల యనుబంధములో సూచించినాఁడను.

## ఇంక నీ ప్రబంధము నందలి గుణవిశేషంబులం బ్రదర్శించెద

అలంకారములు కావ్యశోభాకరము లగుధర్మము లగుటచే నంది తిమ్మనయు నీ మహాకావ్యంబున శబ్దార్థాలంకారములను బ్రయోగించి దానికి మెఱుఁగు పెట్టి యున్నాఁడు. శబ్దచిత్రములగు ఛేకము–వృత్త్యనుప్రాసము–యమకము–గుణీతక్రమము పాదభ్రమకము–మొదలగువాని కుదాహరణము లెత్తి చూపవలసియుండదు. అర్థాలంకా రముల నాయాపద్యముల వ్యాఖ్యానములందుఁ గొన్నింటిని సూచించియున్నాఁడను. వీనిలో నుత్ప్రేక్షలును రూపకములును స్వభావోక్తులును నీకావ్యమునందు మెండు. ఉపమలు నందందుఁ గలవు అతిశయోక్తు లల్పములు ద్వితీయాశ్వాసమందలి యంధ కారవర్ణనము (2-34), నక్షత్రవర్ణనము (2-37), చంద్రోదయ పూర్వభావికిరణ వర్ణనము (2-39), చంద్రాస్తమయ వర్ణనము (2-59) వీనిలో నొక్కొక్కపాదమునం దొకొక యుత్ప్రేక్ష గలదు. ఈ యాశ్వాసమునం దితరపద్యములు ప్రాయికముగా రూపకోత్ప్రేక్షాలంకృతములై చెన్నారు. అట్టులే తృతీయచతుర్థాశ్వాసములలోను బెక్కు పద్యములు గానంబడు.

"శ్లేషప్రాయ ముదీచ్యేషు ప్రతీచ్యే ష్వర్థమాత్రకమ్,
ఉత్ప్రేక్షాదాక్షిణాత్యేషు గౌడేష్వక్షరడంబరః"

అని హర్షచరితమున బాణుఁడు నుడివినట్లు దాక్షిణాత్యు లుత్ప్రేక్షాప్రియులనుట తెల్లము.

మనోహరములగు రూపకాలంకారముల కుదాహరణము లొకకొన్నిచూపెద. 'ఆమరులబోనపుట్టిక...' (2-41); 'విననయ్యెం గృకవాకుకూజితములు...'(2-65); 'వనజశ్రీధన...' (4-47); 'మొగుడుదమ్ములఁ జిక్కు.....' (4-49); 'భోజన కన్యా సరిద్రాజహంసము.....' (5-105).

ఇందుఁ గన్పట్టు స్వభావోక్తులలోఁ బరమరమణీయము లని నామదికిఁ దోఁచినవానింగొన్నిటి నిచటఁ బ్రదర్శింతు. నారదమహర్షి వర్ణనంబును (1-44), గృష్ణస్వామి స్నానవర్ణంబును (2-9...13), జాద్రికావర్ణనంబును (2-53), సిద్ధకిన్నర విద్యాధరాది వర్ణనంబును (2-89...96), భ్రమరవిహారవర్ణనంబును (3-51), మధ్యాహ్నకాల వర్ణనంబును (4-20...28), గమనీయము లగు స్వభావోక్తులఁ గొమ్మ లారుచుఁ జదువరులడెందంబుల నానందకందళితఁబులు గావించు.

ఇఁక **స్త్రీ పురుషగుణవర్ణనము** లీకావ్యమునఁ గడురసవంతములై యాప్రకరణములఁ జదువునపుడు మనము ప్రత్యక్షముగా వారిసమక్షమున నుండి వారిచర్యలం జూచుచున్నట్టులే తోఁపఁజేయుచు నిర్భరానందపరవశులం గావించు. ప్రథమాశ్వాసమందు నారదమహర్షి పారిజాతకుసుమమును వర్ణించుచు రుక్మిణీదేవిని భూషించి సత్యభామను దూషించుటయు నిది విని సత్యభామ కోపావిష్టచిత్తయై తనపరిభవంబునకుఁ గుందుచుఁ బరిపరివిధంబులఁ బరితపించుటయు గృష్ణుఁ డాదేవిని బ్రేమరసార్ద్రము లగు సులలిత వచనంబుల ననునయించుటయుఁ దత్కాలంబున జరిగిన తదుభయులసరస వ్యాపార సంభాషణాదులును నారదుఁడు సత్యభామను నుతించుటయుఁ గృష్ణుఁడు పారిజాత వృక్షమును బెకలించి గరుడునిపైఁ బెట్టినపు డాక్షేపించిన నందనవనపాలకులతో సత్యభామ చెప్పిన గర్వోక్తులును, బుణ్యకవ్రతాచరణ సమయంబున ధర్మపత్నులు నుడివినహాస్యవచనములును మనుజగుణ స్వభావానురోధంబులై మనోహరంబులై యొప్పారు. ఇవి ముందు విస్తరించి తెలుపంబడు.

ఈ కావ్యము **శృంగార రసప్రధాన** మైనది. కావ్యమంతయు శృంగార రస పూరితంబై యుండుటచే దాని కుదాహరణము లెత్తిచూపుట యనావశ్యకము. అయినను నతిమనోజ్ఞము లగు కొన్నిపట్టులఁ దెలిపెద. చకోరవిలాసవర్ణనము (2-49), చంద్రికా వర్ణనము (2-53), మేరుపర్వతవర్ణనము (2-88), శ్రీకృష్ణుం గాంచునప్పటి సుర సుందరీ విభ్రమములవర్ణనము (3-11...21), వైజయంతవర్ణనము (3-41), నంద నోద్యానవర్ణనము (3-44...57), పారిజాతనగవర్ణనము (4-3...10), జలక్రీడా వర్ణనము (4-28...38), మున్నగునవి కేవల కోమల శృంగార రసవిలసితంబులై లలితంబులై సహృదయ హృదయంగమంబులై డెందంబుల నమందానందతుందిలఁబులు గావించు.

వీర రౌద్ర భయానక భీభత్సప్రముఖము లగు నితరరసములును నిందుఁ బ్రస్తావ వశంబున వర్ణింపఁబడియున్నను నవి యిందు మెత్తఁబడినవని చెప్పవలసియున్నది ఆ పట్టులలోను శృంగారరసము తలసూపుచుండును పట్టఁదలంచె నేని...(4-72), సుర వీరుఁ డొకఁడు... (4-73), చుక్కలరాణివాసముల... (5-10); గిరితటము... (5-15); అలనాఁటినన్ను...(5-27); ఈ పద్యములలో వీరరౌద్రరసములు శృంగార రసముచే మఱుంగుపడినవి. అమరవిభునిసమరం ఒకతోరాహనంబై ముదావహంబై క్రాలెడు. కరుణరసమున కీ కావ్యమునఁ బ్రసక్తిలేదు. అద్భుతరసవర్ణనమును లేదనియే చెప్పందగు హాస్యరసవర్ణనము 'వనితయొకర్తు...(3-13); 'బలిదనుజేంద్రు... (5-81); 'మేళవించినది సుమ్మి...' (5-86); వీనియందుఁ గాంచునది.

శాంతరసమున భక్తిరసము చేరును. నారదమునికృతి కృష్ణస్తుతి (1-49-50) (5-92...99); వైతాళికోద్గీత కృష్ణప్రబోధనము (2-56-57); అదితికృత దశావతారస్తవము (3-27...37); కృష్ణదివ్యచరిత్రాత్మకస్తుతి (దండకము 3-38); ఇవి చదువునపు డేమానపుని మానసము భగవద్భక్తిరసాందోళితము గాకుండుము. వీసుందరి డెందము భగవత్పాదారవింద భజనపరాయణము గాకుండును. ఇందలి భక్తిరసము శృంగారరసమున కంగముగాఁ దద్రసపోషకమై చెలువారు.

ఇంచు వృత్తులలోఁ గైశికివృత్తియు రీతులలో వైదర్భీరీతియుఁ బ్రధానములు. ఇది లలితమగు ద్రాక్షాపాకమున నొప్పారును. వీని కుదాహరణము లందుందుఁ గాంచునది.

## పారిజాతాపహరణ కావ్యమునందలి వైశిష్ట్యములం గొన్నిటిని ప్రబదర్శించెద

1. ఒక విషయమును వర్ణింపఁ బ్రవృత్తి కలిగినపుడు దాని నాపట్టున వర్ణించుట సరస మగుంగాని దాని కించుకసంబంధము గల యెల్లవిషయములను ననుస్యూతముగా నప్రాసంగికముగా వర్ణించుట యౌచిత్యమునకు సుదూరము. ఒక పట్టణము గలదని చెప్పెడిచోట నందలి బ్రాహ్మణాదిజాతులను వనితలను వేశ్యలను బుష్పలావికలను వప్రపరిఖాదులను భటగజతురగస్యందనాదులను వరుస దప్పక గతానుగతికముగా వర్ణించుట యాంధ్రకవుల యాచారమై యున్నది. వాని నతిశయోక్తులతోనే వర్ణింతురు.

"సీ॥ అచటివిప్రులు మెచ్చ రఖిలవిద్యాప్రౌఢి ముది మదిదప్పిన మొదటివేల్పు
నచటిరాజులు బంటు నంపి భార్గవునైన బింకాన బిలిపింతు రంకమునకు
సచటి మేటికిరాటు లలకాధిపసైన మునుసంచి మొదలిచ్చి మనుప దక్షు
లచటి నాలవజాతి హలముఖాత్తవిభూతి నాదిభిక్షువు భైక్ష మైన మాన్చు

తే నచటి వెలయాండ్రు రంభాదులైన నారయఁ
గాసెకొంగున వారిఁచి కడపఁగలరు
నాట్యరేఖా కళాధురంధరనిరూఢి
నచటఁ బుట్టిన చిగురుఁగొ మ్మైనఁ జేవ."

—అని మనుచరిత్రము ఆ. 1

వసుచరిత్రము—కళాపూర్ణోదయము—ప్రభావతీప్రద్యుమ్నము—ఆముక్తమాల్యద—కవికర్ణరసాయనము మున్నగు గొప్పకావ్యములలో నిట్టులే యీవర్ణనలు కానంబడుచున్నవి. ఈ వర్ణనలు పాపరాజకృతోత్తర రామాయణము రసికజనమనోభిరామము మొదలగు నాధునిక కావ్యములం దత్యుక్తులగు నతిశయోక్తులతో విరాజిల్లుచున్నవి. నంది తిమ్మకవి తనకావ్యమునందిట్టి వర్ణనలు గావింపఁడయ్యె.

(2) సామాన్యముగాఁ గవులు తమ కావ్యములలో నాయికలను వర్ణించుచో నా పాదతలమస్తక మంగములను రతిక్రీడలను విచ్చలవిడిం బచ్చిగా వర్ణింతురు. ఇదియు నౌచితికిఁ గరంబు బాహ్యం బనియే సహృదయులు దలంతురు. పారిజాతాపహరణంబున వనితావయవ రతిక్రీడాదివర్ణనములు గానరావు. రుక్మిణీ సత్యభామల సౌందర్యమును వర్ణింపఁ బ్రసక్తి యుండియుఁ గవి వర్ణింపక యౌచిత్య పరిపాలనంబు చేసె. శ్రీకృష్ణుని శయనాగారంబును హంసతూలికాతల్పంబును నీ కవివర్యుఁడు పెల్లుగా వర్ణించి యచ్చట నతనికి సత్యభామకును గుసుమశరలీలలు జరిగెనని వర్ణింప నవసరము ప్రసక్తమయ్యును వర్ణింపక 'శయనాగారంబున వినోదకేళిందేలి నిద్రాముద్రితనేత్రుఁడై శయనించె'నని నయంబుగ నింతయే చెప్పి వదలెను. (1—58). ఇప్పగిదినే వైజయంత వర్ణనమును దిమ్మకవి విపులముగాఁజేసి యందారాత్రి సత్యభామతో 'మనోభూరాజ్య సౌఖ్యనిద్రాపారీణత నుండె'నని సులలితముగాఁ జెప్పి వదలెను. ఈ చందంబున నౌచిత్యంబుఁ బాటించినకవులు పెక్కండ్రు లేరని నిక్కముగా వక్కాణింపవచ్చును.

అయినను నీకావ్యమునందు 'వలిజక్కవల పెక్కవలు దక్కవగ నిక్క చను దోయి కొకవింతచాయ దోఁచె'నని 1-56 లో నొక్కచోఁ గుచవర్ణనము గన్పట్టెడు. ఇది పారిజాతకుసుమాపహరణంబుచే రుక్మిణీదేవికిఁ గలిగిన శోభాతిశయమును వర్ణించు ప్రస్తావంబునఁ గావింపఁబడినది స్తనవర్ణనమును వాల్మీకివ్యాసాది ప్రాచీనమహాకవులు గావించియుండుటయేకాక మహర్షి ప్రోక్తములగు దేవీస్తోత్రములందును గానంబడియెడుఁ గాన నిది యనుచితం బనందగదు. 'కులాచల స్పర్ధికుచనమన్మధ్యామ్', 'కూలంకషకుచ శిఖరామ్', అని దుర్వాసోమహర్షి ప్రోక్తమగు లలితాస్తవరత్నమునందును, 'కామేశ్వర ప్రేమరత్నమణి ప్రతిపణస్తనీ', నాభ్యాలవాలరోమాళి లతాఫలకుచద్వయా'యని

లలితాసహస్రనామస్తోత్రమునందును జూపట్టుచున్నవి. ఇంకను బెక్కులుదాహరణములు చూపవచ్చు.

ఈ కావ్యమునందు 1-56 'ఆళినీలాలక...' 4-18 'వదలిన నీవిబంధముల... అను నీ రెండు పద్యములయంద రతిప్రస్తావంబు గావింపఁబడియున్నది

వీనింగూర్చి—

'రతిశ్రమ స్వేదవినాశహేతు, ర్నవోదభారానయసేచ హేతుః
నమారుతస్యా ద్యది చారుగాత్రి, నమేఘకాలో మమ వల్లభ స్స్యాత్'
'ఏవం విధేషు ప్రియసంగమేషు, రతావసానే యదుపైతివాయుః
రతిశ్రమస్వేదహర స్సుగంధి, స్తతః పరం కిం సుఖ మస్తి లోకే'
'ఉమాస్తనద్వంద్వ సమర్పితానన, స్తయాసమాశ్లిష్యనిపీడితాధరః
ఖడ్గాంబు విక్షాళిత చంద్రశేఖర, స్తాంచాపివీక్షన్ బహుశ స్తదా శివః'

అని హరివంశమునందు వ్యాసుఁడు వర్ణించియుండుటచేఁ దిమ్మకవియుఁ బైకనిన చొప్పున వర్ణించుట యనుచితము కాదని సమాధానము చెప్పనగుంగాని మఱియెచ్చోటను నిట్టి రతిప్రస్తావమే లేని యీ కావ్యమున నివియు లేకుండిన లెస్సగా నుండు ననిచెప్పవలసియుండు. పరికింపఁగా నివియు రతిక్రీడావర్ణనములు కావు. వీనిలో మొదటి పద్యమునందు రత్యుత్సాహజనకం బగుననియు రెండవ దానియందు రతిక్రీడానంతర కాలీననారీశరీర పరిదృశ్యమాన లక్షణంబులును గవి వర్ణించెను గాని కేవల రతిక్రీడా వర్ణనంబుల నెంతమాత్రమును జేయఁడయ్యె. అట్టి యసభ్యము లగు శృంగార వర్ణనము లాంధ్ర మహాకావ్యములలోఁ బ్రాయికముగా నన్నిటియందును గాంచనగు.

'సహసానఖంపచ.....' మనుచరిత్రము (3-116);
'నెలఁతగు త్తపుగుబ్బ.....' వసుచరిత్రము (6-91);
'బెరు కెఱుంగని.....' కళాపూర్ణోదయము (3-38);
'మఱియుఁ గపోలచుంబున.....' ప్రభావతీప్రద్యుమ్నము (5-44)
'కరలతలందంద.....' కుమారసంభవము (8-848)
'తెమలించి కురులొయ్య.....' ఉత్తర హరివంశము (5-195);

ఇట్టి వెన్నేనియుఁ గలవు.

ఇట్టి వర్ణనలు పారిజాతాపహరణములో లేమి గొప్ప సుగుణము.

(3) సాధారణముగా గావ్యములలో స్త్రీవిరహమును వర్ణించునపుడు విరహిణి చంద్రమన్మథమారుతాద్యుపాలంభనము సేయునట్లు కవులు వర్ణింతురు.

'త్రిపురసంహార మొనరించునపుడు హరుడు
బండిగల్లుగ నీమేను గండి జేసె
నదియు సెలవాటి తెగటాఱవైతి చంద్ర
యకట రోహిణివలసిపథ్యమునఁజేసి' —అని మనుచరిత్రము-ఆ.3

ఇట్టియుపాలంభనములు స్వభావవిరుద్ధము లయ్యు రసపుష్టికని వీనిని వర్ణించినను నొకటి రెండున్న జాలుగాని పెక్కుపద్యములు వ్రాసిన నవి వెగటు పుట్టించు. ఈ కావ్యమునం దట్టియుపాలంభనములకుఁ గవి ప్రసక్తి గలిగించుకొనఁడయ్యె.

(4) ఇందలి సంస్కృతపదములు సుప్రసిద్ధ గీర్వాణ మహాకవులు వాడిన ప్రశస్త శబ్దములుగాని కేవలనిఘంటుమాత్రగోచరములగు నప్రసిద్ధశబ్దములు గావు. శ్రుతికటువులగు పదము లిందులేవు.

(5) ఆంధ్రపదములు జాత్యములును లోకవ్యవహార సిద్ధములై తద్దయు ముద్దులు గురియుచుండు. ఔ లెమ్మ, అమ్మా యేమనిచెప్పుదు, ఎంతకులేదు, మఱ్లోకమఁదాన యేలుగతి, కన్నులు గప్పుకొనంగ, వారు ననం దఁలెత్తి చూడఁగా, సన్నలఁజాయలం బలుకసైతునె, ప్రాణము లెంత తీపొకో, ఇంతగా నోచితి, పూసలలో దారంబు మాడ్క, అనఁగి పెనఁగి, కలసి మెలసి, కూడికూడి, దీనిచందమొకయించుక చూచెద, పలుకులఁ దేనె లొట్టిపడ, కల్లదనంబు, నీవు పుట్టఁగాఁబుట్టినది, మాయలు నీకువెన్నతో ఁబెట్టినవి. ఇట్టి చమత్కార జనకములగు మధురరచనలు గురియు జాతీయసములు సరసుల మానసంబులఁ గరఁగించునని చెప్పవలయును.

(6) ఈకావ్యమున నందందు ధ్వనులు గోచరించుచున్నను గ్రంథపతిస్తుతులగు నాశ్వాసాద్యంతపద్యములలోను గావ్యవర్ణితాంశములను సూచించు ధ్వనులు గోచరించుమచునికి రసజ్ఞుల కానందకరమై యొప్పారు. ధ్వనిప్రాచుర్యవిలసితమగుటచే నిదియుత్తమ కావ్యము.

## ఇంక మనుజగుణవర్ణనముంగూర్చి యుపన్యసించెద.

ఇక్కావ్యంబునఁ బాత్రగుణములను రసము లొలుక ముద్దులు గులుక స్వభావాను సారంబుగాఁ దేటమాటలతోను రమణీయములగు జాతీయములతోను నంది తిమ్మకవి యందముగా వర్ణించియున్నాఁడు. అవి చదువునప్పుడు చదువరులు నా పాత్రగణముతోఁ బ్రత్యక్షముగాఁ గలసి మెలసి యున్నట్లు తలంచుచు నాయాభావంబులను జెందుచు నానందింతురు.

పారిజాతాపహరణకావ్యంబున వర్ణింపఁబడినవారలు నారదుఁడు, కృష్ణుఁడు, సత్య భామ, రుక్మిణి, దేవేంద్రుఁడు నను నీయేవురు. వీరిలోఁ బ్రధానులు నారదుఁడును సత్య భామయుఁ గృష్ణుఁడును. వీరల గుణంబుల నెప్పగిదిని గవి వర్ణించుఁ జదువరులకుఁ జవులొదవించునో యించుక యరయుదము.

## నారదుఁడు

ఈ కావ్యమందలి కథకు మూలకందము నారదమహాముని. రుక్మిణీదేవి గృహం బునఁ గృష్ణుఁడున్న సమయమున నిమ్మనిచంద్రుఁ డంచుల కరుదెంచి యొక పారిజాత కుసుమంబు నొసంగుటయే యీ కథకు బీజావాపమయ్యెను. అతఁడన్నలినాక్షుని సన్నిధికి రాకున్నను వచ్చినను బూవునొసంగకున్ననునిచ్చినను రెండుపూల నిచ్చినను నతఁడు తెచ్చిన దొకపూవేయైనచో దానిం గృష్ణుం డేకాంతచెంతను లేక యేకాంతమున నున్నపుడిచ్చినను బారిజాతాపహరణవృత్తాంతమునకుఁ బ్రసక్తియే యొనరియుండదు. ఆంధ్ర లోకంబున కిమ్మహాకావ్యంబును లభించియుండదు. ఈవిషయంబున నారదుని యుద్దేశ ములు నాలుగు. 'చక్కనిదాననంచు నెలజవ్వనినంచు జగంబులోనఁ బేరెక్కినదాననంచుఁ బతి యెంతయు నా కనురక్తుఁడంచుఁ దా నిక్కుచు విఱవీఁగుచుఁ గాంతల గణింప'కున్న సత్యభామ కించుక యహంభావశాంతి యొదవించుట ముఖ్యోద్దేశము. ఇది కృష్ణునికిని హృదయకుహరాంతరముల నొక్కింత సమ్మతమేయై యుండనోపు. ఈ దంపతులకుఁ బ్రణయకలహము గలిగించి వేడుక చూచి సంతసించుటయు నింద్రుని కించుక పరాభవము గలిగించుటయు రుక్మిణీదేవికిని నత్యల్పముగాఁ బ్రాభవహాని యొదవించుటయు గలహాశనుఁడగు నమ్మునినాథునికి బెఱతలంపులు గానోపు.

పారిజాతకుసుమం బొకటిని నారదుఁడు కృష్ణున కిచ్చిన దానిని సత్యభామకు బంపుదునా రుక్మిణి కిత్తునా యని తనమనంబున నురియాడుచుండ రుక్మిణి కిమ్మని నారదుఁడు కన్నుసన్నచేసి దాని నిప్పించె. సత్యభామ కసూయవొడముట కిదియే చాలదా ఆయసూయ పొనుంగువడక యగ్గలం బగుటకై నారదుఁ డా కుసుమమునుద్దేశించి రుక్మిణితో నిది పారిజాతప్రసూనంబు నరులకు ధరియింప నరిది సూవె పౌలోమి పార్వతి పద్మపద్మజురాణియును ననుదినంబు శిరంబునఁ దాల్తురనియుఁ బరిమళము సెడదు నుద్రదనియుఁ గోరినవాని వాల్ల నొడఁగూర్చుననియుఁబొగడెను. అంతియకాక యీపుష్ప మును గృష్ణుఁ డితరసతుల కియ్యక నీకిచ్చుటచే నతనికి నీవే యత్యంతప్రేమపాత్రమ వగుట తెల్లమయ్యెననియు నింతట నీసవతులందఱను నీకు విధేయురాండై నీరణసార సయుగ్మములాశ్రయుఁపఁగలరనియు నీ కాంతుఁడు నీమాట జవదాఁటక వశంవదుఁడై యుండఁగలఁడనియు నద్దేవిని భూషించెను. ఇంతమాత్రమును జాలదనియు నింకను ముది

దిటవుగా బడవలయుననియు నెంచి సత్యభామ పేరెత్తి యామె యిందాక కన్నుమిన్ను గానక విజృంభీగుచు సవతులను సరకుసేయకుండెనే రుక్మిణీ యిప్పటి నీమహిమ సూచినబోటు లామెతో విన్నవింప నామెప్రాభవం బంతయు నంతమై డెందంబునఁ గుంద కుండునే యని సత్యభామ దూషించెను. 'నీమహిమ సూచినబోటులు విన్నవించిన' నని నారదుఁడు చెప్పవలయునే. అట్లు చెప్పకున్నను బోటులు విన్నవింపక మిన్నకుందురా. అయినను నొకవేళ చెప్పకతప్పదురో యనియుఁ జెప్పకున్నఁ దా నెంచినకార్యము తప్పు ననియుఁ దలఁచి యట్లు హెచ్చరికచేసెను. అంత నక్కాంతమానసంబున మానానలంబు దరికొని మండఁదొడంగె. తన తలంచినపని నెఱవేఱె. ఱేఁక జరుగవలసిన పనులకై యాదంపతులను వదలి తాఁ బ్రద్యుమ్ననిసేవలు గైకొనుచు మున్నిటికిఁ జని మాధ్యందిన కృత్యము లాచరించుచుండె

ఇక్కడ సత్యభామ హృదయంబున రవుల్కొనియెరియు కోపాగ్నిం జల్లార్ప గృష్ణునికి భగీరథప్రయత్నము సేయవలసివచ్చెను తుదకు నెన్నియో పాటులు పడి యెట్లొకో యామెకు మనశ్శాంతి యొదవించె. వారు సమాధానపడినతోడనే నారదుఁడ చ్చటఁ బ్రత్యక్షుఁడై యొక చిన్నముడిపెట్టె. వారితోడ భుజియించి కూర్చుండి సత్యభా మను జూచి 'పతి నీవై విహరింపఁగా జనము సంభావింపఁగా బంధుసంతతి నిన్నుం గొనియాడఁగా సవతికాంత ల్సూచివజ్జింపఁగా నతులప్రాభవైభవోన్నతులప్రోవై 'నీవు వ ర్తించుచున్నదానవే యని యామెను గొండపైనుంచి పొగడి 'యనికైన నీపతినిన్నుఁబాసి చనునో' యని పలికి పారిజాతమహీరుహాహరణ నకై సురపురంబున కరుగునపుడు కృష్ణుఁ డామెనుం దోడ్కొని చనునట్లు పురికొల్పి కృష్ణునిసందేశమును నింద్రునితోఁ జెప్ప నరిగెను. ఇమ్మహాముని సమయోచితకార్యసమాచరణనైపుణ్యం బగణ్యంబు. ఇంతటితో నైనను నీప్రకరణమున నారదునిపని తుదముట్టినదికాదు.మురవైరి బలవైరితో నాలంబుచేసి యతని నోడించుటయు నితనికి సంతోషావహమే. కృష్ణుఁడు పారిజాతవృ క్షమును ద్వారకాపురికిఁ దెచ్చి సత్యభామాగృహంబున నాటించినపదంపడి వెండియు నిమ్మునిసత్తముఁడు వారి చెంగటికి విజయంచేసెను ఇంకను నతనికిఁ గృత్యమొండు గలదు. అమ్మహర్షి సత్యభామంగని 'హేమనిభగాత్రి నీభాగ్య మేమి చెప్పజిష్ణుభూజంబు నీపెట్టుఁజెట్టు చేసి సవతులన కాదు త్రిభువనేశ్వరి యనంగఁ బొలుచు పౌలోమి గెలి చితి వలఘుమహిమ' నని కీర్తించి యంతటితోఁ బోక 'యతులితతావకీన మహిమాతిశ యోచిత మైనపుణ్యకవ్రత మొనరింపఁగావలయు' నని తద్విధానంబుఁ దెలిపి యావ్రతం బా సతీమణిచేఁ జేయించె. తద్వ్రితాంగంబునుగా నప్పారిజాతనగంబును గృష్ణసహితం బుగా సత్యభామ దాన బొసంగఁ దాను గైకొని కృష్ణునిపైఁ దనకత్తఱిఁ గలిగిన స్వామి భావంబును నెఱపుచు వేడ్కసేయఁదలఁచి తనవీణాద్యుపకరణములనతనిచే మోయించి

పొమ్మ పొమ్మని యతండొక కొంత పోవఁ బోవ రమ్మ రమ్మని మరలఁ జేరంగఁ బిలిచి వినోదంబులు సలిపి కృతార్థుఁడయ్యె.

నారదుఁడు దేవర్షి శ్రేష్ఠుఁడు. సాక్షాద్బ్రహ్మమానసపుత్రుఁడు. సంతత విష్ణుభజనైకశీలుఁ డగు పరమభాగవతోత్తముఁడు. అట్టిమహనీయుఁడు కలహప్రియుండెట్లయ్యెనో యని యందఱకును సందియంబు గలుగనోపు. నిక్కముగ నమ్మహర్షిసత్తముఁ డితరులకుఁ గావలయునని కలహములఁ బొసఁగించి వేడుకఁ జూచువాఁడుకాఁడు. అయినను జనులకుఁ గర్మవశంబున నేయేఫలంబులు సంప్రాప్తములు కాఁగలవో వానిం బడయుటకనురూపము లగుకార్యములం బ్రవర్తింపఁజేయునటు లా ముపీంద్రుఁడు జనులకుత్సాహంబుఁ గల్పించు నని యెఱుంగునది. అట్లు చేయుట కలహంబుల పగిదిం గానంబడును. కాని యది లోకోపకారార్థ మనియే యెన్నందగు.

## దేవేంద్రుఁడు.

దేవేంద్రుని గుణముల నరయుదము. ఇతఁడు శుష్కప్రతాపోక్తులు వచియించువాఁడు. పారిజాతవృక్షమును భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడు పెకలించికొని పోవఁబూనుట యెఱింగి 'రౌద్రాకారుఁడై పేర్చి యేమేమీ కృష్ణుఁడు మందులోఁ బలె నెతానింద్రు మోత్సాటనంబీమై నిచ్చటఁ జూపవచ్చె నిదిమేలే తార్క్ష్యుఁడైన న్మదీయామోఘాశనిపాత మిట్టిదని యూహ తెల్పఁడాయెఁజుమీ' యని వీరాలాపఁబులు పలికి నిజసతియగు శచ్చి దేవింజూచి నీవింతమాత్రన విన్నంబడనే.ల ఇదె సత్యభామగర్వమును పారిజాతభూరుహంబును విడిపించివచ్చి నీకు మనఃప్రియంబు గావింతు నని వనితాసమక్షంబున నుత్తరకుమారప్రతాపములు వచియించె. కాని కృష్ణునితో యుద్ధముచేయునవు డిశూరత్వము లెందుఁ బోయెనో. తనవజ్రాయుధమును గమలనాభుం డొడిసిపట్టుకొనఁగా నింద్రుఁడు భయకంపితుఁడై సిగ్గువొడమ నద్దేవదేవుని చరణంబులవ్రాలి నమస్కరించియే నపరాధిని గావుమాయని వేడుకొనియె. అబ్బినచోఁ దలయు నబ్బకున్నఁ గాళ్లను బట్టుకొనుట యితనిగుణము. కృష్ణుఁడు పారిజాతద్రుమంబును బుచ్చుకొనమని దాని నియ్యఁబూనిన నింద్రుఁడు 'సొమ్మన నెద్ది యేననఁగ సొమ్మున కెవ్వఁడఁగర్త వీవు సిసొమ్మఖిలప్రపంచమును' నని వేదాంతోపన్యాసముచేసి నీవు ధరణియందుండునందాఁక నీ భూరుహమును నుంచుకొనుమని మహాదాతకరణిం బలికె. ఇతఁడు సమయానుగుణంబుగాఁ బ్రవర్తించుచు నే గాలికాచాప యెత్తువాఁడనుట కివి నిదర్శములు.

## రుక్మిణి

రుక్మిణిదేవి దెసను నారీజనసహజగుణంబు లొకకొన్ని చూపట్టెడు. వానిలో నసూయయు గర్వమును ప్రధానములు. సవతులందఱిలోను సత్యభామపై నిద్దేవిమనంబున

నీసు సందడించుచునేయుండెను. సత్యభామకును రుక్మిణిపై నసూయ నిరంతరము హృదంతరమున నెలకొనియుండె దీనిని సకారణంబుగ మనోహరంబుగా మనకవి

'కులమును రూపము న్మగనికూరిమియుం గలదాననంచు నీ
వల నల రుక్మిణీరమణి వాసిఁ జెలంగఁగ సత్యభామయుం
గులమును రూపము న్మగనికూరిమియుం గలదాన నంచు నా
వలఁ బచరింపఁగా రవరవల్వాడమె న్మది వారి కెఱతయున్.'

—అని వర్ణించెను.

రుక్మిణి కెట్లు ప్రాభవహాని వాటిల్లెనో కనుగొందము. 'వెలఁదులు పదియాఱు వేవురలో నెన్న సరిలేదు సౌభాగ్యగరిమ నీకు'ననియు నీ వీకుసుమంబు దాల్చుటచే 'సతులు వచ్చి నీచరణసారసయుగ్మము లాశ్రయింతు'రనియు ముసీంద్రుఁడు తన్ను వినుతింప వీనుల విందుగా విని మనంబునఁ బొంగుచుండిన రుక్మిణి యిపుడు పారిజాత ద్రుమంబునే నాకఁబునుండి తెచ్చి కృష్ణుఁడు తన పెరటిచెట్టుగా నాటింప నపరిమిత ప్రమోదరసంబునఁ దేలియాడు సత్య విభనముగాంచి మనంబున నీసుచెందకున్నే. అంతియకాక సత్యభామ చేయు పుణ్యకవ్రతముఁ గనుఁగొనుటకై సవతుల నందఱ నామతింపఁ దానువచ్చుట కిష్టములేకున్నను 'సతులు పదాఱువేవురను సంగడిరా వదనాంబుజంబునం గృతకవికాసమచ్చుపడ రాఁ దగవౌ నని కమలరాగమణీ శిబికాధిరూఢయై' వచ్చెను. అత్తన్వి యుదాత్తచిత్త యగుటంజేసి తనయాంతరంగిక భావంబును వెలుపటికిఁ గానరానీయక గాంభీర్యంబున నందఱివందంబున వచ్చిన ట్లితరులకుఁ దోఁపఁ జేసెఁగాని మనంబున నా పుహిమ యిట్లయ్యెనే యనునస్తాపంబు సందడించుచునేయుండె ఇది నారీజనంబులకు నైజగుణము.

## సత్యభామ

సత్యభామ గుణాతిశయంబుల విచారింతము. ఈ కావ్యమునఁ గథానాయిక సత్యభామ. ఆ రమణీమణి గుణములను గార్యమును నీకవికులతిలకుఁ డెంతయు మనోజ్ఞముగా వర్ణించి లోకంబున స్త్రీల స్వభావగుణంబులను మధురముగాఁ జిత్రించియున్నాఁడు. పారిజాతకుసుమంబును దన కియ్యక తనపుగఁడు తనసవతియగు రుక్మిణి కిచ్చిన మానవతియగు నమ్మానిని సైరించునా. అద్దేవిబోటి సంభ్రమంబునఁ గనుగవ నెఱసంజవొడమఁగా వచ్చి యేమో మహాపద సంభవించినటు 'లమ్మా యేమని చెప్పుదు' నన్నపుడే యన్నెలఁత గుండియ ఝల్లనియె. కుసుమవృత్తాంతము విన్నంతన తనమనంబున నగ్గి దరికొనుడు దిగ్గనలేచి యిట్లు పలవించె. ఆహా నాప్రాణమైన మగఁ డిట్లయిన నామనం బెరియదే. అవ్వారి నవ్వనజాక్షుఁడు తనకుఁ బ్రియంబు గల్గునెడ కర్పణచేసినఁ జేయుఁగాక. న న్నామునినాథుఁడు తూలనాడనేల. కలహమే కల్యాణమని జగంబుల

వెంట మెలఁగెడు మౌనికి నన్ను దూఱుట సహజమగుంగాని నాపతి వలదని యతనిని వారింపవలదా. తరుణుల తగులములు నమ్మఁదగదని పురుషులందురుగాని నిజముగాఁ బుఁషులే శరదంబుదచలచిత్తులు కావున వారిని నమ్మఁబోలునే. అని పనవిపనవి వెండియు శోకం బగ్గలం బగుడుఁ దన కిప్పుడు వాటిల్లిన యవమానమును దొల్లిటి మేలిమియుం దలంచి

'ఇన్నిదినంబులు న్నవతు లిందఱిలోఁ గడు గారవంబునం
గన్నియ నన్ను వల్లభుఁడు గన్నులఁ గప్పుకొనంగనుండి యా
వన్నెయు వాసియుం దఱిఁగి వారు ననం దల లెత్తిచూడఁగా
సన్నలఁ జాయలం బలుక సైఁతునె ప్రాణము లెంతతీపొకో'

యనియు నిట్టిమాటలు చెవుల న్వినఁబడియుఁ 'ప్రాణము దాల్చెదమేన నింతగా నోచితి నింక నెట్టివి కనుంగొన నెమ్మెయినున్నదాలనో యనియుఁ బలవించె. మునుపటి తన విభవఁబుఁం దలంచుకొని నామగఁడు కలలోను నామాఱు జవదాఁటవెఱచునే యేపదార్థం బును నాకొసంగక యొరులకియ్యఁడే యనియు నాతో నతఁడు సలిపిన వేడుక పను లన్నియు రుక్మిణిమాయలకుఁ జిక్కి మఱచెనో మగఁ డితులకు ధనమిచ్చి పుచ్చుకొన్న నోర్వవచ్చుఁగాని చనవిచ్చి పుచ్చుకొన్న నోర్వవచ్చునే యనియుఁ బరిపరివిధంబులఁ బరితపించి కోపగృహఁబునకుఁ జని మాసినచీర కట్టుకొని సొమ్ములూడ్చి పాఱవైచి తలకుఁ బట్టువెట్టి మంచముపై మేను వైచి 'గాఢమనోజనిషాదవేదన'చేఁ బొరలుచు 'మసకపుఁ బాముకాటుగతి మచ్చరమన్విస మగ్గలింపఁగ వెఱవెఱఁ గన్నుమూయుచుఁ గనువిచ్చుచు నగుచుఁ దలయూఁచుచుఁ బాన్పుపైఁ బడుచు నుసురంచు లేచుచు' నిప్ప గిదిం జెప్పరాని దుర్భరసంతాపకలంబునఁ బ్రాఁగుచుండె. 'తనకుఁ బ్రియఁబు గల్గునెడ కర్ణఁ జేసినఁ జేసెఁగాక' యని రుక్మిణిపేరుం జెప్పనొల్లక యిట్లు చెప్పుటచే నప్పడఁతి కెంతటి యసూయ యుండెనో తెలియఁదగు.

కృష్ణుండు వచ్చి తన్నెన్నియోవిధంబుల మృదువచనంబుల నుపలాలించియుఁ బ్రసన్నురాలుగాకున్న నత్తరుణి చరణంబుల వ్రాలి నమస్కరింప మానక్రోధావేశంబున నతనిశిరంబును వామపాదఁబునఁదన్నె. 'రతిచక్రేప్రవృత్తేతు నాస్తి శాస్త్రం నవక్రమః' అను ప్రాక్తనసహృదయోక్తిచందఁబున నట్టి సమయంబుల నంబుజాక్షులు మర్యాదలు పాటింతురే. పాదాహతిం బొరసి సరసిజాక్షుఁ డన్నలినాక్షితో నింకను సులలితవచనం బుల నాప్రాణమా ప్రణయకోపంబున నీవు తన్నినది నాకు మన్ననయ మెత్తనిచిగురుం బోలుచెన్నగునీపదము నొచ్చెనో యని చింతిల్లెద నింకనైనను గోపం బుజ్జగింపవే యని బుజ్జగించె. అప్పలుకులు ములుకులై యాశీవిషవిషంబుకంటె హెచ్చుగ నమ్మచ్చెకంటి మానసంబు నేర్పడొడంగె. అంత నాయింతివిన్న 'మే యఱదోఁపనిక్కి వీడినకచము

లను బల్మఱు వెఱదోపుచు బైటెఱంగు గ్రక్కునఁ జనుదోయిఁ జేర్చుచు జంకెన నెఱి చూపుచూచి యీ చందంబున మగనిం బరుసములాడెను ఈ నయగారపు బ్రియము లీపసలీ మొగమిచ్చహూటలేల. నిను నమ్మియుండిన ఫలంబిదె తోడనెక్కల్గె. ననుం జెనకి యాఅడి వెట్టిన నీయానసుమీ. పసులకాపరి భావజమర్మకర్మము లెఱుంగునే. ఇంక నిన్ను నమ్మను. ఈ బొంకులు భవత్ప్రియాంగనయగు రుక్మిణికి రుచించుఁగాని మాకు రుచింపవు. నీవు పుట్టఁగానే కల్లదనంబులు పుట్టె. మాయలునీకు వెన్నతోఁ బెట్టినవి. నేను బేల తనఁబున నిన్ను నమ్మి నా గుట్టును దేజమును బోఁగొట్టుకొంటిని. మునివల్ల భుండు నీ ప్రాణవల్లభను బొగడఁగా విని యుల్లసిల్లినవీనుల మా చవిగానిమాటలను వినవలసి వచ్చెనే. ఇఁక నీళమంతకరత్నమును నెవ్వతె ధరింప నోచియున్నదో. ఈ రైవతకాద్రి కేళి యేవనితకుఁ బ్రాపించునో. ఈ వసంతారామ కర్పూరకదళికాగారవసతి యేసుదతికిఁ దక్కునో. ఇఁక నన్నియు దిగనాడి యే నెందేనియుఁ జనుదాన. అని కావలసినంత వడ్డించె. న న్నెవ్వతిఁగాఁ జూచితివని మగని నదల్చె. అంత నక్కాంత డగ్గుత్తికచే మాటలాడఁజాలక క్రొంజివుళులు మెక్కి యెలుంగురాల్పడఁ గోయిలచాన క్రోల్చినవిన్న నువున ముద్దుముద్దుగా నేడ్చె. ఆప్పు డప్పుడ్డాక్షుఁడు తగినమంత్రము వేయఁ గఁటకదేటి యత్తరుణి ప్రసన్నచిత్తయయ్యె. నెలంతుక లలంతులం బెనువంతం బొరయుటయు నల తులన యూఅకుటయు స్వభావగుణంబుఁ.

సత్యభామ కోపముశమింపఁగానే దానిని ించుకయు మనంబున గణింపక మగ నికి మజ్జనాద్యుపచారములు సలుపఁగడంగి తన యుదాత్తగుణంబుఁ జూపెను. మగని కపచారాడులు సేయుటయే కాక తనయింటి కప్పు డరుదెంచిన నారదమహర్షికి నతఁ డంతకు మున్ను తన్ను నిందించినది మదిం దలఁపక యుదారభావంబున నాతిథేయ సత్కృతు లొనరించి భోజనాదివిధులు గావించి ప్రసన్నచిత్తయై యతనిచరణంబులకు నమస్కరించి తదీయాశీర్వాదంబులఁ గైకొనియె. సామాన్యముగాఁ దొయ్యలు లిట్లు చేయుట యరుదు.

మహిళలకు సహజగుణంబగు తాలిమిలేమి సత్యభామయందును గన్పట్టుచున్నది. కృష్ణుఁడు తనదేవేరితో దేవేంద్రుని నందనోద్యానమునందలి వైభవములను వర్ణించి చెప్పుచుండఁగా దాని నర్ధాంగీకారముగా వినుచు నావరవర్ణిని యావర్ణన లెంతసేపటికిని ముగియకున్న నన్నలినాక్షుంజూచి ప్రాణేశ్వరా యేల తామసంబుచేసెదవు. ఈ పారి జాతమహీజాతమును గ్రక్కునఁ బెల్లగించి మదీయభవన ప్రాంగణంబున నాటించి నీప్రతిన నెఱవేర్పుమాయని త్వరమాణయై పురికొలిపె. తరుణుల కొకవస్తువుపై మనసు పోయెనేని యది చేపడునందాఁక వారికి నిద్దుర పట్టదుకదా.

అయ్యుత్తమాంగన యుదాత్తగుణోత్తరయయ్యు నహంకార మా రమణికి వెన్నతోఁ బెట్టిన దగుటచే నా గుణ మామెను వదలక యప్పుడప్పుడు తలసూపుచునే యుండెను. పారిజాతవృక్షమును బెల్లగించికొని పోవఁబూనిన కృష్ణుని వనపాలకు లభిశ్లే పింప నతఁడేమో వచియింపఁబూన నతనిం గరసంజ్ఞను మాన్చి తానే వారితో గర్వోక్తులు పలికినచందముం గనుఁడు.

'వినుఁడు సురేశ్వరు వనపాలకులు వార్ధిఁ బొడమిన యీ దివ్యభూరుహమున
కింద్రాణి యెవ్వతె యింద్రుండు నెవ్వఁడు తోడియిందిరను గౌస్తుభము నెవ్వఁ
డధిపుఁడై ధరియించె నతఁడె చేకొనుఁగాక తెకతేర యిడియేమి యొకరిసొమ్మె
యిదె నాదువిభునిచే నీవదాన్యనగంబు నొడియించుకొని యేగుచున్నదానఁ
బలుకు లేటికిఁ దా వీరపత్నియేని, మీశచీదేవి తనము ప్రాణేశుఁ డైన
మఘవు నిటఁ బంపి సత్యభామావిధేయు, వలన మరలంగఁ గొనుఁటె పో వాసితనము

ఔరా సత్యభామగర్వోక్తులు. ఆమె చేసిన హేతువాదము లెంత యుక్తి యుక్తములుగా నున్నవో, వారిధియందుఁబొడమిన పారిజాతనగంబున కింద్రుఁడు నింద్రాణీయు నెట్లుపుధిలైరి. దానితోఁబుట్టిన లక్ష్మీదేవియుఁ గౌస్తుభమణియు నేప్రభువునకుఁ దక్కినో యతనికే యీవృక్షమును దక్కవఁయునని యుక్తులు నుడివి వాదించె. మదీయ విభునిచే దీనిని నపహరించికొని యరుగుచున్న దానఁగానఁ నేను వీరపత్ని నగుదును. మీ శచీదేవి వీరపత్ని యగునేని తనవిభు నిటకుఁబంపి మరల దానిని నావిభునివలనఁ గొని పోవఁదగును. అని యొడలెఱుంగని యహంభావముతోఁ బలికె. ఓహోఃనేనేమఱు పాటున 'నావిభునివలన' నని పైవాక్యమున వ్రాసితి. ఆ ప్రౌఢాంగన చెప్పినది 'సత్యభామావిధేయువలన' నియే. ఈమాటలో నెంతగర్వము కానవచ్చుచున్నది. తాను జెప్పినట్లాడువాఁడని భావము. నిక్కముగాఁ గృష్ణుఁడమ్మహాదేవి చెప్పినట్లంతయు నాడుచుండెను గావున సత్యభామావిధేయుఁడని తనమగనిని దాఁ జెప్పినది యొప్పే యగుంగాని తప్పుగాదు.

మఱియు నొండొక సందర్భమున సత్యభామాసముచితకార్యసమాచరణంబున నయ్యంబుజానన వినయంబున గర్వప్రాభవంబులు గోచరించెడు. పుణ్యకవ్రతపరి సమాప్తి యయిన పిదప నామదవతి కనకపాత్రములం గల్పనగము క్రొవ్వీరులను నించి రుక్మిణీ ప్రభృతులగు పదియాఱువేవురు సవతులకు వాయనము లిచ్చునపుడును, నామె దెస గర్వభావమును రుక్మిణియెడ హృదయతాపంబును సూక్ష్మదృష్టులకుఁ దప్పక గోచరించు.

ఇది యంతయు నిట్టులుండ సత్యభామ కొక పెనుమనఃక్షోభ కారణము మహాను భావుఁడగు నారదునిచేఁ గలిగె. వ్రతవిధానమంతయు గ్రమముదప్పకయు నేకొఱం

తయు లేకయు లెస్సగా జరిగినది. అమ్మహోత్సవముఁ జూడవచ్చినవా రెల్లరు మృష్టాన్న భోజనాద్యుపచారగౌరవములువడసి సంతసిల్లిరి సత్యభామ మనోరథము లన్నియు నీడే ఱెను. కాని మొదటికి మోసము వచ్చినది. ఈపుణ్యకవ్రతమును సాకల్యంబుగాఁ జేసిన యెడ 'ధనకనకవస్తుసమితియుఁ ధనయసమృద్ధియును గల్గి తానుంబతియును మనమున నజగొఱలెఱుఁగక యర్తరసులభైకసుఖము లందుదు' రని నారదుఁడు సత్యభామతో వ్రతాచరణమునకు ఫలంబుగా మున్నే చెప్పియుండెఁ గదా. ఇపుడేమైనది. సత్యభామ పరమోత్సాహ దోహలితాంతరంగయై మహావిభవంబున నమ్మహా వ్రతమును సాకల్యం బుగా ననుష్ఠించి యాగమోక్తంబు గావునఁ దనప్రాణేశ్వరునిం బారిజాతవృక్షముతోఁ జేర్చి కట్టి నారదునికి ధారాపూర్వముగా దానమిచ్చెను. నారదుఁడు కృష్ణునిం దనకింక రునిగాఁ గైకొని నిజస్వామిభావము ననుష్ఠించుచుండఁ గాంచి సత్యభామ యుల్లంబుదిల్ల వడియె ఇంకనేమున్నది. పారిజాతవృక్షమున కాశపడి ప్రాణేశ్వరుని మునివరుని కొసంగి యమ్మగువ వగవఁదొడంగె ఇఁక మదీయభర్తయొరులయధీనమైనపు డీకల్పవృక్షము నాకేల. ఈవ్రతము నాచరించుట కిదియా ఫలము. నారదుఁడొక్కొక్కటియా నాకుఁ దెచ్చిపెట్టుచున్నాఁడు. దైవమా యేమిసేయుదు. అని మనంబున నుత్తలంపడఁ జొచ్చె. అప్పు డయ్యువిద సవతు లొండొరుల మొగంబులు సూచుచు నిది యేమి యన్యాయము. ఇక్కలికి కొక్కతె కా కృష్ణుఁడు మగఁడు. మనకును మగఁడుంకాఁడా. మన మగనిని దానము చేటయుకు దీని కధికార మేమిగలదు. ఈ దాన మెట్లుచెల్లునో మూతము. అని గుజగుజలు వోవుచుండి రేమో. దీని నంతయుఁ గాంచి నారదుఁడు మందహాసాంచితవ దనుఁడై సత్యభామతో నిదిగో నీమనోహరుని నిచ్చెదం జేకొనుమని చెప్పె. అప్పలుకు లమృతంపుసోనలై యాచానపీనులంబడుటయు నపరిమిత ప్రమోదభరితాననయై యాత్మ భూషణవితానము లన్నియు నత్తపసికి నిష్క్రయంబుగా నిచ్చి తనప్రాణవల్లభుం గైకొ నియె. అప్పటి కప్పంకజాక్షి మనంబు కుమటఁబడియె. నారదుఁడు భగవంతుండగు కృష్ణునిఁ బెక్కుగతుల వినుతించి యరిగినపిమ్మటనే యమ్మించుఁబోణి గట్టెకితిఁ గదా యని నిరవధికానంభరిత చిత్త యయ్యె. తక్కిన యిందువదన లందఱును డెందంబు నమందానందఁబుఁ జెందిరి.

## శ్రీకృష్ణుఁడు

భగవంతుండగు కృష్ణుఁడు సాక్షాద్విష్ణువే యని యెఱుంగనివారు గలరే. అతఁడు దుష్టనిగ్రహశిష్టపరిపాలనంబునకును ధర్మసంస్థానమునకును భూలోకమున లీలా మానుషవిగ్రహుఁడై యవతరించె. మనుజుండై పుట్టినకతంబున నతండు మనుజుల ధర్మంబులను నాచారంబులను ననుష్ఠించె కావుననే మహర్షి పుంగవుం డగు నారదుఁడు

తనయొద్దకు వచ్చిన నతని కెదురుగవచ్చి రుక్మిణీయుతుండై నమ స్కృతులొనర్చి యాతిథ్యంబులు సలిపి మీరాకచే నేను గృతార్థుఁడనైతి నని సాగౌరవఁబుగా నుపచార వచనంబులు పలికె. సత్యభామాగృహంబున భోజనశాల కరుగునపుడు నారదుఁడు ము న్నుగా నడువఁ గృష్ణుఁడు సత్యభామసహితుఁడై యతనిపిఱుంద నడిచె. (2-17) తల్లి యగు నదితికి సతీయుతంబుగా నమస్కారంబుగావించె ఇట్లు కృష్ణుఁడు పూజ్యులదెస మనుజు లాచరింపవలసినవిధానంబులను స్వానుష్ఠానఁబుచే లోకుల కెఱిఁగించె

పారిజాతపుష్పఁబును దాను రుక్మిణి కిచ్చుట యెఱిఁగి సత్యభామ కోపావిల చిత్తయై యుత్తలపడుచుండఁగాఁ గృష్ణుఁడు మన మ్మిలో నిమ్మగువకుఁ గొండొక గర్వ శాంతి కావలసినదేయని తలఁచియుండునని మున్నే నుడివితిఁగదా. కావుననే యీలలి తాంగిచంద మొకయించుక చూచెద నంచు ధూర్తగోపాలుఁ డాదేవిపిఱుందనుండి యొక లోలలోచన వీచుచుండిన వనను దాఁ బుచ్చుకొని వీచుచుఁ బారిజాతకుసుమవాసనం బ్రక టించె. ఇది యాసుదతి నెక్కసక్కెము చేయుటయేకదా. ఇఁక నారదమునీంద్రుఁ తనచేఁ జేయించినపని తనకును సమ్మతంబనుటకు సందియము కలదే. దీనిం గాంచి యాచంచ లాక్షికిఁగో పశోకంబులు ద్విగుణితంబై తనతో నాబోటి మాటలాడకుండుటయుఁ నా నేమియు నెఱుంగని నిరపరాధికరణి నారమణితో నయగారపుఁబలుకులు పలుకఁదొడంగె. కృష్ణుఁడు డప్పుడు చెప్పినమాటలు నంది తిమ్మకవిచంద్రుఁడు చెప్పినయొప్పిదంబున మనము చెప్పలేము కావున నమ్మహాకవి వలననే యా పలుకుల నాలింతము.

ఇందునిభాస్య మైఁ దొడవులేల ధరింపవు నున్నగావలీ
వెందును మానలేవు తెలు పేటికిఁ గట్టితి వీటికారుచు
ల్కొందలిరాకుమోవిఁ దులకింపఁగఁజేయక యున్కి యేమి నీ
చందము వింతయయ్యెడు నిజంబుగ నా కెఱుఁగంగఁ జెప్పుమా.

మన మరయఁదలంచి యొకమార్గము వన్నితొ నవ్వుటాలకో
నను వెఱపించెదో యకట నాయెడ నిక్కము తప్పు కల్గెనో
వనజదళాయతాక్షి పగవాఁడనె నన్నిటు లేల చూడ వో
క్కనిమిషమైన నీవు దయఁ గన్గొనకుండిన నిల్వనేర్తునే.

ఇవియా కుపితురా లగు సత్యభామను నుపలాలించుమాటలు. ఇవి కడుపు మం డించుమాటలని కృష్ణునికిఁ దెలియదా తెలిసి యాచేడియ నేడ్పించి వేడుక చూడవలయు ననియే కృష్ణుం డిప్పగిదిం బుల్లకుట్టుమాటలు చెప్పెనని యొప్పుకొనఁదగు. ఇప్పలుకు

లప్పడఁతి కురిసినపుండుల నుప్ప వెట్టినయట్టులును గనగనమండు నగ్గిలో నేయివోసి
నట్టును నైయా దేవిమనంబును మఱియు దహింపఁ జొచ్చె.

అడియు నెఱుంగని వాఁడపోలెఁ గమలనయనుఁడు వెండియుఁ గాపట్యంబు వహించి

పలుకులఁ దేనె లుట్టిపడఁ బల్కువు నేఁడిది యేమి నాలుగ
న్నుల నునుసిగ్గు నూల్కొనఁ గనుంగొనవేల యురస్థ్సలంబుఁ జ
న్నుల నెదురొత్తి ముక్కువ నసుం బిగికౌఁగిటఁ జేర్పవేటికే
చిలుకలకొల్కి యెవ్వ రెడచేసిరి నీకిటు లేల చింతిలన్.

ఇదియుఁ జాలదని శపథవచనంబులు నుడువఁ బూని

మనమున మాటలం గ్రియల మన్నన లీనొకదాఁటు నెట్టికా
మినులకు గారవఁబు మెరమెచ్చులకై పచరిఁతుఁగాని పా
యని యనురక్తి నీయెడ యగ్గలమై కనుపట్టునాకు నీ
పనిచినపంపు సేయుటయుఁ బ్రాభవ మౌటది నీ వెఱుంగవే.

అనిపలికి యాభామినికిఁ గోపోద్రేకంబున వేయిమడుంగులు పెచ్చు కావించెఁ పాపమూ-సత్యభామను గృష్ణుఁ డీలీలఁ గరుణమాలి గేలిసేయుటం జూడ సత్యభామ దె. మనకు జాలి యొదయకుండునే పుష్పముం దనకొసంగక రుక్మిణి కొసఁగుటచేఁ గలి గిన యవమానమునైన నమ్మానవతి సైరింపనోపుంగాని ప్రాణపదమైనతనమగఁడే పైక నిన చందంబునఁ దన్నవమానించినదియకాక యిప్పుడు తన్ననునయించువానిపగిదిఁ దేనియ పూసిన విసపు ముంబుకులం బోని పలుకులు చెప్పి నొప్పించుటను సైరింపఁ జాలునే.

అంతటఁ గపటనటనాపరుఁ డగు కృష్ణుఁ డొండొకయుపాయంబు మనంబున నిశ్చయించి దీనివలన నేమి కలుగునో చూతమని దానిఁ బ్రయోగించె. అది చదురుస లెఱుంగుదురు కదా. అటుల క్కుటిలకుంతలచరణంబులపైఁ దనశిరంబుసోఁక సాఁగిలఁ బడి కృష్ణుఁడు నమస్కరించెఁగాని దానివలనఁ జింతితార్థసిద్ధి కాకపోవుటయేకాక నిజ శిరంబు తదీయవామపాదాహతిం జెందెనను విషమఫలంబును బొడమె. దానికి రసికశిఖా మణి యగుకృష్ణుఁడు వెనుదీయక నతినీపుణంబుగా

ననుఁ భవదీయదాసుని మనంబున నెయ్యపుఁగిన్కఁ బూని తాఁ
చినయది నాకు మన్ననయ చెల్వగునీపదపల్లవంబు మ
త్తనుపులకాగ్రకంటకవితానముఁ దాఁకిన నొచ్చునంచు నే
ననియెద సల్కమానువుగదా యిఁకనైన నరాళకుంతలా.

అని పలికె ఇంత మాత్రమున నాభామినికిఁ బ్రౌఢశాంతి యొదవునే. వ్యాధికిఁ దగిన మందు నిచ్చినంగదా రోగము కుదురును. ఇందాఁకను గృష్ణుఁడు పన్నిన యన్నియుపాయంబులును విఫలంబులయ్యె. సత్యభామ మగనిం బరుసము లాడఁదొడఁగి తనకడుపులో బ్రగిక్కఁబిసిన వెక్కసం బగు మచ్చరంపువిసమును వెడలఁబ్రక్కెను. అతనినిఁ గసిదీఱ యధేష్టముగా నుపాలంభించెను. అంతట గద్గదఁబుచే మాటలాడ శక్యము గాక యెలుఁగెత్తి యేడ్వఁదొడంగెను.

ఇఁక గృష్ణుఁడు మిన్నకున్నఁగార్యము తప్పునని యెంచి రోగనిదానంబునను సరించి యుచితౌషధప్రయోగము చేసెను. అటు లేడ్చుచున్నయన్నాతిని వనజాక్షుఁడు దననిండుఁగౌఁగిటం జేరిచి బుజ్జగించి యామె నునుఁజెక్కులజాఱు కన్నీరు కరంబునం దుడిచి నెయ్యముఁదియ్యము దోఁప నాప్తేయసీ యొకపుష్పంబునకై యేలయిట్లు పరితపించెదవు. నామాట వినుము. ఇంద్రునితో యుద్ధముచేసియైనను బారిజాతవృక్షమునే తెచ్చి నీయింటిపెరటిచెట్టుగా నాటింతు నిఁక నూఱడిల్లుమా యన యీమంత్రమువేసె. రోగము ప్రశాంతం బయ్యె. కృష్ణుఁడు పూనినకార్యమును సాధించి వైదగ్ధ్యంబునఁ జెన్ను మీఱె.

కృష్ణుఁడు రసికశిఖామణి యని నుడివితిమికదా. అతఁ డమరావతికిఁ బోయిన ప్పుడు వీథిని వచ్చుచుండఁగా నచ్చటియచ్చరలేమ లతనిం గాంచునప్పుడును వారితో సురతరంగిణియందు జలకేళి సలుపునపుడును దన రసికత్వంబును దేటపటిచె.

దేవేంద్రుఁడు త న్నెదిరించి యుద్ధముసేయ నతనిని దదీయసేనలతో జయించి యతని :వజ్రాయుధము నవలీలం బట్టుకొనిన సిగ్గును భయంబును జెంది పురందరుండు కృష్ణునికి బ్రొక్కి యేనపరాధిం గావుమాయని వేఁడఁ గోవిందుఁడు కృపాళుఁడై నీపారిజాతతరువు నిచ్చెదఁ గైకొనుమని పలికి నిజనిరుపమనిరవధికనిర్వ్యాజకరుణారసంబును శరణాగతవత్సరత్వంబును దెల్లంబుచేసె.

నారదమహామునీంద్రుండు కృష్ణుని సపారిజాతంబుగా దానముగొనిన నతనికిఁ గృష్ణుఁడు వశంవదుఁడగుటంజేసి యతఁడు వీణాద్యుప కరణంబులఁ దనపైఁ బెట్టి మోయించిన వానిని సంతసంబునఁ జేకొని యతఁడు పొమ్ము పొమ్మని పంపించిన నాకకొంత పోయిపోయి రమ్మురమ్మని చెప్పిన మరలజేరఁగవచ్చి తన కింకరత్వంబును నెఱవేర్చురీతిని నిజభక్తపరాధీనత్వముం బ్రకటించె

ఇటు లాభగవంతుని లీలావినోదంబులవలనఁ దదీయమాహాత్మ్యంబు దేటపడునట్లు కవిశిరోమణి యగు నందితిమ్మన యమ్మహాత్మునిచరితంబును నిపుణముగాఁ జదువరులకుఁ జవు లొదవించునటుల వర్ణించియునికి కరంబును సంస్తనీయంబు.

ఇందుఁ బుణ్యకవ్రతసమాచరణకథ యప్రసక్తమని కొంద ఱందురు. కాని యది సరికాదు. పారిజాతతరులబ్ధిచే సత్యభామ కొనరిన యుత్తమఫలంబులను నిరూపింపకున్న నది కవిదెసఁ గొఱంతయగు. పారిజాతమహీజాతమాహాత్మ్యం బందఱికిని దెలుపవలసి యుండు. తాఁ గోరినవస్తువు చిక్కెఁగదాయని సత్యభామయుల్లంబున నుబ్బునఁ దేలి యాడక యాయనర్ఘ్యవస్తువునే దానముచేయుట శ్రేయస్కరంబని యామె కెఱింగింప వలసియున్నది. వ్రతాచరణము శుభప్రదంబని జను లెఱుంగవలయు. రుక్మిణీదేవి కించుక ప్రాభవహాని కావలసి యున్నది కృష్ణుని భక్తపరాధీనత్వంబు దేటపడవలసి యున్నది. ఇటు లీకథను విపరించుటకుఁ బ్రయోజనము లున్నకారణంబున నిది యప్రసక్తమనంజనదు. సంస్కృత హరివంశమునం దీకథ యింకను విపులముగా నున్నది.

ఈ కావ్యమును రచియించుటయందు నందితిమ్మన మాఘకవికృతశిశుపాలవధ మహాకావ్యమును గొన్ని పట్టులఁ ననుసరించి యున్నాఁడు నారదునివర్ణన మగు 'సరిగమ పదనిస...' అనుపద్యమును శిశుపాలవధకావ్యమందలి

'రణద్భిరాఘట్టనయానభస్వతః, పృథగ్విభిన్నశ్రుతిమండలైః స్వరైః
స్ఫుటీభవద్గ్రామ విశేష మూర్ఛనా, మవేక్షమాణం మహతీం మహుర్మహుః'

అనుశ్లోకమతోఁ బోల్చిచూడనగు. శిశుపాలవధమునందు దేవీసహచరుఁడై కృష్ణుఁడు యాత్రవెడలెను. పారిజాతాపహరణమునందును సత్యభామసహితుండై సురపురంబున కేగెను.

ఇట్టికావ్యరత్నమును రచియించి తనకంకితము గావించిన నందితిమ్మనకుఁ బ్రబంధకర్తలం నందఱిలోను గృష్ణరాయఁడు త్తమస్థానము నొసఁగి సంభావింపక మనుచరిత్ర రచయితయగు నల్లసానిపెద్దనను నధికునిఁగాగ్రహించి యతని కాంధ్రకవితాపితామహుఁ డను బిరుదమిచ్చి కవిగండపెండేరమును నతనిపాదములందుఁదొడిగి మనుచరిత్రం బందు కొని పురంబేగింపఁబల్లకిఁ దాఁజేతఁ బట్టి యెత్తి యెదురైనచోఁ దనమదకరీంద్రము నిల్పి చేయూఁతయిచ్చి యెక్కించుకొని యిక్కరణిం బెక్కు తెఱంగుల నక్కవినాథుని గారవించెఁగాని సరసమసృణవచనరచనాధౌరేయుఁ డగు నందితిమ్మనకుఁ జతురంత యానమహాగ్రహారదానమాత్రసంభావనలు గావించి.

ఈ రెండుకావ్యములను నిష్పక్షపాతబుద్ధితో సహృదయులు పోల్చి చూతురేని యెల్లవిధంబులను మనుచరిత్రకంటెను పారిజాతాపహరణమహాకావ్యము కరంబు రసవంత మని గోచరించుము. అందు వస్త్వైక్యము లేదు. కథానాయకుఁడగు స్వారోచిషమనువు గ్రంథాంతిమ భాగముననే మనకుఁ గన్పడుచున్నాఁడు. వరూధినీప్రవరాఖ్యుల

యుపాఖ్యానము రసవంతమని పలువురు నుతింతురు కాని యది రసాభాసపూరితము. వరూధినీగంధర్వులసమాగమము నీతికి బాహిరము. మృగయావర్ణన మప్రసక్తము. అరుణాస్పదపురవర్ణనమున బ్రాహ్మణాదివర్ణనము లతిశయోక్తులతో నిండియున్నవి. అచ్చటచ్చట గొన్నిపద్యములుదక్క దక్కినవన్నియు గఠినపాకమున గూర్పబడినవి. భక్తిరసవర్ణన మల్పము.*

'నవోఽర్థో జాతిరగ్రామ్యా శ్లేషోఽక్లిష్టఃస్ఫుటోరసః
వికటాక్షరబంధశ్చ కృత్స్న మేకత్ర దుష్కరమ్'

అను బాణోక్తిలో జెప్పబడిన గుణంబు లన్నియు బారిజాతాపహరణకావ్యము నందు గలవు గాని మనుచరిత్రమునందు గన్పట్టవు మనుచరిత్రము పారిజాతాపహరణముతో నేచందమునను సరిరాదని నిస్సంశయముగా గంతోక్తిగా జెప్పవచ్చును. ఏవిషయంబున బరికించినను నీరెంటిలో బారిజాతాపహరణమునకే యగ్రస్థానము నొసంగదగియున్నది. మనుచరిత్రమును గృష్ణదేవరాయల కంకితముసేయక పెద్దనార్యు డొరుల కంకితము చేసియుండెనేని యేతత్కావ్యద్వయ తారతమ్యవిచారంబున కిచ్చట ప్రసక్తియే యొనరియుండదు. ఆంధ్రభోజుండగు కృష్ణరాయలే యీరెండు కావ్యములకు గృతిపతిత్వము నంగీకరించి యగ్రసమ్మానార్హుండగు నంది తిమ్మనను బెద్దనకంటె దక్కువగా బహుకరించుట రసికశిఖామణియు బండితుండును కవితా ప్రౌఢిణ్య ఫణీశుండును నగు కృష్ణరాయని దెస న్యూనతయని చెప్పవలసియున్నది. దీనికి గారణము లేవియో తెలియరావు. ఏమియున్నను గేవల మేతదుభయకావ్యతారతమ్యమాత్రపరిశీలనము చేయునెడ నంది తిమ్మనకవనంబుపై గృష్ణరాయలకు గౌరవాధిక్యము తప్పకయుండ దగు ననియు బెద్దనకంటె దిమ్మనకే యెక్కువ సమ్మానాదులు చేసియుండవలయు ననియు నట్లొనర్పమి యతనిదెస గొఱంత యనియు విబుధవర్యులకు దోపకమానదు.

ఇమ్మహాకవీశ్వరుని వచనంబులు నవ్యశిరీషకుసుమకోమలంబులు. మకరందరసాసారమధురంబులు. సకలజనమనోమోదసంధాయిక సరసగుణాలంకార విరాజితంబులు. సహృదయహృదయంగమలలితభావగాంభీర్యసురుచిరంబులు. అమృతంపు సోనలు.

---

* దీనియందలి గుణాగుణములను శ్రీయుతులగు కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికయందలి దశమసంపుటమునందు విపులముగా సయుక్తికముగా నర్చించి విమర్శించియున్నారు. వారి యభిప్రాయములతో నేను బూర్ణముగా నేకీభవించెద.

తేనియ తేటలు. ఈ కావ్యమును జదువఁ జదువఁ జవు లూరుచు వెండియుఁ జదువఁ దలంపు గలుగుఁ గాని తనవి యొదవదు.

ఇటు లీ యుత్తమకావ్యమును నిర్మించి రసికుల కమందానందంబు సమకూర్చునంది తిమ్మకవినాథుని కవితాప్రావీణ్యంబు నెంత వినుతించినం బోలదే. ఆంధ్రకావ్యములలోఁ బారిజాతాపహరణ మగ్రస్థానమును వహించి నిచ్చలు నిరుపమానంబై నెగడుఁ గాక.

ఈ వ్యాఖ్యానమును దొలుదొల్తఁ బ్రకటింపఁబూని కడపపురంబున శ్రీ వేంకటేశ్వరాలయంబున 5-2-1928 తేదిని నొక మహాసభం జేర్చి నాదెస ననూనప్రేమాదరంబులు నెఱపి నన్ను గారవించిన మన్మిత్రులు శ్రీయుతులగు జనమంచి శేషాద్రిశర్మ గారు, విరూరు పిచ్చయ్యగారు, కుసుడి గుండురావుగారు, కౌకూరు శ్రీనివాసరావుగారు పీఠికని నమ్మహాసభయం దగ్రాసనాధిపత్యంబు వహించి నన్ను బహూకరించిన మన్మిత్రులు గవిసార్వభౌమ బిరుదాంచితులు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికిని నీ వ్యాఖ్యానముంగూర్చి నాకుఁ బలుదెఱంగులఁ దోడ్పాటు గావించిన మదీయ మిత్రుల కెల్లరకును గృతజ్ఞతాతరంగిత హృదయుండనై ధన్యవాదంబులు గావించుచున్నాఁడ.

శ్రీ కృష్ణాయ నమః.

నాగపూడి - కుప్పుస్వామయ్య.

Cell No: 07 07 27172

# అనుబంధములు

(అ) ఈ వ్యాఖ్యానమునందు నేను గావించిన సవరణలు.

(ఆ) నే నంగీకరించిన పాఠములు.

(ఇ) సంస్కృతవ్యాకరణ సాధ్యశబ్దముల రూపనిష్పత్తులు.

(ఈ) నందిభిమ్మన సంస్కృతహరివంశము ననుసరించిన పట్టులు.

(ఉ) సంస్కృతహరివంశమునకును పారిజాతాపహరణమునకును గల కథాభేదములు.

(ఊ) వ్యాఖ్యానమున నుదాహరింపఁబడిన గ్రంథముల నామములు (సంస్కృతము)

(ఋ) గ్రంథనామములు చేర్కొనఁబడని ప్రమాణములు (సంస్కృతము)

(ఏ) తెలుగు గ్రంథముల నామములు.

(ఐ) పద్యానుక్రమణిక.

## ఈ కావ్యమునందు నేను గావించిన సవరణలు:

| ఉన్నపాఠము | సవరణ |
|---|---|
| 1- 28 వరభట–పరభట | |
| 1- 42 వాసిఁబెనంగఁగ–జెలంగఁగ | |
| 1- 95 పరస్పరావేల్లనములు–పరస్పరా | [న్వేషణములు |
| 1-102 కోపోద్యోగమున–కోపోద్వేగమున | |
| 1-110 నల్గడలు నారసి–నల్గడలుఁ గన్గొని | |
| „– „ బాష్పకళికా–బాష్పకణికా | |
| 1-126 నడికింపకు–నుడికింపకు | |
| 1-134 బొగల–బొగుల | |
| 1-138 హృదయారంగన్నయాచార–రజ్య | [న్నయాచార |
| 1-140 రణవీక్షిత–రణవిక్షత | |
| 2- 15 క్షోభవిభ్రమ–విభ్రమ | |
| „– „ సమయనిర్గత–నిర్గమ | |
| 2- 36 నెపంబున–నెవఁబున | |
| 2- 39 నేలపురుటింటి–నెలపురుటింటి | |
| 2- 53 బొడమె(న్వేగురుఁజుక్క–) - బొలి | [చెన్ |
| 2- 55 ఫణితులు–భణితులు | |
| 2- 65 స్వాపక్రియాదోలికల్–క్రియాలో | [లికల్ |
| 2- 73 ధారుణి–ధారిణి | |
| 2- 85 యామికీకృత–కృతి | |
| 3- 38 నొక్కి–దేవతా–నొక్కి–వేదేవతా | |
| „ శౌండీర్య / శౌండర్య —శౌండీరు | |
| 3- 41 (యమకామినీ) ధూమోద్గీర్ణ– | ధూమోర్ణా |
| 4- 17 వృత్తి నరుగన్–వృత్తిఁ దిరుగన్ | |
| 4- 46 రాక్షసాలితిలకాంచద్ధీధితిన్–రాక్ష | సాసిలతికాంచద్ధీధితిన్ |
| 5- 8 నిర్ణిరోధ–నిర్నిరోధ | |
| 5 64 నాత్మకీయంబైన | |
| 5- 70 విడంబిత / విడంబిక —విడంబక | |
| 5- 95 శ్రీవరవరపదహృత–శ్రీవరవర | [వరహృత |
| 5- 96 జనికర్మీకర్షణా–జనివల్మీకర్షణా | |
| 5-104 గోమేధిక–గోమేదక | |

# (ఆ)

## నే నంగీకరించిన పాఠములు;

(సీ) గుఱుతు గలవి సీతారామాచార్యులు కావించిన సవరణలు.

(వే) „ వేంకటరాయశాస్త్రులు కావించిన సవరణలు.

(*) „ నేను గావించిన సవరణలు. తక్కినవి ప్రాచీన పుస్తకములోని పాఠములు.

| ఉన్నపాఠము | సవరణ |
|---|---|
| *1- 2 ఔదల–ఔఁదల | |
| *1- 7 కాంచెదుర్వసున్–కాంచెఁ దుర్వ | |
| 1- 10 వంతలు–వ్రంతలు | [సున్ |
| *1- 26 గాధాధఃకరణ–గాథాధఃకరణ | |
| 1- 35 నృపవల్లభు–జనవల్లభు | |
| 1- 56 వెసఁ జిందు–వెదచిఁదు | |
| 1- 85 ముళ్లమాటలుకలహమె–మాటలఁ | |
| | [గలహమె |
| 1- 93 తొలుఱన్ముము–తొలిజన్ముము | |
| 1- 94 కూడియాడి–కూడిమాడి | |
| 1- 95 చంద్రికావళీ–చంద్రికాకేళి | |
| *1-104 తత్తరంబు–తత్తఱంబు | |
| 1-110 బుఱడింపన్–బురుడింపన్ (సీ) | |
| *1-113 పడఁబెట్టుచు / వడినెట్టుచు | పడిఁగట్టుచు |
| 1-120 పాటలకాంత–పాటలకాంతి | |
| 1-122 గగుర్పొడవఁగ–పొడవఁగ (సీ) | |
| 1-140 లేపక్యత–లేపక్యతి | |
| 2- 11 వెలిం బొరయ–బొలయ | |
| 2- 19 గురుకరింప–గులకరింప | |
| 2- 20 చేతులకుఁదార్చు / చేతులకువార్చె | చేతులను దేల్చె (సీ) |
| *2-36 కజ్జలముల్నచ–కజ్జలవన్నవ | |
| 2-42 గొలపండి–గెలపండి | |
| 2-43 గ్రుచ్చుచో–గూర్చుచో | |

| ఉన్నపాటము | సవరణ |
|---|---|
| 2-50 కాజిపువ్వులు–జాజిపువ్వులు (వే) | |
| 2-52 జలపూఁత–జలపోఁత | |
| „ గప్పురంపుఁగొప్పెల–గుప్పెల | |
| * „ నవయవంబులపై–నపయవంబులతో | |
| 2- 59 వోకాడి–వోనాడి | |
| 2- 60 క్రైకొనె–క్రైకొన | |
| 2- 61 మండలాంత–మండలాంక (వే) | |
| 2- 75 అఁటుంచు–అటుంచు | |
| 2- 80 పసిడికాముల–కాముల | |
| 2- 86 యామరుత్కధరము–యామరు | |
| | [త్కధరము |
| 2- 96 బచ్చికతిడి–బచ్చికఁదెండి (వే) | |
| 2-100 చొట్టి–చోటి | |
| *3- 3 అంతకమున్న–అంతకుమున్న | |
| 3- 5 తత్కశలంబె–తత్కశలంబు | |
| 3- 18 గనుఁగొనుడుం–గనుఁగొనుచుం | |
| 3- 19 మౌక్తికాళులన్–మౌక్తికావళుల్ | |
| 3- 31 పికిలి–పెకలి | |
| *3- 32 మానరోరి–మానురోరి | |
| 3- 51 పరువంబుగాఁగ–పరువంబుగాక | |
| 3- 56 గమియఁగా-గమువఁగా (సీ) | |
| 3- 61 మరువ్యాతా–మరుద్వ్యాధా | |
| 4- 10 గవుంగిటం–గవుంగిలం (వే) | |
| 4- 16 జలములు తారతారక–జలముల | |
| | [దారదారక (సీ) |

4- 16 ప్రేంకనమునకు—ప్రేంకనము
నన (వే)
4- 17 కందుకాహతి—కర్ణికాహ్వతి (వే)
4-20 శీధురసమున్-శీదురసముల్
4-38 చీకుబండల-జిక్కుబండల (సి)
4-44 కిన్నరద్వయంబు-ద్వయములు (వే)
4-49 బీరెండ-బీజెండ (సి)
4-56 కుసుమకోమలి-కుసుమకోమల (వే)
4-64 సంధిత్సా-సందిత్సా
4-66 (గణయ)కంకణ-కంపణ
4-72 బట్టకపట్టగ-బట్టగబట్టగా
5- 7 యసురాంగములన్-యసురాంగక
[ముల్
5-13 శిథిలితానువిద్ధులగు-శిధిలతానువిద్ధు
|లగు
5-17 నిశామన్యంబు-నిశమన్యంబు (వే)
5-20 నానగ ద-నానగేడి
5-28 బోరనం-బోరునం
5-35 ద్వాదశాత్మప్రఖరతకరోపమ్యమై-
ద్వాదశాత్మప్రకరఖరకరోపమ్యమై
5-38 గేలశతపత్ర-గేలిశతపత్ర
*5-87 ప్రగ్గులకాండై)రి-గగ్గులకాండైరి
5-94 మునివర్య-మునివార
5-96 రాత్రిణ్ణాచిర-రాత్రినాంచిత (వే)
,, భామితాక్ష-భామితాజ్ఞి

# (ఇ)

## సంస్కృత వ్యాకరణ సాధ్యశబ్దములు; వానికి సూత్రసహిత రూపనిష్పత్తి వివరణము:—

### 1. దర్శణత్ (1-12)

ఆచారార్థే క్విబంతా చ్ఛతృప్రత్యయః—
సర్వప్రాతిపదికేభ్యః క్విబ్వావక్తవ్యః —అని వార్తికము.

### 2. సుభగంభావుక (1-25)

(సూత్రమ్) కర్తరిభువః ఖిష్ణుచ్ఖుకఞౌ (3-2-57)
ఆఢ్యాదిషుచ్వ్యర్థేష్వచ్వ్యంతేషు భవతేరేతౌ స్తుః-అనాఢ్యఆఢ్యోభవతీతి ఆఢ్యంభవిష్ణుః-అఢ్యంభావుకః-సుభగంభావుకః (అత్రఖుకఞ్).

### 3. కూలముద్రుజ (1-28)

(సూ) ఉదికూలే రుజివహోః (3-2-31)
ఉత్పూర్వాభ్యాంరుజివహిభ్యాం కూలే కర్మణ్యుపపదేఖశ్స్యాత్-కూల ముద్రుజతీతి కూల ముద్రుజః-(కూల ముద్వహః)
(సూ) అరుర్ద్విషదజన్తస్యముమ్ (6-3-67) ఇతిముమాగమః

### 4. ఆముష్యాయణ (1-28)

(సూ) అలుగుత్తరపదే (6-3-1)
(సూ) షష్ట్యా ఆక్రోశే (6-3-21)
(వా) ఆముష్యాయణా ముష్యపుత్త్రికా ముష్యకులికేతిచ:
ఆముష్యాపత్యం-ఆముష్యాయణ:-నడాదిత్వాత్ఫక్.

### 5. నేదిష్ఠ (1-29)

(సూ) అతిశాయినేతమబిష్ఠనౌ (5-3-55)
(సూ) ఆంతికభాథయోర్నేదసౌధా (5-3-63)

### 6. తుందపరిమృజ (1-29)

(సూ) తుందశోకయోః పరిమృజాపనుదోః (3-2-5)
తుందశోకయోః కర్మణో రుపపదయో రాభ్యాంకస్స్యాత్-ఆలస్యము

ఖాహరణయో రితివక్తవ్యం - తుందంపరిమార్ష్టితి తుందపరిమృజోఒలసః

(శోకాపనదః - సుఖస్యాహర్తా)

7. విస్మమర (1-30)

(సూ) సృఘస్యదఃక్మరచ్ (3-2-160)

స్మమరః - ఘస్మరః - ఆదకరః

8. జనతా (1-32)

(సూ) తస్యసమూహః (4-2-37)

(సూ) గ్రామజనబంధుసహాయేభ్య స్తల్ (4-2-43)

గ్రామతా - జనతా - బంధుతా - సహాయతా (సమూహాత్థేతల్)

9. వర్ధిష్ణు (1-33)

(సూ) ఆఙ్కృఞ్ నిరాకృఞ్ ప్రజనోత్పచోత్పతోన్మదరుచ్మపత్రిప వృతువృ

ధు సహచర ఇష్ణుచ్ (3-2-166)

అలంకరిష్ణుః.....వర్తిష్ణుః.....వర్ధిష్ణుః

10. విశ్వజనీన (1-48)

(సూ) ఆత్మన్విశ్వజనభోగోత్తరపదాత్ఖః (5-1-9)

(సూ) ఆతాధానౌఖే (6-4--169)

ఏతాఖేప్రకృత్యాస్తుః - ఆత్మనేహిత మాత్మనీనం-విశ్వస్మైకనాయ హితం

విశ్వజనీనం - అధ్వనేహితం - అధ్వనీనం.

11. వళంవద (1-55)

(సూ) ప్రియవ శేవదఃఖచ్ (3-2-38)

(సూ) అరుర్ద్విషదక స్తస్య ముమ్ (6-3-67) ఇతి ముమాగమః

12. తావకీన (1-67)

(సూ) యుష్మదస్మదోరన్యతరస్యాంఖఞ్చ (4-3-1)

(సూ) తస్మిన్నణిచయుష్మాకౌ (4-3-2)

యౌష్మాకీణః - యౌష్మాకః - ఆస్మాకీనః - ఆస్మాకః

(సూ) తవకమమకా వేకవచనే (4-3-3)

ఏకార్థవాచినోర్యుష్మదస్మదో స్తవకమమకౌ స్తః - ఖఞ్యణిచ - తావకీన-

తావకః; మామకీనః - మామకః.

13. ఆతిథేయ (2-17)

(సూ) పథ్యతిథివసతిస్వపతేర్ఢఞ్ (4-4-104).

పథిసాధు - పాథేయం; అతిథౌసాధు - ఆతిథేయం;

వసనం - వసతిః - తత్రసాధు - వాసతేయీ - రాత్రిః;

స్వాపతేయం - ధనం.

14. అపలితం కరణ (2-34)

(సూ) ఆధ్యసుభగస్థూలపలితనగ్నాంధప్రియేషు చ్వ్యర్థేష్వచ్వీ

కృఞఃకరణేఖ్యా (3-2-56)

ఆధ్యంకరణ-సుభగంకరణ-పలితంకరణ-ఆంధంకరణ.

15. అసూర్యంపశ్య (2-69)

(సూ) అసూర్యలలానయో ర్దృశితపోః (4-2-36)

అసూర్యమిత్యసమర్థసమాసః దృశి నానఞస్సంబంధాత్-

సూర్యం నపశ్యం తీత్యసూర్యంపశ్యా రాజదారః-

లలాటంతపః—సూర్యః.

16, పశ్యతోహర (2-72)

(సూ) అలు గుత్తరపదే (6-3-1)

(సూ) షష్ఠీ చానాదరే (2-3-38)

(వా) వాగ్దిక్పశ్యద్భ్యో యుక్తిఃదండహరేషు

వాచోయుక్తిః - దిశోదండః - పశ్యతోహరః - (పశ్యంతంజనమనాదృత్య

హరతీ త్యర్థః).

17. పాథేయ (2-90)

13-ఆతిథేయ శబ్దవత్.

18. అధ్వనీన (2-91)

10-విశ్వజనీన శబ్దవత్.

19. అష్టాపద (3-41)

(సూ) అష్టనస్సంజ్ఞాయాం (6-3-125); ఇతి దీర్ఘః

అష్టసు లోపోపపదం వ్రతిష్ఠాయస్యేతి.

20. వాశతేయీ (3-41)

13 అతిథేయశబ్దవత్.

21. ప్రవాశత్పద (3-41)

1 దర్పణత్. రూపవత్

22. శర్కరిల (3-60)

(సూ) దేశేలుబిలచౌచ (5-2-105)

చాదణ్ మతుప్చ-సికతాస్సంత్యస్మిన్దేశే సికతా ;-సికతిలః-సైకతః-సికతావా-ఏవం శర్కరేత్యాది.

23. సర్వాంగీణ (4-87)

(సూ) తత్సర్వాదేః పథ్యంగకర్మపత్రపత్రం వ్యాప్నోతి (5-2-7)

సర్వాదేఃపథ్యాద్యంతాత్ ద్వితీయాంతా ట్ఠస్స్యాత్ సర్వపథాన్వ్యాప్నోతి-సర్వపథీనః-సర్వాంగీణః-సర్వకర్మణః సర్వపత్రీణః-సర్వపాత్రీణః.

24. పాణింధమ (4-90)

(సూ) ఉగ్రంపశ్యేరమ్మదపాణింధమాశ్చ (3-2-37)

ఏతే నిపాత్యంతే-పాణయోధ్మాయం తేస్మిన్నితి పాణింధ మోఽధ్వా-అంధకారాద్యావృత ఇత్యర్థః-తత్రహి సర్వాద్యప నోదనాయపాణయశ్శబ్ద్యంతే.

25. భిదేళిమ (4-90)

(సూ) తవ్యత్తవ్యానీయరః (3-1-96)

ధాతో రేతే ప్రత్యయాస్స్యుః

(వా) కేళిమర ఉపసంఖ్యానం.

పచేళిమామాషాః-పక్తవ్యాః; భిదేళిమా స్సరయాః-భేత్తవ్యాః కర్మణిప్రత్యయః.

26. నిశంమన్య (5-17)

(సూ) ఆత్మమానే ఖశ్చ (3-2-83)

స్వకర్మకేమననేవర్తమానాన్మన్యతేః సుపి ఖశ్స్యాత్-చాణ్డినిః-అనిశాం నిశామతి మన్యతే.

27. ఘుస్మర (5-22)

7. విస్మరశబ్దవత్

28. పతయాళు (5–55)

(సూ) స్పృహిగృహిపతిదయి నిద్రా తంద్రాశ్రద్ధాభ్య ఆళుచ్ (3-2-158)
అద్యాస్రయశ్చరాదా వదంతాః; స్పృహయాళుః-
పతయాళుః-దయాళుః-నిద్రాళుః-తంద్రాళుః-శ్రద్ధాళుః.

29. అత్మసీన (5–64)

10. విశ్వజసీనశబ్దవత్.

30. భంజిత (5–98)

నివృత్తప్రేషణాద్భంజధాతోర్ణిజంతాత్కర్మణి క్తప్రత్యయః,

31. వర్ష్ణు (5–105)

9. వర్ధిష్ణుశబ్దవత్.

32. ఏకచ్ఛత్రిత (5-107)

ఏకచ్ఛత్రం-ఇత్యస్మాత్కరోత్యర్థేతత్కరోతి తదాదష్టే ఇతిణిచ్-
తస్మాత్కర్మణి క్తప్రత్యయః.

# (ఈ)

నందితిమ్మన పారిజాతాపహరణంబున సంస్కృతహరివంశము ననుసరించినపట్టులు:—

| పారిజాతాపహరణము. | హరివంశములోని శ్లోకములు |
|---|---|

1-57-సీ-జలజాక్షియది.....ఉమాదేవవరశ్యేష్టాహిమాచలసుతాసతీ
ధారయేదీశ్వరీనిత్యం పుష్పాణ్యేతానిసుప్రభే
అదితిశ్చసపౌలోమీమహేంద్రసురతారణీ
షోడశస్త్రీసహస్రాణాంమధ్యేఖల్వద్యవర్తసే
అద్యేష్టాం వాసుదేవస్య వేద్మిత్వాంభోజనందిని
ప్రకాశమద్యసౌభాగ్యమనివార్యం యశశ్చతే
అద్యాహమవగచ్ఛామి సర్వథా సర్వశోభనే
ఆత్మాద్వితీయఃకృష్ణస్యభోజేత్వమితిభామిని
త్రైలోక్యరత్న సర్వస్వమద దద్యత్తవాచ్యుతః
అలంకృతంపుష్పమేతత్సంసర్గా త్తవసర్వథా
స్రవత్యపితథాగంధానీప్సితాన్ప్రీతివర్ధనాన్.

—అధ్యాయము 124.

1-59 క. పరిమళము సెడదు.....అమ్లాన మేత త్సతతం పుష్పంభవతి కామిని. "

1-61 చ. అడిగినయంతలో.....బుభుక్షావాపిపాసావా గ్లానిర్వాప్యథవా జరా
దేవవద్ధారయంత్యాస్తే స్వచ్ఛందేనభవిష్యతి. "

1-62 చ. కువలయపత్రనేత్ర.....సపత్న్యస్తేగుణోపేతే సర్వాః సర్వేశ్వరప్రియే
అవమానావసేకేనత్వయాసిక్తాద్యభామిని. "

1-63 క. నెలకొనివేసవి.....శీతోష్ణచేప్సితేదేవి పుష్పమేతత్ప్రయచ్ఛతి. "

1-66 ఉ చక్కనిదానవంచు...అద్యసాక్షాజితీదేవి జ్ఞాస్య త్యవరవర్ణినీ
సౌభాగ్యాఢ్యాంసదావేత్తియాత్మానంసుభగాసతీ. "

1-67 క. ధరియించిన.....పూర్ణేసంవత్సరేదేవిపుష్పమేత త్తవాంతికాత్
నివర్త్స్యతే తరువరం సమయేన ప్రయాస్యతి. "

1-58 తే. అనుచు.....తచ్ఛ్రుత్వాసు నిఖిలం ప్రేష్యాభిః స్త్రీస్వభావతః
ప్రకాశీకృతమేవాసీ ద్విష్టోరంతఃపురే తదా. "

1-69 ఉ. అందఱలోన.....అర్ఘేతిపుత్రీమాతేతి జ్యేష్ఠేతిచసమాగతాః
ప్రాయేణప్రవదంతిస్మ హృష్టాదామోదరస్త్రియః. "

1-70 తే. వారిలోపల.....రూపయౌవనసంపన్నా సౌభాగ్యేనచ గర్వితా. "

1-82 చ. అనవిని..... జగ్రాహరోషాకులితేనచేతసా
వహ్నే శ్శిఖాశ్రీరివవర్ధితాననా.

1-84 చ. అతులమహా.....యత్పారిజాతకుసుమంద త్తవాన్నారద స్తవ
తత్కలేష్టజనేద త్తం త్వయాహంపరివంచితా
స్తోతవ్యాయదితావత్సా నారదేనతవాగ్రతః
దుర్భగోఽయం జనస్తత్కిమర్థమనుశబ్దితః.

—అధ్యాయము. 126

1-96 క. అని వగల మిగుల....దందహ్యమానా జ్వలనేనవర్ధతా
సేర్ష్యాసమత్తేనగతప్రభేవ
క్రోధాన్వితా క్రోధగృహం వివిక్తం
వివేశతారేవ ఘనం సతోయమ్.

—అ. 124.

1-99 ఉ. మాసినచీర.....బద్ధ్వాలలాటేహిమచంద్రశుభ్రం
దుకూలపట్టంప్రియరోషచిహ్నం
పర్యంతదేశం సరసేనదేవీ
లిలేపసాలోలోహితచందనేన
దీర్ఘోపధానిశయనేఽపనీయ
విభూషణాన్యేకనిబద్ధవేణీ. "

1-101 చ. వెడవెడకన్ను.....సంస్మృత్యసంస్మృత్య శిరస్సరోషం
ప్రకంపమానాసముపోపవిష్టా
ప్రేష్యామధ్యగతాం క్రోధా
న్నిశ్వసంతీం ముహుర్ముహుః
పునరుత్థాయశయనాత్పతందేవ పునః పునః.

—అ. 125.

1-107 క. అని యనుమానించుచు..భీతభీతస్సశనకైర్వివేశ యదునందనః
అవకుంఠ్యయదావక్త్ర ముపధానేన్యవేశయత్. "

1-108 ఉ. కొందఱ.....ప్రేష్యాజనంసంజ్ఞయాథనాఖ్యేయౌస్మితిసంజ్ఞపన్.

1-109 ఉ. ఈలలితాంగి... ....గ్రహాయవ్యజనంచైవ స్థిత్వాసపరిపార్శ్వకః
శనై రవాసృజద్వాతం జహాసశనకైరివ. "

1-110 ఉ. అంతటఁబారిజాత ...సపారిజాతస్య పుష్పస్య సంస్పర్శేనాను వాసిత
బభారభగవాన్ గంధం దివ్యం మానుషదుర్లభమ్
అత్యద్భుతత మంగంధం జిఘ్రిత్వా విస్మయాన్వితా
అపాన్నృణోన్ముఖంసత్యా కిమేతదితిచాబ్రవీత్. ,,

1-111 క. తలవాంచిమగుడ ...తస్యాఃసుస్రావనేత్రాభ్యాం వారి ప్రణయకోపజం
కుశేశయపలాశాభ్యా మవశ్యాయజలం యథా ,,

1-115 ఉ. ఇంచునిశాస్య .....కిమర్థం కౌంకుమంవాసో మహారజనమేవద
నానుగృహాసిసుశ్రోణీ శుక్లంవాసోను గృహ్యతే
వాసస్యేతేతవాభీష్టే మహారజనకౌంకుమే
దేవాభిగమనా దూర్ధ్వం శుక్లం నేష్టం హితేప్రియే
కించానాభరణం గాత్రం సుగాత్రితవకథ్యతామ్,,.

1-117 చ. పలుకులఁ దేనెలు ...కిమునాభాషసేమాద్య ముఖేనోత్పలగంధినా
ఆర్ద్రాక్ష్ణాపిహి తావన్మాం కిమర్థంన నిరీక్షసే. ,,

1-118 చ. మనముల .....త్వదీయోహంయథాదేవి ఖ్యాతో జగతికింకరః
నా జ్ఞాపయసిమాం కిం త్వంపురేవ వరవర్ణిని
మనసా కర్మణావాచా వశ్యా మతిచరామ్యహం
స్నేహశ్చ బహుమానశ్చత్వామ్వతేఽన్యాసునా స్తిమే

1-125 ఉ. ఈనయగార.... ...వాఙ్మాత్రమివ పశ్యామి మాధుర్యం సంప్రయుజ్యతే
మయిస్నే హశ్చకృతక స్తవాన్యత్ర నకృత్రిమః. ,,

1-127 ఉ. గట్టివచేతులుం. ....శ్రుతంచాప్యథవాశ్రావ్యం దృష్టఃస్నేహఫలోదయః
నాహంత్వాంకిత వంధూ ర్తఃజ్ఞాసిష మరిందమ
అదృజ్ఞాతో సితత్పక్ష శ్చపలోజన వంచకః.

—అ. 126.

1-128 చ. మునిపతివచ్చి.....తామసౌషీత్సమక్షంతే ప్రియాంస కిలనారదః
తదశ్రౌషీచ్చహృష్టస్త్వం ప్రియాయాస్సం స్తవంకిల.,,

1-129 క. మానంబె తొడవు....మానార్థం జీవ్యతేలోకే సద్భిరిత్యుక్తవానసి
తదేవంసతినేచ్ఛామ జీవితుం మానవర్జితా. ,,

1-130 తే. తనదుకోఁదండ్ర.....యదద్రాక్షిద్ధిమాంశ్చ్రూర్ప్రహమానేవ నందినీ
అవజ్ఞాతాత్వయాద్రాక్షీన్నానం దౌర్భాగ్యకర్శితామ్

1-131 సీ. ఉవిదయెవ్వతె.....వసంతకుసుమైశ్చిత్రం సదారైవతకం గిరిం
ప్రియాభూత్వా ప్రియాభూతా కథంద్రక్ష్యా మ్యహం
జలక్రీడాంతవాంకస్థా దేవకృత్వామహోదధా ప్రునఃి
కథందౌర్భాగ్యమాపన్నా పశ్యేయమపి సాగరమ్.॥

1-133 ఉ. ఈసునఁ బుట్టి.....ఇతీద ముక్త్వాపునరేవశోభనా
ముయోచితోయం నయనోద్భవసంతీ
గ్రహాయపీతం హరివాససశ్శుభా
పటాంత మాధాయ ముఖే శుచిస్మితా.

—అ 125.

1-134 ఉ. ఆరమణీలలామ.....సమత్పత్యజలంత్ర పతితం వదనాంబుజాత్
ప్రతిజగ్రాహపద్మాక్షః కరాభ్యామపి సత్వరః ॥

1-135 ఉ. ఓ లలితేంద్రనీల.....పారిజాతస్యవుష్పాణి యదీచ్ఛస్యతి కోపనే
తదాదాతాస్మిసుశ్రోణి సత్యమేతద్బ్రవీమితే.

—అ. 126.

1-185 తే. వామలోచన.....స్వర్గాదిహానయిత్వాచ పారిజాతంఁదుమేశ్వరం
గృహే తేస్థాపయిష్యామి యావత్కాలంత్వమిచ్ఛసి.

2-16 క. చనుదెంచె.....అభ్యాజగామసస్నాత్వా మునిశ్రేష్ఠో మహోదధా. ॥

5-46 మ. బెరసెన్మేన }.....వృషోత్తమంపశ్యతాంవై వృద్ధానాం నాగమజ్జరా
5-47 క. విననేర్చిరి }.....యేంధాస్సవక్షుష స్సర్వే సంబభువుఃి క్షణాదివ
విరోగారోగిణశ్చాసన్ ఘ్రాత్వా గంధం వనస్పతేఃి.

—అ. 134.

5-52 సి. విరివిగా.....మనీషితేనసతరు రత్రోభవతి భారత
మహత్త్వాద్వాసుదేవస్యత దద్భుత మభూన్మహత్
కదాచిద్ద్వారకాం సర్వాం ప్రచ్ఛాదయతి భారత
కదాచిద్ధస్తహార్యస్తు భవత్యంగుష్ఠ సన్నిభఃి. ॥

5-89 క. సత్యముగ.....భోఃకేశవమదీయ స్త్వమద్భిర్దత్తోసిసత్యయా
సత్వంమామనుగచ్ఛస్వకురుష్వ యద్భవీమ్యహమ్.

—అ. 135.

5-86 (సీ. మేళవించినది. అనుపద్యములోని)

తే-పొమ్ము పొమ్మని .... .....ప్రథమఃకల్ప ఇత్యేవ మబ్రవీన్మధుసూదనః
ప్రజంతమనువవ్రాజ నారదంచ జనార్దనః
పరిహాసాన్ బహువిధాన్ కృత్వామునివర స్తతః
తిష్ఠస్వగచ్ఛామీత్యుక్త్వా పరిహాస విచక్షణః
అపనీయతతఃకంఠా త్పుష్పదామైన మబ్రవీత్. ,,

## (ఉ)

### సంస్కృత హరివంశమునకును పారిజాతాపహరణమునకును గల కథాభేదములు:

(1) సత్యభామను ననునయించుతోఁ గృష్ణుఁడద్దేవితో రుక్మిణి దగ్గఱ నే నపు డుండుటచే దాక్షిణ్యంబునఁ బారిజాతకుసుమఁబును నామె కిచ్చితి నిది యొకటే నేను నీకుఁ గావించిన యపరాధము. దీనిని క్షమింపవే యని వేఁడుకొనెనని సంస్కృత హరి వంశమున నుండగా, నండి తిమ్మకవి తన కావ్యంబునఁ గృష్ణుఁడు సత్యభామ చరణంబు లకుఁ బ్రణమిల్లెనని యు నా కోమలాంగి తదీయశిరంబులు వామపాదంబునఁ దొలఁగం ద్రోచెనని యు వ్రాసెను.

(2) సత్యభామ నేను దపఁబు సేయఁబోయెదను; నీకు నాపైఁ బశ్చాత్తాపము గలదేని దీని కనుజ్ఞయిమ్ము; భర్త యనుమతిలేక తనంతట సతిచేయు తపోవ్రతములు నిష్ఫలములు గాన నీ యనుమతిఁ గోరెదనని కృష్ణునడిగినట్లు హరివంశమున నున్నది. తెలుఁగున నిట్లు లేదు.

(3) నారదుఁడు సత్యాకృష్ణులను వీడుకొని యరుగునపు డమ్మునీంద్రునితోఁ గృష్ణుఁడు నీవు సురేంద్రునొద్దకుఁబోయి పారిజాత వృక్షమును నేఁగోరితినని చెప్పి దానిని నాతఁడిచ్చునట్లు సమ్మతింపఁజేయుమనియు నతఁడియ్యనినాఁ డతనియురంబును నా గదతో మోఁదుదుననియుఁ జెప్పుమనఁగా నతఁడప్పగిదిం జెప్పియు నప్పురందరుఁ డొప్పుకొనకున్న నారదునిచే దాని నెఱింగి కృష్ణుఁడు స్వర్గమునకుఁబోయి యింద్రునితో యుద్ధముచేసి యా వృక్షమును దెచ్చెనని హరివంశమున నున్నది. మన కావ్యమునందుఁ గృష్ణుఁడు నారదునితో నే నదితికుండలముల నద్దేవికిచ్చుటకై సురపురంబునకు వచ్చెద నని యింద్రునితోఁ జెప్పమని చెప్పినట్లున్నది.

(4) కృష్ణుఁ డమరావతికిఁబోవునపుడు సత్యభామను దోడ్కొనిపోయినట్లును నింద్రునిచే సత్కృతుఁడైనట్లును నందితిమ్మన చెప్పెను. హరివంశములో నిట్లు కానంబడదు. కృష్ణుఁడు పరమేశ్వరుఁగూర్చి తపం బొనర్చి పారిజాతహరణంబునకై వరంబు వడసినట్లు హరివంశమున నున్నయంశము తెలుఁగున లేదు.

(5) ఇంద్రోపేంద్రుల యుద్ధమును గాంచి లోకములు భీతిఁజెంద బ్రహ్మప్రచో దితులై యదితియుఁ గశ్యపుఁడును వారి సమరంబును వారించి రనియు నదితియే పారిజాతవృక్షమును ద్వారకకుఁ దీసికొనిపొమ్మని యనుమతినొసంగఁ గృష్ణుఁడు దానిం దీసికొనిపోయెననియు హరివంశమున నున్నది. తెలుఁగున వ్యత్యస్తముగానున్నది.

(6) నారదుఁడు కృష్ణుని సత్యభామవలన దానము గొని యతనితో మేలంపు మాటలాడి పదంపడి విడిపుచ్చినఁ గృష్ణుఁడు నారదునిదెసఁబ్రసన్నుఁడై వరముఁగోరు మని చెప్పిన నమ్మునిచంద్రుఁడు నీసాలోక్యము నిమ్ము. నేనయోనిజుఁడగునట్లును దేవ తలలో నేను బ్రాహ్మణుండ నగునట్లును వరమిమ్మనికోరిన భగవంతుం డవ్వరంబుల నొసఁగెనని హరివంశముననున్నది. పుణ్యకోత్పత్తిక్రమంబు దానిలోనతివిస్తృతముగా నున్నది. మన కావ్యమున నివి లేవు

(7) నంది తిమ్మన తనకావ్యమునందు సాయంప్రాతస్సమయచంద్రసూర్యో దయాస్తమయాది వర్ణనమును గృష్ణుఁడు రుక్మావతికి సత్యభామాసహితంబుగా నరుగుచో మెరుగగసిద్ధసాధ్యవిద్యాధరాదిచరగణవర్ణనంబును నాకపురీవర్ణంబును వైజయంత వర్ణనంబును దశావతారస్తుతియుఁ గృష్ణచరి తాత్మక స్తవంబును నందనారామవిహారవినోద జలక్రీడాదివర్ణనంబులును రసపోషణంబుకై కావించెను. అవి హరివంశమునఁగన్పట్టవు.

(8) నారదుఁడు కృష్ణుని విసుతించిన చిత్రరచనాత్మక స్తవముమూలమునందు లేదు.

ఇట్టిభేదము లింకను గలవు. దీనికిఁ గారణమునండితిమ్మన తాను సంస్కృత హరివంశమునందలి పారిజాతాపహరణకథ నాంధ్రీకరింపఁ బూనక యాయితివృత్తమును గైకొని స్వతంత్రముగాఁ గావ్యమును నిర్మింపఁ గడఁగుటయే. కాపున నీ రెంటికిని గల పోలికలను గ్రహింపవలయుఁగాని భేదములను బరికించుట తగదు.

# (ఉరి)

## ఈ వ్యాఖ్యానమున నుదాహరింపఁబడిన గ్రంథములు: — (సంస్కృతము)

| గ్రంథనామము | సూచి సంఖ్యా | అధ్యాయ సంఖ్యా | శ్లోక సంఖ్యా |
|---|---|---|---|
| అంగిరస్స్మృతి | 312 | 5 | 59 |
| అనర్ఘరాఘవము | 161 | 2 | 91 |
| అమరుకము | 69 | 1 | 121 |
| అమరకోశము | 9 | 1 | 9 |
| | 11 | 1 | 12 |
| | 16 | 1 | 19 |
| | 22 | 1 | 26 |
| | 24 | 1 | 29 |
| | 26 | 1 | 32 |
| | 62 | 1 | 109 |
| | 75 | 1 | 135 |
| | 81 | 2 | 1 |
| | 82 | 2 | 2 |
| | 83 | 2 | 8 |
| | 90 | 2 | 20 |
| | 104 | 2 | 42 |
| | 114 | 2 | 51 |
| | 125 | 2 | 53 |
| | 127 | 2 | 55 |
| | 129 | 2 | 59 |
| | 137 | 2 | 68 |
| | 138 | 2 | 68 |
| | 141 | 2 | 71 |
| | 145 | 2 | 79 |
| | 146 | 2 | 82 |
| | 148 | 2 | 85 |
| | 150 | 2 | 86 |
| | 150 | 2 | 87 |
| | 152 | 2 | 88 |

| గ్రంథనామము | సూచి సంఖ్యా | అధ్యాయ సంఖ్యా | శ్లోక సంఖ్యా |
|---|---|---|---|
| అమరకోశము | 154 | 2 | 88 |
| | 155 | 2 | 88 |
| | 156 | 2 | ,, |
| | 156 | 2 | ,, |
| | ,, | ,, | ,, |
| | ,, | ,, | ,, |
| | 157 | 2 | 88 |
| | ,, | ,, | ,, |
| | ,, | ,, | ,, |
| | ,, | ,, | ,, |
| | 161 | 2 | 91 |
| | ,, | ,, | ,, |
| | 163 | 2 | 92 |
| | 165 | 2 | 94 |
| | 168 | 2 | 99 |
| | 172 | 2 | 106 |
| | ,, | ,, | ,, |
| | 175 | 3 | 1 |
| | 178 | 3 | 8 |
| | 180 | 3 | 11 |
| | 186 | 3 | 21 |
| | 191 | 3 | 29 |
| | ,, | 3 | 30 |
| | 201 | 3 | 38 |
| | ,, | ,, | ,, |
| | 203 | 3 | 38 |
| | 204 | 3 | 38 |
| | 207 | 3 | 38 |
| | ,, | ,, | ,, |

## ఈ వ్యాఖ్యానమున నుదాహరింపఁబడిన గ్రంథములు:- (సంస్కృతము)

| గ్రంథనామము | సంపుటసంఖ్య | పుట సంఖ్య | పద్య సంఖ్య | గ్రంథనామము | సంపుటసంఖ్య | పుట సంఖ్య | పద్య సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| అమరకోశము | " | " | " | అమరకోశము | " | " | " |
| | 214 | 3 | 41 | | 305 | 5 | 48 |
| | 214 | 3 | 41 | | 313 | 5 | 61 |
| | 216 | 3 | 41 | | 350 | 5 | 105 |
| | 217 | 3 | 41 | ఆశ్చర్యచూడామణి | 214 | 3 | 41 |
| | 230 | 3 | 59 | ఆశ్వలాయనస్మృతి | 32 | 1 | 44 |
| | " | " | " | | 308 | 5 | 56 |
| | " | 3 | 60 | ఐతరేయోపనిషత్తు | 327 | 5 | 87 |
| | 235 | 4 | 6 | కఠోపనిషత్తు | 311 | 5 | 50 |
| | 249 | 4 | 30 | | 327 | 5 | 87 |
| | 254 | 4 | 41 | కవికల్పలత | 109 | 2 | 47 |
| | 257 | 4 | 47 | | 271 | 4 | 77 |
| | 259 | 4 | 49 | కాషసూత్రము (వాత్స్యాయనకృతము) | 67 | 1 | 121 |
| | 266 | 4 | 66 | " జయమంగళుని వ్యాఖ్యానము | " | " | " |
| | 267 | 4 | " | కాశీఖండము | 138 | 2 | 68 |
| | 267 | 4 | 67 | | 308 | 5 | 56 |
| | 268 | 5 | 69 | కావ్యచంద్రిక | 7 | 1 | 6 |
| | 273 | 4 | 79 | కావ్యప్రకాశిక | 334 | 5 | 87 |
| | " | 4 | 80 | కావ్యాదర్శము | 33 | 1 | 44 |
| | " | " | " | | 61 | 1 | 109 |
| | 276 | 4 | 86 | | 115 | 2 | 52 |
| | 283 | 5 | 6 | | 119 | 2 | 53 |
| | 284 | 5 | 9 | | 120 | 2 | 53 |
| | 291 | 5 | 14 | | " | " | " |
| | 292 | 5 | 18 | | 334 | 5 | 87 |
| | 294 | 5 | 23 | కాళిదాసుని దేవీస్తవము | 97 | 2 | 35 |
| | 295 | 5 | 25 | కిరాతార్జునీయము | 334 | 5 | 87 |
| | 297 | 5 | 30 | కుమారసంభవము | 69 | 1 | 122 |
| | 300 | 5 | 35 | | | | |
| | 300 | 5 | 36 | | | | |

ఈ వ్యాఖ్యానమున నుదాహరింపఁబడిన గ్రంథములు:—(సంస్కృతము)

| గ్రంథనామము | సంపుటము | సంఖ్య | పుట సంఖ్య |
|---|---|---|---|
| కుమారసంభవము | 70 | 1 | 123 |
| | 90 | 2 | 20 |
| | 120 | 2 | 53 |
| | 160 | 2 | 90 |
| | 161 | 2 | 91 |
| | 190 | 3 | 27 |
| కృష్ణకర్ణామృతము | 206 | 3 | 38 |
| కేనోపనిషత్తు | 325 | 5 | 87 |
| కౌషితకీబ్రాహ్మణోపనిషత్తు | 311 | 5 | 59 |
| | 311 | 5 | 87 |
| ఛాందోగ్యోపనిషత్తు | 311 | 5 | 59 |
| | ,, | ,, | ,, |
| | 325 | 5 | 87 |
| | 326 | 5 | 87 |
| తత్త్వరత్నాకరము | 123 | 2 | 53 |
| | 124 | 2 | 53 |
| తైత్తిరీయోపనిషత్తు | 311 | 5 | 59 |
| | 317 | 5 | 87 |
| | ,, | ,, | ,, |
| త్రికాండశేషము | 4 | 1 | 2 |
| | 216 | 3 | 41 |
| దశరూపకము | 64 | 1 | 114 |
| దక్షస్మృతి | 308 | 5 | 36 |
| ద్విరూపాదికోశము | 148 | 2 | 86 |
| ధ్వన్యాలోకము | 3 | 1 | 1 |
| | 336 | 5 | 87 |
| నలోదయము | 161 | 2 | 91 |
| నారదసంగీతశాస్త్రము | 159 | 2 | 89 |
| | 206 | 3 | 38 |
| నారాయణీయము | 297 | 5 | 30 |
| నారాయణీయము | 328 | 5 | 8 |
| నిమిత్తనిదానము | 48 | 1 | 73 |
| నీతిసారము | 331 | 5 | 87 |
| నైషధము | 158 | 2 | 88 |
| పద్మపురాణము | 196 | 3 | 37 |
| పరాశరస్మృతి | 312 | 5 | 59 |
| పాతంజలమహాభాష్యము | 354 | 5 | 109 |
| ప్రతాపరుద్రీయము | 246 | 4 | 22 |
| బృహదారణ్యకోపనిషత్తు | 311 | 5 | 59 |
| | 325 | 5 | 87 |
| | ,, | ,, | ,, |
| | ,, | ,, | ,, |
| | 326 | 5 | 87 |
| భగవద్గీత | 140 | 2 | 70 |
| | 310 | 5 | 59 |
| | 325 | 5 | 87 |
| | ,, | ,, | ,, |
| | ,, | ,, | ,, |
| | 326 | 5 | 87 |
| | ,, | ,, | ,, |
| | ,, | ,, | ,, |
| | 327 | 5 | 87 |
| | 327 | 5 | 87 |
| | 330 | 5 | 87 |
| | 340 | 5 | 94 |
| | 344 | 5 | 97 |
| భట్టికావ్యము | 350 | 5 | 105 |
| భరతశాస్త్రము | 163 | 2 | 92 |
| భవిష్యత్పురాణము | 297 | 5 | 30 |
| భాగవతము | 36 | 1 | 49 |

## ఈ వ్యాఖ్యానమున నుదాహరింపఁబడిన గ్రంథములు —(సంస్కృతము)

| గ్రంథనామము | పుట | పంక్తి | సంఖ్య |
|---|---|---|---|
| భాగవతము | 206 | 3 | 38 |
| | 331 | 5 | 87 |
| | ,, | ,, | ,, |
| | 347 | 5 | 101 |
| భాగురి | 76 | 1 | 138 |
| భామతి (వాచస్పతిమిశ్ర) | 310 | 6 | 50 |
| భామినీవిలాసము | 201 | 3 | 38 |
| భారతము | 161 | 2 | 91 |
| | 188 | 3 | 24 |
| | 216 | 3 | 38 |
| | 310 | 5 | 59 |
| | 312 | 5 | 59 |
| | ,, | ,, | ,, |
| | 328 | 5 | 87 |
| | 347 | 5 | 101 |
| భావప్రకాశము | 14 | 1 | 18 |
| | 29 | 1 | 42 |
| బృహత్సంహిత | 162 | 2 | 91 |
| మనుస్మృతి | 34 | 1 | 45 |
| మనోరమ | 47 | 1 | 70 |
| మాండూక్యోపనిషత్కారిక (గౌడపాదీయము) | 311 | 5 | 59 |
| మాఘకావ్యము | 97 | 2 | 35 |
| | 109 | 2 | 47 |
| | 119 | 5 | 53 |
| | 221 | 3 | 45 |
| | 235 | 5 | 87 |
| మార్కండేయపురాణము | 308 | 5 | 56 |
| ముండకోపనిషత్తు | 311 | 5 | 59 |
| ముద్రారాక్షసము | 293 | 5 | 21 |
| మహార్ణవము | 273 | 4 | 79 |
| మృగచర్మీయము | 164 | 2 | 93 |
| మేఘసందేశము | 194 | 3 | 34 |
| యాదవనిఘంటువు | 149 | 2 | 86 |
| | 160 | 2 | 90 |
| యాస్కనిరుక్తము | 310 | 5 | 59 |
| రఘువంశము | 70 | 1 | 123 |
| | 120 | 2 | 53 |
| | 158 | 2 | 88 |
| | 169 | 2 | 100 |
| | 184 | 3 | 17 |
| | 205 | 3 | 38 |
| | 218 | 3 | 41 |
| | 249 | 4 | 29 |
| రత్నశాస్త్రము | 83 | 2 | 8 |
| రసార్ణవసుధాకరము | 30 | 1 | 42 |
| | 39 | 1 | 53 |
| | 41 | 1 | 56 |
| | 42 | 1 | 56 |
| | ,, | ,, | ,, |
| | 43 | 1 | 56 |
| | 65 | 1 | 117 |
| | 68 | 1 | 121 |
| | 184 | 3 | 18 |
| | 319 | 5 | 74 |
| | 321 | 5 | 78 |
| రాజపుత్రీయము | 164 | 2 | 93 |
| రామాయణము | 50 | 1 | 82 |

## ఈ వ్యాఖ్యానమున నుదాహరింపఁబడిన గ్రంథములు:—(సంస్కృతము)

| గ్రంథనామము | సంపుటము | పుట | పంక్తి | గ్రంథనామము | సంపుటము | పుట | పంక్తి |
|---|---|---|---|---|---|---|---|
| రామాయణము | 57 | 1 | 98 | శ్వేతాశ్వతరోపనిషత్తు | 325 | 5 | 87 |
| | 68 | 1 | 121 | | 326 | 5 | 87 |
| | 187 | 3 | 21 | | " | " | " |
| | 222 | 3 | 46 | | " | " | " |
| లలితాసహస్రనామస్తోత్రము | 202 | 3 | 38 | | 328 | 5 | 87 |
| వసిష్ఠస్మృతి | 310 | 5 | 59 | సరస్వతీకంఠాభరణము | 7 | 1 | 6 |
| విశ్వప్రకాశము | 110 | 2 | 48 | | 29 | 1 | 40 |
| | 215 | 3 | 41 | సంగీతచూడామణి | 212 | 3 | 41 |
| విష్ణుపురాణము | 297 | 5 | 30 | సాహిత్యదర్పణము | 3 | 1 | 1 |
| | 346 | 5 | 100 | | 64 | 1 | 113 |
| వేదము | 131 | 2 | 60 | | 184 | 3 | 18 |
| | 132 | 2 | 60 | సారస్వతాలంకారము | 354 | 5 | 109 |
| | 161 | 2 | 91 | సౌందర్యలహరి | 119 | 2 | 53 |
| | 188 | 3 | 21 | స్కాందపురాణము | 308 | 5 | 56 |
| | 201 | 3 | 38 | హయశీర్ష పాంచరాత్రము | 290 | 5 | 13 |
| | 231 | 3 | 61 | హరివంశము | 37 | 1 | 49 |
| | 259 | 4 | 49 | | 44 | 1 | 58 |
| | 312 | 5 | 59 | | 285 | 5 | 30 |
| (మంత్రివర్ణము) | 327 | 5 | 87 | | 297 | 5 | 30 |
| శాకుంతలము | 69 | 1 | 121 | | 298 | 5 | 30 |
| | 166 | 2 | 95 | | 307 | 5 | 55 |
| శారదాతిలకము | 31 | 1 | 44 | | 330 | 5 | 87 |
| శారీరకమీమాంసాసూత్రము | 325 | 5 | 87 | హర్షచరితమ -పీఠిక | | | |
| శాశ్వతనిఘంటువు | 156 | 2 | 88 | హలాయుధనిఘంటువు | 218 | 3 | 41 |
| శుద్ధార్థచింతామణి | 312 | 5 | 59 | హఠయోగప్రదీపిక | 202 | 3 | 38 |

## 'ఆ' గుర్తుగల వ్యాఖ్యానానుబంధములోని ప్రమాణములు:

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| కవికల్పలత | 119 | 2 | 53 | రసార్ణవసుధాకరము | 125 | 5 | 53 |
| కాదంబరి | 256 | 4 | 46 | " | " | " | " |
| మానసోల్లాసము | 10 | 1 | 12 | సరస్వతీకంఠాభరణము | 68 | 1 | 131 |
| యాదవనిఘంటువు | 162 | 2 | 92 | సాహిత్యదర్పణము | 74 | 1 | 133 |

# (ఎ)

## గ్రంథనామములు పేర్కొనఁబడని ప్రమాణములు:—(సంస్కృతము)

| గ్రంథనామము | సంపుటసంఖ్య | సంపుటాంతర్గతసంఖ్య | సర్వసంఖ్య | గ్రంథనామము | సంపుటసంఖ్య | సంపుటాంతర్గతసంఖ్య | సర్వసంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| | 2 | 1 | 1 | | 163 | 2 | 93 |
| | 12 | 1 | 13 | | 165 | 2 | 94 |
| | 21 | 1 | 24 | | 178 | 3 | 7 |
| | ,, | ,, | ,, | | 181 | 3 | 12 |
| | 23 | 1 | 27 | | 182 | 3 | 13 |
| | 29 | 1 | 42 | | 183 | 3 | 15 |
| | 31 | 1 | 44 | | 184 | 3 | 17 |
| | ,, | ,, | ,, | | 186 | 3 | 21 |
| | 32 | ,, | ,, | | 188 | 3 | 24 |
| | 35 | 1 | 48 | | 225 | 3 | 51 |
| | 39 | 1 | 53 | | 236 | 4 | 9 |
| | 41 | 1 | 56 | | 272 | 4 | 78 |
| | 46 | 1 | 67 | | 309 | 5 | 59 |
| | 60 | 1 | 106 | | 312 | 5 | 59 |
| | 62 | 1 | 109 | | 313 | 5 | 59 |
| | 67 | 1 | 121 | | 316 | 5 | 67 |
| | 68 | 1 | 121 | | 317 | 5 | 70 |
| | 76 | 1 | 137 | | 324 | 5 | 86 |
| | 97 | 2 | 35 | | 329 | 5 | 87 |
| | 113 | 2 | 50 | | 338 | 5 | 93 |
| | 123 | 2 | 53 | | 343 | 5 | 96 |
| | 130 | 2 | 59 | | 345 | 5 | 98 |
| | 140 | 2 | 70 | | 346 | 5 | 100 |
| | ,, | ,, | ,, | | 347 | 5 | 101 |

అనుబంధములోనివి

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | 10 | 1 | 12 | | 74 | 1 | 33 |
| | 32 | 1 | 44 | | ,, | ,, | ,, |
| | 63 | 1 | 112 | | 157 | 2 | 88 |

# (ఏ)

## తెలుఁగు గ్రంథములు:—

| గ్రంథనామము | పుట సంఖ్య | పంక్తి సంఖ్య | పద్య సంఖ్య |
|---|---|---|---|
| అప్పకవీయము | 42 | 1 | 56 |
| | 340 | 5 | 94 |
| | 341 | 5 | 95 |
| ఆంధ్రనామసంగ్రహము | 272 | 4 | 78 |
| కామకళానిధి | 175 | 3 | 1 |
| కాశీఖండము | 206 | 3 | 38 |
| కావ్యాలంకారచూడామణి | 18 | 1 | 21 |
| | 29 | 1 | 48 |
| | 41 | 1 | 56 |
| | 42 | 1 | 56 |
| | 147 | 2 | 84 |
| | 187 | 3 | 22 |
| కావ్యాలఁకారసంగ్రహము | 7 | 1 | 6 |
| | 181 | 3 | 12 |
| | " | " | " |
| | 223 | 3 | 48 |
| ప్రబంధసంబంధనిబంధన గ్రంథము | 340 | 5 | 94 |
| భాగవతము | 84 | 2 | 9 |
| | 230 | 3 | 59 |
| | 337 | 5 | 92 |
| భారతము | 19 | 1 | 23 |
| | 35 | 1 | 47 |
| | " | " | " |
| | 58 | 1 | 101 |
| భారతము | 100 | 2 | 38 |
| | 107 | 2 | 45 |
| | 118 | 2 | 53 |
| | 144 | 2 | 77 |
| | " | " | " |
| | 155 | 2 | 88 |
| | 204 | 3 | 38 |
| | 208 | 3 | 38 |
| | 228 | 3 | 56 |
| | 254 | 4 | 39 |
| | 267 | 4 | 66 |
| | 293 | 5 | 20 |
| | 308 | 5 | 42 |
| భాస్కరరామాయణము | 336 | 5 | 87 |
| | " | " | " |
| భోజరాజీయము | 112 | 2 | 49 |
| రత్నశాస్త్రము | 21 | 1 | 21 |
| వసుచరిత్రము | 337 | 5 | 92 |
| | " | " | " |
| వాసిష్ఠరామాయణము | 56 | 1 | 96 |
| విక్రమార్కచరిత్రము | 112 | 2 | 49 |
| శృంగారనైషధము | 98 | 2 | 86 |
| సీతారామాంజనేయ సంవాదము | 337 | 5 | 92 |
| హరివంశము | 4 | 1 | 2 |

శ్రీరస్తు

శ్రీ గణాధిపతయే నమః

శ్రీ శారదాంబాయై నమః

# పారిజాతాపహరణము

## పరిమళోల్లాసనామకవ్యాఖ్యానసహితము

## ప్రథమాశ్వాసము

### దేవతాస్తుతి

శ్రీ మదికిం బ్రియం బెసఁగఁ జేర్చినయయ్యలలీల వైజయం
తీమిళితాచ్ఛకౌస్తుభము నిద్దపుఁగాంతిఁ దనర్చి యాత్మవ
క్షోమణివేదిఁ బొల్పెసఁగఁ జూడ్కులపండుపు సేయువేంకట
స్వామి కృతార్థుఁ జేయు నరసక్షితినాథునికృష్ణరాయనిఁ. 1

### అవతారిక

క. ద్విరదవదను శరజుని నజ,
హరిహర వాణీ రమాంబికాదిత్యుల మ
ద్గురువుల నిరతముఁ గొలిచెదఁ,
బరమ సుఖావాప్తిఁ గోరి భావమునందుఁ.

ఆంధ్రకవికులతిలకుం డగు ముక్కుతిమ్మనార్యుఁ డను నామాంతరము గల నందితిమ్మకవి సత్కావ్యరచన యనేకశ్రేయస్సాధన మను తలంపున లీలామానుషావతారుండైన శ్రీకృష్ణస్వామి నిజదేవియగు సత్యభామకుఁ బ్రీతిసేయుటకై స్వర్గలోకమునుండి పారిజాతమును దెచ్చిన చరిత్రను మహాభారతాంతర్గత హరివంశమునను భాగవతమునను నిరూపింపఁబడిన దానిం దెనుఁగు ప్రబంధముగా రచియింపఁబూని యక్కావ్యమున

కాంధ్రభోజుఁ డగు శ్రీకృష్ణరాయనరపతిం గృతిపతింగా నేర్పఱిచి గ్రంథాదియం దాశీర్వాదముగాని యిష్టదేవతానమస్కారముగాని వస్తునిర్దేశముగాని చేయవలయునను విద్వత్కవిసంప్రదాయనియమముచే గృతినాథుండగు కృష్ణరాయమహీనాథుని నాఱు పద్యములచే నిష్టదేవతానుతిపురస్సరంబుగ నాశీర్వదించెను. అందిది మొదటిపద్యము.

ఇయ్యది గ్రంథాదిపద్య మగుటఁజేసి లక్ష్మీవాచకమైన శ్రీశబ్దమును బ్యాది యందుఁ గవి ప్రయోగించెను. దేవతావాచకశబ్దములును భద్రాదివాచకశబ్దములును గ్రంథాదియందుఁ బ్రయోగింపఁబడినచో వర్ణగణాదిశుద్ధి యని యభియుక్తసమ్మత మగుటచే శ్రీశబ్దము దేవతాభద్రాద్యుభయవాచకము గావునఁ బ్రాయికముగాఁ గవులు దీనినే గ్రంథాదిని ప్రయోగింతురు. చంద్రదేవతాకమైన భగణము ప్రథమప్రయుక్తము గావునఁ గవికిని, గృతిపతికిని, జదువువారికిని, వినువారికిని, శుభావహమును గీర్తికర మును నగు.

(వ్యాఖ్యానము) శ్రీ-లక్ష్మీదేవి; ఉయ్యెలలీఁ-ఉయ్యెలవలె; వైజయంతీ మిళిత-విష్ణుదేవుని వనమాలతోఁ గూడిన; అచ్ఛ-దోషరహితమగు; కౌస్తుభము-విష్ణు దేవుఁడు వక్షంబున ధరించుమణి; నిద్దపుగాంతిఁ-మనోజ్ఞ మగు కాంతితో, (నిద్దము-స్నిగ్ధశబ్దభవము); తనర్చి-ఓప్పి; ఆత్మవక్షోమణివేదిన్-తన యురంబనెడు మణినిర్మితం బగు తిన్నె మీఁద (విష్ణుదేవునియురము మణివలె మెఱయుటచే మణివేదికిఁ బోల్పఁబడియె).

శ్రీవేంకటస్వామియురంబు మణిఖచితంబగుతిన్నెచందఁబున నున్నదనియు, నా తిన్నెయపై వనమాలానిబద్ధం బగు కౌస్తుభమణి లక్ష్మీదేవిమనంబున కింపు సంపాదింప నమర్చిన యుయ్యెలవలె నున్నదనియు భావము. లక్ష్మీదేవి విష్ణుదేవుని వక్షంబున వసించుట ప్రసిద్ధము. కౌస్తుభమణిని మణివేదియందుంచుట సరసము. పండవు-పండుగ; (కొన్నియెడల నాంధ్రపదములలో గకారమునకు వకారము వచ్చును. పగలు-పవలు; తీఁగియ-తీవియ; ఈగి-ఈవి; ఇత్యాదులు). వేంకటస్వామి-వేం-పాపములను, కట-దహించువాఁడు.

"సర్వపాపాని వేం ప్రాహుః కట స్తద్దాహ ఉచ్యతే
సర్వపాపదహో యస్మాత్తస్మాద్వేంకటనామవాన్."

"కలౌవేంకటనాయకః" అను నార్యోక్తివే నీ కలియుగమున వేంకటేశ్వరుఁడు సర్వ పాపనివారకుఁడై సర్వాభీష్టప్రదుఁడగుటచే సర్వజనోపాస్యుఁడై వెలయునని యెఱుం గునది. నరపతినాథుని కృష్ణరాయనిన్-నరపమహీపాలుని సుతుఁ డగు కృష్ణరాయ మహారాజు నని భావము. ఇట్లు తండ్రిపేరును షష్ఠీవిశేషణముగాఁ గూర్చి నుతువుట యాంధ్రకవీశ్వరుల సంప్రదాయము ఇట షష్ఠివిభక్తికి జన్యజనకభావము వివక్షితము.

అభ్యుదయార్థము గ్రంథాదిని నిష్టదేవతానుతి పురస్సరముగ గృతినాయకుని నాశీర్వదించుటయు మహాకవిసంప్రదాయము.

(విశేషము.) ఈ మహాకావ్యమును రచించిన ముక్కుతిమ్మన యని ప్రసిద్ధిగాంచిన నందితిమ్మన యాశ్వాసాంతగద్యమున "శ్రీమదుమామహేశ్వర వరప్రసాదలబ్ధ సారసారరస్వతాభినంది" యని చెప్పికొనియుండుటచే శివభక్తుడుగా గానంబడు చున్నను, కృష్ణరాయమహారాజునకు దిరుపతిమహీధరంబుపై భక్తానుగ్రహార్థము దివ్య మంగళరూపుడై వేంచేసియుండు శ్రీవేంకటేశ్వరుం డిష్టదేవతకావునఁ దొలుతనద్దేవుని వినుతించె నని యెఱుంగునది.

"శ్రీమదికిం బ్రియం బెసఁగఁ జేర్చిన యయ్యెలనీలఁ" అనుటచేఁ గవి యీ కావ్యమునందు వర్ణ్యమాన మగు సత్యభామాప్రీత్యర్థ పారిజాతాపహరణరూపమైన యితి వృత్తమును వ్యంగ్యమర్యాదచే సూచించె నని సహృదయులమానసంబులకు గోచరంబగు. ధ్వనిప్రధానంబగు కావ్య ముత్తమంబని యాలంకారికమతము.

"కావ్యస్యాత్మా ధ్వని రీతి బుధ్యైర్యస్సమామ్నాతపూర్వఃఁ"

అని నుడివి ధ్వనిలక్షణమును

"యత్రార్థశ్శబ్దో వా తమర్థ ముపసర్జనీకృతస్వార్థౌ
వ్యఙ్క్తఃఁ కావ్యవిశేష స్సధ్వనిరితి సూరిభిఃఁ కథితఃఁ."

అని ధ్వన్యాలోకమున నానందవర్ధనాచార్యుఁడు చెప్పియున్నాఁడు.

అలంకారములు :— వైజయంతీమిళితకౌస్తుభమును శ్రీదేవికై యమర్పఁబడిన యయ్యెలగా నుత్ప్రేక్షించుటచే వస్తూత్ప్రేక్ష. ఆత్మవక్షోమణి వేది యనుచో రూపకము. కావ్యార్థసూచనంబుచే ముద్రాలంకారము. వీనికిఁ బరస్పరాంగాంగిభావాదులు లేమింజేసి సంసృష్టి

"మిథోఽనపేక్షయా తేషాం స్థితిస్సంకస్సృష్టిరుచ్యతే" అని సాహిత్యదర్పణము. ఇది యుత్పలమాలావృత్తము ప్రతిపాదమును భరనభభరలగ గణములును. బదియవ యక్షరము యతిస్థానంబును గలది.

మ. పొలఁతుల్ గౌఁగిట గ్రుచ్చి యెత్తి తలఁబ్రా లోయించునవ్వేళ నాఁ
దల గంగం దననీడఁ దాన కని మాగ్ధ్యం బొప్ప వేలొక్కలో
య్యలియుంచున్మది నెంచుపార్వతియసూయావాప్తికి న్నవ్వుచ్రొ
న్నెలపూఁదాలుపు కృష్ణరాయనికి సంధించు న్మహైశ్వర్యముల్. 2.

ఈపద్యమునఁ బార్వతీపరమేశ్వరవివాహవర్ణనరూపమగు శివస్తుతి చేయఁబడినది

(వ్యా) పాఁతుల్-చెలికత్తెలగుస్త్రీలు, కౌఁగిట=-కౌఁగిలిశబ్దమున కిది యొప ఏభక్తిరూపము, కౌఁగిలిచే ననియర్థము; గ్రుచ్చి-చేర్చి (చిక్కఁబట్టి); పార్వతీదేవి లజ్జా భరంబున వరునిపైఁ దలఁవ్రాల పోయుటకై స్వయముగా లేవకుండుటయు నించుక వెనుదీయుటయుంగని చెలికత్తె లాదేవిని గౌఁగిటఁ జిక్కఁబట్టి యెత్తిరని భావము. ఇది నవవధూలక్షణము. తలఁవ్రాలు-తలపైఁబోసెడుప్రాలు; అనఁగా బియ్యము పెండ్లిసమ యమున నవవధూవరు లొండొరులశిరంబులపై మంగళార్థము బియ్యమును బెక్కుమా ఱులు పోసికొనుట యాంధ్రదేశపుజనుల కాచారమైయున్నది. ఇది ద్రావిడులలోఁ గానఁబడదు. ఔఁదలగంగ=-నడితలయందలిగంగానదియందు. "ఔఁదల" యనుపదము సార్ధబిందుకము. "ఔఁదలఁ జదలేటి లేఁ దరఁగలు బాలుఁడగు చందమామ నుయ్యాల లూఁప" అని యెఱ్ఱాప్రెగ్గడ హరివంశము; మాగ్ధ్యంబు-మూఢత్వము (అజ్ఞత్వ మని భావము); సౌందర్యమని యర్థాంతరము; "ముగ్ధ స్సుందరమూఢయోఃఁ" అని త్రికాండ శేషము, క్రొన్నెఱపూఁదాలుపు-బాలచంద్రధరుఁ డగు శివుఁడు

పరమశివుని మౌళియందలి గంగానదియందుఁ బ్రతిఫలించినతనబింబమును గాంచి పార్వతి యన్యాంగన యని భ్రమించుటచే భ్రాంతిమదలంకారము.

(వి) పార్వతీదేవిని బొలఁతులుకౌఁగిటం బొదిని తలఁవ్రాలు నోలుంచునెడ శివ జటాజూటమందలి నిర్మలమందాకినీసలిలంబులం బ్రతిఫలించిన తన ప్రతిబింబమును గాంచి మఱియొక కాంతామణి యను భ్రాంతిచేఁ బార్వతి యసూయపడుటం గని నవ్వు పరమేశ్వరుఁ డని వర్ణించుసందర్భమునఁ గవి తనకావ్యమందుఁ జెప్పఁబడు పై కథా భాగము నిట్లు సూచించెను. ఎట్లన, రుక్మిణీవేని గృహమందు శ్రీకృష్ణుఁ డుండునెడ నారదుఁడువచ్చి తెచ్చియిచ్చిన పారిజాతపుష్పమును గృష్ణుఁడు దా నచ్చటనున్న కార ణమునను నారదప్రేరణమునను రుక్మిణికియ్యఁగాఁ దథ్యమెఱుంగక తనపై హరికిఁ బ్రేమ లేదని సత్యభామ యసూయపడుట మున్నగు కథాసందర్భము లిందు సహృదయహృద యగోచరఁబు లగు.

క్రొవ్వెలపూఁదాలు పనుటచేఁ బారిజాతకుసుమధారణమును ధ్వనిత మగు.

ఈవృత్తము మత్తేభవిక్రీడితము-సభరనమయవగణంబులును బదునాలుగవయక్ష రము యతిస్థానమును గలది.

ప. తనదంతాగ్రముచేతఁ దీక్ష్ణమతి, యుద్యత్కుంభయుగ్మంబుచే
త నితాంతోన్నతి, దానసుస్ఫురణ నుత్సాహంబు, శుండాముఖం

బున దీర్ఘాయువు, నిచ్చుగావుత గుణాంభోరాశికిం గృష్ణరా
యనికి న్వారణరాజవక్త్రుఁడు కృపాయత్తైకచిత్తాబ్జుఁడై. 3

ఈపద్యమున గణాధిపస్తుతిచేయఁబడినది.

(వ్యా) వారణరాజవక్త్రుఁడు-ఏనుఁగుమిన్న మోముగల గణేశ్వరుఁడు;దానవిస్ఫు రణ—దానము-ఏనుఁగు చెక్కిలికుండి పొడము మదజలము; ఉత్సాహంబు-పాలనశక్తి, బలము (ప్రభుమంత్రోత్సాహము లని శక్తులు మూఁడు); శుండా-తొండము.

(వి) తనదంతాగ్రముచేతఁ దీక్ష్ణమతి నిచ్చుఁగావుత మని చెప్పుటచే దంతాగ్రము తీక్ష్ణముగానున్న దనియెడు ధ్వని స్ఫురించెడు. ఇట్టులే కుంభయుగ్మ మున్నతముగా నున్న దనియు దానివిస్ఫురణ ముత్సాహకలితముగా నున్న దనియు శుండాముఖము దీర్ఘంబుగ నున్నదనియు ధ్వనుల నూహించునది.

ఇది కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుధ్వని.

ఇటఁ దీక్ష్ణమత్యాదిదానయోగ్యతావిశిష్టత్వద్యోతక విశేషణములచే గణాధిపతి వర్ణింపఁబడియుండుటచేఁ బరికరాలంకారము. వారణరాజ వక్త్రుఁడగు విఘ్నేశ్వరుఁడు తనదంతాగ్రములు తీక్ష్ణములు గావున బుద్ధితీక్ష్ణత్వమును, గుంభము లున్నతములు గావున నత్యంతోన్నతిని, దానవిస్ఫూర్తి యుత్సాహకార్యముగాన మత్సాహమును, దొండ మతి దీర్ఘముగావున దీర్ఘాయువును, నిట్లు నిజావయవరూపసౌష్ఠవంబుల కనురూపము లగు గుణాదులను గృష్ణరాయనికొసంగుఁ గాక యని చెప్పుట చమత్కారము.

చ. సరసపుటల్కఁ దీర్చుతటి శార్ఙ్గి సుదర్శన నంద కాబ్జ సం
భరణగుణాప్తి నెన్నడుముపైఁ గటిపై జడపై గళంబుపై
హరిసలుగేలుఁ బైకొన సుఖాంబుధి నిచ్చలు నోలలాడు నిం
దిర కృపఁ జూచుఁగాత నరదేవశిఖామణిఁ గృష్ణరాయనిన్. 4

ఈపద్యమున లక్ష్మీస్తుతి చేయఁబడినది.

(వ్యా) సరసపుటల్క-ప్రణయకలహము; శార్ఙ్గ-విష్ణుదేవుని వింటికిఁ బేరు సుదర్శన-అతనిచక్రము; నందక-అతనిఖడ్గము;అబ్జము-శంఖము; పైకొనఁ-చేర్చఁగా, విష్ణువు లక్ష్మీదేవికిఁ బొడమినపొలయలుకం దీర్చుటకై యద్దేవి ననునయింప శార్ఙ్గమును ధరించిన తనయొకహస్తమును నద్దేవినడుముమీఁదను, సుదర్శనమును ధరించిన చేతిని గటిప్రదేశంబుమీఁదను, నందకమును ధరించినకరంబును జడమీఁదను, శంఖమును ధరించిన కేలును నద్దేవిమెడమీఁదను చేర్చి యామెను సంతసింపఁజేసెనని భావము.

కార్జునదర్శనాదులు గల హస్తంబులఁ గ్రమముగా నడుము కటి మొదలగు స్థానములయందుంచెనని చెప్పుటచే నిది క్రమాలంకారము. దీనికే యథాసంఖ్యాలంకార మనియుఁ బేరు.

(వి) ఇట నడు మతిసూక్ష్మమై పిడికిటఁ బట్టఁదగియుండుటచే వింటిం బోలి యున్నదనియుఁ, గటిప్రదేశము చక్రమువలె నున్నదనియు, జడ కత్తిచందఁబుననున్న దనియు, గళము శంఖముపగిది నున్నదనియు, నుపమానములు స్ఫురించెడుఁ గావున నిది శబ్దశక్తిమూలాలంకారధ్వని.

ఇది చంపకమాలావృత్తము. నజభజజజరగణంబులును బదునొకండవ యక్షరము యతిస్థానమును గలది.

చ. తనమృదుగీతికాపరిణతధ్వనివై ఖరిఁ బల్కు మంచు మిం
చినరహిఁ జేతిపీణియకుఁ జెక్కులు గీఁటుచు నేర్చు చున్నదో
యన నఖరాంకురంబుల నయమ్మునఁ దంత్రులు మీటి గాన మిం
పొనరఁగఁ జేయువాణి ప్రతిభోన్నతుఁ జేయుతఁ గృష్ణరాయనిన్.5

ఈపద్యమున సరస్వతీస్తవము చేయఁబడినది.

(వ్యా) పరిణత-పక్వమైన (అనఁగా నుత్కృష్టమైనదనుట); వైఖరి-విధము; పీణియ-వీణ. రూపాంతరము 'వీణె'. కొన్నిశబ్దములతో 'నియ'కు మాఱుగా నెత్వంబు వచ్చును; తీనియ-తీవె; కన్నియ-కన్నె; ముత్తియము-ముత్తెము గీఁటుచున్-తాఁకుచున్ (దువ్వుచు నని భావము); నఖర-నఖము.

తనకంఠస్వరమునకు సాటిగాఁబఱుకుమని వీణెకుఁ జెప్పుచున్నదో యనునట్లు ప్రేళులచేఁ దంత్రులను మీటుచున్నదని చెప్పుటవలనఁ గంఠస్వరమున కుపమానమైన వీణా నాదమునకు సరస్వతీకంఠస్వరము నుపమానముగాఁగల్పించుటచేత నుపమేయ మైన వాణీ కంఠస్వరమున కుత్కర్షాతిశయము చెప్పఁబడినది.

అలంకారము—ప్రతీపభేదము. 'నేర్చుచున్నదో' యనునెడ నుత్ప్రేక్ష; వీనికి సంసృష్టి.

## కృతినాయక వంశానువర్ణనము

చ. వలిపులయల్లువాఁడు తలవాఁక ధరించినపూవుగుత్తి వే
ల్పులగమిజీవగట్టి యుడివోవనిచల్వలచెంకి వెన్నెల
లొల్కలచినపాదు పాల్కడలి ముద్దులపట్టి నృసింహకృష్ణరా
యలఁ గరుణారసంబు నినుపారెడిచూపులఁ బూచుఁగావుతన్. 6

ఈపద్యంబునఁ జంద్రస్తుతి చేయఁబడినది.

(వ్యా) వలిమల-హిమాచలము; అల్లునాఁడు-ఆల్లుఁడు; తలవాఁకఁ-తల మీఁద నుండునదియందు (గంగానదియం దని భావము); జీవగట్ట-ప్రాణాధారము.

ఈసమాసము సంస్కృతాంధ్ర పదమిశ్రితము గావున నసాధువైనను మహాకవి ప్రయుక్తమగుటచే నిది "ప్రాణగొడ్డము" మున్నగువానిరీతి ననింద్యగ్రామ్య మనియు గ్రాహ్యమనియుఁ దెలియవలయు. అయినను నిష్టసమాసములను గవులు క్రొత్తగాఁ గల్పించి కబ్బంబులందుఁ గూర్పఁదగదు.

ఉడివోవని-ఉడిగిపోవని-తగ్గని; చల్వలటెంకి-శైత్యములకు స్థానము; నినుపారెడు-విస్తరింపఁజేయు;

(వి) (1)కృష్ణరాయనికి వంశకర్తయైన చంద్రునికిఁ జెప్పఁబడిన విశేషములచే నట్టిగుణములు కృష్ణరాయనికిఁ గల వనుధ్వని స్ఫురించెడు. ఎట్లనగా-మహేశ్వరుఁడు శిరస్సున ధరించిన వాఁడనుటచే సజ్జనశ్లాఘనీయుఁడనియు, దేవతలకుఁ బ్రాణాధారుఁడనుటచేఁ బూజ్యులకు జీవనాధారభూతుఁడనియు, నుడివోవని చల్వలటెంకి యనుటచే నెడతెగని శాంత్యాదిసద్గుణములకు నివాసస్థానమైనవాఁడనియును, వెన్నెలల్మొలచిన పాదనుటచేఁ నెల్లవారికి నాహ్లాదము గావించు సౌజన్య సౌశీల్య సౌమనస్యాదిసుగుణము లతనియందే యంకురింపఁ బ్రసిద్ధిగాంచినవాఁడనియు, క్షీరసాగరసంజనితుఁడనుటచే నుత్తమకులప్రసూతుఁడనియు ధ్వనులూహ్యంబులు.

ఇందుఁ గావ్యగుణము ప్రసాదము. దీనికి లక్షణము:—

"యత్తు ప్రాకట్య మర్థస్య ప్రసాదస్సోఽభిధీయతే" అని సరస్వతీకంఠాభరణము

"వ్యక్తార్థపద మగ్రామ్యం ప్రసాదం పరికీర్తితం" అని కావ్యచంద్రిక.

"ప్రసిద్ధపదంబుల నసభూక్తిప్రసాద మయ్యెనది యెట్లన్న" అని కావ్యాలంకారసంగ్రహము.

(2) చంద్రస్తుతి నే నెటిఁగినంతకు నే యితరకవులును జేయరైరి. కృష్ణదేపరాయఁడు చంద్రవంశసంజాతుఁడని చెప్పఁబూని కవి తదవతరణార్థము చంద్రుని వినుతించెనని యూహించునది.

(3) ఇక్కడ నాంధ్రకవిసంప్రదాయానుసార మగు సంస్కృతాంధ్రకవిస్తుతి నేలాకోతిమ్మనార్యుఁడు చేయక విడిచిపెట్టెను. 6-7 పద్యముల సంబంధముల బరికించి చూడ నిట ప్రగంధపాతంబును లేదని తెలియవచ్చెడు.

ఉ. ఆయమృతాంశునం దుదయ మయ్యె బుధుం, డతఁ డార్తరక్షణో
పాయుఁ బురూరవుం గనియె, నాతని కాయువు పుత్త్రిఁడయ్యె, న
య్యాయతశక్తికిన్నహుషుఁ డాత్మజుఁడై యిలయేలెఁ, దత్సుతుం
డై యలరెన్యయాతి, యతఁ డాహవదోహలుఁ గాంచెఁ దుర్వసుఁ.

(వ్యా) ఆహవదోహలుఁడు-యుద్ధమునం దత్యంతోత్సాహము కలవాఁడు; తుర్వసుఁ-కొంద టీశబ్దమును 'దుర్వసు'నని దాదిగా వ్రాయుచున్నారు. తుర్వసు నని తకారాదిగా వ్రాయుటయే సరి యని యెఱుంగునది.

క. ఉర్వీశమౌళి యగునా,
తుర్వసువంశంబునందు దుష్టారిభుజా
దుర్వారగర్వరేఖా
నిర్వాపకుఁ డీశ్వరాఖ్య నృపతి జనించెఁ. 8

(వ్యా) మౌళి-శిరస్సు; అనఁగా శిరమువలె శ్రేష్ఠుఁడని యర్థము; కిరీట మనియు నర్థము గలదు. నిర్వాపకుఁడు-పోఁగొట్టువాఁడు.

ఇది కందపద్యము-గగభజసనలగణములలో మూఁడేసి గణములు ప్రథమతృతీయ పాదములకును, నైదేసి గణములు ద్వితీయ చతుర్థ పాదంబులకును నుండవలయు. బేసి స్థానమందు జగణము నుంపఁదగదు. పద్యార్థమునం దాఅవగణము నలఁముఁలో నొకటిగా నుండఁజను. ద్వితీయచతుర్థపాదంబులలోఁ జతుర్థగణాద్యక్షరము యతి స్థానము. ప్రతి పాదమునందును దొలుతటియక్షరముగురువు గానైనను లఘువుగానైనను నుండవలయుఁ గాని గురులఘువులఁ జేర్పఁదగదు. ద్వితీయచతుర్థపాదంబులలోఁ గడ పటి యక్షరము గురువుగా నుండవలయు.

ఉ. తామసవృత్తి లేదు, సతతంబును నుగ్రుఁడు గాఁడు, పౌరుషం
బేమియు వెల్తి గాదు, తన కెందును బైమటి రాజు లేఁడు, సం
గ్రామములోన నొక్కనరుగాసికి వాసి దొఱంగఁ డీశ్వర
శ్యామహిళామనోహరునిసాటియె యీశ్వరుఁ డెన్నిభంగులఁ. 9

ఈపద్యమునం దీశ్వరునికంటె నీశ్వరమహారాజున కుత్కృష్టగుణంబులు కలవని వర్ణింపఁబడియె.

(వ్యా)తామసవృత్తిలేదు-ఈశ్వరమహారాజునకుఁ దామసవృత్తిలేదని చెప్పుటచే భగవంతుఁడగు నీశ్వరునలుఁ దామసవృత్తికలదని యూహించునది. తామసవృత్తి యనఁ గోపాదిగుణవిశిష్టవర్తనమని రాజుపదముగానర్థము; తమోగుణవిశిష్టుఁడని శివునిపరముగా నర్థము; సతతఁబును నుగ్రుఁడు కాఁడు—ఉగ్రుఁడు-భయంకరుఁడు; అనగాశత్రువులపై యుద్ధమునకుఁ బోవునపుడు తిక్కఁ దక్కినవేళలయందు నుగ్రుఁడు కాఁడనియు భావము; శివుఁడోసతతము నుగ్రుఁడే-ఉగ్రశబ్దవాచ్యుఁడనిభావము. "ఉగ్రఃకపర్దీశ్రీకంఠః" అని యమరుఁడు; పౌరుషంబేమియు నెల్లిగాదు—పౌరుషము-పరాక్రమము, పుంస్త్వము; ఈశ్వరరాజున కొకప్పుడును బరాక్రమము తగ్గినది కాదనియు, శివుఁ డర్ధనారీశ్వరుఁడగుటచే నతనికిఁ బౌరుషము (పుంస్త్వము) తగ్గినదనియు భావము; రాజు—నృపతి-చంద్రుఁడు. ఈశ్వరరాజునకుఁ బైని రాజులేఁడనియనఁగా నతనికంటె నధికుఁ డగురాజులేఁడనియు, శివునికిఁ బైని రాజుగలఁడనియు ననఁగా నతనిశిరంబుపైఁ జంద్రుఁడుగలఁడనియుభావము; సంగ్రామము-యుద్ధము; నరుఁడు-మనుష్యుఁడు-అర్జునుఁడు; ఈశ్వరరాజు యుద్ధమునం దే నరునివలనను బరాజయము నొందఁడనియు శివుఁ డర్జునుని వలన యుద్ధమున గాసిఁ జెందె ననియు భావము

అలంకారము:—ఉపమానమునకంటె నుపమేయమున కాధిక్యమును జెప్పుటచే వ్యతిరేకము. శ్లేషోత్థాపితము.

ఉ. రాజులనెత్తుటం బరశురాముఁడు వ్రంతలు సేసె రెండుమూఁ
డీజగతిన్, గణింప నది యెంతటిపస్మ్రయ, మబ్జినీసుహృ
త్తేజుఁడు కందుహారికడఁ దీపస్మ్రయయిూశ్వరుచే జనించె ఘో
రాజి బెడండకోట యవనాశ్వికరక్తనదీసహస్రముల్. 10

వ్రంతలు-('వంతలు' అని రూపాంతరము) కాలువలు; ఇక్కడ మడుఁగు లని భావము; రెండుమూఁడు-ఇది స్వల్పార్థమును సూచించెడు చులకనమాట;ఇచ్చట నైదని యర్థము; అబ్జినీసుహృత్తేజుఁడు-సూర్యునివంటి తేజస్సుఁగలవాఁడు; బెడందకోట యవనాశ్విక-బెడందకోట యను దుర్గమునందలి తురుష్కులైన గుఱ్ఱపురౌతులు.

తొల్లి పరశురాముఁడు క్షత్రియుల నిరువదియొక్కమాఱులు చంపి తదీయరక్త ప్రవాహములను ధరణిపైఁ బ్రవహింపఁజేసెనని పురాణికథ గలదు. అట్లు పరశురాముని

క్షత్రియసంహారమువలన బొడమిన నెత్తురులు రెండు మూడు (ఆనగా నైదు) మడుగులుగా శ్యమంతపంచకమున నేర్పడెననియు నది యాశ్చర్యము కాదనియు నీశ్వరమహారాజుచే నణుకబడిన యవనాశ్వికులరక్తము పెక్కువేలనదులుగా ప్రవహించెననియు నిదియే విస్మయావహం బనియు భావము.

అలంకారము, అత్యుక్తి—

క. శాశ్వతవిజయుఁడు తిమ్మ్మయ,
యీశ్వరనృపతికిని గౌరి కెన యగు త్రాల్వా
ణేశ్వరి లక్కాంబికకు,
న్వీశ్వాతిగయశుఁడు నరస విభుఁ డుదయించెన్.

(వ్యా) విశ్వాతిగయశుఁడు-ప్రపంచము నతిక్రమించి వ్యాపించినకీర్తి గల వాఁడు. అనఁగా సర్వలోకములయందును వ్యాపించిన కీర్తిగలవాఁడనుట.

సీ. ఎవ్వానివిజయంబు లెట్టిఁగించుశాసన
స్తంభంబు లాశాంత శైల వితతు
లెవ్వానియరిగాఁపు లేపారుకాళింగ
యవనాది వివిధ దేశాధినాథు
లెవ్వానినిత్యదానైకవిలాసంబు
లారూఢతరతులాపూరుషంబు
లెవ్వానిచిరకీర్తి యింద్రలోకాంగనా
భోగినీగీతికాభోగపదము
తే. వాఁడు వొగడొందు సర్వసర్వంస హోధి
దేవతాముఖదర్పణద్విజయనగర
భద్రసింహాసనస్థుఁ డున్నిద్రతేజుఁ
డీశ్వరాధిపు నరసభూమీశ్వరుండు. 12

(వ్యా) ఆశాంతశైలవితతులు-దిగంతములందలిపర్వతముల సమూహములు; అరిగాఁపులు-(కప్పములు కట్టు) సామంతరాజులు; (అరి-కప్పము); తులాపూరుషంబు-తులాపూరుషమను పేరుగల యొకమహాదానము.

ఒక పెద్దత్రాసునం దొకవైపున దానముచేయునతఁడు కూర్చుండి మఱియొకవైపునఁ దనకు సరిగాఁ దూగునంతటి ధనమును (బంగారు, వెండి మున్నగువానిని) బోసి దానిని సత్పాత్రములకు దానముచేయుటకుఁ దులాపూరుషదానంబని పేరు. ఇది మహాప్రభువులు చేయదగినది. తొల్లి మహామహోపతులు చేయుచుండిరి

ఇంద్రలోకాంగనా.....పదము—ఇంద్రలోకాంగనా-స్వర్గకామినులు; భోగినీ-నాగలోకకామినులు (వీరియొక్క); గీతికాభోగ-గానాతిశయమునకు; "ఆభోగః పరిపూర్ణతా" అని యమరుఁడు; పదము-స్థానము.

నరసరాజు దిగంతములవఱకుఁగల సమస్తభూములను జయించుటచే నందలిపర్వతము లీతనివిజయంబులఁ దెఱపు శాసనస్తంభంబులై యొప్పుచున్నవనియు, గళింగయవనాది సమస్తదేశాధిపతు లితనికి సామంతరాజులనియు, నితఁడు ప్రతిదినమును దులాపూరుషదానము చేయువాఁడనియు, నితనికీర్తిని సురలోకకామినులును నురగాంగనలును గానముసేయుదురనియు, వరుసగా సీసచరణములు నాలుగింటికిని భావము.

సర్వసర్వంసహాధి.....సింహాసనస్థుఁడు-సర్వ-సమస్తమైన; సర్వంసహా భూమియొక్క; అధిదేవతా-అధిష్ఠానదేవతయొక్క; ముఖ-వదనమునకు; దర్పణత్-అద్దమువలె నాచరించుచున్న; విజయనగర-విజయనగరరాజ్యమునకు; భద్రసింహాసనస్థుఁడు-పట్టాభిషిక్తుఁడగుమహాప్రభువు. అనఁగా సర్వభూమండలమందలి యెల్లయుత్కృష్టవస్తువులను నీవిజయనగరసామ్రాజ్యమునం దలరారుచున్నవని భావము.

భద్రాసనము - అభిషేకోపయోగిపీఠవిశేషము

"శక్ష్ణం షడంగుళోత్సేధం షోడశాంగుళవిస్తృతం
ద్విద్వ్యాదశాంగుళాయామం క్షీరదారుసముద్భవం
పద్మాంకితం భవేద్భద్రపీఠం స్నపనకర్మణి"

—అని వాస్తుశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు

('ద్వావింశదంగుళాయామాం' అని పాఠాంతరము)

సింహాసనము :-

"రుచిరేణ సువర్ణేన నిర్మితం రత్నరంజితం
అష్టభిస్సాన్నటికై స్సింహైరూర్ధ్వలతున్నవిరాజితం
అధః కాంచన విన్యస్తరత్న వేది త్రయాన్వితం
ఆస్థానమండపేరాజ్ఞాం సింహాసన మిదంపరం"

—అని మానసోల్లాసము

ఇది సీసపద్యము—నాలుగు పెద్దచరణములును, బిమ్మటఁ దేటగీతియో యాటవెలఁదియో యొకటియు నుండవలయు. ఒక్కొక్క పెద్దచరణమునకును నాఱింద్రగణములును, రెండు సూర్యగణములును నుండవలయు. ప్రతిపాదమునకుఁ ద్రిథమతృతీయగణాద్యక్షరములకును, బంచమ సప్తమగణాధ్యక్షరములకును, యతిఁగూర్పవలయు. తేటగీఁ నాలుగుపాదములుకలది. ప్రతిపాదమునందును, సూర్యగణమొక్కటి, యింద్రగణములు రెండు, మఱి సూర్యగణములు రెండు నుండవలయును. చతుర్థగణాద్యక్షర

మున యతి నుంపవలయును. ఆటవెలఁదియు నాలుగుపాదములుకలది. ప్రథమ తృతీయ పాదములలో సూర్యగణములు మూఁడు, నింద్రగణములు రెఁడు, ద్వితీయ చతుర్థ పాదములలో నైదు సూర్యగణంబులు నుండవలయు. అన్నిటను జతుర్థగణాద్యక్షరము యతిస్థానను. ఇమ్మూఁడుపద్యములందును ప్రాసయతి నుంపవచ్చును.

అలంకారము-అతిశయోక్తి.

సీ. కుంతలేశ్వరుఁడు సిక్కు వడుంగ విద్యాపు
రంబు గైకొని నిజప్రౌఢి నెఱపెఁ
బారసీకునకు దుర్భరమానతవ్వంబుఁ
దొలఁగించె మానవదుర్గసీమఁ
జోళవల్లభునకు సురవధూమధురాధ
రము లిచ్చి మధురాపురంబుఁ గొనియె
శ్రీరంగపట్టణసీమ ఖడ్గనటీవి
నోదంబు యావనేంద్రునకుఁ జూపె

తే. నతఁడు నతికెక్కె రామసేత్వంతరాళ,
కలితషోడశదానవిఖ్యాతయశుఁడు
మండలీకరమేఘు మార్తండబిరుదుఁ,
డీశ్వరాధిపు నరసపృథ్వీశ్వరుండు. 13

(వ్యా) కుంతలదేశాధిపతిని జిక్కుపఱచి-కుంతలములను (వెండ్రుకలను) జిక్కు పఱచిన నవి శోభావిహీనంబులై పూర్వస్థితిం జెందుట దుర్లభముకదా; విద్యాపురంబు-బిజాపురము; చోళవల్లభునకు సురవధూమధురాధరము లిచ్చి-చోళదేశపురాజును జంపి స్వర్గమునకుఁ బంపి యనుట; షోడశదానవిఖ్యాతయశుఁడు—షోడశదానములు :—

"స్వర్ణం రౌప్యం తథా తామ్రం కాంస్యం గావో గజా హయాఃఁ,
గృహం భూమి ర్వ్యషో వస్త్రం శయ్యా క్షేత్ర ముపానహౌ,
దాస్యన్నం సర్వకార్యేషు దానం షోడశికం మతం."

అని ప్రమాణము.

క. ఆనరసమహీమహిళా
జానికిఁ గులసతులు పుణ్యచరితలు తిప్పాం
బా నాగాంబిక లిరువురు,
దానవదమనునకు రమయు ధరయునుబోలెఁ. 14

(వ్యా) మహీమహిళాజాని-భూ సతిని భార్యగాఁ గలవాఁడు, రాజు.

అలంకారము. ఉపమ.

క. వారలలోఁ దిప్పాంబ కు,
మారుఁడు పరిపంథికంధిమంథాచలమై
వీరనరసింహరాయఁడు,
వారాశి పరీతభూమివలయం బేలెఁ. 15

(వ్యా) పరిపంథికంధిమంథాచలమై—పరిపంథి-శత్రువు లనెడు; కంధి-సముద్ర మునకు; మంథాచలమై-మంథరపర్వతమై; మంథరపర్వతము సముద్రమును మథించి సంక్షోభము గావించినటుల వీరనరసింహరాయఁడు శత్రువులను హింసించెనని భావము.

## కృష్ణరాయవర్ణనము

శా. వీరశ్రీనరసింహశౌరి పిదపఁ విశ్వక్షమామండలీ
ధౌరంధర్యమునఁ జనంబు ముద మంద న్నాగమాంభాసుతుం
డారూఢోన్నతిఁ గృష్ణరాయఁడు విభుండై రాజ్యసింహాసనం
బారోహించె విరోధులు స్గహనశై లారోహముం జేయఁగఁ. 16

(వ్యా) ధౌరంధర్యము-భారవాహిత్వము; కృష్ణరాయఁడు సింహాసనము బారో హింపఁగా నతనిశత్రువులు వనపర్వతంబుల నారోహించి రని చెప్పుటచే నిది యక్రమాతిశయోక్త్యలంకారము.

ఇది శార్దూలవిక్రీడితవృత్తము-మసజసతతగ గణంబులును, బదుమూఁడవ యక్ష రము యతిస్థానమును గలది.

సీ. యాదవత్వమున సింహాసనస్థుఁడు గామి
సింహాసనస్థుఁడై చెన్ను మెఱయ
గొల్లయిల్లాండ్రతోఁ గోడిగించుటఁజేసి
పరకామినీసహోదరతఁ బూపఁ
మటి జరాసుతునకై మథుర డించుటఁజేసి
పరవర్గదుర్గము ల్బలిమిఁ గొనఁగఁ
బారిజాతము నాసపడి పట్టి తెచ్చుట
సౌదార్యమున దాని నడుగువఱుపఁ

తే. గోరి తొలుమేనఁదన కైనకొదువ లెల్ల
మాన్పుకొనవచ్చి భువనైకమాన్యలీల
నవతరించిన కృష్ణుఁ డొ ననఁగ మించె
సరసవిభు కృష్ణరాయ భూనాయకుండు. 17

ఈపద్యమున శ్రీకృష్ణుఁడే తనయవతారమునఁ దనకుఁ గల్గిన కొదువలను దీర్చి కొనుటకై యిపుడు కృష్ణరాయలుగా నవతరించి యప్పటికొదువలను మాన్పుకొనియెనని వర్ణింపఁబడినది

(వ్యా) కోడిగించుట-పరిహాసాస్పదముగాఁ గ్రీడించుట.

కృష్ణావతారమునందు సింహాసనస్థుఁడు కాకుండిన కతంబున నిప్పుడు సింహాసన స్థుఁడయ్యెనని యు, నపుడు గొల్లచేడియలతోఁ గ్రీడించుటఁజేసి యిప్పుడు పరస్త్రీపరా ఙ్ముఖుఁడై యొప్పెనని యు, నపుడు జరాసంధునకు మధురాపట్టణంబును విడిచి పరాజి తుఁడగుటంజేసి యిపుడు శత్రురాష్ట్రము ల జయించి స్వాధీనపఱచుకొనెనని యు, నపుడు పారిజాతవృక్షము నాశించి దేవేంద్రునితో యుద్ధముచేసి దానిం దెచ్చుటచే నిపుడొకరి సొమ్మున కాశింపక యెల్లరకును దాను దానములఁ జేసి కీర్తి గాంచెనని యు భావము.

అలంకారము :—అధికాభేదరూపకము-కావ్యలింగము-వీనికి సంకరము.

చా. శ్రీరంగేశ్వర నాభి పంకజ రజ శ్శ్రీ కంచెఁ జోళేంద్ర త
న్వీరాజత్కుచపాళిమంజురులకంచె న్సహ్యభూభృత్తటీ
నీరంధ్రీకృతగైరికద్రవముకంచె న్వన్నె గావించెఁ గా
వేరీతోయముఁ గృష్ణరాయఁ డహితోర్వీనాథరక్తప్రభఁ. 18

(వ్యా) పంకజశ్రీ-తమ్మిపుప్పొడులసంపదకు; కుచపాళిమంజరులు-స్తనప్రదే శములఁ దలంకరించుకొనిన పూగుత్తులు, స్తనప్రదేశములందు విలాసార్థము రాజస్త్రీలు మకరికాపత్రరచనలు కావించుకొనుటచే వారు ధరియించు పూవుగుత్తు లెట్టినరంగుల నొప్పారునని తెలియునది; సహ్యభూభృ.....గైరికద్రవము—సహ్యభూభృత్తటీ-సహ్యపర్వత ప్రదేశమందలి; నీరంధ్రీకృత-నిబిడమైన, గైరికద్రవము-గిరిమండి జాఱు నెఱ్ఱని ద్రవపదార్థము; ఇది గైరికాదిధాతువనంబడును; లక్షణము "గైరికంరక్తధాతుశ్చ గైరేయం గిరిజంతథా" అని భావప్రకాశము.

కృష్ణరాయఁడు శత్రురాజులను జంపి తదీయరక్తములను గావేరీజలంబులం ద్రువ హింపఁజేయుటచే నవి శ్రీరంగనాథస్వామి నాభికమలమునందలి పుప్పొడులకంటెను

చోళమహీపాలాంగనకుచప్రదేశములం దలంకృతము లగు పువ్వుగుత్తులకంటెను, గావేరీ నదికి జన్మస్థాన మగు సహ్యాద్రితటములందలిగైరికద్రవముకంటెను మించినరక్తవర్ణముచే విరాజితంబులై యొప్పారెనని భావము.

కృష్ణరాయఁడు శ్రీరంగనాథుని సేవించి సహ్యాచలప్రాంతదేశంబుల జయించి చోళదేశమహీనాథుల రూపుమాపి జితకాశుఁడై చెలువారె నని యెఱుంగునది.

అలంకారము:—ఇందు గైరికద్రవాదిసంపర్కముచే మునుపే శోణవర్ణముగా నుండిన కావేరీతోయంబులు శత్రురాజులరక్తములు కలిసిన కారణంబున నధికారుణప్రభా కలితంబు లయ్యెనని చెప్పుటచే ననుగుణాలంకారము.

సీ. చక్రవర్తిమహాప్రశస్తి నాఁడును నేఁడు
చెలఁగి ధర్మక్రమస్థితి ఘటించె
భూభృదుద్ధరణ విస్ఫూర్తి నాఁడును నేఁడు
గోరక్షణఖ్యాతిఁ గుదురుపఱిచె
సాధుబృందావన సరణి నాఁడును నేఁడు
వంశానురాగంబు వదలఁడయ్యె
సత్యభామాభోగసక్తి నాఁడును నేఁడు
నాకల్ప మవని నింపార నిలిపె
తే. నాఁడు నేఁడును యాదవాన్వయమునందు
జనన మందెను వసుదేవమనుజవిభుని
కృష్ణుఁ డనుపేర నరసేంద్రుకృష్ణదేవ
రాయఁ డనుపేర నాపినారాయణుండు. 19

ఈపద్యమునం దాదినారాయణుఁడు తొల్లి శ్రీకృష్ణుఁడుగాను, నిప్పుడు కృష్ణదేవ రాయలుగాను నవతరించెనని కవి నుడివి వాఁడ్డఱికిఁ గల సాధర్మ్యములను వర్ణించి యున్నాఁడు.

(వ్యా) నాఁడును-కృష్ణావతారమందును; చక్రవర్తిమహాప్రశస్తిన్-చక్రాయుధ ముచేత వర్ధిచుచుండెనను ఖ్యాతిచేత; ధర్మక్రమస్థితిన్-యుధిష్ఠిరునియొక్క న్యాయ స్థితిని; ఘటించెన్-ఒనఁగూర్చెను; నేఁడున్-కృష్ణరాయావతారమందును; చక్రవర్తిమహా ప్రశస్తిన్-సార్వభౌముఁడను మహాఖ్యాతితో; ధర్మక్రమస్థితిన్-ధర్మమార్గమునందునికిని;

ఘటించెన్; నాఁడును; భూభృదుద్ధరణవిస్ఫూర్తిన్—భూభృత్-కొండయొక్క(గోవర్ధన గిరియొక్క); ఉద్ధరణ-ఎత్తుటయొక్క (ఉత్ + ధరణ); విస్ఫూర్తిన్-అతిశయముచే; గోరక్షణఖ్యాతిన్-గోపాలుఁ డను ప్రసిద్ధిని; కుదురుపఱిచెన్-ఘటింపఁజేసెను; నేఁడున్—; భూభృదుద్ధరణవిస్ఫూర్తిన్; భూభృత్-రాజులయొక్క(శత్రురాజులయొక్క) ఉద్ధరణ-(ఉత్ + హరణ) సంహరించుటయొక్క; విస్ఫూర్తిన్—; గోరక్షణఖ్యాతిన్-భూపాలనప్రసిద్ధిన్; గో-భూమియనుటకుఁ బ్రమాణము. "స్వర్గేషు పశవాగ్వజ్రిదిజ్ఞేత్ర ఘృణిభూతలే" అని యమరుఁడు. కుదురపఱిచెన్—; నాఁడును—; సాధుబృందావన సరణిన్—సాధు-రమ్యమైన; బృందావనసరణిన్-బృందావనమార్గమందు(అనగాఁ బ్రదేశమందు); వంశానురాగంబున్-వేణువునందలి ప్రేమను (అనఁగా వేణుగానమునందనుట) వదలఁడయ్యెన్-విడువడయ్యె; నేఁడున్—సాధుబృందావన సరణిన్—సాధుబృంద—సజ్జనసమూహములయొక్క; అవనసరణిన్-రక్షించుమార్గమునందు; వంశానురాగంబున్-తనవారియందలిప్రేమను; వదలఁడయ్యెన్—నాఁడును—; సత్యభామాభోగసక్తిన్-సత్యభామతోడసుఖమును బడయునాసక్తిచే;ఆకల్పమున్-ఆప్రసిద్ధమైన పారిజాతవృక్షమును; అవనిన్-భూమియందు; ఇంపారన్—నిలిపెన్-స్థాపించెను; నేఁడున్—; సత్యభామాభోగసక్తిన్—సత్య-యథార్థభాషణమునందును; భామాభోగ-స్త్రీలతోడి భోగమునందును(నిజభార్యలతోననుట); సక్తిన్-ప్రీతిని; ఆకల్పము-కల్పాంతస్థాయిగా; అవనిన్-నిలిపెన్; నాఁడున్—(అనఁగాఁ గృష్ణనికాలమునందును); యాదవాన్వయమునందున్-యాదవులవంశమందు; వసుదేవ మహీపతిపుత్రుఁడైన కృష్ణుఁడను పేర నాదినారాయణుఁ డవతరించె ననియు; నేఁడును యాదవాన్వయమునం దనఁగా యదువునకు సంబంధించిన వంశము (యదువు యయాతికి జ్యేష్ఠకుమారుఁ డనియుఁ దుర్వసునకగ్రజుఁడనియు భారతమువలనఁ దెలియునయ్యెడి) నందాదినారాయణుఁడు నరసేంద్రుని కృష్ణదేవరాయఁ డను పేర నవతరించె ననియు భావము.

అలంకారము:—శ్లేషోత్థాపితానుభయాభేదరూపకము.

చ. అలఘణిభోగరత్నములు నాదిగిభోత్కటగండగంధము
లలఁపునఁ బాఱి నవ్వు వసుధాసతి దా భుజకీర్తిమౌక్తిక
చ్ఛలమునఁ గృష్ణరాయనృపచంద్రునిబాహువునందు భూషణో
జ్జ్వలమణుల న్నగ్గీమదమువాసనయుం గని ధూర్త లంగనల్. 20

(వ్యా) వసుధాసతి-భూదేవి; కృష్ణరాయనృపచంద్రుని బాహువునందున్-బాహువునందుఁ బ్రకాశించుచున్న; భూషణోజ్జ్వలమణులన్-ఆభరణమైన భుజకీర్తియందు

మెఱయుచున్న రత్నములను; మృగీమదమువాసనయుఁ-కస్తూరీపరిమళమును; కని—; అలఫణిభోగరత్నములుఁ-తొల్లి తన్నుఁ దాల్చియుండిన శేషునిపడగలయందలి మణులును; ఆదిగిభోత్కటగండగంధముల్-తొల్లి తన్ను ధరించిన దిగ్గజములయొక్క యధికమైన చెక్కిళ్ల వాసనలును; తలఁపునఁబాఱి-జ్ఞప్తికిరాఁగా; లాఁ- (ఇది వాక్యాలంకారము); భుజకీర్తి మౌక్తికచ్ఛలమునఁ-భుజకీర్తియందలి ముత్యము లనెడు వ్యాజముచే (భుజకీర్తి-భుజాభరణము); నవ్వుఁ-పరిహసించుఁ; అంగనల్-స్త్రీలు; ధూర్తలు-దుష్ట స్వభావలు.

భూమిదేవి యిప్పుడు తనభారమును వహించిన కృష్ణరాయలబాహువునందుధరింపఁబడిన భుజకీర్తియందలి మణులను గస్తూరివాసనయుం గని పూర్వము తన్ను భరించియుండిన శేషునిపడగయందలి రత్నములును దిగ్గజములచెక్కిళ్లయందలి వాసనలును దనకు జ్ఞప్తికిరాఁగా (నవి వీనికంటెఁ దద్దయు నికృష్టంబు లను భావంబున) నమ్మహీపతి భుజకీర్తులందలి ముత్యము లనెడు వ్యాజముచే నవ్వె ననియు స్త్రీలు చెడ్డస్వభావముగల వా రనియుఁ దాత్పర్యము.

భూమిని దొల్లి యాదిశేషుఁడును దిగ్గజములును భరించియుండఁగా నప్పుడు శేషునిఫణాభోగరత్నములును దిగ్గజముల గండస్థలగంధములును దాననుభవించుచుసంతసించుచుండెననియు, నిప్పుడు తన్నుఁ గృష్ణరాయ మహీనాథుఁడు నిజబాహువునందు భరింపఁగా నందు ధరింపఁబడియుండు భూషణమునందలి రత్నములును బూయఁబడియుండు కస్తురియొక్క పరిమళమును ననుభవించుచుఁ దొల్లిటిఫణాభోగరత్నములను మత్తేభగండగంధములను స్మరించి యవి వీనికంటెఁ దద్దయు నికృష్టములని భావించి వానిం బరిహసించెననియు, నాపరిహాసము ముత్తెములవలె ధవళమై యుండుటచే నిచ్చటఁ గృష్ణదేవరాయలు భుజమునందు ధరించిన భుజకీర్తియనెడు భూషణ విశేషమందలి ముత్యములు వసుధాసతి నవువలె నొప్పాఁ దనియు భావము.

ఇచట భూదేవి తొల్లి తాను ప్రీతితో మన్నించుచుండి- శేషునిఫణాభోగరత్నములును దిగ్గజముల గండగంధములును నిప్పుడు తాను వేఱొక నాయకునిఁ జేరి యతనిమణులనువాసనలనుగాంచి సంప్రీతిఁ బొంది పైని జెప్పిన వస్తువులను దిరస్కారభావముతోఁ బరిహసించుటచేత నిది భూదేవికి సత్ప్రవర్తనముగాదు కావున దీనింబట్టిచూడ స్త్రీల ధూర్త స్వభావ లని విశేషమునుండి సామాన్యమును సమర్థించుటచేఁ గవి యర్థాంతర న్యాసమను నలంకారమును జెప్పెను.

ఇందు నాయిక (భూదేవి) పరకీయ.

అలంకారములు:—కైతవాపహ్నుతి-స్మృతి-అర్థాంతరన్యాసము.

చ. మునుకొని కొండవీటికడ మూఢత రుద్రుఁడు కృష్ణనందను
న్మనసిజునిఁ జయించె నది మానుషమే నరసేంద్రుకృష్ణరా
యన్నృపతి కొండవీటికడ నాహవభూమిఁ ప్రతాపరుద్రనం
దనుఁ డగు వీరభద్రుఁ గరుణామతిఁ గాచె జగత్ప్రసిద్ధిగఁ. 21

(వ్యా) మునుకొని-పూని; కొండవీటికడఁ-కైలాసపర్వత ప్రాంతమునఁదు; కొండవీడను పట్టణమునకు సమీపమునందు, అని యర్థాంతరము. లొల్లిరుద్రుఁడు కృష్ణనందనుఁడగు మన్మథుని జయించె ననుట పరాక్రమవిశేషము గాదు. ఇప్పుడు కృష్ణరాయలు ప్రతాపరుద్రనందనుఁడగు వీరభద్రుని జంపక దయతోఁ గాపాడెను. తన కుమారుని జంపిన వాని కుమారుని దాను రక్షించుట యుదాత్తగుణముగదా. కావున నిదియే శ్లాఘనీయ మని భావము.

ఇందుఁ గృష్ణరాయని ధీరోదాత్త నాయకునిగా వర్ణింపఁబడినది.

లక్షణము:—

క. ధీరుఁడు గంభీరుఁడు స,త్కారుఁ్యుఁడు నస్వయంకృతస్తుతి నిరహం
కారుఁడు నగు నాయకుఁ డిల, ధీరోదాత్తుండు నాఁగ ధృతిఁ బెంపారున్.

అని కావ్యాలంకారచూడామణి.

చ. నెలకొని కృష్ణరాయ ధరణీవిభుఁ డుత్కలభూమిపాలుతోఁ
గలన నెదిర్చి హస్తికరకాండతతు ల్మసకంపుఁబాములై
మలసినచోటఁ గూడిన సమగ్రయశోవసనంబు గప్పి తా
వలవఁగ జేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు గాన నేర్పునఁ. 22

(వ్యా) కలనఁ-యుద్ధమునందు; మసకంపుఁబాములై-రతిక్రీడాపరవశములగు సర్పములై; మసకము-సంభోగేచ్ఛ; మలసినచోటఁ-చేరినస్థలమునందు; సమగ్రయశోవసనంబున్-విశాలమైన యశస్సనెడు వస్త్రమును; కప్పి-(భూసతిమీఁదననుట); వశ్యవిధిజ్ఞుఁడుగానన్-వశీకరణవిద్యాప్రవీణుఁడు దగుటచేత; భూసతిని వలవఁగజేసె ననియన్వయము. లోకమునందుఁ గాముకులగు పురుషులు తాముకోరిన పడఁతిని దమ్ము వలచునట్లొనర్చుటకై యొక ధవళవస్త్రముమీఁద సర్పమిథునములను రమింపఁ జేసియా వస్త్రము నాయంగనపైఁ గప్పిన నప్పడఁతి తనకు వశురాలగునని లోకప్రసిద్ధమగు వశీకరణతంత్రము గలదు. దీనిని మసకలాడించుట యందురు.

సీ. ఉదయాద్రివేగ నత్యుద్ధతి సాధించె
వినుకొండ మాటమాత్రన హరించెఁ
గూటము లెన్నదరంగఁ గొండవీ డగిలించె
బెల్లముకొండ యచ్చెల్లఁ జెఱిచె
దేవరకొండ యుద్వృత్తి భంగము సేసె
జల్లిపల్లె సమగ్రశక్తిఁ గూల్చెఁ
గినుక మీఱునంత గిం।క్రిందుపడఁ జేసెఁ
గంబంబుమెట్టు గ్రక్కునఁ గదల్చె

తే. బలనికాయము కాలిమట్టుల నడంచుఁ
గటకమును నింక ననుచు నుత్కలమహీశుఁ
డనుదినమ్మును వెఱచు నెవ్వానికి నతఁడు
రాజమాత్రుండె శ్రీకృష్ణరాయవిభుఁడు. 23

(వ్యా) వేగన్-వేగమును (ఆటోపమును); వేగ యనుటకు ప్రయోగము—
"ఆ, ధృతరాష్ట్రిం డవిసితి సేసినను సంధింపంగరాదంచు వేఁగ తెగంబాఱకు"...
భారతము, ఉద్యో. ఆ. శి.

అత్యుద్ధతిన్-అతిపరాక్రమముతో; అత్యున్నతితో ననుట ఈపదము సాభిప్రాయమై చమత్కారపోషకముగ నుండెడు ఇట్టులే తక్కిన పాద బులలోను నరయునది. వినుకొండను వినియెఱుకొండను; మాటమాత్రన-(మాటచేతనే) జయించె ననిచెప్పుట చమత్కారము; కొండవీడు - పర్వతపట్టణమును; కూఁములో - శృంగములు; చెదరంగన్-కదలునట్లుగా; అగలించెన్-కదల్చెను; బెల్లముకొండ-అను నొకదుర్గమును; అచ్చెల్లఁజెఱిచెన్-స్వరూపనాశనము చేసెననుట; అచ్చుతో బెల్లము చేయఁబడుటచే బెల్లముకొండ యచ్చెల్లఁ జెఱిచెనని చెప్పుట సరసము. అనంతుఁడు శేషుఁడు) క్రిందనున్నవాఁడు కావున ననంతగిరిని క్రిందుపడఁజేసెనఁ చెప్పుట చమత్కారము; మెట్టును గదల్చిన శిథిలమై చెడుంగావునఁ గంబమువెట్టును గదల్చెనని చెప్పుటసరసము; మెట్టుకొండ; కటకమును-కటకమను పేరుగల పట్టణమును; కటకమను నాభరణవిశేషమనియు భావము; కటకము-కడియము; బలనికాయము-(కృష్ణరాయల) సేనాసమూహము; కాలిమట్టులన్-కాలిత్రొక్కుడులచేత; అడంచున్-అణచును, జయించు ననుట; ఉత్కల

మహీశుఁడు-ఉత్కలదేశపు రాజు, కృష్ణరాయలు తన సేనాసమూహముయొక్క పాద సంచారముచేతనే తన రాజధానియగు కటకమను పట్టణమును జయించునని యుత్కల దేశపురాజు కృష్ణరాయలకు భయపడుచుండె ననియుఁ గావున నీతఁడు రాజసామాన్యుఁడు కాఁడనియు భావము.

అలంకారము:— పరికరము.

సీ. బాహుసౌధక్రీడఁ బరఁగు పంటవలంతి
తొయ్యలి నిడుదకస్తూరిబొట్టు
వైరి సైన్యాబ్ధిలో వచ్చు గెల్పులనావఁ
గడఁ జేర్చు ప్రాఁకుడుఁగడపుఁజేయి
యరికుంభికుంభక్తాక్షరాంకిత మగు
జయరమాకన్యక చదువుపలక
శత్రురాజులకు నచ్చరల నాకర్షించు
సమరేంద్రజాలపించంపుఁగుంచె
తే. మేను సగము యళోమహీశానునకును
శౌర్యరవిఁ గోరి వచ్చిన చాయలేమ
నరసవిభు కృష్ణరాయ భూనాథచంద్రు
చేత ననిలోన మించు కౌక్షేయకంబు. 24

యుద్ధమునందు విజృంభించు కృష్ణరాయని హస్తమునందలి కత్తి యిందు వర్ణింపఁబడినది.

(వ్యా) అనిలోనన్-యుద్ధమునందు; మించు-విజృంభించు; కౌక్షేయకంబు-కత్తి బాహుసౌధక్రీడ.....తొయ్యలి—తన బాహువనెడు మేడయందు సంచరించు భూసతియొక్క; నిడుదకస్తూరిబొట్టు-దీర్ఘమైనకస్తూరితిలకము; గెల్పులనావన్-జయమనెడు నావను; కడఁజేర్చు-దరికిఁదీసికొనిపోవు; ప్రాఁకుడుఁగడపుఁజేయి-(నీటియందు) నావను నడపు తెడ్డు శత్రుసేనయను సముద్రమునుండి వచ్చెడు జయమనెడునావను దరికిఁ జేర్చెడు గడవలెఁ గృష్ణరాయనికత్తి యొప్పుచున్నదని భావము.

అరికుంభి...ముక్తాక్షరాంకితమగు—శత్రువుల యేనుఁగుల కుంభములనుండి పుట్టు ముత్యములనెడు నక్షరములే చిహ్నముగాఁగల; జయరమాకన్యక-జయలక్ష్మి యనెడు

పడుచు; చదువుపలక-చదివెడుపలక; నల్లనిపలకమీఁద నక్షరములు వ్రాసి చదువుట యిప్పటికిని బల్లెటూళ్ళ బడులలో వాడుకయైయున్నది.

క. జలధరఫణిఫణకీచక, జలచరకరిమస్తకేతుశంఖవరాహో
జ్వలదంష్ట్రిశక్తిజాతంబులు ముత్తెము లొప్పు రత్నముల వివిధములై.
—అని రత్నశాస్త్రము.

దీనికి సంస్కృతము.

"గజేంద్రజీమూతవరాహశంఖ మత్స్యాహిశుక్త్యుద్భవవేణుజాని.
ముక్తాఫలాని ప్రథితాని లోకే తేషాంతు శుక్త్యుద్భవమేవభూరి."

శత్రురాజులకున్ - శత్రురాజులయొద్దకు; అప్సరస్త్రీలను రప్పింపఁజేయయు యుద్ధమనెడు నింద్రజాలసంబంధమగు నెమిలిపింఛపుఁగుచ్చువలెఁ గృష్ణరాయల కత్తి యున్నదని భావము. అనఁగా శత్రువులఁ జంపి దేవలోకమునుండి వచ్చు నప్సర స్త్రీలతో గూడ స్వర్గమునకుఁ బంపు నని భావము.

"అదేశకాలపారోక్ష్యం పరోక్షస్యైవ వస్తునః ।
యత్రౌషధాదిభిస్సాధ్య మైంద్రజాలవిధిస్మృతః॥" అని ప్రమాణము.

యశోమహేశానునకును-తనకీర్తి యనెడు శివునకు; తనయశస్సనెడుశివునకు నతని కత్తి పార్వతివలె నర్ధశరీరమై యున్నదనిభావము. యశస్సు ధవళమగుటచే శివునకుఁ బోల్పఁబడియె. శౌర్యరవిఁగోరివచ్చిన ఛాయలేమ—తన పరాక్రమమనెడు సూర్యుని చెంతకువచ్చిన ఛాయాదేవివలెఁ గత్తి యొప్పుచున్నదని భావము. ఛాయలేమ నలుపు వర్ణముఁ గలది కావునఁ గత్తికిఁ బోల్పబడియె.

అలంకారము:—రూపకము లాఱు. వీనికి సంసృష్టి—శ్లేషము.

## షష్ఠ్యంతములు

క. ఏవంవిధ గుణఖనికిని
ద్యోవనితా ప్రార్థ్యమానధూర్తారిధరి
త్రీవర సంగతి సుభగం
భావుకరణముదిత కలహాపారణమునికిఁ. 25

(వ్యా) ఏవంవిధ-ఇటువంటి; గుణ-సుగుణములకు; ఖనికిన్-గనియైనవానికిని ద్యోవనితా...మునికిన్—ద్యోవనితా - స్వర్గకామినులచేత; ప్రార్థ్యమాన-కోరఁబడు

చున్న; ధూర్త-దుష్టులగు; అరిధరిత్రీవర-శత్రురాజులయొక్క; సంగతి-కూడికకు; సుభగంభావుక-మనోజ్ఞముగా నగుచున్న; రణ-యుద్ధముచేత; ముదిత-సంతుష్టుఁడైన; కలహపారణమునికిన్-నారదుఁడు గలవాఁడగు కృష్ణరాయనికి; కృష్ణరాయఁడు కలహప్రియుఁడగు నారదమహర్షికి సంతోషము గలుగునట్లు తనతో యుద్ధముచేయవచ్చెడు శత్రురాజులను జంపి స్వర్గమున కంపునని భావము.

కలహపారణమునికిన్-కలహమునే యశనముగాఁగల ముని (నారదుఁడు).

ఈకావ్యమునందుఁ బ్రారంభముననే నారదుఁడు కృష్ణునిపాలికిఁ జనుదెంచి పారిజాతాకుసుమ మొక్కటి యొసంగి సత్యభామా కృష్ణులకుఁ గలహము గావించుట వర్ణింపఁబడినది. దాని నిక్కడ సూచించుటకై "రణముదితకలహపారణమునికిన్" అని చమత్కారముగఁ జెప్పఁబడియె.

అలంకారములు—పర్యాయోక్తి - ముద్రాలంకారము. సూచ్యార్థసూచనము చేయుట ముద్రాలంకారలక్షణము.

క. రాధాతనయాధారిత
గాథాధఃకరణ నిపుణకరణశయునకుఁ
మేధావ దసాధారణ
బోధాకరహృదయునకు విబుధసదయునకుఁ. 26

(వ్యా) రాధాతనయ-కర్ణునియందు; ఆధారిత-ఆవహింపఁబడిన; గాథా-కథను (ప్రసిద్ధిని); (అనగా దానముచేయుటయందుఁ గర్ణుఁడు నిరుపమానుఁడను లోకప్రసిద్ధిని); అధఃకరణ-క్రిందుపఱచుటయందు-అనగాఁ దిరస్కరించుటయందు, నిపుణ-సమర్థమైన; కరణ-సాధనమైన; శయునకున్-హస్తముగలవానికి; మేధావత్-ప్రజ్ఞావంతులకు (పండితులకు మాత్రము); అసాధారణ-విశేషమైన, అనగా ననితరసాధారణమైన; బోధ-జ్ఞానమునకు; ఆకర-స్థానమైన; హృదయునకున్-మనస్సుగలవానికి, మఱియొక యర్థము.—

మేధావత్-ప్రజ్ఞావంతులకును;అ సాధారణ-సామాన్యముగాని;బోధ-జ్ఞానమునకు; ఆకర-స్థానమైనవానికిని; విబుధ-పండితులయెడల; సదయునకున్-దయాళువైనవానికిని; "నిపుణకరసదయునకున్" అని యొక పాఠము గలదు. దాని కర్థము—

నిపుణ-సమర్థమైన; కర-హస్తముయొక్క, సత్-శ్రేష్ఠమైన; అయునకున్-శుభావహవిధి గలవానికి; అనఁగా దానవ్యాపారము గలవాఁడని భావము

—'అయ శ్శుభావహో విధిః' అని యమరుఁడు

క. నాగాంబికా కుమారున
కాగామి గతాధునిక నృపాలభ్య యళ
శ్శ్రీగుంభ హసిత హిమగుది
శాగజ తనుకటజ నైల్య సంభారునకుఁ. . 27

(వ్యా) ఆగామి..... సంభారునకుఁ —ఆగామి-జనింపఁబోవు; గత-చనిపోయిన; ఆధునిక-ఇప్పుడుండెడు; నృప-రాజులకు; అలభ్య-పొందఁదగని; యశశ్శ్రీ-కీర్తిసంపదయొక్క; గుంభ-చేరికచేత; హసిత-నవ్వఁబడిన: ఇక్కడఁ దెల్లఁగాఁజేయఁబడిన యని భావము. హిమగు-చంద్రునియొక్కయు; దిశాగజ-దిగ్గజములయొక్కయు; తనుకటజ-దేహమునుండియుఁ జెక్కిళ్ల నుండియుఁ బుట్టిన (అనఁగాఁ జందురునియొక్క శరీరమునుండి పుట్టినదియు దిగ్గజముల కటములనుండిపుట్టినదియు నగు); నైల్యసంభారునకుఁ-నీలకాంతిభరమును గలవానికి. అనఁగాఁ గృష్ణరాయనియశస్సు భూతభవిష్యద్వర్తమానప్రభువులయశస్సుకంటె మించినదనియు నీతని యశస్సు చంద్రునిశరీరము నందలి నీలకాంతులను బోఁగొట్టితెల్లగాఁ జేసినదనియు నీతనియశస్సు స్వర్గపర్యంతమును దిగంతములందును వ్యాపించె ననియు భావము. "దానాది ప్రభవా కీర్తిః ప్రతాప ప్రభవం యశః" అని కీర్తియశస్సులకు భేదము. అయినను గవులు వీని నభేదముగాఁ బ్రయోగింతురు. (హిమగు-మంచుకిరణములు గలవాఁడు.)

అలంకారములు:—అతిశయోక్తి-తద్గుణము-అలంకారకృతవస్తుధ్వని.

క. సామర్ష దళిత పరభట
సామజ హయ కులముద్రుజ ఋతజధునీ
కాముకితాఖిలజలధికి
నాముష్యాయణ సుధీ గృహాంగణ నిధికిఁ. 28

(వ్యా) సామర్ష.....జలధికిఁ—సామర్ష-కోపయుక్తముగా; దళిత-చీల్చఁబడిన; పరభట-శత్రువులయొక్క సేనలు; సామజ-ఏనుగులు; హయ-గుఱ్ఱములు; (వీనియొక్క) కులముద్రుజ.గట్టును బెల్లగించి పడఁద్రోయుటవలని (అనఁగా నిర్మూలము సేయుటవలని); ఋతజధునీ-నెత్తురుటేఱులచేత (సంపూర్ణ రక్తప్రవాహములచేత నని భావము); కాముకిత-కాముకులుగాఁజేయఁబడిన; అఖిలజలధికిఁ-అన్ని సముద్రములుగల వానికి. అనఁగాఁ గృష్ణరాయలు చంపిన శత్రువుల సేనలు గజములు గుఱ్ఱములు వీని రక్తములచే నేర్పడిన నదులు సమస్తసముద్రములకుఁబ్రవహించెననియు నది సముద్రుఁ

డు సరిత్పతిగావునఁ బ్రొన్నెత్తురుదేఱులు వచ్చుచో వానిం గామించున ట్లొప్పెననియు భావము. ఆముష్యాయణ.....నిధికిన్—ఆముష్యాయణ-సద్వంశమునందుబుట్టిన; సుధీ-పండితులకు; గృహాంగణనిధికిన్-గృహమధ్యమందలినిధియైనవానికి; అనఁగాఁబరంపరాప్రసిద్ధులగు పండితులకుఁ గృష్ణరాయలు ముంగిటిపెన్నిధివలె సమస్తసంపత్కరుఁడై వారిని బోషించు నని భావము 'వరభట' అని ముద్రితగ్రంథములలోఁ బాఠము కానఁబడుచున్నది. అది సమంజసముకాదు.

అలంకారములు—అసంబంధాతిశయోక్తి-ఉత్ప్రేక్షగమ్యము-కడపటి పాదమున రూపకము. అలంకారకృతాలంకారధ్వని.

క. కోదండద్రోణునకును
వేదార్థసాపన ప్రవీణునకుసమి
న్నేదిష్ఠవిమత తరసా
స్వాదనవశ తుందపరిమృజ కృపాణునకున్. 29

(వ్యా) కోదండద్రోణునకున్-విలువిద్యయందుద్రోణునకుసమానమైనవాఁడును; సమిన్నేదిష...కృపాణునకున్—సమిత్—యుద్ధమునందు; నేదిష్ఠ-మిక్కిలిసమీపించిన (దగ్గఱిన):విమత-శత్రువులయొక్క;తరస-మాంసమును;ఆస్వాదన-తినుటయందు,'పిశితం తరసం మాంసం పలలం క్రవ్యమామిషం' అని యమరుఁడు; వశ-అధీనమైనకారణముచేత, అనఁగాలోఁబడుటవలన; తుందపరిమృజ-(కడుపునిండుగఁదిని) కడుపును దడవుచున్న, అలసమైన; కృపాణునకున్-కత్తిగలవానికి.అనఁగాఁ గృష్ణరాయనికత్తియుద్ధమునందుఁ దన్ను సమీపించిన శత్రువులను జంపి వారి మాంసములను యథేష్టముగాఁ దినుటచేఁ గడుపుఁ దడవుకొనుచు సోమరియై యుండెనని భావము.

తుందపరిమృజ-తుంద-కడుపును, పరిమృజ-తడవువాఁడు (తిండిపోఁతు, సోమరి యని యర్థము.)

అలంకారము—పర్యాయోక్తి.

క. అసుహృదసుపవన విసర
ప్రగసనరసవ్యసనవశవికసదసిరసనా
ప్రసరణ శయఫణ విలసన
విస్మయమర మరువకిత సమరపీథీస్థలికిన్. 30

(వ్యా) అసుహృ.....స్థలికిన్—అసుహృత్-శత్రువులయొక్క; అసుపవనవిసర-ప్రాణములనెడు వాయుసమూహములను; ప్రగసనరస-ఆస్వాదించు రుచియందలి; వ్యసన-అసక్తి; వశ-ఆధీనమై; వికసత్-విచ్చుచున్న;బయలు వెడలుచున్న;అసీరసనా-కత్తియనెడు నాలుకయొక్క; ప్రసరణ-చాఁచుటను గల్గిన; శయఫణ-హస్తమనెడు

పాముపడగయొక్క; విలసన-విలాసముచేత;విస్మయమరువకిత-అధికభయంకరముగాఁ జేయఁబడిన,(మరువః-భయానకం). మరువః (పుం) - స్వార్థేకన్-తత్రవృక్షభేదే... స్వల్పపత్రపులస్యాం-జంటీరభేదే-వ్యాఘ్రే-రాహౌ-భయాన కేచ-అని తారానాథతర్క వాచస్పతికృత శబ్దస్తోమమహానిధియను నిఘంటువు నఁదున్నది ఆప్టేగారి సంస్కృత హూణ నిఘంటువునందు మరూవక-(adjective, terrible, formidable, మరూవకః- a kind of plant, a tiger, Rahu; a variety of him; a crane; ఆని యున్నది. దీనిచే, మరువకః — మరూవకః-అని రెండు రూపములఁ గలవని తెలియవచ్చెడు. సమరవీథీస్థలికిన్- యుద్ధరంగము గలవానికి.

శత్రువులయొక్క ప్రాణములనెడు వాయువులను గృష్ణరాయని హస్తమనెడు పాముపడగయందుఁ బ్రకాశించు కత్తియనెడు నాలుక శత్రువులయొక్క ప్రాణములనెడు వాయువుల నధికముగాఁ గ్రోలుటయందు లోలుపమై చాఁచి యిటునటుఁ ద్రిప్పుటచే యుద్ధరంగము మిక్కిలి భయంకరముగాఁ జేయఁబడె నని భావము.

అలంకారము:—వృత్త్యను ప్రాసము (శబ్దాలంకారము); సావయవరూపకము.

క. వైంధ్యద్వీపగంధనిబ
ద్ధాంధ్యాళి ప్రతిపదోదితాలయవిభవా
వంధ్యప్రబంధ కృతి సం
బంధ్యనుభావునకు బుధితమనుభావునకుఁ. 31

(వ్యా) వైంధ్యద్వీప..... బంధ్యనుభావునకున్ — వైంధ్యద్వీప-వింధ్య పర్వతభవములగునేనుఁగులయొక్క;గంధ-వాసనలచేత; నిబద్ధ-కలిగింపఁబడిన;ఆంధ్యగ్రుడ్డితనముగలిగిన; అళి-తుమ్మెదలచేత; ప్రతిపద-సర్వత్ర(సర్వదా అనియు నర్థము); ఉదిత-చెప్పఁబడిన(కీర్తింపఁబడినయనట); ఆలయవిభవ-గృహవైభవముచేత(కలిగినట్టి); అవంధ్య-అధికమైన; ప్రబంధకృతి-కావ్యనిర్మాణమునకుసంబంధి-సంబంధమైన(అనఁగాఁ గవులచేఁ ప్రబంధములందుఁ బొగడఁబడిన); అనుభావునకున్-మహాత్మ్యముగలవానికి.

కృష్ణరాయని గృహవైభవములను వింధ్యోద్భవములగు నేనుఁగుల మదజలములఁ గ్రోలుచు మదాంధములై యున్న తుమ్మెదలు సర్వత్ర కీర్తించునటుల ఝంకారములు చేయుచున్నవనియు నట్టిగృహవైభవముల నలరు నతనిమాహాత్మ్యమును గవులు ప్రబంధములందుఁ బొగడుదు రనియు భావము.

వైంధ్యద్వీప-అని చెప్పుటచేఁ గృష్ణరాయఁడు వింధ్యపర్వతమువఱకుఁగల దేశముల నాక్రమించె నని ధ్వని స్ఫురించెడు. ఇక్కడ శబ్దశక్తిమూలధ్వని.

బుధితమనుభావునకున్ — బుధిత-తెలిసికొన్న ; మను-మంత్రములయొక్క;భావనకున్-అర్థముఁగలవానికి (అనఁగా రహస్యములగు నర్థముల నెఱిఁగినవాఁ డనుట).

క. వనితాజనతాస్మరునకు
ఘనతాపనితారకాభికద్యుచరగవీ
ఘనతాయనకారకస
త్పనితాత్మనితాంతదానపరతంత్రునకుఁ. 32

(వ్యా) వనితాజనతా-స్త్రీజనసమూహములకు; స్మరునకున్-మన్మథుఁడైనవానికిని (సమూహార్థమునందు "తల్" ప్రత్యయమువచ్చి 'జనతా' యనురూప మేర్పడియె); ఘనతా.....తంత్రునకున్—ఘన-మేఘుఁడు; తాపని-తపుని (అనఁగా సూర్యుని) కొడుకగు కర్ణుఁడు; "భానుర్భాంస సహస్రాంశుస్తపన సవితారవిఃఁ" అని యమరుఁడు. తారకాభిక-(నక్షత్రములకు మనోహరుఁడగు) చంద్రుఁడు; "క్రమఃఁ కామయితాభీకఃఁ కమనఃఁ కామనోఽభికఃఁ" అని యమరుఁడు; ద్యుచరగని-కామధేనువుయొక్క; వీరి; ఘనతాయన—ఘన-అధికమగు; తాయన-వృద్ధికి (అనఁగా గొప్పతనమునకు); కారక-హేతువైన; సత్-సత్పురుషులచేత; పనిత-స్తోత్రముచేయఁబడిన; ఆత్మ-తనయొక్క; నితాంత-ఎడతెగని; దాన-ఈవికి; పరతంత్రునకున్-అధీనుఁడైనవానికి; కృష్ణరాయని సంతతదాన మహిమమును సజ్జనులు మేఘుఁడు మొదలగువారియొక్క యీవింబోలి యుండుటచే దాని మాహాత్మ్యమువంటి దని పొగడుదు రనుట.

ఈ పద్యమున ద్విప్రాసము.

క. పరిపంథి దోర్బలసమి
త్పరివర్ధిష్ణు ప్రతాపదహ నారణికిఁ
సరసకళాధోరణికిఁ
నరసాధిప కృష్ణరాయనాయకమణికిఁ. 33

(వ్యా) పరిపంథి...దహనారణికిన్—పరిపంథి-శత్రువులయొక్క, దోర్బల-బాహుబలమనెడు; సమిత్-సమిధలచేత; పరివర్ధిష్ణు-మిక్కిలి వృద్ధిఁబొందు స్వభావము గల; ప్రతాప-శౌర్యమనెడు; దహన-అగ్నినిటుట్టించు; అరణికిన్-కొయ్య యగువానికి; అనఁగాఁ గృష్ణరాయఁడను నగ్నిమథనదారువునుండి ప్రతాపమనెడు నగ్ని పొడము చున్నదనియు నది శత్రువుల బాహుబల మనెడు సమిధలచే వృద్ధిఁబొందునున్నదనియు భావము.

సరసకళా-రసవంతములైన విద్యలయొక్క; ధోరణికిన్-మార్గముగలవానికి; అట్టి కృష్ణదేవరాయలకు.

అలంకారము—రూపకము.

---

# కథాప్రారంభము

**వ.** అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన పారిజాతాపహరణం బను మహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టి దనిన.

(వ్యా) అభ్యుదయ-శ్రేయస్సు; మహాప్రబంధమునకున్-మహాకావ్యమునకు, నగరార్ణవాదులగు పదునెనిమిదివిషయములైనను వానంగొన్ని తక్కువగానైనను వర్ణింపఁబడియుండునది మహాకావ్య మనంబడును.

**క.** జనమేజయ జనవల్లభుఁ
డనుదినమును హరికథాసుధాస్వాదమునం
దనివి సనక వైశంపా
యనముని కిట్లనియెఁ గౌతుకాయత్తమతిన్.

(వ్యా) అనుదినమును-ప్రతిదినమును; సుధాస్వాదము-అమృతపానము.

**సీ.** హరివంశకథలెల్ల నానుపూర్వ్యగ నిట్టు
విని కృతార్థుఁడ నైతి మునివరేణ్య
యా దానవారాతి యమరులఁ బ్రోవంగఁ
బూని యా యదువంశమున జనించి
యతఁడు గ్రమ్మఱ వారి కాధార మగు పారి
జాతంబు పుడమి కేరీతిఁ దెచ్చె
ననుమతి నిచ్చిరో యావేల్పు లొండేని
బలిమిఁ జేకొనియెనో పాడి దొఱఁగి

**తే.** తెలియ నానతి యిమ్ము సందియము దీఱ
వినఁగ వేడుక యయ్యె సవిస్తరముగ

ననిన నా వ్యాసమునిశిష్యుఁ డతనితోడ
నధిప విను మని పలికె నత్యాదరమున. 36

(వ్యా) ఆనుపూర్విగన్-ఒకటివెంబడి నొకటిగా (వరుసగా);
ఒండేని-కాకున్న; పాడి-న్యాయమును; తొఱఁగి-విడిచి.

చ. హరి నరకాసురుం గెలిచి యద్దనుజేంద్రుని యింట నున్న య
చ్చరలకొలంబువారి నెలజవ్వనముం బొలివోనివారిఁ ద
న్వరునిఁగఁ గోరువారి లలనామణులం బదియాఱువేవురం
బరిణయ మయ్యె నారదునిపంపున సౌఖ్యరసైకలోలుఁడై. 37

సుగమము.

తే. మఱియు రుక్మిణి సత్య జాంబవతి మిత్ర
వింద భద్ర సుదంత కాళింది లక్ష
ణ యనఁగా మున్న కల రబ్జనాభునకును
మహిషు లెనమండ్రు సమతాభిమానవతులు. 38

(వ్యా) మహిషులు-పట్టపుదేవులు; ఏకవచనము మహిషి.

ఉ. ఆరమణీలలామముల నందఱఁ గూడి యదూద్వహుండు త
ద్ద్వారవతీపురోపవనవాటికలం గృతకాద్రిసీమల
న్వారిధితీరకుంజసదనంబులఁ గేళితరంగిణీతటీ
కైరవిణీసహాయ మణికల్పిత సౌధముల న్వసించుచుఁ. 39

(వ్యా) యదూద్వహుండు - యదువంశము నుద్ధరించువాఁడు; కైరవిణీ సహాయ-చంద్రుఁడు; కైరవిణీసహాయమణి-చంద్రకాంతమణి.

శా. ఏయేవేళల నేసరోజముఖ యేయేలీలలం గోరుఁ దా
నాయావేళల నాసరోజముఖ నాయాలీలలం దేల్చి యే
చాయం జూచినఁ దాన యై మెలఁగుచు నౌఖ్యాబ్ధి నోలాడు భో
గాయత్తుం డయి పెక్కురూపముల మాయాకల్పనాచాతురిఁ. 4

(వ్యా) ఓలాడుట—ఓలలాడు, రూపాంతరము; తేలియాడు నని యర్థము.
ఈపద్యంబున సమత యను కావ్యగుణంబును దెలియునది.
"అవైషమ్యం క్రమవతాం సమత్వమితికీర్తితమ్" అని సరస్వతీకంఠాభరణము.

కం. దొరకొన్నకొలది విడువక, చరణపదార్థములనడక సరిసాగెడు వి
స్ఫురణ యది సమత యనఁ జను, నరయం గుకవులకు నంద దది పరికింపన్.
అని కావ్యాలంకార చూడామణి.

క. హరి యిట్లు సతుల నందఱ
సరిగాఁ జూచియును భోజజనపాలసుతం
దరుణీమణి సాత్రాజితి
నిరువుర మన్నించి మిగుల నిచ్చం జనవుల్. 41

(వ్యా) భోజజనపాలసుత-రుక్మిణి; సాత్రాజిత-సత్యభామ; చనవులు-ప్రేమ తోడి స్వాతంత్ర్యములు.

చ. కులమును రూపము న్మగనికూరిమియుం గలదాన నంచు నీ
వల నల రుక్మిణీరమణి వాసిఁ జెలంగఁగ సత్యభామయుం
గులమును రూపము న్మగనికూరిమియుం గలదాన నంచు నా
వలఁ బచరింపఁగా రవరవ ల్వోడమె న్మది వారి కెంతయున్. 42

(వ్యా) కులము-సద్వంశజననము, ఆభిజాత్యమనుట; రూపము—చతుర్విధ భూషణములను ననఁగాఁ గర్ణాభరణములగు కుండలములను గంఠాభరణములగుముక్తా హారములను బాదాభరణములగు నందెలను హస్తాభరణము లగు కడియములను ధరింప కున్నను నా సొమ్ములచే నలంకరించుకొన్నవిధముననే ప్రకాశించునట్టి యాకారవిశేషము.

"కుండల ముక్తాహార నూపురాంగదాది చతుర్విధభూషణా
భావేపి భూషిత వదవభాసమాన ఆకారవిశేషః."
అని సంస్కృతమున రూపనిరూపణము.

"ఆవేధ్యారోప్యవిక్షేప్య బంధనీయై రభూషితం
యద్భూషిత మివా భాతి తద్రూప మితి కథ్యతే."
అని భావప్రకాశము.

"అంగాన్య భూషితాన్యేవ ప్రక్షేపాద్వి ర్విభూషణై ఃయేన భూషిత వద్భాతి తద్రూప మితి కథ్యతే."

అని రసార్ణవసుధాకరము.

ఈవల-ఒకవైపున; వాసిఁజెలంగఁగ-ప్రాభవముతో నొప్పారఁగా; ఇచ్చటఁ "బెనఁగఁగ" అని యొకపాఠము కానంబడుచున్నది కాని దానికంటె "చెలంగఁగ" అని యుండుటయే లెస్స: ఆవల-మఱియొకవైపున; అనఁగా రుక్మిణికద్దిగాఁ పచరింపఁగన్-మెలఁగఁగఁగా; రవరవలు-అసూయలు, స్పర్ధలు.

ఇందును 'సమత' యనుగుణము.

శ్రీకృష్ణునొద్దకు నారదముని వచ్చుట.

ఉ. అంతట నొక్కనాఁడు ధవళాంబుజనేత్రుఁడు వచ్చి రుక్మిణీ
కాంతగృహాంబులోన శశికాంతశిలామయవేదిమీఁద నే
కాంతమునందుఁ గొందఱు మృగాయతనేత్రలు గొల్వ జూడ మ
త్యంతవినోదకేలిమెయి నాడుచు నుండఁగ నద్భుతంబుగ. 43

(వ్యా) శశికాంత..... వేదిమీఁదన్—చంద్రకాంతమణులచేఁ గల్పింపఁబడిన తిన్నెపై.

సీ. సరిగమపధనిస సంజ్ఞస్వరంబుల
మహతి నభోవాయునిహతి మెరయ
భాగీరథీపయఃపరిపూర్ణమణికమం
డలువు హస్తంబునఁ జెలువు మిగులఁ
బ్రణవమంత్రావృత్తి పావనస్ఫటికాక్ష
వలయంబు కర్ణశష్కులిక వ్రేల
సమరన్యతోద్యచిత చమరవాలంబును
గతుపాలయు భుజాగ్రమున మెఱయ

తే. దేహకాంతు లకాలచంద్రికల నీన
జడలు మోఁచుద్రుపల్లవశంక సేయ

గగనముననుండి వచ్చె నాకస్మికముగ
నారివేరంపుఁదపసి దైత్యారికడకు. 44

ఈపద్యంబున నారదాగమనము వర్ణింపఁబడినది.

(వ్యా) సరిగమపధనిస సంజ్ఞ స్వరంబులకున్-సరిగమపధనియను సంజ్ఞలు గల స్వరములచేత, ఇచ్చటఁ గడపటి 'స'కారము తారషడ్జమని తెలియునది (మధ్యమ షడ్జమని యర్థము).

"సరిగమపధని"యని సప్తస్వరంబులకు సంజ్ఞలు. సప్తస్వరములు-షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము. దైవతము, నిషాదము అనునవి.

"శ్లో. శ్రుతిభ్యస్స్యు స్స్వరాష్షడ్జ
ర్షభ గాంధారమధ్యమాః,
పంచమో ధైవతాశ్చాథ నిషాద ఇతిసప్తతే
తేషాం సంజ్ఞా సరిగమపధనీత్యపరామతా. అని ప్రమాణము.

మహతి—నారదుని వీణెకు మహతి యని పేరు.

"విశ్వావసోస్తు బృహతీ తుంబురోస్తు కళావతీ
మహతీ నారదస్య స్యా త్సరస్వత్యాస్తు కచ్ఛపీ." అని ప్రమాణము.

నభోవాయునిహతిన్ — (నారదుండు గగనంబునుండి వచ్చుటచే) ఆకాశవాయువుల తాఁకుడులచేత; మొరయన్-శబ్దింపఁగా; ప్రణవమంత్రా.....కర్ణశష్కులిక ప్రవేలన్—ప్రణవమంత్ర—'ఓం' అను మంత్రముయొక్క; ఆవృత్తి-పురశ్చరణము చేత; పావన—పవిత్రమైన; స్ఫటికాక్షవలయంబు—స్ఫటికమణినిర్మిత జపమాల;

కర్ణశష్కులికా—(శష్కులిక-చక్కలము) - చక్కలముయొక్క రూపమును బోలిన కర్ణమునందు.

అక్షశబ్దవ్యుత్పత్తి :—

"ఆదిక్షాంతార్ణయోగిత్వా దక్షమాలేతి కీర్తితా
తద్వర్ణసంఖ్యా ర్మణిభి ర్జపమాలాం ప్రకల్పయేత్". అని నారదాతిలకము.

దీని వివరణము:—

"అకారాది లకారాంతం పంచాశన్మణిసూత్రకం
క్షకారం మేరుసంస్థానే లకారాది విలోమతః
వర్గాష్టకవిభేదేన శత మష్టోత్తరం భవేత్
ఏకైకాంతరితం మంత్రం జపా దేవం ఫలప్రదం."

స్ఫటికమణులతో జపించిన మోక్షము కలుగును.

'స్ఫాటికో మోక్షదః పరః' 'స్ఫాటికో మోక్షదాయకః' అని ప్రమాణము. స్ఫటికాక్షమాలను నారదుఁడు కర్ణమున ధరించెనని చెప్పఁబడి యుండుటచే దానియం దెన్నిమణు లుండెనని విచారింపఁదగు అష్టోత్తరశతసంఖ్య యనినచో నంతటి దీర్ఘ మగు జపమాలను జెవిని దాల్చుట యసంగతము కావున నమ్మునీంద్రుఁడు మోక్షార్థియగు టచే నిర్వదేనుమణులుగల స్ఫాటికజపమాలను ధరించె నని తెలియునగు. దీనికిఁ బ్రమా ణము:—

"పంచవింశతిభి ర్మోక్ష స్త్రింశద్భిర్ధనసిద్ధియః
సర్వార్థాస్సప్తవింశత్యా పంచదశ్యాభిచారికం
పంచాశద్భిఃఁ కామ్యకర్మ సిద్ధి స్స్యాచ్చతు ర్యుత్తరై ఃఁ
అష్టోత్తరశతై స్సర్వసిద్ధి రష్టైఃఁ కృత స్స్రిజా."

కర్ణ మనఁగా నిచ్చటఁ గుడిచెవి యని తెలియునది. స్ఫటికాక్షమాలను గుడిచెవియందు ధరించుట యేల యనఁగా దక్షిణశ్రవణమునఁ బ్రణవోపదేశము చేయఁబడును గావునను నందు గంగ వసించునని యైతిహ్యము గలదు గావునను పరమపావనమైనయంగ మగుటచే దానియందు నారదుఁడు జపమాలను ధరించె నని యెఱుంగునది.

"విప్రాణాం దక్షిణే శ్రోత్రే గంగాద్యా స్సరితోఽఖిలాఃఁ
వసంతిసతతం పుణ్యాస్తస్మాత్తాం సంస్పృ శేచ్ఛ్రితిం."
అని ఆశ్వలాయనస్మృతిరత్నము.

అగ్నిరాపశ్చ వేదాశ్చ సోమసూర్యానిలాస్తథా
సర్వ ఏవతు విప్రస్య శ్రోత్రేతిష్ఠంతి దక్షిణే.
అనియుకలదు

చమరవాలము—చమరమృగముతోఁక యందలివెండ్రుకలతోఁ జేయఁబడినచామర మని యర్థము;

అకాలచందికలన్—కాలము కానప్పటి వెన్నెలను; ఈనన్—కల్పింపఁగా; అనఁగా వెన్నెల కాయుటకు సమయము కాకున్నను నారదునిదేహకాంతి ధవళము కావున వెన్నెలవలెఁ గాయు చున్న దని భావము. ఆరివేరంపుఁదపసి—కలహప్రియుఁ డైన ముని; ఆరివేరము—కలహము.

(వి) నారదుఁడు విష్ణుభక్తాగ్రేసరుఁడు, త్రికాలవేది, లోకానుగ్రహతత్పరుఁడు, జితేంద్రియుఁడు, సర్వజ్ఞుఁడు అట్టి మహనీయునిఁ గలహప్రియుఁ డనిఁయుఁ గలహభోజి యనియుఁ జెప్పఁదగునాయని శంక యెల్లరకును గలుగనోపు. నిక్కముగా నమ్మహర్షి సత్తముఁ డితరులకుఁ గావలయునని కలహములఁ బొసఁగించి వేడుకఁ జూచు వాఁడుకాఁడు. అయినను జనులకుఁ గర్మవశంబున నేయేఫలంబులు సంప్రాప్తములు

కాఁగలవో వానిం బడయుట కనురూపములగు కార్యములం బ్రవర్తింపఁజేయునటు లా మునీంద్రుఁడు జనుల కుత్సాహంబుఁ గల్పించునని యెఱుంగునది. అట్లుచేయుట కలహం బులపగిదిఁ గానంబడును. ఇక్కడ నారదమహర్షిని 'ఆరివేరంపుఁదపసి' యని చెప్పు టచే నితఁడు సత్యభామకును గృష్ణునకును గలహము లొనరించుటకై వచ్చినవాఁడు కావున నీపదం బిక్కడ సాభిప్రాయం బై యున్నది.

అలంకారములు—"మహతి నభోవాయునిహతి మొరయున్, అనుచోట సంబం ధాతిశయోక్తి-పురుష వ్యాపారములేకయే వీణపలుకుచున్నట్లుచెప్పుటచే విభావనాలంకా రము ప్రతీయమానము.

ఇది యలంకారకృతాలంకారధ్వని.

ఇచ్చట నారదునివీణ యతిసుకుమారముగా- జేయఁబడిన దని స్ఫురించెడు.

"దేహకాంతు లకాలచంద్రికల నీనన్," అనుచోట నారదాగమనము రుక్మిణీ కృష్ణులకును దదితరులకునుజంద్రికాప్రసరణమువలెహృదయహ్లాదకరమైయొప్పెననిధ్వని.

"మోక్షద్రుపల్లవశంక సేయన్," అనునెడ నుత్ప్రేక్ష; రూపకానుప్రాణితము. ఇట 'శంక'యను పద ముండుటచే నిది భ్రాంతిమదలంకార మనుశంక గలుగవచ్చునుగాని యది భ్రాంతియే.

"మన్యే శంకే ధ్రువం ప్రాయో నూనమిత్యేవ మాదిభిః
ఉత్ప్రేక్షావ్యజ్యతేశబ్దై రివ శబ్దోఽపి తాదృశః"

అని యాచార్యదండికృతకావ్యాదర్శమునఁ బ్రమాణము.

ఇచ్చట నారదమహర్షి జడలను గాంచి యెవరును మోక్షవృక్షపల్లవములనిభ్రమపడ లేదు. కావున నిట నుత్ప్రేక్షయే యని తెలియవలయు.

"ఆరివేరంపుఁదపసి" యనుచోటఁ బరికరాలంకారము.

క. వచ్చినమునిపతి కెదురుగ
వచ్చి నమస్కృతు లొనర్చి వనితయుఁ దానుం
బొచ్చెంబు లేనిభక్తి వి
యచ్చరరిపుభేది సలిపె నాతిథ్యంబున్. 45

(వ్యా) పొచ్చెంబులేని—తక్కువకాని; వియచ్చరరిపుభేది—వియచ్చర—ఆకాశమునందు సంచరించువారు (దేవతలు), వియచ్చరరిపు-దేవతలకు శత్రువులు(రాక్ష

సులు), వారిని సంహరించినవాఁడు వియచ్చరరిపుభేది; పెద్దలు చిన్నవారియొద్దకువచ్చు నపుడు వీరిప్రాణములు భయగౌరవములచే శరీరములనుండిలేచి వెడలు ననియు వీరా పెద్దలకుఁ బ్రత్యుత్థాననమస్కారములఁ జేసిన మఱల నాప్రాణములు తమశరీరముల యందే నిలుచు ననియు స్మృతులు నుడువుచున్నవి.

శ్లో. ఊర్ధ్వం ప్రాణాహ్యుత్క్రమంతి యూనస్స్థవిర ఆగతే
ప్రత్యుద్గమాభివాదాభ్యాం పునస్తాన్ ప్రతిపద్యతే. అని మనుస్మృతి.

కృష్ణుఁడు భగవంతుఁడుఁ బరమాత్ముఁడునైనను ప్రకృతమున మనుజరూపమున నవతరించుటంజేసి సనాతనుఁడగు నారదమహర్షి కంటెను నెంతయోచిన్నవాఁడు గావునఁ గృష్ణుఁ డార్యధర్మముం బాటించి యాసంయమీంద్రునకుఁ బ్రత్యుత్థాననమస్కారములఁ జేసె నని తెలియునది.

తే. అపుడు రుక్మిణి కనుసన్న నబ్జముఖులు
రత్నసింహాసనంబు నారదున కిడిరి
వారియు నమ్మానియనుమతి నర్హపీఠ
మున సుఖాసీనుఁడయి కరంబులు మొగిడ్చి. 46

సుగమము.

క. సురసంయమివర మీ రిట
కరుదేరఁగ నిప్పు డేఁ గృతార్థుఁడ నయితిన్
నిరతంబు మీరు నాపయిఁ
గరుణ గలిగి యునికి యిది యకారణము సుమీ. 47

(వ్యా) నిరతంబు-ఎల్లప్పుడు;ఇది దేశ్యశబ్దము. సంస్కృతమైనచో మిక్కిలి యాసక్తిగల దని యర్థము.

ఇది-ఈవిషయము, అనఁగా నాపైఁ గరుణ గలిగియుండుటయను నీవిషయము; అకారణము-నిర్హేతుకము.

(వి) భారతమున 'నిరత'మను పదము దేశ్యముగాఁ బ్రయోగింపఁబడియున్నది

"తరవోజ: నిరతంబుగా నేను నీవనుభేద నియమంబు లేకన్కనిక్కము మనకు
నిరువురకును నీకు నిష్టుండ నాకు నిష్టుఁడు మఱి నీ కనిష్టుండ నాకుఁ

గరమనిష్టం డట్లు కానమ్మ మనుచు ఘనభుజుల్ భువనోపకారైకమతులు
హరియునర్జునుఁడు బ్రియముతోడఁదగిలి యన్యోన్యహితభాష లాడుచు
న్నంత"]

ఆరణ్యపర్వము. ఆశ్వాసము. 1.

కం. "నిరతము రాక్షసభావముఁ, బొరసియు నీ విట్లు ధర్మబుద్ధి వగుట య
చ్చెరు విది కావున సీకును, దిరముగ నమరత్వమిచ్చితిని గృప వత్సా"

ఆరణ్యపర్వము. ఆశ్వా. 6.

ఈపట్టులలో 'నిరతము' అనుటకు 'సతతము' అను నర్థముపొసఁగదనియు'నిర్ణ
యముగా' అనునర్థము చెప్పవచ్చు ననియుఁ దోఁచెడు.

క. నావుడు శౌరికి నిట్లను
నా వేలుపుఁదపసి మర్త్యుఁ డాడెడిరీతిన్
నీవిట్లు పలుక నుచితమె
యే విశ్వజనీనచరిత యెఱుఁగనె నిన్నున్. 48

(వ్యా) విశ్వజనీనచరిత-ప్రపంచమునందలి సర్వజనులకు హితమైన చరిత్రము
గలవాఁడా.

కావ్యగుణము-సౌశబ్దము.

సంస్కార విశేషశాలి శబ్దప్రయోగము సౌశబ్దమనంబడును.

"శబ్దశాస్త్రేణవిజ్ఞేయా శ్లాఘ్యసంస్కారశాలితా,
శబ్దానాం విద్యతేయత్ర సౌశబ్దా తత్రకథ్యతే."

—అని లక్షణము.

"సుపాంతిఙాంచవ్యుత్పత్తి స్సౌశబ్దమితి కథ్యతే"

—అనియుఁ గలదు.

ఈయాశ్వాసమందు 25వ పద్యమునందలి "సుభగంభావుక" యను పదమును
28వ పద్యములోని "కూలమ్రుజ" యను పదమును "నాముష్యాయణ"యను పద
మును 29వ పద్యములోని "నేదిష్ఠ" "తుందపరిమృజ" శబ్దములును వ్యాకరణశాస్త్ర
సంస్కార విశేషోత్పన్నములు కావున నచ్చటను సౌశబ్దము గుణమును గాంచునది. ఈ
శబ్దముల రూపనిష్పత్తిఁగుఱించి పీఠికలో విస్తరించి వ్రాయఁబడియున్నది.

నారదుండు శ్రీకృష్ణుని స్తుతించుట

సీ. ప్రామినకులదొంగఁ బాతాళకుహరంబుఁ
జొరఁబాటి చీటినచోఅ వీవ
తరిగొండ వెన్నఁపై దాల్చి వేల్పులఁ గూటి
చవిఁ దేల్చినట్టి కచ్ఛపము వీవ
నీటిలో మునిఁగిన నేలచేడియఁ గొమ్మ్మి
కొన నుబ్బ నెత్తిన ఘోణి వీవ
మునిమాపు బలుగంబమునఁ బుట్టి బంటు న
క్కఱఁ గాచినట్టి సింగంబ వీవ

తే. దితిజు మెట్టిన యా పొట్టిదిట్ట వీవ
పుడమి జేఁడుల నడఁచిన ప్రోడ వీవ
కడలిఁ గోలకుఁ దెచ్చిన గబ్బి వీవ
యిపుడు ద్వారక వసియించునీవు నీవ. 49

ఈపద్యమున విష్ణుదేవుని దశావతారములలోఁ గృష్ణావతారమువఱకుఁ గల యవతారములు ప్రాయికముగా నచ్చతెలుఁగు మాటలతో వర్ణింపబడినవి.

(వ్యా) ప్రామినుకులు-ప్రాఁతపలుకులు, అనఁగా వేదములు; దొంగఁ-సోమకాసురుని;చీటిన-చంపినచో;చోఅవు-మత్స్యవిశేషమవు(మత్స్యావతారము);తరిగొండన్-మందరపర్వతమును;కూటిచవిన్-ఆహారరుచియందు(అనఁగా నమృతపానముఁ జేయించి); తేల్చిన-సంతోషపఱచిన; కచ్ఛపము-తాఁబేలు (కూర్మావతారము); నేలచేడియఁ-భూసతిని; ఘోణి-పంది (వరహావతారము); మునిమాపు—మాపు-రాత్రి; మునిమాపు-రాత్రికిఁబూర్వమైన కాలము; అనగా సాయంకాలము; సింగంబు-సింహము (నృసింహావతారము; దితిజున్-బలిచక్రవర్తిని; మెట్టిన - అణఁచిన; పొట్టిదిట్ట - వామనస్వామి (వామనావతారము); పుడమిజేఁడులనడఁచినప్రోడ—(పరశురామావతారము): కడలిఁ గోలకుఁ దెచ్చిన—సముద్రముపై బాణముఁ బ్రయోగించి యాతనిగర్వము నణఁచిన; గబ్బి—శూరుఁడు (రామావతారము); నీవు నీవ-నీవు సర్వాంతర్యామియగు పరమాత్మవే యని భావము.

అయినను శ్రీకృష్ణుఁడు దశావతారాంతర్భూతుఁడు కాఁ డనియు సాక్షాద్భగవంతుఁడే యనియు భాగవతము నుడుపుచున్నది "ఏతేంశాంశకలాఃపుంసఃకృష్ణస్తు భగవాన్ స్వయమ్" శ్రీభాగవతము స్కంధము. 1. అధ్యా. 3. శ్లో. 2.

ద్వారకవసియించు నీ వనుటచే బలరామావతారమును జెప్పఁబడినది. బలరామ కృష్ణ లొక్క యవతారముగానే భావింపఁబడుదురు. దీనికిఁ బ్రమాణము:—

ఆయుధ ప్రగ్రహౌ వీరౌ తావన్యోన్య మయా వుభౌ
పూర్వజానుజ సంజ్ఞాతు తామగోవిందలక్షణౌ
సమరేఽప్రతిరూపౌతౌ విష్ణురేకోద్విధాకృతః
ద్విషత్సు ప్రతికుర్వాణౌ పరాక్రాన్తౌ యథేశ్వరౌ.

హరివంశవిష్ణుపర్వము. అధ్యా 17. శ్లో 18.

క. రక్కసిమగువల యీలువు
మొక్కపటిచె దీవ పాపములగమి కాలం
ద్రొక్కెదవు నీవ యింటికి
నిక్కముగా నిన్నుఁ బొగడ నేర్తునె కృష్ణా. 50

(వ్యా) ఈవి—నీవే; రక్కసిమగువల-రాక్షసస్త్రీయొక్క; ఈలువ—పాతివ్రత్యమును; మొక్కపఅచెదవు-చెఱుపఁబోయెదవు (భవిష్యదర్థము); ఈవాక్యము బుద్ధావతారమును నడువుచున్నది; పాపములగమిఁ గాలంద్రొక్కెదవు—ఇది కల్క్యవతారమును సూచించుచున్నది.

క. ద్వారక వైకుంఠపురం
బీరుక్మిణీ లక్ష్మి మీర లిచ్చట నునికిఁ
సారెకుఁ గొల్వఁగ వత్తును
గోరికతోఁ గంసహర ముకుంద మురారీ 51

సుగమము.

వ. అని యిట్లు బహుప్రకారంబులం బ్రశంసించి యవ్విరించినందనుం డమందానందంబు డెందంబునం గ్రందుకొన నిజవాసనా బిరుదగాథా కథనవందిబృందాయమానేందిందిరంబును నుచితోపయోగసీతా నందబాష్పసందోహ శంకావహ మకరందబిందుతుందిలంబును నిఖిల మనోరథప్రదానకీర్తిశంకాకరవిశదప్రభానిచుళితంబును నగు పారి

జాతంపుఁ గ్రొన్నన మిన్నేటిపసిండినె_త్తమ్మిచిగురుటాకునం బొదివి
యిచ్చిన. 52

ఇందుఁ బారిజాతకుసుమము వర్ణింపఁబడినది.

(వ్యా) నిజవాసనా...దిందిరంబును—నిజవాసనా-తన పరిమళముయొక్క-(అనఁగాఁ బారిజాత కుసుమపుఁ బరిమళముయొక్క); బిరుదగాథా - బిరుదగానము లను (అనఁగాఁ స్తుతిపాఠములను); కథన - చెప్పెడు; వంది బృందాయమాన—వంది బృందమువలె నాచరించుచున్న, వంది - స్తుతి పాఠకుఁడు, బట్టువా డని యర్థము ; ఇందిందిరము - తుమ్మెదలు కలది. అనఁగాఁ బారిజాతకుసుమ పరిమళముచే నాకర్షింపఁబడి యందలి తేనియం ద్రాగుటకై తుమ్మెదలు మూఁగుచున్న వనియు నవి చేయు ఝుంకారము లాకుసుమరాజు పరిమళమును, బొగడుచున్న ట్లుండెననియు భావము. ఉచితోపయోగ...తుందిలంబును — ఉచితోపయోగ-అర్హమైన యుపయోగముచేత (నారదుఁ కృష్ణుని కొసఁగుటయనెడు నర్హోపయోగముచేత; జనిత-కలిగిన; ఆనందబాష్పసందోహ-ఆనందాశ్రువుబగుంపు లనెడు; శంకావహ-సందేహమునుగల్గించు;మకరందబిందు-తేనెబొట్టులచేత; తుందిలంబును-బలిసినదియు;అనఁగా భారముకలిగినదియనుట;నిఖిలమనోరథ...నిచుళితంబును—నిఖిలమనోరథప్రధాన-ఎల్ల కోరికల నిచ్చుటపలనఁ బొడమిన; కీర్తిశంకాకర-కీర్తి యసు సందేహమును గలిగించు; విశదప్రభా—తెల్లని కాంతులచేత; నిచుళితంబు-కప్పఁబడినది; అనఁగాఁ బారిజాతకుసుమము తెల్లదగుటచే దానిచుట్టును ధవళకాంతు లలమియున్నవనియు నవి యాపుష్పము సర్వాభీష్టముల నొసంగుటచేఁ గలిగినకీర్తులో యనుఁగట్టుండెననియు భావము. కీర్తి ధవళ మని యెఱుంగునది కీర్తిని ధవళ మని వర్ణించుట కవిసమయము. కవిసమయము లనఁగాఁ గవు లవలంబించు సంప్రదాయములు; అవి యనేకములు గలవు. కీర్తిని దెలుపు గాను క్రోధము నెఱుపుగాను నాకాశమును నీలముగాను వర్ణించుట, కొన్నివృక్షములను లతలుగా వర్ణించుట; వసంతమునందే కోయిల లుండుట, మానవసరోవరంబున మరాళములుండుట, చక్రవాకదంపతులు రాత్రులలో వియోగమును బొందుట, చకోరపక్షులు చంద్రకిరణమునే భుజించుట, చాతకములు వానసీళ్లనే పానము సేయుట, మొదలగునవి; క్రొన్నన-క్రొత్తపుష్పము; అప్పుడు కోసినపుష్ప మనుట: మిన్నేటి...చిగురుటాకు—మిన్నేటి-ఆకాశగంగయందలి; పసిండినెత్తమ్మి-బంగారుతామరయొక్క; చిగురుటాకున-పల్లవమునందు; పొదివి-చుట్టి.

అలంకారము—మూఁడుసమాసవాక్యములలో మత్పేక్ష...

(వి.) నారదాగమన పారిజాతకుసుమప్రదానము లీకావ్యమందు వర్ణ్యమానం బగు కథామహీరూపంబునకు బీజావాపం బని యెఱుంగునది.

క. వినయంబు విస్మయంబును
మనమువఁ బెనఁగొనఁగ నపుడు మాధవుఁడా క్రో
న్నన గయికొని భీష్మకనం
దనఁ గనుఁగొని సత్యభామ తలఁపున నిలువన్. 53

(వ్యా) విస్మయంటు-అపూర్వవస్తువును జూచుటచేఁ గలుగు చిత్తవిస్తారము. 'అపూర్వదర్శనాచిత్తవిస్తారో విస్మయో మతః' అని లక్షణము.

—రసార్ణవసుధాకరము.

భీష్మకనందనన్ - రుక్మిణిని; తలఁపున నిలువన్ - జ్ఞప్తికిరాఁగా, స్మరించి.

మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నేమంచు నూహించునో
మది సాత్రాజితి దాని కే నిపుడు ప్రేమం బంపినన్ దీని నె
ల్లిదముం జేసినజాడ దోఁచునొకో యీ లెమ్మిందు నే నున్క జె
ల్లదువో యేరికిఁ బంపఁగా ననుచు లీలన్ రుక్మిణీకాంతకున్. 54

(వ్యా) ఎల్లిదము-గేలి, అవమానము, చులకన; ఔ లెమ్ము-సరేకాని; ఇది వితర్కాంతరభావినిశ్చయమును దెలుపును; ఇందు నే నున్కన్-ఈ రుక్మిణియింట నే నుండుటచే; ఏరికిఁ బంపఁగాఁ జెల్లదు-ఇతరులకెవరికిని బంపుట తగదు; పో-పొమ్ము, అనుట; ఇది నిశ్చయదార్ఢ్యమును దెలుపును; రుక్మిణీకాంతకున్—దీనికి మీఁదటిపద్య మందలి 'యిచ్చినన్' అను పదములో నన్వయము. కావున నీ రెండు పద్యములలో భావము మిళితమై యుండుటఁజేసి యుగ్మ మనంబడును.

"శ్లో. ద్వాభ్యాం యుగ్మ మితిప్రోక్తం త్రిభిః శ్లోకైర్విశేషకం
కాలాపకం చతుర్భిస్స్యాత్త దూర్ధ్వం కులకం స్మృతం"

అని ప్రమాణము

అయినను గొందఱు రెండుశ్లోకములకును గుళకమనియే నక్కాణించియున్నారు.

చ. కనుఁగవఁ బిన్ననవ్వు దొలఁక న్మునినాథుని కన్నుసన్న ని
చ్చినఁ దగ భోజనందనయుఁ జేకొని మౌనికి ప్రొక్క యవ్విరిం

దన నెఱిగొప్పునం జెరివిన న్వలిగుబ్బలిముద్దుపట్టి లే
తనెల ధరించిన ట్లమరెఁ దద్దయు మోహనకాంతిసంపదన్. 55

(వ్యా) మునినాథుని కన్నుసన్నన్-కృష్ణుఁడు స్వయముగానే పారిజాత పుష్పమును రుక్మిణికే యొసంగుటకుఁ దనమనంబున నిశ్చయింపఁగా దన్నిశ్చయచ్యుతి కాకుండునట్లు నారదుఁడును బుష్పమును రుక్మిణీదేవి కిమ్మని నయనసంజ్ఞ చేసి పురి కొల్పె నని భావము.

చెరివినన్-చెక్కుకొనఁగా; వలిగుబ్బలిముద్దుపట్టి-మంచుకొండ యగు హిమవం తుని కూఁతురు, పార్వతి; లేఁతనెలన్-బాలచంద్రుని.

అలంకారము-ఉపమ.

సీ. మగమీల నగఁజాలు తెగఁగీలుకొను వాలు
కనుఁగవ కొక వింతకాంతి యొదవె
వలిజక్కువల పెక్కువలు దక్కువగ నిక్కు
చనుదోయి కొక వింతచాయ దోఁచె
నెలతుమ్రొడలడిమ్మ వెలిఁజిమ్మ చెలువమ్మ
గలవేణి కొక వింతనలుపు మీఱె
నల చెందొవలవిందు చెలు వెందు వెదచిందు
మొగమున కొక వింతజిగి దొలంకెఁ

తే. జక్కదనమున కొక వింతచక్కఁదనము
జవ్వనంబున కొక వింతజవ్వనంబు
విభ్రమంబున కొక వింతవిభ్రమంబు
గలిగె నద్దివ్యకుసుమంబుకతన సతికి. 56

ఈ పద్యమునఁ బారిజాతకుసుమధారణమువలన రుక్మిణీదేవికిఁ గలిగిన సౌందర్యా తిశయము వర్ణింపఁబడినది.

(వ్యా) మగమీలన్-గండుఁజేపలను ; నగఁజాలు-తిరస్కరించు; అనఁగా మిక్కిలి ప్రకాశమానమగు; వాలుకనుఁగవకున్-విశాలమైన నేత్రద్వయమునకు; వింత కాంతి-అపూర్వమగు శోభాతిశయము; వలిజక్కువల-గుంద్రములగు చక్రవాకపక్షుల

యొక్క; జక్కవయని రూపాంతరము; పెక్కువలు-అతిశయములను; తక్కువగ-క్రిందుపఱచునట్లు; ఎలతుమ్మెదలదిమ్మి-లేఁదేఁటులగర్వమును; వెలిఁజిమ్మి-పోఁగొట్టు; చెందొవలవిందు-చంద్రునియొక్క ; చెలువు-అందమును ; ఎందుఁ - ఎచ్చటను; వెదచిందు-ప్రసరింపఁజేయువిభ్రమము-విలాసము.

కాంతి-మన్మథాప్యాయనోజ్జ్వల మగు శోభ.

"రూపయౌవనలావణ్యరూఢిసొబగు. సుందరులకెల్ల రసికులుశోభ యంద్రు
దనరుననోన్యతుల్యగాత్రములయందుఁ, గడఁగిపెట్టనితొడవయి కానఁబడుచు".
"ఆశోభయ రంజనగుణ, పేశలయై మించుగలిగి బెరసివిద్యా
కౌశలులుకాంతియంద్రు ప్ర, కాశప్రతిభాప్తి నెఱుఁగఁగాఁదగు బుద్ధిన్".

అని కావ్యాలంకారచూడామణి.

చక్కఁదనము—సౌందర్యము-అనఁగా నన్నియవయవముల సంధిబంధములు లెస్సగాఁ గూర్పఁబడి యమర్పఁబడియుండుట.

''అంగప్రత్యంగకానాం య స్సన్నివేశోయథోచితం
సుశ్లిష్టం సంధిబంధస్స్యాత్తత్సౌందర్య ముదీర్యతే"

—అని రసార్ణవసుధాకరము

జవ్వనంబు—యౌవనము; పదునాఱు సంవత్సరములు మొదలుముప్పదిసంవత్సరములవఱకుఁ గల ప్రాయము యౌవన మనఁబడును. పదునాఱవ సంవత్సరమువఱకు బాలయనియు ముప్పదియొకటవ సంవత్సరము మొద లేఁబదియేనుసంవత్సరములవఱకుఁ ప్రౌఢ యనియు నంతకుఁ బైని వృద్ధ యనియుఁ జెప్పఁబడును.

"యావత్షోడశసంఖ్య మబ్దముదితా బాలా తతస్త్రింశతం
తావ త్స్యాత్తరుణీతి బాణవిశిఖైఃసంఖ్యాతు యావద్భవేత్
సా ప్రౌఢేత్యభిధీయతే కవివరై ర్వృద్ధా తదూర్ధ్వంస్మృతా
నింద్యాకామకలాకలాపవిధిషు త్యాజ్యాసదాకామిభిఃˮ

—అని ప్రమాణము

"రతివ్యాయామసహనో మత్తేభస్యేవమత్తతా ।
విద్యతేయువభావోయ స్తద్యౌవనముదాహృతమ్"

—అని యౌవనలక్షణము.

యౌవనము నాలుగువిధములు-అవి యలంకారశాస్త్రములవలనఁ దెలియనగు-గ్రంథవిస్తరభీతిచే నిచ్చట లిఖింపఁబడదయ్యె.

విభ్రమము—విలాసము-దీని లక్షణము.

"బిట్టునిజప్రియునంగన, కట్టెదురంజూచి యంగకంబులమీఁదన్
బుట్టించినయొయ్యారము, చిట్టాడుట యది విలాసచిహ్నంబరయన్"

—అని కావ్యాలంకారచూడామణి.

'ప్రియసంప్రాప్తిసమయే భ్రూనేత్రాననకర్మభిః
తాత్కాలికోవిశేషోయ స్సవిలాస ఇతీరితః

—అని రసార్ణవసుధాకరము.

ఈ పద్యమున లలితమను ననుభావము వర్ణింపబడినది.

లలితలక్షణము :—

"విన్యాసభంగిరంగానాం భ్రూవిలాసమనోహరా
సుకుమారాభవేద్యత్ర లలితం తదుదీరితం"

—అని రసార్ణవసుధాకరము

ఇందుఁ గావ్యగుణములు—సమత-ప్రసాదము-మాధుర్యము - సౌకుమార్యము-కాంతి మున్నగునవి సుస్పష్టంబులు.

మఱియు శృంగారరసము-ద్రాక్షాపాకము-కైశికివృత్తి-వైదర్భీరీతి. వీనింగాంచునది.

ఇవి ప్రాయికముగా నీ కావ్యమునందంతటను గన్పట్టు. బుద్ధిమంతులందందుగాంచి యానందింతురుగాక.

(వి) శృంగారరసమును కైశికీవృత్తియు సామవేదోద్భవములుగాన గాన యుక్తముగాఁ జదువుట కివి యనుకూలములుగా నుండును.

శృంగారరసము సామవేదజన్యమనుటకుఁ బ్రమాణము :—

"వరనవస్థాయిభావములలోఁ జెప్పిన రతియె విభావాదిరంజనముల
నయ్యెను శృంగారమంది నీలవర్ణంబు వెన్నునిమొన సామవేదవంశ
వర్యంబు గడుసౌకుమార్యంబు కైశికీవృత్తిని మధురతాపిధమునందు
సుప్రసాదాభిధానప్రాణభణితిని విరచింపనొప్పుఁ గవిత్వమునను"

—అని యప్పకవీయము

కైశికీవృత్తి సామవేదభవమనుటకుఁ బ్రమాణము :

"భారతీసాత్వతీచైవకైశిక్యారభటీతిచ
చతస్రోవృత్తయ స్తాసాముత్పత్తిర్వక్ష్యతే స్ఫుటమ్,

ఋగ్వేదాచ్చ యజుర్వేదా త్సామవేదాదథర్వణః
భారత్యాద్యాః క్రమాజ్జాతా ఇతన్యేతు ప్రత్యక్షతే."

—అని రసార్ణవ సుధాకరము.

క. కలకంఠకంఠి యీగతిఁ
బులుగడిగిన ముత్తియంపుఁ బొలుపొందంగా
నెలనవ్వొలయఁగఁ బలికెను
జలజాసనుపట్టి కలహసంభ్రమపరుఁ డై. 57

(వ్యా) కలకంఠకంఠి-కోకిలస్వరమువంటికంఠధ్వని కలది; ఈగతిన్-ఇట్లు పులుగడిగిన ముత్తియము—పులు-మాలిన్యము (అనఁగాదోషము); కడిగినముత్తియము పోఁగొట్టఁబడిన ముత్యము.

నారదుఁడు రుక్మిణికిఁ బారిజాతప్రసూనప్రభావంబు సెప్పుట

సీ. జలజాక్షీ యిది పారిజాతప్రసూనంబు
నరులకుఁ ధరియింప నరిది సూవె
పౌలోమి పార్వతి పద్మ పద్మజురాణి
యును శిరంబునఁ దాల్తు రనుదినంబు
హరిబహిఃప్రాణంబ వగుట నేఁ డెఱుగంగ
వచ్చె నీ కిపు డది యిచ్చేఁ గాన
వెలఁదులు పదియాఱు వేవురలో నెన్న
సరి లేదు సౌభాగ్యగరిమ నీకు
తే. నీవు దాల్చినకతన నీ పూవు నేడు
భాగ్యము వహించె నుచితోపమోగ్యవృత్తి
నీప్సితార్థంబు లొడగూర్చు నిది లతాంగి
దీనిమహిమంబు చెప్పెదఁ దెలియ వినుము. 58

ఈపద్యము మొదల ఱువదిమూఁడవపద్యమువఱకుఁ బారిజాతప్రసూనమాహాత్మ్యము వర్ణింపఁబడియె

(వ్యా) అరిది-దుర్లభము; పౌలోమి-శచీదేవి; పద్మ-లక్ష్మి; పద్మజు రాణీ-సరస్వతి; హరిబహిఃప్రాణంబవు—కృష్ణునకు నీవు వెలుపలు సంచరించుప్రాణము వంటిదానవు; అనఁగాఁ బ్రాణసమానురాల వనుట. సౌభాగ్యగరిమన్-సౌభాగ్యము-

స్వాధీనభర్తృకత్వము

గంగానదీతీరమునఁ బుట్టినదికావునఁ బారిజాతంబున పేరుగలిగె.

"పారేజాతో విష్ణుపద్యాఃపారిజాతేతిశబ్ది" అని హరివంశము.

ఇందుఁ గావ్యగుణములు-మాధుర్యము-ప్రసాదము-ఆర్థవ్యక్తి.

క. పరిమళము నెడదు వాడదు
పరువము దప్పదు పరాగభరభరితం బై
నిరతము జగదేకమనో
హర మగు నీ కుసుమరాజ మంబుజవదనా. 59

(వ్యా) పరువము-ప్రాయము.

కావ్యగుణములు—ప్రసాద సౌకుమార్యములు.

మ. అళినీలాలక నీవు నీపతి రహస్యక్రీడ వర్తించువే
ళలతాంతాయుధసంగరంబునకు నుల్లాసంబు గల్పించు ను
జ్జ్వలదీపాంకుర మై రతిశ్రమ తసూసంజాతధారాళఘ
ర్మలవంబు ల్దొలఁగింపఁగా సురటి యై రంజిల్లు నిచ్ఛాగతిన్. 60

(వ్యా) లతాంతాయుధసంగరంబునకున్-రతిక్రీడకు; ఘర్మలవంబుల్-చెమట బొట్టులు; సురటి-విసనకఱ్ఱ.

కావ్యగుణము ఔదార్యము.

చ. అడిగినయంతలోన సరసాన్నముల న్సమకూర్చు నాఁకట
న్నడలికఁ జెందనీక యశుభంబు లడంచు జగత్త్రయంబునం
బడయగరాని సర్వగుణభవ్యము సుమ్మిది దీని దాల్చి యి
ప్పుడఁతులలోఁ గనుంగొను మపాతమహామహిమానుభావముల్. 61

(వ్యా) అడిగినయంత లోన-అడిగినయప్పుడే.

చ. కువలయపత్రనేత్ర నెఱిగొప్పున నీకుసుమంబు దాల్చుటన్
సవతులు వచ్చి నీచరణసారసయుగ్మము నాశ్రయింపఁగా
ధవుఁ డడలేనికూర్మి జవదాఁటక నీ పలు కాదరింపఁగా
నవిరళభోగభాగ్యమహిమాన్విత వై విహరింతు గావుతన్. 62

(వ్యా) అఱలేని-అడ్డులేని; జవదాఁటక-హద్దు నతిక్రమింపక.

క. నెలకొని వేసవిఁ జలువయుఁ
జలివేళల నుష్ణగుణము సముచితభంగిం
గలిగించు నీ లతాంతము
కొలఁదులు చెప్పంగ నిచ్చక్రొత్తలు సుమ్మీ. 63

(వ్యా) కొలఁదులు-మహిమలు.

క. అలరుంబోఁడులలోపల
నలరుం బోఁడులు నీకు నగ్గల మగుచుఁ
దలఁ పూ వాడక యుండుము
తలపూవు ధరించి వికచతామరసాక్షీ. 64

(వ్యా) పోఁడులు—సౌభాగ్యములు;అగ్గలము—అతిశయము;తలఁపూవాడక సంకల్పము చలింపక (నిశ్చలురాలై); తలఁపు—ఊవాడక; ఊవాడక.—ఊఁగాడక అనుటకు రూపాంతరము; అనఁగా శిరోభూషణముగానుండుట (వనితలో శ్రేష్ఠురాలుగా నుండుట) తగ్గకయనియు. అప్పుడరసున్నలేదు. ప్రాచీనముద్రిత గ్రంథములలో నిర్బిందుకముగానే యున్నది. వికచ—వికసించిన.

శబ్దాలంకారము—యమకము.

ఉ. ఇన్నిదినంబులు న్నవతు లిందఱలో నలసత్యభామ క
న్నన్నలఁ ద్రిమ్మరుఁ హరి వశంవదుఁ డై యన ఁదుఁ గాని యో
కన్నియ నీయెడం గలుగుగారవ మెయ్యెడఁ జూచి కాన లే
కున్న ననర్ఘ్యదివ్యకుసుమో త్తమ మేరికి నైన నిచ్చెనే. 65

(వ్యా.) వశంవదుఁడు—వశపర్తి; స్వాధీనుఁ డనుట.

ఉ. చక్కనిదాన నంచు నెలజవ్వని నంచు జగంబులోనఁ బే
రెక్కినదాన నంచుఁ బది యెంతయు నా కనురక్తుఁ డంచుఁ దా
నిక్కుచు వీఱ్ఱువీఁగుచు గణింపదు కాంతల సత్య యింతకుఁ
ద్రుక్కక యున్నె నీమహిమ సూచినబోటులు విన్నవించినఁ. 66

(వా) గణింపదు-లక్ష్యపెట్టదు; ఇంతకున్-నీ వీకసుమధారణము చేసిన విషయము తెలిసెనేని; నీమహిమ.....విన్నవించినన్; అనిచెప్పుటచే నీయిప్పటి

ప్రాభవము నిచ్చటఁగనుంగొనినచేడియలు సత్యభామతో నీవృత్తాంతముఁజెప్పవలయునని నారదుడు సూచించె ననుధ్వని స్ఫురియించెడిని.

సత్య—సత్యభామ-'నామైదేక శేనామగ్రహణమ్' అనిప్రమాణము.

(వి.) 61-వ పద్యములో నారదుడు "దీనిఁదాల్చి యిప్పడఁతులలోఁగనుంగొను మపారమహామహిమానుభావమున్" అనియు నీపీకుసుమముం దాల్చుటచే 62వ పద్యములో "సవతులు వచ్చి నీచరణసారసయుగ్మము నాశ్రయింతు" రనియు 64-వ పద్యములో "అలరుంబోఁడులలోపల నీకుఁబోఁడుము ఁగ్గలముగనలరు" ననియురుక్మిణీదేవితోఁ జెప్పి యాయువతి సవతులకందఱికిని నాసుందరిపైనసూయకలుగునట్లుచేసినదియుఁగాక 65 వపద్యమునందును నీపద్యమునందును సత్యభామ కత్యంత కోపాసూయాదు లుదయించుటకై చూపెపే రెత్తి యామెను దూషించి రుక్మిణిని భూషించి వర్ణించె ననియెఱుంగునది.

క. ధరియించినమొద లొకవ
త్సరమాత్రము తావకీనధమ్మిల్లములో
నిరువుకొని మగుడ నివ్వరి
తరుణీ యలపారిజాతతరువున కరుగుఁ. 67

(వ్యా.) ధమ్మిల్లము-కొప్పు; ఇరవుకొని-ఉండి.

పారిజాతహరనమృత్తాంతము జెలి సత్యభామ కెఱిఁగించుట

తే. అనుచు నారదుఁ డాడినయట్టిపలుకు
లచటివృత్తాంత మంతయు నరసి పోయి
వేఱువేఱున సఖులు దేవేరులకును
విన్నవించిన వారును జిన్నవోయి. 68

(వ్యా.) దేవరులు—మహిషులు.

ఉ. అందఱలోనఁ బెద్ద మహిమాన్విత రుక్మిణి గానఁ బూవు గో
విందుఁడు దాని కిచ్చుఁ దగవే యని లక్షణ యోర్చి సైచుఁ గా
ళింది శమించె భద్ర యవు లె మ్మని యూఱడిలె న్సుదంత లోఁ
గుందుట మానె జాంబవతి కోప మడంచెను మిత్రవిందయుఁ. 69

(వ్యా.) తగవే—న్యాయమే.
కావ్యగుణము—మాధుర్యము.

తే. వారిలోపల సౌందర్యవతియు మాన
వతియు మహనీయసౌభాగ్యవతియు నైన
సత్య యంతట నేమొకో శౌరికడకు
బోయి రాదయ్యె జెలి ప్రొద్దు వోయె ననుచు. 70

(వ్యా.) "మహనీయసౌభాగ్యవతి" అనచోట గర్మధారయసమాసముమీద మత్వర్థప్రత్యయము రాదను విధికి "అసుబ్వ్యతః" "సర్వధని" త్యాదిమహాభాష్యప్రయోగమున బాహుళకత్వము గావున నీప్రయోగము సాధు వని యెఱుంగునది. 'యద్యపినీల రూపవత్పరోయం" అని మనోరమయందు బ్రయోగము ప్రాశస్త్యార్థద్యోతకముగ మతు ప్రత్యయము ప్రయుక్త మనియు జెప్పనగును.

మ. తనశృంగారవనంబులో నగరిపొంతం జక్కగా దిద్ది తీ
ర్చినపూదేనియ యేటికాలువదరిం జెంగల్వపుప్పొళ్లు నిం
చిన చంద్రోపలవేదిపై సరసగోష్ఠి నోబటియుం డాను న
వ్వనజాతాయత నేత్ర శౌరిగుణము ల్వాక్రుచ్చి వర్ణించుచున్. 71

(వ్యా.) శృంగారనంబు-'శృంగార' మనగా మన్మథోద్భేదమును (మన్మథ ప్రాదుర్భావమును) బొందినదని యర్థము పొంతన్—సమీపమునందు; "లోనగిరి పొంతన్" అని పాఠాంతరము.

శృణాతి చరమదశా ప్రాపణేన హినస్తి
కాముకానితి శృంగం మన్మథోద్భేదః (శృ-
హింసాయాం)-శృంగమృచ్ఛతి ప్రాప్నోతీతి శృంగారః
కావ్యగుణములు—ఆర్థవ్యక్తి-ప్రసాదము-సౌకుమార్యము.

చ. అలికులరావముల్ కిసలయాకుల కోకిలకాకు కాకలీ
కలకలనాదము ల్సెలగ గమ్మనితమ్మికొలంకుతెమ్మెర
ల్వోలయగ దొంటిచండమున బుద్ధికి నేమియు నింపుగామికిం
గలగుచు సత్యభామ చెలిగన్గొని యించుక సంశయించుచున్. 72

(వా.) కిసలయాకుల ..... నాదముల్—కిసలయ-చిగుళ్లయందు; ఆకుల-ఆసక్తమైన; చిగుళ్లదినుటయందు వ్యగ్రమయిన యని భావము; కోకిల-కోవెలయొక్క

కాకు—స్వరభేదములతోడి; కాకలీ—అవ్యక్తమధురములగు మృదుధ్వనుల యొక్క; కలకలసాదముల్-కలకల మనెడుధ్వనులు.

ఇందును బ్రసాదగుణము చూపట్టెడు.

చ. అకట యదేమియో యెఱుఁగనయ్యెదఁ దొయ్యలి దక్షిణాంసచూ
చుకనయనప్రకంప గుణసూచన లేమియు వల్లగావు సా
రెకు మది జాలి వొంది యెక రీతిఁ దలంకెడుఁ బ్రాణనాదుఁ డొం
డొకచపలాక్షిఁ గూడి నను నొల్లనిచెయ్దము లేమి సేసెనో. 73

(వ్యా) చూచుక—స్తనాగ్రము; వల్లగావు—లెస్సగావు; తలంకెడున్—భయ మగుచున్నది; చెయ్దము-కార్యము; స్త్రీలకు దక్షిణనయన స్తనాగ్ర భుజాగ్రము లదరుట యశుభసూచకమని శకునశాస్త్రము వామభాగంబున నీయంగములు స్ఫురించుట శుభ సూచకఁబులు. పురుషున కివి విపరీతంబు లగు.

వామభాగస్తు సాధీనాం పుంసాంశ్రేష్ఠస్తు దక్షిణః
దానే దేవాదిపూజాయాం స్పందేఽలంకరణేపిచ॥ అని నిమిత్తనిదానము.

క. అని సత్యభామ తనవిధ
మనుఁగుందొయ్యలికిఁ జెప్పు నవసరమునఁ జ
య్యన వచ్చి యొక్క నెచ్చెలి
కనుఁగవ నెఱసంజ వొడమఁగా నిట్లనియెఁ. 74

(వ్యా) ఎఱసంజ—ఎఱ్ఱనికాంతి; సంజ-సంధ్యాశబ్దభవము.

క. అమ్మా యే మని చెప్పుదు
నెమ్మి న్నివిభుఁడు రుక్మ్మిసతి మణిసౌ
ధమ్మ్మున నుండఁగ సురమని
గ్రమ్మ్మఱ నాకస్మ్మికమ్మ్మగా నచ్చటిఁ. 75

సుగమము.

క. చనుదెంచి యమ్మ్మారికి
ననఘ మ్మ్మమ్మై క యోగ్య మతిసౌఖ్యకర
మ్మ్మనితరసులభ మ్మ్మది యని
కొనియాడుచు నొక్కదివ్యకుసుమ మ్మొసఁగెఁ. 76

(వ్యా) అనితరసులభము-ఇతరులఃకు దుర్లభమైనది.
కావ్యగుణము—శ్లేషము.

క. మిన్నంది వేగ గయికొని
కన్నుల నొత్తికొని ప్రమొక్కి గారవ మెసఁగఁ
వెన్నుఁడు రుక్మిణి కొసఁగెను
ననెలఁతయుఁ గొప్పులోన నవ్విరిఁ దాల్చెఁ. 77

(వ్యా) మిన్నంది—మిన్ను—ఆకాశము; అంది-తాఁకి; అనఁగా నత్యంత సంతోషముతో నుప్పొంగి.

తే. అంతలోనన యద్భుతం బావహిల్లఁ
గొలఁది యిడరాని యొకవింతచెలువు గలిగి
రాజబింబాస్య రుక్మిణి తేజరిల్లె
సానఁ బట్టిన మకరాంకు శస్త్రమనఁగ. 78

(వ్యా) కొలఁది యిడరాని-అమితమైన; రాజబింబాస్య - చంద్రబింబమువంటి ముఖముగలది; మకరాంకు-మన్మథుని.
అలంకారము—ఉత్ప్రేక్ష.

ఉ. ఆకుసుమంబు దాల్చినమహిమంబునఁ దోడికొమిసీ
లోకము మచ్చరంబు మదిలోనఁ దొఱంగి భజించుచుండ న
స్తోకనిజప్రభావములు సూపెడు గద్దియమీఁద నెక్కము
ల్లోకముఁ దాన యేలుగతి లోలవిలోచన యేమి చెప్పుదుఁ. 79

(వ్యా) మచ్చరంబు—మాత్సర్యము, ఈర్ష్య; గద్దియ—ఆసనము; ఇక్కడ సింహాసనము; 'లోలవిలోచన' యను విశేషము ; సాభిప్రాయము.

ఉ. ఎంతకు లేఁడు నారదమునీంద్రుఁడు శౌరి వినంగ రుక్మిణీ
కాంత వినంగ నేను వినఁగాఁ బలికెం బతిఁ గూర్చుదాన నా
యంతటివారు లేరని యహంకృతినెప్పుడు విట్టివీఁగుచుఁ
వంతున వచ్చు సత్య గరువం బికఁ జెల్లి దఁటించు మానినీ. 80

(వ్యా) ఎంతకు లేఁడు—ఎట్టిసాహసకార్యము చేయలేఁడు; ఆనఁగా నెట్టి గొప్పయకృత్యములునుజేయఁగలవాఁడనుట, నేను వినఁగా—(నీసఖియగు)నేనువినఁగా; ఆబోటి తన్నును గొప్పగా భావించి చెప్పెనని యెఱుంగునది; వంతునవచ్చు-ఔతిప్రౌఢి మతో మెలఁగు; గరువము—గర్వము; "మానినీ" యని సత్యభామను సంబోధించుటచే నీవు (మానిని) మానవతి యగుదేని నీయవమానము నెట్లు సహింతువో యూహించికొను మని భావము. మానము-చిత్తౌన్నత్యము; 'వంతుకువచ్చు' అని యొకపాఠము గలదుఁ అదియ సాధు వని తెలియునది.

క. ఆరణభోజనుమతకము
లారుక్మిణినటన లామురాంతకుచెయ్వుల్
చేరి కనుంగొనుచో నె
వ్వారికిఁ గోపంబు రాదు వారిజనేత్రా. 81

(వ్యా) ఆరణభోజను — నారదుని; మతకములు—మాయలు; నటనలు-కుటిలప్రవర్తనలు; చెయ్వుల్-కార్యములు; "ఎవ్వరికిఁ గోపంబు రా" దనుటచే నాకే కోపము వచ్చెనే యిఁకను నీకుఁ గోపము రాకుండునా యని భావము.

—: సత్యభామ శోకించుట :—

చ. అవ విని ప్రేటు వడ్డ యురగాంగనయుంబలె నేయి వోయ భ
గ్గున దరికొన్న భీషణహుతాశనకీల యనంగ లేచి హె
చ్చినకనుదోయికెంపు దనచెక్కులఁ గుంకుమపత్రిభంగసం
జనిత నవీనకాంతి వెదచల్లఁగ గద్గదఖిన్న కంఠియై. 82

(వ్యా) దరికొన్న—మండుచున్న; హుతాశనకీల—అగ్నిజ్వాల.
అలంకారములు—ఉపమ-ఉత్ప్రేక్ష.

"ప్రేటువడ్డయురగాంగన" యని చెప్పుటచే సత్యభామకు మానభంగము గలిగె ననియు "భీషణహుతాశనకీల" యని చెప్పుటచె నామెఁ గోపావేశము ప్రజ్వలించె ననియు నూహించుచున్నది.

ఇందలియుపమయే రామాయణమునందుఁ గన్పట్టెడు:—

ఇతినరపతిజల్పనాద్విజేంద్రం, కుశికసుతంసుమహాన్వివేశమన్యుఃఁ
సుహుత ఇవమఖేఽగ్నిరాజ్యసిక్తఃఁ, సమభవదుజ్జ్వలితోమహర్షివహ్నిఃఁ"

బాలకాండము-సర్గము. 20

శా. ఏ మేమీ కలహాళనుం డచటికై యేతెంచి యి ట్లాడెనా
యామాట ల్చెవి యొగ్గి తా వినియెనా యాగోపికావల్లభుం
డే మే మాడెను రుక్మిణీసతియు నీ విం కేటికి న్దాఁచెదే
నీమోమోటలు మాని నీరజముఖి నిక్కం బెఱింగింపవే. 83

(వాఖ్యా) ఏ మేమీ-సంభ్రమంబున ద్వ్యర్థానము; అచటికై-అచటికిన్; షష్ఠ్యర్థ మున౦ జతుర్థిచ్చినది; ఇట్టిప్రయోగము లరుదు; "గోపికావల్లభుం"డనుటచే గృష్ణుఁడు గొల్లయిల్లాండ్రివల్లభుఁడుగావున నతనికి క్షత్త్రియకామినీపతుల కుండఁదగిన యుదాత్త గుణంబు లుండ నేరవని సత్యభామ తలంచెనని యూహించునది; ఈపదము సాభిప్రాయము.

మోమోటలు-దాక్షిణ్యములు, రూపాంతరము-మోమోటము.

అలంకారము-పరికరము.

చ. అతుల మహానుభావ మని యవ్విరిఁ దా నొక పెద్ద సేసి య
చ్యుతునకు నిచ్చకం బొదవ సూడిద యిచ్చిన నిచ్చెఁగాక తా
నతఁడు ప్రియంబు గల్గునెడ కర్పణ చేసిసఁ జేసెఁ గాక యా
మతకరిపెలుపుందపసి మమ్మోఁ దలంపఁగ నేల యచ్చటన్. 84

(వాఖ్యా) ఒక పెద్ద సేసి-ఒక గొప్పవస్తువుగా వర్ణించి; "ఒక" అనుపదమిచటవక్త యొక్క యలక్ష్యభావమును సూచించుచున్నది; ఇచ్చకము-ముఖస్తుతిచేఁ గల్గినప్రీతి; సూడిద-కానుక; ఇచ్చెఁగాక-ఇయ్యనిమ్మ; దానివలన నాకేమియుఁజింతలేదనిభావము; ప్రియంబుగల్గునెడన్-ప్రియమైనచోట; అనఁగా రుక్మిణీదేని కనుట. ఇక్కడ రుక్మిణి యనుపేరును జెప్పక "ప్రియముగల్గునెడ" కని చెప్పుటచే సత్యభామకు సవతియగు రుక్మిణిపైఁ బొడమిన యీర్ష్యాతిరేకముచే నామె పేరు నుచ్చరించుట కిష్టములేమి సూచితం బయ్యెడు. ఇది నారీజనసహజమగుగుణము. మతకరి-టక్కులాఁడు, మాయావి; మమ్మోఁదలంపఁగనేల-ఇట "నన్న" నుటకు "మమ్మ"నిచెప్పియుండుటచే స్వాభిమానాతిశయంబు సూచితఁబు.

క. పలుదెఱఁగుమొల్లమాటలఁ
గలహామె కల్యాణ మని జగంబులవెంటన్
మెలఁగెడుమౌనికి సహజము
వలదని వారింప వలదె వల్లభుఁ డతనీకన్. 85

(వ్యా) ముళ్ళమాటలు—ముళ్ళు-ముడి యనుశబ్దమునకు బహువచనము. ద్వేషజన కమని భావము; వెంటక-చుట్టును.

క. మని యేమి సేయు రుక్మిణి
గొనఁ గారణ మేమి ధూర్తగోపాలుడు సే
సినచెయిద మేమి చెప్పుదు
మన మెరియదె ప్రాణ మైనమగఁ డిట్లయినఁ. 86

(వ్యా) మనియేమిసేయుఁ-మనవలనఁ దప్పేమియనుట; కొనన్-దూషించు టకు; కొనఁగారణమేమి-దూషింపనేల; ధూర్త-కుటిలుఁడగు; గోపాలుఁడు-కృష్ణుఁడు; ఈపదమును వెనకటిదానివలెనే సాభిప్రాయమని యెఱుంగునది. పసులమేపరికి నుత్త మగుణంబు లుండనేర్చునేయని సత్యభామ యభిప్రాయము; ప్రాణమైనమగఁడు-ప్రాణ తుల్యుఁ డైనపతి.

క. పరికింపరు తమజాడలు
తరుణుల తగులములు నమ్మఁదగ దంద్రు మదిఁ
శరదంబుదచలచిత్తులు
పురుషులె పో వారి నమ్మఁ బోలునె చెలియా. 87

(వ్యా) తగులములు-చేరికలు; కూరుము లనుట.

ఉ. ఇన్నిదినంబులు న్నవతు లిందఱలోఁ గడుగారవంబునం
గన్నియ నన్ను వల్లభుఁడు గన్నులఁ గప్పుకొనంగ నుండి యా
వన్నెయు వాసియుం దటిఁగి వారు ననుం దల లెత్తి చూడఁగా
వన్నలఁ జాయలం బలుక సైఁతునె ప్రాణము లెంతతీపొకో. 88

(వ్యా) కన్నులఁ గప్పుకొనంగఁ-కన్నులను గప్పుకొనినట్లు పడిలముగాను సులలీతముగాను నరయుచుండెననిభావము; వాసి-ప్రాభవము; తలలెత్తిచూడఁగాఁ-ఇంతకుఁ బూర్వము సవతులఁ దన కణఁగియుండిరనియు నీకను దన్నుఁ జులకనగాఁ జూతు రనియు భావము; సన్నలఁజాయలఁబలుకన్-సమక్షమున జాడలతోను బరో క్షమునఁదు వీచ్చలవిడిగాను నన్ను దూఱఁగా ననిభావము; ప్రాణము లెంతతీపొకో-ఇది సాధారణముగా నాఁడువా రాడుమాట.

ఉ. నామొగమోటకై వలనినాటకము ల్పటియించి రుక్మిణీ
కామినిమీఁదటం గలుగు గౌరవముం గృపయుం బ్రియంబుఁ దా
నేమియుఁ గాననీక యిట నిన్ని దినంబులు నన్నుఁ దేల్చె నో
శ్రీమరసాక్షి మెచ్చవలదా మురాదానవభేది కృత్యముల్. 89

(వ్యా) వలని-ఉపాయములగు. లేనిపోని యకుట; నాటక ముల్-తంత్రములు; తేల్చెక-ఉబ్బించెను.

ఉ. ఓచెలి శౌరి కిచ్చె నఁట యొక్కలతాంతము దెచ్చి నారదుం
డాచపలాక్షి కిచ్చె నఁట యాతఁడు నవ్వరి యిట్టిమాట లా
హా చెవుల న్వినంబడియుఁ బ్రాణము దాల్చెద మేన నింతగా
నోఁచితి నింక నెట్టివి కనుంగొన నెమ్మొయి నున్నదాననో. 90

(వ్యా) ఇంతగానోఁచితిన్-ఇంతపరిభవము గలుగునట్లు నేనునోమునోఁచితిని.

క. పూనుకొని మేలుగీళ్లకు
లోనయి విహరించువారి లోక మెఱుఁగదో
యానరకాసురదమనుఁడు
దా నెఱుఁగఁడొ భోజకన్య తా నెఱుఁగదొకో. 91

(సుగమము) ఆ నరకాసుర దమనుఁడు - ఈవిశేషణము సాభిప్రాయము. నేనతని కాసమయంబునఁ జేసినమేలును దలంపఁడయ్యనేయని ధ్వనిస్ఫురించెను

ఉ. ఆసరసీరుహాక్షినిలయంబునఁ బంకజనాభుఁ డుండుటం
జేసి యొసంగెఁ బో తగవు చేకొని యొక్కలతాంత మింతలో
వాసియు వన్నెయుం దగవు వైభవముం జలము న్వివేకముఁ
బోసవతుల్భజించుటకుఁ బో వెఱఁ గయ్యెడు నేమి చెప్పుదుఁ. 92

(వ్యా) ఒసంగెఁబో-ఇచ్చెఁగదా (ఇయ్యనిమ్మ); ఇదియర్థాంగీకారమును సూచించును; వివేకముపోన్ -తెలివిచెడఁగా; సవతు ల్భజియించుటకున్ - సవతులను గౌరవించు పోన్-పోపుటకు; వెఱఁ గయ్యెడున్-భయ మగుచున్నది.

క. కలకాల మొక్కగతిఁ బూ
సలలో దారంబుమాడ్కి సతిమదిలోనఁ
మెలఁగెడుపురుషులు గలుగుట
దొలిఁజన్మమునోముఫలము తోయజనేత్రా. 93

(వ్యా) కలకాలమ-ఎల్లప్పుడు పూసలోదారంబుమాడ్కిన్..సర్వదా యెడఁ బాయక చేరియుండుటయని భావము; సతిమదిలోన మెలఁగెడు-సతికి మిక్కిలి యన్ను కూలముగానుండు.

సీ. కలలోన నైన నవ్వుల కైన నామాట
జవ దాఁట వెఱచు నో చంద్రవదన
యేపదార్థంబు నాయెదుటఁ బెట్టకమున్న
యెవ్వారి కొసఁగఁడో యిగురుఁబోఁడి
చెలులు నాతో నేమి చెప్పుదురో యని
లంచంబు లిచ్చు నో చంచలాక్షి
తోడిచేడియలు నాతోడివంతులకు రా
సయిరింపఁజాలఁడో సన్నుతాంగి
తే. యరమరలు లేనికూరిమి ననఁగి పెనఁగి
కొదలు దీఱనికోర్కులఁ గూడి మాడి
కపట మెఱుఁగనిమమతలఁ గలసి మెలసి
యున్నవిభుఁ డెట్లు సేయునే యోలతాంగి. 94

(వ్యా) వంతులకున్-సమానప్రక్రియలకు;అరమరలు-భేదములు;కొదలుదీఱని తృప్తియొదవని; చేయునే-చేసెనే యని సంతాపమును దెలియఁజేయుచున్నది;

అనఁగిపెనఁగి, కలసిమెలసి, కూడిమాడి, ఇవి యించుమించుగా సమానమగునర్థములు గలవి. దేశీయములగు నీజంటలు చమత్కారపోషకములు.

సీ. కృతకాద్రి కందరా కేళీనిగూహన వేళా పరస్పరాన్వేషణములు
పోషిత మాధవీపున్నాగ పరిణయోత్సవకల్పితానేక సంభ్రమములు
చాతురీనిర్జిత ద్యూతప ణాదాన కలిత చేలాంచ లాకర్షణములు
సాయం సమారంభ చక్రవాకద్వంద్వ విరహావలోకన విభ్రమములు

తే. సాంద్రతర చంద్రికాకేళి చంక్రమములు
విధుశిలామయ వేదికా విభ్రమములు
ఫలక చిత్రిత నిజరూప భావనములు
మఱుచెనో కాక రుక్మిణీ మాయఁ దగిలి. 95

ఈపద్యమునందు సత్యభామ తొల్లి భర్తతోఁగూడఁ దా ననుభవించిన వేళ్ళ-లను స్మరించుకొని యవి యిఁకమీఁదసంభవింపవని దుఃఖించెడు రీతి వర్ణింపఁబడినది.

(వ్యా) కృతకాద్రి-విలాసార్థము క్రీడించుటకై కల్పింపఁబడినకొండలయొక్క; కందరా-గుహలయందు; కేళీ-క్రీడార్థము; నిగూహనవేళా-డాఁగియుండినపుడు; పర స్పర-ఒకరొకరియొక్క(అనఁగానొకరికొకరిని); అన్వేషణములు-వెదకుటలు. ఇచటఁ "బరస్పరా వేల్లనములు" అనుపాఠాంతర మన్నిగ్రంథములలోఁ గానంబడుచున్నదిగాని దానికంటెను బరస్పరాన్వేషణము లనుపాఠమే సరసము. కావుననిట్లు పాఠమునుసవరించితి. పోషిత.....సంభ్రమములు; పోషిత-పెంపఁబడిన; మాధవీ-బండెగురివెందతీఁగెలయొక్కయు; పున్నాగ-పొన్నచెట్టుయొక్కయు; పరిణయోత్సవ - పెండ్లివేడుకలయందు; కల్పిత-చేయఁబడిన: అనేకసంభ్రమములు-పలుదెఱంగుల వేగిరపాటులు (శీఘ్రముగాఁ జేయబఁడుకార్యము లని భావము); చాతురీ.....కర్షణములు-చాతురీ-నేర్పుచేత; నిర్జిత-జయింపబడిన;దూత-జూదమునందలి;పణ-పందెపుసొమ్మును; ఆదాన-గ్రహించుటయందు; కలిత-చేయఁబడిన; చేలాంచల-వస్త్రపుఁ గొంగులయొక్క;ఆకర్షణ ములు-లాఁగుటలు;సాయం ...విభ్రమములు-సాయంసమారంభ-సాయంకాలముమొదట; చక్రవాకద్వంద్వ-చక్రవాకదంపతులయొక్క; విరహ-ఎడబాటులను; అవలోకిన-చూచుటకై ; విభ్రమములు-తిరుగుటలు; సాంద్రతర-అధికమైన; చంద్రికా-వెన్నెలలయందు; కేళి-విలాసార్థముగ; చంక్రమములు-ఓయ్యారపునడకలును; విధుశిలామయ-చంద్రకాంత మణినిర్మితమైన; వేదిక-తిన్నెల యందు;విభ్రమములు-కూర్చుండుటలును;ఫలకచిత్రిత.. ....భావనములు—ఫలక-పలకలయందు; చిత్రిత-చిత్తరువుగా వ్రాయఁబడిన; నిజరూప-తమయొక్క బింబములను; భావనములును-మాటలును; తాత్పర్యము సుగమము.

ఈపద్యమున నోజస్సనెడు కావ్యగుణము.
'ఓజస్సమాసభూయస్త్వ' మని లక్షణము.

క. పతి ప్రాణసఖబంధువు
పతి దైవం బేడుగడయుఁ బతి సతులకు న

ప్పతి:ము కడు మేర దప్పిన
గతి కులకాంతలకు వేఱు గలదే చెపుమా. 96

(వ్యా) ఏడుగడ-రక్షకుఁడు (తల్లి, తండ్రి, పతి, దాత, విద్య, గురువు. దైవము, పీరలందఱును నరులకు నేడుగఁలు) కడ-దిక్కు; ఏడుఁగడ-సప్తవిధము లయినఁ దిక్కులు (అనఁగా రక్షకులు).

క. గురుఁడునుదల్లియుఁదండ్రియుఁ, బురుషుఁడు విద్యయును దైవమును దాతయునా
ధొరి నేడుగడయుఁ దానై హరి నను రక్షించుఁగాత ననవరతంబున్.

—వాసిష్ఠరామాయణము, ఆ 1శ

క. ధన మిచ్చి పుచ్చుకొన్నను
మనమున నోర్వంగ వచ్చు మగఁ డింతులకుఁ
జన విచ్చి పుచ్చుకొన్నను
మన వచ్చునె యింక నేటిమాటలు సెపుమా. 97

(వ్యా) చనవు - ప్రేమతోడిస్వాతంత్ర్యము.

క. అని వగల మిగులఁ బొగులుచు
జనితామర్షమునఁ గోపసదనంబునకుఁ
జని యెను లతాంగి హరిచం
దనకోటరమునకు నాగతరుణియుఁబోలెఁ. 98

(వ్యా) పొగులుచుఁ-శ్రమపడుచు; 'నొగులుచుఁ' అనిపాఠాంతరము. దాని నిదేయర్థము; జనితామర్షమునన్ - పుట్టినకోపముతో; హరిచందన కోటరమునకున్ - కల్పవృక్షము తొట్టిలోనికి; నాగతరుణీయుబోలెన్ - ఉరగాంగనవలె; కోపసదనంబునకుం జనియెన్. రాజగృహంబులలోఁ గోపము వచ్చినప్పుడుండుటకై ప్రత్యేకముగా నొకగృహము నిర్ణయింపఁబడి యుండుట ప్రసిద్ధము.

"అథసామర్షి తాదేవీ సమ్యక్కృత్వావినిశ్చయం
సంవివేశాటలా భూమౌ నివేశ్య భ్రుకుటీంముఖే
తత శ్చిత్రాణి మాల్యాని దివ్యాన్యాభరణానిచ
అపవిద్ధానికై కేయ్యా తాని భూమిం ప్రపేదిరే.

క్రోధాగారే నిపతితా సా బభౌ మలినాంబరా
ఏకవేణీం దృఢం బధ్వా గతసత్త్వేవ కిన్నరీ.
—రామాయణము - అయోధ్యాకాండము, సర్గము 10.

ఈ పద్యమునందలి "హరిచందన కోటరమునకు నాగతరుణియుబోలెన్" అనుట వలనఁ బారిజాత వృక్షమును దీసికొనివచ్చుటకై నిజభర్తతోడ సత్యభామ యమరావతి కరిగి కడునుత్సాహముతో నందనోద్యానమును బ్రవేశించి పారిజాతవృక్షమునుడగ్గఱుట ధ్వనిత మయ్యెఁది.

అలంకారము—ఉపమ

ఉ. మాసినచీర గట్టికొని మౌనముతోడ నిరస్తభూష యై
వాసెనకట్టు గట్టి నిడువాలికగస్తురిపట్టు వెట్టి లో
గాసిలి చీకటింటికడ కంకటిపై జలదాంత చంద్రరే
ఖా సదృశాంగి యై పొరలె గాఢ మనోజవిషాద వేదనఁ 99

(వ్యా) నిరస్తభూష - త్రోసివేయఁబడిన సొమ్ములు గలదై; అనఁగా నాభర ణముల నూడ్చిపాఱవైచి; వాసెనకట్టుగట్టి - తలచుట్టును గుడ్డకట్టి; నిడువాలిక - దీర్ఘ మైన; కస్తురిబొట్టువెట్టి-(తలనొప్పి మొదలగు రోగములున్నవని సూచించుట కనుట); లో గాసిలి-మనసున శ్రమఁజెంది;కంకటి-మంచము; జలదాంత...సదృశాంగియై-మేఘ మధ్యమందలి (అనఁగా మేఘాచ్ఛాదితమైన) చంద్రలేఖవలెఁ గన్పట్టుదేహముకలదై.

ఈ పద్యమున మగలపై నలుకఁ జెందిన లలనలు సలుపుఁబనులు వర్ణింపఁబడినవి. ఇది వారికి స్వాభావికము.

చ. బిసరుహపత్త్రలోచనకుఁ బెల్లగుమోహము సంఘటిల్లె వె
క్కస మగునెవ్వగ ల్వొడమెఁ గంపము పుట్టెఁ జెమర్చెమేను మా
నసమున విన్నఁబా టొదవె నాఁటెఁ గడుం బరితాపవేదనల్
మసకపుఁబాముకాటుగతి మచ్చర మన్విస మగ్గలింపఁగఁ. 100

(వ్యా) కంపము పుట్టెన్ - వేపథువను సాత్త్వికభావము జనించెనని తెలియ నగు; చెమర్చె మేను-స్వేదము సాత్త్వికభావము; మసకపుఁబాము - కామమోహిత తమగుపాము; సాత్త్వికభావములు ముందు వివరింపఁబడు.

చ. వెడవెడకన్ను మూయుఁ గనువిచ్చునగుం దలయూఁచుఁ బాన్పుపైఁ
బడు నుసు రంము లేచుఁ దడఁబాటును దత్తఱమున్ జలంబు లో
నడరఁగఁ గోపవేగమున నగ్గల మైనమనోజుబాధలం
బడి మదహస్తిహస్తగత పద్మినియుంబలె సొంపు పెం పఱిక. 101

వెడవెడ - కొఁచెము కొంచెముగా;

దీనికిఁ బ్రయోగము—

"వెడవెడనిద్ర బొందికను విచ్చిన పాంథులమీఁద దాడినోఁ
దడఁబడ నొండొరుం బిలుచు దర్పకు పంపు బలంబులోనియ
ల్కుడుకరజిం జెలంగెబుక కోకిల భృంగతతు ల్వనంబునం
దెడనెడఁ బల్కఁ గూయ సొగియింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్.

—భారతము - ఉద్యోగపర్వము.

తడఁబాటు - సంభ్రమము; మదహస్తి.....పద్మిని—మదహస్తి - మదపు టేనుఁగుయొక్క; హస్త - తొండమునందు; గత-చిక్కిన; పద్మినియుంబలెన్-తామర తీఁగవలె; సొంపుపెంపు - సౌందర్యాతిశయము; అఱిక - చెడఁగా.

అలంకారము - విరహవేదనాతిశయద్యోతనార్థమై యీషత్కాలభేదగతకార్యములకు యుగపద్వర్ణనము చేయఁబడినది గాన సముచ్చయము.

క. ఈపగిదిఁ సాత్రాజితి
కోపోద్వేగమున వగలఁ గుందుచు ఘనసం
తాపంబుఁ బేర్మి నితర
వ్యాపారము మాని యుండె హరియును నచటఁ. 102

(వ్యా) 'కోపోద్వేగమునన్'అని యన్నము దిత్రగ్రంథములలోనుగానంబడుచున్నను 'కోపోద్వేగమనన్' అనియుండుటయే సరసముగావున నట్లే కవివాసియుండునని యూహించి యట్లు సపరిచితి. కోపోద్వేగమునన్-కోపమువలనఁ గలిగిన తొట్రుపాటుతో.

నత్యాభామకడపఁ శ్రీకృష్ణుఁడువచ్చుట

మ. మునినా కిచ్చినపూవుచందమును నే మున్నాడి యాభోజనం
దన కర్పించినజాడయుం దెలియఁ జెంతం బొంచి వీక్షించి పో

యినసాత్రాజితిబోటి నావలనఁ దా నేమేమి కల్పించెనో
యనిప్రద్యుమ్ముని మౌనిదండ నిడి చింతాయత్తచిత్తంబునఁ. 103

(వ్యా) మున్నాడి-మొదట (తొలుత); నావలనన్-నాపైఁద; ప్రద్యుమ్మునిన్-తనకుమారుని; మౌనివండన్-నారదునియొద్ద; ఇడి-అతనికిఁ బరిచర్యలఁజేయనియమించి.

చ. అరదము నెక్కి కేతనపటాంచల చంచల మైనతాల్మితోఁ
దురగజవంబు మున్గడవఁ ద్రోచి కడంగెడుతత్తఅంబుతోఁ
దిరిగెడు బండికండ్లపగిదిఁ భ్రమియించుమనంబుతోడ నా
హరి ననుదెంచె సత్య సముదంచిత కాంచన సౌధవీథికిఁ. 104

ఈ పద్యమునఁ గృష్ణునిరథగమనవేగంబును దదీయమానసోద్వేగంబునువర్ణింపఁబడియె;

(వ్యా) కేతన.....చంచలమైన—ధ్వజపటముయొక్క యంచులవలెఁజలించుచున్న; తాల్మి-ధైర్యము; తురంగజవంబున్—హయవేగముమ; మున్గడవఁద్రోచి-వెనుకఁబడునట్లుమీఱి; కడంగెడు -చెలంగుచున్న; తత్తఅంబుతోన్ - వేగిరపాటుతోను;

అనఁగా నతనిరథము ముందలి ధ్వజపట మెంత యధికముగాఁ జలించుచుండెనో యంతపెల్లుగాఁ గృష్ణుని ధైర్యమును జలించుచుండె ననియు హయవేగముకంటె నతనితత్తఅపాటు హెచ్చుగా నుండెననియుఁ దనరథచక్రముయొక్క యాకు లెంత వేగముగాఁ దిరుగుచుండెనో యంత వేగముగాఁ దనమవంబుకు దిరుగుచుండె ననియు భావము. దీనిచే నాయరదం బతిత్వరితగతిం జనుచుండె నని ధ్వని స్ఫురించెను.

అలంకారము—ఉపమ. శబ్దశక్తి మూలవస్తుధ్వని.

తే. వచ్చి యరదంబు డిగ్గి తద్ద్వారసీమ
దారుకుని నుండ నియమించి తాన యొకఁడు
కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి
యలబలము లేనినగ రెల్ల నరసి చూచి. 105

(వ్యా) దారుకుఁడు-కృష్ణునిరథచోదకుఁడు; అలబలము-(సేవకులుమొదలగువారి) సందడి, కలకలము.

సీ. కనకపంజరశారికలకుఁ జక్కెర వెట్టి
చదివింప రేలొక్కో యుషివ లిపుము
కరతాళగతుల నుందిరమయూరంబుల
నాడింప రేలొక్కో యుచిత లిపుఁ
క్రొవ్వాఁడిగోళ్లఁ దంత్రులు మీటి వీణియ
ల్వలికింప రేలొక్కో భామ లిపుఁ
కలికి రాయంచబోదల నెల్ల నెలయించి
నడిపింప రేలొక్కో పడఁతు లిపుఁ

తే. ఇన్ని దినములవలె నుండ దేమి నేఁడు
చిన్నఁబోయిన దీమేడ చెన్ను దటీఁగి
పద్మముఖితోడ నెవ్వరే భారిజాత
పుష్పవృత్తాంత మెటీఁగింపఁ బోలు నొక్కొ. 198

(వ్యా) కలికి-సొగసైన; రాయంచబోదలన్-రాజహంసపక్షులకొదమలను; ఎలయించి-చేర్చి; మెల్లఁగాఁ (దామును జనుచుఁ) బిలుచుచునని యర్థముచేయవచ్చు; 'ధాతూనా మనేకార్థత్వాత్' అనుప్రమాణవచనమిచ్చట నూహ్యము.

(వి) ఈపద్యమునందలి వర్ణనమువలన సత్యభామా సఖీజనంబులు విద్యావతులనియు నాట్యవిచక్షణలనియు వీణావాదన ప్రవీణలనియు హంసగామినులనియు ధ్వనులూహ్యంబులు.

హంసగామినీ లక్షణము:—

గజేంద్రగమనా తన్వీ కోకిలాలాపసంయుతా
నితంబేగుర్వినీయాస్యాత్ సాస్మృతా హంసగామినీ॥

' క. అని యనుమానించుచు నొ
య్యనఁ గోపగ్రహంబు సేరి యాసత్రాజి
త్తనయ ముసుంగిడి యుండఁగ
ననువు, మెఱయఁ జొచ్చి మాయ యచ్చుపడంగన్. 107

(వ్యా) అనవుమెఱయన్-ఉపాయముతో, మెఱపుతో; అచ్చుపడంగన్-స్పష్టపడునట్లుగా (ప్రకటిత మగునట్లు).

ఉ. కొందఱు మంతనంబులను గొందఱు జంకెనవాఁడిచూపులం
గొందఱఁ జేతిసన్నలఁ దగుల్పఁడఁ జేయుచుఁ జేరఁ బోయి మ
ధ్యందినభానుమండలకరావళి హోవళి వాడి యున్నతీఁ
గం దలఁపించువమ్మగువఁ గన్గొని యెంతయు విస్మితాత్ముఁడై. 108

(వ్యా) మంతనంబులు-రహస్యపుఁబలుకులఁ, మృదూక్తులనఁట; జంకెన-భయపఱచు; వాఁడిచూపులన్-క్రూరములైన చూపులచేత; తగుల్పఁడఁజేయుచున్-వశపఱచుకొనుచు; మధ్యందిన.....హోవళి - మధ్యందిన-మధ్యాహ్నసమయమందలి; భానుమండల-సూర్యబింబముయొక్క;హోవళిన్-ఉపద్రవముచేత (బాధచేత); 'హోవడి, ఆవళి అని రూపాంతములు.

ఉ. ఈ లలితాంగిచంద మొకయించుక చూచెద నంచు ధూర్తగో
పాలుఁడు తాలవృంత మొకభామిని సత్యపిఱుంద నుండి మం
దాలసలీలమై విసర నాదటఁ గైకొని వీచెఁ దద్వపుఃకీలిత పంచసాయక శిఖిం దరికొల్పుచు నున్నచోవడిఁ 109

(వ్యా) ఒకయించుక-కొంచెము; 'ఒక' యనుపద మిక్కడ ననిర్దిష్టపూర్వతను బూపును; తాలవృంతము-విసనకఱ్ఱ; మందాలసలీలమై-మృదువుగాను (దిన్నగాను)జమ త్కారముగాను; ఆదటన్-ప్రీతితో; తద్వపుఃకీలిత పంచసాయకశిఖిన్ .....దరికొల్పుచున్-తద్వపుఃఆసత్యభామశరీరమునందు, కీలిత-చేరియుండు; పంచసాయకశిఖిన్-మన్మథాగ్నిని; దరికొల్పుచున్-జ్వలింపఁజేయుచు;

అనఁగాఁ గృష్ణుఁడు విసరుటచే సత్యభామాశరీరకలితం బగు మన్మథాగ్ని యెక్కువగా నుండెనని భావము.

అలంకారము - ఉత్ప్రేక్ష

(వి) ఇందుఁ 'చోవడిన్' అనెడు నుపమావాచకావ్యయము ప్రయోగింపఁబడి యుండుటచే నియ్యది యుపమాలంకారమని కొందఱు భ్రమింతురు. కాని 'మన్యేశంకే ధ్రువం ప్రాయోనూనమిత్యేనమాదిభిఃఉత్ప్రేక్షావ్యజ్యతేశబ్దైరివశబ్దోపి తాదృశఃఅనెడు కావ్యాదర్శప్రమాణముచేత నిదట నుపమావాచకావ్యయ మున్నను నౌపమ్యంబు లేమిచే నుత్ప్రేక్ష యనియే యెఱుంగనగు.

పంచసాయకుడు - మన్మథుడు. అరవింద మశోకంచ చూతంచ నవమల్లికా నీలోత్పలంచ పంచైతే పంచబాణస్య సాయకాః. అనియమరుడు.

మన్మథునిపంచబాణములు సేయుకార్యము లిట్లు చెప్పబడినవి.

క. కూ డుడిగించు నశోకము వాడించును మల్లెనిరి వివర్ణత సేయుం
జూడగ జూతము తలపులు జోడించును దమ్మి చంపజూచున్ గలువల్.
మదనని పంచబాణములు ప్రకారాంతరముగా—
సమ్మోహనోన్మాదనౌచశోషణస్తాపనస్తథా
స్తంభనశ్చేతి కామస్య పంచబాణాఃప్రకీర్తితాః.
అని చెప్పబడియున్నది.

ఉ. అంతట బారిజాతకుసుమాగత నూతన దివ్యవాసనల్
వింతలు సేయ దావి యది విస్మయ మంచు ముసుగు ద్రోచి య
క్కాంతగృహంబు నల్గడలు గన్గొని సంభ్రతతాలవృంతునిం
గాంతుని జూచి బాష్పకణికా తరళీకృత లోచనాంత యై. 110

(వ్యా) బాష్ప.....లోచనాంతియై—బాష్పకణికా - కన్నీటిబొట్లచేత; తరళీకృత-తరుగుపడునట్లు చేయబడిన; లోచనాంతియై-కనుగొలుకులు కలదియై.

(వ్యా) "బాష్పకళికా"అని యన్నిపొత్తములలోను బాఠము కానంబడుచున్నది. 'కళిక' యనగా మొగ్గయని యర్థము. కావున బాష్పకళికయనగా మొగ్గలవంటి బాష్పములని క్లిష్టార్థకల్పనము జేయవలసియుండును. కావున "బాష్పకణికా"యనియే కవి ప్రాసియుండనోపు.

ఈపద్యంబున తృతీయపాదమందు 'నల్గడలు నారసి' యని యన్నిపుస్తకముల లోను బాఠము కానంబడుచున్నది. అట్లయినచో యతిభంగము. 'కావున నల్గడలు గన్గొని' యని కవి ప్రాసియుండునని యూహించి యట్లు సవరించితిని:

క. తల వాంచి మగుడ ముసుగిడె
గొలుకుల డిగజాటి జాలుకొనుబాష్పంబుల్
పలుచనిచెక్కుల లవలీ
దళ పతిత మరంద బిందుతతిం బురుడింపన్. 111

(వ్యా) కొలుకులఁ-లోచనాంతములనుండి; జాలుకొన-ప్రవహించు; పలుచని చెక్కులఁ-దుఃఖాతిశయముచేఁ జెక్కిళ్లసొంపు తఱిగె నని భావము; అవలీ... ... ... తతి—లతలీదళ-తమలపుటాకువంటి యొకానొక యాకునాఁదు; పతిత-పడిన; మరంద బిందుతతిన్-తేనెబొట్లగుంపును; పురుడింపన్-పోలఁగా.

అలంకారము—ఉపమ

ఉ. ఓ రొ్పకయింత లేని వికచోత్పలలోచన చిత్తవీథిఁ జ
ల్లార్పఁగ నీలనీరదశుభాంగుఁడు వే చనుదెంచె నంచు గం
దర్పహుతాశను న్వెలికిఁ దార్చుసఖుండునుబోలె వేఁడి ని
ట్టూర్పు దళంబుగా నిగిడె నున్న మితాపరణాంశుకాంత మై. 112

(వ్యా) ఒకయింత-కొంచెము; ఱంత-పరిమాణార్థకము; కందర్పహుతాశనున్-మన్మథుఁడనునగ్నిని; వెలికిఁదార్చు-బయటికిఁదీయు; ఉన్నమితా.....కాంతమై—ఉన్నమిత-ఎత్తఁబడిన; ఆవరణ-కిప్పడమగు; అంశుకాంత మై-చీరచెఱఁగు కలదియై.

అనఁగా సత్యభామవేఁడినిట్టూర్పులచేత నామెపైఁటచెఱఁగు పైకెగుచున్నదనుట.

(వి) "నీలనీరద" యనువిశేషణముసాభిప్రాయము; నీలనీరదము-నల్లమేఘము నల్లనిమేఘము నిప్పును జల్లార్చునుగావున నిక్కడ నీలనీరదశుభాంగుఁడగుశ్రీకృష్ణుఁడు సత్యహృదయమునందలి మన్మథాగ్నిని జల్లార్పవచ్చుటంగని యగ్నిసఖుండగువాయువు తనమిత్రుని నాపదనుండి తప్పించుటకై యతనిని బయటఁ దీయుచున్నాఁడో యన్నట్లు సత్యభామవేఁడినిట్టూర్పులు చెలఁగెనని భావము.

'కందర్ప' శబ్దనిర్వచనము

'కందర్పయామీతి మదాజ్ఞాతమాత్రోజగారచ
తేన కఁదర్ప నామానం వంచకార చతుర్ముఖః'-అని

అలఁకారములు—ఉత్ప్రేక్షా-పరికరము
అలంకారకృతవస్తుధ్వనియు నూహించునది.

చ. వనితకుచద్వయంబుపయి వ్రాసినకుంకుమపత్రభంగముల్
జనిత నితాంత ఘర్మకణజాలముచేతఁ గరంగి మెల్లమె
ల్లన వెలిపట్టుపయ్యెద కెలంకుల జాఱుట యొప్పె మానసం
బున నెలకొన్న క్రోధరసము న్వడిఁ గట్టుచు నున్నకైవడిఁ. 113

(వ్యా) కుంకుమపత్రభంగము - మకరికాపత్రలేఖనము; క్రోధరసమును రక్తముగా నెప్పుట కవిసమయము.

అలంకారము—రూపకోత్థాపితోత్ప్రేక్ష.

(క్రోధమును రసముగాఁజెప్పుటచే రూపకము).

కవిసమయములు:—
మాఁన్యంవ్యోమ్ని పాపే యశసిధవళతా వర్ణ్యతే హాసకీర్త్యోఃr
రక్తాచ క్రోధరాగౌ సరిదుదధిగతం పంకజేందీవరాచి
తోచూధారేఽఖిలేపి ప్రసరతిచ మరాళాదికఃr పక్షిసంఘో
జ్యోత్స్నా పేయాచకోరైర్జలధరసమయే మానసం యాంతిహంసాఃr,
అని సాహిత్యదర్పణము.

క. మానవతి యిట్లు మానని
మానక్రోధములచేఁ గుమారిలి చింతా
ధీనగతి నుండ మదిలో
నూనినప్రేమమున నంబుజోదరుఁ డనియెఁ. 114

(వ్యా) మానక్రోధములచేతన్ - "స్త్రీణామీర్ష్యాకృతఃr కోపోనోఽన్యాసంగిని ప్రియే" అని దశరూపకము; కుమారిలి-దుఃఖించి.
మానలక్షణము ముందు విస్తరించి వివరింపఁబడుఁను.

శ్రీకృష్ణుఁడు సత్యభామ ననునయించుట.

ఉ. ఇందునిభాస్య మైతొడవు లేల ధరింపవు నున్నగావు లీ
వెందును మాన లేవు తెలు పేటికిఁ గట్టితి వీటి కారుచుల్
కెందలిరాకుమోవిఁ దులకింపఁగఁ జేయక యున్కిఁ యేమి నీ
చందము వింత యయ్యెడు నిజంబుగ నా కెఱుఁగంగఁజెప్పుమా. 115

ఈపద్యము మొదలు 123 వ పద్యమువఱకు శ్రీకృష్ణుఁడు సత్యభామ ననునయించుప్రకారము వర్ణింపఁబడినది.

(వ్యా) నున్న గావులు-నునుపైన (కోమలము లగు) కావిచీరలు; కావి-ఎఱ్ఱని రంగుగలచీర; ఎందును-ఎచటను(ఏసమయమునందుననుట); మానలేవు-విడువఁజాలవు; వీటికారుచుల్-తాఁబూలమునొక్క కాంతులు; తులకింపఁగఁ-ప్రకాశింపఁగా,

చ. మన మరయం దలంచి యొకమార్గము వన్నితో నవ్వుటాలకో
నను సెఱపించెదో యకట నాయెడ నిక్కము దప్పు గల్గెనో

వనజదళాయతాక్షి పగవాఁడనె నన్నిటు లేల చూడ వో
క్కనిమిషమైన నీవు దయఁ గన్గొనకుండిన నిల్వ నేర్తునే. 116

(వ్యా) నవ్వుటాల-పరిహాసము, వేడుక.

చ. పలుకులఁ దేనె లుట్టిపడఁ బల్కవు నేఁడిది యేమి వాలుఁగ
న్నుల ననుసిగ్గు నూల్కొనఁ గనుంగొన వేల యురఃస్థలంబుఁ జ
న్నుల నెదురొత్తి మక్కువ ననుం బిగికౌఁగిటఁ జేర్వ వేటికే
చిలుకలకొల్కి యెవ్వరెడ నేసిరి నీ కిటు లేల చింతలన్. 117

(వ్యా) ఉట్టిపడన్-చిందఁగా; నూల్కొనన్-చేరఁగా, ప్రకాశింపఁగా ననుట; ఎడసేసిరి-అపకార మొనరించిరి.

(వి) ఈపద్యమువలన సత్యభామ మధురవాణియనియు నుచితలజ్జాభూషితురా లనియు మధ్యమయౌవనస్థయనియు నూహించునది.

సర్వాసామపి నారీణాం యౌవనం తు చతుర్విధం।
అత్రశ్యఁగారయోగ్యత్వం సరసాహ్లాదకారణం।
ఆద్యద్వితీయయోరేవ నతృతీయచతుర్థయోః।

—అని రసార్ణవసుధాకరము.

చ. మనముల మాటలం గ్రియల మన్నన లీ నొకనాఁడు నెట్టికా
మినులకు గారవంబు మెఱమెచ్చులకై పచరింతుఁ గాని పా
యని యనురక్తి నీయెడన యగ్గలమై కనుపట్టు నాకు నీ
పనిచిన పంపు సేయుటయు ప్రాభవ మౌ టది నీ వెఱుంగవే. 118

(వ్యా) ఈన్-ఇయ్యను; మెఱమెచ్చులకై-మిక్కిలి (నన్ను) మెచ్చుకొనుటకై; పచరింతున్-నటింతును; మనఃపూర్వకముగా వారిదెసం గారవంబు సేయ నని భావము.

మ. పడఁతీ నీమధురాధరామృతము నీబాహాపరీరంభముం
బడయం ధన్యుఁడఁ గాక యుండిన ననుంబాటించి యొక్కింత నీ
నిడువాలుం గడగంటఁ జూడు మనుచు న్నిల్వోపమిం బ్రాచెఱుం
గొడియం జే విరిదమ్మి ప్రేయుటకు నై యుంకించి జంకించినన్. 119

(వ్యా) నిల్పోపమిన్-నిలుపలేకుండుటచేత(ఓర్వలేక); (కృష్ణుఁడనుక ర్తృపద మధ్యాహార్యము); ఒడియన్-లాగఁగా;ఇక్కడనుండి సత్యభామకృత్యము చెప్పఁబడినది. చేవిఁదమ్మిన్-హస్తకమలముతో; ప్రేయుటకునై - కొట్టుటకై (కృష్ణునను); ఉంకించి-ప్రయత్నించి; జంకించినన్-బెదరింపఁగా (సత్యభామయును కర్తృపదమధ్యాహార్యము )

ముందటిపద్యముతో నన్వయము.

ఉ. పాటలగంధి చిత్తమునఁ బాటిలు కోపభరంబు దీర్ప నె
ప్పాటను బాటు గామి మృదుపల్లవ కోమల తత్పదద్వయీ
పాటలకాంతి మౌళిమణిపం క్తికి వన్నియ వెట్ట నా జగ
న్నాటకసూత్రధారి యదునందనుఁ డర్మిలిమ్రొక్కె మ్రొక్కినన్. 120

(వ్యా) పాటిలు-కలిగియున్న; ఎప్పాటను-ఏవిధమునను; పాటుగామిన్-శక్యము కాకుండుటచే; తత్పదద్వయీపాటలకాంతి-సత్యభామపాదయుగళమునందలి యరుణ కాంతులు; మౌళిమణిపం క్తికిన్ - శిరోభూషణమునందలిమణులవరుసకు; వన్నియవెట్టన్-రంగులొదవింపఁగా; అనఁగా సత్యభామపాదములు దనశిరము సోఁకునట్లు నమస్కరి-చెనని భావము; అర్మిలిన్-ప్రేమతో; జగన్నాటకసూత్రధారి-ప్రపంచ మను నాటకమును సూత్రధారునివలె నాడించెడువాఁడు.

శబ్దాలంకారము-ఛేకానుప్రాసము

మ. జలజాతాసనవాసవాదిసురపూజాభాజనం బై తన
ర్చు లతాంతాయుధుకన్నతండ్రి శిర మచ్చో వామపాదంబునం
దొలఁగం ద్రోచె లతాంగి యట్ల యగు నాథు ల్నేరము ల్నేయఁ బే
రలుకం జెందినయట్టికాంత లుచితవ్యాపారము ల్నేర్తురే. 121

(వ్యా) పూజాభాజనము - పూజలకుఁ బాత్రమైనది; లొలఁగంద్రోచెన్ - తన్నెను; "లతాంగి" యనుటచే సత్యభామపాదాహతి కృష్ణున కించుకయైన నొవ్వును గలిగింపలేదని తెలియునది. ఈవిశేషణము సాభిప్రాయము కృష్ణుఁడే "నను భవదీయదాసుని"అన పద్యమునఁ దీవిషయముం జెప్పెను. అట్లయగున్-అది యుక్తమే.

అలంకారములు—పరిఁరము, అర్థాంతరన్యాసము.

(వి) ఈప్రకరణమున భగవంతుండగు శ్రీకృష్ణుఁడు తనపదఘాతియడుగులంబడి ప్రణమిల్లినట్లును నపు డా భామిని యతనిశిరంబును వామచరణంబుతోఁ దన్నినట్లును

గవి వర్ణించుట రసభంగమనియు నటు లొనర్చుట కృష్ణునికి గౌరవహానియే యనియుఁ గొందఱు వచియింతురు కాని యది రసికజనానుభవైకవేద్యమనియు గామశాస్త్ర సమ్మతంబనియుఁ దెలియవలయు.

దీనికిఁ బ్రమాణము:—

"వర్ధమానప్రణయాహినాయికా సపత్నీ నామగ్రహణం తదాశ్రయ మాలాపంవా గోత్రస్ఖలితంవా నమర్షయేత్, నాయకవ్యళీకంచ, తత్రసుభృశః కలహఃరుదితమాయాసః శిరోరుహాణా మనక్షోదనం ప్రహణన మాసనాచ్ఛయనాధ్వా మహ్నోంపతనంమాల్యభూష ణావమోక్షో భూమౌశయ్యాచ, తత్ర యుక్తరూపేణ సామ్నా పాదపతనేనవా ప్రసన్న మనాస్తా మనునయ న్నుపక్రమ్య శయన మారోహయేత్".

—అని వాత్స్యాయనమహర్షి ప్రణీత మగు కామసూత్రము.

దీనికి—"క్రోధనశాత్తస్యశిరసి పాదతాడన మపి నదోషాయ సౌభాగ్యచిహ్నం తదితి నాగరకవృద్ధాఃఁ—అని జయమంగళుఁడు వ్యాఖ్యానము చేసియున్నాఁడు.

గురుమానముచేఁ గోపించిన నాయికకుఁ బాదప్రణామమే యనునయప్రకారం బనుటకాలంకారిక సమ్మతియుంగలదు. దానిని వివరించెద:—

మానమనగాఁ బ్రియుఁడపరాధము చేయుటచే నాయికకుఁగలుగు కోపరూప చిత్తక్షోభము.

"ప్రియాపరాధావగమాత్సంజాతోమాన ఇష్యతే"

—అని మానలక్షణము.

అది ప్రణయమానమనియు ఈర్ష్యామానమనియు రెండు విధములు. కారణము లేకయే నాయికానాయకుల ప్రేమకల్పిత కపటనిద్రాదికుటిలవ్యాపారములచేఁ గలుగు కోపము ప్రణయమానము అది స్వయంగ్రాహ్యమాత్రావధియై స్వయముగా శమించును ప్రియుని యన్యకాంతాసంగమాదులచేఁ గలుగు కోప మీర్ష్యామానము.

"ఈర్ష్యామానస్తు యుక్తఃకోపః ప్రియేజ్ఞాతాన్యసంగమే
అభాషణముపాలంభో భర్త్సనం తాడనంతిథా
వైముఖ్యమశ్రుచామగ్న ఇత్యాద్యైరనుభావ్యతే"

— అని యీర్ష్యామానలక్షణము.

అదిలఘుమానమని మధ్యమానమని గురుమానమని మూడువిధములు.

అన్యస్త్రీదర్శ నాదిభ్యోలఘుమానఃప్రజాయతే
వాగాద్యైరసౌమానస్త్వప నేయఃప్రకీర్తితఃఁ

మధ్యమాన స్త్వథాన్యస్యానామగ్రహణ కోభవేత్
ఏషమానోపనేతవ్యశ్శపథాద్యనువర్తనైః
అన్యాసంగమచిహ్నైర్యోరుమానః ప్రజాయితే
పాదప్రణామానునయైరప నేమోభవేదసౌ.

—అనితెల్లలక్షణములు.

మానమనఁగాఁ బ్రియునిబేఁ బ్రేయసికిఁ బాదపతనాదిపూజ చేయుంచునది యని భోజరాజు చెప్పియున్నాఁడు :--

'మానపూజాయాం' ఇతిధాతోఃస్వార్థికణిజంత
త్వాత్ణిచ్లుజిచ మాన ఇతిరూపఁ-సహి
ప్రేయాం సమస్యాఃపాదపతనాది పూజాయాం
ప్రయోజయతి

-ఆని సరస్వతీకంఠాభరణము.

ఇచట వామపాదంబునం దొలఁగంద్రోచెనని కవి వర్ణించుట యనుచితమని కొంద అందురు కాని యిక్కడఁ గవి యధీరాప్రగల్భానాయికనుగా సత్యభామను వర్ణించినాఁడ నియు నిదిరసపోషకమే యనియు రసాలంకారమర్మజ్ఞు లంగీకరింతురు.

అధీరాప్రగల్భాలక్షణము:—

"సతర్జ్యనిష్ఠురంరోషాదధీరాతాడయేద్భృధం"

—అనిరసార్ణవసుధాకరము.

ఇఁకను మహాకవిప్రయోగములం జూపెద:—

దశరథమహామహీపతి నిజసతియగు కైకేయి ననునయింప నద్దేవిపాదంబులకు నమస్కరించినట్లు కేవలమహర్షియుఁ గవిమార్గదర్శియునగు వాల్మీకి వర్ణించియున్నాఁడు:

"నజీవితం మేఽస్తి కుతఃపునస్సుఖం వినాత్మజే నాత్మవతఃకుతో రతిః
మమాహితం దేవి నకర్తు మర్హసి స్ప్రశామి పాదా వపి తేప్రసీద మే.
"సభూమిపాలో విలపన్న నాథవత్ స్త్రీయాగృహీతోహృదయేతిమాత్రయా
పసాతదేవ్యాశ్చరణౌ ప్రసారితా వుత్థావసంస్పృశ్యయథాతురస్తథా

—రామాయణము-అయోధ్యాకాండము-సర్గము 12

"ఏవ ముక్త్వాతతోరాజా కైకేయీం సంయతాంజలిః
ప్రసాదయామాస పునఃకైకేయీం చేద మబ్రవీత్"

—అయోధ్యాకాండము; సర్గము 13

దశరథుఁడు కౌసల్యకును మ్రొక్కినని వాల్మీకిమహర్షి చెప్పియున్నాఁడు:—

"దహ్యమాన స్సశోకాభ్యాం కౌసల్యా మాహ భూపతిః
వేపమానోఽంజలిం కృత్వా ప్రసాదార్థ మవాఙ్ముఖః
ప్రసాదయే త్వాం కౌసల్యే రచితోయం మయాంజలిః
వత్సలా చా న్యశం సా చ చత్వం హి నిత్యం పరేష్వసి"
—అయోధ్యా కాండము. సర్గము 62.

వృద్ధుండగు దశరథమహారాజే యిట్లు తనభార్యపాదంబులకు నమస్కరింపఁగా లీలామానుషవిగ్రహుండై రసికశిఖామణి యగు కృష్ణుఁ డంతిపురంబున నేకాంతంబునఁ బ్రణయకోపంబును నణంప దనప్రణయినికిఁ బ్రణమిల్లుటయు నత్తఱి నత్తన్వంగిచేనతండు మూర్ధంబునఁ జరణాహతిం జొరయుటయు రసవంతములే యగు.

కవిలోకచూడామణియగు కాళిదాసుఁడు శాకుంతలమున దుష్యంతుఁడు శకుంతలకుఁ బ్రణమిల్లినట్లు వర్ణించియున్నాడు.

"(రాజా) శకుంతలాయాఃపాదమోఃప్రణిపత్య—
సుతనుహృదయాత్ప్రత్యాదేశవ్యలీకమపైతుతే
కిమపిమనసస్సమోహోమేతదాబలవానభూత్
ప్రబల తమసామేవం ప్రాయాశ్శుభేషుహివృత్తయః
ప్రసజమపి శిరస్యంధఃక్షిప్తాంధనోత్యహిశంకయా
(శకుంతలా) ఉత్తిష్ఠతూత్తిష్ఠత్వార్యపుత్త్రో" —శాకుంతలము-అం-7.

అమరుక మహాకవియు నిట్లు వర్ణించియున్నాఁడు—

"పరిమ్లానేమా నేముఖ శశిని తస్యాఃకరధృతే
మయిక్షీణోపాపాయే ప్రణిపతనమాత్రైకశరణే
తదాపక్ష్మప్రాంతవ్రజపుటనిరుద్ధేనసహసా
ప్రసాదోబాష్పేణ స్తనతటవిశీర్ణేకథితః"

"సాలక్తకేననవల్ల పల్లవకోమలేన, పాదేనమూపురవతా మదలాలసేన
యస్తాడ్యతే దయితయాప్రణయాపరాధాత్, సోంగీకృతోభగవతామకరధ్వజేన."

ఈ ప్రకరణంబున శాస్త్రపరిజ్ఞాతయు సరసకవితానిర్మాతయు నగు నంది తిమ్మ కవీశ్వరుం డిమ్మెయి వర్ణించుట సమంచితంబును శృంగారరసపోషకంబును సహృదయ హృదయంగమంబునునై యలరారెడు.

ఇఁక దీనిని విస్తరించి వ్రాయనేలఁ

క. కోపన పదవాతిఁ గుహనా
గోపాలుఁడు గాంచి మెయి గగుర్పొడువఁగ ను
ద్దీపిత మన్మథరాజ్య
ప్రాపితుఁ డై పలికెఁ గూర్మి బయలు పడంగన్. 122

(వ్యా) కోపన-"కోపనా" యను సంస్కృత స్త్రీలింగశబ్దమునకు నిది తత్స మరూపము; కోపము గల యాఁడుదియని యర్థము. దీనికిఁ బ్రయోగము—

శ్లో. కయాసికామిన్ సురతాపరాధాత్ పాదానతః కోపనయా వధూతః.

—కుమారసంభవము 3. 8

కుహనాగోపాలుఁడు-వంచకుఁ డగు గోపాలుఁడు, గగుర్పొడువఁగన్-రోమాంచ ముదయింపఁగా; గగురు + పొడువఁగన్.

చ. నను భవదీయదాసుని మనంబున నెయ్యపుఁగిన్క-ఁ బూని తాఁ
చినయది నాకునున్ననయ చెల్వగు నీపదపల్లవంబు మ
త్తను పులకాగ్రకంటకవితానము దాఁకిన నొచ్చు నంచు నే
ననియెద నల్క మానవుగదా యిఁక నైన నరాళకుంతలా. 123

ఈ పద్యమునఁ గృష్ణునికాపట్య మతని నయగారపుఁబలుకులచేఁ దెలియవచ్చెడు.

(వ్యా)నెయ్యపుఁగిన్క--ప్రణయకలహము;తాఁచినయది-తన్నుట;మన్ననయ-గౌరవమే; మత్తను..... వితానము—మత్తమను-నాశరీరమునం దుదయించిన;పుల కాగ్ర-రోమాంచముఁకొనలనెడు; కంటకవితానము-ముండ్లగుంపులు; ఇట సత్యభామచర ణాహతిచేఁ గృష్ణునకు రోమాంచమనెడు సాత్త్వికభావ ముదయిఁచెనని భావము; మానవు గదా-మానవే; విడిచిపెట్టుమా. ఇది ప్రార్థనార్థకము; అరాళకుంతలా-వంకరలగుముంగు రులు గలదానా; ఈపదము సాభిప్రాయము. సత్యభామ కుంతలములు వక్రములుగ నుండునట్లు లామెయుఁ గుటిలస్వభావురా లని కృష్ణుని యభిప్రాయ మని ధ్వనించెడు.

(వి) సాత్త్వికభావములు వనితలకే కాక పురుషులకును గలుగు ననుటకు. ప్రమాణము :- —

"ఆసీద్వరః కంటకితప్రకోష్ఠః స్విన్నాంగులిః సంవ వృతే కుమారీ
తస్మిన్ ద్వయే తత్క్షణ మాత్మవృత్తిః సమం విభక్తేవ మనోభవేన."

అని రఘువంశమునందును;

"రోమోద్గమః ప్రాదురభూదుమాయాః స్వాన్నాంగుళిఃపుంగవకేతురాసీత్"
అని కుమారసంభవమునఁదును; గాళిదాసుఁడు వర్ణించియున్నాఁడు.

సత్యభామ కృష్ణుని దూఱుట

చ. అన విని మానినీతిలక మప్పుడు మే యఱ దోఁప నిక్కి వీ
డిన కచపంక్తిఁ బల్మఱు ముడి న్వెడ దోపుచుఁ బైచెఱంగు ప్ర
క్కునఁ జనుదోయిఁ జేర్చుచు మొగంబున లేఁజెమ రంకురింప జం
కెన నెఱిచూపు చూచి పలికెం జలితాధరపల్లవాగ్రయై. 124

మే-మై,మెయి-శరీరము; నిక్కి-కోపావేశముతో ననుట; కచపంక్తిని బ్మఱు ముడిన్వెడ దోపుటయుఁ, బైచెఱఁగును జనుదోయిం జేర్చుటయు, సంభ్రమపరవశ లగు నారీజనముల లక్షణములు; వెఱ-కొంచెము; జంకెన-బెదిరింపు. 'చలితాధరపల్లవాగ్ర'-ఇది కోపసూచకము.

ఉ. ఈ నయగారపుం బ్రియము లీపస లీమొగ మిచ్చమాట లే
లా నిను నమ్మియుండిన ఫలం బిదె తోఁడనె కల్గె నాకు నీ
యాన సుమీ ననుం బెనకి యాఁబడివెట్టిన నవ్వువారలం
గాన వెఱుంగునే పసులకాపరి భావజ మర్మకర్మముల్. 125

(వ్యా) నయగారము-పైకి మెత్తనగాఁ గన్పడునది, పసలు-చమత్కారములు; మొగమిచ్చమాటలు-ముఖస్తుతి పలుకులు; తోడనే - వెంటనే; ఆఁబడిపెట్టినన్-గేలిచేసిన; పసులకాపరి-పశువుల మేపుకొను గొల్లవాఁడు; మూఢుఁడని భావము; భావజ మర్మకర్మముల్-మన్మథుని యొక్క గూఢములగు వ్యాపారములు.

ఉ. ఇం కిటు నిన్ను నమ్మ నను నేమిటికిం గెరలించె దెంతయుం
బొంకము గాని యీవలనిబొంకులు మాచవి గావు రుక్మిణీ
పంకజపత్త్రినేత్రకును ప్రాణపదంబులు గాని వల్లవీ
కింకర చాలుఁ జాలు నుడికింపకు నింపకు లేనికూరుముల్. 126

(వ్యా) కెరలించెదు-పరిహాసము చేసెదవు; పొంకముగాని-రుచింపని; వలని-కపటమగు, నిరుపయోగమైన, వట్టి; మాచవికావు-మాకు రుచింపవు; 'మా' యను బహు వచనపదము స్వకీయమానాతిశయ భావమును దెల్పును; ప్రాణపదంబులు-ప్రాణతుల్యం

బులు; ప్రియము లగునవి; పల్లవీ కింకర-గొల్లయిల్లాండ్ర సేవకుఁడా; ఉడికింపకు-హింసింపకుము; 'ఉడికింపకు' అనుటకు మాఱుగా నన్ని ముద్రితాదర్శంబులలోను 'నడికింపకు' అని యున్నదిగాని దీని కర్థము పొసఁగని కారణమున 'నుడికింపకు' అని యుండవచ్చునని యూహించి యట్లు పాఠమును దిద్దినాడను; 'నడికింవకు' అనఁగా భయపెట్టకుమని భావము.

నాయిక — ప్రౌఢ-ధీరాధీర.

ఉ. గట్టివచేఁతలుం బసలుఁ గల్లదనంబులు నీవు పుట్టఁగాఁ
బుట్టిన వెందు లేని పలుఁబోకలమాయలు నీకు వెన్నతోఁ
బెట్టిన వౌ నెఱింగియును బేలతనంబున నిన్ను నమ్మినా
గుట్టును దేజను న్నిగులఁ గోల్పడిపోయితి నేమి సేయుదుఁ. 127

(వ్యా) గట్టివచేతఁలు-(గట్టి + వా గట్టినోరుగల) అనఁగా ధూర్తచర్యలు; పలుఁబోకఁమాయలు-నానా ప్రకారము లగు టక్కులు; నీకు వెన్నతోఁ బెట్టినవి-నీకు శైశవావస్థయందుఁ దల్లి వెన్న దినిపించునపుడే వీనిని(నానాప్రకారములగు టక్కులను) దినిపించెననుట; అనఁగాఁ జిన్నప్పటినుండియే స్వభావసిద్ధమనుట; బేలతనంబునన్-నిష్కపట్యముచే; గట్టును మానమును; తేజము-ప్రాభవము; కోల్పడిపోయితిన్-పోగొట్టుకొంటిని.

చ. మునిపతి వచ్చి పూ వొసఁగి మోదముతోడ భవత్ప్రియాంగన
న్వినుతి యొనర్పఁగా వినిన వీనుల మాచవిగానిమాటల
న్వినవలసెం గదా యిపుడు నీ విట వచ్చుట పారిజాతవా
సనఁ బ్రకటించి నాకు నెకసక్కెము సేయన కాదె చెప్పుమా. 128

(వ్యా) "భవత్ప్రియాఁగన" ననుటచే సత్యభామకు రుక్మిణిమీఁదఁ బొడమిన యీర్ష్యాతిరేకము స్పష్టమగుచున్నది. భవత్ప్రియాంగన-తమయొక్క ప్రేయసి; 'భవత్' అను గౌరవసూచకశబ్దముచే కృష్ణునిమీఁద సత్యభామకుఁగల కోపము సువ్యక్తమయ్యెడు; మా చవిగానిమాటలు-నా నీరసపుఁ బలుకులు; ఎకసక్కెము-పరిహాసము.

క. మానంబె తొడవు సతులకు
మానమె ప్రాణాధికంబు మాన మాభిల స

మ్మానములకు మూలం బగు
మానరహిత మయినబ్రదుకు మానిని కేలా. 129

(వ్యా) లొడవు-భూషణము.

తే. తనదు కోడంబ్రడలోనఁ బెద్దయుఁగ నన్ను
దేవకీదేవి మన్నించు నీవు నాకుఁ
జనవు లిచ్చుటఁజేసి యాసాధ్విసేవ
సేయఁ బోవంగ నా కింక సిగ్గు గాదె. 130

(వ్యా) పెద్దయుఁగన్-పెద్దదానినిగా; 'యున్' అనుపద మిచట వాక్యాంతార్థము; సాధ్వి-పతివ్రత.

సీ. ఉవిద యెవ్వతె నోఁచి యున్నదో యీశమం
తకరత్న మింక నౌఁదల ధరింప
నీరైవతకశైలచారుకూటవిటంక
కేళి కిం కెవ్వతె పాలుపడునో
యెవ్వతె కబ్బునో యీ వసంతారామ
కర్పూరకదళికాగారవసతి
లీల నీమణిసౌధజాలకంబుల నిన్నుఁ
గూడి యెవ్వతె వార్ధిఁ బూడఁ గలదో

తే. యకట నేఁ బెంపఁ బెరిఁగిన శుక మయూర
శారికాబృంద మెవ్వతెఁ జేరునొక్కొ
నన్ను నాతోడిసవతులు నగక మున్న
పంత మలరంగ నిన్ను మెప్పింతుఁ గాన. 131

(వ్యా) శమంతకరత్నము-శమంతక మను పేరుగల మణి; దీనిని గృష్ణుఁడు జాంబవంతుని యొద్దనుండి తెచ్చి సత్యభామ కిచ్చెనని భాగవతము నుడుపుచున్నది; ధరింపన్-'నోఁచియున్నదో' యను పదముతో నన్వయము; రైవతకశైల-రైవతక మను పర్వతము యొక్క; చారు-మనోజ్ఞమైన; కూట-శిఖరములయొక్క; విటంక-అగ్రభాగముల యందలి; కేళికిన్-విహారమునకు; పాలుపడునో-పూనుకొనునో (అదృష్టము చేసి యున్నదో:) జాలకంబులన్-గవాక్షములయందు; వార్ధి-సముద్రమును; పంతము-

ప్రతిజ్ఞ (మనోనిశ్చయము); ఇకను నేను ప్రాణత్యాగము చేయుదానఁ గావునఁ బూర్వోక్తవైభవము లికను నెవ్వతె నీతోఁ గూడి యనుభవింపఁగఁ దోయని సత్యభామ చెప్పెనని భావము. ఇందు నిర్వేదమను వ్యభిచారిభావమును మరణోద్యోగ మను మన్మథావస్థయు వర్ణితములు.

క. నను నెవ్వతిఁగాఁ జూచితి
వని యంతర్బాష్ప యగుచు నవనతముఖి యై
ఘనతర గద్గదికా ని
స్వనమున మటి మాటలాడ శక్యము గామిఁ. 132

(వ్యా) గద్గదిక-దగ్గుత్తిక; ఇట వైస్వర్యమను సాత్త్విక భావము నరయునది.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చిన శోకదవానలంబుచే
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభు కట్టెదుటఁ లలితాంగి పంకజ
శ్రీసఖ మైన మోమునయిఁ జేలచెఱం గిడ బాలపల్లవ
గ్రాస కషాయకంఠ కలకంఠ వధూ కలకాకలీధ్వనిఁ. 133

(వ్యా) చేలచెఱఁగు-ఇచటఁ జేల మనుటకుఁ జేల యని ప్రయోగింపఁబడినది. చరితాదులలోఁ జేరినట్లు భావింపనగు. బాలపల్లవ.....ధ్వనిన్ - బాలపల్లవ - లేఁజిగుళ్లను; గ్రాస-తినుటచేత; కషాయకంఠ-రఁజకమైన గొంతుగల (అనగా మధుర స్వనయుక్తమైన) కలకంఠవధూ-ఆఁడుకోయిలయొక్క; కలకాకలీధ్వనిన్-అవ్యక్త మధురమైన సూక్ష్మరుతముతో.

(వి) ఈ పద్యమును గూర్చియే కృష్ణరాయల సభలోఁ దెనాలి రామకృష్ణకవి యల్లసాని పెద్దన ముక్కు తిమ్మన భట్టుమూర్తి యీ కవివరేణ్యుల కవితాతారతమ్యములఁ బరికించుచో ముక్కు తిమ్మన ముద్దుమద్దుగా నేడ్చెనని వాక్రుచ్చినటు లొక్క పుక్కటి పురాణకథ వినంబడియెడు.

ఇందు శోకము వర్ణింపఁబడినను నిది కరుణరసము కానేరదు. కరుణరసమునకు స్థాయిభావము శోకము.

ఇష్టనాశాదనిష్టాప్తేః కరుణాఖ్యోరసోభవేత్
శోకోఽత్రస్థాయిభావస్స్యా చ్ఛోచ్యమాలంబనం మతమ్
-అని సాహిత్యదర్పణము.

ఇచట రతియే స్థాయిభావము -మానముచే దంపతులకుఁ గల్గిన యయోగము పునర్యోగపర్యవ సాయికావున నిచట విప్రలంభశృంగారమే రసము అప్రాప్తిర్విప్రలంభ స్స్యాదూనోర్జాతాభిలాషయోః (తత్రహేతవఃసఁచ)అయోగోవిరహోమానః ప్రవాసశ్శాప ఇత్యపి

విప్రలంభ శృంగారము సంభోగశృంగారమునకుఁ బుష్టికరమని యాలంకారికులు నుడివెదరు.

నవినావిప్రల. భేన సంభోగః పుష్టిమశ్నుతే
కషాయితేపి వస్త్రాదౌభూయాన్ రాగోవివర్ధతే -అని

ఈ పద్యమునఁ బ్రణయ మను సాత్త్విక భావము.

ఉ. ఆరమణీలలామ మది నంటిన కోపభరంబు నిల్పఁగా
నేరక నెవ్వగం బొగుల నీరజనాభుఁడు నిండుఁ గౌఁగిటం
జేరిచి బుజ్జగించి నునుఁజెక్కులఁ జాలుకొనంగ జాలు క
న్నీరు కరంనంబు దుడిచి నెయ్యముఁ దియ్యముఁ దోఁప ని ట్లనున్.

సుగమము.

ఉ. ఓ లలితేంద్ర నీలశకలోపము కైశిక యింతవంత నీ
కేల లతాంతమాత్రమునకేఁ గలుగ న్వీను నీకు దేవతా
కేలివనంబు సొచ్చి యనికి న్బలసూదనుఁ డెత్తి వచ్చినన్
దీలుపడంగఁ దోలి యిటఁ దెచ్చెద నిచ్చెదఁ బారిజాతమున్. 135

(వ్యా) లలితేంద్రనీలశకలోపమ-మనోజ్ఞము ఁగు నింద్రనీలమణుల తుని యలకు సమానమగు; కైశిక-వెండ్రుకలముడి గలదానా.

'తద్బృందే కైశికం కైశ్యం' అని యమరుఁడు.

లతాంత మాత్రము-మాత్రశబ్దమల్పత్వసౌలభ్యద్యోతకము; అనికిన్-యుద్ధమునకు బలసూదనుఁడు - ఇంద్రుఁడు: ఎత్తి-ఎదిరించి; దీలుపడంగన్ - భయపడుచుటలు; అనికిన్.....తోలి—ఈ వాక్యములు కృష్ణునిపై నింద్రుఁడు యుద్ధసన్నద్ధుఁడై వచ్చుటయు నతనిం గృష్ణుఁ డోడించుటయు మున్నగు జరుగఁబోవు వృత్తాంతములను సూచించుచున్నవి.

తే. వామలోచన నీ కేలివనములోనఁ
జలువ వెదచల్లు చెంగల్వకొలని కెలన
సరస కర్పూరకదళికాతరులవడుమఁ
బెరటిచెట్టుగ నాటింతుఁ బెంపు గనుము. 136

(వ్యా) వామలోచన- సుందరములగు కన్నులు గలదానా; కెలనన్-పార్శ్వమునందు; కెలనుశబ్దమున కిది సప్తమ్యైకవచము.

క. అని పలుకు నంబుదశ్యా
ముని గర్జితమధురవాక్యముల సత్యామా
నిని నీపలతికవోలెం
గనుపట్టె సభీమయూరికలు నెలరేగఁగ. 137

(వ్యా) నీపలతికవోలెన్-కడిమితీగెవలె;కొన్ని వృక్షములనులతలుగావర్ణించుట కవి సమయము; సభీమయూరికలు-చెలికత్తెలనెడు నాఁడు నెమిళ్లు

అలంకారములు—సావయవరూపకము-పరికరము-కావ్యలింగము.

కృష్ణుని మేఘమునకును నతని పలుకులు గర్జనములకును సత్యభామకడిమివృక్షమునకును జెలికత్తె లాఁడు నెమిళులకును బోల్పఁబడియె.

"అంబుదశ్యాముని" అనునది సాభిప్రాయవిశేషణము. వర్షాకాలమునందు మేఘములు గర్జించుటచేఁ గడిమిమ్రాఁకులు పూఁచుటయు నెమిళులు సంతసంబున నృత్యంబులు కావించుటయు సహజములు. "నీపలతికవోలెం గనుపట్టె" నని చెప్పుటచేఁ గృష్ణుఁడు పారిజాతవృక్షమును దెచ్చి తనయింటఁ బెట్టెద నని చెప్పినంతమాత్రాననే సత్యభామ దుఃఖమంతయుఁ బోయి సంతోషాతిశయమున నొప్పారె ననిభావము. అల్పకారణమునకే స్త్రీలు కోపాసూయాదులం బొరయుటయు వెండియు నల్పకారణములచేతనే యొక్కనిముసంబునన సంతోషాతిశయముఁ బొందుటయు వారికి నైజగుణంబులు.

ఈ పద్యమునందుఁ గవి సత్యభామను నుత్తమనాయికనుగా వర్ణించినాఁడు.

"అభిజాతై ర్భోగదృప్తైర్గుణిభి ర్యాచ కామ్యతే
గృహ్ణాతికారణే కోప మనునీతా ప్రసీదతి."

అని యుత్తమనాయికా లక్షణము.

మ. దయమానాక్షి విలోక లోకహితకృ త్ప్రారంభ రంభా కుచ
ద్వయ దుర్గాధిపతి ద్విషత్పఠిత గాథా వ్యక్తదోస్సార సా
రయశస్సాంద్రదిశాంత శాంతహృదయా రజ్యన్న యాచార చా
రయుతోపాయవిచార చారణగణ ప్రస్తూయమానోదయా. 138

దయమానాక్షివిలోక-దయమాన-దయనుజేయుచున్న (దయారసముతోఁగూడిన); అక్షివిలోక-కంటిచూపుగలవాఁడా; లోకహితకృత్ప్రారంభ-లోకహితకృత్ - లోకమునకు మేలుచేసెడు; ప్రారంభ - ప్రయత్నములు గలవాఁడా; రంభాకుచ..... దోస్సార-రంభాకుచద్వయ-రంభయొక్క స్తనయుగళమనెడు;దుర్గ-కోటలకు; అధిపతి-ప్రభువులైన; ద్విషత్-శత్రువులచేత; పఠిత-చదువఁబడిన (కీర్తింపఁబడిన); గాథా-

గానములచేత; వ్యక్త-బయలుపఱుపఁబడిన; దోస్సార-బాహుబలముగలవాఁడా, అనగాఁ గృష్ణరాయఁడు నిజబాహుబలముచే శత్రువులఁ జంపి స్వర్గమునకుఁ బంపగాఁ వారచట రంభాసంభోగలోలురై యతని బాహుబలంబును గీర్తించుచుండు రని భావము.

సారయశస్సాంద్రదిశాంత-దిశాశబ్ద మాకారాంతస్త్రీలింగము; "వష్టిభాగుశిరల్లోప మావాప్యోరుపసర్గయోఃఅపాచైవ హలంతానాం యథావాచా దిశానిశా" అనుభాగురి వచనముచే నీరూపముసాధు; సార-శ్రేష్ఠమైన (విస్తారమైన);యశఃకీర్తిచేత; సాంద్ర-నిబిడీకృతమైన (పూరితమైన); దిశాంత-దిగంతములుగలవాఁడా; శాంతహృదయారజ్యన్నయాచార-శాంత-శమగుణయుక్తమైన; హృదయ-మనస్సునందు; ఆరజ్యత్-పూర్తిగా సంబంధించిన (ఆనఁగా మిక్కిలి వ్యాపించిన); నయాచార-నీతియు నాచారముఁ గలవాఁడా; 'ఆరంగత్' అని కొన్నిపుస్తకములలోను; 'ఆరంజత్' అని కొన్నిటిలోను, పాఠముకానంబడుచున్నది. 'ఆరంగత్'అనుపాఠమునఁనర్థముపొసఁగదు. 'ఆరంజత్'అనురూపము వ్యాకరణదుష్టము. కావున 'ఆరజ్యత్' అని సవరించి యాపాఠమును స్వీకరించితి; చారయుతోపాయవిచార—చార-గూఢచారులతో; యుత-కూడికగల; ఉపాయవిచార-సామాద్యుపాయము లను విచారించువాఁడా; చారణ.....దయా—చారణగణ-చారణు లను దేవతాదేవి శేషముయొక్క గుంపులచేత; ప్రస్తూయమాన-మిక్కిలిపొగడఁబడుచున్న; ఉదయా—అతిశయము గలవాఁడా.

శబ్దాలంకారము—ముక్తపదగ్రస్తము.

క. ప్రతివర్ష వసంతోత్సవ
కుతుకాగత సుకవి నికర గుంభిత కావ్య
స్మృతి రోమాంచ విశంకిత
చతురాంతఃపురవధూ ప్రసాదనరసికా. 139

(వ్యా) ఈ పద్యమంతయు నొకటే సమాసము. ప్రతివర్ష-ప్రతివత్సరంబును; వసంతోత్సవ-వసంతకాలపు (వినోదములయందలి); కుతుక-తమిచేత; ఆగత-వచ్చిన; సుకవినికర-సత్కవీశ్వరసమూహములచేత; గుంభిత-కూర్పఁబడిన;కావ్య-ప్రబంధములయొక్క; స్మృతి-స్మరణముచేతఁ గలిగిన; రోమాంచ-గగుర్పాటులచేత; విశంకిత-సందియము నొందిన; చతుర-రసికురాండ్రగు; అంతఃపురవధూ-రాణివాసపు స్త్రీలను; ప్రసాదన-ప్రసన్నులనుగాఁ జేయుటయందు (వారి సందియములఁ దొలఁగించి సుప్రసన్నులఁగాఁ జేయుటయని భావము); రసికా-నేర్పుగలవాఁడా. అనఁగాఁ బ్రతిసంవత్సరమునను గృష్ణరాయ లొనరించి వసంతోత్సవమువేడుకలఁ జూడ ననేకులు కవీశ్వరులరు

దెంతురనియు వారి యుత్తమకావ్యముల సారస్య మాన్నపాలుఁ దంతఃపురమున నుండు నపుడు తలఁపునకు రాఁగా నాశ్చర్యసంతోషాతిశయములచే నతనికిఁ బులకము లుదయిం చుటను గాంచి యచటనుండు రసికురాంద్రగు వనితాశిరోమణులు తమ విభున కన్య నారీస్మరణంబుచే రోమాంచములు గలిగెనని శంకింతురనియుఁ గృష్ణరాయఁడు చమత్కా రముగా వారి డెందముల సందడించు సందియములఁ దొలఁగించి వారిని దనయెడఁ బ్రస న్నచిత్తలఁ గావించు ననియు భావము.

(వి) ఈపద్యమునందలియభిప్రాయముచేఁబ్రథమాశ్వాసమునందువర్ణింపఁబడిన సత్యభామమనంబునఁ గృష్ణునిపై నీర్ష్యాదులు పొడముటయు నద్దేవిని గృష్ణుఁడనయంబు నయఁబున ననునయంబు గావించుటయువ్యజ్యమానంబులయ్యెడు. ఆశ్వాసాంతపద్యములు కథా భాగమునకు సంబంధింపని కేవలకృతిపస్తుతి కథనంబులయ్యును నిట్టి వ్యంగ్య ములు స్ఫురించునట్లు సరసకవితాధౌరేయుండగు నందితిమ్మన వ్రాసి యునికి సహృదయ హృదయంగమం బగు చమత్కారవిలసితంబై తద్దయు మఱ్ఱుసేసెడు.

## నర్కటము

ప్రసృతివిలోచనాకుసుమబాణ దిశాలలనా
ఘుసృణపటీరలేపకృతికోవిద బాహుతటీ
విసృమరకీర్తిజాల రణవిహత వైరినృప
త్య సృగతిపంకిలాసిముఖ యైందవవంశమణీ. 140

(వ్యా) ప్రసృతివిలోచనా కుసుమబాణ—ప్రసృతి-చేరెఁడు; విలోచనా-నేత్ర ములు కలది; ప్రసృతివిలోచనా—చేరెడు కన్నుగల వారు; అనఁగా విశాలనేత్రములు గల యుత్తమాంగన లని యర్థము; ప్రసృతివిలోచనాకుసుమబాణ - స్త్రీలకు మన్మ థుఁడా; దిశా . ... . జాల—దిశాలనా - దిగంగనలకు; ఘుసృణపటీర-కుంకుమ పుష్వతోఁ గూడినచందనమును; లేపకృతి-పూయుకార్యమునందు; కోవిద-సమర్థమైన; బాహుతటీ-బాహుప్రదేశమునుండి; విసృమర-వ్యాపించునట్టి; కీర్తిజాల-యశస్సమూ హము గలవాఁడా; అనఁగాఁగృష్ణరాయఁడు తనవిజయపరంపరలచే నిజకీర్తినిదిగంతము లయందు వ్యాపింపఁజేయువాఁడని తాత్పర్యము;రణ.....ముఖ—రణ-యుద్ధమునందు; విహత-హతులైన; వైరినృపతి-శత్రురాజులయొక్క; అసృక్-నెత్తుటలచేత; అతిపంకిల-మిక్కిలి కలుషితముగాఁ జేయబడిన; అసిముఖ-కత్తియంచులు కలవాఁడా; ఐందవ

వంశమణీ-చంద్రవంశపు రాజులలో శ్రేష్ఠుఁడా; 'రణపీక్షిత' అని యన్నిగ్రంథములలోను పాఠము కానంబడుచున్నది. 'వీక్షిత' యనుట కిచ్చట సరియగు నర్థము పొసఁగదు కావున 'పీక్షిత' అనుపాఠము కవిహృదయమని భావించి యిట్లు సవరించితి.

ఇది నర్కుట వృత్తము. న జ భ జ జ వ గణంబులును బదుకొకండవ యక్షరము యతి స్థానమును గలది ఈ పద్యమునకుఁ గోకిలకాక మనియుఁ బేరుగలదు.

## గద్య

ఇది శ్రీమదు మామహేశ్వరవరప్రసాదలబ్ధ సారసారస్వతాభినంది నందిసింగయామాత్యపుత్త్రి కౌశికగోత్రపవిత్ర సుజననిధేయ తిమ్మయనామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణం బను మహాప్రబంధంబునందుఁ ప్రథమాశ్వాసము.

(వ్యా) సారసారస్వత-శ్రేష్ఠమగు విద్యచేత; అభినంది-సంతోషించువాఁడును; నందిసింగయామాత్యపుత్త్రి-నందివా రని కవియింటి పేరు; ఆమాత్యశబ్దముచే నితఁడు నియోగిబ్రాహ్మణుఁడని తెలియనయ్యెడు.

దీనియందు శబ్దాలంకారము-ఛేకానుప్రాసము.

## వ్యాఖ్యాత్మ గద్యము

ఇది శ్రీ పరమేశ్వరీసనాథ నిరంతరభజన నాగపూడి గ్రామాభిజన భారద్వాజగోత్ర సామగబ్రాహ్మ్యాయణసూత్ర పవిత్రచరిత్ర యజ్ఞేశ్వరార్యపుత్త్రి సూక్తిపరితోషి తార్య కుప్యస్వామ్యార్యప్రణీతంబైన పారిజాతాపహరణ మహాకావ్య వ్యాఖ్యావికాసం బగు పరిమళోల్లాసంబునందుఁ ప్రథమాశ్వాసము.

# శ్రీరస్తు

# పారిజాతాపహరణము

## ద్వితీయాశ్వాసము

శ్రీ సదన లోచనాబ్జ ద
యాసారమరంద పోషితార్థిభ్రమ రో
ల్లాసగుణ మలయకూట
ప్రాసాదనివేశ కృష్ణరాయమహీశా. 1

(వ్యా) శ్రీసదన...నివేశ—శ్రీసద—లక్ష్మికి నివాసమైన అనఁగా సౌభాగ్యవిశిష్టములగు; లోచనాబ్జ—నేత్రములనెడు తామరలయొక్క; దయాసార-కృపావర్ష మనెడు; మరంద-తేనెలచేత; పోషిత-పెంపఁబడిన; అర్థిభ్రమర-యాచకులనెడు తుమ్మెదలయొక్క; ఉల్లాసగుణ-విలాసగుణములతోఁగూడిన; మలయకూట-మలయకూటమను పేరుగల; ప్రాసాద-మేడ; నివేశ-వాసస్థానముగా గలవాఁడా; 'ధారా సంపాత ఆసారః' అని యమరుఁడు. అనఁగాఁ గృష్ణరాయల లోచనములు సౌభాగ్యకలితములగు తామరలవలె నున్నవనియు, నందుండి మకరందమువలె దయారసము వర్షించుననియు, నా దయారసమనెడు మకరందముచేత యాచకులనెడు తుమ్మెదలఁ బోషించుచున్నాఁడనియు, నట్టియాచకులచే నిండిన మలయకూట ప్రాసాదమునందు నివసించుచున్నాఁడనియు భావము.

యాచకులనఁగా నిచటఁ గళాప్రవీణులగు కవి గాయకులు మొదలగువారని తెలియవలయును.

అలంకారము - సావయవరూపకము.

తే. అవధరింపుము జనమేజయ క్షితీశ
వరున కిట్లను నమ్మోని వల్లభుండు
పారిజాతంబు దే నిట్లు ప్రతినవట్టి
చంద్రశాలకు నేతెంచి చక్రధరుఁడు. 2

(వ్యా) అవధరింపుము-వినుము; చంద్రశాల-సౌధోపరిగృహము; 'చంద్ర శాలా శిరోగృహం' అని యమరుఁడు

మ. సరసాలాపముల న్వినోదకథల నాసత్రాజితీదేవిఁ బ్రే
మరసాంభోనిధి నోలలార్చి కడుసమ్మానంబు గావించి ని
ర్భరకౌతూహలవృత్తి నుండ ఘటికాపర్యాప్తి ఘంటారవాం
తర నిర్ణీతము లై వినంగఁబడియె న్మధ్యాహ్న శంఖధ్వనుల్. 3

(వ్యా) ఘటికా....నిర్ణీతములై — ఘటికాపర్యాప్తి — ఘడియలు పూర్తి యగుటచేఁ గలిగిన; గంటారవ - ఘంటలయొక్క; అంతర - మధ్యమునందు; నిర్ణీతములై -నిర్ణయింపఁబడినవై; అనఁగా గడియలగుటనుదెల్పు గంటలశబ్దములనడుమ శంఖారావములు మధ్యాహ్నకాల మగుటను దెల్పెనని భావము.

తే. సమయకృత్యంబు లప్పుడు సలుపఁదలఁచు
నలిననాభుని చిత్తంబు దెలిసి సత్య
భామ కనుసన్న నుడిగంపుఁబద్మముఖులు
నిలిచి రంతంత వినయంబు దొలఁక నెదుట. 4

(వ్యా) ఉడిగంపుఁ బద్మముఖులు-సేవకురాండ్రు; అంతంతన్-అచ్చటచ్చట.

క. తలిరాకుఁబోఁడి యొక్కతి
జలకమునకు వేళ యనుచు శౌరికి వీణా
కలకలములఁ గలకల నగు
పలుకుల మెల పొలయ విన్నపము గావించెఁ. 5

(వ్యా) జలకము-స్నానము; మెఁపొఁయన్-మృదుత్వమొప్పునట్లు; సుఁలితముగా.ఈపద్యములోనిసందర్భముసురుచిరలలితపదకలితములై విలసిల్లుటంజేసియిందలి కవిపలుకులును వీణాకలకలములఁగలకల నగుపొలుపున వెలసెడునని తెలియునది.

శబ్దాలంకారము—వృత్త్యనుప్రాసము.

కావ్యగుణములు—ప్రసాదము—మాధుర్యము-సౌకుమార్యము.

ఉ. ఇంచినవేడ్క నాత్మహృదయేశ్వరిఁ గన్గొని శౌరి మందహా
సాంచిత నేత్రుఁ డై జలకమాఁడగ లెమ్మని పైఁడిచేలకొం

గించుక జాఱ నొక్కతరలేక్షణ హస్తముఁ గేల నూఁదుచుం
గంచుకి సంచయంబు సముఖా యన గద్దియ డిగ్గె డిగ్గినన్. 6

(వ్యా) ఱంచినవేడ్క-సమగ్రమైనకుతూహలముతో; కంచుకిసంచయంబు-హెగ్గళ్లగుంపులు; సముఖా + అన-సముఖా యని పఠాకు చెప్పఁగా.

క. ప్రాపినుకుల పూఁబోఁడుల
సీమంతపుఁ జెందిరంబుచే బలె నరుణ
శ్రీ మించు నతనిపదముల
భామామణి యోర్తు పయిఁడిపావలు దొడిగెఁ. 7

(వ్యా) ప్రాపినుకల-వేదము లనెడు; పూఁబోఁడుల-స్త్రీలయొక్క; అనఁగా నుపనిషత్తులయొక్క; సీమంతపు-పాపటలయందలి; చెందిరంబుచేబలెఁ - సిందూరపుఁ బొట్టువలనఁ గలిగెనో యన్నట్లు;—అనఁగా భగవంతుని పాదారవిందముల నుపనిషత్తు లనెడుస్త్రీ లాశ్రయించియున్నారనియు, వారి పాటలయందలి సిందూరపుఁ దిలకముల చేతఁ గృష్ణునిపాదము లరుణకాంతిం బొరసెనో యన్నట్లుండెననియు భావము; పయిఁడి పావలు-బంగరుపావుకోళ్లు.

అలంకారము—హేతూత్ప్రేక్ష.

కావ్యగుణములు—ప్రసాదము-శ్లేషము-సౌకుమార్యము.

తే కేళిగతి మీఱ మజ్జనశాల కరిగి
శాతమన్యవమణిమయాసనమునందుఁ
గౌస్తుభాది విభూషణోత్కరము నెల్ల
నొయ్య నొయ్యన సడలించి యున్నయంత. 8

(వ్యా) కేళిగతిమీఱఁ — ఏలాసగమనముతో; మజ్జనశాల-స్నానముచేయు గది; శాతమన్యవ—ఇంద్రనీలరత్నమయమైన (శతమన్యుర్దివస్పతిః' అని యమరుఁడు);

ఇంద్రనీలమణిలక్షణము:—

"క్షీరమధ్యే క్షి పేన్నీలం క్షిరంచే న్నీలతాం వ్రజేత్
స ఇంద్రనీలోవిజ్ఞేయ స్సర్వసౌఖ్యకరశ్శుభః" —అని రత్నశాస్త్రము.

సడలించి-ఊడ్చి

ఉ. కంపనలీలమై నసదుఁగౌ నసియాడఁ గుచద్వయంబు న
ర్తింప లలాటరేఖ చెమరింపఁగ హారలతాగుళుచ్ఛముల్
తుంపెసలాడఁ గంకణ మృదుధ్వని తాళగతిం జెలంగఁగా
సంపెఁగనూనె యంచె నొక చంద్రనిభానన కంసవైరికిఁ. 9

(వ్యా) కంపనలీలమైఁ—కదలుటయొక్క విలాసముచేత; అసదుఁగౌను-సన్ననినడుము; అసియాడఁ-మిక్కిలివడఁకగా; తుంపెసలాడఁ-నర్తనముచేయఁగా.

"కౌఁనెలపైఁదోఁచు నిరులునాఁ జెలువొంది
నాసలిపైఁ గురులు తుంపెసలు గునియ"
—భాగవతము, స్కంధము 10.

అలంకారములు—స్వభావోక్తి-సముచ్చయము.

కావ్యగుణములు—సౌకుమార్యము-ప్రసాదము-మాధుర్యము.

ఉ. తామరదోయిలోఁ దగిలి దాఁచెడు తేఁటులఁ బోలఁ బెన్నెఱుల్
వేమఱు చేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులం
గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగినీ రెడఁ జల్లి చల్లి గం
ధామలకంబు పెట్టె నొకయంగన కాళియనాగభేదికిఁ. 10

(వ్యా) గొజ్జఁగినీరు-పన్నీరు; ఎడఁ—నడుమ (నడుమ నడుమ ననుట); గంధామలకంబు-వాసనలతోఁజేర్చి నూరిన యుసిరికవడియపుముద్ద; కైత్యసౌభ్యసంపాదనమునకై దీనిని స్నానసమయంబునఁ బ్రభువులు శిరముపై నుంచికొందురు.

అలంకారము-ఉపమ. కావ్యగుణములు: సౌకుమార్యము-ప్రసాదము.

మ. చెలువ ల్గొందఱు హేమకుంభములతోఁ జేసే నొసంగ న్వినీ
ర్మలదోర్మాలరుచు ల్వెలిం బొలయఁ దోరం బైనచన్దోయి సం
దొలయ న్వేనలి జాఱ నిక్కి యరమే నొయ్యార మై వ్రాలఁగా
జలకంబార్చె లతాంగి యో ర్తు యదువంశస్వామికి న్వేడుకఁ. 11

(వ్యా) చేసేఁ-ఒకరిచేతినుండి మఱియొకరుగాఁ బుచ్చుకొనుట; దోర్మాలరుచులు-బాహుమూలకాంతులు; వెలిం బొలయన్ - బయటవ్యాపింపఁగా; తోరంబు - (స్థూలశబ్దభవము); వేనలి-కొప్పు.

అలంకారము:—స్వభావోక్తి.

ఇందు వలిత మను శృంగారచేష్టను దెలియువలయు.

సీ. చెంబ్రిక పూవన్నె జిలుగుదువ్వలువను
దడి యొత్తె నొక్క కాంతాలలామ
కొనగోళ్ల నెఱులు సిక్కులు వాపి మెలపున
శిరసారె నొక్కలేఁజిగురుఁబోఁడి
పెన్నెల నిగ్గులు వెదచల్లెడు మఱుంగు
లం దిచ్చె నొక్కపూర్ణేందువదన
నవరత్నమయభూషణవ్రజంబులు మేనఁ
గీలించె నొకరాజకీరవాణి

తే. విరులసరు లిచ్చె నొక యరవిందగంధి
యలఁదె జందన మొక ధవళాయతాక్షి
సుదతి యొక్కతె కపురంపు సురఁటి విసరె
నిలువుటద్దంబు నొక యింతి నిలిపె నెదుట. 12

(వ్యా) చెంబ్రిక పూవన్నె-కుసుమపువ్వుయొక్క వర్ణము కలిగిన (అనఁగా నెఱుపును బసుపును గలిసినవర్ణము); జిలుఁగు దువ్వలువను-సన్ననిసెల్లా(వస్త్రము)కో నెఱులు-వెండ్రుకలు.

(వి) ఈపద్యమునఁగాంతాలలామ; లేఁజిగురుఁబోఁడి; పూర్ణేందువదన; ధవళాయతాక్షి; మున్నగుపదంబులు తత్తత్కృతోపచారానురూప రూపవిశేషవిలాసద్యోతకంబులై సాభిప్రాయంబులై చమత్కారపోషకంబులై యొప్పారెడు.

అలంకారము : పరికరము.

కావ్యగుణములు: ప్రసాదము-మాధుర్యము-సౌకుమార్యము మున్నగునవి.

ఇటులు వీని నాయాపద్యంబులలో బుద్ధిమంతులు కావ్యగుణంబులఁ గాంచునది.

క. కలికినిడువాలుఁగన్నుల
తళుకులు మణిపదీపికలుఁ దడఁబడ లక్ష్మీ

నిలయున కిచ్చిరి కొందలు
నెలఁతలు మౌక్తిక విచిత్ర నీరాజనముల్, 14

(వ్యా) నీరాజనముల్—హారతులు.

మ. జలకంబాడి మడుంగు గట్టి మణిభూషాదీప్యమానాంగి యై
కలపం బెంతయు వింతగా నలఁది చెంగల్వ లెఱిన్మించ వే
నలిఁ గీలొక్కిల్పి పసిండియందెరవళి వ్రాయంచ లంతంత రా
జెలుఁబుం దానును సత్యభామ సనుదెంచె న్నాథుఁ డుప్పొంగఁగన్.

(వ్యా) కలపము-మైపూఁత; నెఱిన్ - అందముతో; మించన్-ప్రకాశించునట్లు; వేనలిన్-కొప్పునందు; కీలొక్కిల్పి-తురిమి; పసిండియందెరవళిన్-బంగారునూపురములధ్వనులచేతి; రాయంచలు-రాజహంసలు; అంతంతన్-దగ్గఱదగ్గఱకు; రాన్—రాఁగా.

(వి) ఈపద్యమునందు సత్యభామనడక తిన్నఁదనంబును నొయ్యారంబును వ్యజ్యమానంబులు. ఆప్రమదగమనము హంసగమనముంబోలియున్నదను నుపమానమును ధ్వనిత మయ్యెడు. ఇది యర్థశక్తిమూలాలంకారధ్వని. ఇందు విచ్ఛిత్తి, లలితము, అన్ను శృంగారచేష్టలను నెఱుంగునది.

సీ. మాత్సర్య ఘన మేఘమాలి కాపగమ ప్ర
కాశిత హిమధామకళ యనంగ
విరహనిశీథినీ విరమ సంప్రాపితో
న్మీలనామోద పద్మిని యనంగఁ
బ్రగోధదంతావళ క్షోభవిశ్రమ పున
స్సంజాతనై ర్మల్య సరసి యనఁగ
సంతాపనై దాఘ సమయ నిర్గమకోర
కిత నవమాలతీ లతిక యనఁగ
తే. గాంతిఁ జెన్నారి వికసితస్వాంత యగుచుఁ
గలఁక యెంతయు దిగఁ ద్రోచి చెలువ మెసఁగఁ
బేరవచ్చిన ప్రియభామ గారవించి
యున్న యత్తఱి మురవైరి సన్నిధికిని, 15

ఈపద్యమున సత్యభామ యపగతమున్నకాలుష్యయై సంప్రీతికో భర్తృసన్నిధానంబునకు వచ్చుట వర్ణింపఁబడినది.

(వ్యా) మాత్సర్య.....కళ యనంగన్—

మాత్సర్య-ఈర్ష్య యనెడు; ఘనమేఘమాలికా-గొప్పమేఘసమూహమనియొక్క; అపగను-తొలఁగుటచేత; ప్రకాశిత-ప్రకాశింపఁ జేయఁబడిన; హిమధామకళ యనఁ గన్-చంద్రకళయో యన్నట్లు;

విరహ.....పద్మిని—విరహ-వియోగ మనెడు; నిశీథినీ-రాత్రియొక్క; విరమ-తెగుదలచేత; సంప్రాపిత-పొందఁబడిన; ప్రస్ఫుల్లనామోద - వికాసపరిమళములు గల; పద్మిని యనంగన్-తామరతీఁగయో యనునట్లు;

క్రోధ...సరసి — క్రోధ-కోపమనెడు; దంతావళ-ఏనుఁగుచేతనైన; క్షోభ విభ్రమ-కలఁతయొక్క విశ్రాంతిచేత; అనఁగా గలఁత తొలఁగుటచేత; పునస్సంజాత-మరలఁ బుట్టిన; నైర్మల్య-నిర్మలత్వము గల; సరసి-కొలనో యనునట్లు;

సంతాప...లతిక—సంతాప- (కోప) సంజ్వర మనెడు; నైదాఘ సమయ-గ్రీష్మకాలమునియొక్క; నిర్గమ-పోవుటచేత; కోరికిత-మొగ్గలెత్తిన; నవచూలతీ లతిక-నూతనమగు జాజితీఁగయో యనునట్లు; కాంతిఁ జెన్నారి——కలఁక—కాలుష్యము;

అనఁగా సత్యభామ మనస్సంతాపమును విడిచి సంతోషసమాక్రాంతస్వాంతయై తనపతిచెంతకు వచ్చినపుడు మేఘావృతుఁడై నిస్తేజుఁడైయుండి మేఘము తొలఁగిన పిదపఁ జంద్రుఁడు ప్రకాశించునట్లును, రాతి కదచినపిమ్మటఁ దమ్మితీఁగ కమ్మని తావులు గ్రుమ్మరింప వికసించునట్లును, గజక్షోభముచేఁ గలఁత నొంది యది యణఁగిన నిర్మలమై సరోవరముచందమునను; గ్రీష్మకాలమునం దెండలచేఁ దపించి వాడియుండిన జాజితీఁగ వేసవి సన్నయనంతరము వర్షాకాల ప్రాదుర్భావమున మొగ్గలెత్తి నవకంపుఁ బెంపున్నఁ గ్రాలునట్లును జెలువారె ననుట.

అలంకారములు—రూపకానుప్రాణితమగు స్వరూపోత్ప్రేక్ష—ఉల్లేఖము—యథాసంఖ్యము-కావ్యలింగము.

ఇందు మూఁడవపాదమున నన్ని గ్రంథములలోను 'విభ్రమ' యనియు నాలుగవ పాదంబున 'నిర్గత' యనియుఁ బాఠములు కానఁబడుచున్నవి. కాని వర్ణనాప్రక్రమమును బట్టి యాపాఠములు సమంజసార్థవిధురంబులై యునికింజేసి 'విభ్రమ' యనియు, 'నిర్గమ' యనియుఁ గవి ప్రాసియుండనోపు నని యూహించి యట్లు సవరించితి.

ఆపగమ, విరమ, విభ్రమ నిర్గమ, అనునీపదములు సమానార్థకములు.

సత్యభామకడకు నారదుఁడు వచ్చుట

క. చనుదెంచెఁ గలహభోజన
ముని రుక్మిణి పీడుకొల్ప మున్నీటిజలం
బున మజ్జనాదిమాధ్యం
దినకృత్యము లాచరించి నిష్టాపరుఁడై 16

(వ్యా) పీడుకొల్పన్-పంపఁగా; మున్నీటిజలంబునన్ - సముద్రజలమునందు; మాధ్యందినకృత్యములు-మధ్యాహ్నసమయమందుఁ జేయవలసిన యాహ్నికములు.

(వ్యా) ఇంతకుమునుపు గడియలోపలనే నారదుఁడు రుక్మిణియింట సత్యభామను విచ్చలవిడిం దూలనాడి యావెంటనే సత్యభామయింట భుక్తి సలుపుటయుఁబలు దెఱంగుల నయ్యంగనం బొగడుటయు, "ననికైనం బతి నిన్నుఁబాసి చనునో" యని కృష్ణుని తదీయవశంవదత్వమును విమతించినట్లు నుడివి భావికార్య బీజావాపముం జేయుటయు, నమ్మునినాథుని గుణాతిశయమును వ్యక్తీకరించెడు ఇతఁడిట్లు సూచింపకున్నఁ గృష్ణుఁడు స్వర్గమునకుఁ బోవునపుడు సత్యభామ తన్నును దోడ్కొనిపో మ్మని భర్తను బ్రార్థింపకుండునేమో.

చ. అతనికి సత్యభామయు మురాసురవైరియు నాతిథేయ స
త్కృతు లొనరించి యుండఁగ సతీమణి లిద్దఱు పళ్లెరంబు వె
ట్టితి మని విన్నవించినఁ దటిల్లతయు న్జలదంబు యామినీ
పతి వెనుకొన్నకైవడిఁ దపస్వియుఁ దామును భుక్తిశాలకున్. 17

(వ్యా) అతిథేయసత్కృతులు - ప్రత్యుత్థానాభివాదనార్హ్య పాద్యాది సత్కారంబులు; పళ్లెరంబు-భోజనపాత్ర, పళ్లెరంబు వెట్టితిమి-భోజనమునకుఁ బాత్రములు సిద్ధముగాఁ బఱచియుంచితిమని తాత్పర్యము; తటిల్లతయున్...కైవడిన్-అనువఱు కొక వాక్యము—తటిల్లత - మొఱపుఁదీఁగయును; జలదము-మేఘమును; యామినీపతిన్-చంద్రుని; వెనుకొన్నకైవడిన్-వెంబడించినట్లు;

అనఁగా నారదుఁడు ధవళశరీరుఁడై చంద్రునివలె మున్నుగా భోజనశాలకుఁ జనుచుండెననియు, నతనిపిఱుందఁ జనిన సత్యభామ మెఱుపుదీఁగవలెను, గృష్ణుఁడు మేఘమువలెను, దనరారి రనియు భావము.

అలంకారము—ఉపమ.

## భోజనము

ము. చని గారుత్మతరత్నపాత్రికలఁ గంసద్వేషి సాంబాది నం
దనులు న్సాత్యకి ముఖ్యసోదరులు నానాబంధుసంతానముం
దనత్రమోల న్వసియింప మౌనిపతిచెంతం దాను నర్హాసనం
బున నుండె న్భజియింప వీవనల నంభోజేక్షణ ల్వీవఁగన్. 18

(వ్యా) గారుత్మత రత్నపాత్రికలన్-గరుడపచ్చలచే నిర్మింపఁబడిన పాత్రము లయందు; వీవనలన్-విసనకఱ్ఱలచేత.

సీ. శాకపాకంబులచవులు వక్కాణించు
గతిఁ గంకణంబులు గల్లు మనఁగ
నతివేగ మిడుఁడు మీ రనుమాడ్కి మేఖలా
కీలితరత్న కింకిణులు మెరయఁ
గలమాన్నరుచితోడఁ గలహంచుజాడ దు
వ్వలువపింజలు ఫెళఫెళ యనంగ
నారగింపుఁడు మీర లని ప్రియం బాడెడు
పొలుపున మెట్టియ ల్గులకరింప
తే. నలరుఁబోఁడులు వడ్డింప నచటఁ గలహా
భోజియును దాను బహు భక్ష్య భోజ్య లేహ్య
చోష్య పానీయముల మధుసూదనుండు
సారెఁ గొనియాడుచును వేడ్క నారగించె. 19

(వ్యా) మేఖల-ఒడ్డాణము; కలమాన్నరుచి-శాల్యన్నపు గాంతి; దువ్వలువ-సన్నని చీరెలు: పింజలు-కుచ్చులు భక్ష్య-కొఱికి తినఁదగినవి, పిండివంటలు (గారెలు మొదలగునవి); భోజ్య-భుజింపఁదగినవి (అన్నాదులు); లేహ్య-నాలుకతో నాకి రుచి చూడదగినవి (పచ్చళ్లు); చోష్య-పీల్చఁదగినవి (ఫలరసాదులు); పానీయములు-త్రాగఁదగినవి (పాయసాదులు).

అలంకారములు—ఉత్ప్రేక్షలు నాలుగు.

తే. వామనేత్రాకరాంచలావర్జ్యమాన
కనకభృంగారకర్కరికాముఖాగ్ర

గళితగంధోదకంబులఁ గంసవైరి
చేతులను దేల్చె భాంధవశ్రేణితోడ. 20

(వ్యా) వామనేత్రా - (పరిచారిక లగు) స్త్రీలయొక్క; (వామ - సుందర మగు); కరాంచల హస్తాగ్రములనుండి; ఆవర్త్యమాన-పోయబడుచున్న; ఆవర్జితాష్టా పదకుంభతోయైః' అని కుమారసంభవము; కనకభృంగార-బంగారు గిండిచెంబుల యొక్క; భృంగారమనఁగాఁ బంగారు గిండియని యర్థము; కనకశబ్దమిచ్చటస్పష్టార్థము; కర్కరికాముఖాగ్ర-ద్వారముగల ముఖము కొననుండి; 'కర్కర్యాలూగళంతికా'-అని యమరుఁడు; గళిత-జాతిన; గంధోదకంబులన్-పరిమళజలములచే; చేతులను దేల్చెన్-చేతులఁ గడిఁగికొనెను.

ఈ పద్యమునందు "చేతులకు వార్చె" అని కొన్ని గ్రంథములలోను, చేతులకు దార్చె" అని కొన్నిటిలోను పాఠములు గానంబడుచున్నవి. వానికర్థము పొసంగ లేదని "చేతులను దేల్చెన్" అన సీతారామాచార్యులు తన పొత్తమున సవరించి యున్నారు. ఆ పాఠము గైకొనదగియున్నది.

చేతులకు వార్చెన్-అనఁగా జేతులను గడిగికొనెనని యర్థము చెప్పవచ్చునని తోఁచెడు.

క. అప్పుడు తాంబూలంబులు
గప్పురమును జాలవల్లికలఁ బడఁతులచే
నిప్పించె బంధుకోటికి
వప్పద్మదళాయతాక్షుఁ డంతట సతియున్. 21

(వ్యా) కప్పురము-ఘనసారమును; జాలవల్లికలన్-చిత్రపుఁబనిచేసిన తమల పాకుల పళ్లెములయందు.

తే. అంతిపురమున నుచితకృత్యములు దీర్చి
చంద్రశాలాస్థితుం డైనశౌరికడకు
సంతసంబున వచ్చి యా సంయమీంద్రు
నడుగులకు నెఱఁగుడు నతఁ డాదరమున. 22

(వ్యా) ఎఱుఁగుడున్-నమస్కరింపగా; 'ఎఱగుఁడు'నని లఘురేఫమును గాఁదు

వ. ఇట్లనియె. 23

## నారదుని దీవనలు

మ. పతి నీవై విహరింపఁగా జనము సంభావింపఁగా బంధుసం
తతి నిన్నుం గొనియాడఁగా సవతికాంత ల్సూచి లజ్జింపఁగా
నతుల|పాభవవై భవోన్నతుల ప్రొ వై యిట్లు వర్తించు నీ
కితరస్త్రీజనబుద్ధి దీవనలు నే నే మిచ్చెద న్మానినీ. 24

(వ్యా) ఇతర స్త్రీజనబుద్ధిన్-సామాన్యస్త్రీజన మను తలంపుతో; నే నేమిచ్చెద దన్-నేనేమియ్యఁగలను; అనఁగా నన్నిట ధన్యురాలవగు నిన్ను నేను క్రొత్తగా నేమి దీవింతు ననుట.

మ. అని కైనం బతి నిన్నఁ జూసి చనునో ప్రాణంబు |పాణంబుగా
నిన్ను మన్నింపఁడో నీమనోరథంబుల నెన్నయ్యంబుతోఁ జేయఁడో
చనవు లీవలె నెవ్వరేఁ గనిరో నీసౌభాగ్య మింతంతయే
నినుఁ బోలంగల రజ్జగంధు లన వించే యెందు సాత్రాజితీ. 25

(వ్యా) అని...చనునో—ఈవాక్యము భవిష్యత్కాలమును సూచించును కృష్ణుఁడు పారిజాతవృక్షమును దెచ్చుటకై స్వర్గమునకుఁ బోయి దేవేంద్రునితో యుద్ధముఁ జేయునపుడును సత్యభామను దనవెంటఁ దోడ్కొని పోయెను.

ఈపద్యమునఁ బ్రథమపాదంబునఁ బ్రాయితి. ప్రాణ మనుచోట 'ప్రా + ఆనము' అని పదవిభాగము

క. అటు లైనను గా ని మ్మో
కుటిలాలక నీకు మగఁడు గోరినకోర్కుల్
ఘటియించుఁ గాక తా నెం
తటికార్యం బైన డించి నాదీవనలన్. 26

(వ్యా) ఈపద్యమువలన నారదమహర్షి సత్యభామను దీవించు వ్యాజమునఁ బారిజాతవృక్షమును దెచ్చియిత్తునని శ్రీకృష్ణుఁడు సత్యభామతోఁ జేసిన ప్రతిజ్ఞను నెఱవేర్చు సంకల్పమును దృఢీకరణము చేసె నని యెఱుఁగునది.

క. అని పలికి శౌరిఁ గనుగొని
ధనుజాంతక పోయివచ్చెదను మఱవకుమీ

నను నావుడు గోపవధూ
జనవంచకుఁ డనియె గార్యసంఘటనేచ్ఛన్. 27

(వ్యా) కార్యసంఘటనేచ్ఛన్ - తా నుద్దేశించినకార్యమును నెఱవేర్చు తఁడ పుతో.

చ. అదితి మొఱంగి కుండలము లానరకుండు హరించె వాని నే
గదనములోన ద్రుంచి యవి గైకొని దాఁచితి నాటనుండియుం
బదిలముగాఁగ నన్నడుగ బంపనికారణమేమి లాతినే
యిదె చనుదెంచి యిత్తు ననుమీ శతమన్యునితోడ సంయమీ. 28

ఈ పద్యమునందుఁ గృష్ణుఁ డమరావతికిఁ జనుట కొకవ్యాజమును గల్పించి దేవేంద్రునకుఁ దనరాక నెఱింగించి పుచ్చుట దెలుపఁబడినది.

(వ్యా) మొఱంగి-వంచించి; కుండలములు-కమ్మలు; లాఁతినే-అన్యుడనా; నే నుపేంద్రుఁడనుగదా యనుట; ఇదె-త్వరితముగానే; ఇటఁ గృష్ణుఁడు దేవేంద్రున కీ సందేశవార్తను నారదమహర్షితోఁ జెప్పింపుట యమ్మోని కత్యంతసంతోషదాయకంబని తెలియునది.

## సాయంకాల వర్ణనము

చ. చని వినయంబుతోడఁ గలహాళనసంయమి వీడుకొల్పి యం
గనయును దాను నచ్చట జగత్పతి జూదపువేడ్క నున్నచో
దినకరమండలం బపరదిగ్గికూటమునఁ జేరె యాదవీ
జన మదిరారసారుణ విశాలదృగంచల వంచక చ్ఛవిన్. 29

ఈపద్యము మొదలుగ మూఁడుపద్యములలో సాయంకాలవర్ణనము చేయఁబడినది.

(వ్యా) యాదవీజన.....ఛవిన్ — యాదవీజన - యదువంశస్త్రీల యొక్క; మదిరారస-మద్య(పాన)ముచేత; ఆరుణ-ఎఱ్ఱని; విశాల-వెడలైన; దృగంచల-కనుగొల్కులను; వంచక-మోసగించు, తిరస్కరించు; అనఁగా వానికి సమానమైన యనుట; ఛవిన్-కాంతితో.

అలంకారము—ఉపమ.

ఉ. ఆయతతేజము ల్దటఁగి యంబుజబాంధవుఁ డస్తసీమకుం
బోయినఁ జూచి వేచిన తమోవిభుఁ డంప దినాంతయోధుఁ డీ

చాయఁ దదీయపత్నిఁ బెలుచం బడనీడిచికొంచుఁ బోయెడుం
గో యనుమాడ్కి నంతట శకుంతరవంబు సెలంగె నెల్లెడఁ. 30

ఈపద్యమున సాయంకాలమందలి పక్షులకలకలారావములు వర్ణింపఁబడినవి

(వ్యా) ఆయతతేజముల్-అధికమైనకాంతులు; తటిఁగి-తగ్గి; నశించి; వేచిన-కాచికొనియుండిన (సూర్యుడెప్పుడు గ్రుంకునాయని పొంచియుండిన); తమోవిభుఁడు చీఁకటియనురాజు; అంపన్ - ఆజ్ఞాపింపఁగా; దినాంతయోధుఁడు - సాయంకాలమనెడు వీరభటుఁడు; తదీయపత్ని - అతనిభార్యయగు; ఈచాయన్ - ఈఛాయాదేవిని (నీడ ననుట); పెలుచన్ - క్రూరముగా; పడనీడిచికొంచున్-భూమిపైఁ బడద్రోసి లాగి కొనుచు; కో యనుమాడ్కిన్-కుయ్యో అనుచందమున.

అలంకారము—స్వరూపోత్ప్రేక్ష-రూపకోత్థాపితము.
'చాయ' అనుచో శ్లేషమూలకము.

చ. ఇనుడెసఁ జూడ నోడి తల లెత్తక నీడఁ దదీయబింబముం
గని వగ జక్కవ ల్మొగమొగంబులు సూచుచుఁ గుంది మూర్ఛఁ జెం
దినదెసఁ జూడ లేక జలదేవత హా యని కన్ను మోడ్పె నా
వనరుహము ల్మ్లడిం గె సహవాసులదుఃఖము నెయ్యు రోర్తురే. 31

ఈ పద్యమునఁ జక్రవాకపక్షులదుఃఖమును దామరసపుష్పములు ముకుళించుటయు వర్ణింపఁబడియె

(వ్యా) జక్కవలు - చక్రవాకపక్షులు; మొగమొగంబులు సూచుచున్ - ఒండొరులముఖంబులఁ గనుఁగొనుచు (తమహితుఁడగు సూర్యుడస్తమించెనే యని దుఃఖముతోననుట); ఇచటఁ దామరలు జలదేవతలయొక్క నేత్రములుగాఁ జెప్పఁబడియె.

ఇంతవఱకును హేతూత్ప్రేక్షాలంకారము.

"సహవాసుల దుఃఖము నెయ్యుకోర్తురే" — ఇచ్చట నర్థాంతరన్యాసము - వీనికి సంకరము.

## అంధకార వర్ణనము

చ. తనువున నంధకారపుమదం బలమి న్నను భద్రదంతికి
న్మానసినఁ జిందరేఁగి తపనుం డనుమావుతుఁ గ్రుంకుమెట్టలో

య నురల వైచిన నొగిలి యచ్చట నెత్తురు గ్రక్కెనో యనం
గనుఁగవ గోరగింపఁ బొడకట్టె సముజ్జ్వలసాంధ్యరాగముల్. 82

ఇచట సాంధ్యరాగము వర్ణింపఁబడినది.

(వ్యా) తనువునన్ - (ఏనుఁగు) శరీరమునందు; అంధకారపుమదంబు-చీకటి యనెడుమదము; అలమిన్ననుభద్రదంతికిన్ - ప్రసిద్ధమైన యాకాశమనెడు భద్రజాతి యేనుఁగునకు; ఏనుఁగుజాతులు మూఁడు:— భద్రము, మంద్రము, మృగము; మొనసినన్-అతిశయింపఁగా; చిందరేఁగి - విజృంభించి; తపనుం డను మావుతున్-సూర్యుఁడనెడుమావటివాని; క్రుంకుమెట్టకోయన్-అస్తాద్రియొక్క కోనలో; ఉరలవైచినన్ - 'ఉరుల' అనిరూపాంతరము-దొర్లునట్లుపడఁ ద్రోయఁగా; నొగిలి-నొచ్చి; కోరగింపన్-మిఱుమిట్లు గొలుపునట్లు; సముజ్జ్వల-ప్రకాశించెడు; సాంధ్యరాగముల్-సంజెకెంజాయలు.

అలంకారము—రూపకోత్థాపిత మగు స్వరూపోత్ప్రేక్ష.

'మావుతున్' అను పదమును సీతారామాచార్యులు 'మావటిన్' అని సవరించి యున్నారు. 'మావుతున్' అనుపదము సరియైనదనియే తెలియునది.

మ. ఒకభృంగంబు పరాళినీమదనతంత్రోన్మాది ప్రాణేశ్వరిక
మకరందాసవమత్త నబ్జగృహసీమం బెట్టి తాఁ బోయి సం
జకడ స్వచ్చి తదానమన్మకుళ మేజాడం జొర్ర నాక యా
మికుఁడో నాఁ దిరిగెం గొలంకురమకు న్మే లెంతహీనంబొకో. 83

(వ్యా) పరాళినీమదనతంత్రోన్మాది - పరకీయ యగు నాఁడుతుమ్మెదతోడి మన్మధక్రీడలయందు వెట్టిపట్టినదగు; ఒకభృంగము-ఒకమగతుమ్మెద; మకరందాసవమత్తన్. తేనెయనెడు కల్లును ద్రావుటచే మదించిన; ప్రాణేశ్వరిన్-భార్యను; అబ్జగృహసీమంబెట్టి - తమ్మియనెడు తనగృహమునం దుంచి; తాఁబోయి - (అన్యభృంగాంగనాసంగమలోలుపుఁడై) చని; సంజకడన్ వచ్చి - సాయంకాలమునందువచ్చి; తదానమున్మకుళము-ఆవంగియున్న తామరమొగ్గను; ఏజాడన్-ఏవిధముచేతను; చొరన్‌రాక - చొచ్చుటకువీలులేక; యామికుఁడోనాన్ - రాత్రియందుఁ దిరుగు తలవరియోయన - జాముకావలివాఁ డనుట; తిరిగెన్ - చుట్టెను; కొలంకురమకున్ - సరోలక్ష్మికి; మే లెంతహీనంబొకో-అభ్యుదయ మెంత తగ్గినదో. సరోవరలక్ష్మియం దిట్టి భృంగము వసియించుట యామె యభ్యుదయమునకుఁ గొఱంతగదా యని భావము.

ఇచట "బరాశినీ.....న్మాది" యనుటచే భృంగంబునందు దక్షిణనాయకత్వ మారోపింపఁబడియె

అర్థాంతరము. 'కౌలంకురమకున్' అనుమాటలను 'యామికుఁడో నాఁదిరిగెన్-అనుదానితోఁజేర్చి యన్వయించుకొని యి ట్లర్థము చెప్పనగు:—కౌలంకురమకున్ -సరోలక్ష్మికి; యామికుఁడోనాఁదిరిగెన్-తఁవరియో యనునట్లు చుట్టుతిరిగెను. మేలెంతహీనం బొకో-సుఖమును బడయఁ గోరినవాఁ డెంత హీనస్థితికి వచ్చెనో యని భావము.

అలంకారములు—ఉత్ప్రేక్ష-అర్థాంతరన్యాసము వీనికి సంసృష్టి.

సీ. దినవారి రాశి మా పనుమౌని గ్రోలంగ
నడుగునఁ గనుపట్టునస లనంగఁ
గ్రుంకుమెట్టడవిఁ గాల్కొనిన సంధ్యావహ్నిఁ
బొడమిన దట్టంపుఁబొగ యనంగఁ
దనమణి వడిపోవ ధరణీతలంబున
నెమకంగ వచ్చిన నింగి యన్నఁగ
నలచుక్క లనియెడి వలరాజు గెలుపు వ్రా
ల్దెలియఁ బూసినమషి లేప మనఁగ

తే. వృద్ధవారవిలాసినీవిసరమునకు
నపలితంకరణౌషధం బనఁగ జార
నలినముఖుల కదృశ్యాంజనం బనంగ
నంధకారంబు జగ మెల్ల నాక్రమించె. 34

ఈపద్యమునను బై రెండుపద్యములందును నంధకారవ్యాప్తి వర్ణింపఁబడియె.

(వ్యా) దినవారిరాశిన్-పగలను సముద్రమును; మాపనుమౌని-రాత్రి యను మునీ (అగస్త్యుఁడనుట); క్రోలంగన్-పానముచేయఁగా; అసలు-బురద; క్రుంకుమెట్ట డవిన్-ఆస్తాద్రియందలి వనమునందు; కాల్కొనిన-ప్రజ్వరిల్లిన - క్రమ్మిన; సంధ్యావహ్నిన్ - సంధ్యయనెడు నగ్నియందు; తనమణి-ఆకాశముయొక్క మణి-నభోమణియగు సూర్యుఁడనుట ; పడిపోవన్ - రాలిపోవఁగా (ఆస్తమింపఁగా నని భావము) ;

నెమకంగన్-వెదకుటకు; నింగి-ఆకాశము; ఆకాశమును నీలవర్ణముగావర్ణించుట కవిసం ప్రదాయము; వలరాజుగెలుపుబ్రాల్ - మన్మథునియొక్క విజయాక్షరములను; తెలి యన్ - ప్రకాశమగుటకై; మషీలేపము - నల్లనిమసిపూత; అనఁగా దాటియాకుల మీఁదనైనను శిలాఫలకములనైనను వ్రాయఁబడియుండు నక్షరములు లెస్సగా దెలియు టకై వానిమీఁద మసిపూయుట లోకప్రసిద్ధము; వృద్ధవార .. ...విసరమునకున్ - ముసలిబోగమువారి సమూహమునకు; అపలితంకరణౌషధ బనఁగన్ —అపలితంకరణ- నెరయకుంటునట్లు చేయునట్టి; ఔషధంబనఁగన్ - మందోయనునట్లు; జారనళినముఖు లకున్-వ్యభిచారిణులకు; అదృశ్యాంజనము ఇతరులకుఁ దాము కనఁబడకుండఁ జేయు కాటుకయో యనునట్లు.

అలంకారములు — రూపకోత్థాపితస్వరూపోత్ప్రేక్షలాలు; ఇది మాలోత్ప్రేక్షి యనంబడును; ఉల్లేఖము—వీని కంగాంగిభావము లేమిచే సంసృష్టి.

ఈపద్యమున వర్ణింపఁబడిన క్రమమువలనఁ గ్రమముగా నంధకారము సాంద్ర మయ్యె ననుట గమ్యము.

సీ. చిలుక తేరును నల్లచెఱకువిల్లును గల్వ
విరితూపు నిత్తుము మరుఁడ నీకు
వనమాలికయు నూత్న వంశనాళమును బిం
ఛము సమర్పింతుము శౌరి నీకుఁ
గప్పుఁగప్పడమును గస్తూరియును గాటు
క యు నివేదింతుము కాళి నీకు
నేరేడుఁబండ్లు వినీలచామరలు దూ
ర్వలు నొసంగుదు మిభవక్త్ర నీకు

తే. నిట్టిలోకోపకారికి నిరులదొరకుఁ
జంద్రసూర్యాదిదుర్దోష శాంతి యొదలి
నిత్యత వహింపఁ జేయంగ నేర్తురేని
యనుచుఁ బ్రార్థించి రభిసారికాబ్జముఖులు. 35

(వ్యా) చిలుక, చెఱకు, నల్లఁగలువపువ్వు, ఇవి మన్మథునకు రథమును, విల్లును, బాణమును నగుటచే నతనికిఁ బ్రియమైన వస్తువులనే యుపాయనములుగా సమర్పింతు మని యభిసారికలు వేఁడుకొని రని భావము. ఇట్టులే కడవఱకు నరయునది

వంశనాళము-పిల్లనఁగ్రోవి; పింఛము-నెమలియీఁకలకుంచె; కప్పుఁగప్పడము-నీలవస్త్రము; చామరలు-చామరములు; ఈపదము కంధరాదులలోఁ జేరినది; ఇరులు దొరకుఁ-చీఁకటి యనెడు ప్రభువునకు; చంద్రసూర్యాదిదుర్దోషశాంతి-సూర్యచంద్రాదులనెడు దోషముల నివారణము; పొదలి-ఘటిల్లి; నిత్యతవహింపన్-శాశ్వతస్థితి యొనరునట్లు; అనఁగా సూర్యచంద్రప్రకాశము లేక యెల్లప్పుడును నంధకారమే యుండునట్లు మీ రనుగ్రహింతురేని యని భావము; అభిసారికాబ్జముఖులు-అభిసారికలగు స్త్రీలు; అభిసారిక లనఁగాఁ బ్రియునిఁగూర్చి సంకేతస్థలంబున కరుగువనితలు.

"కామార్తాభిసరేత్కాంతం సారయే ద్వాభిసారికా" అని లక్షణము.

ఇక్కడఁ దమోభిసారిక లని యెఱుంగునది.

(వి) ఇట మన్మథుఁడు మొదలగుదేవతల కుపహారముగా సమర్పింతుమని యభిసారికలు చెప్పినవస్తువులన్నియు నల్లనివనియు నాయాదేవతల కుండు వస్తువులనే వారి వారి కర్పింతుమని వేఁడికొని రనియుఁ దెలియునది.

నల్లనివస్తువులనే దేవతలకు సమర్పింతుమనియు వారును దమ కనుగ్రహించి నల్లని చీఁకటినే దయసేయుఁ డనియు నభిసారికలు కోరుట సరసము.

చిలుక పచ్చనిరంగు గలదైనను బచ్చనిరంగులను నల్లనివిగా వర్ణించుట కవి సమయము

"మాతా మరకతశ్యామా మాతంగీ మదశాలినీ,
కుర్యా త్కటాక్షం కల్యాణీ కదంబవనవాసినీ."

— అని కాళిదాసుని దేవీస్తవము.

'శుకాంగనీలోపలనిర్మితానాం'

—అని మాఘుఁడు.

'సూర్య చంద్ర' అనుటకు యతిలాభార్థము'చంద్రసూర్య'అని ప్రయుక్తము.

అలంకారము—సమము.

## దీపవర్ణన

చ. మొనసిన దీపికానికరము ల్లలనాకార్యగతాభిసారికా
వనితల యూర్పుగాడ్పుల నెవంబునఁ గంపము నొంద నోడకుం

డని తిమిరంబు తా నభయహస్తము లిచ్చె నసంగ వానిపైఁ
గనుఁగొనఁ బొల్చె నంకురితకజ్జలవన్న వధూమమాలికల్. 38

(వ్యా) గృహకార్య.....వనితల—గృహకార్యగత-ఇంటి పనులయందుఁ బ్రవర్తించిన; అభిసారికావనితల--అభిసారికలగు స్త్రీలయొక్క; ఊర్పుగాడ్పుల-శ్వాస వాయువు లనెడు (అనఁగా నిశ్వాసవాయుప్రసరణముచే ననెడు); నెవంబునఁ-నెపమున, వ్యాజముచేత; కంపమునొందఁ-చలింపఁగా; ఓడకుం డని-భయపడకుఁడని; అంకురిత.....మాలికల్—అంకురిత-మొలచిన; కజ్జలవత్-కాటుకతోఁగూడిన; నవధూమమాడికల్—క్రొ బొగల వరుసలు; పొల్చెన్-ప్రకాశించెను.

'అంకురితకజ్జలముల్ నవధూమమాలికల్'-అని ముద్రితగ్రంథములతోఁబాఠము కానంబడుచున్నది. అప్పుడును బైయట్టులే యర్థము.

అనఁగా గృహకార్యములములయందు వ్యగ్రలగు నభిసారికలు నాయకులచెంతకుఁ బోవఁ దటిగాఁచిచేఁ జింతాకులస్వాంతలై నిట్టూర్పులు విడువ వానిచే దీపములు కవలఁగా నంధకారము దీపములనుగని భయపడకుఁడని యభయహస్తములిచ్చెనో యన్నట్లు దీపములపై నల్లనిధూమమాలికలు ప్రకాశించె నని భావము.

అలంకారము—స్వరూపోత్ప్రేక్ష, అపహ్నవానుప్రాణితము

(వి) 'నెవము'—నెపమునకు రూపాంతరము; దీనికిఁ బ్రయోగము:

"చివురుఁగెమ్మోవి చిఱుఁగాటు నెవము గాఁగ"

—శృంగారనైషధము ఆ 8.

ప, వ, లకు యభేదమని కొందఱు కవులమైనను నిక్కడఁ బ్రాస యతియగుటచే శ్రీనాథుఁడు నెవ మని వకారమధ్యముగానే ప్రయోగించెనని తెలియవలయు. కావున నందితిమ్మన తన కావ్యమునం దెచ్చటను 'పవ'లకు యతి గూర్పని కారణముచే నిక్కడ నెవ మనియే ప్రయోగి చె నని యెఱుంగునది.

అంధకార మభిసారికావనితలకు నభయహస్తము నిచ్చెనను భావమును గమ్యము

నక్షత్రములు

సీ. కార్కొన్న కటికిచీఁకటిమొగల్మొత్తంబు
గురిసిన వడగండ్లగుంపు లనఁగఁ

గవజక్కవలు వాయఁ గరనాళములఁ జందు
రుం డూఁదుపటికంపు టుండ లనఁగ
నెల్లెడ మిన్నేటియిసుమున వచ్చర
కోమ లిడ్డ వెన్నెలకుప్ప లనఁగఁ
దెలివి వెన్నెల వెండితీవెలు నిగిడించు
చదలుకమ్మచ్చు బెజ్జము లనంగ
తే. జగము గెల్వంగ దండెత్తు మగనిమీఁద
లీల రతి చల్లుదీవనఁ బ్రా లనంగ
వేఁడివెలుఁ గెండఁ గ్రాఁగిన విన్ను మేన
నెక్కొ్కను చెమటబొట్లునాఁ జుక్క లమరె. 37

ఈ పద్యమునందు నక్షత్రములు వర్ణింపఁబడినవి.

(వ్యా) కారొ్కన్న - క్రమ్ముకొనిన, దట్టమైన; కటికిచీఁకటి - గాఢాంధకార మనెడు; మొగుల్మొత్తంబు-మేఘబృందము; కురిసిన-వర్షించిన; కవజక్కవలు-చక్రవాకమిథునములు; పాయన్-జతవిచ్చుటకై; కరనాళములన్-కిరణము లనెడు గొట్టముల మూలమున; చందురుండు-చంద్రుఁడు; ఊఁదు-వెలికిఁజిమ్ము, ప్రయోగించు; పటికంపుటుండలు-స్ఫటికపుగుండ్లు.

అనగా సాయంకాలము రాఁగాఁ జక్రవాకమిథునము లొండొంటి నెడఁబాసిరే యెల్లను విరహంబునఁ బరితపించును గావున నమ్మిథునములు విచ్చుటకై చంద్రుఁడు తనకిరణము లనెడు గొట్టములచేత వానిపైఁ బ్రయోగించిన చిన్నస్ఫటికపుగుండులో యను నట్లు నక్షత్రములు ప్రకాశించెనని భావము.

ఎల్లెడన్-అంతటను; మిన్నేటియిసుమునన్ - ఆకాశగంగాసైకతమున; అచ్చర కొమ్మలు-అప్సరోవనితలు; ఇడ్డ-డించిన; వెన్నెలకుప్పల-బాలక్రీడావిశేషము;

బాలికలు వెన్నెలరేలు సైకతస్థలమునఁ గుమిగూడి వెన్నెలకుప్పలను బాల్యక్రీడ లాడుటకై యచ్చటచ్చటఁ బోసిన యిసుకకుప్పలో యన్నట్లు నక్షత్రములు ప్రకాశించె నని భావము.

తెలివివెన్నెల-స్వచ్ఛమైన వెన్నెల యను; వెండితీవెలు - వెండితీఁగలను; నిగిడించు-సాగఁజేయు; చదలుకమ్మచ్చుబెజ్జములు-ఆకాశమనెడు కమ్మచ్చునందలి సన్న

రంధ్రములు; కమ్మచ్చు—(కమ్మి + అచ్చు)—స్వర్ణకారులు వెండి బంగారు తీగలను దీయుటకై యుపయోగించెడు సన్ననిరంధ్రములుగల యినుపపట్టము.

చంద్రకిరణములనెడి వెండితీగలను సాగించుటకై యుపయోగించెడు నాకాశ మనెడు కమ్మచ్చుబెజ్జములోయనునట్లు నక్షత్రములు ప్రకాశించెనని భావము.

దీవనప్రాలు-ఆశీర్వాదాక్షతలు; వేడివెలుగెండన్-సూర్యాతపముజేత; క్రాగిన-తపించిన; విన్నమేనన్-ఆకాశముయొక్క శరీరమునందు; నెక్కొనున్-పొడమెడు; పాదుకొను.

అలంకారము—రూపకోత్థాపితములగు స్వరూపోత్ప్రేక్ష లాలు; ఉల్లేఖము; వీనికి సంసృష్టి.

## చంద్రోదయము

ఉ. యామవతీకళత్రు నుదయావసరంబునకంపెఁ బాండిమ
శ్రీ మును దోఁచెఁ దూర్పుదెస సిద్ధము కృష్ణుఁడు పారిజాతమున్
భామినికై హరించు నని పాయనినెవ్వగ నింద్రరాజ్యల
క్ష్మీముఖమండలంబున వసించిన వెల్లఁదనంబుకైవడిన్. 88

ఈ పద్యమునందుఁ జంద్రోదయమునకుఁ బూర్వము తూర్పుదిశ తెల్లనగుట వర్ణింపఁబడినది.

(వ్యా) సిద్ధము-నిశ్చయముగా; హరించునని-తీసికొనునని (తలఁచి):పాయని; నెవ్వగన్-విడువని మహాదుఃఖముతో; ఇంద్రరాజ్యలక్ష్మీముఖమండలంబునన్ - ఇంద్రుని రాజ్యలక్ష్మియొక్క ముఖమండలమునందు; వసించిన—కూడిన; వెల్లఁదనంబుకైవడిన్-పాండురవర్ణమోయనునట్లు; యామవతీ...సరసంబునకంపెన్ - యామవతీకళత్రు-చంద్రునియొక్క; ఉదయావసరంబునకంపెన్-ఉదయకాలమునకుఁదెను; 'కంపె' వర్ణకమునకు ముందు నగాగమము వచ్చినది. 'తత్క్రితుశతంబున కంపె సుతుండు మేలు' అని యాదిపర్వమున నన్నయభట్టు ప్రయోగము మును-ముందుగా; తూర్పుదెసన్-ప్రాగ్దిశయందు; పాండిమశ్రీ-తెల్లనికాంతిసంపద; తోఁచెన్-కానంబడెను

స్వరూపోత్ప్రేక్షాలంకారము. "కైవడిన్" అనునది యుపమావాచకశబ్దమైనను నిది యుత్ప్రేక్షాద్యోతకమని తెలియవలయు. దీనికిఁ బ్రమాణము 1 ఆ 109పద్యము క్రింద వ్రాయఁబడియున్నది.

సీ. కెరలి చీఁకటిమ్రాను గెడపంగ నిక్కిన
సమయగజంబు దంతము లనంగఁ
జదలుగేదఁగితూర్పుతుదకొమ్మ నరవిరి
యై కానిపించు పూ రేకు లనఁగఁ
బొడుపుగుబ్బలి నెలపురిటింటి యిడుపునఁ
జఱచిన గందంపుఁ జట్ట లనఁగ
మరునిముందఱ బరాబరి సేయుకంచుకి
కులముచేతుల వెండిగుదె లనంగఁ

తే. గైరవములకు వెన్నెలనీరు వఱపఁ
బూని చేర్చిన పటికంపుదోను లనఁగఁ
గ్రమముతో శీతకరమయూఖములు గగన
భాగమునఁ గొన్ని యల్లనఁ గ్రాకుదెంచె. 39

ఈ పద్యమునందుఁ జంద్రోదయమునకుఁ బూర్వము చంద్రకిరణము లుదయిం చుట నర్ణింపఁబడినది.

(వ్యా) కెరలి-విజృంభించి; చీఁకటిమ్రానున్-అంధకారమనెడువృక్షమును; కెడఁగన్-పడఁద్రోయుటకై (నిరసింపఁజేయుటకై యనుట); నిక్కి — (తగహ ముతోఁ) జూఁచిన; సమయగజంబు-కామనెడు గజమయియొ —; దంతము లనంగన్-దంతములో యనునట్లు.

చీఁకటియను మ్రాఁకును బడఁద్రోయుటకై కాలమనెడు గజము నిక్కఁబొడిచిన దంతములో యనునట్లు చంద్రకిరణము లొప్పెనని భావము.

చదలుగేదఁగి-ఆకాశ మనెడు మొగలిచెట్టు; తూర్పుతుదకొమ్మన్-ప్రాగ్దిశయం దలి కొనకొమ్మయందు; అరవిరియై-సగము వికసించినదై; కానిపించు-కనఁబడుచున్న; పూరేకు లనఁగన్ - కుసుమదళములో యనునట్లు.

అనఁగా నాకాశము మొగిలిచెట్టువలె నుండెనియు నందుఁ దూర్పుదిశయందలి కొనకొమ్మలో సగము వికసించిన పూలరేకులవలెఁ జంద్రకిరణము లొప్పె ననియు భావము.

పొడుపుగుబ్బలి-ఉదయాద్రి యనెడు; నెలపుటిండి-చంద్ర ప్రసూతిగృహము యొక్క; ఱిదుపునన్-గోడలపార్శ్వములందు; చఱచిన-పూసిన; గంధంపుఁజట్టలు--చందనపుబూఁతలు.

అనఁగా నుదయాచలము చంద్రునిఁ బ్రసవించు గృహమువలె నొప్పె ననియు నందలి గోడలపై బూయఁబడిన చందనచర్చలో యన్నట్లు చంద్రకిరణములు ప్రకాశించె ననియు భావము.

మరునిముందఱన్-మన్మథునియెదుట; బరాబరి సేయు-హెచ్చరిక సేయుచున్న; కంచుకికులము-హెగ్గళ్ళసమూహమ్ముయొక్క (హెగ్గడి-అంతఃపురపుఁ గావలివాఁడు); చేతుల-హస్తములయందు ధరించియుండు; వెండిగుదెలనంగన్ - వెఁడికట్టలో యనునట్లు.

అనఁగాఁజంద్రోదయసమయమున రేలుజనులను మోహపరఁబులఁగాఁజేయుటకై మన్మథుఁ డనురాజు వెడలివచ్చుచున్నాఁడనియుఁ దదాగమనసమయంబున జనులకు హెచ్చరికలు చేయు కంచుకులు చేతులందు ధరించిన వెండికట్టలో యనునట్లు చంద్రకిరణము లొప్పారె ననియు భావము.

కైరవములకున్-కలువలకు; వెన్నెలనీరు-వెన్నెలయనెడుజలమును; పఱపన్ - (కట్టుటకై) - ప్రవహింపఁజేయుటకై; పూని చేర్చిన-ప్రయత్నముతోఁ గల్పించిన; పటికంపుదోను లనఁగన్-స్ఫటికమయము లగుకాలువగొట్టములో యన; దోని-తూము కాలువ; ఇక్కడ గొట్ట మని భావము.

అనఁగాఁ గలువతీఁగలకు వెన్నెలయను జలమునఁ గట్టుటకై యేర్పఱిచిన స్ఫటిక మయ మగు దోనులో యనునట్లు చంద్రకిరణము లొప్పారె నని భావము.

శీతకరమయూఖములు - చంద్రకిరణములు; ఆల్లనన్ - మెల్లఁగా, లిన్నగా; ప్రాఁకుఁదెంచెన్ - పైకి వచ్చెను; "ప్రాఁకుఁదెంచు" అను శబ్దమునఁ దెంచుధాతువు స్వార్థమున వచ్చినది; ఇది శబ్దపల్లవ మనంబడును; ఇట్లు వీగుదెంచు, చనుదెంచు, పోవుదెంచు, ఆరుదెంచు, మొలతెంచు మొదలగుశబ్దంబు లరయునది.

అలంకారము- -రూపకోత్థాపితములగు స్వరూపోత్ప్రేక్ష లైదు; ఉల్లేఖము - పీనికి సంసృష్టి.

తే. అమరు లమృతాంబునిధిలోని యమృతరసము
వెండిచేరులఁ బటికంపుఁగుండ కట్టి

చేదుకొనియెదరో నాఁగ శీతరోచి
మెఱుఁగుమెయితోన యల్లన మిన్ను ప్రాఁకె. 40

ఈ పద్యము మొద లాఱుపద్యములోఁ జంద్రోదయము వర్ణింపఁబడియె.

(వ్యా) అమరులు - దేవతాస్త్రీలు; అమృతాంబునిధిలోని - అమృతసముద్ర మునందలి; అమృతరసమున్ - అమృతమను నీటిని; వెండిచేరులన్ - వెండిప్రాళ్లచేత పటికంపుఁగుండన్-స్ఫాటికభాండమును; కట్టి - (వెండిప్రాకులకుఁ గట్టియనుట) చేదు కొనియెవరో నాఁగన్ - పైకిలాగుచున్నారో యనునట్లు; శీతరోచి - చల్లనికిరణములు గలవాఁడు, చంద్రుఁడు; మెఱుఁగుమెయితోన-తళతళలాడు శరీరముతోడనే; అల్లనన్-మెల్లఁగా; మిన్నుప్రాకెన్-మిన్ను + ప్రాఁకెన్; ఆకాశమునందుఁ బైకివచ్చెను.

అనఁగా నమృతసముద్రునందుండి యమృతరసమును దేవతాస్త్రీలు చేఁదుటకై యుపయోగించిన వెండిప్రాకులవలెఁ గిరణము లొప్పెననియు, వానికిఁ గట్టిన స్ఫటికపుఁ గుండయొయన్నట్లు చంద్రబింబము చెలువారెననియు భావము.

(వి) 'అమరులు' అనుపదమున కేకవచనరూపము "అమరుఁడు"అనియైనను; "అమరి" యనియైన నుండవచ్చును. లోకమున నీళ్ళు చేఁదుట్యాపారము స్త్రీలదేకావున సీపద్యమందు "అమరులు" అనుపదమునకు దేవతాస్త్రీలని యర్థముచెప్పుటయే చమత్కారమనియు, గవిహృదయ మనియుఁ దెలియునది.

రూపకోత్థాపితమగు నుత్ప్రేక్షాలంకారము.

చ. అమరులబోనపుట్టిక సహస్రమయూఖుని జోడుకోడె సం
తమసము వేరువిత్తు కుముదంబులచక్కిలిగింత పుంశ్చలీ
సమితికిఁ జుక్కవాలు నవసారసలక్ష్మి దొలంగుబావ కో
కములకు గుండెతల్లడము కైరవమిత్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 41

(వ్యా) అమరుల-దేవతలయొక్క;బోనపుట్టిక-ఆహారముంచెడుగంప;(బోనము భోజనశబ్దభవము); సహస్రమయూఖుని-సూర్యుని; (జోడుకోడె-శుద్ధియగుదూడ)-జత; సంతమసము-అంధకారముయొక్క; వేరువిత్తు - నిర్మూలముచేయువాఁడు, నాశకుఁడు; కుముదంబుల-కలువలయొక్క (కలువలననుట);చక్కిలిగింత-నవ్వఁజేయువాఁడు; అనఁగా సంతోషపఱచువాఁడు; పుంశ్చలీసమితికిన్ - జారిణులసమూహమునకు; చుక్కవాలు-చుక్కయెదురు; అనఁగా నరిష్టసూచకమని భావము; నవసారస-క్ష్మి-క్రొత్తయగుతమ్మి

సిరియొక్క; తొలంగుబావ-తొలఁగుమఱఁది. బావ వచ్చినప్పుడు వదినె సంకోచముతోఁ దొలఁగుట యాచారము గావునఁ దొలంగుబావ యనగా దవ్వుగాఁ జనఁజేయు బావ యని యర్థము - ఇక్కడ శత్రువని భావము; అనఁగాఁ గమలలక్ష్మిని సంకోచింపఁ జేయు మఱఁదివలెఁ జంద్రుఁడునాఁడని భావము; కోకములకున్- చక్రవాక పక్షులకు; గుండెతల్లడము-గుండెదిగులు.

ఈ పద్యమునఁ బ్రసాదమను కావ్యగుణము.

ఉ. పొందుగఁ బశ్చిమాబ్ధితటభూస్థలి నంశుమదంశుమత్ఫలా
కందము వాసరాంతహలికప్రవరుం డిడ సాంధ్యవారిభృ
త్కందళము ల్తమోదళయుతంబులు నై గెల పండి వ్రాలెఁ బూ
ర్ణేందునిపేరఁ బ్రాచి నది హేతువు వెన్నెల కల్మికల్మికిన్. 42

(వ్యా) పొందుగన్-చక్కఁగా; పశ్చిమాబ్ధితటభూస్థలిన్ - పడమటిసముద్ర తీరప్రదేశమందు; వాసరాంతహలికప్రవరుండు - సాయంకాలమనెడి కాఁపువాఁడు

'హాలిక' అనియే ప్రసిద్ధరూపము; 'హలిక' అనరూపమును హలముగలవాఁడు హలీ-చక్రీ-అనురూపమువంటిది; హల్యేవహలికఃస్వార్థికప్రత్యయఃఅనిసాధింపనగు. అంశుమ... కందముఁ—అంశుమత్ - సూర్యుఁడనెడు; అంశుమత్ఫలాకందమున్- అరఁటిగడ్డను; "కదళీవారణబుసారంభామోచాంశుమత్ఫలా"అని యమరుఁడు; ఇడన్- ఉచఁగా (నాటఁగా) సాంధ్యవారిభృత్కందళమున్ — సంధ్యాకాలపు మేఘములనెడి మొలకలును (మోసులును); తమోదళయుతంబులునై-చీఁటియనెడు పర్ణములును గలదై; పూర్ణేందునిపేరన్ — పూర్ణచంద్రుఁడనెడుపేరుతో; ప్రాచిన్ - తూర్పుదిశయందు; గెల పండి-గెలవేసిపండినదై; వ్రాలెన్-ఒఱిగెను; వెన్నెలకల్మి-వెన్నెల యను సంపద; కల్మికిన్ - కలుగుటకు; అది - తూర్పుదిక్కునం దరఁటిచెట్టు గెలవేయుట; హేతువు - కారణము.

అనఁగా నరఁటిచెట్టు తూర్పుదిక్కునందు గెలవేయుట భాగ్యమునకు హేతువని లోకప్రసిద్ధి కావున నిక్కడఁ బశ్చిమ సముద్రతీరము వ్యవసాయభూమివలె నుండెననియు, సాయంకాలము కాఁపువానివలె నొప్పె ననియు, నస్తమించునట్టి సూర్యుఁ డరుణకాంతిం బొలుచుటచే నరఁటిగడ్డవలె నుండెననియు, సూర్యు డస్తమించుట కాఁపువాఁ డరటిగడ్డను భూమియందు నాటిన ట్లుండెననియు, సూర్యాస్తమయానంతరము గగనంబునఁ బశ్చిమదిశయందుఁ గన్పట్టు మేఘములు రవికిరణస్పర్శనంబుచే నరుణ

వర్ణంబులై యలరుటంజేసి యవి యరఁటిమోసులవలెఁ దనరారెననియు, ననంతరము చీఁకటు లలముటఁజేసి యవి యరఁటిచూకులవలె నొప్పెననియు నాపిదప నెఱ్ఱని కాంతులతోఁ జంద్రోదయమగుటచే నాచంద్రబింబము పండిన యరఁటిగెలవలె నొప్పె ననియు, నది తూర్పుదిక్కునందుఁ బొడమటచే వెన్నెల యనెడుసంపద గలుగుటకుఁ గారణ మయినదనియు భావము.

అలంకారము—సావయవరూపకోత్థాపిత మగు నుత్ప్రేక్ష; కావ్యలింగముచే నుజ్జీవితము.

చ. నమయవిలాసి శోణమణిసంగతమౌక్తికచారుహారముం
క్రమమునఁ గూర్చుచో నరుణరత్నముఁ దా మును సాంధ్యరశ్మిసూ
త్రమునఁ బొసంగ గ్రుచ్చి యెడతప్పునఁ ద్రోచి పిఱుందఁ జేర్చుము
త్తెముక్రియఁ దోఁచె నయ్యమృతదీధితి లాంఛనరంధ్రసంగతిన్. 43

(వ్యా) సమయవిలాసి-కాలమనెడు రసికుఁడు; శోణమణి...హారమున్—శోణమణి - ఎఱ్ఱనిమణులతో, అనఁగాఁ గెంపులతో; సంగత - కూడిన; మౌక్తికచారు హారమున్ - సుందరమైన ముత్యాలహారమును; క్రమమునన్ - వరుసగా; కూర్చు చోన్ - గ్రుచ్చుచుండఁగా; తాన్-తాను (ఇది వాక్యాలంకారార్థము); మును-మొదట; సాంధ్యరశ్మిసూత్రమునన్-సంధ్యాకాలపుఁగిరణము లనెడు దారమునఁదు; అరుణరత్న మున్ - సూర్యుఁ డనెడు నెఱ్ఱని కెంపును; పొసంగన్, గ్రుచ్చి - చక్కఁగాఁ జేర్చి; ఎడతప్పునన్ -వరుస తప్పుటచేత; త్రోచి-ఆ కెంపును దీసివైచి; పిఱుందన్ - వెనుక; చేర్చు - కూర్చునట్టి; ముత్తెముక్రియన్ - ముత్యమువలె; ఆయ్యమృతదీధితి-ఆప్రసిద్ధుఁ డగునంద్రుఁడు; లాంఛనరంధ్రసంగతిన్ - చిహ్న మనెడు బెజ్జముతోఁ గూడినవాఁడై; తోఁచెన్ - కనుపట్టెను; అనఁగాఁ బ్రకాశించెను.

అనఁగాఁ గాలమనెడు విలాసపురుషుఁడు కెంపులతోను ముత్యములతోనునొకసర మును గ్రుచ్చుచుండ సాంధ్యకిరణవిశిష్టుఁడైన సూర్యుఁడు సూత్రమునందు గ్రుచ్చఁబడిన కెంపువలె నుండెననియు, సూర్యాస్తమయము కాలమనెడు రసికుఁడు తాను మొదటఁ గెంపు గ్రుచ్చినది తప్పనిభావించి తీసివైచినట్లుండెననియుఁ, బిదపఁ గళంకముతోఁగూడిన చంద్రుఁడు కిరణములతో నొప్పారుట యారసికుఁడు బెజ్జముతోఁగూడిన ముత్యమును దారముతోఁ గూర్చిన ట్లుండె ననియు భావము.

అరుణరత్నము—శ్లిష్టపరంపరితరూపకము; అరుణుఁ డనెడు అరుణరత్న మని భావము.

ఉత్ప్రేక్షాలంకారము; రూపకానుప్రాణితము.

చ. దినపరిణామలక్ష్మికిఁ బ్రతీచి తగం గయిసేయువేడుక
న్వనరుహమిత్రబింబ మనువర్తులలాక్షికపట్టికం బయో
ధినడుమఁ దోఁచి సాంధ్యనవదీప్తిరసంబు హరించి పాఱ్వై
చిన వెలిదూదియో యనఁగ శీతకరుం డుదయించె నత్తటిన్. 44

(వ్యా) దినపరిణామలక్ష్మికిన్-సాయంకాల మనెడుసిరికి (పరిణామము-అవసానము); ప్రతీచి-పశ్చిమదిఙ్మాంగన; కయిసేయువేడుకన్ - అలంకరింపవలయు ననెడు కుతూహలముతో; వనరుమిత్రబింబ మను-సూర్యబింబమనెడు; వర్తులలాక్షిక పట్టికన్ - వర్తుల-గుండ్రమైన; లాక్షికపట్టికన్-లత్తుకతో నద్దినదూదిపట్టెను; పయోధినడుమన్ - సముద్రమధ్యమునందు; తోఁచి—ముంచి (తోఁగుధాతువు ప్రేరణార్థకరూపము); సాంధ్య...రసంబున్—సాంధ్య-సంధ్యాకాలమందలి; నవదీప్తి - క్రొత్తకాంతు లనెడి; (అనఁగానెఱ్ఱికాంతులు); రసంబున్ - జలమును; హరించి - తీసికొని; పాఱువైచిన వెలిదూదియో యనఁగన్ — వెలిదూది-తెల్లనిపత్తి.

అనఁగా నస్తమయసమయమునందలిసూర్యుఁడు సాయంకాలాధిదేవతకుఁ బశ్చిమదిఙ్మాంగన యలంకరించుటకై గ్రహించిన గుండ్రమైన లత్తుకపట్టెవలె నుండెననియు, సూర్యుఁడు గ్రుంకుట యాలత్తుకపట్టెను సముద్రమునముంచిన ట్లుండెననియు, సంధ్యాకాలమందలియెఱ్ఱనికాంతులు లత్తుకపట్టెలోనుండిపిండినయెఱ్ఱనినీరువలె నుండెననియు, నుదయించుచంద్రుఁడు లత్తుకలో నుండిన నీటినిబిండినపిదప శేషించిన తెల్లదూదివలె నుండె ననియు భావము.

'పాఱువైచిన' యనుటచేఁ బ్రతీచియిఁకను నుపయోగింపని వెలిదూదిని వవ్వుగాఁ దూర్పుదెసను బాఱువైచినట్లుండెనని భావము. సాంధ్యనవదీప్తిరసంబుచేఁ బ్రతీచి దినపరిణామలక్ష్మికిఁగై సేసెనని భావము.

అలంకారము—రూపకోత్థాపితస్వరూపోత్ప్రేక్ష.

## చంద్రుఁడు

మ. కడఁక నేచలిగట్టుపట్టిఁ దను వేడ్కం గూర్ప నేతెంచి పై
జడిగాఁ జుక్కలతూపు లేయఁ గినుక న్జాబిల్లి ముక్కంటి దాఁ

బొడుపుం గెం పనువేఁడికంట నిరు లన్నావిల్తు మే నేర్చి చొ
ప్పడఁ దద్భాతియలందెనా నపుడు బింబం బొప్పెఁబాండుద్యుతిఁ.45

(వ్యా) కదఁకన్-పూనికతో; రేచలిగట్టుపట్టిన్-రాత్రి యనెడి (హిమవం తుని కూఁతురగు) పార్వతీదేవిని; తనుస్-తన్నును (ఇది శివుఁడనుకొనుమాట గావు- శివుఁనిన్ అని యర్థము); వేడ్కఁగూర్ప నేతెంచి-వేడుకతోఁ జేర్చుటకైవచ్చి; పైన్ న తనమీఁద; జడిగాన్ దట్టముగా (అనఁగా వర్షముగురిసినట్లు); చుక్కలతూపులు-నక్ష త్రము లనెడి బాణములను; ఏయన్ - ప్రయోగింపఁగా; (ఇరు లను కర్తృపదమును నిక్కడఁ దెచ్చుకొనవలయు) కినుకన్-కోపముతో; జాబిల్లి ముక్కంటి - చంద్రుఁడను శివుడు-కర్తృపదము); పొడుపుంగెంపు-ఉదయరాగము (రక్తిమ); అనువేఁడికఁటన్- అనెడు తీక్ష్ణమైనకంటితో (ఫాలాక్షముతో) ; ఇరులు-చీఁకటి; అన్ పూవిల్తుమేను-అనెడు మన్మథునియొక్క శరీరమును; ఏర్చి-దహించి.

"ఇంద యుండితిమేని తానేర్చునగ్ని" భారతము, ఆదిపర్వము (ఆ. 8.)

చొప్పడన్-అనువుగా; తద్భాతి-ఆబూడిదను; అలందె నాన్—పూసికొనెనో యనునట్లు; బింబము - చంద్రబింబము; పాండుద్యుతిన్ - తెల్లనికాంతితో; ఒప్పెన్ - ప్రకాశించెను;

అనఁగాఁ జంద్రుడుదయకాలారుణద్యుతిని విడిచి ధవళకాంతితోఁ బొలుపా రుట, శివుఁడు మన్మథుని దహించి యాభస్మమును బూసికొనినట్లుండెననియు, రాత్రి పార్వతివలెను, చంద్రుఁడు శివునివలెను, జీఁకటి మన్మథునివలెను, నక్షత్రములు మన్మ థుఁడు చంద్రుఁడనెడు శివుని రాత్రి యనెడు పార్వతితోఁ గూర్చుటకై యేసిన పుష్ప బాణములవలెను, దక్కాలమందుఁ గన్పట్టినచంద్రుని యుదయరాగముశివునిఫాలానలము వలెను, జీఁకటులు నశించుట మన్మథుఁడు దగ్ధమగుటవలెను, చంద్రకిరణములు దగ్ధుడైన మన్మథుని బూడిదవలెను, నాధవళకిరణములతోఁ జంద్రుఁ డొప్పుట శివుఁడు భస్మాను లిప్తగాత్రుఁడై యుండుటవలెను నొప్పెనని భావము.

ఇట నుపమానోపమేయములు సవర్ణములుగా నుండుటచే నొపమ్యము సరసము.

ఈపద్యమునందుఁ గవి మొదటి మూడుపాదముల నచ్చతెనుఁగుమాటలచేఁగూర్చి యున్నాఁడు.

అలంకారము - రూపకోత్థాపిత మగు నుత్ప్రేక్ష.

(వి) శివుఁడు కామదహనము చేసి తద్భస్మమును బూసికొనె నని చెప్పుటచే శివుఁడు కామమును జయించి కేవలసత్త్వగుణముతోఁ బ్రకాశించుచున్నాఁడను కవిహృ

దయరూపచమత్కార మూహ్య మనియు నిది యర్థశక్తిమూలవస్తుధ్వని యనియు నెఱుంగునది.

చ. తొలుమలఁజాతితో నొరయు తూరుపుఁదొయ్యలి ముత్తియంపుఁగుం
డలమున మానికంబు పడినం గనుపట్టెడులక్కగూఁడు నాఁ
జలువలఁజేని యప్పొడుపుఁజాయఁ దొఱంగినకందు దోఁచె రే
చెలువ కనుంగవం గమియఁ జెందినకాటుకకప్పుకైవడిన్. 46

ఈ పద్యమునందుఁ జంద్రుని కళంకము వర్ణింపఁబడియె

(వ్యా) తొలుమలఁజాతితోన్ - తూర్పుకొండయందలి శిలతో; ఒరయు - రాచుకొనుచున్న; తూరుపుఁదొయ్యలి - ప్రాగ్దిశాంగనయొక్క; ముత్తియంపుఁ గుండలమునన్ - ముత్తెములచేఁ జేయఁబడిన కర్ణాభరణమునందలి; మానికంబు - కెంపు; మాణిక్యశబ్దభవము; పడినన్ - జాఱిపడిపోవఁగా; కనుపట్టెడు - (శేషించినదై) కానఁబడెడు; లక్కగూడు నాన్ - రత్నములు పొదిగియుండిన లక్కగూఁ డోయనునట్లు; చలువలఁజేని - చంద్రునియొక్క; అప్పొడుపుఁజాయ దొఱఁగిన కందు - ఆయుదయరాగము పోయినపిదపఁ గానఁబడు కళంకము; రేచెఱవ - రాత్రి యనెడుసతి; కనుంగవన్ - నేత్రద్వయమునందు; కమియఁజెందిన - పూసికొనిన; కాటుకకప్పుకైవడిన్- నల్లనికాటుకవలె; తోఁచెన్ కన్పట్టెను.

అనఁగాఁ బ్రాగ్దిశాసతి ధరించిన కెంపుముత్యములు గల కర్ణాభరణము ప్రాగ్గిరియందలి శిలలపై నొరయుటచేత నాకర్ణాభరణమునందలి యొకమాణిక్యము పడిపోఁగాఁ బిదపఁ గనుపట్టు లక్కగూఁడువలెను, రాత్రియనెడుసతినేత్రములయం దుంచుకొనిన నల్లనికాటుకవలెను జంద్రునికళంక మొప్పారె నని భావము.

(వి) ఇది యచ్చతెలుఁగుపద్యము.

అలంకారము —శ్లేష్టోద్వయసంసృష్టి; రూపకోత్థాపితము — చంద్రుని యందుఁ బ్రాగ్వనితాకర్ణాభరణత్వారోపణమును దదీయోదయరాగమునందు మాణిక్యత్వారోపణమును బ్రతీయమానంబు లగుటచే రూపకము గమ్యము.

మ. అమృతం బాసన మంగరాగ ముదయోద్యత్కాంతి చేలంబు చి
హ్నమునుం గా శశిరేవతీరమణుఁ డున్మాదంబు మీఱం దమో
యమున న్భంగము నొంది పాఱఁ గరసీరాలోడితం జేయ వ
చ్చె మరుద్వాహిని దానిఁ దేర్వ నన మించెం జంద్రికాపూరముల్. 47

ఈ పద్యమున వెన్నెలకాంతులు వర్ణింపఁబడినవి.

(వ్యా) అమృతఁబు-సుధ; ఆసవము-కల్లుగాఁ; ఉదయోద్యత్కాంతి-ఉదయ కాలమందలి ప్రకాశించునెఱ్ఱనికాంతి; అంగరాగము-మైపూఁత; చిహ్నము-కళంకము; చేలంబు-వస్త్రముగాను; కాఁ-ఒప్పఁగా; శశిరేఖతీరమణుఁడు - చంద్రుఁడనెడు బలరాముఁడు; ఉన్మాదంబుమీఱన్ - కైపు హెచ్చఁగా; తమోయమునఁ - చీఁకటి యనెడు యమునానదిని; భంగమునొందిపాఱన్-పరాజితయై పరుగెత్తునట్లు; అనిచీఁకటిపరమైన యర్థము. అలలను గలిగి పాఱునట్లు అని యమునానదిపరమైనయర్థము; కరసీకాలోడితన్—కర-కిరణములనెడు; సీర-హలాయుధముచేత; ఆలోడితం జేయన్ - కలఁత పెట్టఁబడినదానినిగాఁ జేయఁగా; అని చీఁకటిపరమైన యర్థము; కర-చేతియందలి; సీర-మద్యకచేత; ఆలోడితన్-కలఁతఁ జెందింపబడినదానినిగా-అని బలరామపరమైన యర్థము; దానిఁదేర్చఁ - ఆ చీఁకటియనెడు యమునానది నూఱడించుటకై; మరువాహిని-గంగానది; వచ్చెననన్-వచ్చెనోయనునట్లు; చంద్రికాపూరములు - వెన్నెలయనెడు ప్రవాహములు; మించెఁ-అతిశయించెను.

అనఁగా జంద్రుఁడు బలరాముడివలెను, నతనియమృతము మద్యమువలెను,నతని యుదయకాలమునందలి యెఱ్ఱని కాంతి బలరాముని మైపూఁతవలెను, నతఁడు విచ్చలవిడిఁ జీఁకట్లను భంగమునొంది పఱచెత్తునట్లు తనకిరణములతోఁ గఁదుపుబఱ రాముఁడుయమునానదిని నలలతోఁ జలించుచుఁ బ్రవహించునట్లు తనచేతియందలి హలాయుధముతో లేవనెత్తుటవలెను, జీఁకట్లు పొలిసినయనంతరము వెన్నెలలు వ్యాపించుట యమునానదికిఁ గలిగిన కష్టముంగాంచి యామె నోదార్చుటకై దానినెచ్చెలియగు గంగానది వచ్చుట వలెను నొప్పె నని భావము.

చంద్రికాపూరములు గంగానదీప్రవాహములవలె ధవళములై యొప్పారె నని భావము.

అలంకారము-రూపకానుప్రాణితమగు నుత్ప్రేక్ష
'భంగము నొంది' కరసీరాలోడిత' అనచోట శ్లేష

బలరాముఁడు శ్వేతవర్ణుఁ డనుటకుఁ బ్రమాణము :—

"సూర్యేందుకాంతికర్పూరకరంభారజతంహలీ
నిర్మోకభస్మహిండీరచందనంకరకాహిమం"

—అని కవికల్పలతయందు.

బలరాముఁడు మదిరాపానలోలుఁ డనుటకుఁ బ్రమాణము.

'ఘూర్ణయన్ మదిరాస్వాదమదపాటలితద్యుతీ
రేవతీవదనోచ్ఛిష్టపరిపూతపుటేదృశా'

అని మాఘుఁడు వర్ణించియున్నాఁడు.

## మంచు

తే. తారకాధీశు కిరణకదంబకంబు
చిలికెఁ బలుచని వలిపంపు జిలుఁగు మంచు
గైరవశ్రీవధూ కరగ్రహణవేళ
వెలికిఁగ్రమ్మిన సాత్త్వికస్వేద మనఁగ. 48

(వ్యా) కైరవ.....వేళన్—కైరవశ్రీవధూ-కుముదలక్ష్మియనెడు పెండ్లి కూఁతురియొక్క; "వధూస్నుషానవోఢాస్త్రీ భార్యా స్వేష్టాంగనాసుచ".
—అని విశ్వనిఘంటువు.

కరగ్రహణవేళ - పాణిగ్రహణకాలమందు; వెలికిన్-వెలుపటికి; క్రమ్మిన-వ్యాపించిన; సాత్త్వికస్వేదమనఁగన్-సాత్త్వికభావమగు చెమ్మటయోయన్నట్లు; తారకాధీశు-చంద్రునియొక్క; కిరణకదంబకంబు - కాంతులసమూహము; పలుచని - సన్నని; వలిపెపు-తెల్లని; జిలుఁగుమంచున్-సూక్ష్మమైనమంచును; చిలికెన్-చల్లెను.

అలంకారము-ఉత్ప్రేక్ష.

## చకోరముల లీలలు

సీ. విరహులమై సోఁకి వేఁడి యూ వెన్నెలఁ
బచ్చివెన్నెల నులివెచ్చఁ జేసి
కలువపుప్పొళ్ళచేఁ గస మైనవెన్నెల
వలిపవెన్నెలలోన వడిచి తేర్చి
చంద్రకాంతపునీట జా లైనవెన్నెల
ముదురువెన్నెల జుట్టఁ బదను చేసి
సతులమైపూఁతల బిసాళించువెన్నెలఁ
దనుపువెన్నెలరసాయనము గూర్చి
తే. చిగురువిలుకానిజాతర సేయఁ బూని
కొలమునసాముల నందఱఁ గూడఁబెట్టి
వంతు గలయంగ బువ్వంపుబంతివిందు
పెట్టి రెలమిఁ జకోరపుఁబేరఁటాండ్రు. 49

ఈపద్యమునందు వెన్నెలలో జకోరపక్షు లొనర్చు లీలలు వర్ణింపఁబడియె.

(వ్యా) చకోరపుఁబేరఁటాండ్రు - చకోరగృహిణులు; పేరఁటాలు -శుభకార్యమునకుఁ బిలువఁబడిచ్చిన ముత్తయిదువ; ఇక్కడ గృహిణులని భావము; చిగురునిలుకాని జాతర సేయఁబూని-మన్మథోత్సవముచేయుటకుఁ బ్రయత్నించి; విరహ...వెన్నెలఁ-వియోగుల శరీరస్పర్శనముచే వేఁడియైన వెన్నెలను; పచ్చివెన్నెలఁ-శీతలమగు వెన్నెలతో(కలిపి); నలివెచ్చఁజేసి—సుఖోష్ణమగునట్లుచేసి; ఇచట విరహులశరీరములు విరహతాపముచే నుడికె నని భావము;—తద్గుణాలంకారము;

కలువ.....వెన్నెలఁ—కలువపుప్పొళ్లచేఁ - కైరవపరాగములచేత; కసకైవవెన్నెలన్-కలుషితమైనవెన్నెలను; వలిపెవెన్నెలలోనన్ - సన్ననివెన్నెలలోనుండి; వడిచి-వడియఁగట్టి తేర్చి-తేటపఱిచి - (కల్మషరహితముగాఁజేసి యనుట); ఇక్కడ "కలువపుప్పొళ్లచేఁ గసకైనవెన్నెల" యనుటచేత రేలు కలువలు పూఁచెనని యు దాని పుప్పొళ్లచే వెన్నెలలు కలుషితము లయ్యెనని యుఁ దెలియనగు;

చంద్ర.....వెన్నెల—చంద్రకాంతపునీటన్-చంద్రకాంతమణులు గరఁగి ప్రవహించునీటిచేత; జాలైన-ప్రవాహమైన; అనఁగా మిక్కిలి పలుచనైన; వెన్నెలఁ-అనఁగాఁ జంద్రకాంతమణులు చంద్రకిరణములు సోఁకి నీరుగాఁ గరఁగె నని భావము; ముదురువెన్నెలఁ-గట్టపడిన వెన్నెలచేత; జుట్టఁబడనుజేసి-క్రావుట కనువుగాఁ జేసి;

సతుల .....వెన్నెలన్—సతులమైపూఁతన్ - స్త్రీలశరీరమందలి చందనాదిచర్చలచేత; పిసాళించువెన్నెలన్-మిక్కుటపరిమళించువెన్నెలను; తనుపువెన్నెలన్-తనియఁజేయువెన్నెలతో; రసాయనముఁగూర్చి-జరావ్యాధులను బోఁగొట్టునట్టియౌషధమునుగాఁగూర్చి; చకోరాంగనలు వేన్నెలలో నిన్నివిధములగు భక్ష్యపదార్థములను సిద్ధపఱిచి యని భావము.

చకోరపక్షులు వెన్నెలనుదప్ప నితరవస్తువులను భక్షింపవని కవిసమయము. కవిసమయమునుగుఱి చి ఆl. ప 52 వ్యాఖ్యానముం జూచునది; కొలముసాములనందఱన్-తమవంశమునఁదలిపురుషుల నందఱిని; కూడఁబెట్టి-చేర్చి; వంతుగలయంగన్-బంతులుగాఁ గూర్చుండఁబెట్టి; బువ్వఁపుబంతివిందు పెట్టిరి;—

అలంకారము-స్వభావోక్తి

(వి) ఇట్టిమనోహరమగు చంద్రికావర్ణనముగల రెండుపద్యము లితరకావ్యములనుండి యీక్రిందఁ జదువరులకు ముదముగూర్ప నుదాహరింపఁబడుచున్నవి.

సీ. "నునులేఁతవెన్నెలకొనలు మెల్లనఁ ద్రుంచి పిల్లతండములకుఁ బెట్టునవియుఁ
జవియైనవెన్నెల చంచులఁ గబళించి యింపారఁ బ్రియుల కందిచ్చుననియుఁ
గడఁగి యింతటఁగాని వడఁదేరదనుభంగిఁ దనర వెన్నెలవెల్లి మునుఁగునవియుఁ
బగలింటి యాఁకలిపాయఁ బై పైఁబడి ముదురువెన్నెలఁ గ్రోలి పొదలునవియు

తే. గడుపునిండినఁ గసికాటు కఱుచునవియుఁ, గూడియొఁడొంటితోఁ జెరలాడునవియు
నగుచువెన్నెల తమసొమ్మె యనినయట్లు, కోరి చరియించెఁ జదలఁ జకోరచయము."
—అని యనంతామాత్యునిభోజరాజీయమునందు

సీ. "పసగలవెన్నెల మిసిమిపుక్కిటఁ బట్టి పొసఁగఁ బిల్లలనోళ్లఁ బోసి పోసి
నున్ననిక్రీయన్కు వెన్నెలతుంపరల్ హుమ్మని చెలులపై నుమిసి యుమిసి
కమ్మనివెన్నెలఁ గడుపునిండఁగఁ గ్రోలి తెలివెక్కి గట్టినఁ ద్రైన్చిత్రేన్చి
కన్నిచ్చలకుపచ్చు వెన్నెలక్రొన్నుఁ వేఱు వేఱ్ప్రియురాండ్ర కిచ్చి యిచ్చి;

తే. తఱుచువెన్నెలగుంపులఁ దాఁటితాఁటి, యాఱమగువెన్నెలలలోనఁ దూఁటి తూఁటి
పలుచనగువెన్నెలలలోనఁ బాఱిపాఱి, మెలఁగెఁ బెక్కు చకోరంపుఁబులుగుగములు."
—ఆని జక్కనవిక్రమార్కచరిత్రమునందు.

సీ. కామినీమానమేఘశ్రేణి విరియంగఁ
దొగఱెల్లుగుంపులు దొంగలింప
సాంధ్యరాగావిల చంద్రికాంబులు దేఱు
నిరులుమొత్తపుటస లివురఁ బాఱు
యువజనరాగపయోరాసు లుప్పొంగ
వెలిదమ్మి జాజిపువ్వులు ముడుంగ
మదచకోరమరాళమండలి చెల రేఁగఁ
బఱచుచేడియ లనుమెఱపు లడఁగ

తే. నభినవశరత్సమాగమం బనఁగ మించు
నట్టి రాకానిశావేళ నలకువింట
గొనయ మెక్కించి వలరాజు కినుక మీఱి
విరహిజనములపై దండువెడలె నపుడు. 50

ఈ పద్యమునందుఁ జంద్రయుక్తమగు రాత్రి శరత్కాలాగమమని వర్ణింపఁబడినది.

(వ్యా) కామినీమాన-కామోద్రేకముగల స్త్రీలయొక్కమానమనెడు; మేఘశ్రేణి-మేఘముల వరుస; విరియంగన్-తొలఁగఁగా; రాగతెల్లగుంపులు-కలువలనెడు తెల్లపూలగములు; తొంగలింపన్ -ప్రకాశింపగా; సాంధ్యరాగ - సంజదెంజాయచేత; ఆవిల-కలుషమైన; చంద్రిక-వెన్నెలయనెడు; అంబులు-నీళ్లు; తేఱిన్-ప్రసన్నములు కాఁగా; ఇరుల మొత్తపుటలు-ఛీకటుల సమూహమనెడు బురద; ఇవురఁబాఱగన్-ఇంకిపోఁగా; యువజనరాగ-యౌవనవంతులగు పురుషులయొక్క యనురాగములనెడు; పయోరాసులు-సముద్రములు; ఉప్పొంగన్-అతిశయింపఁగా; వెలిదమ్మి-తెల్లదామర లనెడు; జాజిపూలు-జాతీకుసుమములు; ముడుంగన్-ముకుళింపగా;

అనఁగాఁ జంద్రికావిశిష్టరాత్రులందుఁ దెల్ల దామరలు ముకుళించుట స్వభావముగాన నని ముకుళించుటను నట్టిరాత్రులందుఁ గని శరత్కాలాతి దేశముచేసియుండుటచే శరదాగమలక్షణం బగు జాతీకుసుమ ముకుళనముగా నిందు వర్ణించెను. జాజిపూవులువర్షాకాలమునందే పూచునని కవిసమయము. 'వర్షాసు ఘనశిఖిస్మయ హంసగమాఃపంకకంద ర్పోద్భేదాఃజాతీకదంబకేతికరుంధ్రూనిలనిమ్మ గాహలిప్రీతిఃʼ-అని ప్రమాణము. కావున జాజిపూవులు వర్షాకాలమున హేరాళముగాఁ బుష్పించి వర్షాత్యయశరదాగమములందు ముడుంగునని కవిసమయ మూటచే నీపద్యమునందుఁగవి కవిసమయమును బోషించుచుఁ జంద్రికాయుతరాత్రులందు జాజిపూవులు ముకుళించెనని చమత్కారముగాఁ జెప్పినాఁడు.

గ్రంథాంతరములందుఁ గాజిపూవులని కానంబడుచున్నది. కాజిపూవు—ఒకానొక పుష్పము. ఇది సరసమగు పాఠము కాదు.

మదచకోర-మదించిన చకోరములనెడు; మరాళమండలి-అంచలపిండు; చెలరేఁగన్-విజృంభింపగా; పటుచుచేడియలు-పరువిడు స్త్రీలు; (అభిసారికలనుట); అనుమెఱపుబడఁగన్-అనెడు మెఱపుదీఁగెలు అణఁగిపోవఁగా; ('మెఱుపులు'అని రూపాంతరము); అభినవశరత్సమాగమ బనఁగన్- క్రొత్తగావచ్చినశరత్కాలమోయన్నట్లు; మించు-ప్రకాశించెడు; అట్టిరాకానిశావేళన్ — ఆపున్నమనాఁటి రాత్రుల యందు; ఆఁరు విండన్-పుష్పధనస్సునందు; గొనయమెక్కించి - ఆల్లెత్రాటినెక్కువెట్టి; వలరాజు — మన్మథుఁడు; కినుకమీఱఁ—కోపముతో; దండువెడలెన్-యుద్ధమునకుఁ బోయెను

చంద్రోదయధర్మములు శరత్కాలధర్మములలోఁ జొల్పఁబడినవి. శరత్కాలము నందు మేఘములు తొలఁగుటయు, తెల్లపొదలు ప్రబలుటయు.జలమునిర్మలమగుటయు, బురదలిగురుటయు, సముద్రము లుప్పొంగుటయు, జాజిపువ్వులు ముకుళించుటయు, హంసలు హర్షోత్కర్షముంబొరయుటయు, మొఱుములులేకుండుటయుస్వభావసిద్ధములు.

అలంకారము.—రూపకోత్థాపితోత్ప్రేక్ష.

ఉ. ఆనలినాయతాక్షు గడియారమునం దభిసారికా జిఘాం
సానిరతప్రసూనశరచాపగుణధ్వనులో యనంగ ఘం
టానినదంబు లయ్యెడ వినంబడియెం గుపితాబ్జలోచనా
మానసము ల్చలింపఁ బ్రథమప్రహరాపగమప్రశంసులై. 51

(వ్యా) ఆయ్యెడన్-అప్పుడు, గడియారమునఁదున్ -కాలసూచకయంత్రము నందు; ఘంటానినదంబులు-గంటలయొక్క శబ్దములు; అభి.....ధ్వనులో — అభిసారికా—అభిసారికాస్త్రీలయొక్క; (స్త్రీలనగుట); జిఘాంసా-హింసింపను నిచ్ఛ యందు;(జిఘాంసా-హంతుమిచ్ఛా-సన్నంతము) నిరత-ఆసక్తుఁడైన;ప్రసూనశర-మన్మథునియొక్క; చాప-వింటియొక్క; గుణధ్వనులో-అల్లెత్రాటిశబ్దములో; అనఁగన్ - అనునట్లు; కుపితా...మానసముల్-హృదయములు; చలింపన్-అల్లాడఁగా; ప్రథమ .. ప్రశంసులై —ప్రథమప్రహర-మొదటియామముయొక్క; ('ద్వ్యాయామ ప్రహరౌసమౌ' అని యమరుఁడు); అపగమ-పోవుటను; ప్రశంసులై-తెలియఁబఱచునవియై; వినబడి యెన్-వినవచ్చెను.

'అనఁగా శ్రీకృష్ణునిగడియారమునం దొకజాము గడచెనని తెలిపెడు గంటలు ప్రోఁగెననియు,నాశబ్దములు మన్మథుఁడభిసారికాంగనలమ హింసింపఁబూనిటంకారముఁ జేసినవింటియల్లెత్రాటిశబ్దములో యనునట్లుండెనని యు, (వెన్నెలలప్రకాశమునం దభి సారికలుతమకాంతుంచెంతకుఁ బోవుటకు వీలులేనికారణముచే వారిని మన్మథుఁడు హిం సించుచున్నాఁడనిభావము) నందాఁగ మగలపైఁ బ్రణయకలహమును బూనియుండిన మా ని నులు రాత్రియొకజాముగడచెనని చెలుపు గంటలుకొట్టఁగానే యిఁకనబిసపుగా నుండిన గార్యము తప్పునని భయపడి వారు కోపమును విడిచిపెట్టి తమప్రియుల ననుసరింపఁ బూనిరనియు భావము.

## హారకాంచలు

చ. వలిపము గట్టి హారములు వైచి పటీరము మై నలంది జా
దులు నెఱిగొప్పునం దుటిమి త్రోవనె పోయితి మేని తాఁకియుం
దలఁచెదువారు లే రని మనంబుకలంకలు దేర్చి జారకాం
తల సమయస్థలంబులకుఁ దార్చిరి దూతిక లట్టివెన్నెలన్. 52

ఈపద్యమునందు జ్యోత్స్నాభిసారికలు వర్ణింపఁబడిరి

(వ్యా) వలిపముఁగట్టి-సన్ననితెల్లనిచీరెలు గట్టి; హారములు వైచి-ముత్యాల పేరులు ధరించి; పటీరము-చందనము; మైనలంది-దేహమునఁ బూసికొని; జాదులు-జాజి పుష్పములను;నెఱిగొప్పునన్—(జాత్యైకవచనము)-నిండుఁగొప్పులందు;తుఱిమి-దూర్చి (ధరించుకొని); త్రోవనె-దాకియందే; పోయితిమేని-పోయినయెడల; తాఁకియుం దలఁచెడువారులేరని—మనలను స్పృశించువారును స్మరించువారును నుండరని; దూతికలు-కాముకీకాముకులకు సందేశవార్తలఁ గొనిపోవుచెలికత్తెలు; మనంబుకలంకలుఁదేర్చి-మనసునందలి సంశయములను మాన్పి; జారకాంతలన్-అభిసారికలగు జారస్త్రీలను; అట్టి వెన్నెలన్-(ప్రకాశమానమగు) నావెన్నెలయందు; సమయస్థలంబులకున్-సంకేతస్థలముల యొద్దకు; తార్చిరి-తీసికొనిపోయిరి.

అనఁగా నీపద్యమునందుఁ జెప్పఁబడియలంకారములన్నియు ధవళములు గావున నవి ధరించి యభిసారికలు వెన్నెలలో సంచరింతురేని నావెన్నెలకాంతులలో వీరిప్రకాశములు నైక్యమగుటచేఁ గామికులు ఘంటాపథముననే చనుచుండినను నితరులకు వారిం గనుఁగొనుట యశక్యమని భావము.

జ్యోత్స్నాభిసారికాలక్షణము.

శ్లో. మల్లికామాల్యధారిణ్య స్సర్వాంగీణార్ద్రచందనాఃఁ
క్షామవత్యోనలక్ష్యంతే జ్యోత్స్నాయామభిసారికాఃఁ

—అని కావ్యాదర్శమునందు దండి.

అలంకారము-మీలితము (అప్పయ్యదీక్షితులమతమున); అతిశయోక్తి (దండిమతమున).

## చంద్రికావిహారములు

వ. వెండియుం దుహినకరమండలంబునం గురియు నప్పండువెన్నెలలు సాయంతననటనచటుల మహానట వికటాట్టహాసభాసంబుల కనుప్రాసంబులై, పూర్వపారావార పులినతల విహరమాణ ఐరావణ కర పుష్కరోద్ధూత వాలుకాధూళిపాళికలకుల బ్రత్యాదేశంబు లై, యంధకారబలీంద్ర నిర్బంధనధురంధుర సమయమధుమథన చరణాంగుష్ఠనిష్ఠ్యూత గగనసరిదంబుపూరంబుల కనుబింబంబు లై, చంద్ర కాంతమణి నిర్మిత హర్మ్య హిమవన్మహీధర శృంగ పతితంబు లగు

చుం బెనువెల్లువలు గట్టి యతివిషమ మానినీమానప్రతీరంబు లుర
లం ద్రోయుచు, వియోగవేదనాభరాక్రంద ద్రథాంగ కంఠగుహా
కుహారముఖంబుల ముంపుకొని మెఱయుచు, నరవిరిచెందొగమొగ
డలం బడి సుడియుచుఁ, దనుకరువలిం గదలుపిఱలం దొరఁగుపు
ప్పొడితిప్పలం బొరలి తెట్టువ గొంచుఁ, గనకడోలా విహార లీలా
యత్త మత్తకాశినీ కపోలధాళధళ్యంబుల పెల్లునం గడలుకొని
యుప్పొంగుచుఁ, గటికిజీఁకటితరులం దెరలం జేయుచు, సకలభువన
తలాప్లావనంబు గావించి, యజాండకరండంబు వెండిజలపోఁత గావిం
చినతెఱంగు నంగీకరించె;నప్పుడు తమయందు నెప్పుడెప్పుడు నింతురో
యనుచు నువ్విళ్లూరుచందంబునఁ జంద్రికాకిరణకందళికలం గరంగు
రేవెఱంగు రాచిప్పలం గప్పురంపుఁ గుప్పెలం గొప్పరించిన సరస
మధురసంబులు నించి యించిన వేడ్కల నొండొరువులకెం జిగురాకు
మోవినంజలం జవిగొనుచుఁ గ్రోలి సోలి పూఁజవికలఁ బొంపిరివోవు
కామినీ గాముకులును, వలరాచకేలి సలుపునెడల నంగంబుల చక
చకలు వెలివోవకుండ నిండార లేపంబులు సేయుచొప్పునఁ గర్పూర
కస్తూరికా సంకుమద మిళిత చందనపంకంబు లొకొళ్లొకొళ్లమేను
లం గలయ నలందుకొని చలువచప్పరంబులం దీర్చిన పుప్పొడి
తిన్నెల విశ్రమించు సతీపతులును, బ్రోడలగు నెచ్చెలులు జీరాడు
సిగ్గుల నీడిగిలంబడ నెట్టకేలకుఁ ద్రోపు త్రోపాడుచుం దార్చి కూర్చి
చనుటయు మరుం డొనర్పఁ గల కోల్తలకుం దివురు తమకపుముంగలి
పొఁజులు నిగిడించు క్రొవ్వాఁడి తూపులచూపున నొండొరువుల
మఱుపెట్టి చూచు నెలగోలుచూపుల నితరేతరధైర్యంబులు గంటి
వడ నొంటిం బచ్చెనయోవరుల వసియించు వధూవరులును, బేరు
కొనుకోరికలు దారుకొన డాయునెడం బొంగిన యంగంబులంబరస్పర
బాహుపాశంబుల బిగియారం గౌఁగిలించుకొని కరంగిన డెందంబుల

రెంటి నొక్కటిగ నత్తించుపోలిక నత్తమిల్లి పగలు తమపాసిన యెడలం బొడము మనోజవికారంబుల నవిరళంబుగాఁ జెప్పికొనుచు హంసతూలికాతల్పంబులం నల్పేత రానందంబులం బొరలు తరుణీ తరుణులును, దొలుతటిపొలయలుక యెడలం జనించిన వియోగ శిఖ నిండారు రేయెండవేఁడిమి నగ్గలించినం దాలిమి దెమలం దమక తాము తమకించి కలసికొని నెచ్చెలుఁగ బేలువెట్టి తొట్టిన వేడ్క లం బొదరిండ్ల కందువలం బొదలు రమణీరమణులును, మబ్బుకొను వయసుగుబ్బల నిబ్బరంబుగా నివుడుతివుటలం బెచ్చుపెరుఁగు మచ్చ రంబుల నొక రొకరి మెచ్చక పచ్చవిలుతుండు విచ్చలవిడిం దన కైదువులు ముప్పదిరెంటం దోడుసూపె నన బహువిధ కరణాసన భేదంబులం బెనఁగుచు మణిసౌధంబులం గ్రీడించు యువలీయుపజనం బులును, గ్రిక్కటిసినమక్కవల నిక్కువలఁ గమియం జిక్కుల చెయ్వులఁ ద్రొక్కుడు వడి రతిశాస్త్రరహస్యతత్త్వానుభవంబున వెలి మఱచిన వలరాచ తపసుల పోలికం దెలిరాకట్టు నెలవులం బవ్వళించియున్న నాయికానాయకులును, నెడ పడనివేడుకపనుల నలసి జడియు నవయవంబులపై సొలయు నెమ్మసంబులతో నొయ్య నొయ్యనం గదలు తూఁగుటయ్యలలం గన్న మొగిచి యున్న విలాసినీవిలాసునులుం, గలిగి యున్నగరంబు శంబరాంతకు సాప్రమా జ్యంబు ననుకరించె; నయ్యెడ నయ్యదువల్లభుండు సత్యయుం దాను నన్యమణిదీపదీపితంబును విమలచకూలపితాన సందానితంబును ప్రబాలంబ ముక్తాగుచ్ఛ చ్ఛవిచ్ఛాదిత వలభి విలసితంబును వివిధ విచిత్రపట ఘటిత స్ఫటికభిత్తిభాగ భాసురంబును మృదులహంస తూలికా కల్పిత తల్ప సంచన్న మణిమంచ కాంచితంబును ధవళ ఫణిలతాదళ క్రముకఖండ మండిత మరకతమణి భాజన విభ్రాజితం బును మృగమదమిళితపటీరపంకాంకిత మౌక్తికశుక్తి పరికల్పితంబును

దరవికచ లతాంత తాలవృంతంబును గోమలబిసతంతు సం తాన నిబద్ధ కుసుమదామ రమణీయంబును సురభి కృష్ణాగరుధూప ధూపితంబును బరిమళ మిళిత శిశిర సలిల పూర్ణ కనక గళంతికా సమంచితంబును మంజుగుంజ త్పారావత పతంగ గళరవ భరితం బను మాణిక్యసమున్నతాదర్శ దర్శనీయంబును నగు శయనాగా రంబున వినోదకేలిం దేలి నిద్రాముద్రితనేత్రుఁ డై శయనించె నయ్యవసరంబున.

ఈ పెద్దవచనమందు వెన్నెలలో జరుగు వేడుకలు వర్ణింపఁబడినవి. దీనిని వెన్నెలవచన మందురు.

(వ్యా) వెండియు౯-మఱియు; దీనికి మొదటిరూపము 'వెండి'; దీనికిఁ బ్రయోగము.

"నాయాఁకలి కోర్వ వెపుడు వేయైనను నేఁగొనంగ వెండి యనుభవిం, తాయాస పడుటఁ గనుఁగొని కూయుదు ననుఁ బాసిచనుటకుం దగవగునే;"

—భారతము-శాంతిపర్వము-ఆ ౩.

1. తుహినకర.....ప్రాసంబులై —

తుహినకర మండలంబునన్-చంద్రమండలంబునం దుండి; అప్పండువెన్నెలలు-ఆముదిరిన వెన్నెలలు; అనఁగాఁ బూర్ణచంద్రచంద్రికలనుట ఇదిమొదలు "అంగీకరించె" ననుపదమువఱ కొక పెద్దవాక్యము. దినిలో నుపవాక్యములు పెక్కులు గలవు. సాయం తన-సాయంకాలమందలి; నటన-నృత్యమునందు; చటుల-(ఇటునటు) కదులుచున్న; మహానట-పరమశివునియొక్క; వికట-అధికములగు (భయంకరములగు); అట్టహాస-కేకరింపులతోడి నవ్వులయొక్క; భాసంబులకు౯-ప్రకాశములకు; అనుప్రాసంబులై-సవర్ణములై (సమానములై యనుట); వర్ణసామ్య నిమిత్తమైన శబ్దాలంకారమును బోధించు నీ యనుప్రాసశబ్దమిచ్చట గౌణవృత్తిచేత సమానార్థకముగాఁ బ్రయోగింపఁ బడియె అనఁగా సంధ్యాతాండవ కేళీ సమయంబునఁ బరమశివుని భయంకరములగు నట్టహాస ప్రకాశములకు సమానములై (అతి ధవళములైన వనుట.)

అలంకారము-ఉపమ-వృత్త్యనుప్రాసము.

2. పూర్వ... .. దేశములై.....పూర్వపారావార-తూర్పుసముద్రమునందలి; పులినతల-ఇసుక నేలయందు; విహరమాణ-క్రీడించు స్వభావముగల; తాచ్ఛీల్యార్థము

నందు 'చానస్' ప్రత్యయము ప్రయుక్తము. 'తాచ్ఛీల్య వయో వచనశక్తిషు చానశ్' అని వ్యాకరణసూత్రము; ఐరావణ-దేవేంద్రుని పట్టపుటేనుఁగుయొక్క; కరపుష్కర-హస్తాగ్రముచేత; 'పుష్కర' మనుశబ్దము కరిహస్తాగ్రవాచకమైనను 'గర' శబ్దప్రయోగము స్పష్టార్థము.

ఇట్టి ప్రయోగములు మహాకవుల గ్రంథములలోఁ గానఁబడు చుండుటచే వీనిని బునరుక్తి యని చెప్పనొప్పను.

'అనిన్యిరేవంశకరీర సిర్రై:', అనిశిపాలవధ మహాకావ్యమునందు మాఘుఁడును;
'క్వచిత్కాంచీ దామా కరికలభకుంభస్తన నతా,' అని సౌందర్యలహరియందు
శ్రీ శంకర భగవత్పాదులును ప్రయోగించియున్నారు.

'అయమేవహి పంథాః మహాకవీనామ్' (అనఁగా మహాకవుల మార్గమిదియే) అని మహామహోపాధ్యాయ మల్లినాథసూరి వ్రాసియున్నాఁడు.

ఉద్ధూత—ఎగఁజిమ్మఁబడిన; వాలుకా-ఇసుకయొక్క; ధూమిపాశికలకుక్-దుమారముల (దుమ్ముల) గుంపులకు; ప్రత్యాదేశంబులై-తిరస్కరించునవియై (అనఁగా వానికంటెను నతిధవళములై యనుట; సమానములై యని భావము); అనఁగాఁ దూర్పు సముద్రమునందలి యిసుకయందు పిహరించు దేవేంద్రుని యైరావతము హస్తాగ్రముచేత నెగఁజిమ్మఁబడిన యిసుకదుమ్ముల గుంపులను దిరస్కరించునవియై (యతిధవళములై యనుట) యని భావము. ఇటఁ జంద్రికలు తూర్పుదిశయందుండి పొడముటచేనా దిశ యందలి సముద్రతీరమునందు నాదికుంకన కధిపతియగు నింద్రుని నెల్లగజమును నుపమానముగాఁ దెచ్చుట చమత్కారము.

అలంకారము-ఉపమ.

(వి) 'ప్రత్యాదేశము' మున్నగు శబ్దములు సాదృశ్యవాచకంబు లని యెఱుంగవలయు. దీనికిఁ బ్రమాణము:—

స్పర్ధతే జయతి ద్వేష్టి ద్రుహ్యతి ప్రతిగర్జతి ।
ఆక్రోశత్యవజానాతి కదర్థయతి నిందతి ॥
తమన్వే త్యనుబధ్నాతి తచ్ఛీలం తన్నిషేధతి ।
తస్యవానుకరోతీతి శబాస్సాదృశ్యవాచకాః ॥
ఉపమయామిమే ప్రోక్తాః కవీనాం బుద్ధిసౌఖ్యదాః॥"

—అని యాచార్య దండియనుశాసనము.

'బంధుశ్చార సుహృద్వాదీ కల్పః ప్రఖ్యః ప్రభస్సమః
దేశీయ దేశ్యతి ప్వాభసోదరాద్యా ఇవార్థకాః '

— అని కవికల్పలత.

ఆద్య పద్యముచే-ఆప్త-సవత్న - సబ్రహ్మచారి-సనాభి-సగంధి సచ్ఛాయ - సదర్మ-సగర్భ-సతీర్థ-దాయాద-ప్రతిచ్ఛంద - ప్రతిబింబ-ఆనుబింబ - అనుప్రాస - మొదలగునవియు గ్రాహ్యములు.

3. అంధకారబలీంద్ర.....కనుబింబంబులై —

అంధకార-చీఁకటియనెడు; బలీంద్ర-బలిచక్రవర్తి యొక్క; నిర్బంధన-చెఱ పెట్టుకార్యమునందు; ధురంధర-భారవాహియగు (ముఖ్యుఁడైన యనుఁ); సమయ - కాలమునెడు; మధుమథన - (మధుసూదనుఁ డగు) విష్ణువుయొక్క; చరణాంగుష్ఠ - పాదముయొక్క; బొటనవ్రేలికుండి; నిష్ఠ్యూత-విడువఁబడిన; గగనసరిత్-ఆకాశ గంగ యొక్క; అంబుపూరంబులకున్-నీటి వెల్లువలకు; అనుబింబంబుతై - సదృశమునై; అనఁగాఁ గాల మనెడు విష్ణువు చీఁకటి యను బలిచక్రవర్తిని నణఁగఁ ద్రొక్కినటు లొప్పెననియుఁదత్కాలమునందుఁ బ్రసరించిన వెన్నెలలు విష్ణుపాదమునుండి పొడమిన గంగానది వెల్లువవలె నొప్పెననియుఁ దాత్పర్యము.

(వి) 'నిష్ఠ్యూత' అనఁగా 'నుమియఁబడిన' యని యర్థము. ఇది యశ్లీల ద్యోతకమైనను గౌణవృత్తిచే 'విడువఁబడిన' యను సరసార్థము నిచ్చుచున్నది. దీనికిఁ బ్రమాణము.

"నిష్ఠ్యూతోద్గీర్ణ వాంతాది గౌణవృత్తి వ్యపాశ్రయం ।
అతిసుందర మశ్లీల గ్రామ్యకక్షాం విగాహతే ॥"
అని కావ్యాదర్శమున నాచార్యదండిపచనము.
"దివాపి నిష్ఠ్యూత మరీచి భాసా బాలాఽనపోష్కృత లాంఛనేన ।
చంద్రేణ నిత్యం ప్రతిభిన్న మౌళే ర్ఛ్చాదామివ కీం గ్రహణం హరస్య ॥"
కుమారసంభవము 7-35.

అలోకమార్గం సహసా వ్రజంత్యా కయాచిదుద్వేష్టనవాంతమాల్యాః ।
బద్ధుం నసంధావిత ఏవతావత్కరేణ రుద్ధోపిచ కేశపాశః ।"
రఘువంశము.

ఱమూడుసమాసములంచుఁ గావ్యగుణ మోజస్సు.
దీర్ఘ సమాసములు గద్యములఁదు ప్రయోగింపవచ్చును.
'ఓజస్సమాస భూయస్త్వ మేతద్గద్యస్య జీవితమ్' అని కావ్యాదర్శము.

4. చంద్రకాంత.....టురలం ద్రోయుచున్ —

చంద్రకాంతమణి-చంద్రకాంతమణులచేత; నిర్మిత-కట్టఁబడిన; హర్మ్య-మేడ లనెడు; హిమవన్మహీధర-హిమవత్పర్వతముయొక్క; శృంగ-కొనలయందుండి; పతితంబు లగుచున్-పడుచున్నవై; పెనువెల్లువలు గట్టి-గొప్పప్రవాహములుగా నేర్పడి; అతివిషమ-మిక్కిలి కఠోరములగు; మానినీ - మానవతులగు స్త్రీలయొక్క; మాన -

అహంకార మనెడు; ప్రలీరములు-గట్టులను; ఉరలంద్రోయుచున్-కింద దొర్లునట్లు పడఁద్రోయుచు; "ఉరులం" అని యుత్వమధ్యముగాఁ బెక్కు ముద్రితగ్రంథములలోఁ గానంబడుచున్నది. అది రూపాంతరముగా గ్రాహ్యము;

అనఁగా మేడలు చంద్రకాంతమణులచే నిర్మితములై హిమాచలశృంగముల వలు వునఁ గడుఁ బొడపులగుచేఁ జంద్రకాంతమణులు వెన్నెల సోఁకుటచేఁ గరఁగి యత్యున్నతస్థలంబునుండి క్రిందికిఁజాఱుటవలన వేగవంతంబులై పెనుప్రవాహములుగా నేర్పడిన వనియు వెల్లువను గట్టులను బెల్లగించి త్రోయునట్లు వెన్నెలవల్లువలు మానవతులగర్వ ముఁనెడు గట్టులను బడఁద్రోసె ననియు భావము. అనఁగా నిట్టిసకలజనాహ్లాదకరమగు వెన్నెలయందు మానవతులగు యువతులు తమయభిమానములను మాని కాంతులపై మనసు పెట్టి రని తాత్పర్యము

5, వియోగ.....మెఱయుచున్—(ఇంతవఱ కొకవాక్యము)

వియోగవేదనాభర-అధికమగు విరహవేదనచేత; ఆక్రందత్-శోకముతో బిగ్గరఁగా నఱచుచున్న; రథాంగ-చక్రవాకపక్షులయొక్క; కంఠగుహాకుహర-కంఠము లనెడు గుహాప్రదేశముల యగ్రములందు; ముంపుగొని-నిండి; మెఱయుచున్-ప్రకాశించును; అనఁగా వెన్నెలయందు రథాంగదంపతు లొండొంటిం బాసి విరహవేదనచేఁ గుంది యఱవఁదొడఁగిననని భావము.

'మెరయుచున్' అనిపాఠాంతరము-శబ్దించుచు నని యర్థము.

6. అరవిరి.....సుడియుచున్—(ఇంతవఱ కొకవాక్యము)

అరవిరి-సగముపికసించిన; 'ఱు' యని రూపాంతరము; చేదొవమొగడలన్-ఎఱ్ఱనికలువమొగ్గలయందు: పడి-ప్రవేశించి; సుడియుచున్ - తిరుగుచు; అనఁగాఁ గలువపూల నాహ్లాదంపఁ జేయుచు నని భావము.

7. తనుకరువలి .....తెట్టువఁగొంచున్—(ఇంతవఱ కొకవాక్యము)

తనుకరువలిన్-మందమారుతముచేత(తనుపు + కరువలి-తనుపుశబ్దమునకువృత్తి యం దంత్యహ్రస్వలోపము); తనుపు-హృప్తియొదవించుట; కదలు-చలించుచున్న; విరులన్-పుష్పములందుండి; తొరఁగు-రాలుచున్న; పుప్పొడితిప్పలన్-పరాగములరాసులయందు; పొరలి-సంచరించి; తెట్టువఁగొంచు-గుంపుఁగూడుచు (రాసు లగుచు); ఈవాక్యమునం దచ్చతెనుఁగుపదములే పొందుపఱుపఁబడినవి.

8. కనకచేలా...యుప్పొంగుచున్—(ఇంతవఱ కొకవాక్యము)

కనకడోలా-బంగారపు టుయ్యెలయందు; విహారలీలా - విహరించు కీడలకు; ఆయత్త-ఆధీనలైన; మత్తకాశి-మదించిన యుత్తమస్త్రీలయొక్క; కపోల - చెక్కిళ్లయందలి; ధాళధళ్యంబుల-తళతళ యను కాంతులయొక్క; వెల్లువన్-ఆతిశయము చేత; కడలుకొని-వ్యాప్తములయి; ఉప్పొంగుచున్-వృద్ధిబొందుచు; అనగా మదవతులగు నుత్తమాంగనలు బంగారపుటుయ్యెలలో వేడుకగా నూగుచుండ వారిచెక్కిళ్లయందలి తళతళమను మెఱుగులతో గలిసి వెన్నెలలు మటియుం బ్రకాశమానంబులయ్యె నని భావము.

9. కటికి.....జేయుచున్—(ఇంతవఱ కొకవాక్యము)

కటికిచీకటి - గాఢాంధకారమనెడు; తరులన్-వృక్షములను; తెరలం జేయుచున్-పడద్రోయుచు (నశింపఁజేయుచు) ; సకలభువనతలాప్లావనంబు—సమస్త భూప్రదేశములను ముంచుటను; కావించి-చేసి; అజాండకరండంబున - బ్రహ్మాండభాండమును; వెండిజలపోత గావించిన తెఱంగున-వెండినీటి మొలాము చేసిన విధమును; అంగీకరించెన-కైకొనెను; అనగా వెన్నెల సమస్తభువనప్రదేశంబులను ముంచుటచే బ్రహ్మాండ మనెడు భాండమునకు వెండినీటిమొలాము వేసినట్లు భువనమంతయుఁ దెల్లఁగాఁ బ్రకాశించె నని భావము జలపోత-జలము + పోత, వెండి బంగారు నీటితోమొలాముచేయుట; ఈపదమునకు 'జలపోసనం' బని కొన్నిపుస్తకములలోను 'జలపూత' యని కొన్నిగ్రంథములలోను రూపాంతరములు గానంబడుచున్నవి.

ఇదివఱకు మహావాక్యము పూర్తియాయెను. ఇచ్చటనుండి సామ్రాజ్యంబు ననుకరించె ననువఱకు రెండవమహావాక్యము.

"అప్పుడు తమయందు.....కాముకులును" వఱకు నొక యుపవాక్యము.

అప్పుడు-ఆవెన్నెలసమయమంకు; తమయందున్-(ముందు చెప్పఁబోవు రేవెలుంగు దాచిప్పలందు; ఎప్పుడెప్పుడు నింతురో యనుచు-ఎప్పుడు నిండింతురో యనుచు; ఉవ్విళ్లూరుచందంబున-మిక్కిలి యాశతోఁ ద్వరపడురీతిని; చంద్రికాకిరణకందళికల-వెన్నెలయొక్క మొలకలవంటి కిరణములచేత; కరంగు-ద్రవించుచున్న; రేవెలుంగు దాచిప్పలన్-చంద్రకాంతమణి నిర్మితములైన పాత్రములందు; కప్పురంపుఁగుప్పెలన్-ఘనసారపరిమళమిళితంబు లగు గిన్నెలయందు; కుప్పె-మెడనిడుపుగాఁగల కాచపాత్ర విశేషము; అనగా సీసాయని యర్థము; కొప్పరించిన-అతిశయించిన; సరస మధురసంబులు-రుచ్యములగు మద్యములను; నించి-నిండించి; ఇచ్చినవేడ్కలన్-అధికములగు విలాసములతో; ఒండొరువుల-ఒకరొకరి; కెంజికురాకుమోవి-ఎఱ్ఱనిచి

రటాకువలెనుండు నధరములనెడు; నంజలన్-న జుకొను వస్తువులను; చవిగొనుచున్-రచిమూచుచు; క్రోలి-క్రాగి; సోలి-సొక్కి (పరవశలై); పూఁజవికెలన్ - పువ్వుల చప్పరముఁయండు (మండపములందు); పొంపిరివోవు-ఉల్లాసముతో నతిశయించు(సంతసించు); కామినీకాముకులును-విలాసినీవిలాసులును;

2 వలరాచకేలి.....సతీపతులును—(ఇది యొక యుపవాక్యము)

వలరాచకేలి-మన్మథక్రీడ; సలుపు నెడలన్-చేయు సమయములందు; (ఎడ-సమయము); చకచకలు-శోభా విశేషములు; ఇది సంస్కృతపదము. 'మంజు మోషా వక్త్రికంజాతి చకచకస్తబకిత చంపకష్మారూహంబు' అని యీ కావ్యమునందు చతుర్థాశ్వాసమునఁ బ్రయోగము. లేపనంబులు-పూఁతలు; సంకుమదము-జవ్వాజి;

3 ప్రోడలగు.....వధూవరులును—(ఇది యొక యుపవాక్యము);

ప్రోడలగు-ప్రౌఢలగు; నెచ్చెలులు - చెలికత్తెలు; జీరాడు - మట్టాడు; ఈడిగిలంబడన్-వెనుకకొదుగఁగా దీసికిఁ గర్భపదము వధూవరులు; క్రోపుప్రో పాడుచున్-బలవంతముగాఁ ద్రోయుచు; తార్చి-తగ్గజీంచి; కోల్తలకున్ - యుద్ధసన్నాహమునకు; తమకపు-శ్వరగల; ముంగలి పోఁజులు-ముంచు నడచు సేనలబారులు; నిగిడించు-ప్రయోగించు; రూపునన్-విధమున; మఱు పెట్టి-మఱుఁగు పెట్టి; ఎలగోలు - ముందుగాఁ బ్రసరించు; గంటివడన్-గాయపడఁగా; ఒంటిన్ - నిస్సహాయముగా; బచ్చెనయోవరులన్-రంగులువేయఁబడిన లోపలిగదులందు;

4. పేరుకొను.....తరుణీతరుణులును—(జది యొక యుపవాక్యము.)

పేరుకొను-అధికమైన; తారుకొనన్-కదియునట్లు; డాయునెడన్ - చేరు సమయమున; అత్తించు పోలికన్-అతికించు విధమున; అత్తమిల్లి-ఒఱిగి, శయనించి; హంసతూలికా తల్పఁబులన్-హఁసములకడుపుక్రింది భాగమునం దున్న మృదురోమములచే నిర్మింపఁబడిన శయ్యలందు; అల్పేతరానందంబులన్ - అధికసంతోషములచేత, హంసతూలికాతల్పమునకుఁ బ్రమాణము.

"శ్లో॥ మరాళజతరోద్భూతైః మృదుభిః పింఛ గుచ్ఛకైః।
శ్లక్ష్ణేన చర్మణానద్ధైశ్శయ్యా హఁసో మహీభుజాం॥"

'ఎసంతే హంసకా శయ్యా.' —అని తత్త్వరత్నాకరము.

శయ్యలు సప్తవిధములు:—

"హంసపింఛమయీ చాపి శాల్మలీతూలజాపరా।
కార్పాసరచితా చాన్యా కేసరై రితరాకృతా।

పల్లవై: కల్పితా కాచి తా్కచితుసుమనిర్మితా।
పానీయపూరితాకాచి చ్చయ్యేవం సప్తధాస్మృతా:"

—అని తత్త్వరత్నాకరము

ఈ యుపవాక్యమునఁదు శబ్దాలంకారము ఛేకానుప్రాసము.

5. తొలుతటి...రమణీరమణులును-(ఇది యొకయుపవాక్యము);

పొలయలుకయెడలన్-ప్రణయకలహపువేళలందు; వియోగశిఖి - విరహానలము; ఆగ్గలించినన్-అధికముకాఁగా; తాలిమి-ధైర్యము; తెమలన్ - చలింపఁగా; తమకించి-త్వరపడి; బేలుబెట్టి-మోసపుచ్చి; తొట్టిన-అతిశయించిన; కందుకలన్ - సంకేతస్థలము లందు; పొదలు-ఆనందించు;

6. మబ్బుకొలు...యువజనంబులును—(ఇది యొకయుపవాక్యము.);

మబ్బుకొను-మదించిన; వయసుగుబ్బల - లేఁబ్రాయపు స్తనములఁయందు; నిబ్బరంబుగ నివుడుతివుటలన్—నిబ్బరంబుగన్-సాంద్రముగా; నివుడు-(నిగుడు) అతిశయించు; తివుటలన్ - కోర్కెలచేత; పెచ్చుపెరుఁగు - పైపై నతిశయించు; మచ్చరంబులన్-స్పర్ధలతో; కైదువులు - ఆయుధములు; ముప్పదిరెంటన్ - మన్మథుని కైదు బాణములని ప్రసిద్ధిగలదు గాని ముప్పదిరెండున్నట్లు లేదు. పరశు, భిండివాల, పట్టిస, తోమర, కుంతాదులు ముప్పదిరెండాయుధవిశేషంబులు గలవు; వానినే మన్మథుఁడిచ్చటఁ దాల్చినట్లు కవి చెప్పినాఁడు. బహువిధకరణాసనభేదంబులన్-నానాప్రకారములగు రతిబంధాసనములచేత; ఇవి కామశాస్త్రమునందుఁ జెప్పబడిన రతిక్రీడావిశేషములు;

7. క్రిక్కిఱిసిన.....నాయకులును-(ఇది యొకయుపవాక్యము);

క్రిక్కిఱిసిన-సాంద్రమైన; మక్కువలన్-ప్రేమలచేత; ఇక్కువలన్ - సంకేతస్థలములందు; కమియన్-చేరఁగా; ఈ ధాతువున కీయర్థమే యిచ్చట సరిపడుచున్నఁ; 'ధాతూనా మనేకార్థత్వాత్' అను ప్రమాణము శరణము. చిక్కులచెయ్వులన్-కఠినములగు క్రీడలయందు; క్రొక్కుడువడి-నలఁగి; వెలిమఱిచిన-వెలి-తమకంపె నన్యములఁ; అనఁగా బాహ్యవ్యాపారమును; మఱిచిన-; వలరాచతపసులపోలికన్ - వలరాజు-మన్మథుఁడు; తపసులు-తపముచేయువారు అనఁగా ఋషులు; వలరాజతపసులు-మన్మథశాస్త్రనిరతులగు తపోధనులు, పోలికన్-వలె; తెలిరాకట్టునెలవులన్—తెలిరా-వ్రజముల చేత; కట్టు-నిర్మింపఁబడిన; నెలవులన్-ప్రదేశములందు;

8. ఎడపడని.....విలాసులును-(ఇది యొక యుపవాక్యము);

ఎడపడని-నడుమనడుమనంతరములేని (నిరంతరమగు); వేడుకపనులన్-వినోదకార్యములచేత; అలసి-బడలికఁజెంది; జడియ-వడఁకు; సొలయు-సోలు; ఒయ్యనొయ్యన

నన్-మెల్లమెల్లగా; విలాసినీవిలాసులు-విలాసవతులగు యువతులును విలాసవంతులగు యువజనులును;

స్త్రీ విలాసలక్షణము :-

'ప్రియసంప్రాప్తి సమయే భ్రూనేత్రాన నకర్మభిః
తాత్కాలికో విశేషోయ స్సవిలాస ఇతీరితః ।

పురుష విలాసలక్షణము :-

ధీరసంచారిణీ దృష్టిర్గతిర్లో వృషభాంచితా
స్మిత పూర్వం తథాలాపోవిలాస ఇతికీర్తితః

—అని రసార్ణవ సుధాకరము

శంబరాంతకు సామ్రాజ్యంబున్-మన్మథుని రాజ్యమును; అనుకరించెన్-పోలెను; ఇచ్చో రెండవ మహావాక్యము పూర్తియగుచున్నది.

"అరవిరి" యనువాక్యము మొద లింతవఱకుఁ బ్రాయికముగా నచ్చతెనుఁగు పదములే యుపయోగింపఁబడినవి.

"అయ్యెడ" మొద లీవచనముకడవఱకు నొకటే వాక్యముగ శ్రీకృష్ణుని శయనాగారము వర్ణింపబడియె. ఇందు సంస్కృత సమాసములే కానఁబడియెడు

అనర్ఘ్యమణిదీపితంబును—

అనర్ఘ్య-వెలయిడరాని; మణిదీప-మణులచే నిర్మింపబడిన దివ్వెయుఁజేత; దీపితంబును-ప్రకాశింపఁబడినదియు;

విమల .. ...సందానితంబును—

విమల-స్వచ్ఛమైన; దూకుల-తెల్లపట్టుతోఁ జేయఁబడిన; వితాన-మేల్కట్లచేత; సందానితంబును-కట్టఁబడినదియు;

ప్రాలకబ..... . విలసితంబుగాను-ప్రాలంబ-సరిగా వ్రేలుచున్న; 'ప్రాలంబమృజులంబీ స్యాత్కంఠాద్వైకక్షికంచతత్' అని యమరుడు; ముక్తాగుచ్ఛ-ముత్తెములకుచ్చులయొక్క; భవి-కాంతులచే; ఛాదిత-కప్పఁబడిన; వలభి-కొఱిగలచేత; విలసితంబును-ప్రకాశించుచున్నదియు;

వివిధ.....భాసురంబును—

వివిధ—నానాప్రకారములైన; విచిత్రపట-చిత్తరువులువ్రాయఁబడిన పటముల చేత; ఘటిత-కూర్పఁబడిన; స్ఫటిక-స్ఫటికమయమైన; భిత్తిభాగ-గోడల ప్రదేశముల చేత భాసురంబును-ప్రకాశించుచున్నదియు;

మృదుల.....కాంచితమును—

మృదుల-(మృదు) మెత్తని;ఇట్టిశబ్దములు శీత, శీతల;మంజు;మంజుల;మొదలగునవి;హంసతూలికాకల్పిత-హంసరోమములచేఁజేయఁబడిన; తల్ప-పాన్పులచే; సంఛన్నకల్ప;బడిన; మణిమంచక-మణిఖచితములైనమంచములచేత; అంచితంబును-ఒప్పినదియు;

ధవళ.....విభ్రాజితంబును—

ధవళ-తెల్లని; ఫణీలతాదళ-నాగవల్లీదళములు (అనఁగాఁ దమలపుటాకులు); క్రముకఖండ-పోఁకచెక్కలు (వీనిచేత); మండిత-అలంకరింపబడిన; మరకతమణి భాజన-పచ్చలచేఁ జేయఁబడిన పళ్లెములచేత; విభ్రాజితంబును-ప్రకాశింపఁబడినదియు;

మృగమద.....కల్పితంబును—

మృగమద-కస్తూరితో; మిళిత-చేర్పఁబడిన; పటీరపంక-చందనపుగుజ్జుచేత; అలకిత-ఒప్పుచుండు; మౌక్తికశుక్తి-ముత్తెపుఁ జిప్పలచేత; 'శుక్తి' శబ్దముచేతనే ముత్తెపు జిప్పలను నర్థము గలిగినను 'మౌక్తిక' శబ్దము స్పష్టార్థము. పరికల్పితఁబును-అలంకరింపఁబడినదియును ;

దరవికచ.....కాంతంబును—

దరవికచ-ఇంచుక వికసించిన; లతాంత-పుష్పమయమైన; అనఁగాఁ బూలచే నిర్మితమైన; తాలవృంత-విసనకట్టలచేత; కాంతంబును-రమణీయ మైనదియు;

కోమల.....రమణీయంబును- —

కోమల-సుకుమారమైన; బిసతంతు-తామరతూఁడ్ల దారములయొక్క; సంతాన-సమూహముచేత; నిబద్ధ-కూర్పఁబడిన; కుసుమదామ-పూలదండలచేత; రమణీయఁబును-మనోహరమైనదియు ;

సురభి.....ధూపితంబును—

సురభి-పరిమళవంతమైన; కృష్ణాగరు-నల్లనియగరుచెక్కయొక్క; ధూప-పొగచేత; ధూపితంబును-వాసనఁగలుగఁజేయఁబడినదియు;

పరిమళ.....సమంచితంబును—

పరిమళ-సువాసనతో; మిళిత-కూడిన; శిశిరసలిల-చల్లని నీరుచేత (పన్నీరుచేత ననుట); పూర్ణ-నిండింపఁబడిన; కనక-బంగారుమయమైన; గళంతికా-చెంబులచేత; సమంచితంబును-ఒప్పియున్నదియును ;

మంజు.....భరితంబును—

మంజు-మనోహరముగా; గుంజత్ - కూయుచున్న; పారావతపతంగ-పావురాళ్ల నెడుపక్షులయొక్క; పారావత-పావురాళ్లు; పతంగ-ఇతరశుకాదిపక్షులు (వీనియొక్క) అనియు నర్థము చెప్పవచ్చును; గళరవ-కంఠధ్వనులచేత; భరితంబును-నిండినదియును

(వి) 'పారావతగళరవ' అనుపదములచే మణితము ధ్వనితమయ్యెడునని దీనికు లకుఁ దఁపునకు వచ్చునేమో.

మాణిక్య.....దర్శనీయంబును—

మాణిక్య-రత్నమయమైన; సమున్నత-పొడవైన; ఆదర్శ-అద్దముచేత; దర్శనీయఁబును - చూడఁదగినదియును: అనఁగా నాశయనాగారంబు రత్నఖచితమగు పొడ

వైన నిలుపుటద్దములచేఁ బ్రకాశించెనని భావము; ఆగు శయనాగారంబునన్-అగు పడక టింటియందు.

అలంకారము-ఉదాత్తము

## శుక్రోదయము

మ. నలినాప్తుండు మదీయబంధు లని తా నక్షత్రసంఘంబులం
గలఁప న్వచ్చుచునున్న వాఁ డనుచు మున్గల్గంగ నాత్మీయ శి
ష్యుల మందేహులఁ బో రొనర్పఁ జనుఁడంచుం బంప నేతెంచెనా
బొలిచె న్వేగురుఁజుక్క కాలఫణభృద్భోగోల్లసద్రత్న మై. 54

ఈ పద్యమున శుక్రోదయము వర్ణింపఁబడినది.

(వ్యా) మదీయ బంధులని-నక్షత్రములు శుక్రునకు బంధువు లగుటచేత నని భావము; శుక్రుడును నొకనక్షత్రమగుటచే నితరనక్షత్రము లతనికి బంధువులనియెఱుంగు నది; ఆత్మీయశిష్యులన్-తన (శుక్రునియొక్క) శిష్యులను; మందేహులన్-మందేహులను రాక్షసులను; పోరొనర్పన్+చనుఁడనుచున్ - సూర్యునితో యుద్ధముసేయఁ బొండని; పంపన్-ఆజ్ఞాపించుటకై; మున్గల్గంగన్-మున్నుగా; ఏతెంచె నాన్-(శుక్రుఁడు) వచ్చెనో యన్నట్లు; వేగురుఁజుక్క-ప్రాతఃకాలమున నుదయించు నక్షత్రము; అగ్గా శుక్రుఁడు; కాల.....రత్నమై—కాల-కాలమనెడు; ఫణభృత్ - సర్పముయొక్క; భోగ - పడగయందు; ఉల్లసత్-ప్రకాశించునట్టి; రత్నమై-మాణిక్యమై (అనఁగా మాణిక్యమో యన్నట్లు); పొలిచెన్-ప్రకాశించెను. ('పొడమెన్' అనియే యన్ని యాదర్శములలోను పాఠముగాను బడుచున్నది. అపుడు ప్రాసభంగమగును గావున 'పొలిచె' నని సవరించితి; అర్థమును రత్నము ప్రకాశించెనని సరసముగా నున్నది. బడలకుఁ బ్రాసమఁగీకరింపఁ దగినదికాదు).

అలంకారము—హేతూత్ప్రేక్ష; కాల.....రత్నమై—ఇచట రూపకము. వీనికి సంసృష్టి.

## మేలుకొలుపులు

క. వైతాళికు లప్పుడు మృదు
గీతామృతవచనరచన గీలుకొన యశో
దాతనయు మేల్కొలుపఁ బ్రా
భాతికరమణీయరాగభణితులు సెలఁగెన్. 55

(వ్యా) వైతాళికులు-ప్రాతఃకాలమునఁ బ్రభువులను మేలుకొలుపుపాఠకులు; "వైతాళికా బోధకరాః"అని యమరుఁడు; కీలుకొన-అతిశయింపఁగా, ఒప్పఁగా; ప్రాభాతిక.....భణితులు—ప్రాభాతిక-ప్రభాతకాలోచిత మగు; రమణీయ-మనోజ్ఞ

మైన; రాగభణితులు-(భూపాలాది) రాగములయొక్క వాక్యములు; చెలఁగెఁ-ప్రకాశించెను.

మ. జయ గోవింద ముకుంద చక్రధర కంసద్వేషి సాత్వాజితీ
ప్రియ నారాయణ కౌస్తుభాభరణ కుంభిప్రాణపారీణ కా
ళియదర్పఘ్న పతంగ వాహ వనమాలీ కృష్ణ వైకుంఠ శౌ
రి యశోదాత్మజ భక్తవత్సల మురారీ గోపికావల్లభా. 56

(వ్యా) కుంభిత్రాణపారీణ—కుఁభి-ఏనుఁగుయొక్క(ఏనుఁగు ననుట); త్రాణ-రక్షించుటయందు; పారీణ-పారమునుముట్టినవాఁడా; అనఁగా సమర్థుఁడాయనుట; ఇది గజేంద్రమోక్షకథను దెలుపును; పతంగవాహ-పక్షివాహనుఁడా; అనఁగా గరుత్మంతుని వాహనముగాఁ గలవాఁడా.

## గుణిత క్రమము

మ. శరధిక్రోడనివేశ శార్ఙ్గధర శిష్టధ్యేయ శీతాంశు భా
స్కరనేత్రద్వయ శుభ్రపంకరుహభాస్వన్నాభ శూరాన్వయా
భరణా శేషశయాన శైలధర శోభారమ్యసర్వాంగ శౌ
ర్యరసోదంచిత శంఖచక్రధర శర్వాణీసహాయప్రియా. 57

(వ్యా) శరధిక్రోడనివేశ-శరధి-సముద్రముయొక్క; క్రోడ-మధ్యభాగము; నివేశ-ఉనికిపట్టుగాఁ గలవాఁడా; అనఁడా క్షీరాబ్ధిమధ్యమున వసించువాఁడనుట; శార్ఙ్గధర—శార్ఙ్గ-శార్ఙ్గమనువింటిని; విష్ణువుచేతియందు ధరించెడు విఁటికి 'శార్ఙ్గ'మనిపేరు; ధర-ధరించినవాఁడా; శిష్టధ్యేయ—శిష్ట-సజ్జనులచేత; ధ్యేయ-ధ్యానింపఁదగినవాఁడా; శుభ్రపంకరుహ.....నాభ—శుభ్రపంకరుహ-తెల్ల దామరచేత; భాస్వత్-ప్రకాశించుచున్న; నాభ-నాభికలవాఁడా; బహువ్రీహిసమాసమందు 'నాభి' యను శబ్దము 'నాభ' యని మాఱును; శైలధర-పర్వతమును ధరించినవాఁడా; అనఁగా గోవర్ధనగిరి నెత్తినవాఁడనుట; శోభారమ్య సర్వాంగ—శోభా-మంచికాంతిచేత; రమ్య-మనోజ్ఞమైన; సర్వాంగ-సకలావయవములు గలవాఁడా; శర్వాణీ సహాయప్రియా-పరమేశ్వరునకు హితుఁడైనవాఁడా; ఈపద్యమునందుఁ బ్రతిసమాసాదివర్ణములు గుణితక్రమమునఁ బ్రయోగింపఁబడి యున్నవి.

క. మేల్కనుము దేవ యివె రా
చిల్కలు కను మొగిచియున్న చెలువలఁ దమకుం

బల్కులు నేర్పఁగ ముద్దులు
గులెక్కడు పల్కులను మేలుకొలిపెడుఁ గృష్ణా. 58

సుగమము.

సీ. చరమాద్రి దావాగ్ని సంప్లుష్ట సురసౌర
భేయీకరీషైకపిండ మనఁగ
బహుచకోరకదంబ పరిపీత చంద్రికా
క్షౌద్ర నీరస మధుచ్ఛత్తి మనఁగఁ
బ్రత్యబ్జఖోచ్చల దాతివర్షీయసీ
పలిత పాండురకేశబంధ మనఁగ
గగనసౌధాలేపకర కాలశిల్పి ని
ర్ముక్తసుధావస్త్రముష్టి యనఁగ

తే. సుమహిత జ్యోత్స్న కాలతా సుమగుచ్ఛ
మనఁగ నతిధూసరచ్ఛాయ నబ్జవైరి
చెలువు వోనాడి బింబావశిష్టుఁ డగుచు
నల్లనల్లన వ్రాలెడు నంబుజాతు. 59

ఈపద్యంబున నస్తమయసమయచంద్రుఁడు ధూసరకాంతిచే నొప్పుట వర్ణింపఁబడినది.

(వ్యా) చరమాద్రి.....పిండ మనఁగన్—

చరమాద్రి-పడమటికొండయందలి; దావాగ్ని-కార్చిచ్చుచేత; సంప్లుష్ట-చక్కఁగాఁ గాల్పఁబడిన; సురసౌరభేయీ-కామధేనువుయొక్క; కరీషైకపిండము-పేఁడముద్ద; అనఁగన్-అనునట్లు;

బహుచకోర.....ఛత్ర మనఁగన్—

బహుచకోరక-అనేకచకోరపక్షులనెడు; దంశ-తేనెటీఁగలచేత; పరిపీత-వ్రాగఁబడిన; చంద్రికా-వెన్నెలయనెడు; క్షౌద్ర-తేనెగలదగుటచే; క్షుద్రాః, (ఆఁడు) తేనెటీఁగలు-వానిచే సంగ్రహింపఁబడునది కాన క్షౌద్రమని తేనెకుఁబేరు; 'క్షుద్రా వ్యంగానటీ వేశ్యా పరఘా కఁటకారికా'—అనియమరుఁడు; నీరస-నిస్సారముగాఁ జేయఁబడిన;

మధుచ్ఛత్ర మనఁగన్-తేనెపెర యనునట్లు; 'మధుకోశో మధుచ్ఛత్రమ్'.—అని నిఘంటువు.

అనఁగాఁ దేనెటీఁగలు తేనియ నంతయుఁ ద్రాగినపిదపఁ దేనెపెర శోభాహీనమై ధూసరముగాఁ గన్పడునట్లు చకోరములు వెన్నెలను ద్రాగుటచేతఁ జంద్రుఁడు నిస్సారుఁ డయ్యెనో యనునట్లు ధూసరవర్ణముతో నొప్పెనని భావము.

ప్రత్య.....బంధ మనఁగన్—

ప్రత్యగ్ముఖ-పడమటి దిక్కునుగూర్చి; ఉచ్చలత్-చనుచున్న; రాత్రివర్ధియసీ-రాత్రియనెడు ముసలిదానియొక్క; పలిత-నెరసిన;పాండుర-తెల్లని; కేశబంధమనఁగన్-తలవెండ్రుకలముడియో యనునట్లు;

అనఁగారాత్రి యంతమగుటచే రాత్రి యను ముసలిస్త్రీ పడమటిదిక్కును గూర్చి చను నట్లుండెనని యు నామెయొక్క తెల్లగా నెరసినతలవెండ్రుకల ముడియోయన్నట్లు చంద్రుఁ డొప్పె ననియు భావము.

గగనసౌధాలేప.....ముష్టి యనఁగన్—

గగన—ఆకాశ మనెడు; సౌధ— మేడకు; ఆలేపకర-పూఁతపూయువాఁడైన; కాల శిల్పి-కాల మను శిల్పిచేత; నిర్ముక్త-విడువఁబడిన: సుధావస్తుముష్టి యనఁగన్-సున్నపుసీటియం దద్ది పిండిన గుడ్డముద్దయో యనునట్లు;

అనఁగా నాకాశమును మేడకుఁ గాలమునుశిల్పి గుడ్డతో సున్నపుఁబూఁతఁ బూసి పిమ్మట నావస్త్రమును బిడిచి ముద్దగావైచినప్పటిచందమునఁ జంద్రుఁడండెనని భావము.

సుమహిత.....గుళుచ్ఛమనఁగన్ — సుమహిత--మిక్కిలి పూజ్యమైన (శ్రేష్ఠమై); జ్యోత్స్నా కాలతా-వెన్నెలయనెడుతీఁగయొక్క; సుమగుళుచ్ఛ మనఁగన్-పూవుగుత్తియో యనునట్లు; అబ్జవైరి-చంద్రుఁడు; అతిధూసరచ్ఛాయన్ - మిక్కిలిశోభావిహీనమైన యిఁచుక తెల్లని కాంతితో; చెలువు వోనాఁడి-అందము చెడి; ('పోకాడి' అను పాఠమునకును నిదియే యర్థము); బింబావశిష్టుఁడగుచున్-తేజస్తుఁడ గుటచేత గుండ్రని యాకృతిమాత్రము గలవాఁడై; అల్ల నల్లన వ్రాలెడున్-మెల్లమెల్లనన స్తమించుచున్నాడు.

అలంకారములు-రూపకోపత్థాపితోత్ప్రేక్షలీన గలవు.

చ. జలరుహమిత్రుఁ డాత్మరుచిసంపదఁ జీఁకటిబందెకానికిం
గలఁగుచు వీనిలోన నిడి కైకొన నమ్మికకాఁపు లంచుఁ జూ

క్కలదొర యెండదాడి విని గ్రక్కునఁ దానును గాంతి వీనిలో
పల నెలకొల్పె నాఁ బలుకఁబాఱె నిశాంత నిశాంత దీపముల్. 60

ఈ పద్యమునందుఁ బ్రభాతకాలమునందలి దీపములు శోభావిహీనంబులగుట వర్ణింపఁబడినది.

(వ్యా)జలరుహమిత్రుఁడు-సూర్యుఁడు; ఆత్మరుచిసంపదన్-తనకిరణములనెడు ధనమును; చీఁకటిబఁదెకానికిన్-చీకటి యనెడు దొంగకు; కలఁగుచున్-భయపడి; వీనిలోననిడి-నిశాంతదీపములయందు (అనగా గృహములలోని దీపములయందుంచి); క్రైకొనన్-మబులఁ బుచ్చుకొనఁగా; అనఁగా నస్తమించునపుడు సూర్యుఁడు తనకిరణము లను గృహములయఁదలిదీపములందుఁచి మబుల నుదయకాలమునందు వానింబుచ్చుకొనె నని భావము; (ఈ విషయమును జూచి)- చుక్కలదొర-చంద్రుఁడు; ఎండదాడివిని-సూర్యకాంతియొక్క యాటోపమునకు భయపడి; నమ్మికకాఁపులంచున్-ఈనిశాంత దీపములునమ్మఁదగినకాఁపువాండ్రనితలంచి, గ్రక్కునన్-వేగముతో; తానును-(చందుఁడనుట); కాంతిన్-తనయొక్కకిరణములను; వీనిలోపలన్-నిశాంతదీపములయందు; నెలకొల్పెనాన్-ఉంచెనోయనునట్లు; నిశాంత నిశాంత దీపముల్-నిశాంత - రాత్ర్యంతమునందలి; నిశాంతదీపముల్-గృహదీపములు; నిశా + అంత-రాత్ర్యంతము; నిశాంత-ఇల్లు; పలుకఁబాఱెన్-ఇంచుక తెల్లవర్ణము గలవి యాయెను.

అనఁగా సాయంకాలము మొదలు రేయంతయు గృహములయందలిదీపము లెల్లని కాంతులతోఁ బ్రకాశించుటసూర్యుఁడస్తమయసమయమఁదుఁజీఁకటియను దొంగ తనకిరణములనెడు సంపద నపహరించునేమో యని భయపడి వానిని దీపములయందుంచుటచేతనో యన్నట్లు దీపము లరుణమై ప్రకాశించెననియు, రాత్రియంతమై యుదయకాలమున గృహములందలిదీపములయెల్లనికాంతులు చెడి నిస్తేజస్కమై యించుక తెల్లఁబాఱుట చంద్రుడు తానస్తమించుసమయమగుటచేసూర్యాతపమునకుభయపడితనకాంతియనెడు ధనమును నీదీపములయందుంచినచో మబులఁ దానడిగినప్పుడు మునుపు సూర్యుఁడుంచిన యర్థమును నతనికిచ్చినట్లు తనకును దనధనము నిత్తురనునమ్మకముతోఁ దనకిరణము లనెడు ధనమును దీపంబులలో నుంచెననునటు లొప్పెననియు భావము.

(వి) ఇక్కడ సూర్యుఁడస్తమించునపుడు తన తేజము నగ్నియందుంచి చను ననియు మబుల నుదయకాలంబున నగ్నియందుండి క్రైకొసుననియు శ్రుతినుడుపుచున్నది.

"అగ్నిం వా వాదిత్య స్సాయంప్రవిశతి, తస్మాదగ్ధిర్ధూరా న్నక్తందదృశే, ఉభేహితేజసీసంపద్యేతే, ఉద్యంతంవావాదిత్యమగ్ని రనుసమారోహతి, తస్మాద్ధూమ ఏవాగ్నేర్ధివాదదృశే"

"ఆదిత్యోవాస్తమయన్నగ్ని మనుప్రవిశతి."

అలంకారములు—హేతూత్ప్రేక్ష—కావ్యలింగము.

మ. దరమీలన్నయనంబులై గృహబహిర్ద్వారంబుల న్యామకుం
జరము ల్గండమద భ్రమ ద్భృమరికా ఝుంకార సంగీత వి
స్ఫురణ ల్మాపుచుఁ గర్ణతాళనినదంబు ల్మించ నీమాగధో
త్కరమున్ బోలుచుఁజూడనొప్పె నివె హస్తన్యాసము ల్మీఱఁగన్. 61

ఈ పద్యమునందుఁ బ్రాతఃకాలమునందలి యేనుఁగులవిన్యాసము వర్ణింపఁబడినది.

(వ్యా) దరమీలత్-కొంచెముగా మూయఁబడిన; నయనంబులై-కన్నులుగల వియై; గృహబహిర్ద్వారంబులన్-ఇంటివెలుపటి వాకిళ్లయందు; యామకుంజరముల్-జాములవంతునఁ గావలియుండు నేనుఁగులు; గండ ..... విస్ఫురణల్—గండమద—చెక్కిళ్లమదజలములకై; భ్రమత్-తిరుగుచున్న; భ్రమరికా-ఆఁడుతుమ్మెదయొక్క; ఝుంకార-ధ్వోఁతయనెడు; సంగీతవిస్ఫురణల్-గానవైఖరులను; చూపుచున్-కనఁబఱచుచు; కర్ణతాళనినదంబు ల్మించన్-చెవులు కదలించునప్పుడు పుట్టుచప్పుళ్లనెడు తాళశబ్దము లతిశయింపఁగా; హస్తన్యాసముల్మీఱఁగన్-తొండములను ద్రిప్పుట యతిశయింపఁగా; నీమాగధోత్కరముఁబోలుచున్-నీస్తుతిపాఠకుల సమూహములఁబోలె; ఇవె-ఇవ్వియే (ఈముందట ననుట); చూడనొప్పెన్-కానంబడియెడు.

అలంకారము-రూపకోపత్థాపిత మగు నుత్ప్రేక్ష.

మ. సమయాభీరకుమారుఁ డేపునఁ దమిస్రారూపనక్తంచరిం
గమలారిస్తనమండలాంక విష సంక్రాంత ప్రభాదుగ్ధపూ
రముతో రూపఱఁ జేయ శోషిలుచుఁ దార ల్మోసల నిట్టూర్పు సాం
ద్రముగా నూర్చె ననంగఁ బెల్లెసఁగెఁ బ్రాతఃకాలవాతూలముల్. 62

ఈపద్యమునఁదుఁ బ్రాతఃకాలవాయువులు వర్ణింపఁబడినవి

(వ్యా) సమయాభీరకుమారుడు - సమయ - కాలమనెడు; ఆభీరకుమారుడు-గొల్లబిడ్డఁడు(బాలకృష్ణుఁడనుట); ఏపునన్-విజృంభణముతో;తమిస్రారూపనక్తంచరిన్-తమిస్రారూప-చీఁకటి యాకారముగల; నక్తంచరిన్-రాక్షసస్త్రీని (పూతన ననుట); కమలారి... ..... పూరముతోన్—కమలారి- చంద్రుఁడనెడు; స్తనమండల-కుచప్రదేశమునందలి;అంక-చిహ్నమనెడు;'మండలాంత'అనికొన్ని ముద్రితగ్రంథములలోఁ

భాతము కనఁబడుచున్నది-దానికంటె 'మండలాంక' అనుపాఠమే సరసము; విష-విష ముతో; సంక్రాంత - కూడుకొనిన; ప్రభా - కాంతియనెడు; దుగ్ధపూరముతోన్ - పాలవెల్లువతోడ; రూపఱఁజేయన్ - నాశమునొందింపఁగా; శోషిలుచున్ - మూర్ఛ నొందుచు; తారల్ - నక్షత్రములు (కనుగ్రుడ్డులని పూతనపరమైనయర్థము); (ఇచట శ్లిష్టపరంపరితము); సోలఁ-చొక్కమఱఁగుపడఁగా; సాంద్రముగాఁ-అధికముగా; నిట్టూర్పులఁ-నిశ్వాసమును; (నిడు + ఊర్పు); ఊర్చెననఁగఁ-శ్వాసము విడిచెనోయను నట్లు; ప్రాతఃకాలవాతూలముల్-ప్రభాతవాతములు; పెల్లెసఁగెన్- (పెల్లు + ఎసఁగెన్) మిక్కిలి యతిశయించెను.

అనఁగాఁగాలము కృష్ణునివలెను; జీఁకటి పూతనవలెను, జంద్రుఁడు పూతనస్తనము వలెను, గళంకముతోడి తెల్లనిచంద్రకిరణప్రసరణంబులు పూతనయొక్క విషముతోఁ గూడినచనుఁబాలు గురియుటవలెను, జీఁకటి నశించుట కృష్ణునిచేఁ బూతన మరణించుట వలెను, నక్షత్రములు మఱఁగువడి యస్తమించుట కృష్ణుఁడు చనుఁబాలుఁ గ్రోలఁగాఁ బూతన కనుగ్రుడ్డులు సొక్కవడుటవలెను, ప్రాతఃకాలవాయువులు పూతనమరణసమయ మందు విడిచిన శ్వాసవాయువులవలెను, నొప్పె నని భావము.

అలంకారము—రూపకోత్థాపితోత్ప్రేక్ష.

క. మంచునఁ దోఁగిన పల్లవ
సంచయము భవ ద్వియోగ సంతాప రుద
చ్చంచలనయనా బాష్పక
ణాంచిత బింబోష్ఠ లీల నలరె ను పేంద్రా. 63

(వ్యా) తోఁగిన-తడిసిన; పల్లవసంచయము-చిగుళ్ల గుంపు; భవ...లీలన్—భవద్వియోగ-నిన్నెడఁబాయుటవలని; సంతాప-వేదనచేత; రుదత్-ఏడ్చుచున్న చంచలనయనా-స్త్రీలయొక్క; బాష్పకణ-కన్నీటిబొట్లచేత; అంచిత-ఒప్పిన; బింబోష్ఠ-దొండపండువఁటియధరములయొక్క; లీలన్-విలాసముతో; అలరెన్-ఒప్పెను.
అలంకారము-నిదర్శనము-(పదార్థవృత్తినిదర్శన మని తెలియవలయు.)

తే. కమ్మకస్తురిగుళికలు తమ్మిలేమ
నిదురమంపునఁ బుక్కిట నించి మేలు
కాంచి వేకువ నుమిసెనాఁ గమలముకుళ
కోటరంబుల నెలదేఁటికొదమ లెగసె. 64

(వ్యా) తమ్మిలేమ-తామరయనెడుస్త్రీ; కమ్మకస్తురిగుళికలు - సువాసన గల కస్తూరిమాత్రలను;నిదురమంపునన్-నిద్రమైకముచేత; పుక్కిటన్-పుక్కిలియందు;నించి-పెట్టుకొనియుండి; వేకువన్- ప్రాతఃకాలమందు; మేలుకాంచి-మేలుకొని; ఉమిసె నాన్-వెడలగ్రక్కెనోయనునట్లు; కమలముకుళకోటరంబులన్-ముకుళించినకమలములయంతర్భాగములనుండి; కోటరము-తొట్టి; ఎలదేటికొదమలు-ప్రాయపుదుమ్మెదలు; ఎగసెన్-వెలువడెను.

అలంకారము-స్వరూపోత్ప్రేక్ష-'తమ్మిలేమ' అనుచోట రూపకము.

మ. వినవయ్యెం గృకవాకుకూజితము లుద్వేలంబులై సూరసూ
తనవోద్యత్కరకుంచికా విఘటిత ధ్వాంతారరక్రియా
స్వనము లైక్కరవిణీప్రసూనపృథుకస్వాపక్రియాలోలిక
ర్దినకృన్మార్గ నివారణ త్వరిత మందేహోగ్రసింహధ్వనుల్. 65

ఈపద్యమునందుఁ బ్రాతఃకాలమునఁ గుక్కుటములు కూయుట వర్ణింపఁబడియె. 1

(వ్యా) సూరసూత.....స్వనముల్ —

సూరసూత-అనూరునియొక్క (సూర్యసారథియొక్క); నవోద్యత్-క్రొత్తగాఁ బుట్టుచున్న; కర-కిరణము లనెడు హస్తములయందలి; కుంచికా-తాళపుఁజెవిచేత; విఘటిత-తెఱవఁబడిన; ధ్వాంత-చీఁకటియెనెడు; అరర—తలుపుగడియయొక్క; క్రక్రియాస్వనముల్-కకుకయనుశబ్దములు;(ధ్వన్యనుకరణము);అనఁగా సూర్యునిసారథి యగు ననూరుఁడు తనకిరణములనెడు చేతియందలి తాళపుఁజెవితోఁదలుపనెడు చీఁకటిని దెఱచునపుడు పొడము కకుకభయను శబ్దములో యనునట్లు కోడికూఁత లొప్పెనని భావము.

కైరవిణీ..... లోలికల్—

కైరవిణీ-కలువతీఁగలయొక్క; ప్రసూన-పుష్పములనెడు;పృథుక-బిడ్డలను;స్వాపక్రియా-నిద్రఁబుచ్చుకార్యమునందలి; ఆలోలికల్—"ఝుఝువాయి" అనియెడు దవుడలనుండి పుట్టుధ్వనులు; అనఁగా గలుపపువ్వులుదయకాలమునందు ముకుళించుటస్వభావముగావున నాపువ్వులనెడుబిడ్డలను నిద్రపుచ్చుటకై పాటలఁ బాడునెడఁ జేయఁబడిన "ఝుఝువాయి" యను తాలురవములో యన్నట్లు కోడికూఁత లొప్పె నని భావము.

దినకృత్..... సింహధ్వనుల్—

దినకృత్-సూర్యునియొక్క; మార్గ-త్రోవను; నివారణ - అడ్డగించుటయందు; త్వరిత-వేగముగల; మందేహ-మందేహులనెడు రాక్షసులయొక్క;ఉగ్ర-భయంకరమైన;

సింహధ్వనుల్-సింహనాదములు; అనఁగా సూర్యునడ్డగించు మందేహులను రాక్షసుల యొక్క సింహనాదములో యనఁ గోడికూఁత లొప్పె నని భావము.

అలంకారము-అభేదరూపకము.

(వి)ఈపద్యమునందు 'స్వాపక్రియాలోలికల్'అనునెడముద్రితగ్రంథములయం దన్నిటను 'స్వాపక్రియూడోలికల్' అను పాఠము గానంబడుచున్నది. 'డోలికల్' అనఁగానుయ్యెలలనియర్థమేకాని శబ్దమును నర్థములేదు. 'ఆలోలికల్' అనఁగా 'ఆలోలిక స్తాఃపురవః' అను నిఘంటు ప్రమాణముచే స్త్రీలు బిడ్డలను నిద్రపుచ్చునపుడు వేసుకకై తము తావులచేఁ బుట్టించు 'పఱువాయి' అను శబ్దమర్థమగుటచే నీపాఠమే సాధువనియుఁ గవిహృదయమనియు నూహించి యిట్లు సవరించితి.

తే. రాజు వీ డెత్తి చనినఁ దారకభటాళి
యంబరాభోగ నిజ శిబిరాంగణమునఁ
గాలుకొల్పినపావకజ్వాల లనఁగఁ
బ్రాచిఁ గనుపట్టె నవసాంధ్యరాగరుచులు. 66

ఈ పద్యమునందుఁ బ్రాతఃకాల సాంధ్యరాగము వర్ణింపఁబడినది.

(వ్యా) రాజు-చంద్రుఁడు; వీడెత్తి-శిబిరమెత్తి (వీడు-దండు విడిసినచోటు); దండెత్తియనుట; చనినన్-పోఁగా; తారకభటాళి-నక్షత్రములనెడు సేనలవరుస; అంబరాభోగనిజ శిబిరాంగణమునన్—అంబర-ఆకాశముయొక్క; ఆభోగ-వైశాల్యమనెడు; నిజ శిబిరాంగణమునన్-తమయొక్క విడిదలప్రదేశములయందు; కాలుకొల్పిన-ప్రజ్వలింపఁ జేసిన; పావకజ్వాల లనఁగన్ -అగ్నిజ్వాలలో యన్నట్లు; నవసాంధ్యరాగరుచులు - క్రొత్త సంజకెంజాయలు; ప్రాచిన్-తూర్పుదిశయందు; కనుపట్టెన్ - కాఁబడెను.

అలంకారము—ఉత్ప్రేక్ష.

తే. కమలినీకృంభికలకు దిక్కాంత లెల్ల
హస్తతాళంబు లొనరించి రనఁగఁ జెలఁగె
లలిత కాసార కూల కులాయ చలిత
శకున పక్షుజ పటపటస్వనము లధిప. 67

(వ్యా)కమలినీ-తమ్మితీఁగయనెడు స్త్రీయొక్క; జృంభికలకున్-ఆవులింతలకు (వికాసములకని భావము); దిక్కాంతలెల్లన్-దిశాంగనలందఱును; హస్తతాళంబు లొన

రించిరనఁగన్-కరతాళధ్వనులు చేసిరోయనునట్లు; లలిత...స్వనములు—లలిత-మనోజ్ఞమైన; కాసార - కొలంకులయొక్క; కూల-గట్టులందలి; కులాయ - గూఁడులందు; చలిత-తిరుగుచున్న; శకున-పక్షులయొక్క; పక్షిజ-పొక్కలనుండి పుట్టిన; పటపట స్వనములు-పటపటయనుధ్వనులు; చెలఁగెన్-ఒప్పెను.

అనఁగా గొప్పపదవియందుండు (రాణులు) వనిత లావులించునపుడు చెలికత్తెలు మున్నగు చేడియలు చిటికెలువేయుట వాడుకగావున నిచట సరోవరలక్ష్మి వికసించుట యావులించినట్లుండెననియు దానికి దిగంగనలు కరతాళధ్వనులు చేసిరోయనునట్లుసరోవరతీరములందలిగూఁడులయందుఁ దిరుగుపక్షులపొక్కలచప్పుడు లొప్పారెననియు భావము.

అలంకారము-ఉత్ప్రేక్ష.

సీ. యామినీసమయంబు నాశాతటప్రదే
శంబుఁ బ్రసన్నభావంబు నొందెఁ
బ్రియచుంబితాంగనా బింబాధరంబులు
నుడురాజు నపరాగయుక్తిఁ దోఁచె
నఖిలవస్తువులుఁ బ్రాగచలకూటవిటంక
తలములు నతిరోహితంబు లయ్యె
నుత్తుంగపురగోపురోపరిస్థలులు సా
రసములు నాత్తసౌరభము లయ్యెఁ
తే. దరుణగోతర్ణకంబులు సురపథాంత
రంబులును విచ్యుతప్రగ్రహంబు లయ్యె
నియమపరతంత్రభూదేవచయముఁ గౌశి
కవ్రజంబు సమాధియోగమునఁ బరఁగె. 68

ఈ పద్యమునందుదయకాలపు శోభాతిశయము వర్ణింపఁబడినది.

(వ్యా) యామినీ...భావంబునొందెన్—యామినీసమయంబున్ -రాత్రివేళయు; ఆశాతటప్రదేశంబున్-దిక్ప్రదేశంబును; ప్రసన్న భావంబున్-ప్ర + సన్న భావము-వినాశభావమును; అని రాత్రిపరమైన యర్థము; సన్న— షద్ఌ-విశరణగత్యవసాదనేషు అనుధాతువు-క్తప్రత్యయాంత రూపము; ప్రకాశమును; అని దిక్పరమైన యర్థము; ఒందెన్-చెందెను.

అనఁగా నుదయకాలమునందు రాత్రివేళకు వినాశభావము గలిగెననియు దిక్తట ప్రదేశము ప్రకాశమానం బాయె ననియు భావము.

ప్రియచుంబిత .. యుక్తిఁదోఁచెఁ—

ప్రియచుంబిత-ప్రియులచే ముద్దుపెట్టుకొనఁబడిన (పానముచేయఁబడిన); అంగనా-స్త్రీలయొక్క; బింబాధరంబులుఁ-దొండపండువంటి పెదవులును; ఉడురాజుఁ-(నక్షత్రముల కధిపతియగు) చంద్రుఁడును; అపరాగయుక్తిఁ-అప + రాగయుక్తిఁ-పోయినరక్తిమ గలది యని యధరపరమైన యర్థము; అపర + అగయుక్తిన్ - పశ్చిమాద్రిని జేరుటతోన్, అని చంద్రపరమైన యర్థము; తోఁచెన్-కానంబడియెను.

అనఁగా నంగనల యధరములు ప్రియులచేఁ బీతంబులయి యరుణకాంతివిహీనంబు లయి పలుకఁబాటెననియుఁ జంద్రుఁడు పశ్చిమాచలముఁ జేరె ననియు భావము.

అఖిల . నతిరోహితంబు లయ్యెన్—

అఖిలవస్తువులున్-అన్నివస్తువులును; ప్రాగచల ..... తలములున్—ప్రాగచల-పూర్వాద్రియొక్క; కూట-శిఖరములయందలి; విటంకతలములున్-అగ్రప్రదేశములు, అతిరోహితంబులయ్యెన్-అ + తిరోహితంబులు, మఱుఁగు పడినవిగాక యుండెను, అనఁగా నష్టముగాఁ గానంబడెనని యఖిలవస్తు పరమైనయర్థము; అతి + రోహితంబు లయ్యెఁ—మిక్కిలి యెఱ్ఱని కాంతులు గలవియాయెనని యచలకూట విటంకముల పరమైనయర్థము;

అనఁగా నెల్లవస్తువులును వెలుతురుచే స్పష్టముగాఁగానఁబడియె ననియుఁ దూర్పుకొండయొక్క యగ్రప్రదేశము (సూర్యకిరణముల సోఁకుటులచేత) నెఱ్ఱని కాంతులఁ బొలిచెననియు భావము;

ఉత్తుంగ సౌరభము లయ్యెఁ—

ఉత్తుంగ-పొడవుగల; పురగోపుర-పట్టణప్రాకారములయొక్క; ఉపరిస్థలులుఁ-పైభాగములును; సారసములుఁ-తామరపుష్పములును; ఆత్తసౌరభములయ్యెఁ-ఆత్త-పొందఁబడిన; సౌర + భములు-సూరసంబంధములయిన కాంతులు గలవి.

"సూరసూర్యార్యమాదిత్య ద్వాదశాత్మదివాకరాఃఁ" అని యమరసింహుఁడు; ఇది పురగోపురోపరిస్థలులపరమైన యర్థము;ఆత్తసౌరభములు-ఆత్త + సౌరభములు;పొందఁబడిన పరిమళము; గలవి యని సారసపరమైన యర్థము;

అనఁగాఁ బట్టణ ప్రాకారముల పైభాగములయందు సూర్యకాంతులు ప్రసరించె ననియుఁ దామరలు వికసించి పరిమళవంతము లయ్యెననియు భావము.

తరుణ . ... ప్రగ్రహంబు లయ్యెన్—

తరుణ-లేఁతయైన;గోతర్ణకంబులున్—ఆవుదూడలును; 'సద్యోజాతస్తు తర్ణకః' అని యమరుఁడు; సురపథాంతరంబులును—సురపథ-ఆకాశముయొక్క; అంతరంబులున-మధ్యభాగములను; విచ్యుత-విడువఁబడిన; ప్రగ్రహంబులయ్యెఁ-పలుపులుగలవి యాయెను; అని గోతర్ణకములపర మైనయర్థము; విచ్యుత-మిక్కిలిజాఱిన (అనఁగా మఱుఁగుపడిన); ప్రగ్రహంబులయ్యెఁ—గొప్పగ్రహములు గలవి యాయెను;

అనఁగా నుదయకాలమునందుఁ బొలుపిదుకుటకై (జనులు) పలుపులు విచ్చిదూడలను విడిచినారనియు నాకాశమధ్యమునందు గ్రహములు గానఁబడకపోయిన వనియు భావము;

నియమ.....బరఁగెఁ—

నియమ-శాస్త్రవిధులందు (శౌచస్నానతపోదానాదులయందు); పరతంత్ర - శ్రద్ధాళువు లైన; భూదేవచయమున్ - బ్రాహ్మణులసమూహమును; కౌశికవ్రజంబున్-గ్రుడ్లగూబలగుంపులను; సమాధియోగమునఁ బరఁగెన్-మనోలయరూపమగుధ్యాననిష్ఠచే నొప్పెనని భూదేవపర మగు నర్థము; నిశ్చలభావముకొందెను; అనఁగా నిద్దుర జెందె నని కౌశికపర మైనయర్థము;

నియమ మనుటకు—

శ్లో. శౌచం స్నానం తపోదానం మౌనేజ్యాధ్యయనం వ్రతం
ఉపోషణోపస్థదండా దశైతే నియమా స్స్మృతాఃఁ.

—అని కాశీఖండము.

అనఁగా బ్రాహ్మణు లుదయకాలమందు శాస్త్రవిహితములగు ననుష్ఠానాదులను జేయుచుఁ జిత్తైకాగ్ర్యముతో నీశ్వరధ్యానముఁ జేసిరనియు గ్రుడ్లగూబలు నిద్దుర బొందె ననియు భావము.

ఈపద్యమునందు శ్లేషానుప్రాణితతుల్యయోగితాలంకారము.

మ. కమలాప్తోన్నమదంశుజాలములు దిగ్భాగంబులం గ్రమ్మినం
గుముదాంతఃస్థిత లక్ష్మి యెండవడసోఁకు లైనఁపఁగా లేక ప
త్త్రిముల న్మాటుగఁ జేసి కప్పుకొనియెం దత్కాలసంకోచన
క్రమదంభంబున రాజవల్లభ లసూర్యంపశ్య లాదు ర్గదా. 69

ఈ పద్యమునందుసూర్యోదయకాలమునందు గలువలు ముకుళించుట వర్ణింపఁ బడినది.

(వ్యా) కమలాప్త...జాలములు—కమలాప్త - సూర్యునియొక్క; ఉన్న మత్-పొడవుగాఁ బ్రసరించుచున్న; అంశుకాలములు-కిరణసమూహములు; దిగ్భాగంబులన్-దిక్ప్రదేశములయందు (నలుదెసలయందు); క్రమ్మినన్-వ్యాపింపఁగా; కుముద.... లక్ష్మి—కుముద - కలువలయొక్క; అంతస్థిత-నడుమనుండు; లక్ష్మి - (అధిదేవత); ఎండవడసోఁకుల్-తీక్ష్ణ మగు సూర్యాతపప్రసరణములను; సైఁపఁగాలేక-ఓర్వఁజాలక; తత్కాల...దంభంబునన్—తత్కాల—ఆసమయమందు; సంకోచనక్రమ-ముకుళించు కార్యమనెడు; దంభంబునన్-వ్యాజముచేత; పత్రములన్-దళములను; మాటుగఁ జేసి - ఎండకడ్డముగాఁ బూని; కప్పుకొనియెన్ - మఱుఁగుపఱచుకొనెను; అనఁగా ముకుళించెను.

అనఁగా నుదయకాలమునఁదు సూర్యకిరణములు నలుదెసల వ్యాపింపఁగాఁ గలువలు ముకుళించుట కుముదములయం దుండులక్ష్మీదేవి యెంగతాఁకుడుల కోర్వఁజాలక ముకుళించుట యనువ్యాజముతోఁ దనదళముల నెండకడ్డముగనుంచి కప్పుకొనినట్లుండెనని భావము.

రాజవల్లభ.....లౌదు ర్గదా—

రాజవల్లభలు—రాజస్త్రీలు (రాణులు); అసూర్యంపశ్య లౌదుర్గదా-సూర్యునిఁ జూడనోడుదురుగదాయని యొక యర్థము; రాజవల్లభలు-చంద్రునికిఁ బ్రియులగు కుముదినులు-సూర్యునిఁ జూడఁజాలక ముకుళించుగదా యని మఱియొక యర్థము.

ఈపద్యమునఁ గైతవాపహ్నుతియు శ్లేషోత్థాపిత మగు నర్థాంతర న్యాసమును నలంకారములు.

---

చ. కొలకొల మంచు మేఁతలకు గూఁడులు వెల్వడుపక్షిరావము
ల్కలమృదువాక్యవైఖరులుగా నలవేకువ పూవుఁబోఁడి వే
డ్కలు దళుకొత్త దోహద మిడం దొలుగుబ్బలికొండగోఁగు పూ
గొలయలరంచె నాఁ బొడిచెఁ గోకనదాప్తుఁడు పాటలద్యుతిన్. 70

ఈపద్యమునందు సూర్యోదయాము వర్ణింపఁబడినది.

(వ్యా) కొలకొలమంచున్-(ధ్వన్యనుకరణము); వేకువపూవుఁబోఁడి-ప్రాతఃకాలమనెడు కుసుమసుకుమారాంగియగునంగన; దోహదమిడన్-దోహదముచేయఁగా; దోహదమనఁగా సకాలమునందుఁ దరులతాదులను బుష్పింపఁజేయుక్రియలకును వస్తువులకును బేరు. అట్టిక్రియలువేర్వేఱువృక్షములకు వేర్వేఱుగానుండును. ఇది సవిస్తరముగా 8-వ యాశ్వాసము 44-వ పద్యములోను 4-న యాశ్వాసము 9,10-వ పద్యములలోను జెప్పఁబడియున్నది.

దీనికి లక్షణము:—

శ్లో తరుగుల్మలతాదీనా మకాలే కుశలైః కృతం
పుష్పాద్యుత్పాదకం ద్రవ్యం దోహదం స్యాత్తుతత్క్రియా
ఆశోకశ్చరణాహత్యా వకుళో ముఖసీధునా
ఆలింగనా త్కురవక స్తిలకో వీక్షణేనచ
కరస్పర్శేన మాకందో ముఖరాగేణ చంపకః
సల్లాపతః కర్ణికార స్సిందువారో ముఖానిలాత్
గీత్యాప్రియాళుర్నితరాం నమేరు ర్వాసి తేనచ. అని

తొలిగుబ్బలికొండగోగు - పూర్వాద్రియనెడు కర్ణికావృక్షము; పూగొల యలరించెనాన్—పుష్పగుచ్ఛమును బ్రకాశింపఁజేసెనో యనునట్లు; కోకనదాప్తుఁడు - (తామరలకు మిత్రుఁడగు) సూర్యుఁడు; పాటలద్యుతిన్-ఈషదరుణకాంతితో; పొడిచెన్ - ఉదయించెను.

'సల్లాపతఃకర్ణికారః'(కొండగోగువృక్షము తరుణులసల్లాపమనెడుదోహదక్రియచేనకాలమునందుఁ బుష్పించు నని యర్థము) అని దోహదశాస్త్రమునందుఁ జెప్పఁబడియుండుటచే నిక్కడఁ బ్రాతఃకాలమనెడుతరుణి పక్షిరావములనెడు మృదువచనసల్లాపరూపదోహదక్రియను సలుపఁగాఁ బూర్వాద్రి యను కొండగోగుచెట్టు పూఁచినపూగుత్తియో యన్నట్లు పాటలకాంతితో సూర్యుఁ డుదయించెనని భావము.

అలంకారము, రూపకానుప్రాణితమగు నుత్ప్రేక్ష

(వి) 'గూఁడులు వెల్వడు' అనుపదములను 'పక్షిరావముల్' అనుసమానమునందేకదేశమైన 'పక్షి' శబ్దమునకు విశేషణముగా నన్వయించునట్లు కవి ప్రయోగించియున్నాఁడు. ఇది యేక దేశాన్వయదోషముగా వైయాకరణులు గణించియున్నను మహాకవి ప్రయోగము లుండుటంబట్టి యిది దోషము గాదని యెఱుంగునది.

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవవా
తత్తదేవావగచ్ఛత్వం మమతేజోంశసంభవమ్.

—భగవద్గీత.

'నిరంకుశాఃకవయః' అని పెద్దలు వక్కాణించియున్నారు.

## శ్రీకృష్ణుని ప్రయాణ సన్నాహము

వ. అని యివ్విధంబునం బలుకు మాగధులమధురవాక్యంబు లాకర్ణించుచు మేలుకాంచి యప్పంచశరగురుం డవార్ద్రభోచిత కృత్యంబులు నిర్వర్తించి పురోహిత వృద్ధామాత్య సహితంబుగా నాస్థానమంటపంబున కరిగి యుగ్రసేనవసుదేవబలభద్రాదిగురుజనంబులకు నమస్కృ

రించి సాత్యకిసారణప్రభృతిసోదరుల నాదరించి ప్రద్యుమ్న సాం
బానిరుద్ధాదికుమారవర్గంబు ప్రొక్కులు గైకొని యదువృష్ణి
కురుభోజాంధక ప్రముఖులగు బంధుసందోహంబుల సంభావించి
సింహాసనాసీనుం డై తగువారి నుచితాసనంబుల నుండ నియమించి
పేరోలగం బుండి కార్యత్వరాసముత్సాహదోహలితాంతరంగుం డై
పతంగపుంగవుం దలంచుటయును.

(వ్యా) పంచశరగురుండు-మున్మథునితండ్రియగు కృష్ణుఁడు; అహర్ముఖోచిత కృత్యంబులు-ప్రభాతకాలోచితకార్యములు; 'ప్రత్యూషోహర్ముఖ కల్యం' అని యమరుఁడు; దోహలిత-సంభ్రమింపఁబడిన; పతంగపుంగవున్-గరుత్మంతుని.

సీ. వజ్రంబునకు నీక వై చినబలశాలి
గజకచ్ఛ పాశనఘూతుకుండు
జననిదాస్యంబు నీఁగిన కులశ్రేష్ఠుండు
దుర్లభామృత పళ్యతోహరుండు
కమలాప్తసారథి గారాబుఁదమ్ముండు
గళ్బపకృత పుణ్యకర్మ ఫలము
సకలళకుం తౌఘసామ్రాజ్యధౌరేయుఁ
డహిమృగయావ్యసనాకులుండు

తే. మింటిపాళెంబు లేర్చు ముక్కంటితూపు
గటి నిపాతితరోహిణస్కంధుఁ డనిల
మానసాతీతవేగసంపద్ధనుండు
తార్క్ష్యుఁ డేతెంచె దానవధ్వంసికడకు. 72

(వ్యా) వజ్ర... .. .....బలశాలి—గరుత్మంతుఁ డమృతంబుఁగొనివచ్చినపుఁడు దేవేంద్రుఁ డతనితో యుద్ధముచేసి వజ్రాయుధముఁ బయోగింపఁగా దానికిఁ ద్రవ్యాస్త్రముగాఁ దనయాఁక నొకటిం బెఱికివైచి దాని జనియించెనను నాదిపర్వ మందలి కథ యిక్కడ ననుసంధేయము.

గజ.....ఘూతుకుండు—గరుత్మంతు డమృతంబుఁ గొనివచ్చుటకై స్వర్గమున నేఁగునప్పు డతనితండ్రి చెప్పినచొప్పున శాపగ్రస్తులై గజకచ్ఛపరూపంబులఁ దాల్చియుండిన విప్రుల నిరువురి నాహారముగాఁ గొనియెనను నాదిపర్వకథ యిట ననుసంధేయము. సంస్కృత భారతమున విభావసుఁడును, సుప్రతీకుఁడును దొలిజన్మమున

మహర్షులని వ్యాసుఁడు. "ఆసీద్విభావసుర్నామ మహర్షిః కోపనోభృశమ్, భ్రాతా తస్యాను జస్యాసీత్ప్రతీకో మహాతపాఃఁ" ఘాతుకుండు-క్రూరుఁడు - భయంకరుఁడై చంపువాఁడు.

జనని దాస్యంబు..... శ్రేష్ఠుండు—జననిదాస్యంబున్-తల్లియొక్క బానిసతనమును; ఈఁగిన-విమోచనముఁ జేయించిన;

దుర్లభ.....హరుండు—అమృత-అమృతమును; పశ్యతోహరుంచు - ఇతరులు చూచుచుండఁగనె యపహరించినవాఁడు; అనఁగా నంబటికిఁ దెలియునట్లు శౌర్యముతో నపహరించినవాఁడనుట; అనూరునిశాపంబువలనఁ దల్లియగు వినతకు సవతియగు కద్రువ యొద్ద బానిసతనఁబు ప్రాపింప గరుత్మంతుండు స్వర్గమునకుఁ బోయి ఇంద్రునితో యుద్ధముచేసి జయించి యమృతమును దెచ్చియిచ్చి తల్లి శాపమును బోఁగొట్టెనని యాది పర్వమునఁ గల కథ నిట నరయునది.

కమలాపతి.....తమ్ముఁడు- —కమలాపతి సారథి-అనూరునియొక్క; గారాబుఁ దమ్ముఁడు—ప్రియానుజుఁడు;

కశ్యప.....ఫలము—కశ్యపప్రజాపతిచేసిన పుణ్యకర్మముల ఫలముగా గరుత్మఁతుఁడు పుట్టెనని భావము.

సకల.....ధౌరేయుఁడు; — సకలశకుఁలౌఘ-సమస్తపక్షిసమూహమునొక్క; సామ్రాజ్య-ఆధిపత్యమునొక్క; ధౌరేయుఁడు-భారమును వహించినవాఁడు;

అహి.....కులుండు —అహిమృగయా-పాములవేఁటాడుట యనెడు; వ్యసన - దోషకార్యమునందు; ఆకులుండు-లోయుఁడు (అనఁగాఁ బాములఁ జంపువాఁడనుట);

మింటి.....గటి— మింటిపాశెంబులు-ఆకాశమందలి పట్టణములను (అనఁగాఁ త్రిపురాసురులను); ఏర్చు-కాల్చెడు; ముక్కంటితూపు-శివునిబాణమునొక్క (బాణరూపవిష్ణువునొక్క); గటి-తొక్క; అనఁగా శివుఁడు త్రిపురాసురసంహారము చేయునప్పుడు విష్ణుఁడతనిబాణముగా నేర్పడెనని యు గరుత్మంతుఁ డాబాణమున తొక్కఁగానుండె ననియుఁ బురాణములు నుడువుచున్నవి.

మహర్షులు విప్రులుగాను, విశ్వామిత్రునిం బోలె క్షత్రియులుగా నుండవచ్చును. తిక్కన సోమయాజి విభావసుఁడును సుప్రతీకుఁడును దొలిజన్మమున మధుకైటభులను దనుజేంద్రులని వ్రాసెను.

క. వినుమధుకైటభు లని యెడు
దనుజేంద్రులు కచ్ఛపంబు దంతియునైపు
ట్టినవారు తమ్మొయింగమిఁ
బెనఁగుదు రొండొరులతోడ భీకరభంగిన్

ఆనుశాసనికపర్వము-ఆ-1.

నిపాతితరోహిణస్కంధుఁడు-నిపాతిత-పడఁద్రోయఁబడిన, రోహిస్కంధుఁడు-రోహిణ మను పేరుగల వృక్షముయొక్కమొద్దు(శాఖ) గలవాఁడు; గరుత్మంతుఁడమృత మును దేఁబోవునపుడు గజకచ్ఛపముల భుజించుటకై రోహిణవృక్షముమీఁదఁ గూర్చుం దఁగా నది యతనిబలమున కోర్వఁజాలక విఱిగిపడె నని భారతము నుడువుచున్నది.

మానసాతీత-మనస్సునకంటెమించిన; వేగసంపత్-వేగాతిశయముచేత;ఘనఁడు - గొప్పవాఁడు; తార్క్ష్యఁడు-గరుత్మఁతుఁడు.

క. మిన్నున నుండి భరంబునఁ
బన్నగపతి తలలు చదియఁబడ ధారిణిమీఁ
ద న్నిలిచి వైనతేయుఁడు
వెన్నుని పదములకు వినయ వినతి యొనర్పఁ. 73

(వ్యా) భరంబునన్-బరువుచేత; పన్నగపతితలలు (భూమిని మోఁచియుఁడు శేషునివేయితలలు; చదియఁబడన్-ఱుమఁబడునట్లు; ధారిణిమీఁదఁన్ - భూమిమీఁద; వైనతేయుఁడు-గరుత్మంతుఁడు; వెన్నుని—విష్ణుని;

(వి) 'ధారుణి' యని గ్రంథములలోఁ గానంబడుచున్నది. ఆరూపము వ్యాకరణసాధ్యముగాదు. నిఘంటువులలోను గానంబడదు. ఆంధ్రకవు లీశబ్దము నిత్వసుధ్యముగాఁ బ్రయోగింపఁట కాకర మేమియో తెలియకున్నది. 'ధారణి' యని యొక నిఘంటువులోఁ గానంబడుచున్నది. అదియును వ్యాకరణసమ్మతము కాదు

చ. మునిపతిరాకయుం గుసుమముం దన కిచ్చినలాగు రుక్మిణీ
వనితకుఁ దా నొసంగుటయు వంచనఁ బొంచినబోటి సత్యకుఁ
మన మెరియంగఁ జెప్పుటయు మానినికోపము వేఁడుకొంటయుం
దనదుప్రతిజ్ఞయుం దెలిపెఁ దార్క్ష్యున కెంతయు నాదరంబునఁ. 74

ఇందు జరిగిన వృత్తాంతమంతయు సంగ్రహముగాఁ దేటగాను జెప్పఁబడినది సుగమము.

ఉ. సంతత మంది జాదులు ప్రసాదము నయ్యెనఁటంచు బొంగి నా
గాంతకుఁ డంబుజోదర బలాసురవైరి మదీయపక్షముం
బంతముగొన్నవాఁ డశనిపాతమున న్వీను నాఁటనుండియు
న్వంత మనంబులోఁ జనదు నా పగ నీఁగెద నేఁడు నీక్షణఁ. 75

(వ్యా) జాదులుఁ బ్రసాదము నయ్యెన్—ఇక్కడ 'జాదుల' నుపదమునకర్థ మేమియో తెలియలేదు. 'జాదుల'నఁగా జాజివూవులని యొకయర్థము గలదుగాని యా యర్థ మిచ్చటఁ బొసఁగదు. జాతులనఁగా మనోరథసిద్ధియని యర్థము చెప్పవచ్చునని ప్రకరణముల బట్టి యూహింపఁ దగియున్నది. ప్రసాదము-అనుగ్రహము; ఆశనిపాత మునన్-వజ్రాయుధమును ప్రేయుటచేత; పంతము గొన్నవాఁడు - పౌరుషముచేఁ దీసి కొనినవాఁడు; ఈఁగెదన్-తీర్చుకొనెదను.

చ. అనుటయు నంతవాఁడవె కదా యని మిక్కిలి గారవించి య
వ్వనరూహాలోచనుండు దగువారి సుహృజ్జనబంధుకోటి రా
బనిచి నిజప్రయాణమును బట్టణరక్షయుఁ జెప్పి వారిచే
ననుమతిగాంచి యెక్కె విహగాధిపుఁ డానను సత్యభామయున్. 76

(వ్యా) అంతవాఁడవె కదా—ఇది గరుత్మంతున కుత్సాహంబు గలిగించు పొగడ్తమాట.

పయనము

ఉ. ఆ విహగావతంసము నిజాంసముపైఁ బ్రియభామతోడ నిం
ద్రావరజుండు నిల్చుటయు నాతతపక్షమహానిలంబు లం
భోవహపంక్తిఁ దూలములపోలికఁ దూల్పఁగఁ ద ద్దిశాముఖుం
డై వినువీథికి నెగసె నద్భుతకారి మనోజవంబునన్. 77

(వ్యా)విహగావతంసము-పక్షిశ్రేష్ఠుఁడగు గరుత్మంతుఁడు; నిజాంసముపైన్-తనమూఁపుమీఁద; ఇంద్రావరజుండు-ఇంద్రునికిఁ బిదపఁ బుట్టినవాఁడు (ఉపేంద్రుఁడు); ఆతతపక్షమహానిలంబులు-విస్తృతమైన తనరెక్కలవలనఁ బొడమినగొప్పవాయువులు; అంభోవహపంక్తిన్-మేఘములవరుసను; తూలముల పోలికన్-దూదులనువలె; తూల్పఁగన్-ఎగురఁగొట్టఁగా; తద్దిశాముఖుండై-ఇంద్రునిదిక్కు మొగంబై; అనఁగాఁ దూర్పు దిక్కునుగూర్చి; అద్భుతకారిమనోజవంబునన్-ఆశ్చర్యమును గలుగఁజేయు మనోవేగ ముతో; వినువీథికిన్-ఆకాశమార్గమునుగుఱించి; నెగసెన్-ఎగసెను; "నెగసెన్" అను రూపమునకుఁ బ్రయోగము.

"నీరిలోననుండి నెగయుదెంచె" —భారతము-ఆదిపర్వము.

"నెగసినకొనలేచి నింగియంతంతకు నవలఁద్రోవఁగఁ దనరారుదాని."

—భారతము-విరాటపర్వము.

క. ఇరుగ్రేవల నందక శా
ర రథాంగ గదాయుధములు రా దొడగె ఖగే
శ్వరపక్షజనిత వాతాం
కురపూర్తిని శంఖ మపుడు ఘుమఘుమ ర్మెో సెఁ. 78

(వ్యా) ఇరుగ్రేవలన్-ఉభయపార్శ్వములందును; ఖగేశ్వర...పూర్తిని-ఖగేశ్వర-గరుత్మంతునియొక్క; పక్షజనిత-ఱెక్కలనుండి పుట్టిన; వాతాంకుర-పిల్లగాలియొక్క; పూర్తిని-పూరించుటచేత; ఘుమఘుమ-శంఖధ్వనియం దనుకరణము; శంఖము ర్మెోసెన్-శంఖారావము కలిగెను.

తే. అంబుధరజాలముక్తంబు లయిన జలక
ణములు సౌత్రాజితీ కైశికమునఁ బొలిచె
గగనతలలక్ష్మి పోరచి గాఁగ నిడినఁ
జాల నొప్పారు మౌక్తిక స్రబక మనఁగ. 79

(వ్యా) అంబుధరజాలముక్తంబు లయిన-మేఘసమూహములందుండి విడువఁబడిన; జలకణములు-నీటిబొట్లు; సౌత్రాజితీకైశికమునన్ - సత్యభామ కేశబంధము మీఁద; 'తద్భ్రుందే కైశికం కైశ్యమ్' అని యమరుఁడు; పోరచిగాఁగన్-కానుకఁగా; మౌక్తిక స్రబకము-ముత్తియముల గుత్తి;

అనఁగాఁ గృష్ణుఁడు సత్యభామతో గగనమార్గమునఁ జనునప్పుడు మేఘములందుండి యద్దేని కేశబంధంబుపైఁబడిన నీటిబిందువు లాకాశలక్ష్మి యామెతలమీఁదఁ గానుకగా సమర్పించిన ముత్తియముల గుత్తులో యనునట్లొప్పెనని భావము.

అలంకారము-ఉత్ప్రేక్ష.

క. తళతళని మెఱుఁగుదీఁగలు
గలుగు ఘనాఘనచయంబు గనుఁగొనఁగా నిం
పొలయించెఁ బసిఁడికామల
నలరెడు నీలముల గొడుగు లనఁగా హరికిన్. 80

(వ్యా) ఘనాఘన-వర్షకాల మేఘములయొక్క; చయము - సమూహము; పసిఁడికామలన్-బంగారుకాడలతో; అలరెడు-ఒప్పుచున్న; నీలముల-ఇంద్రనీలమణు

లచే నిర్మితములయిన; అనఁగాఁ దళతళమని ప్రకాశించు మెఱుపుఁదీఁగెలతోఁ గూడిన నల్లని మేఘములు కృష్ణునకు బంగారుకాడలు గల నల్లనిగొడుగులో యనునటు లొప్పె నని భావము.

అలంకారము-ఉత్ప్రేక్ష.

క. కమలదళాక్షుని దేహో
ద్భవమదతిసాంద్రచ్ఛవిప్రవాహము వోలిచెం
దమతండ్రి భానుఁ గనుఁగొన
యమునానది గగనవీథి కరిగెడు ననఁగన్. 81

(వ్యా) కమలదళాక్షుని-కృష్ణునియొక్క; దేహ.....ప్రవాహము—దేహ-శరీరమునుండి; ఉద్భవమత్-వెడలి బయటికివచ్చుచున్న; అతిసాంద్ర-మిక్కిలి దట్టమైన; ఛవిప్రవాహము-కాంతియనెడు వెల్లువ; తమతండ్రి-యమునానది తండ్రి యగు; గౌరవార్థము బహువచనప్రయోగము.

అలంకారము-ఉత్ప్రేక్ష.

(వి) ఉద్భవమత్-ఈపదమును గుఱించి వెన్నెలవచనంబునందలి 'నిష్క్రాంత' యనుపదమునకు వ్రాయఁబడియుండు విశేషముం గాంచునది.

చ. ఖగకులనాథుపత్తుముల గాడ్పు సహింపఁగ లేక రజ్జు ప
న్నగములు దేరిక్రిందికిఁ జన న్సరసీరుహామిత్రు రథ్యముల్
నొగలఁ దొఱంగి నిల్వ నరుణుండు రయంబునఁ జక్కఁ గట్టుచున్
గగనపథంబునం దటిమెఁ గాలవిలంబన మందకుండఁగన్. 82

(వ్యా) గాడ్పు-వాయువు; రజ్జుపన్నగములు-(సూర్యునిరథమునకుఁ) ద్రాళ్లగాఁ గట్టఁబడియుండు పాములు; రథ్యముల్—గుఱ్ఱములు; నొగల-మెడమీఁదనుంచి కట్టెడుకొయ్యతో బఁడిని జేర్చి కట్టెడు నిడుపగు కొయ్యలను; తొఱఁగి-వదలి; అరుణుండు-సూర్యునిసారథి యగు ననూరుఁడు; "సూరసూతోఽరుణోనూరుః" అని యమరుఁడు; చక్కన-సరిగా.

క. నతి సేసె వైనతేయుఁడు
గతిభేదములోన నన్నఁ గనుఁగొని యతఁడున్
గతిలోనన దీవించినఁ
జతురతకు న్మెచ్చి రపుడు సత్యయు హరియున్. 83

(వ్యా) గతిభేదములోన-గమనవైఖరిచే; అనఁగా గరుడుఁడు నానావిధ గమనవైఖరులం జూపుచుఁ దనయన్న యగు ననూరునకు నమస్కరించునటు లొక్కతూరి క్రించికి వ్రాలి పైకెగసె నని భావము; చతురతకు-నేర్పునకు.

అలంకారము - సూక్ష్మము.

క. మురమర్దనుఁ డివ్విధమున
గరుడునిపై గగనపథము గడచి యరుగుచుం
దరళాయతాక్షి కిట్లను
సరపస్మితవచన రచనచాతురి మెఱయన్. 84

(వ్యా) స్మిత-మందహాసము; హాస మాఱువిధములు-స్మితము, హసితము, విహసితము, ప్రహసితము, అపహసితము, అతిహసితము, అని.

'స్మితము వికాసికపోలము, మితదర్శనరదన మైన మెఱయు హసితమై.'
—అని లక్షణము.

తక్కినవాని లక్షణంబులు కావ్యాలంకారచూడామణియందుఁ గాంచునది.

శ్రీకృష్ణుఁడు సత్యాభామకు మేరువును వర్ణించుట

చ. కువలయపత్త్రనేత్ర కనుఁ గొంటివె కన్నులపండు వయ్యె రెం
డవ వినతాతనూభవుని యందమునం గమనీయ కాంచన
చ్ఛవికవచీకృతంబు కులిశక్షతపక్షము నైన రత్న సా
నువు నిజయామికీకృతివినోదపరాయణచంద్రభానువున్. 85

ఈ పద్యమునుండి 88 వ వచనము కడవఱకు మేరుపర్వతము వర్ణింపఁబడినది.

(వ్యా)కువలయపత్రనేత్ర-కలువటేఁకులపంటికన్నులుగలదానా; రెండవవినతాతనూభవునియందమునన్-రెండవ గరుత్మంతునిపలె; కమనీయ...కృతంబున—కమనీయ-మనోహరమైన; కాంచనచ్ఛవి-బంగారుకాంతులచే; కవచీకృతంబున-కవచముగాఁ జేయఁబడినదియు, (అనఁగాఁ గప్పఁబడినదియు); కులిశక్షతపక్షమున—కులిశ-వజ్రాయుధముచేత; క్షత-నఱుకఁబడిన; పక్షమున్-రెక్కలు గలదియును; ఐన—, నిజయామికీకృతి.....చంద్రభానువున్—నిజ-తమయొక్క (చంద్రభానువులయొక్కనగుట); యామికీకృతి-జాముకావలికార్యమనెడు (తలవరిపనియుట); వినోద-వేడుకయందు; పరాయణ-ఆసక్తిగల; చంద్రభానువున్-చంద్రసూర్యులు గలిగిన; రత్న సానువున్-మేరుపర్వతమును;

'మేరు స్సుమేరు ర్హే మాద్రీ రత్నసాను స్సురాలయః'—అని యమరుఁడు.

సూర్యచంద్రులని చెప్పవలసియుండఁగా నిచ్చట నంత్యప్రాసలాభమునకై చంద్ర భానువు నని చెప్పఁబడియె.

అనఁగా నీమేరుపర్వతమును సూర్యచంద్రులు చుట్టుఁ దిరుగుచుండుటచే బంగారు కొండ యగుదానిం గావలిగాచు తలవరులవలె సూర్యచంద్రు లొప్పుదు రని భావము. 'కన్నులపండు వయ్యెన్' 'కనుఁగొంటివే' అనుపదములతో నన్వయము.

సీ. జీర్ణపర్ణద్రుసంకీర్ణాహిమణివిభా
మాయాకిసల వంచ్యమానపికము
శశికాంతరుచి మృషాసలిల సంస్ఫాలన
శ్లథ విషాణోద్విగ్నసైరిభంబు
గోమేధిక ప్రభాంకూర మిథ్యామధు
ద్రవ లిలిషా మిళ ద్భల్లుకంబు
నీలగండ ప్రస్తరాళీకగజ భేద
శీర్ష న్నఖక్షుబ్ధ సింహకులము
తే. గారుడాశ్మ చ్ఛవి చ్ఛటా కపటయవస
పూలికా చర్వణ వ్యగ్ర బాలమృగ వి
లంఘ్యమానాబ్జరాగ శిలావితాన
కూట దావాగ్ని యీ మరుత్కుధర మబల. 88

(వ్యా) జీర్ణ పర్ణద్రు.....పికము—

జీర్ణపర్ణద్రు-పిండిరాలినయాకలు గలవృక్షములయందు; సంకీర్ణ-చేరిన; అహి-పాములయొక్క; మణివిభా-రత్నములకాంతు లనెడు; మాయాకిసల-మాయాకల్పితము లగు చిగుళ్లచేత (అనఁగా నసత్యములగుచిగుళ్లచే ననుట);వంచ్యమాన-మోసపుచ్చఁబడు చున్న; పికము-కోయిలలు గలిగినదియు; 'కిసాలయం కిసాం కిసలం కిసమ్' అని ద్విరూపాదికోశము.

అనఁగా మేరుపర్వతమునందలి యాకులురాలిన వృక్షములందుఁ గూడినపాముల యొక్కతలలయందలి రత్నములం గాంచియవి యెట్టి చిగుళ్లనిభ్రమసి కోయిలలు మోస పోయి వానిం దినుటకై వానిం జేర నరుగుచుండె నని భావము;

శశికాంత.....సైరిభంబు—

శశికాంత-చంద్రకాంతమణులయొక్క; రుచి-కాంతులనెడు; మృషాసలిల-అసత్య మగు నీటియందు; సంస్ఫాలన-చక్కఁగాఁగొట్టుటచేత; శ్లథ-కదలిన; నిషాణ-కొమ్ములు గలుగుటచే; ఉద్విగ్న-కలఁత నొందిన; సైరిభంబు-ఎనుబోతులు గలిగినది;

అనఁగా నామేరుపర్వతమునందలి చంద్రకాంతమణులకాంతుల గని జలము లని భ్రమించి జలానగాహలోలుపము లగు మహిషములు వాని దమకొమ్ములఁ గ్రుమ్మితో రాడుటచే నవి శిథిలములైన కతంబున మహిషములు కలఁతఁ జెందె నని భావము;

గోమేధిక.....భల్లుకంబు—

గోమేధికప్రభ—గోమేధికరత్న కాంతులయొక్క; అంకూర-మొలక లనెడు; మిథ్యామధుద్రవ-అసత్య మగు తేనియను; లిలిక్షా-నాకుటయం దిచ్ఛతో; మిళత్ —కూడుకొన్న; భల్లుకంబు—ఎలుఁగుబంట్లు గలది.

'అంకూర స్త్వంకుర స్తుల్యో' అని యాదవనిఘంటువు.

లిలిక్షా—(లేఢుం + ఇచ్ఛా-సన్నంతము).

అనఁగా నామేరుపర్వతమందలి గోమేధిక కాంతులం జూచి తేనియలని భ్రమించి తేనియఁ ద్రాగుటయం దత్యంతౌత్సుక్యముగల యెలుఁగుబంట్లు వానిని నాకుటకై సమీపించె నని భావము;

నీలగండ.....సింహకులము—

నీలగండప్రస్తర-నల్లని గొప్పగుండురాళ్లనెడు; అళీకగజ-అసత్యము లగు నేనుఁగులను; భేద-చంపుటకై; శిక్యత్-జాఱుచున్న, (అనఁగాఁ బ్రసరించుచున్న); నఖ-గోళ్లచేత; క్షుబ్ధ-కలఁతనొందిన; సింహకులము-సింహసమూహముగలది;

అనఁగా నామేరుపర్వతమునందలి గొప్పగుండుఱాళ్లను జూచి యేనుఁగులని భ్రమసి వాని జంపుటకై యఁదున్న సింహములు తమ గోళ్లతో వానింగొట్టఁగా ఱాళ్లగుటచే దెబ్బతగిలి నొచ్చెనని భావము;

గారుడాశ్మ.....దావాగ్ని—

గారుడాశ్మ-గరుడపచ్చలయొక్క; ఛవిచ్ఛటా-కాంతుల సమూహములనెడు; కపట యవస-అసత్యములైన తృణములయొక్క; పూలికా-కట్టలను; (పూల-సంచయే అని ధాతువు); చర్వణ-తినుటయందు; వ్యగ్ర-ఆసక్తములయిన; బాలమృగ-జింకపిల్లలచేత; విలంభ్యమాన - దాఁటఁబడుచున్న; ఆజ్యరాగశిలా-పద్మరాగమణులయొక్క; వితాన-సమూహము లనెడు; కూటదావాగ్ని-అసత్యమైన దవానలము గలది.

'మాయానిశ్చలయంత్రేషు కైతవాన్మతరాశిషు. అమోఘనేశైలశృంగే సీరాంగే కూట మన్త్రియామ్' అని యమరుఁడు.

అసఁగా నామేరుపర్వతమునందలి మరకతమణులు పచ్చనికాంతులఁ బ్రకాశించు చుండుటచే వానిం జూచి జింకపిల్లలు పచ్చని పచ్చికలవరుసలని భ్రమించి వానిందినవల యు నని కుతూహలపడి యాసమీపముననుండు పద్మరాగమణులం గాంచి యవి దవాన లం బని భ్రమించి వానిం దాఁటుచుండె నని భావము.

(వి) ఈమేరుపర్వతమునందు నవరత్నము లున్న వనియు, నానావిధంబులగు నడవి మృగంబులును, బక్షులును, లతలును, దేనెలును గలవనియుఁ దెలియునది.

అలంకారములు—ఉదాత్తము-రూపకము-భ్రాంతిమంతము, గమ్యము.

'యవసపాలికా' అని యొకపాఠము గలదుగాని యది సరసముకాదు.

ఉ. వంచనఁ బొంచి చేరువకు వచ్చిన చంద్రునిజింక నేసి హా
ర్షించియుఁ దత్సుధారస నిషే చనవే నది చావ కున్క పీ
ఱించియు నేటు దప్పె నని చే పిలు నమ్మ్మలుఁ బాఱవైచి ల
జ్జించి చరించుచుండుదురు చెంచెత లగ్గిరిపానుభూములఁ. 87

(వ్యా) చంద్రునిజింకన్-చంద్రునికళంకమును జింకఁగా వర్ణించుట కలదు; 'గ్లౌస్మృగాంకః కలానిధిః' అని యమరుఁడు; ఏసి—బాణము ప్రయోగించి; తత్సుధా రసనిషేచనచేన్—చంద్రునియమృతరసమునఁ దడుపుటచేత.

వ. వెండియు నప్పసిండికొండ గండశిలామండలంబుల నుద్దండవేదండంబు లొండొండ గండతలంబు లొరసికొన నిండినమదజలాంజనమమిం గొని వనదేవతోపభుక్తతాటంకతాళీదళంబులం బ్రియసందేశంబులు లిఖియించు గంధర్వసౌగంధికగంధులవలన, నత్యంతనిర్మలస్ఫటికా ధిత్యకలం గానవచ్చు పాతాళవాతాశిప్రతిబింబంబులం గని మును తమకఱచిన యురగంబులం బాఱవిడిచి వానిం దమ చంచు పుటంబులం బొడిచియు గరుదంచలంబుల నడిచియుఁ బదంబులం దాఁచియు నేచినకోపంబుల విఫలప్రయత్నంబు లగు బాలశిఖా పళంబులం గని తమవరులకుం జూపి పరిహసించు గరుడతరుణీ

నివహంబులవలన, సెలయేటి చిలుపచిలుపనీరు పగలు గగనమణి ధగధగని కిరణముల మిగుల సెగ లెగయు రవికాంతశిలాతలం బులం దెకతెక నుడుకెత్తి జాలువాఱఁ గరంగిన కజ్జజవ్వాది కొలంకులం బడి కెలంకులం దేలి తెట్టువలు గట్టి చపలకపికుల చలితతట తరుపతిత కుసుమ విసర పరిమళ పరంపరావాసితంబై ఘుమ ఘుమం బిసాళింప నలందుకొని రతిశ్రమంబు లపవయించు యతు పత్మ్మలాతులవలనఁ, గేసరికిశోర నఖముఖ విదారిత కుంభంబైన వనగజంబును వనగజదంతఘాతయాతనాభ్రాంత వరాహంబును వరాహ దంష్ట్రాటంక ఖండిత కీచకనిచయంబును గీచకశిఖా జర్జగిత పర్జన్యంబును బర్జన్యోదర పరిచ్యుత శంఖశుక్తిసంఘంబును నొక్క యెడన పడఁ దత్తదుత్పన్నంబు లగు మౌక్తికంబుల వేఱువేఱ నేఁరి పేరులు గ్రుచ్చు సాధ్యమిథ్యామధ్యలవలనను, నభిరామం బై; మఱియు నొక్కొక్క చోట సురపతి తఱుచుమెఱుఁగు లడరు కఱకు భిదురముఁ గొని తఱిమి యెఱుకలు విఱుగ నఱికినయెడల సెలలకు నిడినజలగల పొలుపునం జఱుల నెర గొని పొరలు జర దజగర నికరం బులును, ఖచరగణ గోష్ఠిస్థానంబులం బఱిచిన రత్నకంబళంబుల విధంబున విశాలశిలాతలంబుల నిద్రించు శార్దూలంబులును, మృగాంకమండలంబుసగము కబళించిన రాహుగ్రహాభూమికల చందం బున నందంద తిరుగు బొల్లిమోర భల్లూకంబులును గలిగి; సుధర్మా ప్రదేశంబునుం బోలె శక్రపురమహిశాలికుచ చందన సుగంధాగురు వాతపోత మేదురంబును, జలవిధియునుంబోలె నీల నల పనస కీలిత తుంగసేతు సహితంబును, పల్లకియునుంబోలె లలిత ప్రవాళ కకు భంబును, భారతంబునుంబోలె శతపర్వ · చమత్కృతంబును, సమర తలంబునుంబోలెఁ గలితానేకపాటనంబును, శబ్దశాస్త్రంబునుంబోలె ధాతుగణ విద్యోతితంబును, సంగీతంబునుంబోలె నిషాదభరితంబు

నయి, గ్రావ నిబద్ధ ఘ నౌఘం బయ్యును నగ్రావని బద్ధ ఘ నౌఘం బై, గవయస్థానం బయ్యును నగవయస్థానం బై, వైణవారావాసి తంబయ్యు నవైణవారావాసితంబై, మెఱయు నిది; మటియును. 88

(వ్యా) 'అప్పసిండికొండ' మొదలు 'సాగంధికగంధులవలనన్' అను పదముల వఱకు నొక వాక్యము.

అప్పసిండికొండ-ఆ మేరుపర్వతముయొక్క; గండశిలామండలంబులన్-గొప్ప చట్టాళ్లయందు; ఉద్దండ వేదండంబులు-విజృంభించుచున్న యేనుఁగులు; (వేదండ శబ్దము సామాన్యముగా నాంధ్రగ్రంథములలో దకారమధ్యముగా నున్నను సంస్కృ తమునందు 'వేతండ' యమరూపమే బహుళముగాఁ బ్రయోగములందుఁ గానంబడు చున్నది;) ఒండొండన్-ఒకటితో నొకటి; గండతలంబులు - చెక్కిళ్ల ప్రదేశములు; ఒరసికొనన్-రాచుకొనఁగా; నిండిన (గండశిలామండలంబులయందు నిండిన యని యన్వయము;) మదజల-దానము పేరుఁగల మదజలమునెడు; అంజనమషిన్-నల్లని కాటుకను; కొని-తీసికొని; వన.....దళంబులన్ - వనదేవతా-వనదేవతలచేత; ఉప భుక్త-వాడఁబడిన; తాటంక-చెవికమ్మలగు; తాళీదళంబులన్ - తాటియాకులయందు; ప్రియసందేశంబులు-ప్రియులకుఁ బంపబడు వార్తలను; లిఖియించు-వ్రాయుచున్న; గంధర్వ సౌగంధికగంధులవలనన్ - గంధర్వస్త్రీలవలన; అభిరామంబై' అను పద ముతో నన్వయము; సౌగంధికగంధి-చెంగల్వపూలయొక్క వాసనవంటి వాసన గలది; (ఉత్తమాంగన); సౌగంధికంతు కల్హారమ్' అని యమరుఁడు.

అనగా నా మేరుపర్వతమునందు మదించిన యేనుఁగులు చెక్కిళ్ల నొకటి నొకటి నొరయుటచేత మదజలంబులు స్రవించి యప్పర్వతమునందలి చట్టురాళ్లపైఁ బడఁగా నవి నల్లని కాటుకవలె నొప్పుటచేత నామసితో గంధర్వస్త్రీలు వనదేవతల చెవికమ్మల కుపయోగించిన తాటియాకులమీఁదఁ దమ ప్రియులకు రహస్యవార్తలు వ్రాసి పంపుచుండని భావము.

2. 'అత్యంతనిర్మల'.....మొదలు 'గరుడతరుణీనివహంబులవలనన్' అను పదముల వఱకొక వాక్యము.

అత్యంత-మిక్కిలి; నిర్మల-స్వచ్ఛమైన; స్ఫటికాధిత్యకలన్-స్ఫటికమయము లగు సూర్యోపదేశములందు; 'ఉపత్యకాద్రే రాసన్నా భూమి రూర్ధ్వ మధిత్యకా' అని యమరుఁడు. కానవచ్చు-పొడసూపు; పాతాళ వాతాళి-పాతాళమందలి సర్ప ములయొక్క; ప్రతిబింబములన్-ప్రతిరూపములను; కని;—ముసుతమకఱచిన యుర

గంబులం బాఱవిడిచి-ముందు తమ నోటితో గ్రహించుకొనియుండిన పాములను విడిచి పెట్టి; వానిన్ - ఆపాతాళవాతాళి ప్రతిబింబములను; తమచంచుపుటంబులన్ - తమ యొక్క ముక్కులచేత (దొప్పలవంటి ముక్కులచేత నని యవయవార్థము); పొడిచియున్-గ్రుచ్చియు; గురుదంచలండులన్-తొక్కల కొనలచేత; అడిచియున్-కొట్టియు; పదంబులన్-కాళ్లతో; తాఁచియున్-తన్నియు;ఏచినకోపంబునన్-అధికమగు కోపముతో; విఫలప్రయత్నంబులగు - వ్యర్థములగు ప్రయత్నములగల; బాలశిఖావళంబులన్-చిన్న నెమిళ్లను; కని తమవనులకుంజూపి—; పరిహసించు-నవ్వు; గరుడతరుణినివహంబులవలనన్ - గరుడస్త్రీల సమూహములచేత; 'అభిరామంబై' యను దానితో న్వయము.

అనఁగా నప్పర్వతమునందు మిక్కిలి స్వచ్ఛమైన స్ఫటికమయోన్నతప్రదేశంబులందుఁ బాతాళమందలి సర్పములు ప్రతిఫలింపఁగా నవి యచ్చట నుండు నిజమైన సర్పములని భ్రమసి యందలి బాలమయూరము లంతకుమున్ను తమ నోళ్లం గఱచి యుండిన పాములను విడిచిపెట్టి వీనిం బట్టుకొన గమకించి ముక్కులతోఁ బొడిచి తొక్కలతోఁ గొట్టి కాళ్లతోఁ దన్ని విఫలమనోరథము అగుటం జూచి గరుడ స్త్రీలు తమపతులకుఁ జెప్పుచుఁ బరిహసింతు రని భావము.

3 'సెలయేటి-' మొదలు 'పక్ష్మల్లక్షులావలనన్' అను పదములవఱకొకవాక్యము.

సెలయేటి-నిర్ఝరములయొక్క; చిలుప-సన్న కాల్వలయందలి; చిలుపసీరు-స్వల్పమగుజలము; పగలు-మధ్యాహ్నసమయమందు; గగణమణి-సూర్యునియొక్క; ధగధగని-ధగధగమనిమండుచున్న(మండుటయందనుకరణము);కిరణములన్-కాంతులచేత; మిగులన్-మిక్కిలి; సెగలెగయ-జ్వాలలుపుట్టుచున్న;రవికాంతశిలాతలంబులన్-సూర్యకాంతశిలలచేత; తెకతెకన్-పలసల మని; ఉడు కెత్తి-వేఁడి యెక్కి; జాలువాఱఁ-ప్రవహించునట్లు; కరంగిన-కరఁగిన; కట్టిజవ్వాదికొలంకులఁ - నల్లనిజవ్వాదియను పరిమళద్రవ్యముయొక్క గుంటలలో; పడి-జాఱి; (సెలయేటిచిలుపసీరు పడియని యన్వయము); కెలంకులం దేలి-పార్శ్వములయందు మఱల నుద్భవించి; తెట్టువలుగట్టి - రాసులుగాఁజేరి; చపల వాసితంబై —చపల-చేష్టచేయుస్వభావముగలకపికుల-క్రోతులసమూహముచేత. చలిత-కదల్పఁబడిన; తట-తీరముననుండు; తరు; వృక్షములనుండి; పతిత-పడిన; కుసుమవిసర-పూలసమూహముయొక్క;పరిమళ- వాసనలయొక్క; పరంపరా-వరుసలచేత; వాసింతంబై-సురభిళముగాఁ జేయఁబడినదై(సువాసనఁగలదియై); ఘుమఘుమఱ-గుప్పగుప్ప మని (వాసన వీచుటయం దనుకరణము); పిసాళింపఱ-పరిమళింపఁగా; అలందుకొని-పూసికొని; రతిశ్రమంబులఁ-కలయికలబడలి

కలను; అపనయించు-పోఁగొట్టుచున్న; యక్షపక్ష్మలాక్షులవలన-యక్షవనితలవల నను; 'అభిరామంబై' అనుపదముతో నన్వయము; పక్ష్మలాక్షి-అందమగు దెప్పపెంజిరు కలతో నొప్పునది-అనఁగా నొప్పులకుప్ప;

అనఁగాఁ బట్టపగలింటి యొండవేడిమిచేత సూర్యకాంతశిలలు తప్తము లయ్యే ననియు, నవి సోఁకుటచే నం దంటుకొనియుండు జవ్వాది కరఁగి పల్లములందు గుంట లుగా నేర్పడెనియు, వానియందు సెలయేటినీళ్లుపడి యాజవ్వాదితోఁ జేరి పరిమళ వంతములై మఱలఁ బ్రవహించెననియు, నందు వానరములచేఁ గదల్పఁబడిన చెట్టులలో నుండి పువ్వులురాలి వానివాసనలతోడనుంగూడి యా నీరు మఱియుఁ బరిమళవంతము లయ్యే ననియు, సౌరభములచేఁ దనరారు నానీరంబులఁను బూసికొని యక్షరమణీ మణులు తమలశ్రమంబులఁ బోఁగొట్టుకొందు రనియు భావము.

(వి) ఈ వాక్యమునందు లఘ్వక్షరరచనలు మెండయి సొంపుగా నున్నవి.

4. 'కేసరి' మొదలు 'మిథ్యామధ్యలవలన' అనుపదముల వఱ కొకవాక్యము.

కేసరికిశోర-సింహపుఁబిల్లలయొక్క; నభముఖ-గోళ్లకొనలచేత; విదారిత-చీల్పఁబడిన, కుఁభంబైన-కుంభములు కలవియగు; వనగజంబును-అడవియేనుఁగులును; 'గజంబును'-ఇక్కడ జాత్యేకవచనము; వనగజదంత-అడవియేనుఁగు కొమ్ములయొక్క; ఘాత-దెబ్బవలన; యాతనా-బాధచేత; భ్రాంత-తిరుగుడుఁబడిన (కలఁగిన); వరాహంబును-ఆడవిపందులును; వరాహదంష్ట్రా-పందికోఱలనెడు; టంక-ఉలిచేత; 'టంకఃపాషాణదారణఃఁ' అని యసురుఁడు. ఖండిత-నఱుకఁబడిన; కీచకనిచయంబును-వెదుళ్లగుంపును; కీచకశిఖా-వెదుళ్లపైకొనలచేత; జర్జరిత-కలఁపబడిన; పర్జన్యంబును-మేఘములును; పర్జన్యోదర-మేఘమధ్యమునుండి; పరిచ్యుత-జాఱిన; శంఖ శుక్తిసంఘంబును-శంఖములు ముత్తెపుఁజిప్పలు వీని సమూహములును; ఒక్కయెడన-ఒకచోటనే; పడఁ; తత్తదుత్పన్నంబులగు-గజకుంభ, వరాహ, కీచక, పర్జన్య, శంఖ, శుక్తుల యందుండి పుట్టిన; మౌక్తికంబులఁ-ముత్యములను; వేఱువేఱఁ-పత్యేకముగా; ఏఱి-ఏర్పఱచి; పేరులుగ్రుచ్చు-హారములుగా కూర్చుచున్న; సాధ్యమిథ్యామధ్యలవలనఁ-సాధ్యయువతులచేతను; 'అభిరామంబై' యనుదానితో నన్వయము. మిథ్యా మధ్య-అసత్యమగు నడుము గలది; అనఁగా మిక్కిలిసన్నమగునడుము కలదనిభావము. తరుణి యని యర్థము.

అనఁగా నాపర్వతమందు సింగపుఁబిల్లలు తమగోళ్లతోఁ గుంభములను జీల్చిచంపినయేనుఁగులును; నేనుఁగులుతమదంతములతోఁబొడిచిచంపినయడవిపందులును, నడవిపందులు కత్తులం బోలినతమకోఱలచే నఱకివైచిన వెదుళ్లను, వెదుగుల్మాఁకులపైకొనలచే ఛేదింపఁబడిన మేఘంబులును, మేఘములనుండి జాఱిపడిన శఁఖంబులునుముత్తెపుఁ

జిప్పలును, నొక్కచోటఁ గుప్పలుగాఁ గూఁడిన, నాయావస్తువులనుండి పుట్టెడు ముత్తియంబులను సాధ్యాంగనలు వేర్వేఱుగా నేర్పఱచి వానితో సరంబులు గ్రుచ్చు చుందురని భావము.

గజకుంభ, వరాహ, కీచక, పర్జన్య, శంఖ, ఋక్తి, ప్రముఖస్థలఁబులతో ముత్తె ములు పుట్టు నని ప్రథమాశ్వాసమున నిరువదినాల్గవపద్యము వ్యాఖ్యయందు వివరింపఁ బడినది.

ఈవాక్యమునందు ముక్తపదగ్రస్త మను శబ్దాలంకారము.

అభిరామఁబై-రమణీయమై; అనఁగా మేరుపర్వతము పైఁ జెప్పిన వినోదముల చేత రమ్యమై యొప్పె నని భావము.

'మఱియు.....భల్లూకంబులను గలిగి' అనువఱకును నొకవాక్యము,

సురపతి-ఇంద్రుఁడు; తఱుచు-దట్టమైన; మెఱుఁగులు-కాంతులు; అదరు-ఒప్పుచున్న; అనఁగా జాజ్వల్యమానముగాఁ బ్రకాశించుచున్నయనుట; కఱకు-తీక్ష్ణమైన; భిదురమున్-వజ్రాయుధమును; 'కులిశం భిదురంపవిః, అని యమరుఁడు; కొని-పుచ్చు కొని; అనఁగా వజ్రాయుధముచేత; తఱిమి-పాఱఁద్రోలి; ఎఱకలు-ఱెక్కలు; విఱుగన్-ఛేదించునట్లు; నఱికినయెడలన్-నఱికినస్థానములందు; సెలఱకున్-వ్రణరంధ్రముల యందు; ఱిడిన-పెట్టిన; జలిగలిపొలుపునన్-జలగలవలె; జలగ-జలూకాశబ్దభవము; ఇక్కడఁ గొన్నియాదర్శములలో "జెలగ"యని యెత్వవిశిష్టముగాఁ గానంబడుచున్నది. ఇదియు సాధురూపమే. జలగయనుటకు:-"జలగఁడిగిచినట్లుగొనఁగఁజనునిలసొమ్మల్" అని భారతము-శాంతిపర్వమునఁ బ్రయోగము. చఱులన్-పర్వతపార్శ్వ ప్రాంతముల యందు; ఎరఁగొని-ఆహారమును భుజించి; పొరలు - క్రిందుమీఁదుగాఁ దిరుగుచున్న; జరత్-ముసలియైన; అజగర-కొండచిలువలయెక్క; నికరంబులు—సమూహములును; (కలిగియనుపదముతో నన్వయము);

అనఁగా నామేరుపర్వతమునందుఁ గొన్నియెడల దేవేంద్రుఁడు తనవజ్రాయుధ ముచే ఱెక్కలునఱికి వైవ నావ్రణరంధ్రములందు రక్తమును బీల్చుటకై యం దుంచిన జలగలో యన్నట్లు కొండచిలువ లెరలుదిని పొరలుచుండెననిభావము.

ఇటు వ్రత్పేక్షాలంకారము.

ఈవాక్యము ప్రాయికముగా నచ్చతెనుఁగు పదములతోను లఘ్వక్షరములతోను గూర్పఁబడినది.

అలంకారము-వృత్త్యనుప్రాసము.

ఖచర.....శార్దూలంబులును—

ఖచరగణ-ఖచరు లను దేవతావిశేషముల సమూహములయొక్క; గోష్ఠిస్థానంబులఁ-సభాప్రదేశములయందు; పఱిచిన విస్తరిఁపఁబడిన; రత్నకంబళంబులవిధంబునన్-తివాసులవలె; విశాలశిలాతలంబులన్-పఱపైన చాఁపఱాళ్లపై; నిద్రించు-నిద్దురఁబోవుచున్న; శార్దూలంబులును-బెబ్బులిను; 'కలిగి' యనుపదముతో నన్వయము.

మృగాంక .....భల్లూకంబులున్—

మృగాంకమండలంబున్-చంద్రమండలమును; సగముకఁబరించి-సగముమ్రింగిన; రాహుగ్రహభూమికలచందంబునన్-రాహుగ్రహముయొక్క వేషములవలె; 'భూమికా రచనాయాం స్యా న్మూర్త్యంతరపరిగ్రహే' —అని శాశ్వతనిఘంటువు.

అందందతిరుగు-విచ్చలవిడిగా సంచరించుచున్న; బొల్లిమోర-కొంచెము తెల్లని మూతులుగల; భల్లూకంబులును-ఎలుఁగుబంట్లును; 'కలిగి' యను పదముతో నన్వయము.

అనఁగా నా పర్వతమునందలి బొల్లిమోరలనొప్పారునెలుఁగుబంట్లు చంద్రమండలము సగము మ్రింగిన రాహుగ్రహముల వేషములవలె నుండె నని భావము.

అలంకారము-ఉపమ.

కలిగి—;

సుధర్మా...మేదురంబును—

సుధర్మాప్రదేశంబునుంబోలెన్-దేవేంద్రుని సభవలె; దేవేంద్రునిసభకు 'సుధర్మ యని పేరు; "స్యాత్సుధర్మా దేవసభా" అని యమరుఁడు; శక్రపుర-ఇంద్రపట్టణమునందలి; మహిళాలి-స్త్రీలసమూహముయొక్క; కుచ-స్తనములందలి; చందన-గంధము; సుగంధాగురు-వాసనగల యగరుద్రవ్యము; (వీనితోఁగూడిన);వాతపోత-గాలిపిల్లలచేత; మేదురంబును-దట్టమైనదియు; అని ఇంద్రసభాపర మైనయర్థము.

శక్ర-కుటజవృక్షములు; 'జయాథకుటజశ్శక్రో వత్సకోగిరిమల్లికా' అని యమరుఁడు. (అర్జునవృక్షమనియు నర్థము కలదు); పుర-గుగ్గిలపుఁజెట్లు 'కౌశికోగుగ్గులుఃపురఃʼ అనియమరుఁడు; సువాసనగల గరికపోఁచలనియు నర్థముకలదు;(దీనికి నాగరముస్త యని సంస్కృతమునఁ బేరు;)మహిళా-ప్రేంకణపుఁజెట్లులు(ప్రియంగులతలు); లికుచ-గజనిమ్మచెట్లు; చందన-శీగంధవృక్షములు; సుగంధాగురు-సువాసన గల యగరుచెట్లులు; (వీనియందలి)-వాతపోత-మలయమారుతములచేత; మేదురంబును-దట్టమైనదియు; అని మేరుపర్వతపర మగు నర్థము.

జలనిధియుంబోలెన్ - సముద్రమువలె; నీల నలి పనస-నీలుఁడు, నలుఁడు, పనసుఁడు అను వానరవీరులచేత; కీలిత-నిర్మింపఁబడిన; తుంగ-పొడవైన; సేతు-ఆన

కట్టతోడ; సహితంబున-కూడినదియు; అని సముద్రపరమైన యర్థము.(రామాయణము యుద్ధకాండము-అధ్యాయము 22 నందుఁ గాంచునది);

నీల-నల్లని; నల - అవురుగడ్డి యను తృణవిశేషములు; పనస-పనసచెట్లు; (పీనితోడ); కీలిత-కూడిన; తుంగ-చిన్నగుట్టలు; సేతు-భూప్రదేశములు; (కొండల నడుమ నిఱుకగుత్రోవయనియునర్థముగలదు);(పీనితోడ)-సహితంబును-కూడినదియు; అని మేరుపర్వతపరమగు నర్థము

వల్లకియుంబోలెన్-వీణవలె; లలిత-మనోహరమగు; ప్రవాళ-వీణాదండమును; కకుభంబును-వీణాముఖమును గలదియు; (కరివెయను వీణాదండముయొక్క పంపఁబడి యుండు ముఖము); అని వీణాపరమగు నర్థము. 'వీణాదండఃప్రవాళ స్స్యాత్కశభస్తు ప్రసేవకఃʼ అని యమరుఁడు

లలిత-మనోజ్ఞమైన; ప్రవాళ - చిగుళ్లుగలిగిన; కకుభంబును-అర్జునవృక్షములు గలదియు; అని మేరుపర్వతపరమగు నర్థము.

'ఇంద్రద్రుఃʼ కకుభోర్జునఃʼ అని యమరుఁడు

భారతంబునుంబోలెన్-మహాభారతమువలె; శతపర్వచమత్కృతంబును - నూఱు పర్వములచేత, అనఁగా విభాగములచేత, రమ్యమైనదియు; అని భారతపరమగు నర్థము

శతపర్వ-వెయ్యిచేత; చమత్కృతంబును - మనోజ్ఞమైనట్టియు; అని మేరు పర్వతపరమైనయర్థము; 'శతపర్వా యవఫలో వేణుమస్కరతేజనాఃʼ అని యమరుఁడు,

సమరతలంబునుంబోలెన్-యుద్ధరంగమువలె; కలితానేకపాటనంబును—కలిత-కూడుకొన్న; అనేక-రథగజతురగ పదాతుల సేనాబలములనెడు పెక్కండ్రయొక్క; పాటనంబును-విదళనము గలదియును; అని యుద్ధరంగపర మగునర్థము.

కలిత-కూడుకొనిన; అనేకప-ఏనుఁగులయొక్క; అటనంబును-సంచారము గల దియును; 'ద్విరదోనేక పోద్విపఃʼ అని యమరుఁడు; (అనేకప-అనఁగా నొకటికంటె నెక్కుడవయనములతో నీటిని ద్రాగునది అనఁగా నోటితోను దొండముతోను నీటిని ద్రాగునదనుట; అనఁగా నేనుఁగు); అని మేరుపర్వతపర మగు నర్థము.

శబ్దశాస్త్ర-బునుంబోలెన్ - వ్యాకరణశాస్త్రమువలె; ధాతుగణవిద్యోతితంబును - ధాతుగణ-భ్వాదిధాతుసముదయముచేత; విద్యోతితంబును - ప్రకాశింపఁబడినదియును; అని వ్యాకరణశాస్త్రపరమైన యర్థము.

ధాతుగణ—ధాతు-గైరికాది ధాతువులయొక్క; గణ-సమూహముచేత; విద్యో తితంబును-ప్రకాశింపఁబడినదియు; అని మేరుపర్వతపర మగు నర్థము.

'సువర్ణరూప్యతామ్రాశ్వహరి తాల మనశ్శిలాఃʼ ధాతువర్ణములు
గైరికాంజన కాశ్మీర లోహసీసాశ్చ హింగులాఃʼ
గంధకాభ్రక మిత్యాద్యా ధాతవోగిరి సంభవాఃʼ

—అని గైరికాదిధాతువివరణము

సంగీతంబునుంబోలెన్-గానమువలె; నిషాద-నిషాదమను స్వరభేదముచేత; భరితంబును-నిండినదియు; అని గానపరమగు నర్థము.

నిషాద-బోయవాండ్రచేత; భరితంబును-నిండినదియు; అనిమేరుపర్వతపరమగు నర్థము.

'సుధర్మాప్రదేశంబునుంబోలెన్' అను వాక్యము మొదలు 'నిషాదభరితంబు నయి' అను వాక్యమువఱకు సభంగా భంగశ్లేషమూలక మగు నభేదాధ్యవసాయప్రయుక్తమైన సాధారణధర్మముచేత నిష్పన్నమగు నుపమాలంకారము

ప్రాపనిబద్ధ.....ఘనౌఘంబై-

ప్రాప-రాళ్లచేత (చిన్నకొండలు అనగా శృంగములనుట); నిబద్ధ-కట్టబడిన (అడ్డగింపబడిన); ఘన-మేఘములయొక్క; ఓఘం బయ్యును-సమూహము కలదియైనను; అగ్ర-పురోభాగమందలి; అవని-భూమియందు; బద్ధ-కట్టబడిన (కూడుకొనిన); ఘన-గొప్ప; ఓఘంబై-(నదీ) ప్రవాహములు కలదై;

ఇక్కడ ప్రాపనిబద్ధఘనౌఘం బయ్యును నప్రాపనిబద్ధఘనౌఘంబై యుండుట విరోధముగా గనబడుచున్నను రెండవసమాసమున కర్థాంతరకల్పనముచేత నావిరోధమునకు బరిహారము చేయబడియె ఇదియే విరోధాభాసాలంకారం బనంపడును.

గవయస్థానంబయ్యును—గవయ-గురుపోతు అను మృగవిశేషమునకు; స్థానం బయ్యును-చోటుగా నున్నను; నగవయస్థానంబై—నగ-వృక్షములకును; వయః-పక్షులకును; స్థానంబై-ఉనికిపట్టయి;

'స్మరణీయా స్సమయే వయంవయః'—నైషధము.

'మృగవయో గవయోపచితం వనమ్"—రఘువంశము.

అలంకారము పైయట్లు.

వైణవారావాసితంబయ్యున్—వైణవ-వేణుసంబంధమైన - (అనగా వెదుళ్లయొక్క); ఆరావ-శబ్దములకు;ఆసితంబయ్యున్-స్థానంబుగానున్నను; నవైణవారావాసితంబై—నవ-పసి (చిన్నవియగు):వేణువార-జింకలగుంపులకు;ఆవాసితంబై-ఉనికిపట్టై; అలంకారముపైయట్లు; ఒప్పున్-ప్రకాశించును.

ఈవచనమునందంతటను నదాత్తాలంకారము.

ఉ. కిన్నరకంఠి చూచితివె కిన్నరులం గలధౌతభూధరా
భ్యున్నతశృంగభాగముల నుత్పలగంధులు దాము గల్పకో

త్పన్నమధుప్రసంగతులఁ బాడెద రింద్రునిమీఁది గీతముల్
కిన్నర లొయ్య నొయ్యఁ బలికించుచుఁ దారతర స్వనంబులన్. 89

ఈపద్యమునఁ గిన్నరీగానములు వర్ణింపఁబడియె.

(వ్యా) కిన్నరకంఠి-కిన్నరస్త్రీల కంఠధ్వనివంటి కంఠస్వరముగలదానా; అని సత్యభామకు సంబోధనము; కలధౌత.....భాగములన్—కలధౌతభూధర-బంగారు కొండయొక్క(అనఁగా మేరుపర్వతముయొక్క);అభ్యున్నత-మిక్కిలిపొడవైన;శృంగ భాగములన్-శిఖరప్రదేశములందు; ఉత్పలగంధు-స్త్రీలు(కలువలవలె సువాసనగలవారనట); కల్పకో.. ...సంగతులన్ — కల్పక-పారిజాతవృక్షమునందు; ఉత్పన్న-పుట్టిన; మధు-మద్యముయొక్క; ప్రసంగతుల-కూడికలచేత (అనఁగా నాస్వాదించుటచేత); కిన్నరల-కిన్నరయను వాద్యవిశేషములను (తంబురవంటివి); ఒయ్య నొయ్యన్ - మెల్లమెల్లగా; పలికించుచున్ - స్వరములు మీటుచు; తారతరస్వనంబులన్-గాంధారమను పేరుగల హెచ్చుస్థాయి స్వరములతో; ఇంద్రునిమీది గీతముల్-తమకుఁ ప్రభువగునింద్రునిమీఁదిపాటలను; పాడెదరు-పాడుచున్నారు.

గానమునందు స్వరములు మూఁడువిధములు 'మంద్రము, మధ్యము, తారము.' అని. తారస్వరమునకు గాంధార మునియుఁ బేరు.
దీనికి లక్షణము-

శ్లో. షడ్జగ్రామోభవేదాదౌ, మధ్యమగ్రామఏవచ
గాంధారగ్రామ ఇత్యేత ద్గ్రామత్రయ ముదాహృతమ్.
షడ్జమధ్యమనామానౌ, గ్రామౌ గాయంతి మానవాఃనతు గాంధారనామానం, సలభ్యో దేవయోనిభిః.

—అని నారదప్రోక్తసంగీతశాస్త్రము.

అలంకారము-స్వభావోక్తి.

ఉ. ఆయతభూర్జపత్త్రిముల నామరధేనుదధిప్రయుక్తపా
థేయము లారగించి వడ దేఱఁగ శీతల కల్పకద్రుమ
చ్ఛాయల నిల్చినిల్చి సరసంబులు వల్కుచు వెండికొండకుం
బాయక కూడి యేగెదరు భామిని చూడుము సిద్ధపాంథులన్. 90

ఈపద్యమునందు సిద్ధపాంథులు వర్ణితులు.

(వ్యా) ఆయత-విశాలమయిన; భూర్జపత్రములన్ - భుజపత్రములనెడి వెడల్పయిన పర్ణములయందు; ఇది యొకవిశాలమగు పర్ణము-అనఁగలేప్రక్రియలకు విద్యాధరాంగన లుపయోగింతు రని కాళిదాసుఁడు వర్ణించియున్నాఁడు.

"న్యస్తాక్షరాధాతురసేన యత్రభూర్జత్వచఃకుంజరబిందుశోణాః
వ్రజంతి విద్యాధర సుందరీణా మనంగ లేఖక్రియయోపయోగమ్"
— కుమారసంభవము.

'భుజపత్రోభుజోభూర్జో మృదుత్వక్చర్మికాఽపి.'—అని యాదవ నిఘంటువు;

ఆమర.....పాథేయములు—ఆమరధేను-దేవతలయావుయొక్క (కామధేనువు యొక్క);దధి-పెరుగుతో; ప్రయుక్త-కలుపఁబడిన; పాథేయములు-చలిదియన్నములను (పథిసాధు-పాథేయఁ-అనఁగాఁ దోవనడచునప్పుడు మేలుచేయునది);ఆరగించి-భుజించి; వడదేఱఁగన్-శ్రమతీర్చుకొనుటకై; శీతల-చల్లని; కల్పకద్రుము—పారిజాతవృక్షము యొక్క; ఛాయలన్-నీడలయందు; నిల్చినిల్చి-పలుమాఱులునిల్చియనుట (వీప్సయందు ద్విరుక్తి); వెఁడికొండకున్-కైలాసమునొద్దకు (పరమశివసందర్శన సంపూజన సంకీర్త నార్థమనుట); పాయకకూడి-గుంపులు గాననుట; ఏగెదరు-చనుచున్నారు.

'ఏగు'అనపదము సార్థబిందుకముగా నిప్పటివారు కొందఱుభావించియట్లుకొన్ని పుస్తకములలో సవరించియున్నారు కాని ప్రాచీనగ్రంథములలో నిది నిర్బిందుకముగానే కానంబడుచున్నది. ఇదియే సాధువని యెఱుంగునది

'సిద్ధపాంథుల'ను కర్తృపదమును 'సిద్ధపాంథులన్'అను ద్వితీయాంతమునుండి గ్రహింపవలయును. ఇట్లు చనుచున్న సిద్ధపాంథులన్ చూడుమని యన్వయము.

అంలంకారము-స్వభావోక్తి.

శా. ఏణీశాబవిలోలనేత్ర కనుఁగొంచేవీరు విద్యాధరు
ల్మాణిక్యోజ్జ్వలరత్నకుండలులు నమ్మద్దాసిఛేను ద్రణ
ద్వీణాపాణులు చంద్రికామలశిరోవేష్టు త్రిపుండ్రాంకితు
ల్మానీయస్తరతారహారులు శివధ్యానైక నిష్ఠాపరుల్. 91

ఈపద్యమునందు విద్యాధరులు వర్ణింపఁబడిరి.

(వ్యా) ఏణీశాబవిలోలనేత్ర-జింకపిల్లలకన్నులవలె సుందరముగాఁ జలించుచున్న కన్నులు గలదానా; ఇది సత్యభామకు సంబోధనము; 'పోతఃపాకోర్వకోడింభఃపాకోర్వకోడింభఃపాకోర్వకోడింభ

పృథుకశ్మాబకశ్మిశుఃʼ-అని యమరుఁడు; కనుఁగొంటే-చూచితివా;వీరు-ఇప్పుడు మనకుఁ గనఁబడుచుండువారు; విద్యాధరుల్ - విద్యాధరు లనుపేరుగల దేవయోనివిశేషములు; మాణిక్య.....కుండలులు— మాణిక్య - కెంపులచేత; ఉజ్జ్వల - ప్రకాశించుచున్న; రత్నకుండలులు-మణికుండలములుగలవారు;సంబద్ధాసిధేనుల్-సంబద్ధ-కట్టఁబడిన(ధరించుకొనిన); అసిధేనుల్-చూరుకత్తులుగలవారు; "స్యాచ్ఛస్త్రీచాసిపుత్రీచ చ్ఛరికాచాసిధేనుకా" అని యమరుఁడు; రణద్వీణాపాణులు-రణత్-శబ్దించుచున్న; వీణా-వీణలు; పాణులు-హస్తమునందుఁగలవారు (అనఁగా వీణవాయించుచున్న వారనుట); చంద్రికా .....వేష్టుల్—చంద్రికా-వెన్నెలవలె; అమల-స్వచ్ఛమైన; శిరోవేష్టుల్-తలపాగలుగలవారు; త్రిపుండ్రాంకితుల్- భస్మమును మూఁడురేఖలుగా (నొసట) ధరించినవారు; నాణీయ..... హారులు—నాణీయస్తర-(న + అణీయస్ + తర); మిక్కిలి చిన్నదైన యనునర్థమందు 'అణు' అను పదమునకు 'అణీయస్' అని తరప్రత్యయాంతరూపము; 'తర' అనునడియుఁ దరప్రత్యయార్థమే; 'అణీయస్తర' అనఁగా నత్యంత సూక్ష్మము అని భావము; న + అణీయస్తర-మిక్కిలి సూక్ష్ములుకానివి; అనఁగా గొప్పవనట; తరప్రత్యయాంతముమీఁదమఱియొక తరప్రత్యయము చేర్పఁబడినది. ఇట్టిప్రయోగములు మహాకవులు చేసియున్నారు. కావున దీనిని బొనరు!క్త్య మనం జనదు. 'నిరంకుశాః కవయః' అను నభియుక్తోక్తియే శరణము.

'శ్రేష్ఠతమాయ కర్మణే'—అని శ్రుతి; ఇచ్చటఁ దమప్రత్యయముమీఁదఁ దమప్రత్యయము.

'నస్త్రీభ్యః కించిదన్యద్వై పాపీయస్తరమస్తివై
స్త్రియో మూలంచ దోషాణాం తథా త్వమపి వేత్థహ.'

—మహాభారతము-ఆనుశాసనికపర్వము. 38-12.

'జ్వలన్మహోమహీయస్తర మాయుధం దధత్'

—కుమారసంభవము 14-6.

'భూయస్తరాణీయదమూని తమస్వినీషు'

—అనర్ఘరాఘవము. 2-31.

'శ్రేయస్తరం హంతగుణాగుణానాం పరీక్షణమ్'

—నలోదయము. 1-37.

తారహారులు-ముత్యాలహారములుగలవారు; 'తార' యనఁగా గొప్పముత్యమని యర్థము కావున 'నాణీయస్తర'యనువిశేషణము ప్రయోగింపఁబడియె;

ఇచ్చట'దారహారముల్' అనుటచే మేఘములందుండి పుట్టిన గొప్పముత్యములని తెలియునది. వానినే విద్యాధరులు ధరింతురు.

"వర్షోపలవ జ్జాతం వాయుస్కంధాచ్చ సప్తమాద్రభ్రష్టమ్
ప్రియతే కిలఖాద్దివ్యైస్తటిత్ప్రభం మేఘసంభూతమ్

—అని బృహత్సంహిత.

శివధ్యానైకనిష్ఠాపరుల్-పరమశివుని ధ్యానించుట యనెడు ముఖ్యమగుననుష్ఠాన మునం దాసక్తిగలవారు.

అలంకారము-స్వభావోక్తి.

మ. కనుఁగొంచే సకలేందుబింబముఖి యీగంధర్వులం బంకజా
సనగేహిన్యుపదిష్టగీతరచనాసర్వంకషప్రజ్ఞులం
గనదుత్తుంగవిమానచారులఁ దురంగగ్రీవుల నిర్జరీ
జనతానృత్తసహాయలాలసుల యక్షగ్రామవాస్తవ్యులఁ. 92

ఈ పద్యమునందు గంధర్వులు వర్ణింపఁబడిరి.

(వ్యా) సకలేందుబింబముఖి—సకల-అన్నికళలతోఁగూడిన (అనఁగాసంపూర్ణమైన); ఇందుబింబ-చంద్రబింబమువంటి; ముఖీ-వదనముగలదానా; పంక...ప్రజ్ఞులఁ—పంకజాసనగేహినీ-బ్రహ్మపత్నియగు సరస్వతీదేవిచేత; ఉపదిష్ట-ఉపదేశము చేయఁబడిన(నేర్పఁబడిన); గీత-గానములను; రచన-చేయుటయందు; (అనఁగా మఱలఁ బాడుటయందు ); సర్వంకష-సంపూర్ణమైన; ప్రజ్ఞులన్-బుద్ధివిశేషము గలవారును; కన...చారులన్—కనత్-ప్రకాశించుచున్న; ఉత్తుంగ-పొడవులగు; విమాన-విమానముల యందఁ; చారులన్-తిరుగుచున్న వారును; తురంగగ్రీవులఁ-హయవదనులును; నిర్జరీ...లాలసులన్—నిర్జరీజనతా-దేవతాస్త్రీల సమూహముయొక్క; నృత్త-నాట్యములకు; సహాయ-తోడ్పాటుచేయువారై; లాలసులఁ-ఆసక్తిగలవారును (లోలుపోలోలుభోలోలో లాలసో లంపటశ్చసః -ఆని యాదవనిఘంటువు); యక్షగ్రామ వాస్తవ్యులఁ-యక్షుల సమూహములతో వసించువారును; (ఆగు) —గంధర్వులఁ - కనుఁగొంచే యని యన్వయము.

నృత్త, నృత్యము, నాట్యము, లాస్యము, తాండవము-వీనికిఁ బరస్పరభేదములు గలవు.

"నాట్యం నృత్తం నృత్య మితి మునిభిఃపరికీర్తితం ।
నాట్యం తన్నాటకేష్వేవ యోజ్యం పూర్వకథాయుతం ।

రసభావవిహీనంతు వృత్త మిత్యభిధీయతే ।
రసభావవ్యంజకాదియుతం నృత్యమితీర్యతే ।
ఏతత్త్రయం ద్విధా భిన్నం లాస్యం తాండవసంజ్ఞికం ।
సుకుమారం తు తల్లాస్య ముద్ధతం తాండవం విదుః॥"

—అని భరతశాస్త్రము.

అయినను నీమొదటినాలుగింటిని సమానార్థకములుగా గవులు ప్రయోగింతురు.

సీ. యక్షులు వీర లోయతివ మేళము గూడి
పాడుచుంచుదురు దిక్పాలసభల
గుహ్యాకు ల్వీర లోకొమ్మ హాస్యరసాధి
నాయకు ల్భృంగీశనర్మసఖులు
గరుడులు వీర లోతరుణి విష్వక్సేన
పరిచితు ల్నాగారిపరమహితులు
చారణు ల్వీర లోసతి విచిత్రకథేతి
హాసజ్ఞు లఖిలలోకాధ్వనీను

తే. లమరపతిఁ గొల్వఁ జనువార లతివ యెపుడు
నుబుసువుత్తురు వివిధోపయోగ్యకళల
మనలఁ జూచెద రాశ్చర్యమగ్ను లగుచు
వీరిఁ గనుఁగొంఁ గె గంభీరవేదిగమన. 93

ఈ పద్యముఁదు యక్షగుహ్యకగరుడచారణులు వర్ణింపఁబడిరి.

(వ్యా) మేళముగూడి-జతలుగూడి, హాస్యరసాధినాయకుల్ - హాస్యములు చేయువారనుట, విదూషకులవంటివారు; 'శృంగారో విష్ణుదైవత్యో హాస్యఃప్రమథదైవతః' అని ప్రమాణము. భృంగీశనర్మసఖులు — భృంగీశ-పరమశివునియొక్క; 'భృంగి' యనునతఁడు పరమశివుని సేవకులలో నొకఁడు; నర్మసఖులు-ప్రియమిత్రులు; విష్వక్సేనపరిచితుల్-విష్ణుసేవకప్రధానుఁడగు విష్వక్సేనమకు సఖులు; నాగారి-గరుత్మంతునకు; పరమహితులు-ప్రియమిత్రులు; అఖిలలోకాధ్వనీనులు—అఖిలలోక-సమస్తభువనములయందు; అధ్వనీనులు-సంచరించువారు; 'అధ్వనీనోఽధ్వగోఽధ్వన్యఃపాఁథఃపథిత ఇత్యపి' అనియమరుఁడు.వివిధోపయోగ్యకళలఁ-పలుదెఱఁగులనుపయోగకరము

లగు విద్యలచేత; ఉబుసువుత్తుక-వినోదముగాఁ గాలముఁ గడపుదురు; ఆశ్చర్యమ గ్నులు—ఇట 'మగ్న'అనుటకుఁ బూర్వము 'రస' అనుపదముగాని 'సాగర' అనుపద ముగాని యధ్యాహార్యము. అపుడు రూపకము గమ్యము.

సంబంధాతిశయోక్త్యలంకారము.

గంభీరవేదిగమన-మదగజమునడకవంటినడక గలదానా;

గంభీరవేదిలక్షణము—

శ్లో॥ త్వగ్భేదా చ్ఛోణిత స్రావాత్ మాంసస్య చ్యవనా దపి ।
ఆత్మానం యోనజానాతి సస్యా ద్గంభీరవేదికః॥

—అని రాజపుత్రీయమునందు;

శ్లో॥ చిరకాలేన యో వేత్తి శిక్షాం పరిచితామసి ।
గంభీరవేదీ విజ్ఞేయ స్సగజో గజవేదిభిః॥

—అని మృగచర్మీయమునందు.

లయగ్రాహి.

అంగన గనుంగొను మనంగహరమౌళితట
రంగనటి జహ్నుమునిపుంగవ విశాలో
త్సంగశిశువుం గపిలునింగలపుఁజూపు సెక
లం గలయునాసగరువంగడము మోక్షో
త్తుంగమణిసౌధమునకుం గడపుతాప గగ
నాంగణమహీతలభుజంగనిలయంబుల్
జంగగొనునేర్పరిఁ బతంగజయనుంగుఁజెలి
యం గనఖలాచలయుగంగ సురగంగన్. 94

ఈ పద్యమునం దాకాశగంగానది వర్ణింపఁబడినది.

(వ్యా) అనంగ...నటిన్—అనంగహర-(మన్మథునిఁ జంపిన) పరమశివుని యొక్క; మౌళితట-శిరఃప్రదేశమనెడు; రంగ-నాట్యస్థలమందలి; నటిన్ - నృత్యము చేయునాఁడుదానిని; జహ్ను...శిశువున్ — జహుమునిపుంగవ-జహ్నుఁ డను ముని వరునియొక్క; విశాల-వెడల్పయిన; ఉత్సంగ-తొడయందలి; శిశువున్ - బిడ్డయయిన దియు (అనఁగా జహ్నుకన్య యనుట);దీనివలననేగంగకు జాహ్నవి యనుపేరు గలిగె;

కపిలు...గడపుఁదాప—కపిలు-కపిలమహాముని యొక్క; ఇంగలపుఁజూపు సెకలన్ - అగ్ని జ్వాలారూపమగు పీక్షణములను (కోపాగ్నిపీక్షణములయం దనుట); కలయు - చేరుచున్న (అనఁగా నశించిన యనుట); ఆ సగరువంగడమున్-ప్రసిద్ధమైనసగరమహా రాజుయొక్క వంశమును; (వంగడము-వంశశబ్దభవము); మోక్షోత్తుంగమణిసౌధము నకున్-మోక్షమనెడు నున్నతమగు మణిమయప్రాసాదమునొద్దకు; కడపు-చేర్చెదు; తాపన్-నిచ్చెన యగుదానిని;

అనఁగాఁ గపిలుని కోపాగ్నిపీక్షణములచే భస్మీభూతులయిన సగరపుత్త్రులువేవు రకు నుత్తమగతిఁ గల్గించుటకై భగీరథుఁడు పరమశివుంగూర్చితపఁబొనర్చి యద్దేవునను గ్రహంబున గంగను భూమికిఁ దెచ్చి యాభస్మములపైఁ బ్రసరింపఁజేసి తనపితరులకు నుత్తమగతిఁ గల్పించె ననెడురామాయణకథ యిట ననుసంధేయము.

అలంకారము-రూపకము.

గగన...నేర్పరిన్ — గగనాంగణ-ఆకాశప్రదేశమును; మహీతల-భూప్రదేశ మును; భుజఁగనిలయంబున్ -పాతాళప్రదేశమును; జంగగొను-దాఁటెడు (అనఁగా నీ మూఁడులోకములందును వరుసగా సంచరించు; నేర్పరిన్-నిపుణురాలును; పతం గజ-సూర్యునికూఁతురగు యమునానదియొక్క; 'పతంగౌ పక్షిసూర్యౌచ' అని యమ రుఁడు; అనుంగుఁజెలియన్-ప్రియసోదరి యగుదానిని; కనఖలాచలయుగంగన్— కనఖలాచల-కనఖల మను కొండతో; కనఖలము-ఇది యొకతీర్థవిశేషము; 'తీర్థం కన ఖలంనామ గంగాద్వారేస్తి పావనమ్' అని ప్రమాణము; యుక్-కూడిన; అంగన్-దేహముకలదియును; అనఁగాఁ గనఖనపర్వతప్రాంతప్రదేశంబులఁ బ్రవహించునది యని భావము; (పూర్వోక్తవిశేషణవిశిష్ట యగు) సురంగంగన్-మందాకినీనదిని; 'కనుఁగొను' మనుపదముతో నన్వయము.

ఈవృత్తము లయగ్రాహి యనంబడును.

లక్షణము—ప్రతిపాదమునకును 39 మాత్రలు గల ముప్పదియక్షరములుండవల యును. 4 ప్రాసయతులుండవలయు. 11-వ మాత్రమీఁదను 21-వ మాత్రమీఁదను 31-వ మాత్రమీఁదను ప్రాసయతి యుండవలయును.

మ. అవె దివ్యర్షిని కేతనంబు లనసూయాసుంధతీకర్ణపూ
రవివృద్ధార్భక కృష్ణసారగతిసంరంభంబు లింద్రద్రుమో
ద్భవనానావిధవల్కలాంచిత బహిర్ద్వారప్రదేశంబు లా
హవనీయాదిహుతాశధూమపటలశ్యామీభవత్పాంతముల్. 95

ఈ పద్యమునందు దేవర్షి గృహములు వర్ణింపఁబడినవి.

(వ్యా) అవె-పురోదృశ్యమానఁబు లగు నల్ల యవియె; దివ్యర్షినికేతనంబులు-దేవర్షుల గృహములు; అనసూయా...సంరంభంబులు — అనసూయా--అత్రిభార్య; అరుంధతి-వసిష్ఠునిభార్య (వీరియొక్క-); కర్ణపూర-కర్ణావతంసములుగా ధరియించిన తృణకుసుమపల్లవాదులచేత; అనఁగా వానిని దినిపించుటచేత; వివృద్ధ-పెంపఁబడిన; అర్భక-పిల్లలుగల;కృష్ణసారగతిసంరంభంబులు—కృష్ణసార-నల్లచాఅలజింకలయొక్క; గతిసంరంభంబులు-గమనవిలాసములు గలవి;

ఇంద్ర.....ప్రదేశంబులు—ఇంద్రద్రుమ-కల్పవృక్షములందు; ఉద్భవ-పుట్టిన; నానావిధ - పలుదెఅంగు లగు; వల్క-ల-నారచీరలచేత; అంచిత-అందమైన; బహిర్ద్వారప్రదేశంబులు-వాకిళ్లప్రదేశములు గలవి; ఆహవ ...ప్రాంతముల్--ఆహవనీయాది-ఆహవనీయము మొదలగు; హుతాశ-అగ్నులయొక్క (ఆహవనీయము, గార్హపత్యము, దక్షిణాగ్ని యని యగ్నులు మూఁడుతెఅంగులు); ధూమపటల-పొగలగుములచేత; శ్యామిభవత్-నల్లగానగుచున్న (అనఁగా నల్లగా నున్న యనుట); ('అభూత తద్భావేచ్వి:' అనుటవలన నిటఁ జ్విప్రత్యయము);ప్రాంతముల్-ప్రదేశములు గలిగినవి.

(ఏ) ఈ పద్యముఁ జదువునపుడు కాళిదాసుని శాకుంతలములోని శ్లో. "అమీ వేదిం పరితఃక్లప్తధిష్ణ్యాఃసమిద్వంతఃప్రాంత సంస్తీర్ణదర్భాఃఅపఘ్నఁతో దురితం హవ్యగంధైఃవైతానా స్త్వాం వహ్నయఃపాలయంతు"

అను శ్లోకము జ్ఞప్తికి వచ్చుచున్నది.

అలంకారము-స్వభావోక్తి.

ఉ. అచ్చరపువ్వుఁబోండ్లు సరసామృతధారయుఁ గల్పవాటియుఁ
లచ్చియుఁ జందమామయుఁ దలంపులమానికముం దలంపఁ బై
పెచ్చులు దీనికి న్నెమరువెట్టుచు నందినియట్లు నాకుచుం
బచ్చికఁ దెండి యున్న యది భామిని వేలుపుటావుఁ జూచితే. 96

ఈపద్యమునందుఁ గామధేనువు వర్ణింపఁబడినది.

(వ్యా)—భామినీ-ప్రియురాలా! అచ్చరపువ్వుఁబోండ్లున్ - అప్సరసలును; సరసామృత ధారయున్-రుచ్యమగు సుధారసమును; కల్పవాటియున్-కల్పవృక్షముల వరుసయు; లచ్చియున్-లక్ష్మీదేవియు; చందమామయున్-చంద్రుఁడును; తలంపుల మానికమున్-చింతామణియును; తలంపన్-విచారింపఁగా; దీనికిన్-ఈ కామధేనువునకు;

(అనఁగాఁగామధేనువుతో సరిపోల్చినయెడల ననుట); పైపెచ్చులు-స్వల్పమగు చిల్లరలు; (పెచ్చు-నాణెములను మార్చునపుడధికముగా నిచ్చు చిల్లర); అనఁగా నిచ్చటఁ దక్కు-వైనవని భావము; ఇవి యన్నియు క్షీరసాగరమునం బుట్టినను నన్నిటిలోను గామధేనువే మహాత్మ్యమున హెచ్చని తాత్పర్యము; నెమరువెట్టుచున్-నెమరువేయుచు; (రోమంథమను సంస్కృతపదమునకిదియర్థము); నందిని-నందినియనుపేరుగలతనదూడయొక్క; అట్టున్-మెదను; నాకుచున్; పచ్చికన్-పచ్చికయందు; తెండియున్నయది-పరుండియున్నది. 'పఁడియున్న'దనియుఁ బాఠాంతరము కలదు; ఆపాఠమునకు నిదేయర్థము; 'తేఁడు' అని రూపాంతరము. దీనికిఁ గర్తృపదము 'వేలుపుటావున్' అను ద్వితీయాంతమునుండి 'వేలుపుటావు' అను ప్రథమాంతముం దెచ్చుకొనవలయును. అట్టివేలుపుటావును జూడుమని భావము.

ఈపద్యమునం దలంకారము మిక్కిలిచక్కనిస్వభావోక్తి. ఈ పద్యమునం దచ్చతెనుఁగుపదములు బహుళములు. కైశికీవృత్తి. కోమలార్థపదసందర్భముగల రచనకైశికీవృత్తి యనంబడు. ప్రసాదమను కావ్యగుణము.

## నాకవర్ణనము

చ. కనకమహీధరేంద్రు నలికస్థితపర్వ రాజపట్టబం
ధనమును బోనికోటయు ఘనం బగుతన్మకుటంబుకైవడిం
దనరెడు వైజయంతమును దవ్వులఁ గానఁగ వచ్చెఁ జూచితే
యనిమిషరాజధాని యిది హాయనమాత్రకురంగలోచనా. 97

ఈపద్యమునందును బైమూఁడియందును స్వర్గ వర్ణనముచేయఁబడినది.

(వ్యా) హాయనమాత్రకురంగలోచనా-ఏకసంవత్సరమాత్రపుఁ ప్రాయముగల జింకపిల్లకన్నులవంటి బెళుకుఁగన్నులు గలదానా; అనఁగా నొకయేఁడు వయస్సు గల జింకపిల్లయొక్క కన్నులెట్లు తళుకుబెళుకుగా నుండునో యట్టి మనోహరములగుకన్నులు గలదానా యని యర్థము; కనకమహీధరేంద్రు-పర్వతశ్రేష్ఠమగు నీ మేరువుయొక్క అలిక.....బంధనమునుబోని—అలిక-పాలభాగమునందు; స్థిత-నున్న; పర్వత; రాజపట్ట-పర్వతరాజమనెడుబిరుదుయొక్క; బంధనమునుబోని-కట్టినకట్టువలె నొప్పెడు; కోటయున్-కోటయును; ఘనంబగు వైజయంతమును—ఘనంబగు-పెద్దదియగు; వైజయంతమును-వైజయంతమనుపేరుగల ప్రాసాదమును;దవ్వులన్-దూరమునందు;కానఁగ

వచ్చెన్-కనఁబడుచున్నది; వర్తమానమునందు భూతార్థము ప్రయోగింపఁబడియె. ఇది యనిమిష రాజధాని-ఇది యమరావతి.

ఉ. శ్రీలఁ జెలంగు నీసురపురిం గమనీయమహానుభావతం
బోలఁగ లేక యోటములఁ బొంది భజింపఁగ వచ్చినట్టు లు
త్తాలదుకూలకల్పితపతాకలతోఁ గడు నొప్పు నన్యది
క్ష్వాలపురంబులో యనఁగఁ బార్శ్వములం దివిషద్విమానముల్. 98

(వ్యా) కమనీయమహానుభావతన్-రమ్యమగు ప్రాభవమునందు; శ్రీలన్-సంపదలచే; చెలంగ-ప్రకాశించుచున్న; ఈసురపురిన్-ఈ స్వర్గమును; పోలఁగలేక-సరిరాక; ఓటములఁబొంది-పరాజయములను బొంది; భజింపఁగ వచ్చినట్లు-దీనిని (ఈస్వర్గమును) సేవించుటకై వచ్చినట్టి; అన్యదిక్ష్వాలపురంబులో యనఁగన్-అగ్ని మొదలగు నితరదిగధిపతులపురంబులో యన్నట్లు; పార్శ్వములన్-స్వర్గప్రక్కలయందు; దివిషద్విమానముల్-దేవతలవిమానములు; ఉత్తాల.....పతాకలతోఁ —ఉత్తాల-మిక్కిలి పొడవగు; దుకూలకల్పిత-పట్టువస్త్రములచే నిర్మితములైన; పతాకలతోఁ-ధ్వజములతో; కడుఁ-మిక్కిలి; ఒప్పున్-ప్రకాశించుచున్నది; అనఁగా స్వర్గప్రాంతములందున్న విమానములు మహత్త్వమునందు స్వర్గమునకు నోడి వీనిని సేవింపవచ్చిన యితరదిక్పాలకులపట్టణములో యన నొప్పె నని భావము.

అలంకారములు— హేతూత్ప్రేక్ష-అతిశయోక్తి.

మ. మరలక జన్యభూమి నణుమాత్రభయంబును లేనివీరు ల
ధ్వరము లనేకము ల్విధియుతంబుగఁ జేసినభూసురేంద్రు లు
ద్ధురభవపాశబంధములఁ బ్రుంచినయోగికులావతంసు లీ
సురపురకామినీవదన చుంబన మాత్రక తార్థమానసుల్. 99

(వ్యా) జన్యభూమిన్-యుద్ధరంగమునందు; 'యుద్ధమాయోధనం జన్యం అని యమరుఁడు; మరలక-వెనుదీయక; అణుమాత్రభయంబునులేని; కొంచెమునుభయంపడని; వీరులు-శూరులు; అధ్వరములు - యాగములను; భూసురేంద్రులు - బ్రాహ్మణులు; ఉద్ధుర.....వతంసులు — ఉద్ధుర - దట్టమైన; బలిష్ఠములైన; భవపాశబంధమలన్ - సంసార మనెడుకట్టుత్రాళ్లను; త్రుంచిన-త్రెంచిన; యోగికులావతంసులు - యోగిశ్రేష్ఠులను; ఈసుర.....మానసుల్ — ఈసురపుర - ఈ స్వర్గమందలి; కామినీ - (దేవతా) స్త్రీలయొక్క; వదన-ముఖములను; చుంబనమాత్ర—

ముద్దుపెట్టుకొనుటచేతనే; కృతార్థమానసుల్ — నెఱవేర్పఁబడినకోరికలు గల మనసులు గలవారలు; అనఁగా ధన్యహృదయులై యనుట; 'అయి, వెలయుదురు' అని క్రియా పదములధ్యాహార్యములు.

(వి) ఈపద్యమునందు 'ఈసురపురకామినీవదనచుంబనమాత్రకృతార్థమానసుల్' అనుచోట 'ఈ' అను విశేషణము 'సురపుర' యను పదముతో నన్వయించినంగాని యర్థముఁ బొసఁగదు. ఇట్లు సంస్కృతసమాసఘటితశబ్దములలో నేకదేశమందు (అనఁగా నొకభాగమునందుమాత్రము) నన్వయించునటులు సమాసమునకు ముందుగా వేఱుగువిశేషణమునుగూర్చుట యేకదేశాన్వయంబనఁబడును. దీనిని లక్షణశాస్త్రవేత్తలు సరి యని యంగీకరింపరు. అయినను సాపేక్షమగు పట్టులలోనిటు లేకదేశాన్వయమును మహాకవులు కొన్ని యెడలఁ గూర్చుటయుఁ గలదు.

ఆ-2-70 వ పద్యముయొక్క వ్యాఖ్యానముం గాంచునది.

'యోగికులావతంసులున్' అని పాఠ మున్నచో నీయేకదేశాన్వయదోషము నివారిత మగును, అర్థహానియును లేదు.

శా. సారంగాక్షులచూపు చోఱగముల న్జగ్గొండల న్మోహదు
ర్వారావర్తముల న్మనింగి దరిఁ జేర న్రాక యుప్పొంగు సం
సారాంభోనిధి సత్క్రియాతరణి నిశ్శంక న్సముత్తీర్ణుఁ డై
చేరు న్సజ్జననావికుండు మదిరాక్షీ యాపురద్వీపముల్. 100

(వ్యా) మదిరాక్షీ—(మదకరములగు) మోహ జనకములగుకన్నులుగలదానా; ఇది సత్యభామకు సంబోధనము, 'మదిరాక్షిమదాననార్పితం మధుపీత్వారసవత్కథంమమే, అని రఘువంశము-8 సర్గ 68 శ్లోకము. మదిరాక్షి—ఖంజన మను పిట్ట వంటి కన్నులు గలది యనియు నర్థము చెప్పనగు; సజ్జననావికుండు-సత్పురుషుఁడను పడవఁ దోలువాఁడు; సారంగాక్షుల ......చోఱగములన్; సారంగాక్షుల-జింకకన్నులవంటి కన్నులుగల స్త్రీలయొక్క; చూపు - చూడ్కు లనెడు; చోఱగములన్-మత్స్యముల గుంపులయందును; ఇచట "చొఱ్ఱగములన్" అని పాఠాంతరము గలదు; చొఱ్ఱ, చోఱ, రెండును సమానార్థకములు; రూపాంతరములు; ప్రాచీన ముద్రితగ్రంథములందు 'చోఱగము' లనియే యున్నది; 'ప్రామినుకులదొంగఁ బాతాళకుహరంబు చొఱఁబాఱి చీఱిన చోఱ వీవ' అను ప్రయోగ మీగ్రంథమునఁ బ్రథమాశ్వాసమున నున్నది; 'చోఱ' యనుపదము నాతికటువుగా నుండుటచే నాపాఠమే సరసంబని తోఁచెడి; చన్గొండలన్-చన్నులనెడు కొండలయందును; మోహదుర్వారావర్తములన్—మోహ-భ్రాంతి

యనెడు; దుర్వార-తొలగించుట కశక్యము లగు; ఆవర్తములన్ - సుళ్లయందును; మునింగి—; దరిన్-గట్టును; చేరన్ రాక-చేరనియ్యక; ఉప్పొంగు-విజృంభించు; సంసారాంభోనిధిన్-సంసార మనెడుసముద్రమును; సత్క్రియా తరణిన్-సత్కర్మము లనెడు పడవచేత; నిశ్శంకన్-నిర్భయముగా; సముత్తీర్ణుడై దాఁటి; ఈ పురద్వీపమున్ - ఈపట్టణ మనెడుదీవిని; (అనఁగా స్వర్గము ననుట); చేరును-చొచ్చును; ఆలంకారము-సావయవరూపకము.

క. అని నాకపురమహత్తము
వనితకుఁ దెలుపును హర్ష వశమానసుఁడై
దనుజకులవైరి చని యొ
య్యనఁ గాంచనమేదినీధరాగ్రశ్రోణిన్. 101

(వ్యా) నాకపుర-స్వర్గముయొక్క; కాంచనమేదినీధరాగ్రశ్రోణిన్ - మేరు పర్వతశిఖరప్రదేశములందు; 'దనుజకులవైరి' అనుకర్తృపదము 103-వపద్యమునందలి 'చనుదెంచెన్' అను క్రియాపదముతో నన్వయము.

చ. పతంగవిభుండు మింటిపయి భంజలికా మురళీ సుడాల ప
ల్లితముల రా నెదుర్పడినఖేచరవర్గము లోసరించి య
ద్భుతముగ ప్రొక్క లేనగవుతోఁ గనుఁగొంచు వదాన్యనైచికీ
శితఖురటంకచంద్రకిత సిద్ధసరిత్తటమార్గసీమలన్. 102

(వ్యా) పతగవిభుండ-గరుత్మంతుఁడు; భంజలికామురళీసుడాలవల్లితములన్-ఈ పేరులు గల గమనభేదములతో; రాన్-రాఁగా; ఎదుర్పడిన-ఎదురుగా వచ్చిన; ఖేచరవర్గము-దేవతలగుంపులు; ఓసరించి-ఒదిగి; ప్రొక్కన్ - నమస్కరింపఁగా; లేనగవుతోఁ గనుఁగొంచున్-మందహాసముతో వీక్షించుచు; 'దనుజకులవైరి' అను పూర్వపద్యమందలికర్తృపదముతో నన్వయము; వదాన్య.....సీమలన్— వదాన్యనైచికీ - కామధేనువుయొక్క; (వదాన్య-ఈవి, నైచికీ-ఆవు); శిత-వాఁడి యగు; ఖుర-గిట్టలనెడు; టంక-ఉలిచేత (ఆయుధముచేత); చంద్రకిత-గుండ్రమగు చిన్నపల్లములుగా నేర్పఱుపఁబడిన; సిద్ధసరిత్-ఆకాశగంగయొక్క; తట-తీరమందలి; మార్గసీమలన్-మార్గప్రదేశములందు; పైపద్యములోని 'చనుదెంచెన్' అను క్రియాపదముతో నన్వయము.

క. సరసబిసవిరముహురా
హారణోద్ధురహంససంసదారవదీర్ఘి
కరణచణగంధవహములు
శరీరములసేద దేర్ప జనుదెంచె రహిన్. 103

(వ్యా) సరస.....గంధవహములు—

సరస-రసవంతములైన; బిసవిసర-తామరతూడులయొక్క సమూహములను; ముహుః-మాటిమాటికి; ఆహరణ - గ్రహించుట చేత; తినుటచేత నని యర్థము; 'ముహుర్ముద్ధరణ' అనియు పాఠము కలదు. అద్దానికిని నిదియే యర్థము. ఉద్ధుర-చెలరేగుచున్న; హంససంసత్-హంసల సమూహముయొక్క; ఆరవ-ధ్వనులను; దీర్ఘి కరణ - పొడిగించుటయందు; చణ-సమర్థములయిన; గంధవహములు-వాయువులు; శరీరములసేద దేర్పన్-తమదేహములయందలి శ్రమములఁ బోఁగొట్టఁగా; రహిన్-విలాసముతో; చనుదెంచెన్-వచ్చెను; తాత్పర్యము సుగమము.

'అని నాకపుర మహత్త్వము' అనుపద్యము మొద లీపద్యమువఱకు నొకచే యన్వయము గాన విశేషక మని యెఱుంగునది.

శా. సమ్మర్దక్షమ ధీనిబంధనవిధాసంక్రందానాచార్య శూ
రమ్మన్యాచలవజ్రపాత జగతీరక్షాంబుజాక్ష శర
ధ్యమ్మార్గస్థ దశాస్యరాజ్యసమసహ్యప్రోద్భవాతీరభా
గుమ్మత్తూరుశివంసముద్రపురవప్రోన్మూలనాడంబరా. 104

(వ్యా) సమ్మర్దక్షమ—సమ్మర్ద-యుద్ధమును; క్షమ-ఓర్చువాఁడా; (అనఁగా యుద్ధమునందు వెనుదీయనివాఁ డనుట); దీని... చార్య—ధీనిబంధనవిధా-బుద్ధిప్రసరణవిధానంబునందు; సంక్రందనాచార్య-ఇంద్రునిగురు వగు బృహస్పతివంటివాఁడా; (అనఁగాఁ బ్రజ్ఞావిశేషంబున బృహస్పతికి సమానుఁ డనుట); శూర.....వజ్రపాత-శూరమ్మన్య-శూరులని తమ్ముభావించుకొనువారనెడు; అచల-పర్వతములకు; వజ్రపాత-వజ్రాయుధపుదెబ్బ యైనవాఁడా; శూరమ్మన్యుఁడు-తాను శూరుఁడు కాకున్నను దన్ను శూరుఁడని తలఁచుకొనువాఁడు; దీనికి రూపాంతరము 'శూరమాని'; జగతీరక్షాంబుజాక్షా—జగతీ-లోకములను; రక్షా-కాపాడుటయందు; అంబుజాక్షా - విష్ణువువంటివాఁడా; శరధ్య.....నాడంబరా—; శరధి-సముద్రముయొక్క; అమ్మార్గస్థ (అప్ + మార్గ)నీళ్ల మధ్యమునందున్న; దశాస్యరాజ్య-రావణునియొక్క రాజ్యమునకు;

అనఁగా లంకాపట్టణమునకు; సమ-తుల్యమైన; సహ్యప్రోద్భవా-సహ్యాద్రియందుఁ బుట్టిన) కావేరీనదియొక్క; తీరభా-గట్టునం దుండెడు; ఉమ్మత్తూరు శివంసముద్ర పుర—; ఉమ్మత్తూరు, శివంసముద్రము అను పట్టణములయొక్క; వప్ర-ప్రాకారము లను; ఉన్మూలన-పెళ్లగించుటయొక్క; ఆడంబరా-విజృంభణము గలవాఁడా.

క. తిరుమలదేవీవల్లభ
కరుణామయహృదయ రాజకంఠీరవ యీ
శ్వరనరసభూపురందర
వరనందన బాసెదప్ప వగరండాంకా. 105

(వ్యా) భూపురందర-భూమికి నింద్రుఁడు, అనఁగా మహీపతి; బాసెదప్ప వరగండాంకా-కృష్ణరాయనికి "భాషగెతప్పవ రాయగండ" అను బిరుదము గరుదని యొక శాసనమువలన దెలియువచ్చెడి. (దీనికి ఆడినమాటను దప్పడని) శిక్షించువాడని యర్థము చెప్పవచ్చును.

స్రగ్ధరా

నాగమాంబాధిభూనారసింహాత్మజా
భోగలీలాపరాభూతసంక్రందనా
త్యాగవిద్యానిషద్యాయితప్రాభవా
సాగరాంతక్షమాసంపదేకాస్పదా. 196

(వ్యా) నాగమాఁబా.....త్మజా—నాగమాఁబా-నాగమాంబయను రాణికి; ఆధిభూ-అభిపతియయిన, అనఁగా భర్తయగు; 'అధిభూర్నాయకో నేతా' అని యమరుఁడు; నారసింహ-నరసింహరాజుయొక్క; ఆత్మజా-కుమారుఁడా;భోగ.....సంక్రందనా—భోగలీలా-భోగవైభవములచేత; పరాభూత-తిరస్కరింపఁబడిన; సంక్రందనా-'పరాభూతసంక్రందనా'అనుటచేఁగృష్ణుఁడుయుద్ధమునదేవేంద్రునిజయించుట ధ్వనించెడు. దేవేంద్రుఁడు గలవాఁడా; అనఁగా భోగమున దేవేంద్రుని నతిశయించినవాఁ డనుట; త్యాగ.....ప్రాభవా — త్యాగవిద్యా - ఇచ్చుటయును విద్యకు; నిషద్యాయిత-ఆఁగడివలె నాచరించుచున్న; ప్రాభవా-మహిమగలవాఁడా; 'ఆపణస్తు నిషద్యాయాం' అని యమరుఁడు; అనఁగాఁ గృష్ణదేవరాయల మహిమమునుండి యితరులు త్యాగని ద్యను నేర్చుకొందురని భావము; సాగ.....దేకాస్పదా—సాగరాంత-సముద్రములే యెల్లలుగాఁగల; క్షమా-భూమియొక్క; సంపత్-ఐశ్వర్యములకు; ఏకాస్పదా-ముఖ్య స్థానమైనవాఁడా; అనఁగా సముద్రలవఱకుఁ గల సర్వభూముల కధిపతియై మహై శ్వర్యసంపన్నుఁ డనుట.

ఈవృత్తము ప్రసగ్విణి.

లక్షణము-ప్రతిపాదమును నాలుగు ర గణములును మూఁడవ గణము మొదటి యక్కరము యతిస్థానమును గలది.

## గద్యము

ఇది శ్రీమదు మామపేశ్వరవరప్రసాదలబ్ధ సారసారస్వతాభినంది
నందిసింగయామాత్యపుత్త్ర కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ
తిమ్మయనామధేయ ప్రణీతంబైన పారిజాతాపహరణం
బను మహాప్రబంధంబునందుఁ
ద్వితీయాశ్వాసము.

## వ్యాఖ్యాత్మ గద్యము

ఇది శ్రీ పరమేశ్వరీసనాథ నిరంతరభజన నాగపూడి గ్రామాభిజన
భారద్వాజగోత్ర సామగబ్రాహ్మ్యాయణసూత్ర పవిత్రచరిత్ర
యజ్ఞేశ్వరార్యపుత్త్ర సూక్తిపరితోషి తార్య కుప్పుస్వా
మ్యార్యప్రణీతంబైన పారిజాతాపహరణ
మహాకావ్య వ్యాఖ్యావికాసం బగు
పరిమళోల్లాసంబునందుఁ
ద్వితీయాశ్వాసము.

# శ్రీరస్తు

# పారిజాతాపహారణము

## తృతీయాశ్వాసము

క. శ్రీమహితగేహ యుత్కల
భూమీధవదర్పహరణభుజసార సుధా
ధామకులజలధికౌస్తుభ
రామాపాంచాల కృష్ణరాయన్నృపాలా. 1

(వ్యా) శ్రీ-సంపదలచేత; మహిత-పూజితమైన, గౌరవింపఁబడిన; గేహ-గృహము గలవాఁడా; ఉత్కల.... ...సార—ఉత్కలభూమీధవ - ఉత్కల దేశపు రాజుయొక్క; దర్ప-గర్వమును; హరణ-పోగొట్టిన; భుజసార - భుజబలము కలవాఁడా; సుధా.....కౌస్తుభ—సుధాధామ - చంద్రునియొక్క; 'ద్వయోస్తు గౌర్న పుంస్యర్చి స్తేజోధామమహోవిభా' ఆని యమరుఁడు; కుల-వంశమనెడు; జలధి - సముద్రమునకు; కౌస్తుభ-మహావిష్ణువుయొక్క కౌస్తుభమువంటివాఁడా; అనఁగాఁ జంద్రవంశ కులతిలకుఁడా యనుట; రామాపాంచాల—రామా - (రసికురాండ్రగు) యువతులకు; పాంచాల - పాంచాలుఁ డనుపేరు గల కామశాస్త్రోక్తజాతిపురుషుఁడా; అనఁగాయువతులను సంతసింపఁజేయువాఁడని భావము; కృష్ణరాయన్నృపాలా-కృష్ణరాయమహీపతీ.

పురుషజాతులు నాలుగు. పాంచాలుఁడు, కూచిమారుఁడు, భద్రుఁడు, దత్తుఁడు, అని పాంచాలపురుషలక్షణము :—

"దేవతాగురుపూజలఁ దేలువాఁడు, ఏకపత్నీవ్రతుండు వివేకశాలి
దానమును నుబ్బువిద్యయుఁ దనరువాఁడు, పురుషవర్యుఁడు పాంచాలపురుషుఁ డగును."

—అని కామకళానిధి.

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
వరున కిట్లను నమ్మౌనివల్లభుండు

గగనగంగాప్రతీరోపకంఠభూమి
సల్లనల్లన నేతెంచు నవసరమున. 2

(వ్యా) ఉపకంఠభూమిఁ-సమీపప్రదేశమునందు.

ఉ. అంతకు మున్న నారదమహామునిచే మఘవుండు కంసదై
త్యాంతకురాక దా నెఱిఁగి యభ్రమువల్లభు నెక్కి సంభ్రమా
క్రాంతమనస్కుఁ డై యెదురుగాఁ జనుదెంచె జయంతుఁడుం దిశా
కాంతులు మేనకాదిగణికానివహంబులు వెంటఁ గొల్వఁగఁ. 3

(వ్యా) మఘవుండు-ఇంద్రుఁడు; అభ్రమువల్లభుఁ-ఐరావతమును; (అభ్ర
మువు-ఐరావతముభార్యపేరు); జయంతుఁడు-ఇంద్రుని కుమారునిపేరు; దిశాకాంతులు-
అగ్నియమవరుణాదిదిక్పతులు; గణికా-వేశ్యలు.

చ. అమరవిభుండు దూరమున నంబుజనాభునిఁ గాంచి సంభ్రమో
ద్గమమునఁ జేతియంకుశముఖంబునఁ గుంభము లూఁది కుంచితా
గ్రిమచరణంబున న్మదకరిఁ డిగి యంసవిలంబికల్పచే
లము నడుమ న్బిగించుచు నిలానిహితాత్మశిరఃకిరీటుఁ డై. 4

(వ్యా) అంకుశముఖంబునఁ-అంకుశముయొక్క కొనచేత; కుంభము లూఁది-
ఐరావతముయొక్క కుంభస్థలముల నదిమి; (అనఁగాఁ దాను దిగుటకై యైరావతమున
కించుక పాదమును వంచుటకై చేసినసజ్జ); కుంచితా.....చరణంబునఁ-
కుంచిత-వంపఁబడిన; అగ్రిమచరణంబునన్-ముందటికాలివేన; అంస-మూఁపునఁదు;
విలంబి-వ్రేలుచున్న; కల్పచేలము-కల్పవృక్షపుఁబట్టుతోఁ జేయఁబడిన వస్త్రమును;
నడుమఁ బిగించుచుఁ-నడుమునందుఁ గట్టుచు; ఇలా.....కిరీటుఁడై-ఇలా-
భూమియందు; నిహిత-ఉంచఁబడిన; ఆత్మశిరఃతనశిరస్సునందలి; కిరీటుఁడై - కిరీ
టము గలవాఁడై; నమస్కరించి యనుట; ఏనుఁగుపైఁగూర్చున్నవారు దిగవలసినప్పుడు
దిగుట కనుకూలముగా నయ్యేనుఁగు మోఁకాలించుట యనఁగా ముందటిపాదము నించుక
వంచుట స్వభావము.

(వి) పూజ్యులు వచ్చినప్పుడు వారికంటెను జిన్నవారు లేచి ప్రత్యుత్థానము
చేసి మూఁపున వ్రేలుచున్న యుత్తరీయంబును నడుమున బిగించికట్టుచు నతనిపాదం
బులు శిరంబు సోఁక రెండుచేతులం బట్టుకొని స్వనామోచ్చారణపురస్సరంబుగాఁ బ్రణా

మంబు చేయుట యార్యధర్మము. దీనివలనఁ జిన్నవారికి శ్రేయోభివృద్ధి కలుగును.

అలంకారము—పర్యాయోక్తి.

చ. జడిగొని సమ్మదాశ్రుకణజాలము లొల్కఁగ రోమహర్షముల్
బడిబడి మేనఁ బాదుకొన భక్తి నివేశతరంగితాత్మఁ డై
యడుగులమీఁద వ్రాలె దివిజాగ్రణి తత్కళలంబు నెమ్మితో
నడిగెడురీతి మౌళికుసుమాగతషట్పదపంక్తి మ్రోయఁగన్. 5

(వ్యా) జడిగొని -ఎడతెగక, అధికముగాననుట; సమ్మదాశ్రుకణజాలములు-ఆనందబాష్పబిందుబృందములు; ఒల్కఁగ-చిందఁగా; రోమహర్షముల్ - సంతోష సూచకమగు పులకలు; బడిబడి - పైపైని; మేనన్ - దేహమునందు; పాదుకొనన్ - నిండఁగా; దివిజాగ్రణి-దేవేంద్రుఁడు; తత్కళలంబున్ - శ్రీకృష్ణుని క్షేమమును; నెమ్మితోన్-ప్రీతితో; మౌళి...పంక్తి—మౌళి-శిరస్సునందలి; కుసుమ-పుష్పములను గుఱించి; ఆగత-వచ్చిన; షట్పదపంక్తి-తుమ్మెదలవరుస; మ్రోయఁగన్-శబ్దింపఁగా: భక్తినివేశతరంగితాత్మఁడై-భక్తిని బొందుటచేత నాందోళితమగుమనస్సుకలవాఁడై; అడుగులమీఁద వ్రాలెన్-నమస్కరించె ననుట.

అలంకారము-ఉత్ప్రేక్ష.

ఉ. ఆదనుజాపహర్తయు భుజార్గళము ల్వెసఁ జూఁచి యంచితా
మోదవికాసవన్న యనముగ్ధసరోరుహపంక్తిఁ బూజ ల
ర్యాదరలీలఁ జేయునమరాధిపుఁ గౌఁగిటఁ జేర్చె నూతనాం
భోదము సానుమచ్ఛిఖరము ప్రభసంబునఁ గప్పుకైవడిన్. 6

(వ్యా) ఆదనుజాపహర్తయున్-ఆ కృష్ణుఁడును; అంచితా.....పంక్తిన్—అంచిత-ఒప్పిన; ఆమోద-సంతోష మనెడు వాసనచేత; వికాసవత్ - ప్రకాశముతోఁ గూడిన; వికసించుటతోఁగూడిన యనియు నర్థము; నయన-కన్నులనెడు; ముగ్ధ-మనోహరమైన; సరోరుహపంక్తిన్-తామరలవరుసచేత; అనఁగా సంతోష మనెడువాసనచేతఁ బ్రకాశమనెడు వికసనము గలిగిన నయనము లనెడుతామరలచేత ననిభావము;పూజలు-సపర్యలను; ఆదరలీలన్-మిక్కిలిగౌరవముచే; చేయునమరాధిపున్ - చేసెడు దేవేంద్రుని; నూతనాంభోదము-క్రొత్తమేఘము, నల్లని మేఘమనుట; సానుమచ్ఛిఖరమున్-పర్వతశృంగమును; రభసంబునన్-వేగముతో; కప్పుకైవడిన్-కప్పునట్లు; భుజా

ర్గళమల్-గడియలవలె నిడుదలగు బాహువులను; వెసన్-త్వరతో; చాఁచి-ప్రసరింపఁ జేసి; కౌఁగిటఁజేర్చెన్-ఆలింగనము చేసుకొనెను.

అలంకారములు-'అంచితా——పంక్తి' అనుచో శ్లేషోత్థాపితరూపకము.
'నూతనాంభోదము...కప్పుకైవడిన్' అనుచో నుపమ.

మ. అనలుం డంజలి సేసె నంతకుఁడు సాష్టాంగంబు గావించె ప్రొ
క్కె నిఋాచారి ప్రచేతసుండు దెలచెం గేల్మోడ్చె సారంగవా
హనుఁ డర్థేశుఁడు వందనం బిడియె నీహారాంశుకోటీరుఁడుఁ
వినతుం డయ్యె యదుప్రవీరునకు నుద్వేలప్రమోదంబునన్. 7

ఈపద్యమునఁదు దిక్పాలకులువరుసగాఁగృష్ణుని నమస్కరించుట వర్ణింపఁబడినది.

(వ్యా) ఉద్వేలప్రమోదంబునన్ - అపారమైనసంతోషముతో; అనలుండు-అగ్ని; అంతకుఁడు-యముఁడు; సాష్టాంగముగావించెను-సాష్టాంగముగానమస్కరించెను; సాష్టాంగము లెవ్వి యన—

శ్లో. ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా
పద్భ్యాంకరాభ్యాం జానుభ్యాం ప్రణామోఽష్టాంగ ఉచ్యతే.

నిఋాచారి-రక్కసుఁడు; నైర్ఋతుఁడు; ప్రచేతసుండు-వరుణుఁడు; తెలచెన్ - నమస్కరించెను; సారంగవాహనుఁడు-జింక వాహనముగాఁ గలవాఁడు; వాయువు; కేల్మోడ్చెన్-అంజలిచేసెను; అర్థేశుఁడు-ధనాధిపతి; కుబేరుఁడు; నీహారాఁశుకోటీరుఁడు-చంద్రునిఁగిరీటముగాఁగలవాఁడు-ఈశానుఁడు; వినతుఁడయ్యెన్-నమస్కరించెను.

అలంకారము-రత్నావళి.

శా. వారిం జూచి రథాంగపాణి సరసవ్యాహారలీల న్దర
స్మేరాపాంగవిలోకన క్రియల సంప్రీతాత్ముల జేసి గో
త్రారీ రమ్మ గజమ్మ నెక్కు మని నాగారాతిపై నెక్కఁ దా
రారంభాకరచామరానిలము మార్గశ్రాంతిఁ దూలింపఁగన్. 8

(వ్యా) రథాంగపాణి - చక్రహస్తుఁడగు; కృష్ణుఁడు; వ్యాహార-పలుకులు; 'వ్యాహార ఉక్తిర్ల పితం' అని యమరుఁడు; దరస్మేర-మందహాసముతోఁగూడిన;స్మర ద్భ్రూపక్షతారంయత్తత్స్మేరమితికథ్యతే'అనిస్మేరలక్షణము; అపాంగవిలోకనక్రియలన్-

క్రేఁగంటిచూపు లనెడివ్యాపారముచేత; సంప్రీతాత్ములఁజేసి-సంతోషపఱచి; గోత్రారీ-పర్వతవిరోధియగు నింద్రుఁడా; తారారంభా-తార,రంభ యనెడు నమరవేశ్యలయొక్క; కర-చేతులయందలి; చామర-చామరములనుండి పుట్టిన (అనఁగా వీచుటవలనఁ బుట్టిన); అనిలము-వాయువు;మార్గక్రాంతిన్-మార్గాయాసమును; తూలింపఁగన్ - బోఁగొట్టఁగా; నాగారాతిపై నెక్కెన్-గరుడునిమీఁద నెక్కెను.

క. తక్కిన దిశాధినాథులు
నెక్కిరి నిజవాహనముల నెసఁగె హుడుక్కా
ధక్కాపటహధ్వానము
లక్కజముగఁ బొంగి నింగి యఱచినభంగిన్. 9

(వ్యా) హుడుక్కాధక్కా-ఇవి వాద్యవిశేషములు; పటహ-తప్పెట యను వాద్యవిశేషము; (వీనియొక్క); ధ్వానములు-శబ్దములు; అక్కజముగన్ -ఆశ్చర్యముగా; పొంగ-అతిశయించి; నింగి-ఆకాశము; అఱచినభంగిన్-కూఁతవెట్టిన విధమున; ఎసఁగెన్-అతిశయించెను; అనఁగా నీ వాద్యవిశేషరవములు మిన్ను ముట్టెను.

అలంకారము-సంబంధాతిశయోక్తి.

ఉ. ఆయెడ సిద్ధకింపురుషయక్షవసుప్రముఖామరావళిం
బాయు తొలంగు మంచు శతమన్యుఁడు సందడి వో బరాబరు
ల్సేయఁగ నల్లనల్ల నతసీకుసుమాసితదేహుఁ డేగె వై
హాయసవీథి నారదముఖామరసంయమి కీర్తనీయుఁ డై. 10

(వ్యా) ఆయెడన్-అప్పుడు; పాయు, తొలంగుము, అంచున్-దారితీయుఁడు, తొలఁగుఁడు, అని కేకలువేయుచు; శతమన్యుఁడు-ఇంద్రుఁడు; సందడివోన్-సమ్మర్దము లేకుండునట్లు; బరాబరుల్సేయఁగన్-హెచ్చరికలు సేయఁగా; అల్లనల్లన్ - మెల్లమెల్లఁగా, అనఁగా మందగమనముతో. అతసీకుసుమాసితదేహుఁడు-అతసీకుసుమ-నల్లనిసెపువ్వులవలె; అసితదేహుఁడు-నల్లనిదేహముగలవాఁడు (కృష్ణుఁడు); వైహాయసవీథిన్-ఆకాశమార్గమునందు; ఏగెన్-పోయెను.

ఉ. అప్పుడు శౌరిఁ జూచుప్రమదాతిశయంబు హృదంతరంబులం
జిప్పిల సంభ్రమించి కయిసేయుతెఱం గయథాతథంబు గాఁ

గుప్పనఁ గూరి యొండొరులఁ గూడఁగ నీక కడంగి వేలుపుం
గప్పురగంధు లెక్కి ధగద్ధగితోన్నతహర్మ్యరేఖలన్. 11

ఈ పద్యము మొదలు 21వ పద్యమువఱకు నమరరమణీమణులు కృష్ణస్వామిని దర్శనముచేయు వేడుకలు వర్ణింపఁబడినవి.

(వ్యా) చూచు-దీనికిఁ గర్త కప్పురగందులు; అనఁగాఁ జూడవలయు ననెడు; ప్రమదాతిశయంబు-ఔత్సుక్యము; చిప్పిలన్-నిండఁగా; కయిసేయు తెఱంగు-అలంకరణరీతి; అయథాతథంబుగాన్-తాఱుమాఱుగా; యథాతథము-సత్యమైనది, అనఁగా ఋజుసరణి; 'యథార్థంతు యథాతథమ్' అని యమరుఁడు; కప్పనఁగూరి-గుంపులు గూడి; వేలుపుంగప్పురగందులు-సురకామినులు;(కప్పురగంధి-కర్పూరగంధిశబ్దభవము; అనఁగా ఘనసారమువంటి సువాసన గలది).

చ. అలఁదినచందనంబు వృథ యౌఁ జెమరింపఁగ సమ్మదాశ్రులన్
దొలఁచినయట్లు వోయెడుఁ గనుంగవకాటుక బేటు లెత్తుఁ జె
క్కుల మకరీవిలాసము గగుర్పొడువ న్హారిఁజూచువేళ నో
చెలి కయిసేయకమ్మ యని చేడియ యొక్కతె పిల్చె నెచ్చెలిన్. 12

(వ్యా) హరిఁ జూచువేళన్—; అలఁదినచందనంబు-గందపుఁబూఁత; చెమరింపఁగన్, వృథయౌన్, అని యన్వయము; అనఁగాఁ జెమర్చుటవలనఁ గందపుఁబూఁత చెడిపోవునని భావము; కనుంగవకాటుక; సమ్మదాశ్రులన్ - ఆనందబాష్పములచేత; తొలఁచినయట్లు-తుడిచినట్లు; పోయెడున్-వ్యర్థమగును; చెక్కులన్, మకరీవిలాసము—చెక్కిళ్ళయందు లిఖియించన మకరికాపత్రరచన; గగుర్పొడువన్, పేటులెత్తున్ - రోమాంచములు గలుగుటచేఁ బెళ్ళుగా లేచిపోవును; 'కావనన్' అనుపద మిట నధ్యాహార్యము; ఓచెలి-ఓసఖీ; కయిసేయకమ్మ-అలంకరింపవలదమ్మా; ఇందలి 'కయిసేయకమ్మ' అనుపదము తనకునలంకరింపవలదని సఖితోఁ జెప్పినట్లయినను, 'నీ వలంకరించికొనకుము' అని తన నెచ్చెలితోఁ జెప్పినట్లయినను సూహింపఁదగియున్నది.

ఈ పద్యమునందు సురతరుణులు మహాపురుషలక్షణ లక్షితుండగు కృష్ణునిఁ జూచునపుడు తమకు స్వేదోద్గమము మున్నగు సాత్త్వికోదయములు నిక్కముగాఁ గలుగఁగలవని నిశ్చయించిన తెఱంగు సూచింపఁబడినది.

ఇట సాత్త్వికభావలక్షణములు వివరింపఁబడుచున్నవి.

సత్త్వమనఁగా —

క. పరగత సుఖదుఃఖాదుల, నరయఁగ భావించి యట్ల యఱరుట సత్త్వ
స్ఫురణము తద్భవభావము, లరయఁగ సాత్త్వికములయ్యెనని యెట్లన్నన్.

—అని కావ్యాలంకార సంగ్రహము.

సాత్త్విక భావము లెనిమిది·—

శ్లో. స్తంభః ప్రళయరోమాఁచౌ స్వేదోవైవర్ణ్యవేపథూ,
అశ్రువైస్వర్య మిత్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః.

వీని లక్షణములు :

ఉ. స్తంభ మచంచలత్వ మవశత్వముగుం బ్రళయంబు దృగ్జలో
జ్జృంభణమశ్రునోఁ జెమట స్వేదము గద్గదవాక్యవైఖరీ
గుంభము విస్వరత్వము తగుం బులకం బన రోమహర్షణా
రంభము కంపమౌ వడఁకు రామకుఁ బాండురుచుల్వివర్ణతల్.

—అని కావ్యాలంకార సంగ్రహము.

చ. వనిత యొకర్తు మున్కొని గవాక్షతలంబున నింతు లుండుటం
గనుఁగొనఁ జోటు లేమి నొక కార్యము పేరిట బాలనోర్తు వం
చనఁ దొలఁగంగఁ బిల్చి రభసంబునఁ దత్సతిజాలకంబు చే
కొని హరిఁ జూచెఁ గేకిసలు గొట్టుచు బోటులు దాని నవ్వఁగన్. 13

(వ్యా) మున్కొని-తనకంటె మున్నుగాఁ జని; గవాక్షతలంబునన్-కిటికీ యందు; ఇంతులుండుటన్ - ఇతరవనిత లుండుటవలన; కనుఁగొనన్ - చూచుటకు (శ్రీకృష్ణుని దాను జూచుట కనిభావము); చోటులేమిన్-స్థలములేనికారణముచే; వనిత యొకర్తు-ఒక మగువ; ఒక కార్యము పేరిటన్-ఒకానొకపనినెపమున (ఏదో యొక పని యున్నదని కల్పించి యనుట); బాలన్, ఓర్తున్ - ఒక పిన్నవయసు పడుచును; వంచనన్-కపటముతో; తొలఁగంగన్; పిలిచి-దూరముగా నుండి యిటురావే యని పిలిచి; రభసంబునన్ - వేగముతో, తటాలున; (పరువిడి యనుపద మధ్యాహార్యము); తత్సతిజాలకంబున్-అంతవఱకు నా పడుచు నిలిచియుండిన గవాక్షభాగమును; చేకొని-పట్టుకొని; (అనఁగా నా పడుచు పట్టుకొనియుండిన గవాక్షపుఁగమ్మ్మలను బట్టుకొని); బోటులు - తక్కినయువిదలు; కేకిసలుగొట్టుచున్ - చప్పటలుకొట్టుచున్, దాని నవ్వఁగన్-ఏమఱిపోయినయాపడుచును గేలిసేయఁగా; హరిఁజూచెన్, అని యన్వయము.

(వి) ఇక్కడ 'బాలన్' అను పదముచే వందనార్హా యగు మగ్ధ యని యెఱుంగునది ప్రౌఢయయ్యేనేని నావనిత చేసినతంత్రమునకు లోఁబడియుండదుగదా.

బా—పదియాఱు సంవత్సరములకు లోఁబడిన వయసుగల కన్యక; ముప్పది వత్సరముల వఱకు యువతి (తరుణి) యనియు నేఁబదియయిదు వత్సరములవఱకుఁ బ్రౌఢయనియు నామీఁదట వృద్ధయనియు సంజ్ఞలు.

దీనికిఁ బ్రమాణము:—

యావత్ షోడశసంఖ్య వబ్ద ముదితా బాలా తత స్త్రింశతం
తావత్స్యా త్తరుణీతిబాణవిశిఖై స్సుఖ్యాతు యావదృవేత్
సా ప్రౌఢే త్యభిధీయతే కవివరై ర్వృద్ధా త దూర్ధ్వం స్మృతా
నింద్యా కామకలాకలాపవిధిషు త్యాజ్యా సదా కామిభిఃఁ

అలంకారము.—పరికరము.

ఈ పద్యమునందు హాస్యరసము మనోహరముగా వర్ణింపఁబడినది.

ఉ. కాళియభేదిఁ జూచుతమకంబున మజ్జన మూడి యాడి నీ
లాలక యోర్తు గంధసలిలార్ద్రికచంబులు చన్నుదోయిపై
వ్రాలిస సందిటం బొదివి రాజపథంబున కేగుదెంచె గో
పాలకమూర్తిఁ గాని శిఖబర్హము కానుక దెచ్చెనో యనన్. 14

(వ్యా) నీలాలకయోర్తు-నల్లనికురులుగల యొకవనిత; కాళియభేదిఁ జూచుతమకఁబునన్-శ్రీ కృష్ణునిఁ జూడవలయునను కౌతుకముతో; మజ్జనమూడియాడి-తనివిదీఱ స్నానముచేసి; ఆడి, ఆడి-పీప్సయందు ద్విరుక్తిఃఁ గంధసలీలార్ద్రికచంబులు-పరిమళోదకముచేఁ దడిసిన వెండ్రుకలను; సందిటఁబొదివి-సందిలియం దిఱికించికొని; శిఖిబర్హము - నెమలిపింఛమును; శ్రీ కృష్ణమూర్తిని 'గోపాలకమూర్తిని' యని చెప్పుటచే నాతనికిఁ బ్రియమగు శిఖిర్హమును గానుక దెచ్చుట చమత్కారము.

'నీలాలక' యనుపదము సాభిప్రాయము.

అలఁకారములు—పరికరము—ఉత్ప్రేక్ష.

ఉ. ఉన్నతసౌధ మెక్కి యనఘాతోదరి యొక్కతె వద్మనాభుఁ జూ
డ న్నిజదేహపల్లికఁ గడల్కొను సాత్త్వికలీలఁ జూచు నా
పన్న సఖీజనంబు గని సౌధశిఖాగమనక్రమంబనం
గన్నియలార మే న్పడలెఁ గంటి నాకని బొంకె నేర్పునన్. 15

(వ్యా) అవృతోదరియొక్కతె-అసత్యమగునడుము గలది; అనఁగా మిక్కిలి సన్నమగు నడుముగలదని భావము-అన్యతశబ్దమిచ్చుటఁ గృశార్థకము; నిజదేహవల్లికన్-తీఁగవలెఁ గోమలముగానుండు తనశరీరమందు; కడల్కొను-అతిశయించిన; సాత్త్విక లీలన్-సాత్త్వికవిలాసమును; ఆసన్నసఖీజనంబున్-దగ్గఱిన చెలికత్తియల మొత్తంబును; సౌధశిఖాగమనశ్రమంబునన్-మేడపై కెక్కుటవలనియాయాసముచేత; మేన్బడలెన్-శరీర మలసటఁ జెందెను; ఇచట గ్లాని యను సంచారిభావము.

'బొంకెన్' అని చెప్పుటచేత 'అవహిత్థ' యను సంచారిభావ మరయునది. అవహిత్థ యనఁగా నాకారగోపనము. "బొంకెన్" అని యుండుటచే "అన్యతోదరి" యను పదము సాభిప్రాయము.

అవహిత్థాతు లజ్జాదేర్హర్షాద్యాకారగోపనం' అని ప్రమాణము

అలంకారము - వ్యాజోక్తి.

ఉ. వేడుక నీకె కాని మఱి వేఱొకయింతికి నైనలేదె శ్రో
పాడెద వేల మచ్చర మొకప్పుడు మానక పోయి తీవు పెన్
బ్రోడవు గాన నిన్నె కనుఁబో యతఁ డెవ్వరిఁ జూడఁ డంచు నో
నాడె సపత్ని నొక్కతె మురారిఁ గనుంగొనువేళ నీసునన్. 16

(వ్యా) శ్రోపాడెదవు-శ్రోయుచున్నావు; మచ్చరము-పగ; పెఁబ్రోడవు-మహాప్రౌఢురాలవు; నిన్నెకనుఁబో, అతఁడెవ్వరిఁ జూడఁడు—నిన్నుఁ దక్క నితరుల నేరినిఁ గృష్ణుఁడు చూఁడడుసుమా; ఈ మాటలు కేవల మీర్ష్యాసూచకములు; నోనాడెన్-నొవ్వఁబలికెను; నిందించెనని భావము.

ఈ పద్యమునం దసూయయను సంచారిభావ మరయునది పరోత్కర్షాసహనత్వ మసూయ.

చ. అలికులవేణి యొక్కతె మురారిఁ గనుంగొని శ్రమానుపాటు మై
నెలకొన నున్నచో సడలు నీవిక లేఁజెమ రంటి నిల్పె నం
జలిపరిపూర్ణలాజలను సాధ్వసకంపము దాన చల్లె న
చ్చెలువకు సాత్త్వికోదయము చేసిన మే లిఁక నేమి చెప్పుదున్. 17

(వ్యా) శ్రమానుపోటు-అవశత్వము; (ఇక్కడ స్తంభమను సాత్త్వికభావము); మైనెలకొనన్-దేహమునందుఁగలుగఁగా; సడలునీవికన్ - జాఱినపోకముడిని, లేఁజెమ రంటి-చిఱుచెమ్మట యొడమి; నిల్పెన్-నీవినిఁ బూర్ణముగా జాఱిపోకుండ నిలిపినని

భావము; ఇక్కడ స్వేదమనుసాత్త్వికభావము; ఆంజలిపరిపూర్ణలాజలను-దోయిట నించిన పేలాలను; (మంగళార్థము లాజలను జల్లుటయాచారము); 'అవాకిరన్ బాలలతాః ప్రసూనైరాచారలాజైరినపౌరకన్యాః' అని రఘువంశము; సాధ్వసకంపము-భయముచే బొదమిన వడఁకు; తానచల్లెన్-లాజలను దనప్రయత్నములేకయే స్వయముగాఁ గృష్ణుని పైఁ జల్లెనని భావము.

ఇక్కడ వేపథు వను సాత్త్వికభావము.

క. మోదమునన్నైన రోషభ,యాదులనేనియును గంప మధికింబగుఁ దా
నేదేహిదేహమున నది, మేదిని వేపథువనంగ మెఱయుచునుండున్.

—అని వేపథులక్షణము.

క. మదవతి యొకతె పరాకునఁ
బదాంగదము కంకణముగఁ బాణి దొడిగె న
య్యదువల్లభుఁ గనుఁగొనుచుం
దుది నదియును మేను వొంగి తుత్తుము రయ్యెన్. 18

(వ్యా) మదవతి-మదముగలయొక యంగన (ప్రౌఢవనిత); కామాతిశయము గల యంగనయని భావము; అయ్యదువల్లభుఁ గనుఁగొనుచును-కృష్ణునిఁగాంచుచు; పరాకునన్ - ప్రమాదముచేత; పదాంగదమున్ - కాలియందెను; కంకణముగన్ - కడియముగ (భావించి); పాణిన్, దొడిగెన్ - హస్తమునందు ధరించెను; తుదిన్ - పిదప; అదియున్-పాణియందుఁ దొడిగిన పాదాంగదమును; మేను వొంగి-శరీర ముబ్బి; తుత్తుమురయ్యెన్-తునియలై పగిలిపోయెను; తుత్తుమురు-తుమురు + తుమురు; ఇచట విభ్రమ మను శృంగారచేష్ట వర్ణింపఁబడినది.

విభ్రమమనఁగా మోహపారవశ్యమువలనివేగముచే భూషణములను వ్యత్యస్తముగా నిడుకొనుట విభ్రమలక్షణము :—

త్వరయా హర్ష రాగాదే ర్దయితా గమనాదిషు,
అస్థానే భూషణాదీనాం న్యాసో విభ్రమో మతః

—అని సాహిత్యదర్పణము

ప్రియాగమనవేళాయాం మదనావేశ సంభ్రమాత్,
విభ్రమోగంధ హారాది భూషాస్థాన విపర్యయః

—అని రసార్ణవసుధాకరము

పాదనూపురములను బరాకుచేతఁ గరములందు ధరించుకొనఁగా నవి ధరించు నప్పుడు వదులుగా నున్నను గృష్ణసందర్శనజనితసంతోషాతిశయముచే నెమ్మే నుబ్బఁగా నూపురమును దునియలై పడెనని భావము.

ఈ పద్యమునందుఁ గొన్నిగ్రంథములలోఁ 'గనుఁగొనుడు' అని పాఠాంతరము కనఁబడుచున్నది. దానికంటెఁ గనుఁగొనుచున్ అనుపాఠమే సరసముగాఁ దోఁచెడు.

అలంకారములు-పూర్వార్ధమునం దసంగతియు నుత్తరార్ధమునందుఁ జపలాతిశయోక్తియు. వీనికి సంకరము.

చ. దనుజవిరోధిమీఁద నొకతన్వి కరంబున లాజ లెత్తి చ
ల్లిన నెఱివేణి యీసునబలె న్విరిపూవులఁ జల్లె జల్లె లో
చనములు నమ్మదాశ్రువులఁ జల్లె లలాటము ఘర్మబిందువుల్
చనుఁగవ సల్లె సంభ్రమవశత్రుటి తామలమౌక్తికావళుల్. 19

(వ్యా) తన్వి-సుకుమారాంగి; ఈసునబలెన్-ఈర్ష్యచేతనో యనునట్లు; విరిపూవులన్-వికసించినపుష్పములను; 'విరి' యనుపదమునకుఁ బుష్పమని యర్థమున్నను ఇక్కడ 'విరి' యనుటకు వికసించినయని యర్థముగావునఁ బౌనరుక్త్యములేదని తెలియునది; సంభ్రమ.....కావళుల్—సంభ్రమవశ-తొట్రుపాటుచేత; త్రుటిత - తెగిన; అమలమౌక్తికావళుల్ - స్వచ్ఛమైన ముత్యముల వరుసలు; ఇటు లావనితామణియవయవము లన్నియు నహమహమికతోఁ గృష్ణస్వామి కుపహారములు సమర్పించెనని యామె కౌదవిన సాత్త్వికోదయాదులు చమత్కారముగా వర్ణింపఁబడినవి.

అలంకారము - సముచ్చయము.

చ. జలరుహనేత్రుఁ గాంచి సరసత్వము మీఱఁగ నొక్క వేలుపుం
జిలుకలకొల్కి రాచిలుకచేఁ బిలిపించిన సత్యభామ కా
కలికితెఱంగు శౌరి కడకన్నులసన్నలఁ జూపెఁ గోపకం
దళకలుషాయితాక్షీవలనంబుల నాసతి దన్న దల్పఁగన్. 20

(వ్యా) వేలుపుంజిలుకలకొల్కి—దేవాంగన; రాచిలుకచేన్-(తనపెంపుడు) శుకరాజముచేత; పిలిపించినన్-తన్నురమ్మని చెప్పింపఁగా, అనగామోహాతిరేకముచేఁ దనయొద్దకు రమ్మని తనపెంపుడుఁజిలుకచేఁ గృష్ణునకుఁ జెప్పింపంపెననిభావము; శౌరి-కృష్ణుఁడు, కోప.....వలనంబులన్—కోపకందళ - కోపప్రాదుర్భావముచేత;

అనఁగా మొలచినకోపముచే ననుట; కలుషాయిత-కలఁతఁజెందిన; ఆక్షివలనంబునన్ - కన్నులఁ ద్రిప్పుటచేత; ఆసతి-చిలుకచేఁ జెప్పింపిన యా వేల్పుతొయ్యలి-తన్నుదల్పఁగన్-తన్ను బెదరింపఁగా; ఆకలికితెఱంగు-ఆదేవాంగనచర్యను; కడకన్నులసన్నలన్-క్రీఁగంటిసంజ్ఞలచేత; సత్యభామకున్, చూపెన్, అని యన్వయము.

అనఁగా నొకానొకదేవతాస్త్రీ మోహాతిరేకముచేఁ గృష్ణునిఁ దనచెంతకు రమ్మని పెంపుడుఁజిలుకచేఁ జెప్పింపఁ బె ననియు, నా వృత్తాంతమును గృష్ణుఁడు తనకటాక్ష సంజ్ఞలచే సత్యభామకుఁ జెల్పుచుండఁగా నా దేవతాస్త్రీ యతనిపైఁ గోపించి కన్ను లెఱ్ఱఁజేసికొని కృష్ణునిఁ చుఱచుఱఁజూచి యదల్చెననియు, భావము.

ఈ పద్యమున నున్మాద మను సంచారీభావము.

క. అనిమిషపురజాలకములు
వనితాజనతామయములు వనితలహృదయం
బనురాగరసమయం బ
య్యనురాగము శౌరిమయము నయ్యెడ నయ్యెన్. 21

(వ్యా)అనిమిషపురజాలకములు-అమరావతీపట్టణగృహములందలిగవాక్షములు; వనితాజనతామయములు-స్త్రీజనసమూహముచే నిండినవి; అయ్యెన్, అనుపదముతో నన్వయము.

'వనితాజనితాత్యర్థానురాగాయాంచ యోషితి' —అని యమరుఁడు.

'వనిత' యనఁగా మిక్కిలి యనురాగముఁ బుట్టించు స్త్రీ; వనితలహృదయంబు అనురాగరసమయము, అయ్యెన్, అని యన్వయము.

అనఁగా నా పట్టణమందలి సుందరీమణుల డెందములందుఁ బ్రేమాతిశయంబు నిండెనని భావము.

అయ్యనురాగము, శౌరిమయమున్ అయ్యెన్, అని యన్వయము, శౌరిమయమున్ అయ్యెన్, అనునెడ శౌరిమయముగా నయ్యెనని భావము.

అనఁగా నచ్చటి దేవతాస్త్రీల యనురాగములు శ్రీ కృష్ణునియందే పరఁగెనని భావము.

అనురాగలక్షణము.

" అకురపల్లవకలికాప్రసూనఫలభోగభా గియంక్రమతః
ప్రేమామానః ప్రణయః స్నేహోరాగోనురాగ ఇత్యుక్తా"

ఆలంకారము-ఏకావళి.

పూర్వపూర్వముల కుత్తరోత్తరములు విశేషణము లై యొప్పుట ఏకావళి. ఇట్టి యలంకారముగల శ్లోకము రామాయణమునఁ జూపట్టుచున్నది.

"మహీకృతాపర్వతరాజిపూర్ణా, శైలాఃకృతావృక్షవితానపూర్ణాః
వృక్షాఃకృతాఃపుష్పవితానపూర్ణాః; పుష్పంకృతం కేసరపత్రపూర్ణమ్ "

—సుందరకాండము

చ. కనుఁగొన వేడ్కలం బొడముకాయ్వుల నచ్చర లీసడించుట
ల్వినుచు దరస్మితం బొలయ వెన్నుఁడు రాజపథంబు దాఁటి య
య్యనిమిషనాథుగేహబహిరంగణభూస్థలి డిగ్గె వైనతే
యుని మణిచిత్రవేత్రకరహుంకృతి దిక్కులు పిక్కటిల్లఁగన్. 22

(వ్యా) కాయ్వులన్ - అనురాగములతో (క్రియలతో); ఈసడించుటల్ - (పరస్పరము) నిందించుటలను (కోపించుటలను); దరస్మితంబు-మందహాసము; వీని మాఱువిధములు; స్మితము, హసితము, విహసితము, ప్రహసితము, అపహసితము, అతిహసితము అని. వీని లక్షణములు :-

క. స్మితమును హసితము ననుసీ, ద్వితయము నుత్తమమ నాఁగ దీపిఁచుఁదగన్
స్మితమువికాసకపోలము, మితదర్శితరదనమైన మెఱయు హసితమై.

క. విహసితమునుఁబ్రహసితమును, మహి రెండును మధ్యములుమడిఁబరికింపన్
విహసితము మృదులనినదము: ప్రహసితముశిరఃప్రకంపపరిమితి మరయన్

క. అపహసితము నతిహసితము, నెప్పుడును నధమంబులనఁగ నేపారుశిర
శ్చపలమునశ్రయుతంబును, నపహసితము మేనుగదల నతిహసితమగున్.

—అని కావ్యాలంకార చూడామణి.

మణిచిత్రవేత్రకరహుంకృతి—రత్నములుచెక్కిన చిత్రపుబెత్తములుగల సేవకుల హుంకారములు (అనఁగా హెచ్చరికలనుట); పిక్కటిల్లఁగన్-బ్రద్దలుకాఁగా.

## అదితిని శౌరి దర్శించుట

క. ఆదరమున శతమన్యుఁడు
శ్రీదండ యొసంగ యామకరిదానరుఢిన్

మేదురక క్ష్యాత్రితయము
నా దనుజవిరోధి గడచి యట్ట జని యెదుట్ట. 23

(వ్యా) కైదండయొసంగన్-చేయూత నియ్యగా; యామ.....
త్రితయము—యామకరి-జాముకావలి యుండు నేనుగులయొక్క; దాన-మదజలము చేత; మేదుర-దట్టమైన; కక్ష్యాత్రితయమున్-మూడంతర్గృహములను; 'కదచి' అను దానితో నన్వయము.

సీ. తొడలపై జూచిన యడుగుగెందమ్ముల
నొయ్యన బౌలోమి యొత్తుచుండ
భార్యాభాగంబున బంకేరుహాసను
కాఘనీరత్నంబు కతలు సెప్ప
బనిబూని యంతంత వినయావనతవృత్తి
సప్తర్షికాంతలు సంచరింప
వీజనచామరవీటీకరండాది
కములు దిక్పతిసతీగణము దాల్ప
తే. విమలచింతామణీమయవేదిమీద
గల్పకలతాంతకల్పితతల్పసీమ
నధివసించిన నిఖలలోకైకవంద్య
నమరమౌక్తికశుక్తి నయ్యదితి గనియె. 24

ఈ పద్యమునందు దేవేంద్రమాత యగు నదితి వర్ణింపబడియె.

(వ్యా) ఒయ్యనన్-మెల్లగా; పౌలోమి-శచీదేవి; సప్తర్షికాంతలు - సప్తర్షుల భార్యలు; సప్తర్షులు—'మరీచి, అత్రి, అంగిరసుడు, పులహుడు, క్రతువు, పులస్త్యుడు, వసిష్ఠుడు' అని మహాభారతమునందును, 'గౌతముడు, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, జమదగ్ని, వసిష్ఠుడు, కశ్యపుడు, అత్రి' అని శతపథబ్రాహ్మణమునందును జెప్పబడి యున్నది.

శ్లో. కశ్యపోత్రిభరద్వాజాః, విశ్వామిత్రశ్చ గౌతమః
జమదగ్నివసిష్ఠోచ, సప్తైతే ఋషయ స్స్మృతాః. అని మతాంతరము.

వీజన.....దికములు: —వీజన-విసనకఱ్ఱలు; చామర-వింజామరలు; వీటి కరంద-తమలపాకులపెట్టె; అమరమౌక్తిక శుక్తిన్-దేవత లను ముత్యములకు ముత్యపుఁజిప్పయగు(నద్దేవిని); అనఁగా ముత్యపుఁజిప్పలో ముత్యములు పుట్టిన ట్లీయదితకడుపున దేవతలు పుట్టిరని భావము; అనఁగా నవిత దేవతల తల్లియనుట.

మ. కని సభ్యారమణీయుతంబుగ నమస్కారంబు గావించి భౌ
మనిశాటాహృతకుండలద్వయము నాత్మస్వర్ణచేలాగ్రబం
ధనము న్వీడ్చి యొసంగ నందుకొని మోదం బంది యానందనం
దను దీవించుచుఁ జెంగట న్నిలిపెఁ జింతారత్నపీఠంబునఁ. 25

(వ్యా) భౌమ...ద్వయము:—భౌమనిశాట - నరకాసురునిచేత; (భౌమ - భూమికుమారుఁడగు నరకుఁడు; నిశాట-అసురుఁడు); అహృతకుండలద్వయము-అపహరింపఁబడిన కుండలముల జంటను; ఆత్మస్వర్ణచేలాగ్రబంధనమున్-తనబంగరు పుట్టపుఁగొనయందలి ముడిని, వీడ్చి-విప్పి.

అదితి కౌఁగిం గీర్తించుట

క. మే నిమిరి శిరసు మూర్కొ-ని
దానవపరిపంథి యెంత ధన్యనొ నియత
ధ్యానపరు లయిన మునులుం
గానని నినుఁ గంటి మంటి గతకల్మష నై. 26

(వ్యా) మే-మేనును; రూపాంతరములు మెయి, మై; నిమిరి-తడవి; శిరసు మూర్కొ-ని-మూర్ధాఘ్రాణము చేసి; కార్యములు వాత్సల్యసూచకములు; మంటిఁ—బ్రతికితిని.

ఉ.సర్గ మొనర్తు బ్రహ్మ యన సత్కృపఁ బెంతు జనార్ధనుండు నా
భర్గుఁ డనంగఁ బ్రమ్మఅఁగఁ బారణ సేయుదు విజ్జగంబు నై
సర్గికలీల నొక్క మఱి సౌఖ్యము నొందుదు కేవలంబు దో
ర్దర్గళభూషణీకృతరథాంగ నినుం గొనియాడ నేర్తునే. 27

(వ్యా) దోరర్గళ...రథాంగ:—దోరర్గళ - గడియలవంటి బాహువునందు; భూషణీకృత-అభరణముగా నుంచఁబడిన; రథాంగ-చక్రముగలవాఁడా; అనఁగాఁ జక్ర

వస్తుఁడా యనుట; కట్టగంబును - ఈప్రపంచమును; బ్రహ్మయనఁ - బ్రహ్మయను పేరుతో; సర్గ మొనర్తు - సృజింతువు; జనార్దనుండు నాఁ - విష్ణు వను పేరుతో; పెంతువు - పాలనము సేయుదువు; భర్గుఁ డనంగఁ-శివుఁ డను పేరుతో; క్రమ్మఱఁ-మఱుల; పారణ సేయుదువు-ప్రొఁగుదువు. (అనఁగా లయము నొందింతువని భావము); ఒక్కమఱి-ఒక్కసారి; నైసర్గికలీలఁ-స్వాభావికలీలతో; కేవలంబు - నిరుపాధికుఁ డవై; అనఁగా జగత్సృష్టిస్థితిసంహారనిమిత్తము లైన బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపములను ధరింపక శుద్ధవిరాట్పురుషుఁడై యనుట; సౌఖ్యమునొందుదువు-ఆనంద స్వరూపుఁడవై యుందువు;

(వి) పరమేశ్వరుఁ డొక్కఁడే త్రిమూర్తులతోఁ బ్రపంచసృష్టిస్థితిలయములఁ గావించునని వేదాంతములు నుడువుచున్నవి. ఈయర్థమునే 'తిస్రృభి స్త్వ మవస్థా భి ర్మహిమాన ముదీయఁ, ప్రళయస్థితిసర్గాణా మేకఃకారణతాంగతఃʼ అని కాళిదాసుఁడు కుమారసంభవమునఁ దు వచియించి యున్నవాఁడు.

## అవతారవర్ణనము

ఉ. వాలముతాఁకున గ్గిరులు వజ్రినిపాతము సంస్మరింపఁ బెఱ
వాలుగ వై మహార్ణవమునం దొలుఁబల్కుల దొంగరక్కసున్
వాలికవంకవాఁడిగటి వ్రచ్చి వెస న్నిగమాలిఁ దమ్మిపూఁ
జూలికిఁ దెచ్చి యీవె త్రిదశు ల్గొనియాడ మురాసురాంతకా. 28

ఈపద్యమునందు మత్స్యావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) వాలముతాఁకునఁ -తోఁకవలనిదెబ్బచే; గిరులు, వజ్రినిపాతమును, స్మరింపఁగాఁ-కొండలు వజ్రాయుధఘాతమును దలంపఁగా; మత్స్యావతారుఁడైన విష్ణు దేవుని వాలపుదెబ్బలు సముద్రమందలిగిరులకు వజ్రాయుధఘాతములవలె నుండె ననిభావము; పెన్వాలుగవై - పెద్దవాలుగయనుచేఁపవై; మహార్ణవమునఁ-గొప్పసముద్రమునందు; తొలుఁబల్కుల దొంగరక్కసుఁ-వేదములను దొంగలించిన సోమకాసురుని; వాలికవంకవాఁడిగటిఁ—వాలిక-పొడవైన;వంక-పార్శ్వమందలి; వాఁడి-తీక్షణమైన; గటిఁ-కటికుగానుండు తెక్కచేత; వ్రచ్చి చీల్చి; నిగమాలిన్ - వేదసమూహమును; తమ్మిపూఁజూలికిఁ-బ్రహ్మకు

చ. సురనికరంబు రక్కసులుఁ జుట్టములై యమృతాభిలాష మం
దరగిరిఁ జిల్వరాచతరిత్రాట బిగించి పయఃపయోధి ని
ర్భరగతిఁ ద్రచ్చుచో నడుగువట్టిన తద్గిరి యెత్తవేఁడులీ
పరివృఢమూర్తి వై కపటపద్మముఖీత్వ విమోహితాసురా. 29

ఈపద్యమునందుఁ గూర్మావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) కపట.....సుయా—కపటపద్మముఖీత్వ - మా యూవనితాతత్వము చేత; అనఁగా మాయాకల్పితమైన మోహినీరూపముచేత; విమోహిత - అవివేకులుగాఁ జేయఁబడిన; అసుర - రాక్షసుఁగలవాఁడా; చుట్టములై-విహితులై (ఒద్దికతో నటు); చిల్వరాచ తరిత్రాటన్-వాసుకియనెడు కవ్వపుఁద్రాటితో; బిగించి - బంధించి; చిల్వ-చిలువ చిలుము + తాయి విషమునోటి యందుగలది, చీలిన, వా-నోరుగలిగినది; (పామునియర్థము); ఇట్టిపదము 'నలువ' నాలుగువాతులు గలవాఁడు బ్రహ్మయని యర్థము; పయఃపయోధిన్-క్షీరసముద్రమును; త్రచ్చుచోన్-చిలుకునప్పుడు; అడుగువట్టిన-క్రిందికిఁబోయిన; తద్గిరిన్-మందరగిరిని; ఢులీపరివృఢమూర్తివై-మేటి తాబేటి యాకారము గలవాఁడవై; 'ఎత్తవే' అను పదముతో నన్వయము; ఢులీ-తాబేలు; 'కమఠీఢులీ' అని యమరుఁడు; 'డులీ' యని రూపాంతరము; పరివృఢ-పతి; వ, బ, లక భేదముగాన 'పరిబృఢ యని రూపాంతరము.

క. విలయోల్బణజలనిధిప
ల్వలమున నిల మునుఁగ నేకలమ వై దంష్ట్రాం
చలమునఁ దాల్పవె నీ వా
బలిసద్మముఁ దూటి భుజగపర్యంకశయా. 30

ఈపద్యమున వరహావతారము వర్ణితము.

(వ్యా) భుజగపర్యంకశయా - శేషతల్పమునందుఁ బవ్వళించియున్నవాఁడా; విలయోల్బణ జలనిధి పల్వలమునన్—విలయ-ప్రళయకాలమునందు; ఉల్బణ-ఉప్పొంగిన (ప్రకట మైన); 'స్ఫుటం ప్రవ్యక్త ముల్బణం' అని యమరుఁడు; జననిధి-సముద్ర మనెడు; పల్వలమునన్ - పడియయందు; ఇల-భూమి; ఏకలమవు - వరాహమవు; దీనికిఁ బైపద్యమునందును వరాహావతారమే వర్ణింపఁబడి యుండుటచే నీపద్య ప్రక్షిప్తమని తోఁచుచున్నది. సరసముగ నుండుటచే వ్యాఖ్యానము చేయఁబడినది.

చ. పెకలి యజాండకర్పరము బీటలు వాఱఁగ మేను వెంచి యా
మకరనికేతనోదరనిమగ్నమహీమహిలలామఁ గే
తకముకుళాగ్రసంగత మదభ్రమరీసమరీతి గాఁగఁ గొ
మ్మ్మికొనఁ దగిల్చి యెత్తఁ గిటిమూర్తిని దాల్చితి గా జనార్దనా. 31

(వ్యా) పెకలి-పగిలి; 'పికిలి' అని రూపాంతరము; అజాండకర్పరము—బ్రహ్మాండభాండము; బీటలు వాఱఁగన్-బ్రద్దలుకాఁగా; మేను వెంచి-శరీరమును బొడిగించి; మకర..... లలాము—మకరనికేతన-సముద్రముయొక్క; ఉదర-మధ్యమందు; నిమగ్న-మునిఁగిన; మహీ-భూమి యనెడు; మహిళాఁలామన్ - స్త్రీరత్నమును; కేతక.....రీతి గాఁగన్—కేతకముకుళ - మొగలిమొగ్గయొక్క; అగ్ర-కొనయందు; సంగత-కూడిన; మదభ్రమరీ-మదించిన యాఁడుతుమ్మెదతో; సమరీతి గాఁగన్-సమానమయి యెప్పుఁగా; కొమ్మికొనన్, తగిల్చి, ఎత్తన్,—; కిటియా ర్తిని-వరాహమూర్తిని; తాల్చితిగా-ధరించితివి గదా;

అలంకారములు—ఉపమానము; రూపకము.

చ. సటలిట మాను రోరి హరి సర్వమయుం డనె యంచుఁ బట్టితోఁ
జిటచిట లాడి యిందుఁ గవఁ జేయుము నే వని దైత్యుఁ డాడినం
బటపట శ్రీతికంబ మిరువాయలు గా నరసింహమూర్తివై
కుటిలనఖాగ్రకుంచికల గ్రువ్వవె వానియురఃకవాటమున్. 32

ఈపద్యమునందు నరసింహావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) సటలు-నీనేర్పుమాటలను; ఇటన్-ఇఁకను; మానుర - విడిచిపెట్టుర; 'ఓరీ' యని హిరణ్యకశిపుఁడు తన కుమారుఁడగు ప్రహ్లాదుని సంబోధించుమాట చిటచిటలాడి-కోపపడి; దైత్యుఁడు-హిరణ్యకశిపుఁడు; పటపటన్ - పగులుటయందను కరణము; ఇరువాయలుగాన్ - రెండుబ్రద్దలుగా; కుంచికలన్ - బీగములు తెఱచుటకు సాధనమగు తాళపుఁజెవులను; గ్రువ్వవె-గ్రుచ్చితెఱచినావు కదా.

ఇఁదు రౌద్రరసము వర్ణింపఁబడినది దీనికి శార్దూలవిక్రీడితము, మత్తేభవిక్రీడితము, స్రగ్ధర మొదలగువృత్తములు యుక్తముగా నుండును. చంపకమాలావృత్తము శృంగారరసోచితము. ముక్కుతిమ్మనార్యుముద్దుఁబల్కులని పే రందిన యీకవిరౌద్ర రసమును ముద్దుగానే వర్ణించెను.

మ. ననుఁ నా కశ్యపకామినీమణులలోన ధన్యఁగాఁ జేయ మ
త్తనయవ్యాజము దాల్చి వామనుని చందాన న్బలి న్మట్టవే
ఘనమార్గోన్న మితాంఘ్రిపద్మమునకుం గంజాప్తుఁ డంశుప్రజం
బను కింజల్క పరంపర ల్మెఱయ నుద్యత్కర్ణికం బోలఁగన్. 33

(వ్యా) కశ్యపకామినీమణులలోనన్ - కశ్యపుని భార్యలగు దితి యదితి యను మా యిరువురిలో; ననున్ ధన్యఁగాఁజేయన్-నన్నుఁ గృతార్థురాలినిగాఁ జేయుటకై; మత్తనయవ్యాజముఁ దాల్చి-నా పుత్రుఁడనునెపమును వహించి; అనఁగా నుపేంద్రుఁడయి పుట్టియని భావము; వామనునిచందానన్-పొట్టివడుగు రీతితో; ఘన..... పద్మమునకున్-ఘనమార్గ-మేఘమండలమువఱకు; ఉన్నమిత-పై కెత్తఁబడిన; అంఘ్రి పద్మమునకున్-పాదకమలమునకు; అంశుప్రజం బను కింజల్క-పరంపర ల్మెఱయన్ - కిరణసమూహము లనెడు కేసరముల పరుసలు ప్రకాశింపఁగా; కంజాప్తుఁడు-సూర్యుఁడు; ఉద్యత్కర్ణికం బోలఁగన్ - మెఱయుచున్న తామరదుద్దువలె నొప్పఁగా; బలిన్, మెట్టవే-బలిచక్రవర్తిని నణఁగఁద్రొక్కితివి కదా.

మ. ఘనదోర్దండనటత్కుఠారమున వీఁక ఁనాజహంసాలిఁ దు
త్తునియ లేసియుఁ ఁగ్రౌంచరంధ్రమునఁ దోడ్తో రాజహంసాలి మే
దినికిం దెచ్చితి కార్తవీర్యభుజపంక్తిం జక్కఁ గావించి తం
బునిధిం గ్రొత్తగ నాశ్రమంబునకు నిమ్మాం గొంటి వీ వమ్మునన్. 34

ఈ పద్యమునందుఁ బరశురామావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) ఈవు-నీవు (కర్తృపదము); ఘనదోర్దండ నటత్కుఠారమునన్ - ఘన-గొప్పది యగు; దోర్దండ-కఱ్ఱవంటి బాహువునందు; నటత్ - చలించుచున్న; కుఠారమునన్-గొడ్డలిచేత; వీఁకన్-శౌర్యముతో; రాజహంసాళిన్-రాజశ్రేష్ఠుల సమూహములను; తుత్తునియలు చేసియున్-ఖండఖండములుగా నటికిచంపియు; క్రౌంచరంధ్రమునన్-క్రౌంచపర్వతమందు రంధ్రమొనరించి దానిమార్గముగా; తోడ్తోన్-వెనువెంట; రాజహంసాళిన్ - రాజహంసపక్షుల వరుసను; మేదినికిం దెచ్చితి - భూమిమీఁదికి రప్పించినావు.

ఇక్కడఁ బరశురాముఁడు క్రౌంచపర్వతమునందు రంధ్ర మొనరింపఁగా దాని కవ్వలి మానససరోవరమున నుండు రాజహంసపక్షు లారంధ్రమార్గమున భూమికి వచ్చుచుఁ బోవుచునుండు నను పురాణకథ యనుసంధేయము.

మున్ను భగవంతుఁడగు పరమశివునియొద్ద ధనుర్వేదము నభ్యసించుచుండిన పరశురాముఁడు క్రౌంచధారణుఁడగు కుమారస్వామిపై నీసుచేతఁ గ్రౌంచభూధరమును మిగుల వాఁడియగు నారసముచే విలాసార్థము భేదించి రంధ్రము గావించెననియు నమ్మా ర్గమున మానససరోవరమున నున్న హంసలు వచ్చుచుం బోవుచుండుననియుఁ బురాణ కథ కలదు. కాళిదాసు మేఘసందేశమునం దీవిషయము నిట్లు చెప్పెను—

"క్రౌలేయాద్రే రుపతట మతిక్రమ్యతాం స్తాన్ విశేషాన్,
హంసద్వారం భృగుపతి యశోవర్మ యత్క్రౌంచరంధ్రం."—

కార్తవీర్య భుజపంక్తిన్ - కార్తవీర్యుని భుజముల వరుసను; చక్కఁగావించితి-నశింపఁజేసితివి; అంబునిధిన్-సముద్రమునందు; ఆశ్రమంబునకున్ - వసియించుటకు; అమ్మునన్-బాణముచేత; ఇమ్మున్, కొంటివి-స్థానమును నిర్ణయించుకొంటివి; అనఁగా సముద్రపు నీటిపై బాణమును ప్రయోగించి యా నీటిని గొంచె మావలఁ దటిమి యా భూమిని దనకు వాసస్థానముగా నేర్పఱచుకొనె నని భావము.

ఈ కథయు మహాభారతమున నరయునది.

అదియే యిపుడు కేరళదేశ మనంబడు.

మ. అరవిందాననఁ గోలుపోయిన యవజ్ఞావాప్తిచే వీరవా
నరసైన్యప్రకరంబు నేలి జలధి న్బంధించి లంకాపురీ
శ్వరకంఠాటవి నేర్చి రౌప్యగిరిలజ్జాపంకముం గీర్తిని
ర్ఝరపూరంబులచేఁ దొలంచితి గదా రామాభిధానంబునఁ. 15

ఈ పద్యమునందు రామావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) అరవిందాననన్-కమలవదనయగు సీతను; కోలుపోయిన-పోఁగొట్టు కొనిన; అవజ్ఞావాప్తిచేన్-అపమానప్రాప్తిచేత; వీరవానరసైన్యప్రకరంబున్ - శూరులగు వానరసేనాసమూహములను; ఏలి-పాలించి (అధిపతియై యని భావము) జలధిన్, బం ధించి-సముద్రముమీఁద సేతువునుగట్టి; లంకాపురీశ్వరకంఠాటవిన్-రావణుని కంఠము లను నడవిని; ఏర్చి-దహించి; రామాభిధానంబునన్-శ్రీరాముఁడను పేరుతో; రౌప్యగిరి లజ్జాపంకమున్ - కైలాసపర్వతమునకు సంభవించిన లజ్జయను బురదను; కీర్తినిర్ఝర పూరంబులచేన్-యశస్సను నీటియేరి వెల్లువలచే; తొలంచితి గదా-పోగొట్టివి గదా: అనఁగా శ్రీరాముఁడు రావణుని జంపుటయే గాక తొల్లి రావణునిచేఁ బెకలింపఁబడిన కైలాసమునకుఁ గలిగినలజ్జను దనకీర్తి యనెడు నెలయేటి ప్రవాహముచేఁ బోఁగొట్టె నని భావము.

చ. అలుకఁ బ్రలంబదానవుని ప్రా ణము గొంటి కళిందనందనా
సలిలభర ప్రవాహరభసంబు మరల్చితి పట్టిఁ బ్రోవ నాఁ
గలిమొన హా స్తినాపురి పెకల్చితి కౌరవవీరు లెల్ల బె
గ్గిల నలరేవతీరమణికిం బతి వై యదువంశమౌ క్తికా. 36

. ఈపద్యమునందు బలరామావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) యదువంశమౌ క్తికా-యదువంశ మనెడు వెడురునందు ముత్యమువలెఁ బుట్టినవాఁడా; వంశ-అన్వయము-వెడురు; శ్లిష్టపరంపరితరూపకము; ప్రలంబదాన వుని ప్రాణమును గొంటివి-ప్రలఁబాసురుని జంపితివి; కళింద.....రభసంబును— కళిందనందనా-యమునా నదియొక్క; సలిలభర - నీళ్ళభారము గలిగిన; ప్రవాహ - వెల్లువయొక్క; రభసంబున్-వేగమును; మరల్చితి - ప్రతిప్పినావు; పట్టిఁ బ్రోవన్ - కొడుకును గాపాడుటకై (సాంబుని ననుట); నాఁగలిమొనన్-నాఁగటికొనచేత; హస్తినా పురిని—; పెకల్చితివి-పెళ్ళగించితివి; (హస్తినాపురి - హస్తినపురి యని రూపాం తరము) ; బెగ్గిలన్-భయపడఁగా;

లక్షణాపరిగ్రహము చేసి పలాయమానుఁడగు సాంబుని దుర్యోధనాదులు చెఱఁ బెట్టఁగా బలరాముఁడు విడిపింపు మని కోరియుఁ గౌరవులు విడువక నిందించుటచేఁ గ్రోధావిష్టుఁడగు రాముఁడు హలాయుధమున హస్తినాపురమును గంగలోఁ గలుపఁ బూనఁగా నగరము తలక్రిందుగా నైనదను భాగవత దశమస్కందకథ యిట నను సంధేయము.

మ. త్రిపురస్త్రీలఁ బతివ్రతామణుల సారెం బుంశ్చలీవర్తనం
బుపదేశం బొనరించి బేల్పఱిచి వధ్వుల్గాని తద్భర్తలఁ
ద్విపచర్మాంబరుచూపుటింగలమున న్వే త్రోచి పాటింపవే
కపటశ్రీజినరూపము న్భువనరక్షాజాగరూకేక్షణా. 37

. ఈ పద్యమున బుద్ధావతారము వర్ణింపఁబడినది.

(వ్యా) భువనరక్షాజాగరూకేక్షణా - లోకమును బాలించుటయందు మేలు కొనియుండు కన్నులు గలవాఁడా; అనఁగా నెల్లప్పుడును లోకములను రక్షించువాఁడా యనుట; త్రిపురస్త్రీలన్ - త్రిపురాసురాపట్టణమందలి స్త్రీలను; సారెన్ - మాటి మాటికి; పుంశ్చలీ వర్తనంబును-జారత్వమును; బెల్పఱిచి-మోసపుచ్చి; వధ్వుల్గాని తద్భర్తలన్-చంపుటకశక్యులగు వారి పెనిమిటులను; అనఁగా రాక్షసు లని భావము;

ద్వీపచర్మాంబరు చూపుటఁగలమునన్-శివని ఫాలాగ్నియఁదు; వే, త్రోచి-శీఘ్రముగాఁ బడద్రోసి; అనఁగా దహించి యనుట; 'వే' యను పదము కళగాని ద్రుతప్రకృతికము గాదు; కపట శ్రీజిన రూపమున్-మాయమగు బుద్ధదేవుని రూపమును; పాటింపవే - ధరింపలేదా.

(వి) విష్ణుదేవుని యవతారములు పది; మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, వామన, పరశురామ, శ్రీరామ, బలరామ, బుద్ధ, కల్కిలని యొకపక్షము.

'మత్యః కూర్మోవరాహశ్చ నరసింహోథవామనః
రామో రామశ్చ కృష్ణశ్చ బుద్ధః కల్కిశ్చ తేదశ
ఏతేతు విభవావస్థా బ్రహ్మణః పరమాత్మనః' అని పద్మపురాణోత్తరఖండమునఁ జెప్పఁబడి యున్న రీతిని బలరామునకు బదులు శ్రీకృష్ణుఁడు దశావతారములలోఁ జేరిన వాఁడని మఱియొకపక్షము.

బుద్ధుడు—విష్ణుని దశావతారములలోఁజేర్చి యీపద్యమున వర్ణింపఁబడిన బుద్ధుఁ డెవఁడని తర్కింతము. ఆదికాలంబునఁ దారకాక్షుఁడు, కమలాక్షుఁడు, విద్యున్మాలి యను ముగ్గురు రాక్షసులు తపంబుచేసి యవధ్యులగునట్లు బ్రహ్మవలన వరంబు వడసి త్రిపురంబుల నిర్మించుకొని దేవతలను హింసించుచుండిరనియు, వారును దత్పత్నులును వేదవిహిత సదాచార సంపన్నులై పాతివ్రత్యంబున కొప్పారుటవలన నజేయులైయుండిరనియు, దేవతలప్రార్థనంబున విష్ణువు మాయాసన్యాసియగు బుద్ధరూపంబుఁ దాల్చి యా రక్కసులకు దురాచారంబులు బోధించి తత్కాములకుఁ గామచారత్వంబు నుపదేశింప వార లమ్మాయకు లోఁబడి దుష్పథంబుల మెలంగఁజొచ్చిరనియుఁ, బదంపడి శంకరుఁడు దేవతల సాహాయ్యంబున వారిని త్రిపురంబులతోడ సంహరించి సురలకు హితంబొనర్చెననియు, భాగవతపద్మపురాణంబులు నుడువుచున్నవి.

ఈ కలియుగంబునఁ గపిలవస్తునగరంబున శుద్ధోదనునకు మాయాదేవికిని సుతుండై జన్మించిన బుద్ధుఁడే విష్ణుని నవతారంబని కొందఱు తలంతురు. బౌద్ధశాస్త్రములవలన నిరువదియైదుగురు బుద్ధులుండిరనియు, వారిలో శుద్ధోదనియగు శక్తిసింహుఁడు, సర్వార్థసిద్ధుఁడు, అర్కబంధుఁడు, గౌతముఁడు, నను నీ నాలుగు పేరులతోఁ బరఁగునతఁడు కడపటివాఁ డనియు, నితఁడును విష్ణ్వంశసంభూతుఁడే యనియుఁ దెలియవచ్చెడు.

ఈపద్యమునందు వర్ణింపఁబడిన బుద్ధుఁ డీ పంచవింశతిబుద్ధులకంటె భిన్నుఁడగు విష్ణుదేవుని సాక్షాదవతారంబని యూహింపఁదగియున్నది.

## కృష్ణావతారవర్ణనము

### గణసమకదండకము

యదుతిలక, జగత్త్రయీనిర్మితిప్రక్రియాకర్మశేందిందిరోద్భాసినాభీ సరఃపద్మ, పద్మాసతీపాదపీఠాకృతిప్రస్ఫురత్కాస్తుభాంకూరితాళీక బాలాతపద్యోత, పద్మోత్తరంగిణ్యుదశ్రాళితైణాంకభృత్పాంసుల క్లిష్ట వేల్లజ్జటాజాల, జాలంధరోడ్డాణమూలాఖ్య బంధత్రయీ బంధసంధు ఖిత స్పర్శనిర్గ్రంథిత గ్రంథిషట్కాంతరోన్నిద్రకద్రూసుతశ్రీ ముఖజ్వాలవల్లీపరిష్వంసమానేందునిష్యందనర్వాంగనిష్పంద యోగీం ద్రహృద్వేదికావాస, యీవాసవాదు ల్నరోజాసనుఁ మున్నుగాఁ జేసి సర్వంసహాభీరుభారంబుఁ బోఁద్రోయవే యంచుఁ బ్రార్థించిన ద్దేవకీదేవిగర్భంబునం దుద్భవం బంది బాహుద్వయద్వంద్వము న్నం దకస్యందనాంగాబ్జకౌమోదకీశార్ఙ్గముఖ్యాయుధవ్రాతముం బీతకౌ శేయము న్వత్సభాగంబునన్మించు శ్రీవత్సముం జూపినం దల్లి భీతి ల్లుచుం గావు కావంగదేయన్న నీ వంతలోఁ గావు కావంచు నేడ్పు ల్దలిర్పం గసుంగందవైతండ్రియత్నంబునన్నందగోష్ఠంబునం దున్న చో ప్రేతయై చేఁతిపాల్గోల్ప నేతెంచు నాపూతనాభూతనారీకుచం బగ్రహస్తంబునం బట్టి తత్ప్రాణనిర్వాణశంఖంబు పూరించుచందం బునం గ్రుక్కల నొక్కి మక్కించియు, న్బండిరాకాసిఁ గీలూడఁ గాఁ దన్నియు, న్వెన్న వేమాఱు గొల్లాడఁగా గొల్లయిల్లాండ్రు నం దారవిందాస్యతో నట్టు గావించిన న్నిక్కపుంబట్టివేయంచు నిన్బట్టి చట్రోలితోఁ గట్టిన న్దిట్టవై కిట్టి పెన్నుద్ది మద్దు ల్వడం ద్రోచియు నైశ్వవంబు న్విడంబింపవే, లేఁగలు గ్గోపబృందంబు బృందావనార ణ్యావాటి న్నటింపం జలత్కాకపక్షంబుతో బర్హిబర్హావతంసంబు తో మంజుగుంజాఫలోద్దామంబుతోఁ దానమానక్రియాళంసి వంళంబుతో నేపు దీపించు నీప్రోపు ప్రేపాపలం ప్రేపుల నైవప

రీత్యంబుగాఁ బాపి యాపద్మజుం డొక్కచో డాఁచిన న్వానిరూపంబు నీవై పునస్సృష్టి నాస్రష్టగర్వంబు ఖర్వంబుగాఁ జేయవే, తోయవే గోచ్ఛలద్వీచికా మర్ధళధ్వాన మాగుబ్బగా నుబ్బనం గేళిఁ గాళిం దిలోఁ గాళియాహిస్ఫటాతంగమధ్యంబునం దాండవం బాడవే, తోడిగోపాలకశ్రేణికి న్నీకు జన్నంబుల న్నీఁదుగా నున్నయన్నం బుల న్వంచితాత్మేళ లైపంచలం జల్దులందీ మునిస్త్రీలకు న్లీలఁ గైవల్యముం గొల్ల యీవే, వెనుంజిల్వయై బల్విడిం జంగిలి న్రిమ్మంగు దై తేయువాత న్వడిం జొచ్చిమై వెంచి తత్కాయము న్రెండు వాయ ల్వడం జించి గోపంక్తిఁ బోషింపవే, గుంపులై యింపులం గూడి యాభీరు లాదేవతానేతకు న్జాతర లేన్నయ వారించి తత్పూ జన ల్నీవు గైకొన్న మేకొన్న వేరల్కతోఁబుష్కలావర్త కాబ్దంబులం బంపఁగా నంపజాలంబుగాఁ గొండలుర్ల ంగవర్షించినంగాందిశీకత్వముం బొందనామందలం బ్రోవ గోవర్ధనం బెత్తవే మత్తవేదండ ముద్వృ త్తి నెత్తమ్మిపూ వెత్తురీతి, న్నిలింపానిశారిష్టదారిష్టమాయాబలీవర్ద ముం బట్టి మర్దించి తంచు న్వడి న్మూకలాశ్వాకృతిం డాసినం గేశిజీవానిలంబు ల్భుజాదండశూకంబునం బ్రోల నీ యీవనోద్య ద్భుజాగర్వముం జూపవే, శరదభినవసాంద్రచంద్రప్రభాధౌతభాస్వ త్కళిందాత్మజాసైకతోత్సంగవీథిం ద్రిభంగ్యాకృతి న్నిల్చి యాకుం చితభ్రూవిలాసంబుతో మోము వామాంసముం జేరఁగా శోణ దంతచ్ఛదాంతంబున న్వేణునాళంబు సంధించి రంధ్రాంతరన్యస్త హస్తాంగుళీపల్లవాగ్రంబు లల్లాడ మ్రోయించిన న్మూక్తరోమంథ నిష్పందగోబ్బృందము న్వ్యక్తగోవర్ధనగ్రావనిష్యందము న్మంద మందాంశుమన్నందనావేగముం గందళన్నీ రసారణ్యజీర్ణాగముంగాఁ గదంబించు తత్పంచమారావము న్వించు నయ్యించువిల్కానికిం జిక్కి రాధాదిగోపావరోధాంగన ల్డాసిన న్రాససంక్రీడ మాయాసము

ల్లాసి వై సౌఖ్యవారాశి నోలార్పవే, దర్పితాశేషదోషాచరాధీశ దుస్సాధ మై యున్న నీవిక్రమక్రీడ వీక్షింప నక్రూరుచే మామ విల్పించినం బోవుచోఁ ద్రోవ భావాతిగం బైననీదివ్యరూపంబుఁ జూపం బరిభ్రాంతుఁడై యున్న మన్నింపవే వాని నీవానిఁగా, భోజ భుజాని యుద్వేజనం బందఁ దద్రాజధానిం బ్రవేశించి యేతెం చుచో ముందటం జందనాలేపము న్దర్శనం బిచ్చిన న్నుజ్జ్రాయాలికి న్నజ్జకం బైన యందంబు నొందింపవే, యాగపూజార్చితం బైన కోదండము న్ఖండఖండంబుగాఁ జేయుచుం దద్ధనుర్దండ రజా భటస్తోమమ స్తంబులం బెల్లుగా డొర్లఁగా ప్రేయుచు న్మల్లగర్జా భుజాప్ఫాలనాభీల మై యుల్లనడ్డిండిమారావవాచాలమై నిగ్రహో యాతరక్షోభటోదగ్రమై యున్న యయ్యుగ్రసేనాత్మజాస్థానిఁ జొ త్తేరఁ దత్తోరణక్షోణి నాధోరణుం డుద్ధతిం బైపయిం గొల్పినం బట్టపేనుంగుఁ జెండాడి గండప్రవద్దానపంకంబునం బుండ్రముం గుంభ నిర్ముక్తముక్తావళిం గర్ణదామంబును న్గట్టి రక్తంబునంబట్టెమైపూఁత యుం ప్రాఁతిగాఁ బూసి తద్దంతకాండంబు కేల న్గదాదండ మై యుండఁగా జెట్టివై గిట్టి చాణూరు జానూరువు లూనుమూలు ల్వడిం ద్రిప్పి నీ వప్పళింప న్భయభ్రాంతుఁ డై పాఱ నుంకించు నకిక్కించుఁ గంసుం ద్రిలోకీన్యళంసు న్ని యుద్ధకియాపద్ధతింగిక్కె స న్గొంతుకోసి లొన్నక్కివే దేవతాదుందుభివాతధింధింధిమిధ్వానగాన స్వనోత్కర్షంబులం గల్పకదుసూనాతివర్షంబులం బెల్లుగా నెల్లలోకంబు లుల్లాసముం బొందఁగా వానిరాజ్యంబునం బూజ్యఁగా నుగసేనుం బ్రతిష్ఠాపితుం జేయవే, దుష్ట నష్టాదశాక్షౌహిణీవా హినీదుర్మదాంధు న్జరాసంధు భీమాపదేశంబునం జేసి శాసించి కొం తేయుచే రాజసూయంబు సేయించుచో జాత్యనూయ న్భయం బేది చేదిక్షీమావల్లభుం డెంతయుఁ దుర్లగ్నం బల్లదం బాడినం బల్లెరం

బెత్తి చిత్రంబుగాఁ దచ్చిరఃకర్తనపోడి వర్తించి ధాత్రి న్వ్యర్థావా
సుదేవపథాచండశాండీరు నప్పాండుఁ జక్రాహతిం జక్కుగాఁ
జేసి యూశానుఁ బోర న్మహాసేననాగాననవ్యూహసనాహముల్వీడ
వెన్నాడి బాణాసురస్ఫారబాహాసహస్రచ్ఛదాకేళివైవాలి లోకంబుఁ
బాలింపవే ఘోరభౌమాసురగ్రామణీశిక్షకా కారవాకర్షితద్రౌపదీ
రక్షకా, ఖేద సందగ్ధ సాందీప సూనుప్రదా, వేదశాఖాశిఖాంచత్పవా
ళత్పదా, మాధవా సత్యభామాధవా. 38

ఈ దండకమునందుఁ గృష్ణావతారకథలు సంగ్రహముగా వర్ణింపఁబడినవి.

(వ్యా) యదుతిలక-యాదవవంశాభరణమా; జగత్రయీ.....పద్మ—

జగత్రయీ - మల్లోకములను; నిర్మితప్రక్రియా - సృజించు కార్యమునందు ; కర్మఠ-కర్మనిరతుఁడగు, అనఁగా శ్రద్ధాళువయిన; ఇందిందిర-తుమ్మెదచే, అనఁగా బ్రహ్మచే నని భావము; ఉద్భాసి - ప్రకాశించుచున్న; నాభీసరఃపద్మ - నాభియనెడు కొలఁకునఁ బుట్టిన పద్మము గలవాఁడా; ఇందిందిరమనునెడ నారోప్యము బ్రహ్మయని గమ్యము; అనఁగాఁ గృష్ణునినాభి కొలనువలె నున్న దనియుఁ గొలఁకువఁటి నాభి యఁదుఁ బద్మము పొడమె ననియు నావద్మమునందు మల్లోకములను సృజించు బ్రహ్మ పుట్టె ననియు భావము.

పద్మాసతీ..... ద్యోత—

పద్మాసతీ- శ్రీదేవియొక్క; పాదపీఠాకృతి - పాదము లుంచుకొనెడుపీఠము వలె; ప్రస్ఫురత్-ప్రకాశించుచుండు; కౌస్తుభ - కౌస్తుభమణియందుండి; అంకూరిత - మొలకలెత్తిన, అనఁగాఁ బుట్టిన; ఆశీక-కపటమైన, అనఁగా మాయమగు; బాలాతప-లేఖయెండలను; ద్యోత-కాంతులు గలవాఁడా; అనగా విష్ణువు వక్షస్థ్సలమున ధరించి యుఁడు కౌస్తుభమణి యాతని వక్షస్థ్సలమున నున్న లక్ష్మీదేవికిఁ బాదపీఠమువలె నొప్పుచున్న దనియు నా మణియొక్క కాంతులు లేఖయెండలో యనునట్లు ప్రకాశించు చున్నవనియును భావము.

పద్మ్యో..... జాల—

పత్-చరణమునందలి, అనఁగా విష్ణుదేవుని చరణమునందుఁ బుట్టిన; ద్యోతరం గిణీ - ఆకాశగఁగయొక్క; ఉద - జలకములచేత; క్షాళిత - కడుగఁబడిన; ఏణాంక భృత్-(జింక చిహ్నముగాఁ గలచంద్రుని ధరించిన) శివునియొక్క; పాంసు-గుమ్మ

నిండిన; క్లిష్ట-చిక్కుపడిన; వేల్లత్-కదలుచుండు; జటాజాల-జడలగుంపులు లడి వాఁడా: అనఁగా శివుడు జటాజూటమునందు ధరించిన గంగానది విష్ణుపాదమునుంగ పొడమెనని భావము.

"గంగా విష్ణుపదీ జహ్నుతనయా సురనిమ్నగా" ఆని యమరుఁడు.
జాలఁధర..... వా—స

జాలఁధరోడ్యాణమూలాఖ్యబంధత్రయా-జాలఁధరబంధము, ఉడ్యాణబంధము; మూలబంధము, అను పేరులు గల యోగశాస్త్రోక్తములగు మూఁడుబంధములయొక్క; బంధ-(శరీర) నియమనముచేత; సంక్షుభిత-రేఁపడిన; స్పర్శన-వాయువుయొక్క ('శ్వసనః స్పర్శనోవాయుః' అని యమరుఁడు); స్పర్శ-సోఁకుటచేత; నిర్గ్రంథిత-(ముళ్లు) విప్పఁబడిన; గ్రంథిషట్క—ఆఱుగ్రంథులయొక్క (గఁథి-ముడి); అనఁగా యోగశాస్త్రమునందుఁ జెప్పఁబడిన మూలాధారాది షట్చక్రములు); అంతర-మధ్యమునందు; ఉన్నిద్ర-మేలుకొన్న అనఁగా వికసించిన; కదూసుత - పాముయొక్క (అనఁగా నిక్కడఁ గుండలినీశక్తి యనుట); శ్రీముఖ-మహిమ గల ముఖమునందలి; జ్వాలవల్లీ-తీఁగవలె నుండు తేజస్సు నుండి; పరిస్రంసమాణ-జాఱుచున్న; ఇందు నిష్యంద-అమృతముచేత; సర్వాంగ-సర్వావయవములందు; నిష్పంద-చలింపని; అనఁగా నిశ్చలు లనుట; యోగీంద్ర-యోగశ్రేష్ఠులయొక్క; హృద్వేదికా హృదయ పీఠము; ఆవాస-ఉనికిపట్టుగాఁ గలవాఁడా;

అనఁగా జాలంధరము మొదలగు యోగబంధనియమములు చేసి ప్రాణాదివాయువులను గదల్చుటచే మూలాధారాది షట్చక్రములయందుఁ గుండలినీశక్తిఁ బ్రబరింపఁ జేసి దానిచేఁ బొడము నమృతముఁ బానముచేయుచు నిశ్చలమగు సమాధియోగముచే నొప్పారు యోగీశ్వరులమనంబులఁదు ధ్యానింపఁబడువాఁడా.

జ్వాల యనుశబ్దము స్త్రీలింగముగా నున్నను బుంలింగముగాను గలదు "జ్వాల మాలాకులంభాతి విశ్వస్యాయతనం మహత్." అని శ్రుతి.

'దవదహనజటాలజ్వాలజాలాహుతానాం' —అని భామినీ విలాసమునందు.

ఇక్కడ జలందరాదులగు యోగబంధములును మూలాధారాదిషట్చక్రములును నిరూపింపఁబడుచున్నవి.

యోగబంధములు మూఁడు. ఉడ్డీయానము, మూలము, జాలంధరము అని వాని పేరులు. వీని లక్షణములు.

బద్ధోయేన సుషుమ్నాయాం ప్రాణస్తూడ్డీయడే యతః
తస్మాదుడ్డీయనాఖ్యోఽయం యోగిభి స్సముదాహృతః
ఉడ్డీనం కురుతే యస్మా ద్విశ్రాంతం మహాఖగః
ఉడ్డీయానం తదేవస్యా త్తత్రబంధోఽభిధీయతే.
ఉదరే పశ్చిమంతానం నాభేరూర్ధ్వం చ కారయేత్
ఉడ్డీయానోఽహ్యసౌబంధో మృత్యుమాతంగ కేసరీ.
పార్ష్ణిభాగేన సంపీడ్యయోని మాకుంచయే ద్గుదం
అపానమూర్ధ్వ మాకృష్య మూలబంధో ఽభిధీయతే.
అధోగతి మపాంవా ఊర్ధ్వగం కురుతే ఽలాల్
ఆకుంచనేన తం ప్రాహు ర్మూలబంధం హి యోగినః.

కంఠ మాకుంచ్య హృదయే స్థాపయే చ్చిబుకం దృఢం
బంధో జాలాంధరాఖ్యోఽయం జలామృత్యువినాశకః.
బధ్నాతహి శిరాజాల మధోగామి నభోజలం
తతో జాలంధరో బంధః కంఠదుఃఖౌఘనాశనః.

షట్చక్రములు—

మూలాధారస్వాధిష్ఠానమణిపూరకా నాహత విశుద్ధాజ్ఞ లను నాఱును షట్చక్రము లనఁబడును. ఈ షట్చక్రములయఁదే గ్రంథులునుగలవు. యోగశాస్త్రమునందు గ్రంథి త్రయమే ప్రతిపాదితము. కాని షడ్గ్రంథులని సామాన్యముగాఁ జెప్పఁబడలేదు.

గ్రంథిత్రయము—

బ్రహ్మగ్రంథి, విష్ణుగ్రంథి, రుద్రగ్రంథి యని వాని పేరులు.
మూలాధారైకనిలయా బ్రహ్మ గంథివి భేదినీ
మణిపూరాంతరుదితా విష్ణుగ్రంథినిభేదినీ
ఆజ్ఞచక్రాంతరాళస్థా రుద్రగ్రంథినిభేదినీ' అని లలితాసహస్రనామస్తోత్రము నందు.

గ్రంథిషట్క మనఁగాఁ బూర్వోక్తగ్రంథిత్రయమందు నొక్కొక్కదాని యందు రెండేసి గ్రంథులు గలవు కావున నాఱుచక్రములందు నాఱుగ్రంథులు గలవని యెఱుంగునది వీనింగూర్చి తెలియఁదగినయంశములు పెక్కులున్నను గ్రంథవిస్తరభీతిచే

నవి యిచట వివరింపబడవయ్యే. యోగశాస్త్రమునందును మంత్రశాస్త్రమునందును విపులముగాఁ దెలియును.

ఈ 'వాసవాదుల్' అను పదము మొదలు 'నిడంబింపవే' అను పదమువఱకు నొక వాక్యము.

సర్వంసహాభీరు—సర్వంసహా—భూమి; భీతురాలు; సర్వంసహాభీరు—భూమి యనెడు భీతురాలియొక్క; అనఁగా భీతురాలగు భూమియొక్క; భారఁబుఁ-బరువును; 'నందక'-విష్ణుదేవుని కత్తిపేరు;స్యందనాంగ-(రథాంగ).చక్రము;శబ్జ-శంఖము;కౌమోదకీ-విష్ణుదేవుని గదపేరు; శార్జ-విష్ణుదేవుని వింటిపేరు; పీతకాశేయము-కౌశేయము, పట్టువస్త్రము; పీతాంబరము; వత్సభాగంబునన్-వక్షస్థలమునందు. ఉరోవత్సంచ వక్షంచ' అని యమరుఁడు; శ్రీవత్సము-విష్ణుదేవునియొమ్మున్మీఁదిమచ్చకు శ్రీవత్సమని పేరు; కావు కావంగదే—కావు-కాపుము; ప్రార్థనార్థక'ము' వర్ణమునకు లోపము; కావంగరే-కావుమా; ప్రార్థనార్థకమునందు 'అన్' ప్రత్యయమును దానిమీఁదఁ 'గద' 'ఏ' యను ప్రత్యయములును వచ్చినవి; కావుకావంచున్-శిశువు లేడ్చుటయందలి యను కరణము; కసుంగందవు-పసికూనవు; వందగోష్ఠంబు-నందునియొక్క ఆవులపల్లెలో; ప్రేతయై-గొల్లడియై; చేఁతిపాలు-చేఁదుగలపాలును; అనఁగా విషపుఁబాలుననుట; క్రోల్పన్-త్రాగించుటకు; తత్ప్రాణనిర్యాణశంఖఁబు-ఆపూతనప్రాణము పోవునపు డూఁదెడు శంఖము; పూరించు-ఊఁదు; ఈ వాక్యమునం దుత్ప్రేక్షాలంకారము; మక్కించియున్-చంపియు; బండిరాకాసిన్-శకటాసురుని; కీలూడఁగాన్-సంధిబంధము లెడలునట్లు; ఱట్టు-నింద; పెన్నుద్దిమద్దుల్-గొప్పనియగు జటగానుండు మద్దిమ్రాఁకులకును; అనఁగా నర్జునవృక్షములను; విడంబింపవే-ప్రకటింపలెదా;

'లేగలున్' అనుపదము మొదలు 'చేయవే' అనుపదమువఱకు నొకవాక్యము.

లేఁగలున్-దూడలును; కాకపక్షంబు - పిల్లజుట్టు; బర్హిబర్హావతంసంబుతోన్ - శిరోభూషణముగా ధరించుకొనిన నెమిలిఫించముతో; మంజుగుంజాఫలోద్దామదామంబుతోన్-మనోహరమగు గురిగింజదండలు; తానమాన.....వంశంబుతోన్—తాన—స్వరభేదములచేఁ ప్రవర్తించురాగములయొక్క; మానక్రియా-పరిమాణక్రియలను;అనగా నిరూపించుటల ననుట; శంసి-పలుకునట్టి; వంశంబుతోన్-పిల్లనఁగ్రోవితో; తానమనఁగా స్వరాంతరప్రవర్తకమగురాగము; శ్రుతిప్రవృత్త్యాదిహేతువగుస్వరవిశేషము; నీప్రోపు-నీవురక్షించుచున్న; ప్రేపాపలన్-గొల్లపిల్లవాండ్రను; క్రేపులన్-ఆవుదూడలను; వైపరీత్యంబుగాన్ - ఎడఁబాయునట్లుగా ననుట; దాఁచినన్-మఱుఁగుపఱపఁగా; దాఁచినన్; డాఁచినన్, అని రూపాంతరము; డాఁగు, (దాఁగు) ధాతువున కిది ప్రేరణార్థకము;

తెనుఁగుపదములకుఁ గొన్ని యెడల 'ద'కారమునకు; 'డ'కారము వచ్చును; ఉ. దక్కు డక్కు; "దక్కెను రాజ్యమంచు నకటా యిటు తమ్మునిభాగపీక నీ, వెక్కటి మ్రింగఁ జూచె దది యెట్లఱుగున్".....ఉద్యోగపర్వము. ఆ. 2

ప్రసన్న-బ్రహ్మయొక్క; ఖర్వంబుగాన్-నశించునట్లు; ఈ వాక్యమునం దంతటను వృత్త్యనుప్రాసము ఛేకానుప్రాసమును డెలియునది.

'తోయవేగ' అనుపదము మొదలు 'తాండవంబాడవే' యనువఱకు నొకవాక్యము

తోయ.....ధ్వానము—తోయవేగ-నీళ్ల వేగముచేత; ఉచ్చలత్—ఉప్పొంగు చున్న; వీచికా—అలలనెడు; మర్దళధ్వానము-మృదంగధ్వని; ఆగుబ్బగాన్-అతిశయిం పఁగా; ఉబ్బునన్—ఉత్సాహముతో; స్ఫుటా-పాముపడగ;

'తోడిగోపాలకా' మొదలు' మొదలు 'కొల్లయీవే' యనువఱ కొకవాక్యము.

మీఁదుగానున్న-దేవతలకని నియమించిన ముడుపగు, అందీన్-అందియ్యఁగా; అందిచ్చుధాతువు తుమున్నర్థకరూపము; ఇట 'అందిచ్చు' అనునది శబ్దపల్లవంబగు నొక ధాతువు; కొందఱు దీనిని 'అంది + ఇచ్చు' అని పదవిభాగముచేసి క్త్వార్థకేకారసంధికి నుదాహరణముగాఁ జూపెదర; అది నిరాదరణీయము.

'పెనుంజిల్వ' యను పదము మొదలు 'పోషింపవే' యనువర కొకవాక్యము.

'పెనుంజిల్వ-పెనుఁబాము; బల్విడిన్-ఉద్ధతితో; జంగిలిన్-పశుసమూహమును.

'గుఁపులై' అనపదముమొదలు, 'ఎత్తవే' అను పదమువఱకు నొకవాక్యము.

దేవతానేతకున్ - దేవతల ప్రభువగు నింద్రునకు; జాతరల్ - ఉత్సవములు;

మేకొన్న-వ్యాపించిన; పుష్కలావర్తకాబ్దబులన్-పుష్కలము, ఆవర్తకము అని పేరు గల మేఘములను; అంపఁజాలము-బాణసమూహము; కాందిశీకత్వము - భయపడి పాఱి పోవుటను; 'కాందిశీకో భయద్రుతః' అని యమరుఁడు;

'మత్తవేదండ' మొదలు 'చూపవే' అనువఱకు నొకవాక్యము.

నిలింప...బలీవర్దముల్.—నిలింప-దేవతలకు; అనిశ-యెల్లప్పుడు: అరిష్టద - అశుభమునొనర్చు (అనఁగా దేవతలను హింసించు); అరిష్ట - అరిష్టుఁడను పేరుగల; మాయాబలీవర్దమున్-కపటవృషభరూపధారి యగు రక్కసుని; శూకలాశ్వాకృతిన్ - పోతరించిన గుఱ్ఱముయొక్క; కేశిజీవానిలంబుల్ - కేశి యను రాక్షసునియొక్క ప్రాణవాయువులను; భుజాదండశూకంబునన్-బాహువను పాములవలన; క్రోలి-పీల్చి;

'శరదభినవ' మొదలు 'ఓలార్చవే' అను పదమువఱకు నొకవాక్యము.

శరద...పీథిన్--శరత్-శరత్కాలమందలి; అభినవ-క్రొత్త; సాంద్ర - దట్టమైన (అనఁగాఁ బుడిన); చంద్రప్రభా - వెన్నెలచేత; ధౌత-శుభ్రము చేయఁబడినందున, (అనఁగాఁ దెల్లఁగా జేయబడినదై); భాస్వత్ - ప్రకాశించుచుండెడు; కళిందాత్మజా-యమునానదియొక్క; సైకత-ఇసుకదిన్నెలయొక్క; ఉత్సంగపీథిన్-అగ్రప్రదేశమునందు; 'తుంగం నగోత్సంగమివారురోహ' అని రఘువంశము; త్రిభంగ్యాకృతిన్-మూడువంపులు గలిగిన యాకారముతో: త్రిభంగి-పాదవిన్యాసమునం దొకవంపు, నడుమునందలివం పొకటి, కంఠవిన్యాసమునందలి యొకవంపు, ఈ మూఁడువంపులు త్రిభంగి; నడుము,బొమ్మ, శిరస్సు ఇవి వంపులుగా నుండుటయని కొందఱు; వామాంసముక్-ఎడమభుజమును: శోణదంతచ్ఛదాంతంబునన్-శోణ-ఎఱ్ఱని; దంతచ్ఛదపెదవియొక్క; అంతంబునన్ - కొలుకునందు; వేణువాళంబున్ - పిల్లనఁగ్రోవిని; సంధించి-చేర్చి, ఉంచి; రంధ్రాంతర...పల్లవాగ్రంబులు—రంధ్రాంతర - పిల్లనగ్రోవి బెజ్జములనడుమ; న్యస్త-ఉంచఁబడిన; హస్తాంగుళీ పల్లవాగ్రంబులు-చిగురుకొనలవంటి మృదువులగు చేతివ్రేళ్ళు; ముక్తరోమాంథనిష్పందగోబృందమున్; ముక్త-విడువఁబడిన; రోమంథ-నెమరువేయుటగల; అనఁగా నెమరువేయుటమాని యనుట; ఇది సుఖపారవశ్యసూచకము; 'శిఖర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగారరసంఫణీ' అని యాక్తోక్తి; నిష్పంద - చలింపని; గోబృందమున్-ఆవులగుంపు గలదియును; వ్యక్తగోవర్ధనగ్రావనిష్యందమున్; వ్యక్త-కనఁబడు; గోవర్ధన - గోవర్ధన పర్వతమునందలి; గ్రావ-రాలయొక్క; నిష్యందమున్-ప్రసరించుట కలదియును; అనఁగాఁ గృష్ణుని వేణుగానమాధుర్యముచే రాళ్ళు కరఁగెనని భావము; మందమంద...వేగమున్—మ దమంద-మిక్కిలిమెల్లనగు; అంశుమన్నందనా - యమునానదియొక్క; (అంశుమత్ - సూర్యుని; నందనా - కుమార్తెయగు యమునానది); వేగమున్ - ప్రవాహవేగము గలదియు; అనఁగా యమునానదియు నాగానమాధుర్యముచేఁ బారవశ్యముఁ జెంది మెల్లమెల్లఁగాఁ బ్రవహింపసాగెనని భావము; కందళత్...జీర్ణరాగమున్—కందళత్-మొలకలెత్తుచున్న; నీరస-రసములేని, తేమలేని; అరణ్య-అడవియందలి; జీర్ణగమున్ - ఎండినచ్రుమాఁకులు గలదియును; అనఁగా నెండినచ్రుమాఁకులును నాగానమాధుర్యముచేఁ జెమ్మ యొదవి మొలకలెత్తెనని భావము; కాన్-అగునట్టు; కదంబించు-మనోహరమై వెలయు; తత్పంచమారావము-(ఆ పిల్లవఁగ్రోవియొక్క) పంచమస్వరమును: "పికం కూజతి పంచమం" అని యుండటచేఁ బంచమ మనఁగాఁ గోయిల యెఱుగునంటి మధురస్వరము. ఈస్వరము శరీరమునం దైదు ప్రదేశములయం దుత్పత్తి యగును.

దీనికిఁ బ్రమాణము :—

"వాయు స్సముద్గతో నాభే ర్ధురో హృత్కఁఠమూర్ధసు, విచర న్పంచమస్థాన ప్రాప్త్యాపంచమ ముచ్యతే"

'కోకిలో రౌతి పంచమం' అని నారదునిసంగీతశాస్త్రము.

ఇంచుపిల్కానికిఁ-మన్మథునికి; చిక్కఁ-వశలయి; అవరోధాంగనల్-అంతఃపుర కాంతలు; రాససంక్రీడఁ-రాసక్రీడ యను నొకక్రీడావిశేషముచేత; ఓలార్పవే-సంత సింపఁ జేయలేదా.

రాసక్రీడాలక్షణము:—

"రాసోత్సవ స్సంప్రవృత్తో గోపీమండలమండితః
యోగేశ్వరేణ కృష్ణేన తాసాం మధ్యే ద్వయో ర్ద్వయోః
ప్రవిష్టేన గృహీతానాం కంఠే స్వనికటం స్త్రియః."

అని భాగవతము, స్కందము 11-పూ. భా. 33.

"అంగనామంగనా మంతరే మాధవో మాధవం మాధవం చాంతరేణాంగనాః
ఇత్థ మాకల్పితేమండలే మధ్యగ స్సంజగౌ వేణునా దేవకీనందనః."

—అని కృష్ణకర్ణామృతము

'దర్పితాశేష' మొదలు 'సీవానిఁగా' అడువఱకు నొకవాక్యము;
దర్పిత-గర్వించిన; అశేష - ఎల్ల; దోషాచరాధీశ - రాక్షసశ్రేష్ఠులకు; దుస్సా ధమై-సాధింపరానిదై (అసఁగా నభేద్యమైయనుట); మామ-కంసుఁడు; భావాతిగంబు-తలఁపునకు మించిన; అనఁగా నూహించుటకు శక్యముగాని; వానిఁ-అక్రూరు ననుట;

'భోజభూజాని' మొదలు 'నొండింపవే' అనువఱ కొకవాక్యము:—
భోజభూజాని-భోజభూపతి యగుకంసుఁడు; ఉద్వేజనంబందన్ - కలఁతనొం దఁగా, (భయపడఁగా ననుట); తద్రాజధానిన్ - అతని రాజధానియగు మధురాపట్టణ మును; దర్శనం బిచ్చినన్-కానుక నియ్యఁగా; 'దర్శనం బిచ్చె నెద్దానిఁ గోమటి క్రొత్త పొడసూప నేతెంచి భూభుజునకు' అని శ్రీనాథుని కాశీఖండమున నాలుగవ యాశ్వాస మునఁ బ్రయోగము; గుజ్జు-పొట్టియగు (కుబ్జాశబ్దభనము); ప్రోయాలికిన్ - గృహిణికి కుబ్జ యను పేరుగల స్త్రీకి; సజ్జకంబైన - మనోహరం బైన;

'యాగపూజ' మొదలు 'ప్రతిష్ఠాపితుం జేయవే' యనువఱకొకవాక్యము.

యాగపూజాన్వితంబైన-యాగపూజయందుఁ బూజింపఁబడిన; కోదండమున్-వింటిని; ఖండఖండంబుగాన్-తునియలు తునియలుగాఁ జేయుచు;తద్ధను..... ..... మస్తంబులు—తద్ధనుర్దండ - ఆ కోదండమునియొక్క; రక్షాభట - కావలివారియొక్క; స్తోమమస్తంబులన్-సమూహములతలలను; మల్ల-జెట్లయొక్క; గర్జా-సింహనాదములు; భుజాస్ఫాలన-భుజములను దట్టటలు (వీనిచే); ఆభీలమై-భయంకరమై; ఉల్లస..... వాచాలమై - ఉల్లసత్ - ప్రకాశించుచున్న; డిండిమ - డింగిమ మను వాద్యవిశేషము యొక్క; ఆరావ-శబ్దములచేత; వాచాలమై-ప్రోఁగుచున్నదై ; నిగ్రహా..... దగ్రమై —నిగ్రహ-మార్కొనుటకు, అణఁచుటకు; ఆయుత-వచ్చుచున్న ; రక్షోభట-రాక్షససేనలచేత; ఉదగ్రమై-భయంకరమై; ఉగ్రసేనాత్మజాస్థానిన్ - ఉగ్రసేనుని కుమారుఁడగు కంసుని కొలువుకూటమును; చొత్తేరన్ - ప్రవేశింపఁగా; తత్తోరణక్షోణిన్-ఆద్వారప్రదేశమనందు; 'తోరణోఽస్త్రీ బహిర్ద్వారం' ఆని యమరుఁడు; ఆధోరణుఁడు - మావటివాఁడు; కొల్పినన్ - మార్కొలుపఁగా; పట్టపేనుంగున్—కువలయాపీడమును కంసునిపట్టపుగజమును;చెండాడి-చంపి;పుండ్రమున్-తిలకమును; కర్ణదామంబున్ - కర్ణావతంసమును; పట్టె-దట్టమయిన; బ్రాఁతిగాన్ - అందముగా; జూనూరువుల్-మోఁకాళ్లను; దొడలను; అప్పళింపన్-కొట్టఁగా; క్రించున్-సీచుఁడగు, త్రిలోకీనృశంసున్-మూఁడులోకములను హింసించువాఁడగు; నియుద్ధక్రియాపద్ధతిన్-ద్వంద్వయుద్ధక్రమమునందు; 'నియుద్ధంబాహుయుద్ధేన తుములం రణసంకులే.' ఆని యమరుఁడు;కిక్కిసన్-మిక్కిలియదుముటచేత;గొంతుక్రోల్-కంఠనాళమును(క్రోవిని); నొక్కి-ఆదిమి; అనఁగాఁ గంసునిగొంతుఁ బిసికిచంపియనుట; వే-శీఘ్రముగా;

ఇక్కడ నన్ని పుస్తకములలోను 'నొక్కిదేవతాదుందుభి' యనియే పాఠము కానంబడుచున్నది. అట్లయిన గణభంగమగును గావున 'నొక్కి' యను పదమునకుఁ బిమ్మట 'వే' యను నక్షరమును జేర్చితి 'నొక్కివే' యని యొక పుస్తకములో నున్నది. దానికంటెను 'నొక్కివే' యను పాఠమే సరసము.

'దుష్టు' మొదలు 'పాలింపవే' యనువఱ కొకవాక్యము.

అష్టాదశాక్షౌహిణీ.....మదాంధున్-అష్టాదశాక్షౌహిణీ - పదునెనిమిదియక్షౌహిణులసంఖ్య గల; వాహినీ-సేనలచేత; దుర్మదాంధుఁడు-మిక్కిలి గర్వించినవాఁడు; అక్షౌహిణీప్రమాణము —21870 రథములు; అన్నియేనుఁగులు; 65610 గుఱ్ఱములు, 109350 కాల్బలములుగలసేన యక్షౌహిణి యనంబడును; భారతము, ఆదిపర్వమునఁ జూడనగు; భీమాపదేశంబునంజేసి శాసించి-భీముఁడను వ్యాజమును బురస్కరించుకొని శిక్షించి; అనఁగా భీమునిచేఁ జంపించెనఁ డని భావము; 'వ్యాజోపదేశోలక్ష్యంచ' అని

యమరుఁడు జాత్యసూయన్-తాను క్షత్రియుఁడనియుఁ గృష్ణుఁడు కాఁడనియు జాత్య భిమానముచేఁ బొడమిన యసూయచేత; భయం బేది-నిర్భయుఁడై; చేదిక్షమావల్లభుండు శిశుపాలుఁడు; త్రుళ్లునన్-గర్వముచేత; ప్రల్లదంబాడినన్-దుర్భాషలు పలుకఁగా పల్లె రంబు-తాఁబాళమును; తచ్ఛిరఃకర్తనప్రౌఢిన్-ఆశిశుపాలునితలను నఱకుట యనుసామ ర్థ్యముచేత; వృథా...శౌఁడీరున్—వృథా-నిరుపయోగముగా (ఆనర్హముగా ననుట); వాసుదేవప్రథా-వాసుదేవుఁడను ఖ్యాతినిగల; చండ-క్రూరుఁడైన; శౌండీరున్-దర్పితుఁ డగు; అపౌండ్రున్-ఆ పౌండ్రక వాసుదేవుని; చక్కఁగాఁ జేసి-చంపి; మహాసేన... సన్నాహముల్—మహాసేన-కుమారస్వామి; నాగానన-గజాననుఁడు (వీరియొక్క); వ్యూహా-సేనలయొక్క; సన్నాహముల-క్రమములు; వీడన్-చెదరిపోఁగా; పోరన్—యుద్ధమునఁదు; ఈశానున్-శివుని; వెన్నాడి - తఱిమి; బాణాసుర ... కేళిమైన్ — బాణాసుర-బాణాసురుఁ డనురక్షసునియొక్క; స్ఫార-గొప్పవియగు; బాహాసహస్ర-వేయిబాహువులయొక్క; విదాకేళిమైన్-నఱకువ్యాపారముచేత; వాలి-అతిశయించి.

ఘోర.....శిక్షకా—ఘోర-భయంకరుం డగు; భౌమ-నరకుఁ డను; అసుర గ్రామణీ-రాక్షస శ్రేష్ఠుని; శిక్షకా-చంపినవాఁడా యనుట; ఖేద... .....ప్రదా—ఖేద-(పుత్రమరణజనిత) దుఃఖముచేత; సందగ్ధ-తపించిన; సాందీప-సాందీపుఁ డను తనగురువునకు; సూనుప్రదా-పుత్రదానము చేసినవాఁడా; అనఁగా నతనికొడుకును బ్రతికించినవాఁడా యనుట; వేద..... .....పదా—వేదశాఖా-వేదములనెడుకొమ్మ యొక్క; శికా-కొనలయందు (అనఁగా వేదాంతములయం దనుట); అంచత్-ఒప్పు చున్న; ప్రవాళత్ - చిగుళ్లవలె నాచరించుచున్న; పదా-చరణములు గలవాఁడా: (అనఁగా వేదాంతగమ్యుఁ డనుట).

అలఁకారము-అ తటను వృత్త్యనుప్రాసంబులును ఛేకానుప్రాసంబులును నెఱసి మెఱయుచున్నవి.

(వి) ఈదండకమునందలి 'ముక్తరోమాంథనిష్పంద గోబృందమున్,' 'వ్యక్త గోవర్ధనగ్రావనిష్యందమున్', ఈ రెండు సమాసములును; 'మందమందాంఘ్రిమన్నంద నావేగమున్', 'కందళన్నీ రసారణ్యజీర్ణాగమున్', ఈ సమాసద్వయంబును; 'ఘోర భౌమాసురగ్రామణీశిక్షకా', 'కౌరవాకర్షిత ద్రౌపదీ రక్షకా', ఈ సమాసయుగళంబును; 'ఖేదసందగ్ధసాందీపసూనుప్రదా', 'వేదశాకాశికాంచత్ప్రవాళత్పదా', ఈ సమాస యుగ్మంబును: సమగణపదవిన్యాసలలితంబులై, సుమధురచరమప్రాసకలితంబు లై చెలువారు. కావుననే దీనికి గణసమకదండక మనుపేరు సార్థకము.

తొలుత రెండునగణములును బిదప నిష్టమువచ్చినన్ని రగణములైనను, నొకనగ ణమును బిదప వలయునన్ని తగణములైనను, దొలుతనుండి యన్నియుఁ దగణము లైనను. గడపట నొకగురువును దండకమున కుండవలయు,

ఈదండకమున భగవంతుఁడగు శ్రీకృష్ణుని చరిత్రంబును మాహాత్మ్యంబును ముద్దారుమాటలతోఁ జెప్పఁబడియె. దీని నొక్కటిని ప్రతిదినము స్త్రీలుం బురుషు లును భగవత్పాదారవిందధ్యానపరాయణులై పారాయణము సేయుచుందురేని కలుష విదూరులై క్రమంబున నభిమతశుభములఁ బడసి సుఖింతురు.

ఇందలి శారదరాకానిశాసమయసరసీజాక్షిమురళీగానవర్ణనమునఁ గొమరారుతీపారు పలుకుల సరళతయు సందర్భసుందరతయు స్వభావోక్తిసౌకుమార్యంబును వర్ణనా తీతములు.

## శ్రీకృష్ణులు వైజయంతమున విడియుట

చ. అని కొనియాడి విశ్వభువనైకధురంధర నేఁడు రేపు నీ
వనితయు నీవు నిచ్చట నవశ్యము మజ్జనభోజనాదిపూ
జనములు గైకొన న్వలయు సమ్మతిమై నని పల్క దేవతా
జననికి మ్రొక్కి యియ్యకొని జంభవిరోధి మొగంబుఁ జూచినఁ. 39

(వ్యా) విశ్వభువనైక ధురంధర—విశ్వభువన-సమస్త ప్రపంచములకు; ఏక ధురంధర-ముఖ్యుఁడగు భారమును వహించినవాఁడా (అనఁగా సకలభువనములకు నాధారభూతుఁడా యనుట); జంభవిరోధి-ఇంద్రుఁడు.

చ. అమరవిభుండు సేరి వినయానతుఁడై విడిపట్టు వైజయం
తమునను జిత్తగింపు మన నవ్వుచుఁ దద్బలదైత్యవైరిహ
స్తము గయిదండ గొంచు గిరిశప్రముఖాఖిలలోకపాలకుల్
క్రమమునఁ జేరి కొల్వఁ జని కాంచెఁ దదున్నతసౌధరాజమునఁ. 40

(వ్యా) విడిపట్టు-విడిదల; చిత్తగింపుము-అనుగ్రహింపుము.

## వైజయంతవర్ణనము

వ. అదియును నామరసరిదుపహృత హేమతామరసస్తోమతోరణదామ రామణీయకసూచితసౌదామనీవిలసితంబును, గనత్కనకింకిణీకుల

నంకులక్వాణముగ్ధమధురాలాపన్మత్యన్నిజాపత్య మూర్త్యా వహా
పార్శ్వప్రవర్తమానసంతానంబును, నర్థిజనాభిమతదానార్థ సం
గ్రహ సంశయాపాది సమస్తవస్తుప్రతిబింబసంభావిత శేఖరీకృత
చింతారత్నంబును, నక్షీణసహస్రాశుమణిగవాక్షావళీ సాక్షాత్కృత
నాకలక్ష్మీకటాక్షవీక్షావిశేషంబును ననర్ఘ్యమణి స్తంభప్రతిబింబిత
నృత్యదప్సరస్సహస్రప్రదర్శ్య మానలాస్యావలోకన సారస్యాగత
గృహదేవతాశతసన్నిధానంబును, పులోమనముచిజంభపాకవృత్ర
బలప్రముఖదైత్యవిధ్వంసన సన్నద్ధ శతమన్యుజన్యసన్నాహానుకారి
చిత్రకర్మవిచిత్రితభిత్తిభాగంబును, వళితరుచిరరుచినిరంతరస్ఫాటిక
కూటాంతరవిశ్రాంతైరావతో చ్చైశ్శ్రవస్సూచ్యమాన క్షీరసాగర
స్నానక్రమంబును, దరంగితమణిభృంగారకవీటికాకరండతాలవృంత
చామర దర్పణ కళాచికాపాదుకాదిపరికర ప్రపంచసంచితకరాంచల
విశ్వకర్మనిర్మితయంత్రపాంచాలికాసంచయవంచితపరమార్థపరిచారి
కాసార్థంబును, నిరంతరసంతానానోకహదుకూలమయపతాకాశ
తాకారితాకాశగంగాచటులతరతరంగావతరణంబును, నమంతత
స్తంతన్యమానతోయకర్మాంతికనిర్ముక్తమందారవిటపిమకరందగంధ
సలిలసేకాతిరేకశీతలమణివేదికాప్రదేశంబును, బహిర్ద్వారవితర్దికా
ప్రకోష్ఠప్రతిష్ఠాపితాష్టాపదఘటా స్తీర్ణహరిచందనసాలభాలపల్లవోల్ల
సితసంధ్యారాగసంధానంబును, నవిరళకల్పప్రసవరజఃపటలపటవాస
పాంసువాసితకౌశేయవితానపటీప్రకటీకృతచంద్రాతపపరిపాటికంబు,
నగుచు, జతురతరశచీకరవిరచితంబులై మణికుట్టిమతలప్రతిబింబిత
తారకాకుటుంబంబుల విడంబించు పారిజాతకుసుమోపహారంబుల
వలన, స్వావాసాహంచలావాహితంబు లై మహారజతపాత్రంబులఁ
జిత్రంబులుగా వెలుంగు నా రాత్రికాదీపకళికలవలన, యమకామినీ
ధూమోర్ణావితీర్ణంబులై విస్తీర్ణంబుగా నెగయ మలయజకాలాగురు
ధూపధోరణులవలన, యాతుధానావరోధవధూవిధీయమానంబు లై

విలసిల్లు గృహాప్రవేశసమయసముచితబలివిధానసంవిధానంబులవల
నఁ, బాళధరమత్తకాశినీసూత్రితంబు లై విలోకనపాత్రంబు లగు
లలితప్రవాళలతావందనమాలికలవలనఁ, బవమానమానవతీనియు
క్తంబుల్లై బాలికాజనంబులకరతలంబులం బరిభ్రమించు కర్వూర
తాలవృంతంబులవలన,నరధర్మసధర్మిణీ నిర్మితంబులగు నిధానకల్పిత
శంఖపద్మముకరాకారరంగవల్లీమతల్లికలవలన, నయనోత్సవం బావ
హిలం ప్రవేశించి వాసవహ్ని వై వస్వతవాసతే యీ చరణవరుణ
వాయువసువల్లభ వామదేవుల వరున వీడ్కొల్పి సత్యభామాసహి
తుండై యథోచితకృత్యంబు లాచరించి యనంతరంబ.

ఈవచనంబున వైజయంతి మను నింద్రునిప్రాసాదము వర్ణింపఁబడినది.

(వ్యా) ఆమర..... .....విలసితంబును—

ఆమరసరిత్-సురనది యగు నాకాశగంగానదినుండి; ఉపహృత-కొనిరాఁబడిన; హేమతామరసస్తోమ - బంగారుకమలములగుంపుచేఁ (గల్పింపఁబడిన); తోరణదామ-తోరణమాలికలయొక్క; రామణీయక-సౌందర్యముచేత; సూచిత-తెలుపఁబడిన; సౌదామనీ-మెఱుములయొక్క; విలసితంబును-ప్రకాశముగలదియును;

అనఁగా నామేడయందు బంగారుతామరతోరణములు కట్టఁబడి యుండిన వనియు నవి మెఱుపుఁదీఁగెలవలెఁ దళతళలాడుచు సుందరముగా నొప్పె ననియు భావము.

ఈసమాసమునఁదు వృత్త్యనుప్రాసము శబ్దాలంకారము.

కనత్.....సంతానంబును—

కనత్-ప్రకాశించుచున్న; కనకకింకిణీకుల-బంగారు గజ్జెల గుంపులయొక్క; సంకుల-క్రమరహితమైన; క్వాణ-శబ్దములనియెడు; ముగ్ధ-మనోహరమైన; మధుర-తియ్యని; ఆలాప-పలుకులతో; నృత్యత్-ఆడుచున్న; నిజాపత్యమూర్త్యావహ-తన యొక్క (అనఁగా వైజయంతముయొక్క) కిడ్డలరూపులను గలిగించుచున్న; పార్శ్వ-ప్రక్కలయందు; ప్రవర్తమాన-ఉన్న; విమానసంతానంబును-విమానసమూహముగలదియు;

అనఁగా వైజయంతపార్శ్వములయందు విమానము లుండఁబడి యున్న వనియు, వానికి బంగారుచిఱుగంటలు కట్టఁబడియున్నవనియు, నవి నానాప్రకారముల శబ్దించు

చున్న వనియు, పీనిం జూడ నావిమానము లావైజయంతమయొక్క బిడ్డలో యను నట్లును, నాబంగారుగంటలమ్రోత లాబిడ్డల మధురాలాపయుతంబులగున్నృత్యముల యట్లును గన్పట్టె ననియు భావము.

ఆర్థి.....రత్నంబును—

ఆర్థిజన-యాచకులకు; అభిమత-కోరికలను; దాన-ఇచ్చుటకై; అర్థసంగ్రహ-వస్తువులను సేకరించుటి యను; సంశయాపాది-సంశయమును గలిగించుచున్న; సమస్త వస్తు-సకలవస్తువులయొక్క; ప్రతిబింబ-ప్రతిరూపములచేత; సంభావిత-మహితమైన; శేఖరీకృత-శిరోభూషణముగా నుంపఁబడిన; చింతారత్నంబును-చింతామణి గలదియు;

అనఁగా నావైజయంత మనుమేడమీఁద శిఖరాలంకారముగఁ జింతామణి యమర్పఁబడి యుండె ననియు నందు సమస్తవస్తువులును బ్రతిఫలించుచుండె ననియు దీనిం జూడఁగా నర్థజనుల కిచ్చుటకై సమస్తవస్తువులను నమ్మేడయందు సంగ్రహించియుంపఁ బడెనో యనుసంటియమును గలిగించుచున్న దనియు భావము.

అక్షీణ.....విశేషంబును—

అక్షీణ—కొఱతవడని (అనఁగా ననేకము లైన యని భావము); సహస్రాక్ష మణి-ఇంద్రనీలమణులచే నిర్మింపఁబడిన; గవాక్షావళి-కిటికీలవరుసలచేత; సౌక్షాత్కృత-ఎఱుఁగఁబడిన; నాకలక్ష్మి - స్వర్గలక్ష్మియొక్క; కటాక్షవిశేషంబును — క్రీగంటి చూపుయొక్క వైలక్షణ్యంబు గలదియు;

అనఁగా నాప్రాసాదమునం దనేకము లగు నింద్రమణిఖచితగవాక్షము లమర్పఁ బడియుండె ననియు, నవి నీలకాంతులఁ బొలుపారుటచే స్వర్గలక్ష్మి కటాక్షవీక్షణముల వలె నొప్పెనని యు భావము. ఈ సమాసమునందు వృత్త్యనుప్రాసము శబ్దాలంకారము.

అనర్ఘ మణి.....సన్నిధానంబును—

అనర్ఘ-వెలలేని; మణిస్తంభ-మణిఖచితములగు కంచములయందు; ప్రతిబింబిత-ప్రతిఫలించిన; నృత్యత్-నాట్యమాడుచున్న; అప్సరస్సహస్ర-అనేకులగు నప్సరసల చేత; ప్రదర్శ్యమాన-చూపఁబడుచున్న; లాస్య-నృత్యముయొక్క;

లాస్యలక్షణము:—

"శృంగారరసభూయిష్ఠై ర్భూరిభావతరంగితైః
అంగై రసంగసర్వస్వ శోభాతిశయశాలిభిః
అన్వితోనృత్తభేదో యత్తల్లాస్య మితి కథ్యతే."

—అని సంగీతచూడామణి.

అవలోకన-చూచుటయందలి; సారస్య-రసికత్వముచేత; ఆగత-వచ్చిన; గృహదేవతా శత-పెక్కండ్రు గృహదేవతలయొక్క; సన్నిధానంబును-సన్నిధి గలదియు;

అనఁగా వైజయంతమునందలి కంబములు మణిఖచితములయి యుండుటచేత నప్సరస లాడు నృత్యవిశేషములు కంబములయందుఁ బ్రతిఫలించెననియు, నానాట్యవిశేషములను జూచుటకై గృహదేవతలు వచ్చి కూర్చున్నారో యన్నట్లుండెననియు భావము.

పులోమ.....భిత్తిభాగంబును—

**పు**లోమ, నముచి, జంభ, పాక, వృత్ర, బల, ప్రముఖు లగు; దైత్య-రాక్షసులను; విధ్వంసన-చంపుటయందు; సన్నద్ధ-సిద్ధపడిన; శతమన్యు-ఇంద్రునియొక్క; జన్యసన్నాహ-యుద్ధప్రయత్నమును; అనుకారి - అనుకరించుచున్న; చిత్రకర్మ-చిత్రరపు వ్రాఁతపనులచేత; విచిత్రిత-అలంకరింపఁబడిన; భిత్తిభాగంబును - గోడలప్రదేశంబును గలదియు; (భావము సుగమము);

వళిత.....క్రమంబును—

వళిత-వర్తులముగాఁ బ్రసరించుచున్న; రుచిర-మనోహరమైన; రుచి-కాంతుల చేత; నిరంతర-ఎడఁబాటులేని (అనఁగా దట్టమైన యనుట); స్ఫటికకూట - స్ఫటికమయములగు శిఖరములయొక్క; అంతర-మధ్యమునందు; విశ్రాంత-విశ్రమించియున్న; ఐరావతోచ్చైశ్రవస్-ఐరావత మను పేరుగల్గియేనుఁగు, ఉచ్చైశ్శ్రవస్సను పేరు గల గుఱ్ఱము, వీనిచేత; సూచ్యమాన-సూచింపఁబడుచున్న; క్షీరసాగరస్నానక్రమంబును-క్షీరసముద్రమునందు స్నానము చేయు ప్రకారము కలదియు;

అనఁగా వైజయంతముయొక్క శిఖరములు స్ఫటికమయములై యుండెననియు, వానికాంతు లంతటం బ్రసరించుటచేనా ప్రదేశము క్షీరసముద్రముఁ బోలియుండెననియు నందుఁ బరుండియున్న యైరావతమును నుచ్చైశ్శ్రవమును క్షీరసాగరమునందు స్నానము చేయుచున్నవో యనున ట్లొప్పెననియు భావము.

ఐరావతమును నుచ్చైశ్శ్రవముమ క్షీరసాగరమథనసమయమునందు జనించె నని పురాణము.

తరంగిత...సార్థంబును—తరంగిత-చలించుచున్న; మణిభృంగారక-మణులు చెక్కినచెంబులు; వీటికాకరండ - తాంబూలపుఁబెట్టెలు; తాళవృంత - విసనకఱ్ఱలు; చామర-వింజామరలు; దర్పణ-అద్దములు; కళాచికా - తమ్మపడిగెలు; పాదుకా-పావుకోళ్లు; ఆది-మొదలగు; పరికరప్రపంచ - ఉపకరణసంపదచేత; సంచిత - కూడిన (అనఁగాఁ గలిగినయనుట); కరాంచల-శాస్త్రాగ్రములు గల; విశ్వకర్మనిర్మిత-విశ్వ

కర్మయనుపేరుగల దేవశిల్పిచే నిర్మింపఁబడిన; యంత్రపాంచాలికా-కీలుబొమ్మలయొక్క; సంచయ-గుంపులచేత: వంచిత-ఏమార్పఁబడిన; పరమార్థపరిచారికా సార్థంబును-నిజమైనపరిచారికలసమూహము గలదియును;

అనఁగా నావైజయంతమునందు విశ్వకర్మచే నిర్మింపఁబడిన కీలబొమ్మలుఁపఁబడియుండెననియు నాబొమ్మలు హస్తములయందు రతనంపుఁజెంబులు మున్నగువస్తువులను ధరించియుండెననియు, నవి చలించుచుండునట్లు నిర్మింపఁబడి యుండుటచే (అనఁగా యంత్రసామర్థ్యవిశేషముచేత నవి కదలుచుండుటచే) వానిం జూచి యచ్చట సంచరించు నిజమైనపరిచారికలు మోసపోవుదురనియు భావము.

నిరంతర ..... తరణంబును—

నిరంతర-దట్టమైన; సంతానానోకహ-కల్పవృక్షమునందలి; 'అనోకహాః కుటస్సాలః' అని యమరుఁడు; దుకూలమయ-తెల్లపట్టుగుడ్డలచేఁ జేయఁబడిన; (అర్థాంతరము-కల్పవృక్షపల్లవములే దుకూలము లని చెప్పంబడు. దీనికిఁ బ్రమాణము:—

"ఏషాంపల్లన మంశుకాని కుసుమం ముక్తాఫలం విద్రుమం
వైదూర్యం దళ మంకురో మరకతం హైమంచ శాఖాశతం
ఏతే కే జగతీరుహో వనజుషోప్యజ్ఞాతపూర్వా మయా
ప్రాయస్సార మమీ దివోవిటపినఃకిఁత్తైర్మయాఽన్యోభరః."
—అని శక్తిభద్రుని యాశ్చర్యచూడామణి.

ఈకావ్యమునందే 'కల్పవృక్షదుకూలాంశుకములు గట్టి' అని 4-40 లోఁ గన్పట్టుచున్నది. అప్పుడు కల్పవృక్షములపల్లవము లనెడు పట్టువస్త్రములచే నిర్మింపఁబడిన పెక్కు పెక్కులచేత నని యర్థము).

పతాకాశత-పలుపెక్కులచేత; ఆకారిత-పిలువఁబడిన; 'హూతిరాకారణాహ్వానం' అని యమరుఁడు; ఆకాశగంగా-సురనదియొక్క; చటులతర-మిక్కిలి చలించుచున్న; తరంగ-అలలయొక్క; అనతరణంబును-దిగుట గలదియు;

అనఁగా నావైజయంతమునకుఁ బట్టుపెక్కులు పెక్కులు కట్టఁబడియుండెననియు, నవి యాకాశగంగను బిలుచుచున్నట్లుండెననియు, నట్లు పిలుచుచుండుటచే తనో యన్నట్టు ఆకాశగంగయలలు పైపై దిగివచ్చుచుండె ననియు భావము.

ఇక్కడఁ బతాకలచేఁ బిలువఁబడినదీ యచటఁజేఁ బతాకలు హస్తములవలెనొప్పె ననియుఁ, బతాకాచలనములు పిలుచుటను సూచించుచు హస్తసంజ్ఞలవలె నొప్పె ననియుఁ బ్రతీయమానంబు లగుచున్నవి.

సమంతత.....ప్రదేశంబును—

సమంతత—అంతటను; తంతన్యమాన-మిక్కిలి విస్తరింపజేయబడుచున్న; తోయకర్మాంతిక-నీళ్లుగట్టు సేవకులచేత; నిర్ముక్త-విడువఁబడిన, ప్రసరింపజేయఁబడిన; మందారవిటపి-కల్పవృక్షముయొక్క; మకరంద-తేనెలనెడు; గంధసలిల-పరిమళోదక ములయొక్క; సేకాతిరేక-సేచనాతిశయమువలన; (అధికముగా నీళ్లు గట్టుట యనుట); శీతల-చల్లనైన; మణివేదికాప్రదేశంబును-రత్నవంపుఁదిన్నెలు గలదియు;

అనఁగా నావైజయంతముచుట్టుప్రక్కలఁ దిన్నెలుగలవనియు, నీళ్లుగట్టు సేవకులు కల్పవృక్ష మకరందములనెడు పరిమళోదకములను నాతిన్నెలయం దంతటను ప్రసరింపఁ జేయుటచేఁ జల్లగా నుండెననియు భావము.

బహిర్ద్వార .. ... .. సంధానంబుస్త—

బహిర్ద్వార - వెలుపటిద్వారమందలి; వితర్దికా - అరుఁగులుగల; ప్రకోష్ఠ - ముంగిళ్లయఁచు; ప్రతిష్ఠాపిత ఉంచబడిన; అష్టాపదఖట్వా-బంగారు మంచములందు; ఆస్తీర్ణ-పఱుపఁబడిన; హరిచందనసాల-కల్పవృక్షములయొక్క; బాలపల్లవ-లేఁజిగుళ్ల చేత; ఉల్లసిత-ప్రకాశింపఁబడిన; సంధ్యారాగసంధానంబును-సంజకెంజాయయొక్క కూడిక కలదియు; 'అష్టాపదం స్యా త్కనకం' అని విశ్వనిఘంటువు.

అనఁగా నాప్రాసాదముయొక్క ముఖద్వారములందలి తిన్నెలఁ జెక్కు మీఱు ముంగిళ్లయందు బంగారుమంచము లుంపఁబడియుండెననియు, నామంచములయందుఁ గల్పవృక్షపులేఁజిగుళ్ల పఱుఁపబడియుండెననియు, నవి సంజకెంజాయల పగిది రంజిల్లు చుండెననియు భావము.

అరవిళ.....పరిపాటికంబును—

అరవిళ-పట్టమైన;కల్పప్రసన-కల్పవృక్షపుష్పములయొక్క; రజఃపటల-పుప్పొ ళ్లగుంపులనెడు; పటవాస-వస్త్రములకు వాసనకట్టెడు సుగంధిద్రవ్యములయొక్క; పాంసు-ధూళులచేత; వాసిత-పరిమళముకలదిగాఁ జేయఁబడిన; కౌశేయ-పట్టుచేనిర్మిం పఁబడిన; వితానపటీ-మేల్కట్టు వస్త్రములచేత; ప్రకటీకృత-ప్రకటింపఁ బడిన; చంద్రాతప-వెన్నెలయొక్క; పరిపాటికంబును-క్రమము గలదియును;

అనఁగా నా ప్రాసాదమునందుఁబట్టుచే నిర్మింపఁబడినమేల్కట్టువస్త్రములు కట్టఁ బడియుండెననియు, నవి కల్పవృక్షసుమంబుల పుప్పొళ్లనెడు సుగంధపు బుక్కాముచేఁ బరిమళించుచుండెననియు, నా మేల్కట్లు ధవళములై యుండుటచే నవి వెన్నెలలవలెఁ బ్రకాశించుచుండెననియు భావము.

అగుచున్-ఒప్పుచు;

'చతురతర' మొదలు 'కుసుమోపహారంబులవలనన్' అనువఱ కొకవాక్యము.

చతురతర-మిక్కిలి సమర్థములైన; శచీకర-శచీదేవియొక్క హస్తములచేత; విరచితంబులై-కల్పింపఁబడినవై; మణికుట్టిమతల-మణిచిత్రములగు భూప్రదేశములందు; ప్రతిబింబిత-ప్రతిఫలింపఁబడిన; తారకాకుటుంబంబులన్-నక్షత్రముల సమూహములను; విడంబించు-అనుకరించు (అనఁగాఁ బ్రకటింపఁజేయు); పారిజాత కుసుమోపహారంబుల 'వలనన్-కల్పపృక్షపుష్పములనెడు కానుకలవలనను; (వలనన్' అనుపదము 'నయనోత్సవం బావహిలన్' అనుపదములతో నన్వయము);

అనఁగా శచీదేవి యా ప్రాసాదమునకుఁ (గానుకగాఁ) బారిజాతపుష్పములర్పించుచుండుననియు, నవి మణిచిత్రితములగు నానేలలయందుఁ బ్రతిఫలించిన నక్షత్రములవలెఁ బ్రకాశించుచుండె ననియు భావము.

'స్వాహాబాహా' మొదలు 'దీపకళికలవలనన్'-అనువరకొకవాక్యము.

స్వాహా-అగ్నిదేవునిభార్యయగు స్వాహాదేవియొక్క; బాహాంచల-బాహువుల కొనలచేత; ఆవాహితంబులై-తీసికొనిరాఁబడినవై; మహారజతపాత్రంబులన్-బంగారు పళ్ళెములయందు; చిత్రంబులుగాన్-వేడుకగా; వెలుంగు-ప్రకాశించుచున్న; ఆరాత్రికా దీపకళికలవలనన్-మొగ్గలవలె నుండు హారతిదీపములవలనను; 'చామీకరం జాతరూపం మహారజతకాంచనే' అని యమరుఁడు.

'యమకామినీ' మొదలు 'ధూరణులవలనన్' అనువఱ కొకవాక్యము.

యమకామినీ - యమునిపత్ని యగు; ధూమోర్ణా - ధూమోర్ణాదేవిచేత; వితీర్ణంబులై-ఇయ్యబడినవై (ఉంపఁబడినవై యనుట); విస్తీర్ణంబుగాన్-అంతటను; ఎగయు-వ్యాపించు; మలయజ-చందనము; కాలాగురు-అగరుచెక్కలు - (వీనియొక్క); ధూప ధూరణులవలనన్-ధూపములవరుసలవలనను;

"శక్రఃశచీపతి ర్దేవో యమో ధూమోర్ణయా సహ
వరుణ స్సహగౌర్యాచ సహర్ధ్యాచ ధనేశ్వరః"

—మహాభారతము, అశ్వమేధపర్వము.

'ధూమోర్ణా యమపత్నీ' - అని త్రికాండ శేషము.

'యాతుధానా' మొదలు 'సంవిధానంబులవలనన్' అనువఱ కొకవాక్యము.

యాతుధాన-రాక్షసునియొక్క, (అనద నిచ్చట నిర్ఋతియనుదిగధిపతియొక్క యనుట); అవరోధవధూ-అంతఃపురస్త్రీచేత, (అనఁగా భార్యచేత ననుట); విధీయమా

నంబులై-ఉంచఁబడినవై; విలసిల్లు-ప్రకాశించుచున్న;గృహప్రవేశసమయ-గృహప్రవేశ వేళకు; సముచిత-తగిన; బలివిధాన-బలులు పెట్టుటయొక్క; సంవిధానంబులవలనన్-కూర్పులచేతను;

అనఁగా నా ప్రాసాదముచుట్టును గృహప్రవేశసమయమందు నైరృతిభార్య బలులు పెట్టుచున్నదని భావము.

'పాశధర' మొదలు 'మాలికలవలనన్' అనువఱకు నొకవాక్యము.

పాశధర-వరుణునియొక్క; మత్తకాశినీ-భార్యయగు గౌరిచేత (మత్తకాశినీ-మదముచేతఁ బ్రకాశించు వనిత);సూత్రితంబులై-గ్రువ్వఁబడినవై; విలోకన పాత్రంబులగు-దర్శనీయము లగు; లలిత-మనోజ్ఞమయిన; ప్రవాళలతా-పవడపుఁ దీగెలచేత నిర్మింపఁబడిన; వందనమాలికలవలనన్-తోరణములచేతను;

'పవమాన' మొదలు 'తాలవృంతంబులవలనన్' అనువఱకు నొకవాక్యము.

పవమానమానవతీ-వాయుదేవుని భార్యవలన; నియుక్తంబులై-ఆజ్ఞాపింపఁబడిన వారై; బాలికాజనంబుల-ఆఁడుపిల్లలయొక్క; కరతలంబులన్-చేతులయందు; పరిభ్రమించు-తిరుగుచున్న; కర్పూర-కర్పూరపుఁ జెట్టయొక్క యాకులచే నిర్మింపఁబడిన; తాళవృంతంబులవలనన్-వీవనలచేతను;

'నరధర్మ' మొదలు 'మత్తల్లి కలవలనన్' అనువఱకు నొకవాక్యము.

నరధర్మ-కుబేరునియొక్క; 'మనుష్యధర్మాధినదో రాజరాజో ధనాధిపః' అని యమరుఁడు; సధర్మణీ-భార్యయగు బుద్ధిచేత; నిర్మితంబులగు-కల్పింపఁబడిన; నిధాన-నిధులయందుండి; కల్పిత-(గ్రహింపఁబడి)కూర్పఁబడిన శంఖపద్మమకరాకార-శంఖము పద్మము, మకరము, రూపములుగల; రంగవల్లీమతల్లికలవలనన్ - శ్రేష్ఠము లగు ముగ్గులచేతను; శంఖము, పద్మము, మకరము, ఇవి కుబేరుని నవనిధులలోఁ జేరిన నిధుల పేళ్ళు;

అనఁగాఁ గుబేరుని పత్ని తననిధులగు శంఖ, పద్మ, మకరములలో నుండు మణులను దీసికొని వానిచే నా ప్రాసాదమునందు శంఖపద్మమకరాకారముగా ముగ్గులు పెట్టుచున్నదని భావము;

నయనోత్సవంబు-నేత్రానందము; అవహితులన్-కలుగఁగా; ప్రవేశించి-ఆప్రాసాదమును జొచ్చి; దీనికిఁగర్తృపదము 42వ పద్యమునందలి 'రామప్రియ సోదరుండు';

వాసవ.....వామదేవులన్—వాసవ-ఇంద్రుఁడు; వహ్ని-అగ్ని; వైవస్వత-యముఁడు; వాసతేయాచరణ-నిర్ఋతి; (వాసతేయా-రాత్రి-చరణ-చర:) 'వసతిర్వాస

తేయాచశ్యామరాత్రిశ్చకథ్యతే' అని హలాయుధుఁడు; వరుణ-వరుణుఁడు; వాయు-వాయువు; వసువల్లభ-కుబేరుఁడు (వసు-ధనము); వామదేవులన్-యీశానుఁడు (వీరిని) వరుసన్, పేర్కొలిపి-ఒక్కొక్కరినిగా నంపి.

ఈ వచనమునందు 'చతురతరశశీకరవిరచితంబులై', అను వాక్యము మొదలు 'మతల్లికలవలనన్' అను పదముపఱకు దిక్పాలకులభార్య లావై జయంతమున కొనర్చు నలంకారాదులు వరుసగా వర్ణింపఁబడినవి

(వి) ఈ ప్రకరణమునందు కవి దిగధిపతులసకులం బేర్కొనునెడ నింద్రాగ్ని యమ నిరృతివరుణవాయుకుబేరపత్నులం బేర్కొని యీశానుపత్నియగు పార్వతీదేవిని జెప్పక విడిచిపెట్టుటం జూడ నిఖిలజగజ్జననియుఁ బరమేశ్వరియు నగు పార్వతీదేవి తక్కిన దిక్పాలసతుల కైవడిం బరిచర్యలొనర్చెనని నుడువఁ దగదనుకారణంబునఁ గవి చెప్పదయ్యెనని తెలియనగు.

కవికులసార్వభౌముఁడగు కాళిదాసుఁడు రఘువంశమహాకావ్యమునందు రఘుమహారాజు సింహాసనస్థుఁడగు సందర్భమును వర్ణించునపుడు లక్ష్మీదేవియు సరస్వతీదేవియు రఘుమహారాజుం గొలిచిరని చెప్పి పార్వతీదేవిం జెప్పఁదయ్యె.

"ఛాయామండలలక్ష్యేణ తమదృశ్యా కిల స్వయం
పద్మా పద్మాతపత్రేణ భేజే సామ్రాజ్యదీక్షితం
పరికల్పితసాన్నిధ్యా కాలేకాలేచ వందిషు
స్తుత్యం స్తుతిభి రర్థ్యాభి రుపతస్థే సరస్వతీ",

—రఘువంశము (4-67)

అలంకారము—రత్నావళి.

'వాసపవహ్ని' అను సమాసమునం దష్టదిగధిపతుల పేరులు వకారాదిగాఁ గూర్పబడి యుండుట చమత్కారము.

శబ్దాలంకారము—వృత్త్యనుప్రాసము.

## న ం ద న వి హా ర ము

శా. ఆ రామప్రియసోదరుండపుడు దివ్యారామ మంభోరుహ
శ్రీ రమ్యం బదె చూతమే యన ఘృతాచీమేనకామంజుఘో
షారంభాహారిణీముఖత్రిదివయోషారత్నము ల్గొల్చి రా
నారూఢోత్సవచిత్తుఁడై గగనకుల్యాతీరదేశంబునన్. 42

(వ్యా) ఆ, రామప్రియసోదరుండు - బలరామునితమ్ముఁడగు నాకృష్ణుఁడు; అదె-అదిగో (కనఁబడుచున్నదని భావము); దివ్యారామము-సురోద్యానమగు నందన వనము; త్రిదివయోషారత్నములు-సురనారీమణులు. ఆరూఢోత్సవచిత్తుఁడై-మనమున వేడ్కయుల్లసిల్లఁగా; గగనకుల్యాతీరదేశంబున-ఆకాశగంగా తీరప్రదేశమందు; 'క్షుల్య'-యనఁగాఁ జిన్నకాలువయని యర్థమైనను నిచ్చట నదీపర్యాయముగాఁ జెప్పఁబడియె. ఈ పద్యమునకు 44వ పద్యమునందలి 'డాయఁజనియె' అనుక్రియాపదముతో నన్వయము.

క. చందనహరిచందనమక
రందసరిద్బిందుశీకరప్రమదవనే
దిందిరపక్షస్పందన
కందళితమరుత్కిశోరకంబులు వొలయన్.

43

(వ్యా) చందన-శ్రీగంధవృక్షములయొక్కయు; హరిచందన-పారిజాతవృక్షములయొక్కయు; మకరందసరిత్-తేనెనదులయందలి; బిందు-బొట్లయొక్క; శీకరం-పురుతులచేత (అనఁగా వానిని ప్రాగుటచేత నని భావము); ప్రమద-మిక్కిలి మదించిన; వనేందిందిర - ఉద్యానవనమందలితుమ్మెదలయొక్క; పక్ష-రెక్కలయొక్క; స్పందన-కదలుటచేత; కందళిత-మొలచిన; మరుత్కిశోరకంబులు — గాలిపిల్లలు; పొలయన్-వ్యాపింపఁగా.

ఇందలి కావ్యగుణములు—సౌకుమార్యము-ఓజస్సు.

సీ. రంభామహోరోజకుంభపరీరంభ
కుసుమితప్రత్యగ్రకురవకంబు
మంజుఘోషావక్త్రికంజాతచకచక
స్తబకిత చంపకద్రుమారుహంబు
హరిణీముఖప్రసూనాసవార్ద్రణకోర
కితలతావేల్లిత కేసరంబు
నుర్వశీనవయూవకోజ్జ్వలాంఘ్రినివేశ
పుష్పితకంకేళిభూరుహంబు
తే. మేనకామోదనిశ్వాసమృదుసమీర
కుట్మలితసిందువారంబు కుధరధరుఁడు
ప్రేయసియుఁ దాను నల్లన డాయఁ జనియె
రైవతాధీశనందనోద్యానసీమ.

(వ్యా) తంభా-రంభయొక్క; మహోరోజకుంభ-కుంభములవంటి గొప్పస్తన ములయొక్క; పరీరంభ-ఆలింగనముచేత; కుసుమిత-పుష్పించిన; ప్రత్యగ్ర-నవీనమైన (లేత); కురవకంబు-ఎట్టిగోరంటచెట్లు గలదియు;

మంజుఘోషా-మంజుఘోష యను దేవవేశ్యయొక్క; వక్త్రికంజాత-ముఖకమ లముయొక్క; చకచక-ప్రకాశములచేత; స్తబకిత-పూగుత్తులెత్తిన;చంపకష్మారుహంబు-సంపెగ్రామకులు గలదియు;

హరిణీ-హరిణియను దేవవేశ్యయొక్క; ముఖ-వదనమునందలి; ప్రసూనాసవ-పుష్పమద్యముయొక్క; అర్పణ-ఇర్పించుటవలన,(అనగా నుమియుటవలననిభావము); కోరకిత - మొగ్గలెత్తిన; లతావేల్లిత-తీగలచే జుట్టబడిన; కేసరంబు - పొగడచెట్టు గలదియు;

ఉర్వశీ - ఉర్వశి యను దేవవేశ్యయొక్క; నవ - క్రొత్తదైన; యావక-- లత్తుకచేత; ఉజ్జ్వల-ప్రకాశించుచున్న; అంఘ్రి-పాదములయొక్క; నివేశ-ఉంచుట చేత, అనగా (పాదాహతిచేత ననుట); పుష్పిత-పూచిన; కంకేళిభూరుహంబు--అశోక వృక్షము గలదియు;

మేనక-మేనక యను దేవవేశ్యయొక్క; ఆమోదనిశ్వాస - పరిమళముతో గూడిననిట్టూర్పనెడు; మృదుసమీర-మెత్తనిగాలిచే; కుట్మలిత-మొగ్గలెత్తిన; సిందువా రంబు-వావిలిచెట్టు గలదియు; అగు

దైవతాధీశ - ఇంద్రునియొక్క; నందనోద్యానసీమ - నందనమను నారామ ప్రదేశమును;కుధరదరుణు-పర్వతమునుధరించిన(అనగాగోవర్ధనమునెత్తిన)కృష్ణుడు; ప్రేయసియుదానన--సత్యభామాసహితుడై; అల్లన-మెల్లగా; డాయజనియెన-సమీపించెను.

ఈపద్యమునందు దోహదక్రియలు వర్ణింపబడినవి. దోహదక్రియల లక్షణములు మున్నే వివరింపబడినవి. [illegible]

మ. మహిభృద్భేదివనాంతసీమమున బద్మాజాని సత్యావధూ
సహితుం డై యనిమేషవారవనితాసందోహము ల్లోల్వగా
విహరింపం జనుదెంచినాఁ డనుచు సేవింపంగ వర్షాకర
న్మిహికాశీత వసంతఘర్మబుతువు ల్నిండెం దదుద్యానమున. 45

(వ్యా) మహిభృద్భేదివనాంత సీమమున-మహిభృద్భేది-పర్వతమును భేదిం చిన యింద్రునియొక్క;వనాంతసీమమున-నందనవన మధ్యమునందు; పద్మాజాని-లక్ష్మి

కళత్రుఁడగు కృష్ణుఁడు; మిహికా- హేమంతఋతువు; శీత-శిశిరఋతువు, ఘర్మ-గ్రీష్మ ఋతువు.

శ్రీకృష్ణునిసేవించుటకై వర్షాదిషడృతువులు నాయుద్యానవనంబునఁ జేరియుం డెనని భావము.

షడృతువు లేక కాలమునఁ గనుపట్టునని కవులు వర్ణించుట కలదు —

"అథ రిరంసు మముం యుగపద్గిరౌ, కృతయుథాస్వతరుప్రసవశ్రియా
ఋతుగణేన నిషేవితు మాదధే, భువిపదంవిపదం తకృతం పతాం."

— అని శిశుపాలవధమునందు మాఘుఁడు.

సీ. కనుపట్టె నొకచోట ఘనఘనాఘనరంగ
విద్యున్నటీనాట్యవిలసనములు
చూపట్టె నొకచాయ వాపికాజలజాత
జాలవాచాలహంసవ్రజంబు
తలచూపె నొకవంక దరదళత్సేవంతి
కాగంధినీహారకణభరములు
పొడచూపె నొకచక్కఁ బుష్పితఫలినీల
వంగవాసితశైత్యవైభవములు
తే. నెఱసె నొకయెడఁ దామ్రపర్ణిజలార్ద్ర
చందనాచలపవమానకందళములు
మొనసె నొకకడ సామిసంఫుల్లమల్లి
పాటలీచంపకోత్పలప్రౌఢిమములు. 46

ఈపద్యమునందు వర్షాదిషడృతువులు నందనవనమునఁ జేరియుండుట వర్ణింపఁ బడినది.

(వ్యా) ఒక చోటఁ-ఒకప్రదేశమునందు; ఘన-గొప్పదియగు; ఘనాఘన-వర్షాకాలపుమేఘమనెడు; రంగ-నాట్యస్థలంబునందు; విద్యున్నటీ-మెఱుపుఁదీఁగయను నర్తకియొక్క; నాట్యవిలాసనములు-నృత్యవిశేషములు; కనుపట్టెఁ-కానఁబడియెను; ఇచట వర్ష ఋతువు వర్ణితము.

ఒకచాయఁ-ఒకవైపున; వాపికా-నడబావులఁదలి; జలజాతజాల - తామరల మొత్తములయందు; వాచాల-శబ్దించుచున్న; హంసవ్రజంబు-హంసలగుంపు; చూపట్టెన్-కనఁబడెను;

ఇచట శరదృతువు వర్ణితము.

ఒక వంకన్-ఒకపార్శ్వమునందు; దరదళత్ - కొంచెముగా వికసించుచున్న; సేవంతికా-చేమంతిపూలచేత; గంధి-వాసనగల; నీహారకణభరములు-మంచుబొట్లు; తల చూపెన్-కనఁబడెను.

ఇచట హేమంతర్తువు వర్ణితము.

ఒక చక్రిన్-ఒక ప్రదేశమందు; పుష్పిత-పూచిన; ఫలినీ-ప్రేంకణము; లవంగ-లవంగవృక్షములు; (వీనిచేత); వాసిత-పరిమళింపఁ జేయఁబడిన; శైత్యవైభవములు-చల్లఁదలములయొక్క విభవములు; పొడచూపెన్-కనఁబడెను;

ఇచట శిశిరఋతువు వర్ణితము.

ఒకయెడన్-ఒకచోట; తామ్రపర్ణీజన-తామ్రపర్ణీ నదీతో యములచేత; ఆర్ద్ర-తడిసిన; చందనాచల-శ్రీగంధపుఁబర్వతము(మలయాచలము)నుండి వచ్చెడు; పవమాన కందళములు-గాలిమొలకలు (అనఁగా మందమారుతములు); నెఱసెన్-నిండెను.

తామ్రపర్ణీ నదీతీరమునందుఁ జందనవనంబు లుండునని వాల్మీకిమహర్షి రామాయణమున వర్ణించియున్నాఁడు:—

"తతస్తా మాపగాం దివ్యాం ప్రసన్న సలిలాం శివామ్
తత్ర ద్రక్ష్యథ తవేరీం విహృతా మప్సరోగణైః
తస్యాసీనం నగస్యాగ్రే మలయస్య మహౌజసః
ద్రక్ష్యథాదిత్యసంకాశ మగస్త్య మృషిసత్తమమ్
తితస్తేనా భ్యనుజ్ఞాతాః ప్రసన్నేన మహాత్మనా
తామ్రపర్ణీం గ్రాహజుష్టాం తరిష్యథ మహానదీమ్
సా చందనైర్ద్రివృక్షైః ప్రచ్ఛన్నా ద్వీపశాలినీ
కాంతేవ యువతిః కాంతం సముద్ర మవగాహతే."

—రామాయణము-కిష్కింధాకాండము-సర్గము 41.

ఇచట వసంతర్తువు వర్ణితము.

ఒకకడన్-ఒక ప్రదేశమున; సామిసంవుల్ల-సగము వికసించిన; మల్లిపాటలీచంప కోత్పల-ఈపుష్పములయొక్క; ప్రౌఢిమములు-ఆధిక్యములు; మొనసెన్-కూడెను.

ఇచట గ్రీష్మఋతువు వర్ణితము.

క. మలయానిలసంగతిఁ జూ
తలతికలంకూరజాలదొయ్యదవతు లై

యలయిక సడలించిన సొ
మ్మ్మలకైవడిఁ బాండుపత్త్రములు వెస జాఱఁ. 47

(వ్యా) మలయానిలసంగతిన్-మందమారుతముతోఁ గూడుటచేత; చూతలపతికలు-మావిచిగురులు;(కొన్ని వృక్షములను దీఁగలుగా వర్ణించుటకవిసమయము);అంకూరజాల-మొలకల గుంపులను; దౌహృదవతులై-గర్భచిహ్నముగాఁ గలవారై; ఇచ్ఛట స్త్రీలదౌహృదలక్షణ మగు రోమరాజిప్రకాశనమును రసాలవల్లరులకు మొలకల గుంపులను దౌహృదలక్షణముగాఁ గని వర్ణించెను; "ఛ్ఛామతా గరిమాకుక్షే ర్మ్మాచ్ఛర్ది రరోచకం, జృంభాప్రసేకదనం రోమరాజ్యాఃప్రకాశనం" అని బాహటుఁడు; ఆలయికన్-బడలికచేత; సడలించిన-తీసివైచిన; సొమ్ములకైవడిన్ - భూషణములవలె; పాండుపత్రములు-పండుటాకులు; వెసన్-శీఘ్రముగా; జాఱెన్-రాలెను.

అలఁకారము-ఉత్ప్రేక్ష.

క. గురివెందఁ జైత్రుఁ డొందఁగఁ
గర మలుక న్మావి యవుడు కఱచిన నునువా
తెరమీఁదఁ గాన నగు పలు
వరుస యన న్ననలు పల్లవముపై మొనసెఁ. 48

(వ్యా) గురివెందన్-గురివేఁదచెట్టును; చైత్రుఁడు-వసంతుఁడు; ఒందఁగన్-కూడఁగా; కర మలుకన్-మిక్కిలికోపముతో; మావి-మామిడిదెట్టు; అవుడుకఱచినన్-పెదవినిగొఱుకఁగా; నునువాతెరమీఁదన్-మృదువైనపెదవిమీఁద;'వాతెఱ'యని శకట రేఫమును గలదు; కాననగు-కనఁబడు; పలువరుస యనన్-దంతపంక్తియో యనునట్లు; పల్లవములపైన్-చిగుళ్లమీఁద; ననలు-పుష్పములు; మొనసేన్-వ్యాపించెను.

ఇచ్చట ఖండిత యను నాయిక వర్ణింపఁబడినది. దీనికి లక్షణము. "విభుఁడన్య సతిఁ జెంది వేకువరాఁగుంచు నబల ఖండిత" అని కావ్యాలంకారసంగ్రహము.

అలంకారము—ఉత్ప్రేక్ష

క. తలిరాకుగుత్తిఁ దమిఁ గో
యిల చంచునఁ జించి క్రోలె నీరీతి వియో
గులగుండియ లవియింపుదు
బలువిడి నని మరునియెదుటఁ బచరించె ననఁ. 49

(వ్యా) కోయిల-కోకిలము; తమిన్—ఆసక్తితో; తలిరాకుగుత్తిన్ - చిగురు జొంపమును; చంచునన్-ముక్కుతో; చిఱచి-చీల్చి; క్రోల్చెన్ - కూసెను: ఈరీతిన్-ఈవిధముగా; బలువిడిన్-పరాక్రముతో; వియోగులగుండియలు - విరహహృదయములను; అవియిఱుపు నని-చీల్చునని; మరునియెదుటన్-మన్మథునియెదుట; పచరించెనన్-ప్రకటించెనో యనునట్లు 'క్రోల్చెన్' అనుదానితో నన్వయము.

అలంకారము —ఉత్ప్రేక్ష.

చ. మలయసమీరణచ్యుతసమంచిత పాండుపలాశ లైనపా
దుల నునుసోగతీఁగలు యదుప్రభునిం దలఁపించె బాలచా
పలహృతతీరవస్త్ర లయి పంకరుహాకరమధ్యసీమలఁ
నిలిచిన ముగ్ధగోపరమణీరమణీయవిలాస రేఖలఁ. 50

(వ్యా) మలయసమీరణ-మలయానిలవ్యాప్తిచేత; చ్యుత-జాఱిన; సమంచిత-అందమైన; పాండుపలాశలైన-పఁడుటాకులుగల; పొదులన్—; నునుసోగతీఁగలు-మృదువులను బొడవులును నగు తీఁగలు; బాలచాపలహృతతీరవస్త్ర లయి-పిన్నఁదనపు వేడ్కచేత నపహరింపఁబడిన తీరమునందుంపఁబడిన చీరలుగలవారై; పంకరుహాకరమధ్యసీమలన్-తామరకొలఁకులమధ్యప్రదేశములయందు; విలిచిన-నిన్న; ముగ్ధ-సుందరులగు; గోపరమణి-గోపికలయొక్క; రమణీయ-మనోహరమగు; విలాసరేఖలన్-లీలలను; యదుప్రభునిన్-కృష్ణుని; తలఁపించెన్-స్మరింపఁజేసెను.

స్మృత్యలంకారము. 'రమణీరమణీయ' అనుచోట శబ్దాలంకారము-యమకము.

ప్రేమోన్మాదము —

సీ. పరువంబు గాక చొప్పడనిమామిడితేనె
లాన నాసాస నశ్లాడునవియుఁ
దమకించి చిగురాకు గమిచి నో రొగ రైనఁ
గడఁగి గొజ్జెఁగనీటఁ గడుగునవియు
సంపంగెపొదరింటిచక్కఁ గోరఁటఁ గాంచి
యుసు రంచు మగిడి నోరూరునవియుఁ
గలగొట్టుపసరు మొగ్గలఁ గోర్కి పొలివోయి
మునుపటిమొల్లల మూఁగునవియు

ఆ. నగుచుఁ దేఁటికదుపు లామనిఁ దలసూపెఁ
జూపుదనుక నెల్లచోటఁ దోఁట
యందుఁ దామ యగుచు నమ్మారునెలగోలు
పోఁజు లనఁగఁ జూడ్కిపండు వగుచు. 51

ఈ పద్యంబున మధుకరవిలాసంబు లచ్చతెనుఁగుపదములతో నతిమనోహరముగా వర్ణింపఁబడినవి.

(వ్యా) పరువంబుగాక—ప్రాయముగాక (అనగాఁ జక్కఁగా నెసఁగనికతన ననుట); చొప్పడని-చొప్పు + పడని-వల్లగాని (సరిపడని); మామిడితేనెలు-మామిడి పువ్వుల తేనెలను; ఆనన్-త్రాఁగుటకు; ఆసాసన్-అడియాసలతో; అల్లాడునవియున్-ఇటునటు తిరుగునవియు;

అనఁగా మామిడిపూవులు చక్కఁగా వికసింపమిచేనందుఁ దమ ముక్కులజొనిపి తేనెఁ ద్రాఁగుటకు వల్లకాక యిటునటు తిరుగునవియు;

తమకించి-ఆసపడి; చిగురాకున్-పల్లవమును; కమిచి-కొఱికి, నోరు-—; ఒగ రైనన్-చిఱుచేఁదు (తువరము) కాఁగా; కడఁగి-పూని, గొజ్జెఁగనీటఁ-గొజ్జెఁగపూవులతోఁ దడిసినసీటియందు; (గొజ్జెఁగపూల మకరందముచేత నాజలము మధురముగా నుండుటచేతఁ దుమ్మెద లొగరైన తమనోళ్లను గడిగె నని భావము);

సంపెంగపొదరింటిచక్కఁ - చంపకనికుంజప్రదేశమందలి; గోరఁటఁ-గోరంట చెట్టును; కాంచి-; ఉసురంచుఁ - భయపడుచు; మగుడఁ - మరల; నోరూరునవియున్-తేనియఁ ద్రావఁ దమకపడునవియు;

అనఁగా గోరంటచెట్టుపూవులతేనెలను ద్రావఁ బోయి యాప్రక్కఁ సంపెంగ పొదలుండుటను జూచి యవి తమకు విరోధులుకావున వానిపొంతకుఁ బోవ భయపడి వెండియు గోరంటపువ్వు దేనియలఁ దఱచి వానిఁ ద్రావనాసపడునవియు నని భావము;

తుమ్మెదలకు సంపెంగలకును విరోధము—

'చరన్వనాంతేనవమంజరీషు, నషట్పదోగంధఫలీమజిఘ్రత్'—అనిప్రయోగము.

---

కలిగొట్టు - పాటలవృక్షముయొక్క; పసరుమొగ్గలన్ - పూపమొగ్గలయందుఁ; కోర్కి-శమయొక్కయాశ; పొలివోయి-చెడి;(అనఁగాఁ దుమ్మెదలు తేనెఁ ద్రావుటకై పాటలవృక్షములందలిపచ్చిమొగ్గలచెంతకుఁ బోయి యందలిమకరందమును ద్రావఁజాలక నిరాశఁ జెంది యని భావము); మునపటిమొల్లలన్-ముందు తా ముండిన మొల్లతీఁ

గలయందు:మూఁగునవియుఁ-ముసురునవియు; అగుచున్-అయి;తేఁటికదుపులు-తుమ్మెద కొదమలు; ఆమనిన్-వసంతర్తువునందు; చూపుదనుకన్-చూపు పర్యంతవఱకు; (అనఁగా నెంతదూరము చూచినను); ఎల్లచోటన్-అన్నియెడలను; తోఁటయందున్ - వనమునందు; తామ యగుచున్-నిండి వ్యాపించుచు; అమ్మరు - ఆమన్మథుని; ఎల గోలు-ముందునడుచు; పౌఁజు లనఁగన్-దండులో యనునట్లు:చూడ్కిపండు వగుచున్-లోచనోత్సవకరములై; తలనూపెన్-కనఁబడెను.

అలంకారము-(మిక్కిలి చక్కని) స్వభావోక్తి.

క. నందప్రియనందనుఁ డా
నందన మఖిలర్తునందనం బయ నయనా
నంద మొనరింప నమరీ
బృందంబులు గొలువఁ జనుచుఁ బ్రియసతి కనియెఁ. 52

(వ్యా) అఖిలర్తునందనంబయి-సర్వర్తులకును సంతోషదాయియై; ఈపద్యమునందుఁ గాప్యగుణము సౌకుమార్యము.

చ. సరసిజనేత్ర చూచితె వసతుఁడు నీవనవాటికారమా
తరుణియుఁ బాణిపీడనవిధాసమయంబునఁ గేలుదోయి నొం
డొరుపయి సమ్మదంబు లిగురొత్తఁగ మాటికిఁ జల్లుసేసఁ బ్రా
ల్నెరసె ననంగ వ్రాలెఁ గుహళీవిగళన్నవకోరకావళుల్. 53

(వ్యా) పాణిపీడనవిధాసమయంబునన్-పాణిగ్రహణము చేసికొనువేళయందు; (అనఁగాఁ బెండ్లియాడు సమయమున); కేలుదోయిన్-హస్తద్వయముచేత; సేసఁబ్రాలు-శోభనాక్షతలు (పెండ్లిసమయంబున వధూవరు లొండొరులమీఁద మంగళార్థము పోసికొను తలఁబ్రాలనుట); నెరసె ననంగన్-నిండెనో యనునట్లు; కుహళీ.....వళుల్-కుహళీ-పూగుత్తులనుండి); విగళత్-జాఱుచున్న; నవకోరకావళుల్ - క్రొత్తమొగ్గలవరుసలు; వ్రాలెన్.

అలంకారము-ఉత్ప్రేక్ష.

చ. చిలుకలు వాఁడిచంచువులఁ జించినచో లవలీదళంబులఁ
ఫలరసరేఖ లంటి కనుపట్టెడుఁ జూడుము చైత్రుఁ డీ లతా

లలనల గండదర్పణతలంబులఁ గుంకుమపత్త్రిభంగముల్
చెలువుగ వ్రాసెనో యన నలిప్రకరాద్వయవాదికైశికా. 54

(వ్యా) అలిప్రకరాద్వయనాదికైశికా—అలిప్రకర - తుమ్మెదలగుంపులతో; అద్వయవాది-అభేదమును జెప్పుచున్న; కైశికా-కొప్పుగలదానా; (అనఁగాఁ దుమ్మెదల వలె నల్లని వెండ్రుకలుగలదానా, యని సత్యభామకు సంబోధనము);వాఁడిచంచువులన్ తీక్ష్ణమగుముక్కులతో; చించినచోన్-చీల్చినప్రదేశములందు; అవలీశంబులన్ - తమలపుటాకులవంటి యొకానొకయాకులందు; ఫలరసరేఖలు-చిలుకముక్కులయం దంటు కొనియుండు ఫలరసరేఖలనుట; గండదర్పణతలంబులన్-అద్దములవంటి చెక్కిళ్లయందు.

అలంకారము-ఉత్ప్రేక్ష.

ఉ. పాదపనూతనాంబుధరపంక్తివిముక్తమరందవర్షసం
పాదితశక్రగోపములభావము నందుచు నోయదృష్టసిం
హోదరసన్నివేశ కడు నొప్పెడు దాడిమబీజము ల్మదో
న్మాదిత రాజకీరవదనత్రుటితోరుఫలచ్యుతంబు లై. 55

(వ్యా) ఓయదృష్ట .. ...సన్నివేశ-అదృష్ట-చూడఁబడని; సింహ-సింహము యొక్క(యుదరమువంటి); ఉదరసన్నివేశ-నడుముప్రదేశము గలదానా (సత్యభామా); అనఁగాఁ గానబడనంత సన్నని నడుముగలదానా యని భావము; మదోన్మాదిత-మదోన్మత్తములగు; రాజకీర-శ్రేష్ఠములగు చిలుక యొక్క; వదన - నోళ్లచేత: త్రుటిత-త్రుంచఁబడిన; ఉరు-గొప్ప; ఫల-పండ్లయందుండి; చ్యుతంబులై - జాఱినవై; దాడిమీబీజముల్-దానిమ్మగింజలు; పాదప.....భావమున్ — పాదప-వృక్షములయందలి; నూతనాంబుధరపంక్తి - క్రొత్తమేఘములవరుసనుంచి; విముక్త - విడువఁబడిన; మరందవర్ష-తేనెసోనలచేత; సంపాదిత -వృద్ధిపొందింపఁబడిన; శక్రగోపముల-ఇంద్రగోపములను పురుగులయొక్క; భావమును-విధమును; అందుచున్-పొందుచు;కడునొప్పెడున్-మిక్కిలిప్రకాశించుచున్నవి.

అనఁగాఁ జిలుకలు కొఱికినదాడిమపండులందలిగింజలు నేల రాలియుండినవి చూడ వానకాలమందలి యింద్రగోపపుఁబుర్వులవలె నొప్పె నని భావము.

అలంకారము-ఉత్ప్రేక్ష.

క. తలిరాకుమెఱుఁగువాతెఱ
కలకంఠవిటుండు గమువఁగాఁ జూతలతా

లలన విదిర్చెను గంటివె
యలికంకణముఖరవిటపహస్తముల సతీ. 56

(వ్యా) తలిరాకుమెఱుఁగువాతెఱ-చిగురనెడు ప్రకాశించుచున్న పెదవిని;
'వాతెఱ' యనుటకుఁ బ్రయోగము—

"నెఱికురులున్ విలోలసితనేత్రయుగంబును నొప్పు లొప్పువా
తెఱయును దీనియాననముఁ దెల్వి కరంబు మనోహరంబునా
యెఱిఁగన యంతనుండి సతి నిట్టిలతాలలితాంగిఁ జూచి యే
నెఱుఁగ సురేంద్రకన్యకిలు నిట్టిరె రూపవిఁగాససంపదన్."

—భారతము-ఆదిపర్వము.

వాతెర యని రూపాంతరము. 'వాతెర' యనుట కీ యాశ్వాసమున 48 వ పద్యమునఁ బ్రయోగము.

కలకంఠవిటుండు-కోకిలయనువిటుఁడు; కమువఁగాన్-కొఱుకఁగా; (కముచు ధాతువు తుమున్నంతరూపము); చూతలతాలలన-మామిడితీఁగ యనెడుసతి; అలి కంకణ...హస్తములన్—అలికంకణ-తుమ్మెద లనెడు హస్తాభరణములచేత; ముఖర-శబ్దించుచున్న; విటపహస్తములన్-కొమ్మలనెడు చేతులచేత; విదిర్చెను-నిరాకరించెను.

అనఁగా మామిడితీఁగ స్త్రీవలెను దానిచిగురు పెదవివలెను నొప్పెననియు దానిని గోయిల యనెడు విటుఁడు కొఱుకఁగా నాతన్వి తనకొమ్మ అనెడు హస్తములచేత నళిఱుంకారము లనెడు కంకణధ్వనులు చెలంగఁగాఁ ద్రోసివైచినట్లుండె ననియు భావము.

అలంకారము—సావయవరూపకము; నాయిక ముగ్ధ.

చ. తనుఁ గనుఁబ్రామి యెండొకలతం బతి వేఱొకతేఁటిబోటి పొ
త్తున విరిదేనె గ్రోలఁగ నెదుర్పడి సంపఁగితావివెల్లిలోఁ
గనలునఁ గూలఁబోవునలికామినిసాహస మేమి సెప్ప న
య్యనుఁగుఁబ్రియుండు నెచ్చెలులు నాఁగిన మాన దరాళకుంతలా. 57

(వ్యా) అరాళకుంతలా-కుటిలాలకములు గల యోసత్యభామా; తనుఁ గనుఁ బ్రామి-తన్ను మోసపుచ్చి; పతి-తనభర్తయగు మగతేఁటి; ఒండొకలతన్ - మఱియొక తీఁగయందు; వేఱొక తేఁటిబోటిపొత్తునన్ - వేఱొక మధుకరాంగనతోఁ గూడ; విరి దేనె గ్రోలఁగన్-మకరందమును గ్రాఁగుచుండఁగా; ఎదుర్పడి-సమక్షమునఁ జూచి;

సంపఁగితావివెల్లిలోనన్ - చంపకకుసుమవాసనాప్రవాహమునందు; కనలుననన్ - కోపముతో; కూలఁబోవు-పడుటకై ప్రయత్నించిన; అలికామిని - భృంగాంగనయొక్క; సాహసమున్-తెంపరితనమును; ఏమిచెప్పన్-ఏమిచెప్పుదును; అయ్యమఁగుఁబ్రియుండున్ - దాని ప్రియభర్తయు; నెచ్చెలులున్ - సఖులును; ఆఁగినన్ - అడ్డగించినను; మానదు-తనప్రయత్నమును విడువదు.

అనఁగాఁ జంపకకుసుమవాసనాప్రవాహమునందుఁ గూలి ప్రాణములను విడువవలయునని ప్రయత్నమును విడువ దనుట.

ఇవట ఖండిత నాయిక; ప్రౌఢ; దశమావస్థయగు మరణోద్యోగమనెడుమ్మథావస్థ చెప్పఁబడినది.

చ. అనుచుఁ బ్రియాంసపీఠి నిజహస్తతలంబున నూఁది కల్పకా
వనిజదుకూలమార్జనల వంజులపుష్పమరందసేచనక్
దనదువిహారవైఖరికి నందనదేవత యాయితంబు సే
సినగతి నొప్పుదివ్యవనసీమ ముదంబున సంచరించుచున్. 58

(వ్యా) ప్రియాంసపీఠిన్-ప్రియురాలగు సత్యభామయొక్క మూఁపును; నిజహస్తతలంబునన్-తనచేతితో; నూఁది - ఊని; కల్పకా . ...మార్జనలన్—కల్పకావనిజ-కల్పవృక్షమునందుఁ బొడమిన; దుకూల - పట్టువస్త్రములయొక్క; మార్జనలన్ - తుడుచుటలచేతను వంజుళపుష్ప—అశోకపుష్పములయొక్క;మరందసేచనన్-మకరందముయొక్క తడుపుటచేతను; తనదువిహారవైఖరికిన్ - తనవిహార ప్రక్రియకు; నందనదేవత-వనదేవత; అయితంబుసేసినగతిన్-సిద్ధపఱచియుంచినట్లు; ఒప్పు-ప్రకాశించు.

అలంకారము—ఉత్ప్రేక్ష.

శా. అర్చిష్మత్ప్రతిమప్రతాప మహనీయత్యాగ దైత్యాభియా
త్యరోచ్యచ్చతురర్ణవాంతసకలజ్యాభోగ జాగ్రద్యశ
శ్చర్చాసాంద్రదిగంతరాళ మదనశ్యామాసహాయేంద్రభూ
వర్చస్తేనశరీర మోహితజగద్వామా కళామానసా. 59

(వ్యా) అర్చిష్మ.....తాప—అర్చిష్మత్ - అగ్నితో; (సూర్యునితోడనని యొకయర్థము); ప్రతిమ - సమానమైన; ప్రతాప - శౌర్యము కలవాఁడా; మహ...త్యాగ—మహనీయ-గొప్ప; త్యాగ-ఈవి గలవాఁడా; దైత్యా...భోగ—

దైత్యాభియాతి - రాక్షసులవిరోధియైన విష్ణువుయొక్క; అర్చా-పూజచేత; ఉద్యత్ - అతిశయించుచున్న; చతురర్ణవాంత - నాలుగుసముద్రములమధ్యమందలి; సకలజ్యా భోగ-సమస్తభూములభోగములు గలవాఁడా; 'క్షోణీజ్యా కాశ్యపీక్షితిః' అని యమరుఁడు; జాగ్ర.....రాళ—జాగ్రత్ - ప్రకాశించుచున్న; యశః - కీర్తియొక్క; చర్చా-పూఁతలచేత; సాంద్ర-దట్టమైన; దిగంతరాళ-దిఙ్మధ్యప్రదేశములు గలవాఁడా; అనఁగాఁ గృష్ణరాయలకీర్తి సమస్తదిగంతములయందును వ్యాపించెనని భావము; మదన నామా—మదన-మన్మథుఁడు; శ్యామాసహాయ-చంద్రుఁడు, (శ్యామా-రాత్రి); ఇంద్ర భూ-ఇంద్రుని కొడుకైన జయంతుఁడు; (వీరియొక్క) వర్చస్-కాంతులకు; స్తైన - దొంగయైన; అనగాఁ ఇంద్రాదులకంటె నతిశయించిన లావణ్యముగల; 'శ్యామస్యా చ్ఛరిబానిళా' ఆని యమరుఁడు; శరీర-తనయొక్క దేహముచేత; మోహిత-మోహితు రాలగాఁ జేయఁబడిన; జగద్వ్యామా - జగత్తను స్త్రీ కలవాఁడా; (అనుటచేఁ గృష్ణునిఁ జూచి సురపురకామినులు మోహించుట ధ్వనించెడు) కళామానసా-కళా-సమస్త విద్యలు కలిగిన; మానసా-మనస్సుగలవాఁడా.

(వి) ఒకవస్తువును మఱియొకవస్తువు దొంగలించినదని వర్ణింపఁగా దాని కిది సమానమని భావము. ఈ విషయమునుగుఱించి - ఆ 2. పద్యము 53 వ్యాఖ్యానమును (119వ పుటను) చూచునది.

'శారద కమలోదరరుచి, చోరకమగు చూపులన సుందర మమ్ముం
గోరి వెలయానిదాసుల, ధీరత నొప్పించుటిది వధించుటగాదే.'

—భాగవతము-స్కంధము 10.

క. విదళితకాళింగమదా
స్పదసింధురకుంభరత్న శర్కరిలారా
దుదయగిరికొండవీటీ
పదవీస్థల మండలీకభాస్కరబిరుదా. 60

(వ్యా) విదళిత-చీల్పఁబడిన; కాళింగ-కళింగదేశాధిపతియొక్క; ముదాస్పద సింధుర-గుదించిన యేనుగులయొక్క; కుంభ-కుంభస్థలములందలి; రత్న-మణులచేత (ఇచట ముత్యములని భావము); శర్కరిల-గుల్లలతో) నెఱపఁబడిన; ఆరాత్-దూరము నందలి (దీనికి సమీపమునందనియు నర్థముకలదుగాని, కళింగదేశమున కుదయగిరికొండ వీడు ప్రదేశములు దూరములగుటచే నిచట దూరమునందలి యనునర్థమే యుక్తమని యెఱుంగునది); "ఆరాద్దూర సమీపయోః" అని యమరుఁడు; ఉదయగిరికొండవీటిపదవీ

స్థల-ఉదయగిరి, కొండవీడు అను నీముఖ్యప్రదేశములు కలవాఁడా; (అనఁగాఁ గృష్ణదేవ రాయలు కళింగదేశాధిపతిని జయించి యతని మదపుటేనుఁగులఁ జంపి వాని కుంభస్థలము లందలి ముత్యములను దూరమునందుండు నుదయగిరి కొండవీడు ప్రదేశములకుఁ బంపె నని భావము); మండలీకభాస్కరబిరుదా—మండలీకభాస్కరుఁడనుబిరుదు కలవాఁడా.

## పంచచామరము

మరుద్వృధాతటస్థశత్రుమండలీగళాంతర
ఋరన్న వాస్యగాపగాభిసారికాద్భుతాంబుధీ
మరుత్పతిస్వరుఋతిక్రమత్రుటత్కుభృద్వర
స్ఫురద్ధ్వనిప్రవృద్ధయుద్ధపుంఖితానకార్భటీ. 61

(వ్యా) మరుద్వృధా...అంబుధీ-మరుద్వృధా-కావేరీనదియొక్క; (మరుత్-గాలుఅచేత; వృధా-వృద్ధిగలదియని యవయవార్థము);

"ఇమమ్మే గంగే యమునే సరస్వతి శతుద్రిస్తోమగ్ం సచతా పరుష్ణియా,
అసిక్న్యా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణు హ్యాసు షోమయా."
—అని తైత్తిరీయారణ్యకము

తటస్థ-తీరమునందున్న; శత్రుమండలీ-శత్రుసమూహములయొక్క; గళాంతర - గొంతుకల మధ్యములనుండి; ఋరత్ - జారుచున్న; నవాస్యగాపగా - క్రొన్నెత్తురు టేఱులనెడు; అభిసారికా - అభిసారిక స్త్రీలచేత; అద్భుత - సంతోష పఱుపఁబడిన; అంబుధీ - సముద్రము కలవాఁడా; (అనఁగాఁ గృష్ణరాయలు కావేరీ తీరప్రాంతములందలి శత్రురాజులను జంపి వారి నెత్తురు లేరులుగాఁ బ్రవహించి సముద్రమువఱకుఁ బాఱునట్లు చేసెననియు, నవి చూడ నా నెత్తురుటేఱు లభిసారికల వలెను నవి సముద్రమువఱకుఁ బోవుట యభిసారికలు ప్రియునిఁగూర్చి చనునట్లును నుండె ననియుభావము); మరుత్పతి...కార్భటీ-మరుత్పతి-ఇంద్రునియొక్క; స్వరు-వజ్రాయుధముయొక్క; ఋతిక్రమ-ఏటులవరుసచేత; త్రుటత్-పగిలిన; కుభృద్వర-పర్వత శ్రేష్ఠములవలె; స్ఫురత్-అధికమగు; ధ్వని-శబ్దములచేత; ప్రవృద్ధ-అతిశయించుచున్న యుద్ధ-యుద్ధమునందలి; పుంఖిత-గుంపులగు; ఆనక-భేరులయొక్క; ఆర్భటీ-ధ్వనులు గలవాఁడా; అనగాఁ గృష్ణరాయలు యుద్ధమునందుఁ దీసికొనిపోవు భేరుల ధ్వనులు దేవేంద్రుని వజ్రాయుధహతిచేఁ గూలు పర్వతములధ్వనులవలె నొప్పెనని భావము.

(వి) ఈ పద్యమును జదువునపు డానకారావములపగిది నుండును.

## గద్యము

ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధ సారసారస్వతాభినంది
నందిసింగయామాత్యపుత్త్రి కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ
తిమ్మయనామధేయ ప్రణీతం బైన పారిజాతాపహరణం
బను మహాప్రబంధంబునందు
దృతీయాశ్వాసము

---

## వ్యాఖ్యాత్మ గద్యము

ఇది శ్రీపరమేశ్వరీసనాథ నిరంతరభజన నాగపూడిగ్రామాభిజన
భారద్వాజగోత్ర సామగబ్రాహ్మణసూత్ర పవిత్రచరిత్ర
యజ్ఞేశ్వరార్యపుత్త్రి సూక్తిపరితోషి తార్య కుప్పుస్వా
మ్యార్యప్రణీతం బైన పారిజాతాపహరణ
మహాకావ్య వ్యాఖ్యావికాసం బగు
పరిమళోల్లాసంబునందు
దృతీయాశ్వాసము

# శ్రీరస్తు

# పారిజాతాపహరణము

## చతుర్థాశ్వాసము

### పారిజాతము

క. శ్రీవేంకటగిరివల్లభ
సేవాపరతంత్రహృదయ చిన్నమదేవీ
జీవితనాయక కవితా
ప్రౌఢిమ్యఫణీశ కృష్ణరాయమహీశా. 1

(వ్యా) శ్రీవేంకటగిరివల్లభ-శ్రీవేంకటాచలస్వామియొక్క; సేవా-భజనమునందు; పరతంత్ర-అసక్తమైన; హృదయ-మనస్సుకలవాఁడా; చిన్నమదేవీజీవితనాయక-చిన్నాదేవి యనురాణియొక్క ప్రాణేశ్వరుఁడా; కవితాప్రౌఢిమ్యఫణీశ-కవిత్వచాతురియం దాదిశేషునివంటివాఁడా; కృష్ణరాయమహారాజు కవిత్వముచేయుటయం దసాధారణ సామర్థ్యము గలవాఁ డనుట.

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
వరున కిట్లను నమ్మానివల్లభుండు
వనవిహారంబు సలుపుచు వచ్చి వచ్చి
పారిజాతంబు గాంచి సంభ్రమ మెలర్ప. 2

సుగమము.

మ. అమరారాతివిభూతి సత్యఁ గని కాంతా చూచితే పారిజా
తము భూమీరుహచక్రవర్తి త్రిజగత్సంపూజ్యసౌరభ్యకీ
ర్తి మరుల్లోక మలంకరించునది గౌరీనాథుజూటస్థలం
బు మృగాంకుండు రమామనోరము సురంబుం గౌస్తుభంబుఁబలెఁ. 3

(వ్యా) అమరారాతివిభూతి-దేవతల శత్రువులగు రాక్షసులను జంపువాఁడు (కృష్ణుఁడు); 'సత్యఁగని' అను నీయసమాపకక్రియకు 11వ పద్యమున 'నావుడున్'అను నానంతర్యార్థకక్రియావిశేషణముతో నన్వయము; భూమిరుహచక్రవర్తి - వృక్షరాజు; త్రిజగత్-ముల్లోకములచేత; సంపూజ్య-పూజింపఁదగిన; సౌరభ్య-సువాసనవలని;కీర్తి; యశస్సుకలిగినది; గౌరీనాథుజూటస్థలంబున్ - పరమశివునిమౌళిభాగమును; మృగాంకుండున్-చంద్రుఁడును; రమామనోరమునురంబున్-విష్ణువుయొక్క వక్షస్థ్సలంబును-కౌస్తుభంబుంబలెఁ-కౌస్తుభమణియునువలెను; మరుల్లోకమును-స్వర్గమును; అనఁగాఁ బరమేశ్వరునిశిరంబును జంద్రుఁడలంకరించునటులును విష్ణువునురంబును గౌస్తుభ మలంకరించునటులును పారిజాతవృక్షము స్వర్గము నలంకరించుచున్నదని భావము.

అలంకారము—ఉపమ.

క. తరుణీ యీతరుశాఖాం
తరలోలదుకూలమారుతము లింద్రాణీ
పరివార వారసతులకుఁ
బరువపువిరికోఁతఁ బొడముబడలిక నడఁచుఁ. 4

(వ్యా) ఈతరుశా.....తములు— ఈ తరుశాఖాంతర-ఈపారిజాత వృక్షముయొక్క కొమ్మలమధ్యములయందు; లోల-చలించుచుండు; దుకూల-పట్టువస్త్రములవలనఁ బొడిమిన; మారుతములు—వాయువులు; ఇంద్రాణీ-శచీదేవియొక్క; పరివార-పరిచారికలగు; వారసతులకున్-దేవవేశ్యలకు; పరువపువిరికోఁతన్—చక్కఁగాఁ బూచిన పుష్పములను గోయుటచేత; పొడము-కలుగు; బడలికన్-శ్రమమును; అడఁచున్-పోఁగొట్టును.

ఇందు 'ఈ' యనుశబ్దము 'తరు' శబ్దమునకు విశేషణమగుటచే నేకదేశాన్వయము. దీనింగూర్చిన చర్చను ఆ 2-70 వ్యాఖానమునఁ జూడనగు.

ఉ. మానిని దీనిరత్నకుసుమస్తబకమ్ములకాంతిఁ గమ్మఁబూఁ
దేనియ యంచుఁ గ్రోలఁ జనుదెంచిన యా యెలదేఁటి దాఁటు లో
నూనినడప్పి మూఁగఁబడి యున్నత చంచల చంచుకోటిచే
నానెడుఁ జూడు మందగరుదంచలఝుంకృతు లుల్లసిల్లఁగన్. 5

(వ్యా) స్తబకమ్ము-పూగుత్తి; ఎలదేఁటి-తేఁట్రాయపుఁదుమ్మెద; దాఁటులోన్-పరుగెత్తుటలో; ఎలదేఁటిదాఁటు-తుమ్మెదల గుంపు, ఊనినడప్పిన్-ఒదవిన తృష్ణచేత;

లోనూనినడప్పిన్-తమలోగలిగిన తృష్ణచేత; మూఁగఁబడి-చుట్టుకొనఁబడి; చుట్టుకొని. ఇచట స్వార్థమునఁ బద్వానుబంధము. ఉన్నతి-పొడవైన; చంచల-కదలుచుండు; చంచు కోటిచేన్-ముక్కుకొనచేత; మంద-తిన్నని, గరుదంచలయుంకృతులు-ఱెక్కల తువల యొక్క యుంకారములు; ఉల్లసిల్లఁగన్-ప్రకాశింపఁగా; ఆనెడున్-ప్రాగుచున్నది.

అలంకారము-భ్రాంతిమంతము.

క. ఈతరుశాఖల ప్రేలెడు
మేతొడవులకాంతిలోన మెలఁగెడుపక్షీ
వ్రాతము నెఱుఁగరు నిర్జర
కాతరలో చనలు పలుకఁగా వినకున్నన్. 6

(వ్యా) నిర్జరకాతరలోచనలు - దేవతాస్త్రీలు; (కాతరలోచనలు — చకిత నేత్రలు; 'అధీరేకాతరస్త్రస్నాభీరుభీరుకభీలుకాఃʼ అని యమరుఁడు; ఈతరుశాఖల ప్రేలెడు-ఈకల్పవృక్షపుఁగొమ్మలయందు ప్రేలుచున్న; మేతొడవుల-శరీరాభరణముల యొక్క; కాంతిలోనన్ - ప్రకాశములో; మెలఁగెడు-సంచరించు; పక్షివ్రాతమున్ - పక్షులగుంపులను; పలుకఁగా వినకున్నన్-అవిశబ్దింపఁగాఁ దమకువినఁబడదేని; ఎఱుఁగరు-(పక్షు లున్నవని) తెలిసికొనరు.

అనఁగా నీ పక్షులశరీరపుఁగాంతులును నా కల్పవృక్షపు శాఖలయందుఁ దగిల్చి యుండు తమ భూషణముల కాంతులును నేకరీతిగా నుండుటచేత వాని యెలుఁగులవలన నవి యున్నవని దేవతాస్త్రీలు తెలిసికొందురుగాని నా యెలుఁగులు వినఁబడకున్నచోఁ బక్షు లున్నవని వా రెఱుంగఁజాలరని భావము.

అలంకారము—సామాన్యము.

క. తనపాదుజలములోనం
గనుపట్టెడునీడ నీసగము విలసిల్లఁ
మనకన్న మున్న తా మే
దివికిం డిగి యేగుచున్న తెఱఁగునఁ దరుణీ. 7

(వ్యా) ఈనగము-ఈపారిజాతవృక్షము; మనకన్నన్-మనకంటె; (కన్నన్ అనునది పంచమీవిభక్తిప్రత్యయమగు 'కంటెన్' అనుటకుఁ బర్యాయపదము.

అలంకారము—శ్లేష.

ఉ. వారణరాజయాన సురవల్లభుఁ డాళచి నంకపీఠముం
జేరిచి సోఁగవెండ్రుకలఁ జిక్కులు వాపి వియన్న దీనవాం
భోరుహనాళసూత్రములఁ బొందుగ దీనిలతాంతము ల్సరు
ల్గా రచియించి నించుఁ గుతుకంబున వీఁగుమెఱుంగు క్రొవ్వెద. 8

(వ్యా) వారణరాజయాన-మదగజగమనా (అని సత్యభామకు సంబోధనము); అంకపీఠమున్—తొడప్రదేశమునందు; చేరిచి—; సోఁగవెండ్రుకలన్-దీర్ఘమైన కేశపాశములందలి; చిక్కులువాపి-చిక్కులు విడఁదీసి; వియన్నదీ...సూత్రములన్—వియన్నదీ-ఆకాశగంగయొక్క; నవాంభోరుహ-క్రొత్తకమలములయొక్క;నాళ-తూఁడులనెడు; సూత్రములన్-దారములచేత; దీనిలతాంతముల్-ఈపారిజాతకుసుమములను; పొందుగన్-చక్కఁగా: అందముగా; సరుల్గాన్-హారములుగా; రచియించి - చేసి (కూర్చి); కుతుకంబునన్-సంతోషముతో; వీఁగు-ఘనమైన; మెఱుంగు-తళతళలాడు; క్రొవ్వెదన్-కొప్పునందు: నించున్-చుట్టును.

అలంకారము - స్వభావోక్తి.

మ. వినుమింతు ల్దిలకంబుఁ జంపకముఁ గ్రోవి న్సిందువారంబుఁ బ్రేం
కనము న్మామిడి గోఁగుఁ బొన్నఁ బొగడం గంకేళి నూహించి క
న్గొన మో మెత్తఁగఁ గౌఁగిలించుకొన మూరోఁక బాడఁ జేనంటఁ బ
ల్క నగం గల్లుమియంగఁ దన్న ననుచుం గల్పాగ మాయాఁపిరుల్. 9

ఈపద్యమునందును దీనికిఁ బిమ్మటిపద్యమునందును దోహదక్రియలు వర్ణింపబడినవి.

(వ్యా) ఇంతుల్ - స్త్రీలు (దేవతాస్త్రీలనఁట); తిలకంబున్ - బొట్టుగుచెట్టును; ఊహించి-మనంబున భావించి; ఈపద మొకొ్కక్కచెట్టుతోడను జేర్చి పఠింపవలయు; కన్గొనన్-చూడఁగా (ఈ కల్పనగమును జూడఁగా): 'తిలకో వీక్షణేనచ' అని దోహదశాస్త్రము; చంపకమున్ - సంపెఁగను; (ఊహించి); మోమెత్తఁగన్-ముఖరాగము చేయఁగా ('ముఖరాగేణచంపకః'); క్రోవిన్-గోరంటవృక్షమును; (ఊహించి); కౌఁగిలించుకొనన్-ఆలింగనముచేయఁగా ('ఆలింగనా తుూరవకః'); సిందువారంబు-వావిలిచెట్టును; (ఊహించి); మూరోఁక్-వాసనచూడఁగా ('సింధువారో ముఖానిలాత్'); ప్రేంకణమున్-ప్రియాళువృక్షమును; (ఊహించి); పాడన్-గానముచేయఁగా ('గీత్యా ప్రియాళు ర్నితరాం'); మామిడిన్-మామిడిచెట్టును; (ఊహించి); చేనంటన్-తాఁకఁగా ('కరస్పర్శేన మాకిందః'); గోఁగున్-కర్ణికారవృక్షమును; (ఊహించి); పల్కన్-మాట

లాడగా ('సల్లాపత్రకర్ణికారక'); పొన్నన్-సురపొన్నను;(ఊహించి);నగన్-నవ్వగా ('నమేరుర్వాసితేనచ'); పొగడన్-వకుళవృక్షమును; (ఊహించి); కల్లుమియన్-ముఖాసవము నుమియగా ('వకుళోముఖసీధునా'); కంకేళిన్-అశోకవృక్షమును;(ఊహించి); తన్నన్-కాలితోదన్నగా ("అశోక శ్చరణాహత్యా"); కల్పాగము-కల్పవృక్షము; ఆయావిరుల్-ఆయాచెట్టుల పుష్పములను; ననుచున్-పూచును.

ఈపద్యమునందు దోహదశాస్త్ర మంతయుఁ జెప్పఁబడినది.

అనఁగా దేవాంగనలు కల్పవృక్షముచెంతకుఁ బోయి యేయితరవృక్షము నైనను మనంబులఁ దలంచి దానికిఁ జెప్పఁబడియుండు దోహదక్రియను జేయఁగా నా వృక్షము యొక్క పుష్పమును గల్పవృక్షము పూచునని తాత్పర్యము.

అలంకారము—యథాసంఖ్యము.

చ. కనఁ దిలకంబుఁ గేసరముఁ గల్లుమియ ఁనహిఁ బాడఁ ఁబేంకనం
బు నిముర మావి నవ్వ సురపొన్న ముఖాంబుజ మెత్తఁ జంపకం
బు నెఱ గవుంగిలం గొరవి మూర్కొన వావిలి దన్న వంజుళం
బు నుడువ గోఁగు నై తరుణి పూచుసురద్రుమ మన్ని పువ్వులన్.10

ఈ పద్యమునందును గ్రమాలంకారవిపక్షి లేక దోహద క్రియలు చెప్పఁబడినవి.

ఇందలి విశేషమేమనఁగా సురతరుణి లితరవృక్షంబులను మనంబులఁదలంపకయే కల్పవృక్షముకు దోహదక్రియలుసలుపఁగా నా క్రియలచే నేయేచెట్టులు పూచునో యా యాచెట్టులపువ్వుల నీకల్పవృక్షమే పూచునని చెప్పఁబడినది.

(వ్యా) కేసరము—పొగడచెట్టు; నిమురన్-కరస్పర్శముచేయఁగా; కవుఁగిలన్-ఆలింగనముచేయఁగా; "కవుఁగిలించు" అనుధాతువున కిది "యించు"గాగమము లేనిరూపము; ఇట్టిశబ్దము "దొంగిలు" "దొంగిలించు" అనుటకు రూపాంతరము; కొరవి-గోరంటచెట్టు; వంజుళము-అశోకవృక్షము.

ఉ. నావుడు సత్యభామ నిజనాథున కిట్లను నేల తామసం
బీ విబుధాధినాయక మహీరుహముం బెకలించి లోకసం
భావిత మైననీపలుకుఁ బంతము సెల్ల మదీయగేహకే
శీవనవాటి వేడుక దలిర్పఁగ నిల్పుము జీవితేశ్వరా. 11

(వ్యా) తామసము-అలస్యము-(ఇదిదేశ్యపదము); పెకలించి-పెల్లగించి;లోక సంభావితమైన-లోకులచేత నెన్నఁబడిన (అనఁగాఁ గొనియాడఁబడిన); పూతము-ప్రతిజ్ఞ చెల్లన్-నెఱవేఱినట్లుగా.

మ. అనినం గైటభదైత్యవైరి దరహాసాంకూరము ల్మోవిపై
మొనయం గొండొక నిల్చి యివ్వనమున ర్మోదంబుతో నిర్జరీ
జనము ల్గొల్వఁగఁ గ్రీడ సల్పి భవదిష్టం బేను గావింతు నం
గన యం చా తరురత్న గుచ్ఛ మిడియెం గర్ణావతంసంబుగన్. 12

(వ్యా) దరహాసాంకురముల్ - చిఱునగవుమొలకలు; మోవిపైన్-అధరము మీఁద; మొనయన్-వ్యాపింపఁగా; కొండొక-ఇంచుక; నిర్జరీజనముల్-దేవతాస్త్రీలు; కావింతును. నెఱవేర్తును; కర్ణావతంసంబుగన్-చెవియందుఁ దాల్చు నాభరణముగ.

ఉ. ఈపగిది న్మురారి హృదయేశ్వరి నూఱడఁ బల్కి నిర్జరేం
ద్రోపవనస్థలంబునఁ బయోరుహనేత్రయుఁ దానుఁ జేరి పు
ష్పాపచయప్రమోదభరితాత్మకుఁ డై చిదిమెన్ల తాంతముల్
గోపవధూకుచస్తబక లోల నిశాత నఖాంకురంబులన్. 13

(వ్యా) పుష్పాపచయ-పువ్వులుగోయుట; చిదిమెన్-గిల్లెను; నిశాత-తీక్ష్ణము లగు; నఖాంకురంబులన్-కొనగోళ్లచేత.

మ. ఎలదేఁటు ల్దమవాలుఁగన్గవలపై నిందీవరభ్రాంతిచే
మెలఁగం జేరలఁ గప్పుకో నలవి గామిం జీఁదఱం జెంది యి
చ్చలఁ గాంక్షించిరి నిర్ని మేషజలజాస్య ల్మానుషత్వంబు న
య్యలిభీతి న్మురకుళీకృ తాక్షి యగు సత్యాకాంత నీక్షించుచున్. 14

(వ్యా) ఎలదేఁటుల్—తుమ్మెదకొదమలు; ఇందీవరభ్రాంతిచే—నల్లకలువ లనెడుభ్రమచేత; తమవాలుఁగన్గవలపైన్-నిడుదలగు తమ లోచనద్వయములమీఁద: మెలఁగన్-సంచరింపఁగా;

ఇచట భ్రాంతిమదలంకారము.

నిర్ని మేషజలజాస్యల్-దేవతాస్త్రీలు (నిర్ని మేష-ఱెప్పలపాటులేనివారు; అని మిషులు-దేవతలు); చేరలన్-ప్రసరించిన తమహస్తములచేత; కప్పుకోన్-(తమకన్ను

లను) మూసికొనుటకు; అలవిగామిన్-శక్యముకాకుండుటచేత; అనగా దమనేత్రములు చేరలకంచెను విశాలము లైనవని భావము). (అతిశయోక్త్యలంకారము వ్యంగ్యము.) (ఇచట నర్థశక్తిమూలవస్తుక్వతాలంకారధ్వని.) చీదఱుజెంది-విసుగుజెంది; అయ్యలి భీతిన్-ఆ తుమ్మెదలవలని భయముచేత; ముకుళీకృతాక్షియగు-కన్నులమూసికొనిన; సత్యాకాంతన్-సత్యభామను; ఈక్షించుచుఁ - చూచుచు; ఇచ్ఛలన్ - కోర్కెలందు; హృదయములందని భావము; మానుషత్వంబున్ - మనుష్యజాతిత్వమును; కాంక్షించిరి-కోరిరి.

ఆనగా నాతుమ్మెదలు నల్లగలువలను భ్రాంతిచే దమకన్నులభ్రమోల సంచరింపగా వానికి భయపడి సత్యభామ కన్నులుమూసికొనెనని యు, నట్టుల తామును గన్నులు మూసికొనుదలచియు నవి తమచేరలకంచెను విశాలములగుటచే జేరలతో మూసికొనఁ జాలకయు, ననిమిష లగుటచే దమయొప్పలను మోడ్చి కన్నులను మూసికొనఁజాలకయు, దేవతాస్త్రీలు విసిగి తమకును మానుషత్వముండిన లెస్సయని దారినింగోరనియుభావము.

ఉ. అంబరచారి పంకజదళాక్షులు చంపకపుష్ప రేణు జా
లంబులయందు సర్వశుభలక్షణ రేఖలఁ బొల్చునట్టి పీ
తాంబురు పాదపంకజము లంటినతావులు భ్రొక్క నోడి పా
ర్శ్వంబుల సంచరింతురు పరస్పరకేళివచఃప్రసంగతిఁ. 15

(వ్యా) అంబరచారిపంకజదళాక్షులు - దేవతాస్త్రీలు (అంబరచారి - దేవత); రేణు-పొడి; సర్వశుభలక్షణరేఖలన్-పద్మము చక్రము మొదలగు శుభసూచకంబులగురేఖలచేత; ఓడి-భయపడి; పరస్పర-ఒండొరుల; కేళివచఃప్రసంగతిన్-వినోద క్రీడాసంభాషణములయొక్క కూడికతో (అనఁగా వేడుకమాట లాడుచు నని భావము).

## పుష్పావచయము

(వృషగతిరగడ)

కొమ్మ వేగిర మేటికే కొనగోర గోరఁటవిరులు గిల్లుము
తమ్మిపువ్వులమీఁద జలములదార దారకయుండఁ జల్లుము
మృగవిలోచన మేను చుఱు కన మేలమే లత నిటుని ప్రేయఁగ
వగవ నేటికిఁ జూడుమీ గొరవంకవంకఁ బ్రియుండు డాయఁగ
నలుగ నేటికి ముడువుమీ చెలు వార వారణయాన మొల్లలు

పొలఁతి సైఁపపు మాకు నీకయ పోలుఁ బో లులివడినకల్లలు
పన్నిదం బిడిఁ బ్రేంకనమునన‌ఁ బాడ పాడి దొఱంగి తెచ్చితిఁ
బొన్న మొగ్గలఁ గంటసరి పూఁబోఁడి పోఁడిమి గాఁగ గ్రుచ్చితి
వడుగనేటికి దీనివిరులు దురాశ రా శఫరీవిలోచన
జడఁ బరాగము నిండె దుడువు రసాల సాల మరంద సేచనఁ
జామరో సురపొన్నలకు నీ చాయఁ జాయలఁ బల్క నేటికి
భామ కోయకు వేగపడి పూఁబాళఁ బాళము గాదు నేటికి
మగువ పలుమఱు దిగిచి చూచుట మానుమా నులివడియె దండలు
మగిడి చనుఁ డిఁకనేల యీ యెలమావి మా విహరించుదండలు
పలుకకుము తుచ్ఛములు పలుమఱు బాల బాలకి యన్నఁ దిట్టితి
వలసగమనముఁ జూపి చెలి నీ వంచ వంచన సేసి పట్టితి
తావిబుగులుగొనంగఁ దొడఁగె ఘృతాచి తాఁచితె యీయశోకము
రావె తేనియ కంచుఁ బలికెదు రంభ రంభలొ ననేకము
ననలు వేఁడిన మొఱఁగి తప్పుడు నాలి నా లికుచంబు ముట్టకు
మెనయు ప్రాణపదంబుగాఁ దలఁ తీవ తీవ తలంగ మెట్టకు
మంజుఘోష సువర్ణలత లనుమానమా నందనవనంబున
నంజ దిది యెలదేఁటి కన నే మఱచె మఱచెదమే మనంబున
నమృతమధురము లైనఫలరస మాని మానిని ప్రుల్లె ఱుకములు
గుమురు లగులేమావిచిగురులు గోయఁగో యని కూసెఁ బికములు
గుమగుమని వాసనలగేదఁగికొమ్మ కొమ్మకు సందె దోఁటికి
రమణి గొజ్జఁగిపొదలు గడు దూరమ్మ రమ్మ చలమ్మ లేటికి. 16

ఈ రగడయందు దేవతాస్త్రీలు కుసుమాపచయ మొనర్చుట వర్ణింపఁబడినది.

(వ్యా) కొమ్మ...గిల్లుము—కొమ్మ-ఓవనితా; వేగిరమేటికే-ఎల త్వరపడియె దవు; కొనగోరన్ - నఖాంకురముచేత; గోరంటపిరులు - గోరంటపుష్పాలు; గిల్లుము - కోయుము; తమ్మిపువ్వుల జల్లుము — తమ్మిపువ్వులమీఁదన్ - తామరపుష్పముల

మీఁద; జలముఁదార—సీటిధార; తారకయుండన్ - చేరకుండునట్లుగా; చల్లుము—సీటిని చల్లుము.

మృగవిలోచన.....ప్రేయఁగన్-మృగవిలోచన-జింకకన్నులుగల యోలలనా; మేనుచుఱుకనన్-దేహమునకు నొప్పి కలుగునట్లుగా; లతన్-తీఁగను; ఇటులు-ఈప్రకారము; ప్రేయఁగన్-కొట్టుట; మేలమే-పరిహాసమే;

భగవన్నేటికి... .....ధాయఁగన్—భగవన్నేటికి - విచారపడనేల; గౌరవంక వంకన్ - గోరంకిపిట్టప్రక్కను;

అలుగనేటికి.....మెల్లలు—ముడువుమీ-ధరింపుమీ;

పొలంతి.....కల్లలు—మాకు సైపవు-మాకు రుచింపవు; లులివడికినకల్లలు - నీచమగు కల్లమాటలు; నీకయ-నీకే; పోలుఁబో-తగునుబొమ్మ;

పన్నిదంబిడ.....తెచ్చితిన్—పన్నిదం బిడన్ - పందెముపెట్టఁగా; పాడి దొఱంగి-న్యాయమును విడిచి; పాడి - పాటలుపాడి; ప్రేంకణమునన్ - ప్రియాళుకు సుమమును; తెచ్చితిన్-తెచ్చితిని;

పొన్నమొగ్గల.....గ్రుచ్చితివి—పూఁబోఁడి-ఓ చెలియా; పొన్నమొగ్గలన్ - పొన్నమొగ్గలచేత; పోఁడిమిగాఁగన్-అందముగా, కంటసరిన్-మెడనుధరించెడు హారముగా; (కంఠసరి యని కొన్ని పుస్తకములలోఁ పాఠము కానఁబడెడు); గ్రుచ్చితివి-కూర్చితివి.

అడుగనేటికి.....లోచన—రా-రమ్ము; శఫరీవిలోచన-మీననేత్ర:

జడఁబరాగము.....సేచనన్—జడన్-వేణియందు; పరాగము - పుప్పొడి; రసాలసాలమరందసేచనన్ - తియ్యని మామిడిచెట్టు పూఁదేనియచేఁ దడుపుటచే; తుడువు-తుడుపుము;

చామరో.....నేటికిన్—చామరో-ఓయితీ; 'రో' యను ప్రత్యయము స్త్రీవాచకశబ్దములకు సంబోధనార్థమందవచ్చును; సురపొన్నలకున్-సురపొన్న పూలకై; ఈచాయన్-ఈవిధముగా; చాయలఁ బల్కనేటికిన్-కాదలతోఁ బల్కనేల.

భామ... నేఁటికిన్—భామ - ఓలేమా; పూబాళన్ - పూగుత్తిని; వేగపడి కోయకు-తొందఱపడి కోయకుము; నేఁటికిన్ - ఈదినమునకు; పాళముగాదు - సమయము గాదు;

మగువ పలుమఱు... దండలు—దండలు-హారములు; నులివడియెన్-చిక్కుపడియెను; తిగిచిచూచుటన్-వెలుపటికిఁ దీసిచూచుటను; మానుమా యని యన్వయము;

మగిడిచనుఁడి.....దండలు—మావిహరించు దండలు - మేము విహరించు స్థానములు;

వలుకకుము..... తిట్టితివి—బాల-ఓపడుచా; బాలకియన్నన్ - బాలకియని నేనుజెప్పఁగా; పలుమఱుతిట్టితివి-పలుమాఱు దూషించితివి; తుచ్ఛములు పలుకకుము-నీచపుమాటలు చెప్పకుము;

ఇచట 'బాలకి' యను రూప మెట్లు సాధువో యెఱుంగరాకున్నది; 'బాలిక' యనుట సాధురూపము; ఛేకానుప్రాసనియమముఁజేఁ గని బాలకి యనియే వ్రాసినట్లు తోఁచెడి;

అలస.....పట్టితివి—చెలి—ఓసఖి; నీవు—; అలసగమనముఁ జూపి - తిన్ననినడకను బ్రకటించి; వంచనచేసి-మోసపుచ్చి; అంచన్-హంసను; పట్టితివి-;

తావి .....యశోకము—ఘృతాచి-ఘృతాచి యను పేరుగల యో యప్సరసా; ఈయశోకము-;తావి-వాసన; బుగులుకొనంగఁ దొడఁగెన్-దట్టమై ప్రకటింపఁదొడఁగెను (కావున); తాఁచితె-(ఈ యశోకమును) తన్నితివా; "అశోక శ్చరణా హత్యా" అను శాస్త్రరీతి విందు దోహదక్రియ సూచితము;

రావె.....ననేకమ—రంభా—; రంభలలోన్ - అరఁటిచెట్లలో; ఆనేకము-బహుళము (తేనియ బహుళమనుట); (కావున); తేనియకున్ - రావె - అంచున్-పలికెదు-ఆని యన్వయము;

ననలు.....ముట్టకు—ననలువేఁడినన్-నేను బుష్పములు కోరఁగా; అపుడు-; నాలిన్-కపటముతో; మొఱఁగితి-కనబడకపోతివి; (కావున);నాలికుచంబున్-నాయొక్క గజనిమ్మపండును; ముట్టకుము-తాఁకవలదు;

ఎనయు..... మెట్టకు—ఎనయు-పొందిన; ప్రాణపదంబుగాన్ - ప్రాణప్రియమగు వస్తువుగా; ఈవ-నీవే; తలఁతు-భావింతువు; (కావున); తీవన్-తీఁగను; తలంగన్-తొలఁగునట్లుగా; మెట్టకుము-త్రొక్కకును;

మంజు.....వనంబునన్—మంజు ఘోష - మంజు ఘోష యను నప్సరసా; నందనవనంబునన్-ఈయుద్యానవనంబునందు; సువర్ణలతలు-బంగారుతీఁగలు; అనుమానమా-సందేహమా; (అనఁగా బంగారుతీఁగ లుండుటకు సందేహమేమి యనుట;

అంజ దిది.....మనంబునన్—ఇదియెలదేఁటికిన్-అంజదు-అని యన్వయము; అంజదు; భయపడదు; అనన్-ఏమి-అఱచెన్; అనఁగానేమని యఱచినది; మనంబున మఱచెదమే-తలపకుందుమే యనియర్థము;

అమృత.....శుకములు—మానిని-ఓపౌలఁతీ; శుకములు-చిలుకలు; అమృత మధురములైన-అమృతమువలెఁ దియ్యని; ఫలరసము—, ఆని - త్రాగి; త్రుళ్ళెన్ - గర్వించెను.

గుమురులగు.....పికములు—గురులగు - గుంపులగు; పికములు కోయని కూసెన్-(తమ యాహారవస్తువులగు చిగుళ్లుపోయెనే యని దుఃఖముతో ననుట);

గుమగుమని.....దోఁటికిన్—గుమగుమని వాసనలన్ - గుమగుమనిపరిమళించుచున్న; గేదఁగికొమ్మ - మొగిలిచెట్టుయొక్క శాఖ; కొమ్మకున్-ఆస్త్రీకి; దోఁటికిన్ అందెన్-దోఁటితోఁ గోయుటకుఁ జిక్కెనని భావము.

రమణి.....లేటికిన్—రమణి-ఓతరుణీ: చలమ్ములు-పంతములు;

(వి) ఈ రగడయందుఁ బలువురు నెలత లొక్కచోఁ గూడి సంభ్రమోత్సాహములతో వినోదలీలల నారామవిహారంబును గుసుమాపచయంబును సలుపునపు డొండొరులతో సంభాషణము సేయురీతి వర్ణింపఁబడినది. ఇత్తెఱంగున వాక్యములలో విశేషము పరస్పరసంబంధము లేక మాటలాడుకొనుట మహిళాజన సహజగుణంబు.

ఇది వృషభగతిరగడ యనంబడును. ప్రతిపాదమునకును 28 లఘువులును, 15వ లఘుస్థానమునందు యతి, రెండేసిపాదములకుఁ ప్రాసము నుంచవలయు. ఇదియే లక్షణమైనను ప్రతిపాదమునఁదును రెండేసి యక్షరములకు ఛేకమును, రెండేసిపాదముల కాద్యంత్యప్రాసంబులును గూర్చుట కవిసమయము.

అలంకారము—స్వభావోక్తి.

మ. అనుచుం గాంతలు వల్లికారచితడోలాందోళనప్రక్రియం
గనకాంభోరుహకర్ణికాహృతిఁ బరాగక్షేపలీలాగతిఁ
వనకేళీపరతంత్రవృత్తిఁ దిరుగన్మార్తండబింబంబు ని
ల్చె నభోమధ్యమునం గఠోరకిరణశ్రేణీదురాలోకమై. 17

(వ్యా) వల్లికా.....ప్రక్రియన్-వల్లికా - తీఁగలచేత; రచిత - చేయఁబడిన; డోలా-ఉయ్యాలయందు; ఆందోళనప్రక్రియన్-ఊఁగుచ్యాపారములచేతను; కనకా... ఆహృతిన్—కనకాంభోరుహ-బంగారుకమలముయొక్క; కర్ణికా-దుద్దులను; ఆహృతిన్-కోయుటచేతను; పరాక్షేపలీలాగతిఁ - పుప్పొళ్లను జల్లుకొనువిలాసములచేతను, పనకేళీ.....వృత్తిఁ—వనకేళీ-ఉద్యానవనక్రీడయందు; పరతంత్ర - ఆసక్తమయిన; వృత్తిన్-నడవడితో; తిరుగన్-(వనంబున) సంచరించుచుండఁగా; మార్తండబింబంబు-

సూర్యబింబము; ఇది 'మార్తండ' శబ్దము, శకంధ్వాదిగణములోఁ జేరినది. మార్తాండ' అనురూపమును గలదు; కఠోర.....లోకమై-కఠోర-క్రూరమగు; కిరణశ్రేణీ - కిరణములవరుసలచేత; దురాలోకమై-చూచుటకుఁ గష్టమై; నభోమధ్యమునన్-ఆకాశము నడుమ-నిల్చెన్-కనఁబడె ననుట.

ఈపద్యము మూఁడవపాదమునందుఁ 'బరతంత్రవృత్తి నగుగన్' అనుపాఠ మన్ని పుస్తకములయందును గానంబడుచున్నది కాని యది యిచట సరియైన యర్థము నియ్యదు గావునఁ 'బరతంత్రవృత్తిఁ దిరుగన్' అని యుండిన లెస్సయని తలంచి యిట్లు సవరించితి.

'కర్ణికాహృతి' యనుటకు మాఱుగా నొక ప్రాచీనపుస్తకమునందుఁ 'గందుకాహతి' అనుపాఠ మున్నది; దానికంటెఁ గర్ణికాహృతి అనుపాఠమే సరసము.

చ. వదలిన నీవిబంధముల వాడినమోముల జాఱుకొప్పులం
జెదరినపత్త్రిభంగములఁ జిక్కులుగొన్న మణీసరంబులం
బొదలిన యూర్పులఁదెమ్మరలఁ బుప్పొడిఁ గెం పగువాలుఁగన్నులం
ద్రిదశమృగాయతాక్షులు రతిశ్రమఖిన్నలఁ బోలి రందఱున్. 18

(వ్యా) వదలిన-జాఱిన; నీవిబంధములన్-పొకముళ్లతోను; చెదరిన-వీడిన; పొదలిన-అతిశయించిన.

## మధ్యాహ్నము

క. బెడిద మగునెండసోఁకునఁ
దొడిమలు వసివాడి నవలు దొరఁగె లతల నె
ల్లెడ వనదేవతమేనం
బొడిమినలేఁగమ్మచెమటబొట్టు లనంగన్. 19

ఈపద్యముమొదలు శివ పద్యమువఱకు మధ్యాహ్న కాలవర్ణనము చేయఁబడినది.

(వ్యా) బెడిదమగు - భయంకరమగు; తొడిమలు - కాఁడలు; వసివాడి - మిక్కిలి వాడి; ఎల్లెడన్-అంతటను; లతలన్ - తీఁగలనుండి; ననలు - పుష్పములు; తొరఁగెన్-వ్రాలెను; లేఁగమ్మ-లేఁత యగు వాసనగల.

అలంకారము—ఉత్ప్రేక్ష.

శా. తూఁగెం జల్లనిగాడ్పులేమి ఫణిసందోహంబు వేరాఁకటన్
లోఁగెం దప్తసరోజశీధురసముల్ గ్రోలన్మదాళిచ్ఛటల్

గ్రాఁగె న్నీరుగఁ గాంచనాచలతటీగండోపలవ్రాతముల్
డాఁగె నల్వలపంకసీమ బకజాలత్రస్తపాఠీనముల్. 20

(వ్యా) చల్లనిగాడ్పులేమిన్-చల్లనిగాలి వీవకుండుటచే; ఫణిసందోహంబు - పాములగుంపులు; పేఁకటన్ - మిక్కిలియాఁకలితో; తూఁగెన్ - ఒఱఁగియుండెను; మదాళిచ్ఛటల్-మదించినతుమ్మెదలగుంపులు; తప్త.....రసముల్—తప్త - ఉడికిన; సరోజ-తామరలయందలి; శీధురసముల్-తియ్యని కల్లురసములు (ఇక్కడ తేనియల ననుట); క్రోలన్-త్రాఁగుటకు; లోఁగెన్ - చొచ్చినవి; కాంచన .....వ్రాతముల్—కాంచనాచలతటీ - మేరుపర్వత ప్రదేశమునందలి; గండోపలవ్రాతముల్ - గుండుఱాళ్ల సమూహములు; నీరుగన్-జలమగునట్లుగా; క్రాఁగెన్ - ఉడికినవి; ('నీఱుగన్' అని కొన్నిపుస్తకములలోఁ బాఠము గలదు. అపుడు 'భస్ముగ' నని యర్థము గావున నది సరసముగాదు); బక.....పాఠీనముల్—బకజాల-కొంగలగుంపులవలన; త్రస్త-భయపడిన; పాఠీనముల్-చేఁపలు; పల్వలపంకసీమన్-పడియలలోని బురదప్రదేశము లందు; డాఁగెన్-దాఁగినవి.

అలంకారము-స్వభావోక్తి.

చ. కనుఁగవ వ్రాన్పడంగ నెఱుక ల్వీరియంబడ బోర మోవ నెం
డిన వదనంబులం దెఱచి నిక్కినయట్లులు దల్లడించుటల్
గనఁబడ నూరుపు ల్దళముగా నిగుడ న్వడఁ గుంది యీ రెలుం
గునఁ దమవానిఁ బిల్చుచు శకుంతము లయ్యెడ నిల్చె వ్రాఁకులన్.

(వ్యా) శకుంతములు-పక్షులు; అయ్యెడన్-ఆమిట్టమధ్యాహ్నమునందు; కనుఁగవ-కన్నులు; వ్రాన్పడంగన్-ఱిచ్చపాటుపొరయఁగా; ఎఱుకల్-ఱెక్కలు; విరియంబడన్-విచ్చఁగా; (అనఁగాఁ బటుత్వముతప్పి శిథిలముకాఁగానగుట); బోర-తొమ్ము; మోనన్-చెట్టుమీఁదనాపఁగా; అట్టులు-మెడలు; తల్లడించుటల్-తపించుటలు; వదన్-బడలికలతో; ఱుంది-కృశించి; తమవానిన్-స్వజాతిపక్షులను; ఈరెలుంగునన్-సన్ననిధ్వనులతో; పిల్చుచున్, వ్రాఁకులన్, నిల్చెన్ అని అన్వయము.

అలంకారము—స్వభావోక్తి.

చ. ఒకయెడఁ జక్రవాకము పయోరుహమిత్రుని వేఁడియెండచేఁ
దెకతెకఁ గ్రాఁగు తమ్మివిరిదేనియ ఱెక్కలఁ జల్ల నార్చి కాం
తకుఁ దనివార నిచ్చేఁ బరితాపము వాయ మృణాళవల్లరి
శకలము మాటికిం గమిచి చంచుపుటంబున నంది యిచ్చుచున్. 22

(వ్యా) ఒకయెడన్-ఒకచోట; తెకతెకఁగ్రాఁగు-సలసలమని యుడుకుచున్న; మృణాలవల్లరీ-తామరతూఁడుయొక్క; శకలము-తునుక; మాటికిన్ - పలుమాఱు; క్రమిచి-కొఱికి; చంచుపుటంబునన్-దొప్పలవంటి ముక్కులతో.

అలంకారము—స్వభావోక్తి.

నాయకుఁ డనుకూలుఁడు; నాయిక స్వాధీనపతిక. మనుష్యేతరంబులగు జంతువులయెడ రసభావాదులు వర్ణించుట రసాభాస మనంబడును. అయినను నద్దానిని గవులు వర్ణించుటయుం గలదు.

"ఏకత్రైవామరాగశ్చే త్తిర్యఙ్మ్లేచ్ఛ గతోపివా,
యోషితో బహు సక్తిశ్చే ద్రసాభాస త్రిధామతః."

—అని ప్రతాపరుద్రీయము.

తే. ఆతపగ్లానిఁ బడలిన యభ్రమువును
నిజకరాగ్రజలంబుల నెఱయఁ జల్లి
శ్రవణయుగతాలవృంతనంజాతశీత
వాతములఁ దేర్చె గీర్వాణవారణంబు. 23

(వ్యా) గీర్వాణవారణఁబు-ఐరావతము; ఆతపగ్లానిన్-ఎండవలని శ్రమము చేత; అభ్రమువును-తన భార్యయగు నభ్రమువను నేనుఁగును; నిజకరాగ్రజలంబులన్-తన తొండముకొనయందలి జలములతో; నెఱయన్-పూర్ణముగా; శ్రవణయుగ వాతములన్—శ్రవణయుగ - తనపినదోయి యనెడు; తాళవృంత-విసనకఱ్ఱలనుండి; సంజాత-పుట్టిన; శీత-చల్లని; వాతములన్ - వాయువులచేత; తేర్చెన్ - శ్రమమును పోఁగొట్టెను.

అలంకారమును నాయికానాయకులును బైపద్యమునందువలెనే.

## జలక్రీడ

క. అపుడు జగత్పతి సత్యా
చపలాక్షియుఁ దాను వెడలె జలకేలికి న
య్యుపవన తరుకుసుమలతా
తప్రతములు పూని వేల్పుఁదరుణులు గొల్వన్. 24

ఈ పద్యము మొదలు 40వ పద్యమువఱకు సత్యభామా శ్రీకృష్ణులు సురతరుణీమణులతో జలక్రీడ సలుపుట వర్ణింపఁబడియె

(వ్యా) ఆతపత్రములు-గొడుగులు.

చ. చనుఁగవ ప్రేఁకము జ్జఘనచక్రభరంబును మోవ లేక యొ
య్యసనుఁ బదపంకజంబు లలసాలవైఖరి మోపుచుఁ జనా
ర్దనుభుజ మూఁత గాఁగ వనితామణి యేగెఁ బరస్పరాంగ మే
ళనమున రోమహర్ష ముకుళవ్రజ మొండొరుమేన నిండఁగఁ. 25

(వ్యా) ప్రేఁకముఁభారమును ప్రేఁగుధాతువునకుఁ గృదంతరూపము; జఘన చక్రభరంబును-చక్రములవలె గుండ్రముగా నుండు పిఱుఁదులభారమును; మోవలేక-ఁ భరింపఁజాలక; అలసాలసవైఖరిన్-మందమందమగు రీతులతో; మోపుచున్-ఒడుగు పెట్టుచు; ఱేఁత-ఆవలంబము; పరస్పరాంగ మేళనమునన్-ఒండొరులమేను లొరయుట చేత; ఒండొరుమేనన్-ఇతరేతర శరీరములందు; రోమహర్ష ముకుళవ్రజము-మొగ్గలవలె జెలువారు గగుర్పాటుజొంపములు; నిండఁగన్, ఏగెన్, అని యన్వయము.

(వి)'ఏగు' అనుపదిమునం దరసున్న లేదు. కొందఱు దీని నరసున్న యుంచి వ్రాయుచున్నారు; అది పొరఁబాటు.

చ. ఇనకరతాపవేదన నహింపఁగ లేక నిజోదకంబులఁ
మునిఁగి వినీలకుంతలసమూహము నారఁగ విచ్చె నాఁగ వీ
చినికరచాలనం దరులఁ జేరినజొంపపు నాచుఁదీఁగలం
దనరు నభోనదిం గనియె దానవలోకవిరోధి యత్తటిఁ. 26

(వ్యా) ఆరఁగఁ-తడియారునట్లు; విచ్చె నాఁగన్ - విప్పెనోయనునట్లు; వీచి నికరచాలనన్ అలలగుంపులకదలికలచేతను; జొంపపు-గుబురులగు; నాఁచుతీఁగలన్-పాఁచితీఁగలచేతను; తనరు-ఒప్పుచున్న; నభోనదిన్-ఆకాశగంగను.

అలంకారము—శ్లేష.

తే. కాంచి చేరంగఁ జని మధుకైటభారి
రత్న సోపానకలితమార్గముల డిగ్గి
కులసతియుఁ దాను వేలుపుఁగొలను దటిసె
నొండొరుల కేలుఁదమ్ముల నూఁత గొనుచు. 27

(వ్యా) సోపాన-మెట్లు; వేలుపుఁగొలను-ఆకాశగంగను; ఇచటఁ గవి నదిని గొలనుగాఁ జెప్పియున్నాఁడు; ఇది కవిసమయము; తటిసెఁ-చేరఁజనియెను.

చ. తొడవులు పుచ్చి నిర్జరవధూటులు వేలుపు ప్రమానిచీనిపా
వడలు ధరించి దేహరుచివై భవము ల్నవమల్లికారుచిం
దొడర నితంబచక్రములతో నెఱివాలుమెఱుంగుఁగప్పఁ బె
న్నడ లొరయంగఁ దద్గగనశ్వై వలినిం దగఁ జొచ్చి రందఱుఁ. 28

(వ్యా) నిర్జరవధూటులు-దేవాంగనలు; తొడవులుపుచ్చి-అభరణములు తీసి వైచి; చీనిపావడలు-సన్ననిపావడలను, (ఆధోంశుకములనుట); నెఱి.... పెన్నడలు-నెఱి-పూర్ణమైన, గొప్పవైన వనుట; వాలు-దీర్ఘములగు; మెఱుంగు - తళతళ మని ప్రకాశించుచున్న; కప్పు-నల్లని; పెన్నడలు-గొప్పజడలు; ఒరయంగన్-రాచుకొనఁగా; తద్గగనశ్వైవలినిన్-ఆయాకాశగఁగానదిని; చొచ్చిరని యన్వయము.

మ. మరుదంభోరుహనేత్ర లంబరధునీ మధ్యంబున న్నిల్వ ని
ష్ఠుర తత్పీనపయోధరాహతి జలస్తోమంబు నల్వంకలం
దెరల న్నాభిచయంబు లోఁగొనియె దానిం జాత గాంభీర్యశీ
లురు సంక్షోభము నొందువారి నెచట న్లోఁగొంచు వర్తింపరే. 29

(వ్యా) ధునీ-నది; నిష్ఠుర-క్రూరమగు; తత్పీనపయోధరాహతిన్-వారి బలిసినస్తనములయొక్క కొట్టుటలచేత; జలస్తోమంబు-నీటిమొత్తము; నల్వంకలన్-నాలుగు పార్శ్వములందును; తెరలన్-తొలఁగఁగా, (కలఁగఁగా ననియు నర్థము); దానిన్—ఆజలమును; నాభిచయంబు - వారలపొక్కిళ్లు; లోఁగొనియెన్ - ఐక్యపరచుకొనెను (దేరఁదీసె నని భావము); గాఁభీర్యశీలురు-గంభీరస్వభావము కలవారు; గాంభీర్యమనఁగా లోఁతనియు నర్థాంతరముగావున సురంగనలపొక్కిళ్లు చాలలోఁతుగా నుండె ననియు భావము; చాలన్-మిక్కిలి; సంక్షోభమునొందువారిన్ - కలఁత చెందువారిని; ఎచటన్-ఏప్రదేశమునందైనను; లోఁగొంచున్-తమప్రాపునఁజేర్చుకొనుచునని యర్థము; లోపలఁ బ్రవేశింపఁజేయుచునని యర్థాంతరము; వర్తింపరే-మెలఁగరా;

అనఁగా నుదారస్వభావులగు నుత్తము లితరులఁబడువారినీ జేరఁదీసి రక్షింతురని భావము.

అలంకారము—అర్థాంతరన్యాసము.

(వి) 'చాలగాంభీర్యశీలురు సంక్షోభము నొందువారిన్' —ఈ యన్వయము ప్రౌఢము.

'తం పాతయాం ప్రథమమాస పతాత పశ్చాత్' అని కాళిదాసుఁడు రఘువం శమునందుఁ (9-67) ప్రయోగించియున్నాఁడు. కవులు నిరంకుశులుగదా.

చ. ఘనకుచకుంభము ల్బయలుగా విబుధాలయవారభామినీ
జనకరిణీసమూహములు సల్లె యదూద్వకుంజరంబుపై
వనజవనీపరాగపరివాసిత మైన నభస్తరంగిణీ
ఘనతరభంగతోయకణికాచయము ల్కరపుష్కరంబులన్. 80

(వ్యా) విబుధా...సమూహములు—విబుధాలయవారభామినీజన - దేవవేశ్యా సమూహములనెడు; కరిణీసమూహములు-ఆఁడేనుఁగులగుంపులు; ఘనకుచకుంభముల్-గొప్పస్తనములనెడు కుంభస్థలములు; బయలుగాన్-బయలుపడునట్లుగా; వనజ..... వాసితమైన—వనజవనీ-తామరవనములందలి; పరాగ-పుప్పొళ్ళచేత; పరివాసితమైన- పరిమళముకలవిగాఁజేయఁబడిన; నభ .. .. చయముల్—నభస్తరంగిణీ - ఆకాశగంగ యొక్క: ఘనతర-గొప్పలగు; భంగ-అలలయందలి; తోయకణికా - జలబిందువుల యొక్క; చయముల్-గుంపులను; కరపుష్కరంబులన్-చేతులనెడు తొండములచివరల చేత; 'పుష్కరం కరిహస్తాగ్రే' అని యమరుఁడు; పుష్కర మనఁగాఁ 'గమలము'అను నర్థము కావునఁ గమలములవంటిచేతు లనియు భావము; యదూద్వహకుంజరంబుపైన్-కృష్ణుఁడనెడు మగయేనుఁగుమీఁద; చల్లెన్, అని యన్వయము.

అలంకారము—సావయవరూపకము.

క. వారణయానలు కరముల
నీ రడిచిన రవము మురజనిస్వనముగఁ జె
న్నారఁగ బద్మిను లాడెను
వారిజహస్తముల మధుపవలయము లులియఁ. 81

(వ్యా) నీరడిచినరవము-జలమును గొట్టఁగాఁ బొడమినశబ్దము;మురజనిస్వన ముగన్-మృదంగధ్వనులుగా; చెన్నారఁగన్ - ఒప్పఁగా; వారిజహస్తములన్ - కమల ము లనెడు హస్తములయందు; మధుపవలయములు - తుమ్మెద లనెడుకంకణములు; ఉలియన్-శబ్దింపఁగా; పద్మినులు-తమ్మితీఁగలు; ఆడెను-నర్తనముచేసెను.

ఇవటఁ బద్మినులనుస్త్రీలింగసాదృశ్యముచేతఁ బద్మినులు నాట్యముచేయు స్త్రీల వలె నొప్పెననిభావము.

అలంకారములు—సావయవరూపకము. ఉత్ప్రేక్ష గమ్యము.

క. ప్రౌఢతనంబులు మీఱఁగఁ
జేడియ లడుగులును మొగముఁ జేతులు మెఱయ
న్వేడుక నీఁదఁగ న పుడా
మ్రేడితజలజాత మయ్యె మిన్నే ఱెల్లన్. 32

(వ్యా) ప్రౌఢతనంబులు-చాతుర్యములు; చేడియలు-స్త్రీలు; మిన్నేఱెల్లన్-ఆకాశగంగయందంతట; ఆమ్రేడితజలజాత మయ్యెన్—రెట్టింపఁబడిన తమ్మిపూవులు గలది యాయెను.

అనఁగా నవ్వనితలు సురతరంగిణియం దీఁత గొట్టుచుండఁగా నారివదనములును హస్తములును పాదములును నీళ్ళపైఁ దేలుచుండునపు డని పద్మములవలె నొప్పారుట చే నానదియందు మునుపుండినతామర పువ్వులు రెట్టింతలయినట్టు లఁరారెనని భావము.

అలంకారములు—ఇచట నర్థశక్తిమూలకమగు నుపమాలంకారధ్వనియు సామాన్యాలంకారధ్వనియు నెఱుంగునది.

తే. తామరల వ్రేటు లాడుచోఁ దరుణు లెత్తు
కరరుహాంకితబాహువల్లరులు వొలిచె
బిరుదవర్ణావళీపరిస్ఫురిత మైన
పల్లవాస్త్రజయ స్తంభపటలి యనఁగ. 33

(వ్యా) తామరలన్-తమ్మిపువ్వులచేత; వ్రేఁటులాడుచోన్ - ఒకరిపైనొకరు వేడుకగా వేసికొనుచు నాడుచుండఁగా; తరుణులు—; ఎత్తు—; కరరుహాంకిత...వల్లరులు—కరరుహ-గోళ్లచేత; అంకిత-ఒప్పుచున్న(చిహ్నముగాఁ గల); బాహువల్లరులు-తీఁగలవంటిబాహువులు; బిరుద ...స్ఫురితమైన—బిరుదవర్ణావళీ-బిరుదాక్షరముల వరుసల చేత; పరిస్ఫురితమైన-ప్రకాశించుచున్న;పల్లవాస్త్ర... ...పటలి యనఁగన్ — పల్లవాస్త్ర-మన్మథునియొక్క; జయస్తంభపటలియనఁగన్-విజయసూచకములగు స్తంభముల పంక్తియో యనునట్లు; పొలిచెన్-ప్రకాశించెను:

అన'గాఁ బై కెత్తఁబడిన యానారీమణులయొక్క బాహువులు మన్మథుని జయస్తంభములవలె నొప్పెననియు వారిచేతులందలి గోళ్లు మన్మథునిబిరుదాక్షరములో యన నొప్పె ననియు భావము.

అలంకారము—ఉత్ప్రేక్ష.

ఉ. దానవవైరి దివ్యవనితానికురుంబముతోడ జహ్నుక
న్యానవపంకజాతనివహంబులఁ గందుకకేలి సల్పుచు
న్మేనఁ దదబ్జపత్త్రములు నిండఁగ నంటిన నొప్పు నెంతయుం
దాను నుపేంద్రుఁడౌట నయనంబులుపెక్కులుదాల్చెనో యనఁ. 34

(వ్యా) నికురుంటము-సమూహము; జహ్నుకన్యా-గంగానదియొక్క; నవపంకజాతనివహంబులన్-క్రొత్తకమలముల గుంపులచేత; కందుకకేళి-బంతులాట; సల్పుచున్-ఆడుచుండఁగా; మేనన్-తనశరీరమునందు; తదబ్జపత్రములు-ఆ కమలములరేకులు; నిండఁగన్-పూర్ణముగా; అంటినన్—; దానవవైరి-కృష్ణుఁడు; తాను నుపేంద్రుఁడౌటన్ - తాను నుపేంద్రుఁడనుపేరు గలవాఁడగుటచేత; అనఁగా నింద్రునితమ్ముఁడగుటచేతనని భావము; నయనంబులు పెక్కులు దాల్చెనో యన్-అనేకలోచనములు ధరించెనో యనునట్లు; ఒప్పున్-ప్రకాశించెను.

ఇంద్రుడు సహస్రాక్షుఁడు తానును నుపేంద్రుఁడుగావునఁ గృష్ణుడింద్రునివలెనే పెక్కునయనములు ధరించెనొ యనునట్లనేకతామరసదళములతో నొప్పెనని భావము.

అలంకారము—ఉత్ప్రేక్ష.

తే. తన మనోవల్లభుని భుజాస్తంభ మూఁది
సలిలవిహరణ మొనరించె సత్యభామ
యలవైఖరి వీచిడోలాంతరా వి
హారసంగతనవరాజహంసి యనఁగ. 35

(వ్యా) అలసవైఖరిస్-మందరీతితో; వీచి...హంసి-వీచి-అలలనెడు; డోలాంతర-ఉయ్యేలలమధ్యమునందు; విహారసంగత-విహారములతోఁ గూడుకొనిన; నవరాజహంసియనఁగన్-రాయంచకొదమయనునట్లు; 'సలిలవిహరణమొనరించె' ననుదానితో నన్వయము. 'దోలా', 'డోలా' శబ్దమునకు రూపాంతరము.

అలంకారము—ఉత్ప్రేక్ష,

క. అవతంసితశైవలయై
వివలద్వేణి యయి కోకవిస్ఫుటకుచయై
దివిషన్నది సాకపురీ
ధవళాతులలోన నన్యతమ యనఁ బొల్చెఁ. 36

(వ్యా) దివిషన్నది-ఆకాశగంగానది; అవతంసితకైవలయై-పాఁచితీఁగ లను శిరోభూషణము కలదై; అనఁగాఁ బాఁచితీఁగలు శిరోజములవలె నొప్పెనని భావము; వివలద్వేణి యయఁ-ప్రవేలుచున్నజడ గలదియై; అని స్త్రీపరమగునర్థము; జరగుచున్న ప్రవాహము గలదియైయని నదిపరమగునర్థము; ఇచట శ్లేష; కోకవిస్ఫుటకుచయై-జక్కవలనెడుప్రకటమగుకుచములు కలదియై; నాకపురీదవళాక్షులలోనఁ - దేవతాస్త్రీలలో; అన్యతమ యనన్-ఒక్కతె యనునట్లు; పొల్చెఁ-ప్రకాశించెను.

అలంకారము - రూపకోత్థాపితమగు మీలితము.

చ. పెరిఁగినహారరత్న ములపెల్లున నొక్కెడఁ దామ్రపర్ణి యై
నెరసిససోగపెన్నెఱుల నిగ్గున నొక్కెడ భానుకన్యయై
గురుకుచలిప్త మైన నవకుంకుమ నొక్కెడ శోణ యై నభ
శ్చరనది యొప్పె దివ్యజలజాతముఖు ల్జలకేళి సల్పఁగఁ. 37

(వ్యా) దివ్యజలజాతముల్-దేవాంగసలు; జలకేళిసల్పఁగన్-జలక్రీడచేయు చుండఁగా; ఒక్కెడన్-ఒకచోట; పెరిగిన-తెగిజాఱిన; హారరత్నములపెల్లునన్ - ముత్యాలహారములయందలిమణులగుంపులవలన, అనగాననేకముత్యములవలననినిభావము నభశ్చరనది-ఆకాశగంగానది; తామ్రవర్ణియై యొప్పెన్; అనఁగా నాకాశగంగానదీ జలములు ధవళములైనను నాముత్యములు గుంపులుగా రాలినచోట నాముత్యముల కాంతిచే నవస్థలంబున జలంబు లతివిమలములై తామ్రపర్ణివలె నొప్పెననినిభావము. తామ్రపర్ణినదిలో ముత్యములు పుట్టుట ప్రసిద్ధము. అట్లు వర్ణించుట కవిసమయము. ఇచ్చట హారమనఁగా ముత్యాలహారమనియు, హారరత్నము లనఁగా ముత్యము లనియు నర్థము; ఒక్కెడన్-మఱియొకచోట; నెరసిన-నిండిన; సోఁగపెన్నెఱులనిగ్గునఁ-నిడుదలగు శిరోజముల కాంతులచేత; భానుకన్యకయైయొప్పెన్-యమునానది యాయెను; అనఁగా నాదేవతాస్త్రీల శిరోజములకాంతిచే వియన్నదీతోయములు కొన్నిచోటుల నీలములైనకతంబున యమునా నదివలె నొప్పెననినిభావము; ఒక్కెడన్-కొండొకచోట;గురుకుచలిప్తమైన-గొప్పస్తనము లందుఁ బూయఁబడిన; నవకుంకుమన్-నూతనమగు కుంకుమపువ్వుయొక్క పూఁతచేత ననుట; శోణయైయొప్పెన్-శోణనదియాయెను; అనఁగా నావనితల స్తనములందుఁ బూసి కొనియుండిన కుంకుమపువ్వుయొక్క పూఁతలతోఁజేరిన జలంబు లరుణంబులై యొప్పిన కతంబున నచ్చోటు శోణనదివలెఁ బ్రకాశించెనని భావము; శోణ-ఇది గంధవనమను ప్రదేశమునఁ బుట్టి పాటలీపుత్రమునకు సమీపమున గంగానదిలోఁ గలియునదము; అందలి నీరులెఱ్ఱనివై యుండును.

'కుంకుమ' ఇది నపుంసకలింగ మైనను జరితాదులలోఁ జేర్చి మువర్ణలోపము సాధింపనగు.

అలంకారము—తద్గుణాలంకారానుప్రాణిత మగు నుల్లేఖము.

చ. అలకలు నాసికామణియు నన్నువకౌనుఁ గుచద్వయంబుఁ గుం
డలములుఁ జంచలింప జతనంబున హస్తము లూఁది జీర్కుబం
డల దిగజాఱి రొండొరుకడం దరలాక్షులు దోనివింట బిం
జలు గొన నేయుపుష్పశరుసంపెఁగవాలికతూపులో యనన్. 38

తరళాక్షులు-(దేవతా)స్త్రీలు; అలకలు-కురులు; అన్నువకౌను-సన్ననినడుమును; కుండలములు-చెవికమ్మలును; జతనంబునన్-జాగ్రత్తతో; యత్నశబ్దభవము; జీర్కు-బండలన్-జరుగుడుబండలమీఁద; దోనివింటన్ - దోనెవలెనుండువింటిచేత; పింజలు గొనన్-పుంఖానుపుంఖముగా; ఏయు-ప్రయోగించు; పుష్పశరు - మన్మథునియొక్క; సంపెఁగవాలికతూఁపులోయనన్ -సంపెఁగపూవులనెడుక్రూర నారాచములోయన్నట్లు, ఒండొరుకడన్-ఒకరివెంట నొకరుగా; దిగజాఱి-పైనుండి క్రిందికి జాఱి.

'జీర్కుబండలు,' దీనికిమాఱుగా 'చీకుబండ'లనియన్ని ముద్రితగ్రంథములలోఁ గానంబడుచున్నది. సీతారామాచార్యులు తమనిఘంటువునందు 'జీర్కుబండ' లనివ్రాసి దాని కితరప్రయోగములఁ జూపియున్నారు. కావున నిదియే సమంజసపాఠముగా గ్రహింపఁదగుననితోఁచెడి.

మ. బలివిధ్వంసియుఁ బెక్కుభంగుల మరుత్పద్మాకరాంతంబునన్
సలిలక్రీడ యొనర్చి నిర్భరమదస్తంబేరమప్రక్రియన్.
వ్వెలలెన్సత్యయుఁ దాను మజ్జనవిధావిభ్రాంతకౌటిల్యకుం
తలసంక్రాంతనితంబలై దివిజకాంతారత్నము ల్గొల్వఁగన్. 39

(వ్యా) బలివిధ్వంసియున్-కృష్ణుఁడును; మరుత్పద్మాకరాంతంబునన్ -ఆకాశగంగానది మధ్యమందు, నిర్భర ... ప్రక్రియన్ — నిర్భర-ధీరమైన; మదస్తంబేరమ ప్రక్రియన్-మదపుటేనుఁగువలె,(స్తంబేరమ-ఏనుఁగు, తృణములందుఁ గ్రీడించునదియని వ్యుత్పత్త్యర్థము.), మజ్జన ...నితంబలై-మజ్జన విధా-స్నానకార్యముచేత, విభ్రాంత-తిరుగుడుపడిన; కౌటిల్య-వంకరతనముగల; కుంతల-వెండ్రుకలతోఁడు; సంక్రాంత-కూడుకొనిన, నితంబలై-పిఱుఁదులు గలవారై; వెడలెన్-వెడలెను; 'వెడలెన్' అనుటకు 'వెలలెన్' అని రూపాంతరము.

కం: వెలి బలరిపుకు చలమునఁ. గల హమునకుఁ జొచ్చెవృత్రఘునబాహుబలం
బలపిక్షిమిఱెనుదండ్రిని, మలతపమునఁజేసి సురలమనములు దలకఁన్

—భారతము-ఉద్యోగపర్వము.

తే. నెఱులఁ దడి యార్చి క్రొవ్విరు ల్దుఱిమి మేనఁ
గలపము లలంది తోడవు లంగములఁ బూని
గల్పవృక్షదుకూలాంశుకములు గట్టి
రంగనలు మారునొఱతోడియలుఁగు లనఁగ. 40

(వ్యా) నెఱులన్-వెండ్రుకలను; కలపము-చందనాది సుగంధద్రవ్యములు; పూని-ధరించి, కల్పవృక్షదుకూలాంశుకములు గట్టి-కల్పవృక్షపల్లవములగుపట్టుచేఁగూర్చి ఐదిన సన్ననిబట్టలను గట్టికొని యని భావము. ఆ 8-41 వ్యాఖ్యానముం జూచునది; మారు-మన్మథునియొక్క; ఒఱతోడి-కవచముతోఁగూడిన; ఱలుఁగు లనఁగన్-బాణములో యనునట్లు; మరునిపూఁదూఁపులవలె సుకుమారశరీరలని భావము.

చ. జలరుహత్రినేత్రుఁడును సత్యయుఁ దాను ననర్ఘ్యదివ్యభూ
షలు ధరియించి నిర్జరనిశాకరబింబముఖు ల్భజింపఁ ద
ద్బలపరిపంథిబాహుపరిపాలిత మైనపురంబు సొచ్చె ని
శ్చలతరనేత్ర పౌరజనసంతతి హర్మ్యము లెక్కి చూడఁగన్. 41

(వ్యా) నిర్జరనిశాకరబింబముఖుల్-దేవతాస్త్రీలు; బలపరిపంథి - బలుఁడను రాక్షసునకు శత్రుఁడగు నింద్రునియొక్క; "బలరాతిః శచీపతిః" అని యమరుఁడు; నిశ్చల... .. ...సంతతి—నిశ్చలత-చలింపని(కదలని)నేత్ర-కన్నులుగల; పౌరజన సంతతి-పట్టణవాసులసమూహము; హర్మ్యములు-మేడలు.

## సాయంకాలము

క. దినరా జత్తటిఁ బంకజ
వనములఁ జరియించు కాంతివర్గము దానన్
వనధి జలకేళి సలుసఁగఁ
జనియె నన న్వారుణీదిశాతటిఁ బొల్చెన్. 42

ఈపద్యము మొదలు 45వ పద్యమునఁబకు సూర్యాస్తమయము వర్ణింపఁబడినది.

(వ్యా) దినరాజు-సూర్యుఁడు; వారుణీదిశాతటిన్-పశ్చిమదిక్ప్రదేశమునందు; కృష్ణుం డమరరమణులతో సురనదియందు జలక్రీడసలుపఁగా సూర్యుఁడును దనకాంతులనెడు కాంతలతోఁగూడి జలనిధిని స్థలిలక్రీడ సలుపఁ జనియెనో యనునట్లు పశ్చిమదిక్ప్రదేశంబుఁ జేరజనియె నని భావము.

అలంకారము—హేతూత్ప్రేక్ష.

తే. వేల్పుఁజిగురాకుఁబోఁడుల వీఁగుఁజన్నుఁ
గవలపైఁ గుంకుమచ్ఛాయ గడలుకొలిపి
పసిఁడిగట్టున కొకవింత మిసిమి నించి
నెఱసెఁ గడసావి ముదుసలి తెఱపయెండ. 43

(వ్యా) వేల్పుఁజిగురాకుఁబోడుల - దేవతాస్త్రీలయొక్క; వీఁగుఁజన్నుఁగవలపైన్-బరువులగు స్తనద్వంద్వములమీఁద; కడలుకొలిపి-వ్యాపింపఁజేసి; పసిఁడిగట్టునకున్-మేరుపర్వతమునకు; ఒక-అనిర్వాచ్యమైన; వింతపసిమిన్ - వింతయగు పచ్చనికాంతిని; నించి-పఱపి,'పసిమి' యనుటకుబదులు'మిసిమి'యని కొన్ని గ్రంథములలోఁ గానంబడుచున్నది; అపుడు కాంతి యని యర్థము; కడసావి-సాయంకాలమందలి (కడ-అంత్యము, సావి-కాలము, కడసావి-అంతమగు సమయము, అనఁగా సాయంకాలమని యర్థము); ముదుసలి-వృద్ధమైన; తెఱపయెండ-తైక్ష్ణ్యము లేనియెండ (అనఁగా నుపశమించిన యెండఁ; నెఱసెన్-వ్యాపించెను; నిండెనని యర్థము

వే. వేల్పుగట్టుగవుల వెలువడి వడదేఱఁ
జదలువాఁకనీట జలక మాడి
వైజయంతహర్మ్యవలభినీడంబులఁ
గ్రందుకొనియెఁ గిన్నరద్వయములు. 44

(వ్యా) కిన్నరద్వయములు-కిన్నరమిథునములు; వేల్పుగట్టుగవులన్-మేరుపర్వతగుహలయందుండి; వెలువడి-బయలువెడలి; వడదేఱన్ - అలపుతీర్చుకొనుటకై; చదలువాఁక నీటన్ఆకాశగఁగానదీజలములందు (చదలు-ఆకాశము, వాఁక-నది); జలకమాడి-స్నానమాడి; వలభి-కొణిగెలయందలి; నీడంబులన్-గూండ్లయందు; క్రందుకొనియెన్-గుంపులుగాఁ జేరెను.

క. ఘనసాంధ్యరాగవినతా
తనయ గరుత్సమితికడీదితారకున ధర వ్రా
లినగగనఫణిఫణామణి
యన రవిమండలము పశ్చిమాంబుధిఁ గ్రుంకెఁ. 45

(వ్యా) ఘన సమితి — ఘన-దట్టమైన; సాంధ్యారాగ - సంజకెంజాయ యనెడు; వినతాతనయ-గరుత్మంతునియొక్క; గరుత్సమితి - పక్షశాలముయొక్క, కడీదితారకునన్-క్రూరమగు దెబ్బచేత; ధరన్-భూమియందు, వ్రాలిన-పడిన; గగన ఫణిఫణామణి యనన్—గగన-ఆకాశ మనెడు; ఫణి -పాముయొక్క, ఫణా - పడగ యందలి, మణి యనన్-రత్న మోయనునట్లు, రవిమండలము-సూర్యబింబము, పశ్చిమాం బుధిఁ గ్రుంకెన్-ఆస్తమించెను.

అలంకారము—రూపకోత్థాపిత హేతూత్ప్రేక్ష.

చీకటి

మ. మరుదీశద్విపదానశోభ శిఖిధూమ్యారోచిఁ గీనాశకా
సరదేహప్రభ రాక్షసాసిలతికాంచద్దీధితి న్వారిధీ
శ్వరకేతుద్యాతి మాతరిశ్వహరిణచ్ఛాయఁ ధనాధ్యక్షునీ
లరుచిఁ ధూర్జటికంఠకాంతిఁ దమము ల్వ్యాపించె దిగ్భిత్తులఁ. 46

ఈ పద్యమున నంధకారము వర్ణింపఁబడినది.

(వ్యా) మరు.....శోభన్ ... మరుదీశ—దేవేంద్రునియొక్క; ద్విప-ఏనుఁ గగు నైరావతముయొక్క; దాన - గండస్థలమునుండి స్రవించుచుమదజలముయొక్క; శోభన్-కాంతితోను; శిఖా...రోచిన్—శిఖి-అగ్ని దేవునియొక్క; ధూమ్యా-పొగలగుంపుల యొక్క (అనఁగా దట్టమగు పొగలయొక్క); రోచిన్—కాంతులతోడను; కీనాశ... ప్రభన్—కీనాశ-యమునియొక్క; కాసర-(వాహనమైన) ఎనుబోఁతుయొక్క; దేహ ప్రభన్-శరీరకాంతితోడను; రాక్షసా.....ద్దీధితిన్—రాక్షస - రక్కసుఁడగు నిర్ఋతి యొక్క; అసిలతికా-తీఁగవలెనుండు కత్తియొక్క: అంచత్-ఒప్పుచుండు: దీధితిన్ - ప్రకాశముతోను ('అసిలతికా'-కత్తిని లతగా వర్ణించుట కవిసమయము దీనికిఁ బ్రయో గము - 'తత్రచశయనతల నిషణ్ణః క్షితితలోపదిష్టయాశనైశనైర్ఋత్సంగ నిహితాసిలత యాఖడ్గవాహిన్యా నవనవినదల నోమలేన కరసంపుటేన సంవాహ్యమానచరణః - అని కాదంబరి.

(వి) ఇచట 'రాక్షసాసితిలకాంచద్దీధితిన్' అనుపాఠ మన్ని పుస్తకములలోఁ గావఁబడుచున్నది. అనగా రాక్షసుల సమూహముల తిలకములయొక్క ప్రకాశములతో

నని యర్థము. దిగధిపతులను వరుసగాఁ జెప్పుటచే సామాన్యరాక్షసులను గని చెప్పియుండదు. రాక్షసులు ధరించునటులు ప్రసిద్ధియు లేదు. కావున నీపాఠ మంగీకరింపఁదగినది కాదని 'రాక్షసాసిలతికాఁచద్దీధితిఁ' అని సవరించితిని; వారిధీ.....ద్యుతిన్— వారిధీశ్వర - వరుణునియొక్క; కేతు - పడగ యగు మకరముయొక్క; ద్యుతిన్ - కాంతితోడను; మాతరిశ్వా...చ్ఛాయన్ - మాతరిశ్వా - వాయుదేవునియొక్క; హరిణ చ్ఛాయన్ - జింకయొక్క కాంతితోడను; ధనాధ్యక్షనీలరుచిన్—ధనాధ్యక్ష - కుబేరుని యొక్క; నీల-ఇంద్రనీలమణులయొక్క; రుచిన్-కాంతితోడను; ధూర్జటికంఠకాంతిఁ- పరమశివుని కంఠముయొక్క కాంతితోడను; తమములు - చీఁకటులు; దిగ్భిత్తులన్ - దిక్కులయొక్క గోడలయందు; అనఁగా దిక్ప్రదేశంబులందు; ప్రాపించెన్ - వ్యాపించెను.

ఈపద్యమునం దష్టదిక్పాలకులయొక్క నల్లనివస్తువులకాంతులే చీఁకటి కుపమానములుగాఁ జెప్పఁబడియె. అష్టదిక్పాలకులు క్రమము తప్పక వర్ణింపఁబడియుండుటచే నలంకారము రత్నావళి.

## చంద్రోదయము

మ. వనజశ్రీధనపశ్యలోహరుఁడు జీవంజీవజీవంబు ప
చ్చనివిలాక్కనికి మామ చల్వగని పశ్యత్పాలజూటాగ్రమో
హనరత్నంబు సుధాకరుం డపుడు ప్రాగద్రిస్థలీవీథి నో
య్యనఁ దోఁ తెంచె వియత్తటీకషణలీలానీతశంఖాకృతిఁ. 47

ఈపద్యమునందుఁ జంద్రోదయము వర్ణింపఁబడినది.

(వ్యా) వనజ...హరుఁడు—వనజశ్రీ-తామరలకాంతి యనెడు; ధన-ద్రవ్యమును; పశ్యతోహరుఁడు - అపహరించుదొంగ (చూచుచుండఁగనే దొంగిలించువాఁడని యవయవార్థము); జీవంజీవ-చకోరపక్షులకు; జీవంబు-ప్రాణాధారము; 'జీవంజీవ శ్చకోరకః' అని యమరుఁడు; పచ్చనివిలాక్కనికిమామ-మున్నధునితల్లియగు లక్ష్మీదేవికిఁ దోఁబుట్టువు; చల్వగని-శైత్యమునకుస్థానము; పశ్యత్పా...రత్నంబు—పశ్యత్పాల-శివుని యొక్క (చూచుచట్టి పాలముఁ గలవాఁడు; అనఁగా పాలనయముఁ డనుట); జూటాగ్ర-ఉడముడికొనయందలి; మోహనరత్నంబు-సుందరమైనమణి; (అగు) సుధాకరుండు-చంద్రుఁడు; వియత్తటీ.....కృతిన్—వియత్తటీ-ఆకాశప్రదేశమునందు; కషణలీలా-ఒరయుకార్యముచేత; ఆనీత - తీసికొనిరాఁబడిన; శంఖాకృతిన్-శంఖమో యన్నట్లు;

ప్రాగద్రిస్థలీపీఠిన్-తూర్పుకొండప్రదేశమునందు; ఒయ్యనన్-మెల్లగా; తోఁతెంచెన్-కనఁబడెను.

ఈపద్యమునందుఁ గావ్యగుణము ప్రసాదము.

క. ఆరాత్రి సత్యఁ గూడి ము
రారి ముదం బెసఁగ వైజయంతమున మనో
భూరాజ్యసౌఖ్యనిద్రా
పారీణత నుండుచోఁ బ్రభాతం బయ్యెఁ. 48

(వ్యా) మనోభూరాజ్య-మన్మథరాజ్యమందలి; పారీణత-పూర్తి.

## సూర్యోదయము

సీ. మొగుడుఁదమ్ములఁ జిక్కు మగతేఁటి యలుఁగులు
సడలిపోఁ జేయువిశల్యకరణి
కాలవశంబునఁ గడచన్న వాసర
శ్రీఁ బ్రగమ్మటించు సంజీవకరణి
రే యనువాలునఁ బాయలైన రథాంగ
తతుల హత్తించు సంధానకరణి
తిమిరంబుచే సొంపు సమసిన దిశలకు
వన్నియ నొసఁగు సౌవర్ణకరణి

తే. మించుబీఱొండయగ్నిఁ బుట్టించునరణి
కలుషఘోరపయోరాశిఁ గడపుతరణి
తోఁచెఁ బ్రాచీమహీధరోత్తుంగసరణిఁ
బ్రాఁజదువుమానికంబులబరణి తరణి. 49

ఈ పద్యమునంచు సూర్యోదయము వర్ణింపఁబడినది.

(వ్యా) మొగుడుఁదమ్ముల.....విశల్యకరణి — మొగుచు - ముకుళించుచున్న; తమ్ములన్ - తామరపువ్వులందు; చిక్కు - చిక్కుకొను (రాత్రులందనుట); మగతేఁటి - తుమ్మెదకొదమ లనెడు; అలుఁగులు - బాణాగ్రపు టుక్కుతునకలను; (ఇక్కడ సంకటములనని భావము); సడలిపోఁజేయు-పోఁగొట్టు; విశల్యకరణి-విశల్య

కరణి యనుపేరుగల యోషధివిశేషము; ఈ యోషధి మనుజుల శరీరములందు జిక్కు-కొన్న శల్యములను దీసివైచుటచే నిపేరు గలిగె.

కాలవశంబున.....సంజీవకరణి — కాలకశంబునన్ - కాలపరిపాకముచేత! కడచన్న-పోయిన-(నశించిన); వాసరశ్రీక్-దినలక్ష్మిని; క్రమ్మఱించు - పునర్జీవితు రాలినిగాఁ జేయు; సంజీవకరణి-సంజీవకరణి యనుపేరుగల యోషధివిశేషము; చచ్చిన వారిని బ్రతికించుటచే దీని కీ పేరు కలిగె. సమరంబున లక్ష్మణుఁడు మూర్ఛనొంది నపుడు హనుమంతుఁడు సంజీవకరణిని దెచ్చి దానిచే లక్ష్మణుని బ్రతికించె నని రామా యణము నుడువుచున్నది.

రేయను.....సంధానకరణి—రే యను వాలునన్ -రాత్రియనెడు కత్తిచేత; పాయలైన-తునుకలైన (అనఁగా జంటలువిచ్చిన); రథాంగతతులన్-చక్రవాకపక్షుల గుంపులను; హత్తించు-ఒకటిగాఁజేర్చు; సంధానకరణి-సంధానకరణి యనునోషధివిశే షము; ఖండములైనవాని నొకటిగాఁ జేర్చుటచే దీని కీ పేరు గలిగె.

తిమిరంబుచే..... ...సౌవర్ణకరణి—తిమిరంబుచే-చీఁకటిచేత; సొంపు సమసిన-వన్నెయచెడిన; దిశలకున్-దిక్కులకు; వన్నెయ నొసఁగు-ముసుపటివలెనే వర్ణ ములను గలుగఁజేయు; సౌవర్ణికరణి యనునోషధివిశేషము; పొలిసినవర్ణమును మరల వన్నెనెట్టుటచే దీనికీ పేరుగలిగె.

మించు...నరణి—మించు-ప్రకాశించు;'బీఱెండ-తీక్ష్ణమైనయెండయను; అగ్నిన్-నిప్పును; పుట్టించు-కలుగఁజేయు; అరణి-మథించుకొయ్య; యాగములయం దగ్నిఁ బుట్టించుటకై యుపయోగించుదారువుల కరణి యని పేరు;

కలుష...తరణి—కలుష-పాపములనెడు; ఘోరపయోరాశిన్-భీకరమగు సము ద్రమును; కడపు-దాఁటించు; తరణి-ఓడ.

ప్రాఁజదువు.....బరణి—ప్రాఁజదువు-వేదములనెడు; మానికంబుల-రత్నము లకు; బరణి-సంపుటము; అనఁగా వేదస్వరూపుఁడనుట; 'త్రయీమయాయ త్రిగుణా త్మధారిణే' అని యాదిత్యమంత్రము;

(అగు); తరణి-సూర్యుఁడు; 'ద్యుమణిస్తరణిర్మిహిరః' అని యమరుఁడు; ప్రాచీ ...సరణిన్—ప్రాచీమహీధర-తూర్పుకొండయొక్క; ఉత్తుంగ-పొడవైన; సరణిన్ - మార్గమునందు; తోఁచెన్-కానఁబడెను (అనఁగా నుదయించెననుట).

అలంకారములు - ఉల్లేఖము; అంత్యని యమముగల ఛేకానుప్రాసము.

పారిజాతమును హరించుట

క. హరి యపుడు పారిజాతా
హరణోద్యోగమున నందనారామము ని
ర్భరగతిఁ జొచ్చె విహగవర
పరివృఢుపయి నెక్కి సత్యభామయుఁ దానున్. 50

(వ్యా) విహగవరపరివృఢుపయిన్-విహగవర-పక్షిశ్రేష్ఠముల; పరివృఢుపయిన్-రాజైనగరుత్మంతునిపీఁద.

చ. సకలసురైకవంద్యుఁ డగుచక్రధరుం డిదె నేఁడు దన్ను ను
ర్వికిఁ గొనిసోవ వచ్చె నని వెక్కస మైనమనఃప్రభూతకౌ
తుకమునఁబోలె సంభ్రమతో నటియించె నభీష్టవస్తుదా
యకతరుచక్రవర్తి యపు డాతతవాతవిధూతశాఖ మై 51

(వ్యా) వెక్కసమైన-దుస్సహమైన; మనఃప్రభాతకౌతుకమునఁ బోలెన్ - మనస్సునందలి యధికమగు తమిచేతనో యచునట్లు;ఆతత...శాఖమై-ఆతత-విస్తారమైన; వాత-గాలులచేత; విధూత-చలింపఁజేయఁబడిన; శాఖమై-కొమ్మలు కలదై; నటియించెనను పదముతో నన్వయము.

అలంకారము—హేతూత్ప్రేక్ష.

క. శౌరి యిదె పారిజాతముఁ
గోరికఁ గొని చనుచు మనలఁ గొనిపోఁ డని లోఁ
గూరిన నెవ్వగఁ దక్కిన
భూరుహాములు మధురసాశ్రుపూరము నించెఁ. 52

(వ్యా) లోన్-మనస్సులో; కూరిన-నిండిన; నెవ్వగన్-దుఃఖముతో; మధురసాశ్రుపూరమున్-తేనియ లనెడు కన్నీటి వెల్లువలను.

అలంకారములు — హేతూత్ప్రేక్ష: మధురసాశ్రుపూరము - అనుచోట రూపకము.

మ. సురలోకాభిమతప్రదానసమతాసూయన్బలెం గంసషు
స్మరుఁ డత్యుద్ధతిఁ బారిజాతధరణీజాతంబు గోవర్ధనో

ద్ధరణప్రస్తుత మైనహస్తమున నుత్పాటించి లీలాగతిన్
గరుడస్కంధముమీఁద నిల్పి నిలిపెం గౌతూహలం బింతికిన్. 53

(వ్యా) సుర.....సూయన్బలెన్—సురలోక—దేవలోకమునకు; అభిమత ప్రదాన-కోరికల నిచ్చుటయందు; సమతా-తనతో సమత్వముకలుగుటచేఁ బొడమిన; అసూయన్బలెన్ - అసూయచేతనోయన్నట్లు; కంసఘస్మరుఁడు - కంసునిఁజంపిన శ్రీకృష్ణుడు; ఉత్పాటించి-పెల్లగించి; స్కంధము-చూఁపు; నిలిపెన్-కలుగఁజేసెను. భగవంతుఁడగుకృష్ణుఁడు సురనికరంబులకుఁ గోర్కలనొసఁగునట్లు పారిజాతవృక్షమును వారలకెల్లకోర్కల నొసఁగుచున్నదే యని దానిపై నసూయచేతనో యన్నట్లు కృష్ణుఁడు పారిజాతవృక్షమును బెల్లగించెనని భావము.

అలంకారము— హేతూత్ప్రేక్ష; తుల్యయోగిత.

చ. జలరుహనాభుఁ డిట్లు రభసంబున నందనపారిజాతమున్
బలిమిఁ బెకల్చి యెత్త విటపంబుల ప్రవేలుదుకూలపల్లవం
బులు వడిఁ బట్టి యీడ్చుఁ గొనిపోవఁగనీక పెనంగులీలఁ గ
ల్పలతిక లెల్లవల్లభలు ప్రాణవిభుం బెడఁబాయ నేర్తురే. 54

(వ్యా) రభసంబునన్-వేగముతో;కల్పలతికలెల్లన్-కల్పవృక్షపుఁదీఁగలెల్లను కొనిపోవఁగనీక పెనంగులీలన్-పారిజాతవృక్షమును దీసికొనిపోనియ్యక యడ్డగించు విధమున; విటపములప్రవేలు-కొమ్మలయందుప్రవేలుచున్న; దుకూలపల్లవంబుల-పట్టుచిగుళ్లను; 'వడిఁబట్టియీడ్చున్' అనదానితో నన్వయము; వల్లభలు-భార్యలు; (ఇచటఁ గల్పలతికలని యెఱుఁగునది).

అలంకారము—అర్థాంతరన్యాసము.

చ. గరుడునిఱెక్కలం బొడమ గాడ్పులసోఁకునఁ దక్కువేలుపుం
దరువులుఁ బెల్లగిల్లి గగనంబునఁ దోడన వెంట నంటి రా
నరిగెడుపారిజాతహరణాచరణవ్యసనైకలోలు నా
హరిఁ గని యడ్డమై పలికి రచ్చటినందనపాలు రందఱున్. 55

(వ్యా) పారిజాత.....లోలున్—పారిజాతాపహరణాచరణ - పారిజాతవృక్షమును హరించుట యనెడు; వ్యసన - అధికశ్రద్ధయందు; ఏకలోలున్ - ముఖ్యముగా నాసక్తిగల అ హరిన్-అ కృష్ణుని.

చ. తగునె యదుప్రవీర యిటు ధౌర్త్యము నీ వొనరించి యీమరు
గన్నము హరించి వంచనఁ జనఁ దివిజాగ్రణి దీని నిచ్చె ద
క్కుగ నిజకాంత కాకుసుమకోమలయాజ్ఞ భయంబు నొందుఁ దేఁ
టిగములు దీనిచెంగట నటింపను నిందులతావిఁ గ్రోలఁగన్. 56

(వ్యా)ధౌర్త్యము-దుష్టకార్యమును(దుండగము); దక్కుగన్-అనుభవయోగ్యమగునట్లు; నిజకాంతకున్-తనభార్యయగుశచీదేవికి; ఇందులతావి-దీనియందలివాసనను.

ఉ. నా విని సత్యభామవదనంబున లేనగ వంకురింప నే
మే వచియింపఁ బూను హృదయేశ్వరునిం గరసంజ్ఞ మాన్చి చ
నేవల జాఱుకొంగు సవరించుచు వీడినఁకొప్పుఁ బల్మఱుం
జే వెడ దోపుచుం బలికెఁ జెందొవచూపులు క్రేళ్లు దాఁటఁగన్. 57

(వ్యా) ఏమేన్-ఏమో; వితర్కార్థకము; చేన్-హస్తముతో; వెడదోపుచున్-ఇఁచుకి దిద్దుచు; చెందొవచూపులు-కలువలవంటిచూడ్కులు; క్రేళ్లుదాఁటఁగన్-పరువిడఁగా (అనఁగా వ్యాపింపఁగాననుట) ఇచట సత్యభామ తన మగనిని మాటలాడనియ్యక యాఁపి తానే వనపాలకులకు బదులు చెప్పుట యప్పాలఁతి దిట్టతనంబును గర్వంబును దెలిపెడు. గర్వమనెడు సంచారిభావము.

సీ. వినుఁడు సురేశ్వరువనపాలకులు వార్ధిఁ
బొడమిన యీదివ్యభూరుహమున
కింద్రాణి యెవ్వతె యింద్రుడు నెవ్వడు
తోడియిందిరను గౌస్తుభము నెవ్వఁ
డధిపుఁ డై ధరియించె నతఁడె చేకొనుఁగాక
తెకతేర యిది యేమి యొకరిసొమ్మె
యిదె నాదువిభునిచే నీవదాన్యనగంబు
నోడియించుకొని యేగుచున్న దానఁ

తే. బలుకు లేటికిఁ దా వేరపత్ని యేని
మీ శచీదేవి తనదు ప్రాణేశు డైన
మఘవు నిటఁ బంపి సత్యభామా విధేయు
వలన మరలంగఁ గొనుచెపో వాసితనము. 58

ఈ పద్యమునందు వనపాలకులతో సత్యభాము చెప్పిన గర్వోక్తులు వేడుకగా వర్ణింపఁబడినవి.

(వ్యా) వనపాలకులు-వనపాలకులారా; సంబోధనము: ఇంద్రాణియెవ్వతె-శచీదేవి యెట్లధిపులాలయ్యే; తోడియిందిరన-తోడి-సముద్రమునందుఁ గల్పవృక్షము తోఁబుట్టిన; ఇందిరను-లక్ష్మీదేవిని; తెకతేర-బొత్తిగాసంబంధం లేనిది; వదాన్య నగంబు-ఈవిమ్రోఁకును;ఒడియించుకొని-ఁపహరించుకొని;సత్యభామా విధేయువలన-కృష్ణునివలన; వాసితనము-నేర్పు.

'సత్యభామావిధేయువలన' ననుటచే సత్యభామకుఁ దనమగనిపైనుండు స్వాతంత్ర్యమును సీమెయెడ నతని విధేయత్వమును నాలేమగర్వము నువ్యక్త మగుచున్నవి. ఇచ్చటను గర్వమను సంచారిభావము.

క. అని పలికిన గర్వోక్తులు
విని వనపాలకులు చాల విస్మితు లగుచుం
జని చెప్పిరంతయును దా
రనిమిషపతికిం బులోమజాస్వితునకున్. 59

(వ్యా) 'పులోమజాస్వితునకున్', అనుటచే శచీదేవి సమక్షమున వనపాలకు లింద్రునితోఁ బారిజాతనగాపహరణవృత్తాంతమును జెప్పిరని భావము. అపుడింద్రునకుఁ బరిభవము మెండుగాఁ దోఁచునుగదా.

శా. ఆమాట ల్విని పాకశాసనుఁడు రౌద్రాకారుఁడై పేర్చి యే
మేమి కృష్ణుఁడు మందలో బలెనె తా నింద్రద్రుమోత్పాటనం
బీమై నిచ్చటఁ జూప వచ్చె నిది మేలే తార్క్ష్యుఁ డైన న్మదీ
యామోఘాశనిపాత మిట్టి దని యూహా తెల్పఁ డాయెం జుమీ. 60

(వ్యా) పేర్చి-విజృంభించి;మందలోఁబలెనె-మందయందువలె; ఇంద్రద్రుమోత్పాటనంబున్-కల్పవృక్షమును బెల్లగించుటను, ఆని ప్రకృతార్థము; మర్దిమ్రోఁకులను (శ్రీకృష్ణుని శైశవక్రీడలోని యామళార్జున భంజనకథ యిట ననుసంధేయము) బెల్లగించుటయని కృష్ణునిగోష్ఠవిహారక్రీడాపరమైనయర్థము; ఈమైన్-ఇటు; ఇది-మేలే-ఇది మంచిదా; తార్క్ష్యుఁడైనన్-గరుత్మంతుడైనను; మదీయామోఘాశనిపాతమున్-నాయొక్కయనివార్యమైనవజ్రాయుధపుదెబ్బను. ఇవి యింద్రుని ప్రతాపోక్తులుకాని వాస్తవముగా నింద్రుఁడే గరుత్మంతునివలనఁ బరాభవముఁ జెందెగదా.

మ. అని పౌలోమిమొగంబుఁ జూచి విను మోయబ్జాస్య నీ కింతమా
త్రున విన్నంబడ నేల పోదు నిదె సత్యాగర్వభారంబు ది
వ్యనగంబు న్విడిపించి వత్తునని సాహంకారుఁ డై లేచి చ
య్యన శుద్ధాంతగృహంబు వెల్వడి సుధర్మాస్థానమధ్యస్థుఁ డై. 61

(వ్యా) విన్నంబడనేల-దైన్యముచెందనేల; సత్యా.....వత్తు—ఇటఁదుల్య యోగితాలంకారము; శుద్ధాంతగృహంబు—అంతఃపురము; సుధర్మాస్థానమధ్యస్థుఁడై-సుధర్మయనెడు పేరుగల తనకొలువుకూటమునడుమ నున్నవాఁడై; ఈ వాక్యము 62 వ పద్యమునందలి 'కరంబునఁ బూఁచి పట్టినన్' అను వాక్యముతో నన్వయము.

ఉ. తా నఁటె పారిజాతవసుధారుహమున్ గొనిపోవువాఁడు క
న్గానఁడు యాదవుం డనుచుఁ గన్నులు వేయును జేవుటీంప వై
శ్వానరధర్మదైత్యవరవారిధిపానిలయక్షనాయకే
శానుల దిక్కు చూచి కులిశంబు కరంబునఁ బూఁచి పట్టినన్. 62

(వ్యా) తానఁటె-ఇది కృష్ణునిపైనింద్రునియలక్ష్యభావమును సూచించు చున్నది; కన్గానఁడు-కన్ను దెలియనివాఁడు; అనఁగా మదాంధుఁడై యున్నవాఁడు; యాదవుఁడు-గొల్లవాఁడు; అని యింద్రుఁడు కృష్ణుని నీచునిగాఁ జెప్పెను; జేవుటీంపన్ ఎట్టికాఁగా; వైశ్వానర-అగ్ని; ధర్మయముఁడు; దైత్యవర-నిర్ఋతి; వారిధిప-వరుణుఁడు (సముద్రునికధిపతి); అనిల-వాయువు; యక్షనాయక-కుబేరుఁడు; ఈశానుఁడు-రుద్రుఁడు; కులిశంబున్; వజ్రాయుధమును; పూఁచి-పూన్చి; ధరించి.

ఇంద్రుఁడు కృష్ణునితోఁ బోర సమకట్టుట

ఉ. కోణపరంపరాహతులఁ గూరినవేదననో సమస్త ని
ర్మాణధృతిప్రణాశకరు మాధవునిం జెనకంగఁ బోవు గీ
ర్వాణులఁ బోకుఁడంచు మొఱ వై చెనొకో యనఁ మోసె నంత ని
స్వానము పాకశాసను విహారమునం గదనాభిశంసి యై. 63

ఈ పద్యము నందు నిస్వానధ్వనులు వర్ణింపఁబడినవి.

(వ్యా) కోణపరంపరాహతులన్-కొయ్యలపంక్తులయొక్క దెబ్బలచేత; (కోణము-తప్పెటలవాయించుకొయ్య); కూరిన నిందిన; వేదననో-వేదనచేతనో; సమస్త

...కరున్-సమస్త-సర్వమును; నిర్మాణ-సృజించుట; ధృతి-భరించుట (పాలించుట); ప్రణాశ-చంపుట;(వీనిని); కరున్-చేయునట్టి; మాధవునిన్-కృష్ణుని; చెనకంగబోవు-ఎదిరింపగ బూనిన; గీర్వాణులన్-దేవతలను;పోకుడంచున్-పోవలదని; మొఱవైచెనో కోయనన్-మొర పెట్టునోయనునట్లు; నిస్త్రాణము-తప్పెట; కదనాభిశంసియై-యుద్ధమును నిందించునదియై; పాకశాసనునిహజారమునన్ ప్రమోసెన్; అని యన్వయము.

అలంకారము—హేతూత్ప్రేక్షి.

మ. అపు డాబద్ధఖలీనకాశ్వచయ మై యందూపరిభ్రంశిత
ద్విప మై దివ్యరథాగ్రకేతుపటసందిత్సామిళత్సూత మై
యపరాభూతభుజావలేపభటవీరాలాప మై జంభవై
రిపురం బంతయు మందరక్షుభితవార్ధింబోలె ఘూర్ణిల్లుచున్. 64

(వ్యా) జంభవైరిపురంబంతయున్-దేవేంద్రునిపట్టణమునందెల్లెడలను; ఆబద్ధ ... చయమై—ఆబద్ధ—చక్కగా గట్టబడిన; ఖలీనక—కళ్లెములతోడి; అశ్వచయమై-గుఱ్ఱములసమూహముకలదియై; అందూ...ద్విపమై—అందూ-గొలుసుఁయందుండి; పరిభ్రంశిత-విడువబడిన,ఏప్పబడిన; ద్విపమై-ఏనుగులు కలదియై; అందూ-ఏనుగుకాళ్లకుగట్టెడుగొలుసు; దివ్య.....సూతమై—దివ్య-ప్రకాశించుచున్న; రథాగ్ర-తేరుల కొనలందు; కేతుపటసందిత్సా-పెక్కములను గట్టవలయుననునిచ్ఛతో; మిళిత్-కూడిన; సూతమై-సారథులుకలదియై; (సందిత్సా-సందాతుమ్ ఇచ్ఛా-కట్టవలయుననునిచ్ఛ; ఇది సన్నంతరూపము); ఇక్కడ 'సందిత్సా' అని ఒకపాఠముగలదు; అపుడు సంధాతుమ్ ఇచ్ఛా-చేర్పవలయుననునిచ్ఛ యని యర్థము; సందిత్సా అనుపాఠమే సరసము; అపరా ....వీరాలాపమై—అపరాభూత-అవమానముచెందని (జయింపబడనియనుట); భుజాన లేప-బాహుగర్వముగల; భట-సేనలయొక్క; వీరాలాపమై-శూరోక్తులుకలదియై; ఘూర్ణిల్లుచున్-ప్రేగుచు; మంద .....బోలెన్—మందర-మందరపర్వతముచేత; క్షుభిత-కలఁపఁబడిన; వార్ధిన్-సముద్రమును; పోలెన్-అనుకరించెను.

అలంకారము—ఉపమ.

ఉ. నీ యనుజన్ముఁడ న్నఖుఁడ నీ కని యింటికి వచ్చి జంభవై
రేయవిరోధిచే నపుడు తేజము లన్నియుఁ గాంచి చేసె న
న్యాయము పారిజాతహరణంబునఁ గృష్ణుఁడు మంచిచుట్టమౌ
రా యని పల్కఁగా జనపరంపరచే విని రెల్లవారలన్. 65

(వ్యా) తేజములు-ప్రాభవములు, పోణములు.

అలంకారము—వక్రోక్తి.

వ. అత్తఱిం దత్తఱంబునం దత్తడులం బల్లింపకయ నెప్పరంబున నెక్కం బోవువారును గృష్ణుండు కృష్ణుఁ డని పౌనఃపున్యంబుగాఁ బలుకుచు నే మేమి యెక్కడెక్కడ నని యడుగువారికిఁ దెలివిపడ నుడువం దడవులేక పారిజాతంబు పారిజాతం బని పలుకుచు రణనంభ్రమంబునం బరిభ్రమించువారును, గణయకంపణముసలముద్గర పరిఘపరశ్వధంబు లనియెడు బహువిధప్రహరణాహరణవిపర్యాసంబున శస్త్రశాలాంతరంబునం గలహించువారును, మరుదధిప మలినపథ మహిషరథ మాంసాశన మకరాకరేశ మాతరిశ్వ మనుష ధర్మమహేశ్వరులకు మానవుం డీ డగునే యనువారును, గత్తు లంకించువారును, రిత్తజంకించువారును, సంగడీలం జీరువారును, సంగరభీరులం గేరువారును, వాహనంబులఁ దఱుమువారును, సాహసంబుల నఱుమువారును, నైవిరావేశంబున రాజద్వారంబునం దొట్టి రయ్యవసరంబున. 66

(వ్యా) తత్తఱంబునన్-సంభ్రమముతో; తత్తడులన్-గుట్టములను; పల్లింపకయ-జీనుకట్టకయే (పల్లము-జీను, పల్లించు-జీనుకట్టు); నెప్పరంబుననన్-వేగముతో, పౌనఃపున్యంబుగాన్-సారెసారెకు; పౌనఃపున్యము-పునఃపునఃఅనుపదమునకుఁ దద్ధిత రూపము; తెలివిపడన్-తెలియునట్లు; తడవు-అవకాశము; కణయ...పరశ్వథంబుల—కణయ-కుంతవివేషము (ఈఁటె); కంపణ-ఆయుధవిశేషము, (కంకణ' యని కొన్ని గ్రంథములలోఁ గానఁబడుచున్నది; అది యసాధువని యెఱుంగునది; ముసల-రోఁకలి; ముద్గర-ఇనుపగుదియ; పరిఘ-ఇనుపకట్లగుదియు; పరశ్వథము-గొడ్డలి; ప్రహరణా... విపర్యాసంబునన్—ప్రహరణ-ఆయుధములయొక్క; ఆహరణ - తీసికొనుటయందలి; విపర్యాసంబునన్ - వ్యత్యాసముచేత; మరుద.....మహేశ్వరులకున్—మరుదధిప-దేవేంద్రుఁడు;మలినపథ-అగ్ని(కృష్ణవర్త్మ);'బర్హిశ్శుష్మా కృష్ణవర్త్మా'అనియమరుఁడు; మహిషరథ-యముఁడు; మాంసాశన-రాక్షసుఁడు, నిర్ఋతి; మకరాకరేశ-వరుణుఁడు; (మకరాకర-సముద్రమునకు, ఈశ-ప్రభువు); మాతరిశ్వ-వాయువు; మనుష్యధర్మ-

కుబేరుఁడు; 'మనుష్యధర్మాధనదోరాజాజో ధనాధిపః' అని యమరుఁడు; మహేశ్వరులకుఁ-ఈశానుఁడు. (వీరికి;) (ఇచట దిక్పాలకు లెనమండ్రును మకారాదిపదములతోఁ జెప్పఁబడియుండుట చమత్కారము); అంకించు-జళిపించు;రిత్త-వట్టి; జంకించువారును-భయపెట్టువారు; సంగడీలన్-చెలికాండ్రను; చీరువారును-పిలుచువారును; సగరభీరులన్-యుద్ధమునకు భయపడువారిని; కేరువారును; పరిహసించువారును;వాహనంబులన్-గుఱ్ఱములను; ఆఱుయువారును-విజృంభించువారును; తొట్టిరి-కూడిరి.

ఆఱుమనుటకుఁ బ్రయోగము:—

'ఎఱుఁగుదు నేను సుయోధను, కోఱగామియు నతనితోడఁ గూడిన నృపులం
దఱుఁగ మనమున నిడుకోని. యఱుముటయును సంధి పొసఁగదనియు మహాత్మా'

— భారతము. ఉద్యోగపర్వ.

ఇందు వీరరసము వర్ణింపఁబడినది.

తే. గలితశృంఖల లయ్యు నకాలనిద్ర
గనుఁగవలఁ గ్రాలఁ దమయంతఁ గదలవయ్యె
దారుణాధోరణప్రయత్నమునఁ గాని
నముచిమథనునివీట శుండాలఘటలు. 67

ఈపద్యము మొదలు 72 పద్యమువఱకు సశుభనూచకంబులు కలుగుట వర్ణింపఁబడినది.

(వ్యా) నముచిమథనుని-ఇంద్రునియొక్క; 'స్వారాణ్ణముచిసూదనః.' అని యమరుఁడు; వీటన్-పట్టణమునందు;శుండాలఘటలు-ఎనుఁగులగుంపులు;గలితశృంఖలలయ్యున్-సంకెళ్ళువిడువఁబడినవైనను; అకాలనిద్ర,కనుఁగవలన్, క్రాలన్—; దారుణాధోరణప్రయత్నమునగాని—దారుణ-క్రూరమైన; ఆధోరణ - మావటివానియొక్క; ప్రయత్నమునఁగాని-ప్రయత్నముచేతఁదప్ప; తమయంతన్-స్వేచ్ఛగా; కదలవయ్యెన్.

క. పొరిఁబొరి నెగయుచు ఘ్రమొగ్గుచు
ధరణీస్థలిఁ బొరలఁబడుచుఁ దలకొని శిక్షం
బొరసిన వయ్యు హాయంబులు
భరియింపవు కొంత తడవు పల్యాణంబుల్. 68

(వ్యా) పొరిఁబొరిన్-మాటిమాటికి; ఎగయుచు - ఎగురుచు; ఘ్రమొగ్గుచున్-ఘ్రాలుచు; పొరలఁబడుచున్-తలకిందులుగాఁ బొరలుచు; తలకొని-పూని; శిక్షంబొర

సినవయ్యెన్-శిక్షింపఁబడినవైనను; (అనఁగా నేర్పఁబడినవైనను); హయంబులు-గుఱ్ఱంబులు; కొంతతడవు-కొంతసేపు; పల్యాణంబుల్-జీనులను; భరియింపవు-ధరియింపవు.

ఉ. డాసి పురోహరిన్మణివిటంకమునం దనమేనినీడ ను
ల్కాసమదృష్టిఁ జూచి కినుకం బ్రతివీరుఁడ యంచు బ్రవేసి బా
హాసి విభిన్నమై పడఁ దదర్ధముఁ జేకొని వచ్చెఁ గల్పవృ
క్షాసవపానమత్తుఁ డమృతాంధసుఁ డొక్కఁడు జన్యకేళికిన్. 69

(వ్యా) కల్ప.....మత్తుఁడు—కల్పవృక్షాసవ-కల్పతరువునుండి పొడమిన కల్లును; పాన-బ్రాగుటచేత; మత్తుఁడు-మదించినవాఁడగు; అమృతాంధసుఁడు-అమరుఁడొకడు; అమృత + ఆంధన్-అమృతమే యన్నముగాఁగలవాఁడు, 'అమర్త్యా అమృతాంధసఃఅని యమరుఁడు; డాసి-సమీపించి; పురో..... విటంకమునన్—పురఃఎదుటనుండు; హరిన్మణి-పచ్చనిమణులచేత; అనఁగా నింద్రనీలమణులచే నిర్మింపఁబడిన; విటంకమునన్-కొఱిగెలయందలి (గువ్వగూఁడులందు); తినమేనినీడన్-తనప్రతిబింబమును; ఉల్కాసమదృష్టిన్-కొఱివిరలేఁ బ్రకాశమగుచూపుతో; చూచి— కినుకన్ - కోపముతో; ప్రతివీరుఁడయంచు-తన్నెదిరించుశూరుఁడని బ్రమసి; బ్రవేసి - దానింగొట్టి; బాహాసి-తనచేతియందుండు ఖడ్గము; విభిన్నమైపడన్-తునిఁగిపడఁగా; తదర్ధమున్—మిగిలినసగమును; చేకొని-గ్రహించి; జన్యకేళికిన్-యుద్ధక్రీడకు; వచ్చెన్.

అలంకారము—భ్రాంతిమంతము.

తే. కారణము లేక యూరకె నారి దెగిన
విడిచిపెట్టక రణరసావేశ మొదవఁ
బట్టి కోదండదండంబు పరిఘ గాఁగ
విసరుచును వచ్చె వేలొండు వేల్పుజోదు. 70

(వ్యా) వేల్పుజోదు - సురవీరుఁడు; జోదు-యోధశబ్దభవము; నారి - ఆల్లెబ్రాడు; పరిఘ-ఇనుపగుదియ.

క. గొనయంబు నెక్కఁ బ్రోచిన
గనయంబున కెక్కకున్నఁ గ్రమ్మిన తమకం
బున విల్లు విడచి వేటోక
యనిమిషభటుఁ డనికి వెడలె నడిదముఁ గొనుచున్. 71

(వ్యా) గొనయంబున్-అల్లెత్రాటిని +(గుణళధ్వనివలన్); ఎక్కఁద్రోచినన్-ఎక్కుపెట్టఁగా; గనయంబుశకున్-వింటికొప్పునకున్; క్రమ్మినతమకంబునన్—అధిక సంభ్రమముతో; అడిదమున్-కత్తిని

ఉ. పట్టఁదలంచెనేని పదపద్మయుగంబు వళంబు గాక లోఁ
బుట్టిన బాష్పగద్గదికఁ బోకు మనం బలు కెత్త లేక పైఁ
జుట్టిన నెయ్యపుం బదనుచూపులచే సతి వెంట నంటి త
న్బట్టఁగఁ బట్టఁగా నొక సుపర్వుఁడు వచ్చె రణాభిలాషి యై. 72

(వ్యా) పోకుము + అనన్-పోవలదనుటకు, పలుకెత్తలేక-చెప్పఁజాలక,పదనుచూపులచేన్-వాఁడిచూపులచేత, పట్టఁగఁ బట్టఁగాన్-సంభ్రమద్యోతనార్థము ద్విరుక్తి, సుపర్వుఁడు-అమరుఁడు,

క. సురవీరుఁ డొకఁడు సతిచే
దురమునకు ననుజ్ఞవేఁడి తొల్లిటియలుకం
జిరకాలదుర్లభం బగు
పరిరంభము గాంచి వెడలెఁ బ్రబమదం బెసఁగఁగన్. 73

(వ్యా) దురమునకున్-యుద్ధమునకు; తొల్లిటియలుకన్ - పూర్వపుఁబ్రణయకలహముచేత; చిరకాల దుర్లభంబగు—పెద్దకాలముగా లభింపని; పరిరంభమున్-కౌఁగిలిని; కాంచి-పడసి.

(వి) ఇచటఁ బరిరంభము సుపలక్షణం బనియు నెన్నఁదగు

చ. నను నని సేయఁ బంపు ఖగనాథునిసోఁగపసిండి ఱెక్క లు
క్కునఁ గొని కర్ణపూరమునకు ప్రభసంబునఁ దెత్తు నేను నీ
కని తన కడ్డమై నిలుచు నచ్చరతొయ్యలి నూఅడించి పో
రున కరుదెంచె వేల్పుఁగొమరుం డొకరుం డురుదండవాస్తుఁడై. 74

(వ్యా) అసిసేయన్-యుద్ధము సేయుటకు; ఖగనాథుని-గరుత్మంతుని; సోఁగనిదుదలగు; ఉక్కునన్-శౌర్యముతో; కొని-గ్రహించి; కర్ణపూరమునకున్-కర్ణాభరణమునకై; రభసంబునన్-వేగమున

ఉ. మానసవేగరథ్యమును మాతలిసారథికంబు నగ్రగసం
ధానితనీలనీరదపతాకము నైనరథంబుపై శచీ
జాని పులోమవ్రతబలజంభశరప్రవిధూతకారణం
బైనతనుత్రమును దొడిగె నాహవదోహలమానసంబునన. 75

(వ్యా) శచీజాని-ఇంద్రుడు; మానసవేగరథ్యము-మనోవేగమువంటివేగము గల గుఱ్ఱముగలదియుదు; అగ్ర...పతాకము—అగ్ర-శిఖరమునందు; సందానిత-కట్టఁబడిన; నీలనీరద-నల్లనిమేఘమనెడు; పతాకము-బెక్కుగలదియును; ప్రవిధూత - అడ్డుపడుటకు; తనుత్రము-కవచము; అహవ...మానసంబునన్—ఆహవ-యుద్ధమునందు; దోహల-ఇచ్ఛగల; మానసంబునన్-మనస్సుతో.

ఆశ్వాసాంతగద్యము

సీ. గతిత్రముచ్చిలఁగ వేచుగాలిఁ ద్రావఁగఁ బాము
నిడినకైవడిఁ గాలికడియ మమర
నలదేవమణికిఁ గావలి యిడ్డప్రహరి నా
గళమున ఘంటికావళులు మెఱయఁ
బన్నగాశికి నెదుర్పడ వెండిజెక్కలు
ధరియించె ననగఁ బక్కర సెలంగఁ
బారిజాతాహృతిప్రభవరోష మనంగ
గతిరోధజనితభూత్కృతులు నిగుడ

తే. ఖురముఖక్షుణ్ణకాంచనక్షోణిరజము
పర్వి సంధ్యారుణేందుబింబంబుఁబోలఁ
వాహకోత్తముఁడైన రేవంతుఁడమర
వల్లభునిత్రోల నుచ్చైశ్శ్రవంబు నిలిపె. ౭౬

ఈపద్యమునం దుచ్చైశ్శవ మను దేవేంద్రుని గుఱ్ఱము వర్ణింపఁబడినది.

(వ్యా) గతిన్-(దీని) గమనమును; త్రుచ్చిలఁగన్-దొంగిలించుటకై; వేచుకాచియున్న; గాలిన్-వాయువును; త్రావఁగన్ - పానముచేయుటకై; పామునిడిన కైవడిన్-పామునంచివారోయన్నట్లు; కాలికడియము-కాలియందె; అమరన్ - ఒప్పఁగా; అనఁగా నింద్రుని పట్టపుగుఱ్ఱమగునుచ్చైశ్శ్రవము వాయువేగమునకంటె నధికవేగముగల

దగుటచే దానివేగమును వాయువు గ్రహింపరాఁగా నావాయువును గ్రమింగుటకై పెట్టిన ఫామోయనునట్లు కాలికడియము చెలువారెనని భావము; ఇట నర్థశక్తిమూలవస్తుధ్వని; అల-ప్రసిద్ధమైన; దేవమణికిన్ - ఉత్తమాశ్వముయొక్క మెడమీఁద నుండు దేవమణియను పేరుగల మంగళదాయకమగు నొకసుడికి; మణిని బదిలపఱచుట వాడుక; కావలియిడ్డ-కావలియుంచిన; ప్రహరినాన్-ప్రాకారమోయునట్లు; పన్నగాశికిన్-గరుత్మంతునకు; ఎదుర్పడన్-ప్రతిఘటించుటకై; పక్కెర-అంగీ (గుఱ్ఱములోనగువాని యంగీ); పారిజాతా...మనంగన్—పారిజాతాహృతి-కల్పవృక్షాపహరణముచేత; ప్రభవ-పుట్టిన; రోషమనంగన్—; ఖుర...రజము—ఖురముఖ-గొరిజెల కొనలచేత; ఖుణ్ణ-నలఁబడిన; కాంచనక్షోణి-బంగారుమయమైన నేలలయందలి; రజము - దుమ్ము; పర్వి - వ్యాపించి; వాహకోత్తముఁడైన-శ్రేష్ఠుఁడైన గుఱ్ఱపురౌతగు; రేవంతుఁడు-రేవంతుఁడను వాఁడు; ప్రోలన్-ఎదుట.

అలంకారములు—పెద్దపొదములు నాలుగింటియందును నుత్ప్రేక్షలును; గీతమునం దుపమయు.

శా. చండస్థూలరదద్వయద్వయమహా స్తంభంబులం బూని యు
ద్దండస్ఫారపతాకికాసహిత మై దానచ్ఛటాచిత్రవ
ద్గండాభోగవిశాలకుడ్యములచేఁ గన్పట్టునద్దేవతా
కుండాలం బరుదెంచె సంగరరమాక్షుద్ధాంతసౌధం బనన్. 77

ఈపద్యమున నైరావతము యుద్ధసన్నద్ధమై వచ్చుట వర్ణింపఁబడినది.

(వ్యా) చండ...స్తంభంబులన్—చండ-క్రూరమైన; స్థూల-గొప్పవియగు; రదద్వయద్వయ - నాలుగుదంతము లనెడు; మహా స్తంభంబులన్-గొప్పకంబములను; పూని-ధరించి;

ఐరావతమునకు నాలుగుదంతములు గల వనుటకుఁ బ్రమాణము :-

'చత్వారివేదబ్రహ్మస్య వర్ణార్థమిహ దంతవః
స్పర్ధంతిదంతసేనాంగో పాయయాముయుగాగ్రమాః' — అని కవికల్పలత.

ఉద్దండ... సహితమై— ఉద్దండ-భయంకరమైన; స్ఫార-గొప్ప; పతాకికా-బెక్కుమతో; సహితమై - కూడినదై; దాన.....కుడ్యములచేన్—దానచ్ఛటా-చెక్కిళ్లయందు జాఱుమదజలముచేత; చిత్రవత్-వన్నెగావింపఁబడిన; గండాభోగ - చెక్కిళ్లప్రదేశము లనెడు; విశాలకుడ్యములచేన్-విస్తారమైన గోడలచేత; కన్పట్టు-కనఁబడుచున్న; అద్దేపతాకుండాలంబు-ఆ యైరావతము; సంగరం.....సౌధంబనన్-సంగ

రమా-రణలక్ష్మియొక్క; శుద్ధాంత-అంతఃపురమందలి; సౌధంబన్న-మేడయోయను నట్లు; అరుదెంచెన్-వచ్చెను.

అలంకారము - రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

ఇందు వృత్తి-ఆరభటి. రీతి-గౌడి రసము-రౌద్రము.

ఉ. వీడుకరంబుల న్వరుస నెత్తినతోమరళక్తిచాపళ
స్త్రీడమరుస్రువవ్యజనదివ్యమహత్తరసాధనంబు లా
మ్రేడితకాంతితో నిజశరీరరుచిం బచరింపవచ్చె న
య్యేడికరాచతత్తడిపయిన్ హుతవాహుఁ డుదగ్రమూర్తియై. 78

ఈపద్యమునం దగ్నిదేవుఁడు యుద్ధసన్నద్ధుఁడై రణావనికివచ్చుటవర్ణింపఁబడియె

(వ్యా) హుతవహుఁడు-అగ్ని; వీడుకరంబులన్-వీడఁహస్తములచేత; స్రువ-గరిటెవంటియొక యాయుధవిశేషము; ఆమ్రేడితకాంతితోన్-రెట్టింపఁబడినప్రకాశముతో పచరింపన్-ప్రవర్తింపఁగా; వీడికరాచతత్తడిపయిన్—వీడిక-పొట్టేలు; 'తగరేడిక పొట్టే ఱన' నని యాంధ్రనామసంగ్రహము; వీడికరాచ - శ్రేష్ఠమగు పొట్టేలనెను; తత్తడి పయిన్-గుఱ్ఱముమీఁద; ఇట వాహనముమీఁద ననుట; అగ్నికి వాహనము మేఁక.

సప్తహస్త శ్చతుశ్శృంగ స్సప్తజిహ్వోద్విశీర్షకః
త్రిపాత్ప్రసన్నవదన స్సుఖాసీన శ్శుచిస్మితః
స్వాహాఁతు దక్షిణే పార్శ్వే దేవీంవామేస్వధాంతథా
బిభ్రద్దక్షిణహస్తైశ్చ శక్తిమన్నంస్రుచంస్రువం
తోమరంవ్యంజనంవామే ఘృతపాత్రంతు ధారయన్
మేషారూఢంజటాబద్ధం గౌరవర్ణం మహౌజసం
ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చి స్సర్వకామదం
ఆత్మాభిముఖమాసీన మేనం ధ్యాయే ద్దుతాశనం-
—అని యగ్నిదేవుని ధ్యానశ్లోకములు

శా. బాహాసంభృతకాలదండజనితస్ఫారస్ఫులింగాళికి
న్యాహాయ్యంబు ఘటించి కోపరసపూర్ణన్నేత్రదీప్తు ల్వయో
వాహాంతర్గతవైద్యుతప్రభల లేవం జోప వాహద్విష
ద్వ్యూహోత్తంసము నెక్కి పోరి కడరెన్వావస్ఫతుం డుద్ధతిన్. 79

ఈ పద్యమునందు యముఁడు యుద్ధమునకు వెడలుట వర్ణితము.

(వ్యా) వైవస్వతుండు-యముఁడు; బాహా — గాలికిన్-బాహా-భుజముల యందు; సంభృత-భరింపఁబడిన (అనఁగాధరింపఁబడిన); కాలదండ-కాలదండము నుండి; జనిత-పుట్టిన; స్ఫార-గొప్పవి యగు; స్ఫులింగాళికిన్-మిణుఁగురులవరుసకు; సాహాయ్యంబు ఘటించి-తోడై; కోపరసఘూర్ణన్నేత్రదీప్తుల్-కోపావేశముచేతఁ దిరుగుడు పడఁచున్న కన్నులకాంతులు;పయో...ప్రభలన్—పయోవాహ-మేఘముల యొక్క; అంతర్గత-మధ్యమున నుండు; వైద్యుతప్రభలన్-మెఱుపుఁదీఁగలకాంతులకు; లేవం జోపన్—లేవనెత్తఁగా (ప్రజ్వరిల్లఁజేయఁగా); వాహ... త్తంసమున్—వాహద్విషత్—ఎనుబోఁతనెడు; 'లులాయోమహిషోవాహ ద్విషత్కాసర సైరిభాః 'అని యమరుఁడు; అనఁగా గుట్టమునకు శత్రువని యవయవార్థము;'సింహోభం మహిషాశ్వ మోతు ఖనకంశ్వాణంచ కీశావి గోవ్యాఘ్రుంబభ్రుఫణీతి భీరువరయోః..... .....' అని ముహూర్తమార్తాండము; వాహోత్తంసమున్-వాహనశ్రేష్ఠమును ఎక్కి—; ఉద్ధతిన్; పోరి కడరెన్

ఈ పద్యమునం దారభటీవృత్తి; గౌడీరీతి; రౌద్రరసము

శా. భీమాకారులు కామరూపధరు లాభీలక్రియాపారగో
ద్దాము ల్పుణ్యజను ల్భజింపఁ గుముదస్తంబేరమం బ్రగతో
భూమిం బల్లన గట్టి రా నసిరుచిస్ఫూర్తు ల్విజృంభింప సం
గ్రామేచ్ఛం బలలాశి యేగె మనుజస్కంధాంతరారూఢుఁడై. 80

ఈ పద్యమునందు నిర్ఋతి యుద్ధమున కేగుట వర్ణింపఁబడినది.

(వ్యా) పలలాశి-మాంసభక్షకుఁడు' (అనఁగా రాక్షసుఁడు; ఇచట నిర్ఋతియని భావము); కామరూపధరులు-ఇచ్ఛారూపములనుధరించువారు; ఆభీల...ద్దాముల్—ఆభీలక్రియా-క్రూరకార్యములయొక్క; పారగ-పూర్ణతనుబొందినవారు కావున; ఉద్దాముల్-అడ్డులేనివారు; (ఆగు)'క్రియాపాదన'యనిపాఠముగలదు; అపుడు'ఆపాదన'కలిగించుట చేత'అనియర్థము; పుణ్యజనుల్-రాక్షసులు; 'యాతుధానాః పుణ్యజనోనైర్ఋతో యాతు రక్షసి'అనియమరుఁడు; కుముస్తంబేరమంబు- కుముదమను పేరుగల యతనియేనుఁగు; 'ఐరావతఃపుండరీకో వామనః కుముదోంజనః పుష్పదంతస్సార్వభౌమ స్సుప్రతీకశ్చ దిగ్గజాః' అనియమరుఁడు; అగ్రతోభూమిన్-తనకెదుట-; పల్లన-జీను; అసిరుచిస్ఫూర్తుల్- కత్తి మెఱుఁగులవిడంబములు; మనుజస్కంధాంతరారూఢుఁడై-మనుష్యుని మూఁలపునడుమఁ గూర్చుండి.

ఇందు-వీరరసము; భారతి-వృత్తి; పాంచాలి-రీతి,

చ. మకర కుళీర కచ్ఛప సమానము లైనముఖంబుల న్భయా
నకరస ముప్పతిల్లఁ గెలన న్నిజకింకరదైత్యదానవ
ప్రకరము గొల్వ బాహుశిఖరంబునఁ బాశము పూని వార్ధి నా
యకుఁ డని కేగుదెంచెఁ గలహంసతురంగరథాధిరూఢుఁడై. 81

ఈపద్యంబున వరుణుం డాహవభూమికి వచ్చుట వర్ణింపఁబడినది.

(వ్యా) వార్ధినాయకుఁడు-వరుణుఁడు; వరుణుఁడు; మకర-మొసలి; కుళీర-ఎండ్రకాయ; కచ్ఛప-తాఁబేలు; (వీనికి) సమానములైన ముఖంబులన్-తుల్యములగు మోములందు; భయానకరపము-భయోత్పాదకమగురసము;(శృంగారాదులలో నొకటి); ఉప్పతిల్లన్-కలుగఁగా; కెలనన్-పార్శ్వమునఁదు;కల...రూఢుఁడై—ఇతనికివాహనము రాయఁచ.

ఇఁదును రసవృత్తులు పైపద్యమునఁదువలె నని తెలియునది.

ఉ. అంగసుగంధము ల్నిజఝటాలిపథభ్రమమున్ హరింప ను
త్తుంగగదాపరిభ్రమవిధూతము లై ఘనము ల్దిగంతమా
తంగవిశాలకర్ణములఁ దారొక్కని చామరలీలఁ జూప సా
రంగహయంబు నెక్కి సమరంబున కేగె సమీరుఁ డుద్ధతిన్. 82

ఈ పద్యమునందు సమీరుండు సమరరఁగంబునకు వచ్చుట వర్ణింపఁబడినది.

(వ్యా) సమీరుఁడు-వాయుదేవుఁడు; ఉత్తుంగగదా- పొడవైనగదయొక్క; పరిభ్రమ- త్రిప్పుటచేత; విధూతములై-ఎగఁజిమ్మఁబడినవై, ఘనముల్ -మేఘములు; దిగంత...కర్ణములన్—దిగంతమాతంగ-దిగ్గజములయొక్క;నిశ్వాలకర్ణములన్-వెడల్పయిన చెవులయందు; తారొక్కని-వేగుకొని; చామరలీలన్-చామరములు వేయువిధమును; చూపన్-ప్రకటింపఁగా; సారంగహయంబున్-జింక వాహనమును.

ఇందును రసవృత్తరీతులు పైపద్యమునందువలెనేయని యెఱుంగునది.

క. నలకూబరమణికంఠులు
బలముల నడపింప నర్థపతి తురగముపై
ధళధళితచంద్రహాసో
జ్జ్వలితభుజుం డగుచు నడచె వాసవుప్రోలన్. 83

దీనియందుఁగుబేరుఁడు యుద్ధమునకువచ్చుట వర్ణింపబడినది.

(వ్యా) అర్థపతి—కు బేరుఁడు; నలకుబరమణికంఠులు—నలకూబరుఁడను తన కుమారుఁడును మణికంఠుఁడును;బలముల నడిపింపన్—తనసేనలను నడిపింపఁగా; ధళ...భుజుండగుచున్—ధళధళిత-తళతళమని మెఱయుచుండెడు; చంద్రహాస-కత్తి చేత; ఉజ్జ్వల—ప్రకాశించుచుండు; భుజుం డగుచున్—బాహువుఁ గలవాఁ డగుచు.

ఉ. ఆననసీమఁ ద్రొధజనితారుణదీధితి ఫాలభాగ నే
త్రానలకీలలం బెనుప హస్తమున న్నిశితత్రిశూలముం
బూని మదించి అంకె లిడుపోఁటరి గిబ్బలజేని నెక్కి యీ
శానుఁడు వచ్చెఁ బారిషదసైన్యముతో రణకౌతుకంబునన్. 84

ఈపద్యమునం దీశానుఁడు సమరాంగణమునకు వచ్చుట వర్ణింపఁబడినది.

(వ్యా) ఈశానుఁడు - ఈశానుఁడను దిగధిపతి, (పరమశివాంశజుఁడనుట); క్రోధ—దీధితి—క్రోధ-కోపముచేత; జనిత-పుట్టిన; అరుణదీధితి-ఎఱ్ఱనికాంతి; ఫాల .. కీలలన్-ఫాలభాగ-నొసటియందలి; నేత్రానలకీలలన్ కంటియగ్ని జ్వాలలను; పెనుపన్-వృద్ధిపొందింపగా; నిశిత-వాఁడియైన, అంకెలిడు-బొబ్బలిడు; పోఁటరి-శూరుఁడైన; గిబ్బల జేనిన్-వృషభపతిని;పారిషదసైన్యముతోన్-ప్రమథగణములతోడ.

ఈపద్యమునందును రసవృత్తిరీతులు 80 వ పద్యమునందువలెనే.

ఉ. ఆయుధగర్భితంబు లగునంజలు లెత్తి పులోమకన్యకా
నాయక యేన యేన యని నాకనివాసులు మ్రొక్కి సూరెలం
బాయక కొల్చి రా దిగధిపాలురతో నలనందసూనుఁ డా
హా యిటు సేయునే యని మహాహమికం బలుమాఱు పల్కుచున్.

(వ్యా) ఆయుధగర్భితంబులగు-ఆయుధములు ధరించిన; అంజలులు-దోయిళులు; పులోమకన్యకానాయక-శచీదేవికిభర్తవగునింద్రుఁడా; ఏనయేనయని-నేనేయని తమతమ పేరు లుగ్గడించుచు; సూరెలన్ -పార్శ్వములందు; అలనందసూనుండు-ఆప్రసిద్ధుఁడైనకృష్ణుఁడు; (అల-ఇదివాక్యాలంకారార్థముప్రయుక్తము); మహాహమికన్ -(మహత్ + అహమిక-మహాహమిక)అధికమైన శూరాలాపముతో;'అహమహమిక' యని ద్విర్భావముతో రూపము గలదుగాని, 'అహమిక'యనురూపము ప్రయోగములందు మృగ్యము.

నేనేసమర్థుఁడను నేనేసమర్థుఁడననియెడు వీరోక్తియహమహమిక; నేనే సమరుఁడననియెడు వీరాలాపమహమిక యని దెప్పఁదగు.

చ. హరిహయుఁ డాహరిం గెలుచునాసయు మోసము నాక యీగతిం
బురి వెడలంగ నవ్విభునిఁ మోల మరుద్వసువిశ్వరుద్రభా
స్వరతుషితాదికత్రిదశవర్గము ముప్పదిమూఁడుకోటు లు
ద్ధురగతి నేగుదెంచె రణధూర్వహగర్వము లుల్లసిల్లఁగన్. 86

(వ్యా) హరిహయుఁడు-ఇంద్రుఁడు;' జంభభేదీహరిహయః' అని యమరుఁడు మోసమునాక-ప్రమాద మనక, అనఁగా వ్యర్థమగునని తలంపక, మరుద్వసు ...వర్గము-పీరందఱు దేవయోనిభేదములు, ధూర్వహ—భారవాహిత్వము.

శా.అర్వారోహణచాతురీవిలసనాహంకారదుర్వారతఁ
సర్వాంగీణము లైనమైమఱువులు న్యస్త్రీకృపాణంబులుఁ
గర్వాలాపవిడంబము ల్మెఱయ జోకం జిత్రసేనాదిగం
ధర్వు ల్వజ్రికిఁ దోడుసూపిరి పురద్వారప్రదేశంబునఁ. 87

(వ్యా) అర్వ=గుఱ్ఱము, సర్వాంగీణములై న=అవయవములన్నిటిని గప్పు, మైమఱువులఁ-కవచములు, జోకన్ - పరాక్రమముతో; వజ్రికిన్-ఇంద్రునికి.

ఉ. హేమధరాధరంబు చలియింప వెసఁ బహుకోటిసంఖ్య లై
యామరసైన్యము ల్నడచునప్పు డనంత సితోష్ణవారణ
స్తోమనిరోధ మందియును దోడనె దిక్కులు గప్పెనయ్యెడం
జామరవాయునున్నములు సాంద్రహిరణ్మయభూపరాగముల్. 88

(వ్యా) హేమధరాధరంబు - మేరుపర్వతము, చామరవాయునున్నములు-చామరములవలని గాలులచేత నెగఁజల్లఁబడినవగు, సాంద్రహిరణ్మయ భూపరాగముల్-దట్టములగుబంగారు నీలలందలిధూళులు,అనంత...నిరోధము—అనంత-లెక్కలేని, సిత-తెల్లని, ఉష్ణవారణ-గొడుగులయొక్క , స్తోమ-గుంపుచేత, నిరోధము-అడ్డపాటును, అందియున- పొందియును, తోడనే-వెంటనే, దిక్కులు గప్పెన్-శీఘ్రాక్రమించెను.

ఉ. దారుణభంగి నొండొకటి దాఁకెడు నస్త్రముఖంబుల స్ఫులిం
గారము లుల్లసిల్ల బెడిదంబుగఁ బుట్టినసందడిం బుర
ద్వారము నిర్గమించె సురవల్లభుసేనలు భర్గజూటకాం
తారముఖంబున న్వెడలు దైవతసింధురురంబులో యనఁ. 89

(వ్యా) బెడిదంబుగన్-భయంకరముగా; సందడిన్-కలకలముతో; భర్గ.... ముఖంబునన్-శివుని జడముడియనెడునడవియందుండి; వెడలు-వెలుపటికివచ్చు; దైవత సింధురుకంబులో యనన్-ఆకాశగంగాప్రవాహములో యన్నట్లు; సురవల్లభు సేనలు నిర్గమించెనని యన్వయము; నిర్గమించెను-వెలువడెను.

అలంకారము—ఉత్ప్రేక్ష.

శా. బాణద్విణ్మథితాంబుధిధ్వనికళాపాణింధమానీకని
స్సాణస్వానభిదేలిమాద్రితట నిస్సామాన్యచాపాగమ
ద్రోణాచార్య సురీసమూహవరణోద్యుక్తాహితశ్రేణిని
శ్రేణీభూతకృపాణ మాంసలభుజాశేషాహిపత్యుద్ధరా. 90

(వ్యా) బాణ...తట—బాణద్విట్ - బాణాసురునకు విరోధియగువిష్ణువు చేత; మథిత-తఱువఁబడిన; అంబుధి-సముద్రముయొక్క; ధ్వనికళా—శబ్దముయొక్క చాతుర్యమును; పాణింధమ-వ్యక్తిపఱచుచున్న; ఆనీక-సేనలయొక్క; నిస్సాణస్వాన-తప్పెటలధ్వనులచేత; భిదేలిమ-పగులుస్వభావముకల (అనఁగా బగులుచున్న యనుట); అద్రితట-పర్వతప్రాంతముకలవాఁడా;అనఁగాఁగృష్ణదేవరాయల సేనలతప్పెటలధ్వనులు సముద్రఘోషములకంటెను బెడిదముగా నుండుననియు నాధ్వనులచేఁ గొండలు పగులునట్లుండెననియుభావము; ఇచట నలంకారమతిశయోక్తి; నిస్సామా..చార్య—నిస్సామాన్య-అసాధారణమైన (అనఁగా నితరుల కిలవికాని యనుట); చాపాగమ-ధనుర్విద్యయందు; ద్రోణాచార్య-ద్రోణాచార్యునివంటివాఁడా; సురీ...కృపాణ—సురీసమూహ—దేవతాస్త్రీబృందమును; వరణ-పాణిగ్రహణము చేయుటకు; ఉద్యుక్త-ప్రయత్నవడిన; అహితశ్రేణి-విరోధులవరుసలకు; నిశ్రేణీభూత-నిచ్చెనయైన (అనఁగా నిచ్చెనవలె నావరించెడు); కృపాణ-కత్తికలవాఁడా; అనఁగాఁ గృష్ణరాయలకత్తి శత్రువులవరుసలఁజంపి దేవలోకమునకుఁ బంపుటచే నచ్చటనుండుకామినులను పాణిగ్రహణముచేయుటకై వారలు స్వర్గమునకెక్కిపోవుటకై తాను నిచ్చెనవలె నావరించుచున్నదని భావము;ఇచట నలంకారము రూపకము; ఉత్ప్రేక్షగమ్యము, మాంసల...ద్ధరా—మాంసల-క్రొవ్విన (బలిసినయనుట), భుజా-బాహువులచేత, శేషాహిపతి-నాగేశ్వరుఁడగు నాదిశేషుని; ఉద్ధరా-కాపాడువాఁడా; అనఁగా నాది శేషునిభూభారమును దాను వహించి యతనికి మేలు చేసినవాఁడా యని భావము ఇచ్చట నర్థశక్తి మూలవస్తుధ్వని.

ఈ పద్యమున నింద్రసేనల యుద్ధసన్నాహసమయంబున 89-వ పద్యమున వర్ణింపఁబన నిస్సాణధ్వానము సూచితము. ఇట శబ్దశక్తి మూలవస్తుధ్వని.

క. చండతర మూరురాయర
గండమహాబిరుద ధాటికారయవిచల
త్కొండపలి కొండవీటీ
మండల కటకేశసింధుమందరకుధరా.

(వ్యా) చండతర.... బిరుద—చండతర-మహోగ్రమైన;మూరురాయరగండ-మూరురాయరగండయను పేరుగల; అశ్వపతి, నరపతి, గజపతియనునీమువ్వురుసేనాధిపతులను జయించినవాఁడనెడు;మహాబిరుద—గొప్పబిరుదము కలవాఁడా;ధాటికా...మండల—ధాటికారయ—దాడివేగముచేత; విచలత్—చలించుచున్న (కదులుచున్న) కొండపలికొండపీటీమండల- కొండపల్లి, కొండవీడు, అను దేశములు గలవాఁడా; అనఁగాఁ గృష్ణరాయఁడు కొండపల్లి కొండవీ డను దేశములమీఁద దాడివెడలి వానినాక్రమించి వానిం జలింపఁజేసెనని భావము; ఇటఁ గొండపలి కొండవీటియను పదములందుఁ గల 'కొఁడ' శబ్దసారస్యముచేత సహజములుగా నచలములగు కొండలను గృష్ణరాయలు చలింపఁ జేసెననుట చమత్కారము; కటకేశ...కుధరా - కటకేశ - కటక దేశాధిపతియనెడు; (ఉత్కలదేశము కటక దేశమనంబడును); సింధు-సముద్రమునకు; మందరకుధరా - మందరపర్వతమువఁటివాఁడా ; అనఁగా నుత్కలదేశాధిపతినిమథించిన వాఁడా యని భావము.

అలంకారము-రూపకము.

(తోటకము)

త్వరితాధరితానిలవాజినట
ఖురజోరురజోభరగూఢరవి
స్ఫురణా కరణాధికభూత్కృతిమ
ద్విరదాకరదారణరబలా. 92

(వ్యా) త్వరి...స్ఫురణా—త్వరిత-వేగముచేత; అధరిత-తక్కువపఱుపఁబడిన; అనిల-వాయువు కలిగిన, (అనఁగా వాయువేగముకంటె నధికవేగముగల యనిభావము); వాజి-గుఱ్ఱములయొక్క; నటత్-నర్తనముచేయుచుండు; అనఁగాఁ బరుఁగిడుచున్న; ఖురజ-గొరిజలనుండి పొడమెడు; ఉరు-గొప్ప;రజోభర-దట్టపుధూళులచేత ; గూఢ-మఱుఁగుపడిన; రవిస్ఫురణా-సూర్యునియొక్కకాంతులుగలవాఁడా; అనగావాయు

వేగముకంటె నధికవేగముగలకృష్ణదేవరాయనిగుఱ్ఱములు పరువిడునపుడు గొరిజలవలనఁ బొడముదట్టంపుదుమారములు సూర్యకాంతులను గప్పుచుండునని భావము.

అలంకారము-సంబంధాతిశయోక్తి.

కరణాధిక.....వీరబలా—కరణ - తనయింద్రియమైన తొండమునకంటె; అధిక-దీర్ఘ మగు; భూత్కృతిమత్-భూత్కారముతోఁగూడిన; ద్విరదాకర-(ద్విరద + ఆకర) ఏనుఁగులగుంపులను; దారణ-నఱికెడు; వీరబలా-శూరులగు సేనలుగలవాఁడా; అనఁగా నయ్యేనుఁగుల భూత్కారములధ్వనులతోడి నిశ్వాసమువియొనరించు నింద్రియ మగు తొండములకంటెను నిడుదలని భావము.

అర్థాంతరము—

కరణా.....వీరబలా—కరణాధిక; కరణ-శరీరముచేత; అధిక-గొప్పవియగు; అనఁగా గొప్పయాకారముకల; భూత్కృతిమత్-భూత్కారములతోఁగూడిన; అనంగా రోఁజుచున్న; ద్విరదాకర-ఏనుఁగులగుంపులను; దారణ-చీల్చెడు; వీరబలా—శూరుల సైన్యములు గలవాఁడా;

ఈ పద్యముయొక్క రచన తురగనర్తనముఁవిధమున నలరారుచుండుట చమత్కారము.

ఈవృత్తముతోటకము-ప్రతిపాదమునకు నాలుగుసగణములను దొమ్మిదవ యక్షరము యతిస్థానమును గలది.

అలంకారము-ఛేకానుప్రాసము.

ఈ పద్యమున నింద్రుని గజతురగపదాతివర్గములు కృష్ణునిపై యుద్ధమునకు వెడలునప్పటి సమరగమనాటోపము సూచితము. ఇచ్చటను శబ్దశక్తి మూలవస్తుధ్వని.

## గద్యము

ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధ సారసారస్వతాభినంది నందిసింగయామాత్యపుత్త్రి కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ తిమ్మాయనామధేయ ప్రణీతం బైన పారిజాతాపహరణం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము

———

## వ్యాఖ్యాతృగద్యము

ఇది శ్రీపరమేశ్వరీసనాథ నిరంతరభజన నాగపూడిగ్రామాభిజన
భారద్వాజగోత్ర సామగద్రావ్యాయణసూత్ర పవిత్రచరిత్ర
యజ్ఞేశ్వరార్యపుత్త్రి సూక్తిపరితోషితార్య కుప్పుస్వా
మ్యార్యప్రణీతం బైన పారిజాతాపహరణ
మహాకావ్యవ్యాఖ్యావికాసం బగు
పరిమళోల్లాసంబునందుఁ
జతుర్థాశ్వాసము

శ్రీరస్తు

# పారిజాతాపహరణము

## పంచమాశ్వాసము

### యుద్ధము

క. శ్రీవర్ణనీయ తిరుమల
దేవీ హృదయేశ యమృతదీధితికులపా
రావారపారిజాత ధ
రావలయశరణ్య కృష్ణరాయవరేణ్యా. 1

(వ్యా) శ్రీవర్ణ నీయ—శ్రీ-సంపదలచేత; వర్ణ నీయ-పొగడఁదగినవాఁడా; తిరుమల దేవీహృదయేశ-తిరుమలదేవియనెడు రాణికిఁ బ్రాణేశ్వరుఁడా; అమృత..... పారిజాత—అమృతదీధితి-చంద్రునియొక్క; కుల-వంశమనెడు; పారావార-సముద్ర మునకు; పారిజాత-గల్పవృక్షమువంటివాఁడా అనఁగాఁ జంద్రవంశమనెడు రత్నాకర ముందుఁ గల్పవృక్షమువలె జనించినవాఁడా యనుట; ధరావలయశరణ్య-భూమండల మునకు రక్షకుఁడా; కృష్ణరాయవరేణ్యా-కృష్ణరాయ మహామహిపతీ.

అలంకారము—రూపకము.

(వి) ఈయాశ్వాసమునందుఁ గృష్ణుఁడు దేవలోకమునుండి పారిజాతవృక్షమును భూమికిఁ దెచ్చిన వృత్తాంతము వర్ణింపఁబడునని యీపద్యమందలి పారిజాతశబ్దప్రయోగ చాతుర్యముచే ధ్వనించెడు.

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
వరున కిట్లను నమ్మౌనివల్ల భుండు

దైవసైన్యంబు లీరీతిఁ దరతరంబ
వెడలి మొన లేర్పరించి యుద్వేలవృత్తి. 2

(వ్యా) తరతరంబ—ఖండములు ఖండములుగా (వేర్వేఱుగా); మొనలు-మొగ్గరములు; ఉద్వేలవృత్తిన్ -ఎడ్డులేక.

ఉ. వచ్చితి మింక నెందుఁ జనవచ్చు నొహో నిలు పారిజాతపా
టచ్చర యంచు జంకెలు గడల్కొనఁ గృష్ణునిఁ జుట్టుముట్టి వై
యచ్చరసేన దాఁకునపు డచ్చల మేమని చెప్ప దిక్కులం
జిచ్చఱ తూపుతండములు సింహరవంబులు నిండె నొక్కటన్. 3

(వ్యా)పారిజాతపాటచ్చర—పారిజాతమును దొంగిలించినవాఁడా; జంకెలు-బెదరింపులు; వైయచ్చరసేన—వియచ్చరులసేన; అనఁగా దేవతలసేన; అచ్చలము-ఆగ్రహము; చిచ్చఱతూపుతండములు—అగ్నేయాస్త్రజాలములు.

ఉ. ఆకమలాయతాక్షి సమరావనిజాతము డించి సంభ్రమ
న్నాకపురీమహారథుల నవ్వుచుఁ గన్గొని యంగుళిత్రగో
ధాకలనంబుతో యదువతంసుఁడు శార్ఙ్గనిబద్ధశేషని
ర్మోకనిచోళముం దిగిచి రోషనటద్భ్రుకుటీవిలాసుఁ డై. 4

(వ్యా) సంభ్రమత్-వేగిరపడుచున్న ; అంగుళిత్రగోధాకలనంబుతోన్ -ఉడుముతోలుతోఁజేయఁబడిన త్రేళ్లకవచముతో ; శార్ఙ్గ...నిచోళమున్—శార్ఙ్గ-శార్ఙ్గమను పేరుగల తనవింటియందు; నిబద్ధ-కూర్పఁబడిన; శేషనిర్మోక-ఆది శేషునికుబుసమను; నిచోళమున్-ఒఱను; తిగిచి-తీసి; రోష.....విలాసుఁడై—రోష-కోపముచేత; నటత్—చలించుచున్న; భ్రుకుటీవిలాసుఁడై-వంకరయగు కనుబొమలయందము గలవాఁడై; (కుటీ-వంకర).

క. తిగిచి శరాసన మెక్కిం
చి గుణధ్వని చేసి యంసశిరముల దొనలన్
బిగియించి తూపు లొక్కట
నిగిడింపఁ దొడంగె మరుదనీకినిమీఁదన్. 5

(వ్యా) తిగిచి-లాగి; శరాసనము-విల్లు (బాణముండుచోటు): దొనలన్-బాణము లుంచెడు తూణీరములందు (అంపపొదులందు); ఒక్కటన్ —ఒక్కసారిగా (అనఁగా గుంపులుగా); మరుదసీకిని—దేవతలసేన.

క. భిన్నాసురాస్రములచవి
గన్న మురాహితశిలీముఖము లపు డనిలో
ము న్నెఱుఁగని సురవీరుల
క్రొన్నెత్తురుచవియు నెటిఁగి క్రోలఁదొడంగెఁ. 6

(వ్యా) భిన్న-నఱుకఁబడిన; అసురాస్రముల - రాక్షసులనెత్తుళులయొక్క; 'రుధిరేఽస్మృగ్లోహితాస్రరక్తక్షితజశోణితమ్' అనియమరుఁడు; చవిన్ -రుచిని; కన్న-చూచిన-(ఆస్వాదించియుండినయనుట); మురాహిశిలీముఖములు-కృష్ణుని బాణములు;

అనఁగాఁ గృష్ణునిబాణములంతకుమున్నుపు రక్కసులనెత్తుళులనే రుచిచూచియుం డెననియు విపుడు దేవతలనెత్తుళలనుగ్రోలిక్రొత్తరుచి ననుభవింపఁబూనెననియు భావము.

(వి) దేవతలకు శరీరములు లేవని మీమాంసకుల మతమైనను వారికిశరీరములు గలవని వేదాంతులు సిద్ధాంతీకరించియున్నారు. ఈవిషయమును విపులముగాఁ దెలియఁ గోరువారు బ్రహ్మసూత్రములనంబడు శారీరకమీమాంసయందుఁ బ్రథమాధ్యాయ తృతీయ పాదమునందలి దేవతాధికరణమును దద్భాష్యమును జూడనగు.

చ. అమరహితంబు గోరి యసురాంగకము ల్విదళించు నట్టి మా
కమరులఁ ద్రుంపఁగా వలసె నక్కట నేఁ డని సిగ్గుఁ జెందుచం
దమునఁ గఠోరశార్ఙ్గజనితప్రదరంబులు వైరి మర్మభే
దము లొనరించి యుద్ధవసుధాస్థలిఁ గూడఁగఁ బాఱు నయ్యెడఁ. 7

(వ్యా) అసురాంగకముల్—క్షచటఁ గుత్సార్థమందుఁగప్రత్యయము ప్రయుక్తము; ప్రదరంబులు-బాణములు; కూడఁగఁబాఱున్-గుంపులుగాఁ బరుగెత్తును.

సీ. హరిబాణలూనంబులై వచ్చు నమరాస్త్ర
ఖండము ల్దూల్చుఁ బక్షముల జడిసి
యమృతగంధాసక్త మగు చంచుపుటమున
వడి సింధురంబులఁ బొడిచి యెత్తు

నధిపుఁ డేసినఁ బాఱునాళుగంబులకంటె
మునుమున్న చని లక్ష్యములు దళించు
భటులపై హరులపై బహురథాగ్రములపై
నొక్కఁ డయ్యును దోఁచుఁ బెక్కుగతుల
తే. నఖముఖంబుల నిటికి గండ్రలుగఁ జేయు
దివిజబిరుదధ్వజంబు లుద్రేకవృత్తి
నిఖిలలోకాద్భుతావహ నిర్నిరోధ
విక్రమస్ఫూర్తి ఖగరాజచక్రవర్తి. 8

(వ్యా) నిఖిల...చక్రవర్తి—నిఖిలలోక-సర్వలోకములకు; అద్భుతావహ-ఆశ్చర్యమును గలిగించు; నిర్నిరోధ-అడ్డులేని; విక్రమ-పరాక్రమముచేత; స్ఫూర్తి-ప్రకాశించుచున్న; ఖగరాజచక్రవర్తి-గరుత్మంతుఁడు; లూనంబులై - తెగినవై; జడిసి-నివారించి; తూల్చున్-ఎగురఁగొట్టును; సింధురంబులన్ - ఏనుఁగులను; ఆశుగంబులు-బాణములు; గండ్రలుగన్ -తునియలుగా.

తే. సర్వతోముఖ మయి పేర్చుశార్ఙ్గబాణ
వర్ష సమ్మర్దదుర్దినవ్యాప్తివలన
నప్పు డెదిరించి పన్నిద్ద అహిమకరులుఁ
గానఁ బడలేక తేజోవిహీనులైరి. 9

ఈ పద్యములో ద్వాదశాదిత్యపరాభవంబు వర్ణింపఁబడినది.

(వ్యా) సర్వతోముఖమయి - అంతటను వ్యాప్తిఁజెంది (నలువలంకులను); పేర్చు-అతిశయించు; శార్ఙ్గ... వ్యాప్తివలనన్—శార్ఙ్గ - కృష్ణునియొక్క; బాణవర్ష-అమ్ముల వర్షముయొక్క; సమ్మర్ద - ఒరయికవలనఁ గలిగిన; (అనఁగా జడివానచేతఁ గలిగినయనుట); దుర్దిన- సూర్యుఁడు కనఁబడని (మేఘములచేఁగప్పఁబడిన)దినము యొక్క; 'మేఘచ్ఛన్నేహ్నిదుర్దినమ్' అని యమరుఁడు; వ్యాప్తివలనన్ -క్రమ్ముట వలన; పన్నిద్ద-పండ్రెండు సంఖ్యగల; అహిమకరులు-సూర్యులు (అనఁగా ద్వాదశాదిత్యులనుట), అప్పు డెదిరించి-కృష్ణుని మార్కొని, కానఁబడలేక-అదృశ్యులై, తేజోవిహీనులైరి-నిష్ప్రికాశులైరి.

ఇంద్రుఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూషుఁడు, అర్యముఁడు, భగుఁడు; వివస్వంతుఁడు, విష్ణువు, అంశుమంతుఁడు, వరుణుఁడు, మిత్రుఁడు, వీరు ద్వాదశాదిత్యులు.

తత్రశక్రశ్చ విష్ణుశ్చ జజ్ఞాతే పునరేవహ
అర్యమాచైవధాతాచ త్వష్టాపూషాచభారత
వివస్వాన్ సవితాచైవ మిత్రో వరుణఏవచ
అంశో భగశ్చాతితేజా ఆదిత్యాద్వాదశస్మృతాఃʼ

—అని హరివంశము.

ఉ. చుక్కలరాణివాసముల సోయగపుం జనుదోయిత్రెక్కునం
జిక్కనయైనయక్కు యదుసింహుఁడు బాణపరంపరాహతిన్
వక్కలు సేయఁ గాఱు రుధిరంబునం దోఁగుచు రేవెలుంగు గెం
పెక్కినచాయ నభ్యుదయ మేదియుఁ దాల్చెరణాంగణంబునన్. 10

ఈ పద్యమునందుఁ జంద్రుని పరాజయము వర్ణింపఁబడినది.

(వా) రేవెలుంగు-చంద్రుఁడు; చుక్కల రాణివాసముల-నక్షత్రములనెడు తనపత్నులయొక్క; సోయగపు - అందమైన; చనుదోయి - స్తనద్వంద్వముయొక్క; త్రెక్కునన్ - ఒరయిక చేత; చిక్కనయైన-కర్కశమైన (దృఢమైన); అక్కు-జొమ్మ యదుసింహుఁడు-కృష్ణుఁడు; బాణపరంపరాహతిన్-శరపుంజఁబుల దెబ్బలచేత; వ్రక్కలు సేయన్-చీల్చఁగా; కాఱు-స్రవించు; రుధిరంబునన్ - నెత్తుట; తోఁగుచున్-మునుంగుచు; రణాంగణంబునన్ - యుద్ధభూమియందు; అభ్యుదయ మేదియున్-సొంపుచెడి; 'యున్' అనునది యిచ్చట వాక్యాలంకారార్థ మని యెఱుఁగునది; కెంపెక్కిన చాయన్-రక్తవర్ణమును; తాల్చెన్-ధరించెను.

అభ్యుదయమనఁగా నదయించుటయనియు నర్థముగావున నుదయములేకున్నను నీరణావనిలోఁ జంద్రుఁడు కెంపెక్కిన చాయఁదాల్చెననుట విరోధము.

అలంకారము—విరోధము. విభావనయుఁ జెప్పవచ్చును.

రణమును వర్ణించు ప్రకరణమునను నిక్కరణిని ముద్దారుమాటల శృంగార రస పోషకంబుగా నీకవికులభూషణుండు వ్రాయుటచే నితని పటుత్వ లెల్లభంగుల ముద్దుఁబలుకులనం జెల్లుఁగదా.

తే. చోద్య మప్పుడు భవరోగవైద్యుఁడైన
యంబుజోదరు డాసినయంతమాత్ర
నపగతాసాధ్యగదుఁ డయ్యె యతుభర్త
సారిది రుద్రులు నిర్ముక్తశూలు లైరి. 11

ఈపద్యమునందును బైపద్యమునందును నితరదిక్పాలకులయోటమి వర్ణింపబడినది.

(వ్యా) అప్పుడు; భవరోగవైద్యుఁడైన-సంసారమనెడు రోగమునకు వైద్యుడగు; అంబుజోదరుఁ-కృష్ణుని; డాసినయంతమాత్రన్-దగ్గఱికురాఁగానే; యసాధ్యగదుఁ-కుబేరుఁడు; అప...డయ్యెన్-అపగత-పోయిన; అసాధ్య-జయింపనలవికాని; గదుఁ డయ్యెన్-గద కలవాఁడయ్యెనని యర్థము; రోగముగలవాఁ డయ్యెనని యర్థాంతరము; గద-రోగము; రుద్రులు-ఏకాదశరుద్రులు;(అజుఁడు, ఏకపాదుఁడు, అహీర్బుధ్న్యుఁడు, త్వష్ట, రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, ఈశానుఁడు, త్రిభువనుఁడు); సారిదిన్ - క్రమముగా; నిర్ముక్తశూలులైరి-విడువఁబడిన శూలాయుధములు కలవారైరని యర్థము; విడువఁబడిన శూలరోగము కలవారైరని యర్థాంతరము.

అనఁగా వైద్యునిచెంతకుఁ బోవఁగా రోగములు నశించునట్లు భవరోగవైద్యుఁడగు కృష్ణునిపొంతకుఁ బోవఁగానే గుబేరుని యసాధ్యమగు రోగము నశించెననియు రుద్రుల శూలరోగము నశించెననియు నప్రకృతార్థము; కుబేరుని గదాయుధము చెడియెననియు రుద్రుల శూలాయుధములు నిరుపయోగములయ్యెననియుఁ బ్రకృతార్థము.

అలంకారములు—ప్రకృతాప్రకృతశ్లేషము - రూపకోత్థాపితము - చపలాతిశయోక్తి.

సీ. నిర్భగ్నశృంగుఁ డై నిజవాహనముఁ దాను
వైవస్వతుఁడు లాఘవంబునొందె
దళితశాతకృపాణదంష్ట్రి మైనైర్ఋత
భుజభుజంగస్వామి పొల్లువోయె
నిర్ధూతహేతి యై నిలువు నీఱుగ నగ్ని
దేవుఁడు నిర్వాణ తేజుఁడయ్యె
భయపలాయనవేళఁ బవమానునకు నాత్మ
జవసత్త్వములకల్మి సఫలమయ్యె

తే. వరుణనకు డాఁగికొనఁ జోటువలఁతి యగుట
నుదధినాయకభావంబు నుపకరించె
జలరుహోదర సవ్యాపసవ్య ముక్త
నిష్ఠురాస్త్రంబు లొండొండ నిగుడునపుడు. 12

(వ్యా) జలరుహోదర...అస్త్రంబులు — జలరుహోదర - కృష్ణునియొక్క; సవ్యాపసవ్య-కుడియెడమచేతులనుండి; ముక్త - విడువఁబడిన; నిష్ఠురాస్త్రంబులు-క్రూర నారాచములు; ఒండొండన్-తోడ్తోడన; నిగుడునపుడు-ప్రసరించుసమయమున;

వైవస్వతుఁడు-యముఁడు; నిర్భగ్నశృంగుఁడై-విజిగిరఁబొమ్మకలవాడై; (కొమ్ములు విజిగినవాఁడనగఁ బ్రాభవముచెడి యవమానపడినవాఁడని భావము); ఇచట వాహనమునుగూడఁ జెప్పిన కతంబున వాహనంబగు నెనుబోఁతునకు నిక్కముగా శృంగభంగమయ్యెనని భావము; లాఘవంబునొందెన్-చులకఁదనమును బొందెను.

నైరృత - నైరృతుఁడను దిక్పాలకునియొక్క; భుజ - బాహువనెడు; భుజంగస్వామి-పాపజేఁడు; దశిత...దంష్ట్రమై-దశిత-చీల్పఁబడిన; శాత-పదునైన; కృపాణ-కత్తియనెడు; దంష్ట్రమై-కోఱలుగలదియై; పొల్లువోయెన్-వ్యర్థమయ్యెను.

అలంకారము-రూపకము.

అగ్నిదేవుఁడు; నిర్ధూతహేతియై-ఎగఁజిమ్మఁబడిన జ్వాలలుగలవాఁడై యని యర్థము; కత్తికలవాఁడై యని యర్థాంతరము; నిలువునీఱుగన్-ఱిన్నచోటనే భస్ముగా; జ్వాలపోయినపిదప నగ్నిభస్మమగుమగదా; నిర్వాణతేజుఁడయ్యెన్ - తేజము చెడినవాఁడయ్యెను;

పవమానునకున్-వాయువునకు; భయపలాయనవేళన్-(కృష్ణునికోల్తలకు సైరింపలేక) భయముతోఁ బరువిడునపుడు: ఆత్మజవసత్త్వములకల్మి-తనకువేగమును బలమును గలిగి యునికి; సఫలమయ్యెన్-ఉపకరించెను.

వరుణునకున్, డాఁగికొనన్-దాఁగుకొనుటకు, చోటు-స్థానము, వలఁతి యగుటన్-అనుకూలమగుటచేత, ఉదధినాయకభావంబున్ - సాగరాధిపత్యమును. ఉపకరించెన్-ప్రయోజనపరచెను.

అనగా గృష్ణునిశరపరంపరలచే నిర్జితులై యముఁడు శృంగభంగముఁ జెందెననియు, నిరృతికత్తినఱుకఁబడుటచే వ్యర్థుడయ్యెననియు, నగ్నిదేవుఁడు జ్వాలయనెడు నాయుధమును బోగొట్టుకొని భస్మమయ్యెననియు, వాయుదేవుఁడు బలవేగములతోఁ

బరుగిడెనవియు, వరుణుఁడు దాను సాగరాధిపతియగుటచే సుకరముగా సముద్రముఁ జొచ్చి వాగుకొనియెననియు భావము.

వ. మఱియు నమ్మధుమథను సముద్దండదోర్దండమండలీక్పతశార్జ్గకోదండ నిర్ముక్త నిర్భర క్రూరనారాచధారానిపాతంబున గవాక్షితవక్షులగు యక్షులును, జక్రనిర్వ్యక్రవిక్రమక్రీడలం బరిచ్ఛిన్నకర్ణనాసాధరులగు విద్యాధరులును, గౌమోదకీప్రహారంబులం జూర్ణీకృత శిరోమధ్యులగు సాధ్యులును, నందకాసిధారావిదారణంబునం బ్రత్యవయవశిథిలితానువిద్ధులగు సిద్ధులును, బతంగపుంగవ పక్షవిక్షేపణాహతిం దూలి జర్జరు లగు నిర్జరులును, ధైర్యంబులతోడన కంకటంబులు ప్రవిస్సినం జులుకఁదనంబునొంది సాధ్వసోద్రేకంబున భద్రదంతావళంబుల డిగ్గ నుఱికి మేరుశిఖరంబులఁ బ్రాఁకియు రథ్యసారథిసహితంబుగా శతాం గంబులు పొడిపొడియైనం జొర మఱు వెఱుంగక మాతంగశవంబుల క్రింద నీఁగియు భగ్నచరణంబులై తలకెడవుగం బ్రెల్లిన తురంగకళే బరంబులంగౌఁగిలించుకొని నిర్జీవులుంబోలె గ్రుక్కుమిక్కనక పక్కెరలు పైఁద్రోచుకొనియును సంత్యక్త హేతివర్గంబును సర్వతఃప్రధావనమార్గంబును బ్రవర్తిత ప్రార్థనాలాపంబును బరిదూయమానకేశకలాపంబునుంగాఁ గాందిశీకత్వంబునొంది తిరుగుడువడి పాంచజన్య ఘోషంబు మున్నుగా దిగంతంబు లంటం బఱచుటయుఁ, బ్రహార మూర్ఛాపరవశు లగు జయంతనలకూబరచిత్రసేనాదులం గనక కమలదళపుటానీయమానంబు లగు నభ్రగంగాపానీయంబుల సేద దేర్చి ఫలకగర్భంబులకుం దార్చి నిజనివాసంబులకుం జేర్చికొను నాప్తసేవక వర్గంబువలనను, విలూనదండంబులై పడినధవళచ్ఛత్త్రంబులఁ బ్రపుల్లపుండరీకంబు లని పరిభ్రాంతి నొడియ నట్టాడుచు నిపాతితవరుణం బైనింగిఁ బేరెంబు వాఱు వాహనహంసంబువలనను, మేదుర మేదఃపంకసంకులంబు లగు రుధిరపల్వలంబులు దట్టిపి మజ్జన

క్రీడాపరాయణం బై చండి వడిఁ గదలమిం గృతాంతుండు విడిచిపో
యిన జిఱుకొట్టుచుఁ దిరుగునున్మత్తలులాయంబువలనను, మూర్ఛిత
తుపాకరమండల నిర్గతంబై నిర్గళితశృంగం బగులాంఛనమృగంబుం
గురంగీశంకం దటిమికొని వెనువెంటం దిరుగు పలాయితపవమాన
విముక్తకురంగంబువలనను, వైనతేయ చరణనఖముఖాఘాతనిపాతి
తంబు లై రణధూళిధూసరితంబు లగు రుద్రజటామండలమండన
శశిఖండఖండంబులఁ గర్ణపూరంబులుగా నిడుకొను వేడుకం గూడ
నొండొరులఁ గడవం గేరికొను బేతాళ బాలికాజనంబులవలనను,
గదనరంగం బభిరామం బయ్యె నయ్యవసరంబున. 13

ఈవచనంబున సంకుల సమరమువర్ణింపఁబడినది.

(వ్యా) మండలీకృతకోదండ-గుండ్రమగునట్లువంపఁబడినవిల్లు; గవాక్షీతవక్షు లగు-గవాక్షమువలెఁ జిల్లులుగాఁజేయఁబడిన వక్షఃస్థలములు గలవారలగు; యక్షులును: ఈ పదము 'పఱచుటయున్' అను క్రియాపదముతో నన్వయము, నందకాసిధారా విదారణంబునన్ -నందక మను పేరుగల కత్తి మొనచేతఁ జీల్చఁబడిన, అనువిద్ధులగు-కూడినవారగు; జర్జరులగు-శిథిలులగు, ధైర్యంబులతోడన,కంకటంబులు ప్రస్ఫురింపన్-కంకటంబులు-కవచములు; ప్రస్ఫురింపన్-కుదుఁగఁగా; ఇచ్ఛట సహోక్త్యలంకారము; సాధ్వసోద్రేకంబునన్ -అధికమగు భయముచేత; దంతావళంబులు-ఏనుఁగులు; శతాంగంబులు-రథములు; ఈఁగియున్ -చొచ్చియు; తల కెడవుగన్ - శిరఃపతనమగునట్లు; కళేబరంబులన్ -మొండెములను (అట్టలను); గ్రుక్కుమిక్కనక -ఊపిరియాడక; పక్కరలు-జీనులు; సంత్యక్త హేతివర్గంబును-విడువఁబడిన కత్తులసమూహముగలవారును; సర్వతఃప్రధావనమార్గంబును-అంతటను బరుగెత్తుచున్న మార్గముకలవారును; ప్రవర్తిత ప్రార్థనాలాపంబును-మమ్ము విడిచిపెట్టుమాయని ప్రార్థించు మాటలుగలవారును; పరిధూయమానకేశకలాపంబును-చెదరియల్లాడుచున్న వెండ్రుకలుగలవారును; అయి-; కాందిశీకత్వంబునొంది-భయముచేఁబరుగెత్తి; తిరుగుడువడి-పరిభ్రమించి; పాంచజన్యఘోషంబుమున్న గాన్ -కృష్ణునివిజయశంఖధ్వనులు తమకం బెమున్న గాఁబోవఁగా; దిగంతంబులంటన్ -దిగంతములుచేరునట్లు; పఱచుటయున్ -బరుగెత్తఁగా; దీవికిఁగర్తృపదములు, యక్షులు, విద్యాధరులు, సాధ్యులు, సిద్ధులు, నిర్జరులు; కనక...మానంబులగు—కనక కమల-బంగారు తామరల; దళ-ఆకులచేఁజేయఁబడిన; పుట-దొప్పలయందు; ఆసీయ

మానంబులగు-తేఁబడుచున్న; ఆభ్రగంగాపానీయంబులన్ - ఆకాశగంగోదకంబులచేత; సేదదేర్చి శ్రమములుపోఁగొట్టి; ఫలకగర్భంబులకున్-పీఁటలమీఁద;తార్చి-పెట్టి;విలూన-నఖుకఁబడిన; ప్రపుల్ల పుండరీకంబులని-లెస్సగాఁబూచినతెల్ల దామరలని; పరిభ్రాంతిన్-భ్రమించుట చేత; ఒడియన్-(వానిని) గ్రహించుటకై, ఆజ్ఞాపుచున్ - ఈవలావలఁదిరుగాడుచు; నిపాతితవరుణంబై - పడఁద్రోసిన వరుణుఁడుగలదియై; (అనఁగాఁ దనపై నెక్కియుండు వరుణుని బడఁద్రోసియనుట); నింగిన్-ఆకాశమునందు; పేరెంబువాఱు-పరుగిడుచున్న; వాహనంబువలనన్ - వరుణునివాహనమగుహంసమువలన; 'కదన రంగబభిరామంబయ్యెన్' అనుదానితో నన్వయము.

వరుణుఁడు హంసవాహనుఁ డనుటకుఁ బ్రమాణము:—

'ద్విభుజం హంసపృష్ఠస్థం దక్షిణేనా భయప్రదం
కృత్వైవల వరుణందేవం ప్రతిష్ఠావిధి నార్చయేత్'

—అని హయశీర్ష పాంచరాత్రము.

మేదుర.....లగు—మేదుర-దట్టమైన; మేదఃపంక - బురదవంటి మెదడుల చేత; సంకులంబులగు-తాఱుమాఱుగానైన;క్షుధికపల్వలంబులు—నెత్తుటివడియలు;(పల్వలములు-సీళ్ళనిలిచెడు చిన్న పల్లములు); చండి-మూర్ఖపుఁబట్టుఁబట్టి; వడిన్ కదలమిన్-వేగముగాఁబోవకుండుటచేత, కృతాంతుఁడు-యముఁడు, జిఱకొట్టుచున్-బుసకొట్టుచు; లులాయఁబు-మహిషము, ఇక్కడ దున్నపోతుస్వభావము లెస్సగా వర్ణింపఁబడినది, మూర్ఛిత.....నిర్గతంబై—మూర్ఛిత-మూర్ఛనొందిన, క్షీసాకరమండల-చంద్రమండలంబునుండి, నిర్గతంబై-బయలువెడలినదై, నిర్గళిత-జాణిన, శృంగఁబగు-కొమ్ముగల, లాంఛనమృగంబున్ -చంద్రునికిఁ జిహ్నముగానుండు జింకను, కురంగీశంకన్-ఆఁడు జింకయను సందేహముతో, (ఆఁడు జింకకుఁ గొమ్ములులేవు); తఱిమికొని వెనువెంటం దిరుగు—, పలాయిత...కురంగంబువలనను—పలాయిత-పరుగెత్తుచున్న, పవమాన-వాయుదేవునివలన, విముక్త-విడువఁబడిన, కురంగంబువలనను-(వాహనమగు) జింకవలనను, కడవన్-అతిక్రమించునట్లు; కేరుకొను-కూడుకొను.

ఇందు రుద్రునిజటామండన చంద్రశకలంబు గరుడుని కాలిగోళ్లచేఁ దునియలై పడియెనని మాత్రము కవి వర్ణించెఁగాని రుద్రునికిఁ బరాభవము గలిగినట్లు చెప్పఁడయ్యె ఈ వచనమున బీభత్సరసము వర్ణింపఁబడినది.

చ. హరిహయుఁ డాగ్రహోజ్జ్వలితుఁ డై యనిఁ బాఱు దిశాధినాథులం
దిరుగుఁడు పోకుపోకుఁ డని తిట్టి యదల్చి నవోదయత్పథో

ధరము నలంకరించు తన ధన్వ మధిజ్యముచేసి గోత్రభీ
కరముగ బాహు లెత్తి తమకంబున సేనకుఁ జేయి వీచినఁ. 14

(వ్యా) హరిహయుఁడు-ఇంద్రుఁడు; 'జంభభేదీహరిహయః' అని యమరుఁడు; నవోధయత్పయోధరము నలంకరించు-క్రొత్తగాఁ గలుగుమేఘమునుబోలెడు; ధన్వము-వింటిని; అధిజ్యముచేసి-అల్లెత్రాటినెక్కుపెట్టి; అధి + జ్యా; (జ్యా-అల్లెత్రాడు); గోత్ర భీకరముగన్-కొండలకు భయంకరముగా; తమకంబునన్-సంభ్రమముతో (త్వరతో).

క. గిరితటముఁ దాఁకి తిరిగెడు
తరంగిణియుఁబోలె దేవతాపతి యాజ్ఞఁ
మరలి వియచ్చరవాహిని
మురహరునిం బొదివి ఘోరముగఁ బోరులెడఁ. 15

(వ్యా) తరంగిణి-నది.
అలంకారము—ఉపమ.

ఉ. టిం గనుత్రోఁత త్రోఁగుచును ఱెక్కలపాములువోలె శారిచే
సింగిణివింట వెల్లిగొనుచిత్రశరంబులు సూతు నొంచి ర
థ్యాంగకము ల్దళించుచు నిజావయవంబులు దూల్ప దేవతా
పుంగవుఁ డోసరించుటయు బోరన వడ్డము సొచ్చె సైన్యముల్. 16

(వ్యా) సింగిణివింటన్ - ఒకదినుసు వింటినుండి; వెల్లిగొను - ప్రవహించు (అనఁగాఁ బరంపరగావచ్చుచున్న); రథ్యాంగకముల్-గుఱ్ఱములయొడళ్లను; తూల్పన్-చలింపఁజేయఁగా; ఓసరించుటయున్-వెనుదీయఁగా; బోరనన్-వేగముగా.

మ. మది నొక్కించుక శంక లేక సమరోన్మాదంబునం బేర్చి బె
ట్టిద మై తాఁకినదేవతారథికకోటిం గిట్టి తూలించె ను
న్మద వేతండ ఘటాతమ శ్చయ నిశమ్మన్యంబుఁ దత్సైన్యముఁ.
పుంగవుఁ డోసరించుటయు బోరన వడ్డము సొచ్చె సైన్యముల్ 17

(వ్యా) ఒక్కించుక-ఒకకొంచెము; ఇచట 'నొక'యనుపద మత్యల్పార్థద్యోతకము; సమరోన్మదంబునన్-యుద్ధముసేఁతయందలివెఱ్ఱితో; పేర్చి-అతిశయించి; బెట్టిదమై-క్రూరమై; కిట్టి - తొడరి; తూలించెన్ - పాఱఁదోలెను; ఉన్మద...మన్యంబు - ఉన్మద-మిక్కిలి మదించిన; వేతండఘటా-ఏనుఁగులగుంపులనెడు; తమశ్చయ-చీఁకటుల సమూహముచేత; నిశమన్యంబు-రాత్రియని తన్నుభావించు; అనఁగా రాత్రిపలెఁ గానఁ

బడుననుట; 'అగు' అనుపద మధ్యాహార్యము; తత్సైన్యమున్—అని యన్వయము; రథాంగకముచేన్-చక్రముచేత- ఇట స్వార్థమునఁ 'గ' ప్రత్యయము వచ్చినది.

ఉ. సైనికు లెల్ల నంత రణసన్న హనం బెడలించి పాఱిన
న్నానయు నచ్చలంబు మది నాటుకొనంగఁ గపోలమండలీ
దానమిళద్ద్విరేఫనినదంబుల ఘీంకృతి సందడింప వె
ల్లేనుఁగు మీఁద డీకొలిసి యింద్రుఁ డుపేంద్రునిఁ దాఁకె నుద్ధతిఁ.18

(వ్యా) రణసన్నహనంబు—యుద్ధసన్నాహమును; ఎడలించి—విడిచిపెట్టి; నానయున్-సిగ్గును; అచ్చలంబున్ - ఆగ్రహంబును; కపోల..... చంబులన్—కపోలమండలీ-చెక్కిళ్లప్రదేశములందలి: దాన-మదజలముతో; మిళత్ - కూడుకొనిన ద్విరేఫ-తుమ్మెదలయొక్క; నినదంబులన్-ఝంకారములతో; ఘీంకృతి - ఐరావతము యొక్క ఘీంకారశబ్దము; సందడింపన్ - కలియఁగా; వెల్లేనుఁగున్ - ఐరావతమును; మీఁదన్-కృష్ణునిపై; డీకొలిపి-తాఁకువనట్లెసకొల్పి; ఉపేంద్రునిన్-కృష్ణుని; 'ఉపేంద్ర ఇంద్రావరజ శ్చక్రపాణి శ్చతుర్భుజః' అని యమరుఁడు.

క. పునరాగతుఁ డగుమఘవునిఁ
గనుఁగొని తనప్రేమోల నున్న కామిని నెమ్మో
మున దృష్టి నిలిపి మురమ
ర్దనుఁ డిట్లను హాసగర్భితక్రోధోక్తిఁ. 19

సుగమము.

ఉ. అచ్చరలేమ లెల్ల నగ నాహవభూస్థలిఁ దానుఁ దోడుగా
వచ్చిన తద్దిశాధిపతివర్గములుం దల లూడఁ బాఱియు
న్మచ్చటులాస్త్రఘట్టన మనంబున నెంచక నానగేడి యై
వచ్చినవాఁడు చూచితివె వాసవునిం గమలాయతేక్షణా. 20

(వ్యా) అచ్చరలేమలెల్లన్-ఎల్లరుననుటకు 'రు' వర్ణకములేకయే ప్రయోగములు గలవు; తలలూడన్-వెండ్రుకలు విరియఁబోసికొని; నానగేడియై-సిగ్గుమాలినవాఁడై 'నానగండయై' యని కొన్నిపుస్తకములలోఁ బాఠాంతరము కానంబడుచున్నది. దానికి నిదేయర్థము; వచ్చినవాఁడు-వచ్చెను; భూతార్థకమున నిట్టిప్రయోగములు గలవు.

"వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యముగెల్తు మనంగరాదు రా
లచ్చికినై పైనంగిన బలంబులు రెండును గెల్వనేర్చునే"

భారతము-ఉద్యోగపర్వము.

ఉ. చూడుము నన్ను నంచు మధుసూదనుఁ డమ్మరిఁ బోసి తద్భుజా
క్రోడము గాఁడ నేసిన నకుంఠితుఁ డై సురరాజు కృష్ణు నీ
రేడుశరంబుల ష్ణగకులేశ్వరు ముప్పదిరెంట నేసెఁ బే
ర్వాడి తదన్యదిక్పతులు గ్రక్కున గంధగజాధిరూఢు లై. 21

(వ్యా) చూడుము నన్నున్—నాపరాక్రమమును జూడుమని భావము; ఇది ప్రతాపోక్తి; అమ్మరిఁబోసి (అమ్ము + అరిన్ + పోసి) బాణమును నల్లెత్రాటియందు సంధించి; అరి-ఆల్లెత్రాటియొక్క నడిమిభాగము; పోసియనఁగా నిచటఁగూర్చి యని భావము; భుజాక్రోడము-బాహుమధ్యప్రదేశము; గాఁడన్ - గ్రుచ్చునట్లు; ఏసినన్ - ప్రయోగింపఁగా; అకుంఠితుఁడై - మొక్కఁబోనివాడై; అనఁగాఁ జలింపనివాఁడై; పేర్వాడి - మిక్కిలి వాడి (పేరు + వాడి); గంధగజాధిరూఢులై - మదపుటేనుఁగుల నెక్కినవారై; గంధగజము-మదముచే సువాసనగల యేనుఁగు.

"యస్యగంధం సమాఘ్రాయ నతిష్ఠంతి ప్రతిద్విషాః
సవై గంధగజోనామ నృపతే ర్విజయావహః"

--అని ముద్రారాక్షసము.

చ. అనలుఁడు రెండు మూఁడు యముఁ డాసురనాథుఁడు నాలు గైదుతో
యనిధిపుఁ డాఱు గంధవహుఁ డర్థపుఁ డేడు మహేశుఁ డెన్మిదిఁ
ఘనవిశిఖంబు లేయ మురఘస్మరుఁ డన్నియుఁ ద్రుంచి శార్ఙ్గసం
జనితమహోగ్రభల్లముల జర్జరితాంగులఁ జేసె నందఱిఁ. 22

(వ్యా) విశిఖంబులు-బాణములు; భల్లములన్-బాణములచేత;

అనలుఁడు మొదలగు దిక్పాలకులకు లాయాదిక్సంఖ్యలుగల బాణములఁ బ్రయోగించిరని కవి చమత్కారముగాఁ జెప్పెను.

ఆ. వేల్పుబ్రమానియందు వేడుకపడుకూర్మి
సతులకోర్కి దీర్పఁ జాలి యపుడు

హరియు హరియుఁ బోరి రన్యోన్యజయకాంక్ష
నసుర జీవితాపహాశుగముల. 23

(వ్యా) వేల్పుబ్రమానియందున్ - కల్పతరువునందు; వేడుకపడు - ఆశపడు; కూర్మిసతుల-ప్రియభార్యలయుక్క; కోర్కిన్-అపేక్షను; తీర్పన్ చాలి-నెఱవేర్చుటకుఁ బ్రబయత్నించి; హరియున్, హరియున్-కృష్ణుఁడును, ఇంద్రుఁడును; అన్యోన్యజయకాంక్షన్-ఒండొరుల గెలుపవలయునను నాసతో; అసురజీవితాపహాశుగములన్ — అసుర-రాక్షసులయొక్క; జీవిత-ప్రాణులను; అపహ-నశింపఁజేయు; ఆశుగములన్-బాణముల చేత; పోరిరి-యుద్ధముచేసిరి. హరి-ఇంద్రుఁడు.

"యమానిలేంద్రచంద్రార్కవిష్ణుసింహాంశువాజిషు, శుకాహికపిభేకేషు హరిర్నాకపిలే బ్రిషు-" అని యమరుఁడు.

ఈపద్యమునందు యుద్ధముచేయు నిరువురకును నొక్కటే పేరును వారిరువురకును యుద్ధముసేయుటకుఁ గారణమును నొక్కటిగాను వారొండొరులమీదఁ బ్రయోగించు బాణము లొకేగుణము కలవిగాను నుండునట్లు కవి చమత్కారముగాఁ జెప్పినాఁడు.

క. మురహర బలహరు లి ట్లొం
డొరుతూపులఁ గప్పఁబడుట నొదవించిరి త
మ్మిరువురఁ గనుఁగొనఁ దివిరెడు
గరుడోరగముఖకోరికకు విఘ్నంబుల్. 24

(వ్యా) తివిరెడు-ప్రయత్నపడు;విఘ్నంబుల్, ఒదవించిరి అనియన్వయము.

అనఁగాఁ గృష్ణుఁడును నింద్రుడుఁను బరస్పర బాణములచేఁ గప్పఁబడుటవలన గరుడోరగాదు లగు ఖచరులకుఁ గానబడరైరని భావము.

అలంకారము—పర్యాయోక్తి.

చ. అలుఁగుల దట్ట మై పొడము నగ్నికణంబులు సోఁకి పైగఱు
ల్వాలిసియుఁ దొంటివేగ ముడివోక క్రమంబున నొండొకంటిఁ బిం
జలు గొని త్రోచికొంచు శరసంఘ లక్ష్యము దాఁకు విస్మితా
ఖిలసురసిద్ధసాధ్యముగఁ గృష్ణుఁడు జిష్ణుఁడు బోర నయ్యెడన్. 25

(వ్యా) అలుఁగులన్ - బాణములచేత; పైగఱుల్ - పైభాగమునం దుండు పెక్కులు; పొలిసియున్-నశించినను; ఉడివోక - నశింపక; పింజలుగొని - గుంపులై; త్రోచికొంచున్-వీఱుచు; లక్ష్యము-గుఱిని; విస్మితా.....సాధ్యముగన్ — విస్మిత -

ఆశ్చర్యము నొందింపఁబడిన; అఖిల-సమస్తమైన; సురసిద్ధసాధ్యముగన్ - సురలు సిద్ధులు సాధ్యులు కలుగునట్లుగా; జిష్ణుఁడు-ఇంద్రుఁడు; "జిష్ణుర్లేఖర్ష భ శ్మక్రుఃʺ అని యమరుఁడు.

తే. ఘోరముగ మింటఁ బందిరిగొని జగంబు
నంధముగఁ జేయు నిరువుర యంపగములు
నొండొకటి దాఁకి క్రొమ్మంట లొదవి తామ
చూర్ణ మై పోవ ముద మయ్యెఁ జూపఱకును. 26

(వ్యా) మింటన్-ఆకాశమునందు; పందిరిగొని-పందిరివలెఁ గప్పి; చూపఱకును-చూచువారికి; ఇది నిత్యబహువచనాంతము.

క. అలనాఁటినన్ను మఱచితె
నిలు నిలుమీ తగినయాజ్ఞ నీ కిదె యనుచుం
బులుఁగులఱేని మహేంద్రుం
డలుఁగులపెనుగూఁటఁ జిక్కునట్లుగ నేసెన్. 27

(వ్యా) అలనాఁటి నన్నన్-ఆనాఁడు నీతో యుద్ధముచేసిన నన్ను; అనఁగా నమృతహరణకాలమందని భావము; ఆజ్ఞ-శిక్ష; అలుఁగులపెనుగూఁటన్ - బాణములచే నేర్పడిన గొప్పగూఁడునందు; అనఁగా గూఁడువలె నేర్పడునట్లుగా బాణములను ప్రయోగించి యని భావము.

పక్షులు గూఁట నడంగుట స్వభావముగావున దేవేంద్రు డీపక్షీంద్రమును బాణములగూఁటియందుఁ జిక్కించెనని భావము.

అలంకారము—పరికరము.

మ. అలుకం గంసవిభేది నందకముచే నయ్యస్త్రము ల్గించి వే
బలుదూపు ల్దృఢముష్టిఁ గూర్చి బలభిద్భద్రేభకుంభంబు ప్ర
క్కలు గా నేసిన బోరునం దొరగె ముక్తాశ్రేణి పై పై హిమా
చలశృంగావతరన్నభశ్చరధునీచంచత్ప్రవాహోకృతిన్. 28

(వ్యా) ముక్తాశ్రేణీ-ముత్యములవరుసలు; హిమా... కృతిన్—హిమాచల శృంగ-హిమవంతము శిఖరమునుండి; అవతరత్-జాఱుచున్న; నభశ్చరధునీ-ఆకాశగంగ

యొక్క; చంచత్-జరగుచున్న (జాఱుచున్న); ప్రవాహాకృతిన్-వెల్లువయోయనునట్లు; పైపైన్-మీఁదుమీఁదుగా; బోరునన్-బో రను శబ్దముచేయుచు; జల్లని యని భావము; తొరఁగెన్-స్రవించెను; జాఱెను.

అలంకారము—ఉత్ప్రేక్ష.

చ. ఇతని కితండె సాటి యగు నీతని కీతఁడె సాటి వచ్చు నొం
డ్లితరులు వీరిఁ బోలఁగలరే యను చారణసిద్ధసాధ్యసం
స్తుతులు సెలంగె నా రణము చూచి రణాశనమౌని నింగిపైఁ
గుతుకరసాతిరేకమునఁ గుంచియ వీచి నటించె నయ్యెడన్. 29

(వ్యా) ఒండ్లు-అన్యులు; ఒడ్లనియు-రూపాంతరము; రణాశనమౌని-నారద ముసీంద్రుఁడు; కుంచియ-నెమలియీఁకలకట్టను; వీచి-ఎగురవైచి.

అలంకారము-అన్వయము.

సీ. కినిసి బిడౌజుఁ డాగ్నే యాస్త్ర మడరింప
నది శార్ఙ్గతేజంబునందు డిందెఁ
గనలి వృద్ధశ్రవుం డనిలాస్త్ర మేసిన
నది యదూద్వహునూర్పునందు డిందె
నలిగి బలారి సౌరాస్త్రంబు నిగిడింప
నది శౌరివలచూడ్కియందు డిందె
నడరి యింద్రుండు బ్రహ్మాస్త్రంబు పయికొల్ప
నది మురాంతకునాభియందు డిందెఁ

ఆ. బాకదమనము క్తపాశుపతాస్త్రంబు
హరినిజార్ధతనువునందు డిందె
నేమి సేయవచ్చు నీశ్వరుం డఖిలాత్మఁ
డతని గెల్వఁ దనకు నలవి యగునె. 30

(వ్యా) బిడౌజుఁడు-ఇంద్రుఁడు; 'బిడౌజాః పాకశాసనః' అని యమరుఁడు; ఉడరింపన్-ప్రయోగింపఁగా; డిందెన్ - అణఁగెను; ఐక్యమయ్యెను; వృద్ధశ్రవుండు -

ఇంద్రుఁడు, 'వృద్ధశ్రవా శ్శునాసీరః పురుహూతః పురందరః' అని యమరుఁడు; పాక దమన-ఇంద్రుఁడు.

కృష్ణుఁడు సర్వదేవాత్మకుఁడగుటచే నింద్రుఁడు ప్రయోగించిన యాగ్నేయాస్త్రము కృష్ణుని తేజంబునందును, వాయవ్యాస్త్ర మతనిశ్వాసవాయువునందును, సౌరాస్త్ర మతనిదక్షిణనయనమందును, బ్రహ్మాస్త్ర మతనినాభికమలమునందును, పాశుపతాస్త్ర మతనియర్ధశరీరమునందును నైక్య మయ్యె నని భావము. ఆయావస్తువు లాయాచోటులఁ జేరెనని తాత్పర్యము.

(వి) హరిహరుల కభేద మనియు హరిహరశబ్దవాచ్యుఁ డగుదేవుఁ డొకఁడే యనియుఁ బురాణములు నుడువుచున్నవి.

'పరమాత్మా వ్యవస్థితఃసబ్రహ్మశివస్సహరిస్సేంద్రస్సోక్షరఃపమస్స్వరాట్'

—అని నారాయణీయము.

'భవానహంచ విశ్వాత్మ న్నేక మేవహి కారణమ్
జగతోఽస్య జగత్యర్థే భేదేనావాం వ్యవస్థితా
త్వయా యదభయం దత్తం తద్ద త్తమఖిలం మయా
మత్తో విభిన్న మాత్మానం ద్రష్టుం నార్హ సి శంకర
యోహం సత్వం జగ చ్చేదం సదేవాసురమానుషమ్
అవిద్యా మోహితాత్మానః పురుషాభిన్నదర్శినః'

—ఆని విష్ణుపురాణము.

ఇది విష్ణువు శివునితోఁ జెప్పిన వాక్యము.

'విష్ణోరన్యంతు పశ్యంతి యే మాం బ్రహ్మాణ మేవచ
కుతర్కమతయో మూఢాః పచ్యంతే నరకేష్వధః'

—ఆని భవిష్యత్పురాణము.

'అహంత్వం సర్వగోదేవ త్వమే వాహం జనార్దన
ఆవయోరం తరంనాస్తి శబ్దై రర్థై ర్జగత్సతే
నామాని తవ గోవింద యానిలోకే మహంతిచ
తాన్యేవ మమనామాని నాత్రకార్యావిచారణా
త్వ దుపాసా జగన్నాథ సైవాస్తు మమ గోపతే
యశ్చత్వాం ద్విష తే గోపసమాం ద్వేష్టి న సంశయః.'

—అని హరివంశము. అ. 278.

(ఇది శివుఁడు కృష్ణునితోఁ జెప్పిన వాక్యము)

'ఏకో మూర్తిస్త్రయో దేవా రుద్రవిష్ణుపితామహాఃరుద్రస్య పరమో విష్ణుః విష్ణోశ్చ పరమ శ్శివఃపేకఏవ ద్విధాభూతే లోకేచరతి నిత్యశఃనవినా శంకరం విష్ణు ర్నవినా కేశవం శివఃతస్మాదేకత్వ మాయాతౌ రుద్రో పేంద్రౌతు తౌపురా"

—అని హరివంశము. అ 184

చ. తటి గొని యంతలోన మధుదైత్యహరుండు మహేంద్రుశింజినిం
గొఅనెలతూపునం దునిమి క్రూరతరం బగుభల్ల మొక్కట
న్నటికినఁ గూలెఁ దద్ఘనఘనాఘనకల్పిత మైనచెక్కియం
బొఅలుచు నోరు గాలి మొద లూడఁగఁ గూలెడు భ్రూనికై వడిన్. 31

(వ్యా) తటిగొని-సమయము చూచి; శింజినిన్-వింటివారిని; కొఅనెల తూపునన్-అర్ధచంద్రబాణముచేత; ఒక్కటన్-ఒకదానిచేత; ఒఅలుచున్ - శబ్దించుచు; ఓరుగాలిన్-ఝంఝూవాతముచేత; మొదలూఁడఁగన్ - వేళ్ళూడునట్లు.

అలంకారము - ఉపమ.

శా. భుగ్నభ్రూకుటిదుర్ముఖుం డగుచు నాస్ఫోటించుచు న్లోనిరో
షాగ్నిజ్వాలలు బాహ్యనిర్గతము లైన ట్లుత్కటారుణ్య ని
ర్మగ్నం బై కనుపట్టులోచనసహస్రం బొప్ప మౌర్వీలతా
భగ్నంబై నశరాసము న్విడిచి జంభద్వేషి యత్యుగ్రత. 32

(వ్యా) జంభద్వేషి-ఇంద్రుఁడు; భుగ్నభ్రూకుటిదుర్ముఖుం డగుచున్ -ముడివడిన కనుబొమలచేత వికృతమైనమోము కలవాఁడగుచు; ఆస్ఫోటించుచున్-అప్పుడుచుచు; బాహ్యనిర్గతము లైనట్లు-వెలుపటికి వెలువడివచ్చినవిధమున; ఉత్కటా..... నిర్మగ్నంబై —ఉత్కట-అధికమగు; ఆరుణ్య-రక్తవర్ణమునందు; నిర్మగ్నంబై-తడిసినదై; మౌర్వీలతాభగ్నంబైన-అల్లెత్రాడు తెగిన; శరాసమున్-వింటిని.

ఈపద్యమున రౌద్రరసము వర్ణింపఁబడినది; వృత్తి యారభటి.

చ. కులవసుధాధరావలికిఁ గుంటితనం బొదవించె నెద్ది యా
బలితపుఁగైదువుం గొని సుపర్వకులాగ్రణి వేయుఁగన్నులం

దలకొని కౌస్తుభస్తబకితం బగుశౌరియురంబు సూచిన
జ్జలజదళోదరోదకముచాడ్పున నల్లలనాడె లోకముల్. 33

(వ్యా) కుంటితనంబు-తక్కువపాటు; హైన్యము; కైదువ-ఆయుధమును (వజ్రాయుధమునమట); తఁకొని-పూని; కౌస్తుభస్త బకితంబగు-కౌస్తుభమణివే నలంకృత మగు; జలజదళో దరోదకముచాడ్పున-తామరాకుపై నీటివలె; అల్లలనాడెన్-గడగడ వణఁకెను.

ఉ. వీఁడ వౌదు దీనిబలుప్రేటున కోరిచి నిల్చి తేని యం
భోరుహనాభ యంచు సురపుంగవుఁ డప్పుడు లోకభీకరా
కారత నిల్చి భీతిపరికంపితు లై సుర లూహ లేది హా
హారవము ల్ఘటింపఁ గులిశాయుధరాజముఁ బూఁచి వైచినఁ. 34

(వ్యా) ఊహ లేది-తలంపులు నశించి, (మనంబుల నేమియుఁదోఁపక యని భావము); పూఁచి-ధరించి; పూనుధాతువు ప్రేరణార్థకరూపము; పూనిచి; పూంచి, పూన్చి యని రూపాంతరములు.

(మహాప్రస్గ్ధర.)

శతధారాజాయమానజ్వలనముఖశిఖాచ్ఛాదితాభ్రస్థలం బై
వితతాభీలధ్వనిశ్రీవిలసనబధిరోద్విగ్నదిగ్వారణం బై
కృతలోకాలోకముఖ్యాఖిలగిరిచలనక్షిప్తభూమండలం బై
పతయాళుదాత్తప్రకరఖరకరోపమ్య మై యేగుదేరఁ. 35

(వ్యా) శతధారా.....స్థలంబై —శతధారా - నూఱుంచులనుండి; జాయమాన-పుట్టుచున్న; జ్వలనముఖ-అగ్నిముఖములయొక్క; శిఖా-జ్వాలలచేఁ; ఆచ్ఛాదిత-కప్పఁబడిన; అభ్రస్థలఁబై - ఆకాశప్రదేశముఁగలదియై; అనంగా వజ్రాయుధము నూఱుంచులనుండి యగ్నిజ్వాలలు వొడమి యా కాశప్రదేశంబు నిండె నని భావము;

వితతా...వారణంబై —వితత-విస్తారమైన (అధికమైన); ఆభీల-భయంకరమైన ధ్వనిశ్రీ-శబ్దసంప త్తియొక్క; విలసన-వ్యాప్తిచేత; బధిర-చెవుడైన; ఉద్విగ్న-కలఁత నొందిన; దిగ్వారణఁబై-దిగ్గజములు గలదియై; అనఁగా నీవజ్రాయుధము వచ్చునపుడు పుట్టిన భయంకరమగు శబ్దములచేత దిగ్గజములు చెవు లవిసి భయపడె నని భావము;

కృత.....మండలంబై —కృత-చేయఁబడిన; లోకాలోకముఖ్య; -చక్రవాళ పర్వతము మొదలగు; అఖిల-సమస్తమైన; గిరి-కొండలయొక్క; చలన-కదలుటలచేత; క్షిప్త-ఎగఁద్రోయఁబడిన; భూమండలంబై -ధవనితలము గఅదియై; అనఁగా నీవజ్రాయుధము వచ్చువేగముచేతఁ జక్రవాళము మొదలగు పర్వతములు కదలుటచే నేలలు పైకుబ్బె నని భావము;

పతయాళు ...పమ్యమై—పతయాళు -పడెడుస్వభావము గల; అనఁగాఁ బడుచున్న; ద్వాదశాత్మప్రకర -సూర్యులసమూహములయొక్క; ద్వాదశాత్మ -సూర్యుఁడు, 'సూరసూర్యార్యమాదిత్య ద్వాదశాత్మదివాకరాఃʼ అని యమరుఁడు; 'ప్రకరʼ అని చెప్పుటచేఁ బన్నిద్దఱుసూర్యు లని భావము; ఖర-తీక్ష్ణములైన; కర-కిరణములు; ఔపమ్యమై-ఉపమానముగాఁ గలది యై: అనఁగా నీవజ్రాయుధము ద్వాదశాదిత్యుల ప్రచండ కిరణములవలె నతితీక్ష్ణమై యొప్పెనని భావము; ఏగుదేరన్-రాంగా· ఇది మహాస్రగ్ధరావృత్తము. ప్రతిపాదమునకును స. త. త. న స. ర. ర. గ. గణములును దొమ్మిదవ పదునాఱవ యక్షరములు యతిస్థానములును గలది.

ఈపద్యమునందును నారభటివృత్తిని రౌద్రరసము వర్ణింపఁబడినది.

## కృష్ణునిజయము

మ. కని నెమ్మోమునఁ బిన్న నవ్వు దొలఁకం గంసారి నిశ్శంకఁ దా
ర్క్ష్యుని నడ్డంబుగ ద్రిప్పి వేగ రవితేజోదుస్సహాస్ఫూర్తిమైఁ
దను డాయ న్మతకోటిఁ గేలి శతపత్త్రిక్రీడఁ బట్టెం గటా
క్షనిరీక్షాగతి నందకత్సరుకిణాంకం బైనహస్తంబునఁ. 36

(వ్యా) దొలఁకన్-ప్రకాశింపఁగా; రవి....స్ఫూర్తిమైఁ—రవి తేజస్-సూర్యప్రకాశమువలె, దుస్సహస్ఫూర్తిమైన్ -సహింపఁగూడని ప్రకాశముతో; తను డాయఁ -తన చెంతకు రాఁగా; 'శతకోటిన్ -శతకోటి స్స్వారుశ్మంబో దంభోళిరశనిర్వ్యయోఃʼ అని యమరుఁడు; వజ్రాయుధమును;(నూఱంచులు గలదని వ్యుత్పత్త్యర్థము) కటాక్షనిరీక్షాగతిన్ -క్రేగంటిచూపుతో; నంద.....కంబైన—నందక -నందకిమను తనకత్తియొక్క; త్సరు-పిడిచేత; పిడిని బట్టుటచేత నని భావము; 'త్సరుఃఖడ్గాదిముష్టౌ స్యాత్, అని యమరుఁడు; కిణాంకంబైన-కాయలుకాచి గుఱుతులుగానేర్పడిన; హస్తంబునన్-చేతితో; కేళిశతపత్రక్రీడన్-విలాసార్థమగు తామరనునలె; పట్టెన్- గ్రహించెను.

సీ. తలలు వీడంగ విద్యాధరు ల్బఱచిరి
గగ్గులకాఁడై రి ఖచరవరులు
చట్టుపైపోఁక లై చనిరి గంధర్వులు
గరుడులు పంచబంగాళ మైరి
కన్నది గతి గాఁగఁ గిన్నరు లరిగిరి
పన్న గేంద్రులు పటాపంచ లై రి
పోయినపోక లై పోయిరి సిద్ధులు
దిక్కా మొకము లై రి దిగధిపతులు

తే. హరిహయత్రాణ నాయత్తు లగుచు వచ్చి
మునులు సంప్రార్థనావచోముఖరు లై రి
పూని తనమీఁద వచ్చుదంభోళి నిట్లు
పంకజోదరుఁ డొడిసి చేపట్టుటయును. 37

(వ్యా) తలలు-ఇచ్చట వెంద్రుకలనిభావము; వీడంగన్ -విరియఁగా; గగ్గుల కాడై రి-గగ్గులకాడువంటి వారై రి; అనఁగా నిస్సారులై నలుదెసలఁ బఱచిరని భావము, గగ్గులకాడు-ధాన్యమురాల్చినకంకులసమూహము; (గగ్గి-కంకి, కాడు-సమూహము); చట్టు పైపోఁకలై -బండమీఁద వేసినవక్కలవలె నలువలంకులఁ బరువిడరని భావము, పంచ బఁగాళమైరి-మాయమైరి; కన్నది గతిగాఁగన్ -పట్టినధ్రోవగా; పటాపంచలై రి -చెదరి పరుగిడిరి; పోయినపోకలై - ఇచ్చకువచ్చినట్లు: దిక్కా-మొకములై రి-దిగంతముల కుఁబాఱిరి; హరిహయ...యత్తులగుచు-హరిహయ-ఇంద్రుని; త్రాణన-కాపాడుటయందు; ఆయత్తులగుచున్-సిద్ధపడినవారై ; (అనఁగాఁ బ్రయత్నించివా రనుట); సంప్రార్థనా వచోముఖరు లై రి-వేడికోలుమాటలను బలికిరి; దఁభోళి-వజ్రాయుధమును

ఉ. ముందల వట్టినట్లు తనముఖ్యతరాస్త్రము గొన్న దేవకీ
నందనుఁ జూచి సాధ్వసము నానయుఁ బ్రగ్మ్మఁ గరీంద్రు డిగ్గి సం
క్రందనుఁ డోముకుంద మురఘస్మర యే నపరాధి నంచు వే
ముందఱ వచ్చి సాఁగఁబడి మ్రొక్కిన శౌరి కృపార్ద్రచిత్తుఁ డై . 38

(వ్యా) ముందల-నడునెత్తిని; సాధ్వసమున్ -భయమును; నానయున్-సిగ్గును; సంక్రందనుఁడు—ఇంద్రుఁడు; మురఘస్మర—మురారి;—అబ్బినచో సిగయు నబ్బని చోఁ గాళ్లను బట్టుట యందఱికిని సహజముకదా.

ఉ. లెమ్మ సురేంద్ర నీవలన లే దొకతప్పును నీమఱంద లీ
కొమ్మ వదాన్యభూరువామునఁ గోరినఁ దెచ్చితిఁ గాని కొమ్మ నీ
సొ మ్మని వజ్ర మిచ్చి మధుసూదనుఁ డా తరు వీఁ దలంచినం
గ్రమ్మఱ క్రమ్మొక్కి వాసవుఁడు కందళితప్రమదాంతరంగుఁ డై. 39

(వా) వదాన్యభూరుహము—ఈవులక్రమాను -(వదాన్యము-కోరిక): కల్ప వృక్షము.

ఉ. సొ మ్మన నెద్ది యే ననఁగ సొమ్మున కెవ్వఁడఁ గర్త వీవు నీ
సొ మ్మఖిలప్రపంచమును శూరకులంబు నలంకరించు నీ
వమ్మహి నుండునంతకు ననన్యదురాపము పారిజాతభూ
జమ్మును నుండు నన్న వికసన్ముఖుఁ డై హరి వీడుకొల్పుచున్. 40

(వ్యా) నీ వమ్మహి నుండునంతకున్—నీ వాభూలోకమున నుండునందాఁక; 'ఉండునంతవఱ'కనునర్థమందుఁ బ్రాచీనకవులు 'వఱక'ను, ప్రత్యమునుపయోగింపక 'మఁడునఁతకు, ననియే ప్రయోగించుచువచ్చిరి; కవి తయమువారిగ్రంథములందును నితరప్రాచీనప్రామాణికగ్రంథములను 'వఱ'కను శబ్ద మీయర్థమున మృగ్యము;అనన్య దురాపము—ఇతరులకుఁ బొంద నలవికానిది.

శా. గంధర్వోరగసిద్ధసాధ్యవరులం గారుణ్యనదృష్టిక్రియా
సంధానంబున వీడుకొల్పి సురభూజంబు న్నతి న్వావహన
స్కంధాగ్రంబున నుంచి విక్రమకళాసంలబ్ధతత్ప్రేయసీ
సంధాసిద్ధిఁ గృతార్థుఁ డై మఱలె నిచ్చ న్వేడ్క లుప్పొంగఁగన్. 41

(వ్యా) కారుణ్యదృష్టిక్రియాసంధానంబునన్—కారుణ్య-దయతోడి; దృష్టి క్రియా-చూచుకార్యముయొక్క; సంధానంబునన్—కూడికతో; అనఁగాఁ గరుణయొల యుచూడ్కులం జూచుచు; విడుకొల్పి-పంపి; స్కంధాగ్రంబునన్—మూఁపుమీఁద; విక్రమ.....సిద్ధిన్—విక్రమనళా - శౌర్యచాతుర్యముచేత; సంలబ్ధ - పొందఁబడిన; తత్ప్రేయసి-తనభార్యయగు నా సత్యభామయొక్క; సంధా-ప్రతిజ్ఞయొక్క; సిద్ధిన్-నెఱవేఱుట చేత,

ఉ. వాసవుతోడి కయ్యమునవార్తలు సెప్పుచు మోముఁదమ్మి ను
ల్లాసము మందహాసముఁ దొలకఁగ వేలుపుప్రమానిపూవులం

జేసినసొమ్ము లంగములఁ జేర్చి వధూమణి నాదరించుచుఁ
వాసుకిభోగతల్పుఁడు సువర్ణగిరీంద్రము దాఁకొఁ జయ్యనఁ. 42

(వ్యా) కయ్యమునవా ర్తలు-యుద్ధమునందలివార్తలు; సప్తమీతత్పురుషము నంచుఁ గొన్నియెడల నవగ్రహకం బగు; ఉదాహరణము.

క. అలయు నెడ డయ్యు నెడనాఁ, కలియుఁ దృషయునైన యెడలఁ గడుకొని ధరణీ
తలనాథ వురుషునకు ని, మ్మిల భార్యయ పాచుఁ జిత్తమునదుఃఖంబుల్.

—భారతము, ఆరణ్యపర్వము.

## కృష్ణుఁడు నిజనగరంబుఁ జేరుట

చ. కనకగిరీంద్రముం గడచి గ్రక్కున రైవతకాద్రిపాంత ని
ల్చినయదువృష్ణిభోజనృపసింహులు సేనలతోడఁ దన్నెదు
ర్కొన నగరంబుఁ జొచ్చె మణిగోపురసంస్థితపౌరభామినీ
జనములు సేసము తెమలు సల్ఁగ నులసితాంతరంగుఁడై. 43

(వ్యా) సేసముత్తెములు-శోభనాక్షత లగు ముత్యములను.

తే. పురబహిర్ద్వారములు దాఁటి భుజగశాయి
రాజమార్గంబు దటీయ హేరాళ మగుచు
బుగులుకొనియెను నామోదపూర్వకములు
పారిజాతమహీజాతపరిమళములు. 44

(వ్యా) హేరాళమగుచున్—విస్తారమై; బుగులుకొనియెన్-క్రమ్మకొనెను; ఆమోదపూర్వకములు-సంతోషమును మున్నుగాఁ గలవి; జనులకు సంతోషము గలిగించునపి యని భావము.

ఆమోదపూర్వకము లనుటకంటె 'బుగులుకొనియె ననాఘ్రాతపూర్వము లగు'నని యుండిన నింతకుమున్ను వాసనచూడఁబడనివైన యని సరసార్థము నిచ్చును.

అయినను నిటు లేపుస్తకమునందును గానంబడదు.

ఉ. ఆమహిజాతముం గనినయంతటిలో ధనధాన్యరాశితో
సామజఘోటికామహితశాలలతో మణిసౌధపంక్తితో

గోమహిషతాంగభటకోటులతో మణిభూషణాలితోఁ
దామరతంపరై తనరెఁ దత్పురిఁ గింపచగేహవాటికల్. 45

(వ్యా) కనినయంతటిలోన్-కన్నంతమాత్రముననే; అనఁగా చూమనప్పుడే; కింపచ గేహవాటికల్-దరిద్రులయొక్క యిండ్లవరుసలు; సామజ-ఏనుఁగులు; మోటి కా-గుఱ్ఱములు; వీనిచేత; మహిత-కొనియాడఁబడిన; శాలలన్-స్థానములతో; తామర తంపరై-తామరతీఁగవలె విస్తారముగా నల్లుకొని, (సంపూర్ణ మై యని భావము); తనరెన్-ఒప్పెను

మ. బెరసె న్మేన నిగిడ్చినట్లు వళు లుబ్బె న్దుర్బలాంగంబు లం
కురము ల్మూపె రదంబు లంభ్రఘులవడంకు ల్దీఱె వాలారు లై
కరజంబు ల్సిగిరించెఁ గేళవితతు ల్లప్పారె వృద్ధాలికిఁ
మరలం బ్రాయము వచ్చెఁ దత్తరుచలన్మందానిలాసంగతిఁ. 46

(వ్యా) తత్తరు...సంగతిన్—తత్తరు-ఆకల్పవృక్షముయొక్క; చలత్-కద లుచున్న; మందానిల-మందమారుతముయొక్క; ఆసంగతిన్-అంతటను గూడుటచేత; వృద్ధాలికిన్-ముదుసళుల సమూహంబులకు; మేనన్-శరీరమునందు; నిగిడ్చినట్లు-నిక్క పొడిచినట్టు; వళులు-ముడుతలు; బెరసెన్-కూడెను; రదంబులు-దంతములు, అంకుర ములూపెన్-మరల మొలచెను; తీఱెన్-వదలెను, వాలారులై - నిడుదలై, కరజం బుల్-గోళ్ళు, కప్పారెఁ-నల్ల నయ్యెను; (ఇల్లు); మరలన్, ప్రాయమువచ్చెను.

క. విన నేర్చిరి బధిరులు గనుఁ
గొన నేర్చిరి యంధకులు లఘుత్వము మీఱఁ
జన నేర్చిరి వికలాంగకు
లనిమిషతరుకుసుమసౌరభావేశమునఁ. 47

(వ్యా) బధిరులు-చెవిటివారు; వికలాంగకులు-కురూపులు; లఘుత్వము మీఱిన్-లాఘవముతో; సౌరభావేశమునన్-వాసనయొక్క చేరిక చేత.

క. విస్మయముగ నీగతి మురఁ
ఘస్మరుఁడు నికేతనప్రఘూణమున భుజం
గస్మయహారవాహము డిగి
సస్మితముఖుఁ డగుచు నరిగె సమ్మోదమునఁ. 48

**(వ్యా) నికేతనప్రఘాణమునన్ - ఇంటిముంగలియందు; 'ప్రఘాణ ప్రఘణా లిందా బహిర్ద్వారప్రకోష్ఠకే' అని యమరుఁడు; భుజంగస్మయహరవాహము-భుజంగస్మయ-పాములయొక్క గర్వమును; హర-హరించిన గరుడుఁడను; వాహమున్-వాహనమును.**

సీ. వరభక్తి దేవకీ వసుదేవులకు మ్రొక్కి
బలభద్రునకు నట్ల ప్రణతి చేసి
గురు పురోహిత బంధుకోటికి వినయంబు
గావించి మిత్రులఁ గౌఁగిలించి
సుత సోదరామాత్యతతి నతు ల్గయికొని
యాప్తవర్గంబుల నాదరించి
గారవంబునఁ బెక్కుగతుల మన్నించుచు
వినతాతనూభవు వీడుకొలిపి
తే. ప్రేయసియుఁ దానుఁ గూడి తదీయమంది
రమున కేగి సుఖలాపరచన మెఱయఁ
బ్రతిన వచ్చెఁ గదా యిదె పారిజాత
మనుచు నర్పింప నద్దేవి హర్ష మంది, 49

**(వ్యా) మన్నించుచున్-ఆదరించుచు; ప్రతిన నచ్చెఁగదా-ప్రతిజ్ఞ నెఱవేఱినది కదా.**

## పారిజాతము నారామములోఁ బ్రతిష్ఠించుట

తే. ప్రాణవిభుఁ బెక్కుమాఱులు ప్రస్తుతించి
మందిరారామవాటికామధ్యసీమ
దివిజభూమీరుహంబుఁ బ్రతిష్ఠసేసి
యర్ఘ్యపూజన మొనరించె ననుదినంబు.

**సుగమము.**

చ. సతు లఁట ప్రాణనాథు లఁట సారెకు నైక్యము లైన మోహసం
గతు లఁట యేమి సెప్ప బలభుస్మరుఁ బోర జయించి కల్పక

క్షితిరుహము న్ని జేశ్వరికిఁ గృష్ణుఁడు దా నిటఁ దెచ్చె నంచు సం
స్తుతు లొనరించి రొండొరులతో సవతు ల్పదియాఱువేవురున్, 51

కుగమము.

సీ. విరివిగా నొకవేళఁ బెరిగి వీటికి నెల్ల
నిజశీతలచ్ఛాయ నిగుడఁ జేయుఁ
బిన్నగా నొకవేళఁ బెనుప్రేలియంత యై
చూడ్కుల కెంతయు వేడ్క సేయు
వింతగా నొకవేళ వివిధభూరుహపుష్ప
సురభిగంధంబుల సోడుముట్టు
వేర్వేఱ నొకవేళ వికచకాంచనరత్న
పరిపక్వఫలములఁ బరిణమించు

తే. నభిలషించినరూపంబు నభినయించు
నుల్లమునఁ గోరుకోరిక లెల్ల నొసఁగు
సత్యభామాగృహారామ నిత్యమైన
పారిజాతంబు విస్మయాపాది యగుచు.

(వ్యా) సోడుముట్ట-బ్రహ్మరంధ్రమును దాఁకఁను.

## నా ర దా గ మ న ము

వ. ఇవ్విధంబున నభీష్టఫలసిద్ధిసంతోషితస్వాంతులును నిఖిలలోకైకసం
స్తూయమానమహామహిమోదాత్తులునై నిరంతరసౌఖ్యవర్ధిష్ణులగు నా సత్యా
కృష్ణులను జూచువేడుకఁ గమ్మ నొక్కనాఁడు నిజ తనుప్రభాప్రభావా
పహసిత శారదనీరదుం డగు నారదుం డరుగుదెంచి యాదంపతులు సేయు
సత్కారంబుల బరితుష్టి నొంది సుఖోపవిష్టుం డై యిష్టాలాపసమయంబున
నుల్లసితముఖారవిందుం డగుచు నయ్యిందువదనం గనుంగొని 53

(వ్యా) ఉదాత్తుఁ-గొప్పవారు; నిజ.....దుండగు—నిజతనుప్రభా - తన
దేహకాంతియొక్క; ప్రభావ-మహిమచేఁ; అపహసిత-గేలిసేయఁబడిన (తిరస్కరిం

పఁబడిన యమృత); కాఁదనీరదుండగు-శరత్కాలమేఘము గలవాఁడగు; అనఁగా శరత్కాలమేఘమువలె ధవళశరీరుం డనుట.

తే. హేమనిభగాత్రి నీభాగ్య మేమి చెప్ప
జిష్ణుభూజంబు నీ పెట్టుచెట్టుఁ జేసి
సవతులన కాదు త్రిభువనేశ్వరి యనంగఁ
బొలుచు పౌలోమి గెలిచితి వలఘుమహిమ. 54

(వ్యా) హేమనిభగాత్రి-బంగారుతో సమానమైన దేహకాంతి కలదానా; జిష్ణు-ఇంద్రుని; నీపెట్టుచెట్టఁ-నీవు నాఁటిన వృక్షముగా; పౌలోమి-శచీదేవిని.

## పుణ్యకవ్రిత ము

చ. అతులిత భావకీనమహిమాతిశయోచిత మైన పుణ్యక
వ్రిత మొనరింపఁగావలయు వారిజలోచన నీవు నయ్యురం
ధతియును గౌరియు న్మచియుఁ దత్పరబుద్ధి నొనర్చువేళఁ జూ
చితి మును తద్విధం బెఱుఁగ జెప్పెద నే నిపు డానుపూర్విగన్. 55

(వ్యా) అతులిత.....యోచితమైన; అతులిత-నిరుపమానమైన; భావకీన-నీయొక్క; మహిమాతిశయ-వైభవాధిక్యమునకు; ఉచితమైన-తగిన; పుణ్యకవ్రితము-పుణ్యకమను పేరుగలవ్రతము; వ్రతము-చాఁడియఁదగిన కార్యమునందు నియతసంకల్పము; నీ వొనరింపఁగావలయునని యన్వయము; తత్పరబుద్ధి-శ్రద్ధతో; అనుపూర్విగ-క్రమముగా; వతివ్రితంగు నుత్తమసతులకుఁ బుణ్యఫలము గలుగుటచే నిదిపుణ్యకవ్రిత మనంబడును.

'కర్మణా మనసా వాచా యతిం నాతిచరంతి యాః
తాసాం పుణ్యఫలం సౌమ్యే పుణ్యైకైః సముదాహృతమ్'
అని హరివంశము. అధ్యాయము 187.

చ. చెలచెలవాఁ డొనానియతి స్నాదికిం జని తీర్థ మాడి ని
ర్మలవసనంబు గట్టి సపరత్న విభూషణము ల్ధరించి మై
గలప మలంది క్రొమ్మడిని గమ్మవిరు ల్సపరించి యత్తమా
మలపుగు నాత్మభర్తను నమస్కృతి సేసి తదీయసమ్మతిన్. 56

(వ్యా) తెలతెలవాఱఁ-తూర్పు తెల్లవాఱుచుండఁగా; అనఁగాఁ ప్రాతఃకాలమున; మౌననియతిఁ-మౌననియమముతోడ; తీర్థమాడి-స్నానమాడి; కలువము-చందనాది సుగంధద్రవ్యములు; సవరించి-ధరించి; తదీయసమ్మతిఁ - తర్తయను మతితో.

స్త్రీణాం భర్తయనుజ్ఞ పొందియే వ్రతాదుల నాచరింపవలయుఁ గాని భర్తం యనుమతి లేకున్నను భర్తం కిష్టము కాకున్నను నేవ్రతమును నాచరింఁదగదు. ఉత్తమనతులకు భర్తృశుశ్రూషయే యుత్తమోత్తమఫలిత మనియు నకింకామిత భర్తవ్రదంబనియు స్మృతులుం బురాణములును నుడువుచున్నవి.

'యా నారీ ఖల్వనాజ్ఞాతా భర్త్రా పితృ సుతేనవా
నిష్ఫలం తు భవే త్తస్యా యత్కరోతివ్రతాదికం'

—అని మార్కండేయపురాణము.

'నాస్తి స్త్రీణాం పృథగ్యజ్ఞో న వ్రతం నాప్యుపోషణం
భర్తృశుశ్రూషయై వైతా లోకానిష్టా న్వజింతిహి'

అని స్కాందపురాణము.

ప్రాతస్స్నానవిధిమును గూర్చి—

'ప్రాతస్స్నానం వంశంసింతి దృష్టాదృష్టకరం హి తత్
స్వరవర్ణప్రదం పుంసాం రోగాపస్వేదనాశనం
కండూతృష్ణాపహం ధన్యం పుణ్యం మాయుష్కరం నృణాం
శ్రీకాంతిదం పుష్టికరం మేధాప్రజ్ఞాకరం వరం'

—అని యాశ్వలాయనస్మృతియందును

'ఉత్సాహమేధాసౌభాగ్యరూప సంపత్ప్రవర్తకం
మనఃప్రసన్నతాహేతుః ప్రాతస్స్నానం ప్రశస్యతే
ప్రాతస్స్నానం హరే ర్యాప మపలక్ష్మీం గ్లాని మేవ చ
అశుచిత్వం చ దుస్స్వప్నం తుష్టిం పుష్టిం ప్రయచ్ఛతి'

—అని కాశీఖండమునందుగు

జెప్పఁబడి యున్నది.

'అజ్ఞానా ద్యదివా మోహా ద్రాత్రౌ దుశ్చరితం కృతమ్
ప్రాతస్స్నానేన తత్సర్వం శోధయంతి ద్విజాతియః

అని దక్షస్మృతి;

చ. కువలయనేత్ర తొంటితనకోపము గర్వము మత్సరంబు మా
ని వినయముం బ్రమోదమును నిండి తొలకెడు నెమ్మనంబున
న్నవతులయిండ్ల కెల్ల దొలునాఁడు క్రమంబున నేగి ద్వ్రితో
త్సవమున కామతించి యతిసంభ్రమలీలల దోడితేఁ దగున్. 57

(వా॥) తొంటి-మునుపుండిన; ఆమతించి-పిలిచి.

చ. దినదిన మట్లు తత్పరమతిం బది వేపురు పేరఁటాండ్ర క
ర్చన లొనరించి సారఘనసారసుగంధములు న్విచిత్రనూ
తనపటరత్నభూషణవితానము లిచ్చుచు వేడ్కఁ జైత్రశు
ద్ధనవమి యాదిగా నెల వ్రితం బొనరించినయంతమీఁదటన్. 58

(వా॥) దినదినము-ప్రతిదినము; పేరటాండ్రకు-ముత్తైదువలకు; ఐదువ-ఐదువన్నెలు గంది (వన్నెయనఁగా నిచ్చట నుమంగలియొక్క యలంకారము; మంగళసూత్రము, పసుపు, కుంకుమ, గాజులు, చెవ్వాకు, ఇవి యైదువన్నెలు); ఘనసార-పచ్చకర్పూరము; పట-వస్త్రములు.

మ. పరమాచారధురీణు నధ్యయనసంపన్నున్ సుభాకారు శా
స్త్రరహస్యజ్ఞు విశిష్టవంశిజుఁ బ్రశాంతస్వాంతు నుద్యద్దయా
పరతంత్రు న్వినితాత్మ భూసురవరుం బ్రార్థించి యాచార్యుఁగాఁ
దరళాక్షి నియమింపఁగాఁ దగు వ్రతోద్వాసక్రియావేళకున్. 59

(వా॥) పరమాచారధురీణు-శ్రేష్ఠమైన యాచారసంపత్తి గలవానిని; ఆచార మనఁగా శిష్టులకు సమ్మతమైన శౌచదయాదాక్షిణ్యవినయాది సుగుణములతోఁ గూడిన వర్తనము; అనఁగా శిష్టజనులయొక్క సత్ప్రవర్తనము;

'ఆచారలక్షణో ధర్మ స్సంతశ్చాచారలక్షణాః
సాధూనాంచ యథావృత్త మే తదాచారలక్షణమ్'
'ఆచారః పరమోధర్మః' — అని మహాభారతము-అనుశాసనికపర్వము.

బ్రాహ్మణుడు సాంగములుగా నాలుగువేదములు నధ్యయనము చేసినను నాచార హీనుఁడగునేని యావేదములు వానిం బవిత్రుని జేయఁజాలవు. వాని మరణసమయ మందు తొక్కులువచ్చినపక్షులు గూఁటిని విడిచిపోవునట్లు వానిని వేదములు విడిచి పోవును.

'ఆచారహీనం నపునంతివేదాః యద్యప్యధీతా స్సహషడ్భి రంగైః
ఛందాంస్యేనం మృత్యుకాలే త్యజంతి నీడం శకుంతా ఇవ జాతపక్షాః'

—అని వసిష్ఠుడు చెప్పెను.

అధ్యయనంవన్న-ఆర్థజ్ఞానయుతముగ వేదములఁ జదివినవానిని; ఆర్థ జ్ఞానమావశ్యక మని

'స్థాణురయంభారహరః కిలాభూత్ -అధీత్యవేదం నవిజానాతి యోర్థం-
యోర్థజ్ఞ ఇత్సకలంభద్ర మశ్నుతే'

—అని యాస్కునినిరుక్తమునందుక్తము.

శుభాకారు-అవయవేంద్రియవైకల్యములులేని సురూపవంతుని, అంగాది వికలత్వముగలవాఁ డాచార్యకృత్యములను జెస్సగా సలుపలేడని భావము;

శాస్త్రరహస్యజ్ఞున్-ఆగమములను గర్మప్రయోగములను సమగ్రముగాఁ దెలిసినవానిని; శాస్త్ర మనఁగా బరనిష్ఠితజ్ఞానోత్పాదక మగు వాక్యజాలము; వేదాదులు; (హితజ్ఞానము చేయునది యని యర్థము);

'ప్రవృత్తిర్వా నివృత్తిర్వా నిత్యేన కృతకేనవా
పుంసాం యేనోపదిశ్యేత తచ్ఛాస్త్ర మభిధీయతే'

—అని శాస్త్రలక్షణము-వాచస్పతి మిశ్రుసిద్ధాంతీయందు.

శాస్త్రముఁ దెలిసి కార్యముల నాచరించినచో నటిమతార్థసిద్ధి యగుననియు లేకున్నఁ గలుగదనియు భగవంతుడగు శ్రీకృష్ణుఁ డర్జునుని కుపదేశించెను.

'య శ్శాస్త్రవిధి ముత్సృజ్యవర్తతే కామకారతః
న ససిద్ధిమవాప్నోతి న సుఖం న పరాంగతిం
తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మకర్తు మిహార్హసి'

—అని భగవద్గీత-అధ్యాయము 16.

విశిష్టవంశజుఁ-ఉత్తమకులమందుఁ బుట్టినవానిని; వెంటనే 'భూసురవరుఁ' అని చెప్పియుండుటచే నిక్కడ 'విశిష్టవంశజుఁ' అనఁగా బారంపర్యముగా వచ్చు నుత్తమకులమందు జనితుఁ డని భావము;

ప్రశాంతస్వాంతుఁ - కామక్రోధలోభాదిదోషదూషితముగానిమనస్సు గలవాఁ డును; ఇంద్రియనిగ్రహము గల సత్త్వగుణవిశిష్టుఁడనుట;

'నిద్రాణాం విరయోహ్యేషశమః ప్రాకృత ఉచ్యతే
దమః ప్రకృతిదాంత్వా దేవం విద్వాన్ చ్ఛమం ప్రజేత్'
—అని గౌడపాదీయమాండూక్యోపనిషత్కారిక.

ఉద్యద్దయాపరతంత్రుః-పరమదయాళు సగువాఁడును;

విదితాత్మన్-తెలిసికొనఁబడిన యాత్మస్వరూపము గలవానిని; అనఁగా బ్రహ్మజ్ఞానసంపన్నుని;

'ఆత్మ' యనఁగా బ్రహ్మము;

'తదేతద్బ్రహ్మాపర మనపర మనంతర మబాహ్య
మయమాత్మా బ్రహ్మసర్వానుభూః'

'ఇమేలోకా ఇమేదేవా ఇమేవేదా ఇమాని సర్వాణి
భూతానిదగ్ సర్వం య దయ మాత్మా—
—అని బృహదారణ్యకోపనిషత్తు.

'స ఏషోఽణిమై తదాత్మ్య మిదంసర్వం
తత్సత్య స ఆత్మాత త్త్వ మసి శ్వేతకేతో'
—అని ఛాందోగ్యోపనిషత్తు.

ఆత్మజ్ఞానమునకు ఫలము:—

'అశరీరం శరీరే షనవస్థే ష్వవస్థితమ్
మహాంతం విభు మాత్మానం మత్వాధీరో నశోచతి'
—అని కఠోపనిషత్తు.

'సయోహ వై తత్పమర బ్రహ్మవేద బ్రహ్మైవభవతి'
—అని ముండకోపనిషత్తు.

'బ్రహ్మవి దాప్నోతిపరమ్'
—అని తైత్తిరీయోపనిషత్తు.

'బ్రహ్మసంస్థోఽమృతత్వ మేతి'

'తరతి శోక మాత్మవిత్' అని ఛాందోగ్యోపనిషత్తు.

'సఏష విసుకృతో విదుష్కృతో బ్రహ్మవిద్వాన్ బ్రహ్మైవాభిప్రైతి'
—అని కౌషతకీబ్రాహ్మణోపనిషత్తు.

(అగు);

భూసురవరుః-బ్రాహ్మణోత్తముని;

బ్రాహ్మణులు సర్వదేవతాస్వరూపులనియు మహిమవంతులనియు నిగ్రహానుగ్రహసమర్థులనియు సకలజనపూజ్యులనియు శాస్త్రములు నుడువుచున్నవి.

ఈ వర్ణకరణమున బ్రాహ్మణమాహాత్మ్యములు గూర్చిన ప్రమాణవచనములు కొన్ని వివరింపఁబడుచున్నవి.

"యావతీర్వైదేవతాస్తాన్సర్వాన్వేదవిదిబ్రాహ్మణేవసంతి తస్మా
ద్బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో దివేదివే నమస్కుర్యాత్,
న్హీంకీర్తయే దేతా ఏవదేవతాః ప్రీణాతి"

—అని శ్రుతి.

బ్రాహ్మణులు సర్వదేవమయు లని యీశ్రుతి నడుపుచున్నది.

బ్రాహ్మణ్యమునకుఁ దపస్సు-శాస్త్రాధ్యయనము-జన్మము-అను నీ మూడును కారణములు.

'తపశ్శ్రుతంచయోనిశ్చ త్రయం బ్రాహ్మణ్యకారణం
తపశ్శ్రుతాభ్యాం యోహీనో జాతిబ్రాహ్మణఏవ నః'

—అని శుద్ధార్థ చింతామణియందు.

వీనిలో జన్మము ముఖ్య మని చెప్పఁబడియున్నది;—

'జన్మనైవమహాభాగో బ్రాహ్మణో నామ జాయతే
నమస్యస్సర్వభూతానా మతిథిః ప్రస్తుతాగ్రభుక్'

—అని మహాభారతము-అనుశాసనికపర్వమునందు భీష్మునివచనము.

ఈయర్థమునే యంగిరుఁ డిట్లు చెప్పెను:—

'జన్మశారీరవిద్యాభీ రాచారేణప్రుతేనచ
ధర్మేణచ యథోక్తేన బ్రాహ్మణత్వం విధీయతే.'

బ్రాహ్మణవాక్యములు పవిత్రము లని చెప్పఁబడియున్నది:—

'బ్రాహ్మణాఙ్గమఁతీర్థం తీర్థభూతాహి సాధవః
తేషాంవాక్యోదకేనైవ శుద్ధ్యంతి మలినాజనాః
బ్రాహ్మణాయానికాషంతే మన్యంతే తానిదేవతాః
సర్వదేవమయోవిప్రో నతద్వచన మన్యథా'

—అని పరాశరస్మృతి.

'దైవాధీనం జగత్సర్వం మంత్రాధీనంతు దైవతమ్
సమంత్రో బ్రాహ్మణాధీనో బ్రాహ్మణో మమదేవతా'

—అని కృష్ణవాక్యము.

'బ్రాహ్మణాహి మహాత్మానో దేవానామపి దేవతాః'
'బ్రాహ్మణానాం ప్రసాదా చ్చ దేవాస్స్వర్గనివాసినః'
—అని మహాభారతము-అనుశాసనికపర్వము.

ఉద్యాన-ఉపాధ్యాయము (పరిసమాప్తి); ఆదార్యుఁగా-గురువునుగా; నియమింపఁగా దగు-అని యన్వయము.

'అచినోతిహి శాస్త్రార్థ మాదారే స్థాపయత్యని
స్వయమాచరతేయస్తు త మాదార్యం ప్రచక్షతే'
—అని యాదార్యలక్షణము.

శా. ఆరీతి న్నియమించి యావలయు మాద్యద్దంతివాహావళు
ల్నారీరత్నచయం బనర్ఘనవరత్న శ్రేణిగోభూపరీ
వారంబు ల్ధనధాన్యసంతతి రసప్రాతంబుఁ గర్పూర క
స్తూరీసంకుమదాగురుక్రముకరాసు ల్కోటిసంఖ్యాకముల్. 60

(వ్యా) మాద్యద్దంతి-మదపుటేనుఁగులు; వాహగుఱ్ఱములు; అనర్ఘ-వెలలేని; వరీవారంబుల్-పరిచారకులు; రసవ్రాతంబు-అత్యాదిరసనిచయమును: నంకుమద-జవాజి; క్రముక-పోఁక.

శా. ఏతద్వస్తుసదక్షిణాకముగ నాత్మేశు న్సురానోకహా
న్వీతుంగాఁ దగ ధారవోసి ద్విజుఁ డేయేయర్థము ల్వేఁడినం
జేతఃప్రీతిగ నిచ్చి క్రమ్మలఁ బతిం జేకొంట యుక్తంబు వి
ఖ్యాతం బై తనరారునీవ్రతము సాకల్యంబుగాఁ జేసినన్. 61

(వ్యా) ఏతద్వస్తు నదక్షిణాకముగ-ఈవస్తువులను దక్షిణతోడను; ఆత్మేశు-ప్రాణనాథుని; సురానోకహాన్వీతుంగాఁ-కల్పవృక్షముతోఁ గూడినవానిఁగా; అనఁగా పారిజాతవృక్షముతోఁ జేర్చియనుట; అనోకహము-వృక్షము: 'అనోకహాస్తటస్థాలం' యని యమరుఁడు; ధారవోసి-సీటిధారతో దత్తముచేసి; యుక్తంబు-ఉచితము; విఖ్యాతంబై-ప్రసిద్ధమై; సాకల్యంబుగాఁ జేసిన-సంపూర్ణముగాఁ జేసిన యెడల; వైవద్యమునందలి 'సుఖము లందుదు ర'ను క్రియతో నన్వయము.

క. ధనకనక వస్తుసమితియుఁ
దనయసమృద్ధియును గర్గి తానుం బతియున్

మనమున నటగొట లెఱుఁగక
యినితరసులభైకసుఖము లందుదు రనుచున్. 62

(వ్యా) ఆటగొటలు-కొదువలు; ఆసితరసులభైకసుఖముల-ఇతరులకుఁ జెంద నలవిగాని సుఖములను.

క. నారదుఁడు పుణ్యకవ్రిత
మారూఢిగ నెఱుగఁ జెప్ప నవహితమతి యై
కోరిక లిగురొ త్తఁగఁ ద
ద్వ్రిరంభ మొనర్చె సత్య ధవునియనుజ్ఞన్. 63

(వ్యా) అవహితమతియై-అవధానము తోఁగూడిన బుద్ధి కలటయై; ఇగురొ త్తఁగ-చిగుర్పఁగా (అనఁగా నుదయింపఁగా ననుట).

సీ. యదువృష్ణి కుకురభోజాంధకాదికముగా
నాత్మసీనం బైనయా ప్తగణము
సంబంధు లైన భీష్మకమహీశాదులు
పదియాఱువేల భూపతులకులము
పాండవ కౌరవ పాంచాలు రాదిగాఁ
బరమహితం బైనబంధుసమితి
నందాదిగోపాలబృందంబు మఱియును
నెయ్యురై వ ర్తించు నృపచయంబు

తే. వారివారలచుట్టము ల్వారిసఖులు
గా జగంబునఁ గల్గిన రాజలోక
మెంత యంతయు సకుటుంబ మేగుదెంచెఁ
బుణ్యకాఖ్యవ్రతోత్సవాభ్యుదయమునకు. 64

(వ్యా) ఆత్మసీనం బైన-తనకు హితమైన; సంబంధు లైన- వియ్యపువా రైన; నెయ్యురు-పాతులు.

ఈ పద్యమునం దన్ని పుస్తకములలోను 'నాత్మకీయం బైన' యనియే పాఠము కానంబడుచున్నది. అది నరియగురూపము కామిచే 'నాత్మసీనం బైన' యని సవరించితి. కవి యటులే వ్రాసియుండునని తలంతు.

క. నగముల నదులఁ బయోధుల
దిగంతములఁ గాననముల దీపుల మఱియుం
దగునెడలఁ బుణ్యకవ్రిత
జగదుత్సవమునకు వచ్చె సంభారంబుల్. 65

(వా॥) సంభారంబుల్-(వస్తు)సామగ్రిలు.

సంభారంబులు వచ్చె ననఁగా జహల్లక్షణచే సంభారంబులు తెచ్చినమనుష్యులు వచ్చిరని భావము.

తే. అసురహరునాజ్ఞ రైవతకాముదగ్రిపొంత
విస్మయము గాఁగ నిర్మించె విశ్వకర్మ
యాత్మనిర్మాణచాతురి కవధి గాఁగ
మణిమయోజ్జ్వల మగు దానమంటపంబు. 66

(వా॥) ఆత్మ...కవధి గాఁగ—తాను సృష్టిచేయు నైపుణ్యమునకు మేర యగునట్లు;

అనఁగా నింతకంటెను నిపుణతరముగా నిర్మింపలేఁడనియు నిటియే యతని నిర్మాణ నైపుణ్యమునకుఁ బరమావధియనియు భావము; అనఁగా దన చాతుర్యము నంతయు వినియోగించి విశ్వకర్మ యతిశ్రేష్ఠమగు దానమంటపమున నిర్మించెననుట.

సీ. చూడ్కికి ద్రేక మై సురవిమానములచే
గగనమార్గం బెల్లఁ గ్రందుకొనియె
మనుజనాయక వరమకుటాగ్రమణులచే
దిగ్భిత్తు లధికచిత్రితము లయ్యె
నాహూతు లైన మహామునీశ్వరులచేఁ
బొదవడ దయ్యె భూభువనతలము
సందర్శనాయాత జనభరంబుసఁ గ్రింద
భుగ్నస్ఫుటుం డయ్యె భుజగభర్త

తే. సమయ బహుముఖముఖభరచూర్యములవలనఁ
బద్మజాండంబు ఘోషసంభరిత మయ్యె

సకలలోకమహాశ్చర్యజనక మయిన
పుణ్యకాఖ్యమహోత్సవాభ్యుదయమునను. 67

(వా) ప్రేఁకమై-ఐదువై (ఇచ్చట నధికానందదాయకమై యని భావము); క్రందుగానియెఁ-క్రిక్కిఱిసెను; అనఁగా నిండెను; ఆహూతులైన-పిలువఁబడిన; మహామునీశ్వరుంచేఁ-'ముని' యనఁగా

'నిర్వృత స్సర్వత స్త్వజ్ఞ: కామ క్రోధవివర్జిత:
ధ్యానస్థో నిష్క్రియో దాంత స్తుల్యమృత్కాంచనో మునిః.'

అని నిర్వచనము.

భూభువనతలము-భూలోకపరిదేశము; (అనఁగా భూలోకమంతయు నిండియుండి రని భావము); పొదవతదయ్యేఁ-కనఁబడకుండెను; సందర్శనాయాతజనకరఁబునఁ-(వేడుక) చూడవచ్చినజనులధారముచేత; భుగ్నస్ఫుటిందు-వంగిన పడగ గలవాఁడు; సమయ.....తూర్యములవలనఁ-సమయ-ఆవేళయందు; బహుముఖ-నానా ప్రకారములుగా; ముఖర - శబ్దించుచున్న; తూర్యములవలనఁ-వాద్యములంచేత; పద్మాండంబు-బ్రహ్మాండము.

ఉ. దానవభేది సత్యయును దాను యథోచితవృత్తి మంగళ
స్నాన మొనర్చి శుభ్రవసనంబులు గట్టి యనర్ఘ రత్నభూ
షానివహంబు పూని హరిచందనచర్చ వహించి వృద్ధస
భ్యానుమతి న్నులగ్నమున నావ్రతదీక్ష వహించె నయ్యెడన్. 68

(వా) మంగళస్నానము-తైలాభ్యంజనముచేసికొని పనవుఁబోసికొని చేయు స్నానము; శుభ్రవసనంబులఁ-తెల్లచీరలు; వ్రతోపవాసాదులలో ధవళవస్త్రములు ప్రశస్తములు; వృద్ధసభ్యానుమతిన్-పెద్దలగు సభాసదుల యనుజ్ఞనుబొంది.

క. వర్ణితకల్పోచితదాన
ప్రతిగ్రహార్థముగ నిఖిల పరిషదనుజ్ఞం
గృతనిశ్చయుఁ డై సవినయ
నతిచే సమ్మతిలఁ జేసె నారదమౌనిన్. 69

(వా) వర్ణిత.....గ్రహార్థముగఁ-వర్ణితకల్ప-వ్రతవిధానమునకు; ఉచిత-యుక్తమైన; సానవ్రతిగ్రహార్థముగఁ-దానమును బుచ్చుకొనుటకై; నిఖిలపరిషదనుజ్ఞఁ-సభవారలందఱి సమ్మతితో; సమ్మతిలఁ జేసెఁ-అంగీకరించునట్లు చేసెను.

సీ. మదవతీరకముక్త మణికుంభసంభృత
సౌరభోదకముల జలక మార్చి
హిమధామకిరణవిభ్రమ విడంబకశుభ్ర
కౌశేయయుగళంబు గట్ట నిచ్చి
ఘనసార మృగమద గంధబంధుర మైన
గంధసారము మేనఁ గలయ నలఁది
విస్మరపరిమళ ప్రసవమాల్యంబులు
ఘనజటాజూటంబు మునుఁగఁ జుట్టి
తే. లలితమణిమయ భూషణావళులు దొడిగి
యిష్ట రాజోపచారసంతుష్టుఁ జేసి
ఋత్విజులఁ గాఁగ ధౌమ్యాదిబుషుల నిలిపి
వారిఁబూజించె సకలోత్సవంబు మెఱయ. 70

(వ్యా) హిమధామ.....యుగళంబు - హిమధామకిరణ - చంద్రకిరణముల యొక్క; విభ్రమ-ప్రకాశములను; విడంబక-తిరస్కరించుచున్న; అనఁగా ననుకరించుచున్న; శుభ్రకౌశేయ యుగళంబు-తెల్లనిపట్టువస్త్రద్వయమును; ఘనసార... బంధురమైన-ఘనసార-పచ్చకర్పూరము; మృగమద-కస్తూరి; (వీని); గంధ-వాసనంచేత; బంధురమైన-ఇంపైన; గంధసారము-చందనము; విస్మర - వ్యాపించుచున్న; పరిమళ-వాసనలుకలిగిన; ప్రసనమాల్యంబులు-పూలహారములు; మునుఁగఁ-నిండుగా; ఋత్విజులు-చేయించువారు (పురోహితులు). ధౌమ్యాదిబుషుల-ఋషియనఁగా

'ఊర్ధ్వరేతాస్తప్తనుగ్రో నియతాశీవ సంయమీ
శాపానుగ్రహయో శ్శక్త స్సత్యసంధో భవే ద్బుషిః'

—అని నిర్వచనము.

శా. భద్రేభంబులమీఁద నెక్కి వెనుకం బ్రద్యుమ్నసైనేయసౌ
భద్రాదిదు ల్సన ధర్మజప్రముఖ భూపశ్రేణితో శౌరి తూ
ర్యధ్వానిష్ఠరవంబు లుప్పతిలఁ జేరన్వచ్చె సంపన్నసా
గారద్రవ్యం బగుదానమంటపము నంత స్సంభృతానందుఁ డై. 71

(వ్యా) తూర్యధ్రౌఘిష్ఠరవంబులు — తూర్య - వాద్యములయొక్క; ధ్రౌఘిష్ఠ-దీర్ఘతమములైన (మిక్కిలి దీర్ఘములగు) 'దీర్ఘ' అను శబ్దమున కిది తమ ప్రత్యయార్థరూపము; అనగా మిక్కిలి యధికము లగు శబ్దములని భావము; అంతస్సంభ్రమానందుడై-మనస్సునందు నిండిన సంతోషము గలవాడై.

ఉ. ద్రౌవదియు న్సుభద్రయును దోఁ జనుదే విభవాగతాన్యపృ
థ్వీవరకామినీమణులు వేడ్క భజింపఁగ సత్యభామ ము
క్తావిని బద్ధపంజరయుతం బగుపల్లకి యెక్కి వచ్చె వ్ర
ద్ధావిసరంబు మున్నుగ వ్రితప్రతిపాదన సావధాన యై. 72

(వ్యా) ద్రౌవదియుఁ-ద్రౌవదియును; ఇది తదృవళబ్ధము; తోఁ॥ జనుదేఁ-తోడరాఁగా; విభవా.....మణులు-విభవ-ఈ పారిభవమును జూచుటకై; అగత-వచ్చిన; అన్యపృథ్వీవర కామినీమణులు-ఇతరరాజులభార్యలు; పంజరయుతంబగు-గూఁడువంటిమాఁత గలది యగు; వ్రద్ధావిసరంబు-వ్రద్ధాంగనాసమూహము; మున్ను గఁ-ముందు నడువఁగా; వ్రత...సావధానయై-వ్రతావరణమునందు శ్రద్ధ కలదియై

చ. జలరుహపత్రినేత్ర మునిసత్తమవృద్ధసువాసినీజనం
బులు వెనువెంట రాఁ జని ప్రభుత్వముతో వ్రతదానమంటప
స్థలమున నర్చితం బగువదాన్యమహీరుహ సార్వభౌమమున్
వలగొని వచ్చి దేవమునివర్యున కిచ్చె యథోచితార్చనల్. 73

(వ్యా) మునిసత్తమ-మునిశ్రేష్ఠులు; ప్రభుత్వముతోఁ - ఐశ్వర్యముతో; వల గొని-వ్రదక్షిణముచేసి; యథోచితార్చనల్-తగినపూజలను.

చ. సతులు పదాబువేవురును సంగడి రా వదనాంబుజంబునం
గృతకవికాస మచ్చుపడఁ గృష్ణునిపట్టపుదేవి యిందిరా
ప్రతినిధి రుక్మిణీరమణి రాఁ దగ వౌ నని వచ్చెఁ బుణ్యక
వ్రితము గనుంగొనం గమలరాగమణీశిబికాధిరూఢ యై. 74

(వ్యా) సంగడిఁ-కూడ; కృతకవికాస మచ్చుపడఁ-కల్పింపఁబడిన ప్రసన్నత (సంతోషము) కన్పడఁగా; అనగా (మోమున) లేని సంతోషమును గాన్పించుచు ఇందిరాప్రతినిధి-లక్ష్మీదేవికి బదులగు; రుక్మిణీరమణి-రుక్మిణీదేవి; రాఁ దగవౌనని-

వచ్చుట న్యాయమను తలంపుతో; కమల.....రూఢయై-వక్షస్థాగ మణిఖచితమైన ఫల్లకినెక్కి.

(వి) ఇందు రుక్మిణీదేవియొక్క నౌదార్య మను గొవ్వగుణము వర్ణింపఁబడినది. "ఔదార్యం వినయం ప్రాహు స్వర్వావస్థానుగ మిదాఁ" అని యౌదార్యలక్షణము రసార్ణవసుధాకరమునందుఁ జెప్పఁబడినది. శ్రీరాముడు నిరపరాధురాలగు సీతను వనమునకుఁ బంపినపు డామహాదేవి తప్పును నిందింపక వినీతురాలై యేగుట యౌదార్యము.

వ. అట్టియెత నమ్మహావ్రత దానోచితంబుగా వేర్వేఱ నేర్పరింపంబడు సాలంకారధేను సహస్రంబులు విడువడు నిజవత్సంబులం బిలుచునంభారవంబులవలనం, బర్వత్యేకంబ పర్వతంబులుగాఁ గల్పింపఁబడు కనకరజత తామ్రకాంస్యాదిలోహంబులుం బద్మరాగప్రవాళహరినీల మౌక్తికమరకతాది రత్నంబులుం దిలగోధూమయవవ్రీహిమాషముద్గాదిధాన్యంబులుం గనక నిర్మితచ్ఛత్రచామరశయ్యావ్యజనపాదుకా ద్యుపకరణంబులుం గజతురగ స్యందనాది వాహనంబులు మొదలుగాఁ గలుగు దానద్రవ్యంబులును సమకూర్చునధికారుల సంభ్రమాలాపంబులవలన,నపూర్వమహోత్సవసంతోషిత స్వాంతు లగు దిగంతమహీకాంతుల పరస్పరసరససల్లాపంబులవలన, వివిధ దేశాగతంబులగు రాజలోకశుద్ధాంతవర్గంబుల కెడగఱుగ జడియువేత్ర హస్తుల తర్జనస్ఫూర్జనంబులవలన, సంయమీశ్వరతిలకంబులవికస్వరంబుల నామ్రేడించు వేదమంత్రపఠనంబులవలన, వైభవాలోకనలంపటులై యాక సంబున గుంపులుగొని నిలింపు లగ్గించుసంస్తవరవంబులవలనం, బటహ భేరీ ఝల్లర్యాదివాద్యనాదంబులవలనను, నాసమయం బభ్యర్ణపూర్ణ చంద్రోదయపూర్ణమా నార్ణవంబునుం గేరిసేయుచుండె నట్టియెడఁ దత్కలకలంబు వినివారించి నారదుండు సత్యభామ కిట్లనియె.

(వా) వ్రీహి-వడ్లు; మాష-మినుములు; ముద్గ-పెసలు; వ్యజన-వీవనలు; అన్తఃపురస్త్రీలకు; ఎడగలుగఁ-వారి యిచ్చునట్లు; జడియు-

తాలఁగఁజేయు; (మనుజుల నీవల నావలఁ దొలఁగఁజేయు);వేత్రహస్తుల-బెత్తము చేతి యందుఁ గల భటులయొక్క; తర్జనన్మార్జనంబులవలన - బెదరింపుటలపులవలనను; వికస్వరన్వరంబులను - ఉదారధ్వనులను (గొప్పధ్వనులను); ఆమేర్చిడించు-తెట్టింపఁజేయు; లంవటులై-ఆసక్తికలవారై; నిలింపులు-దేవతలు; అగ్గించు-పొగడు; పటహ-తప్పెట; ఝుల్లరీ-ఢక్కు యను నొకవాద్యవిశేషము; వాదిత్ర-వాద్యము; అభ్యర్ణ...నార్ణవంబును—అభ్యర్ణ - సమీపమందలి; పూర్ణచంద్రోదయము - పూర్ణచంద్రోదయసమయంబున ననుట; ఘూర్ణమాన - ప్రోఁగుచున్న అర్ణవంబును - సముద్రంబును; క్రేఱిసేయుచుండెఱ-తిరస్కరించుచుండెను (అలక్ష్యము సేయుచుండెను); అనఁగా నచ్చటి కలకలము సముద్రమునొక్క ప్రోఁతక-టె నధికముగా నుండెనని భావము; కలకలంబు-నందది; వినివారించి-నిలిపి.

క. వికచాబ్జనేత్రి యీ పు
ణ్యక వ్రతవిధానమునకు నాథుని ధారో
దకపూర్వ మీవలయు ని
య్యకొలుపుమా యిపుడు యాదవాన్వయతిలకున్. 76

(వ్యా) విధానము-సలుపుట; ధారోదకపూర్వము - దానధారాజలపురస్సరముగా; ఇయ్యకొలుపుమా-సమ్మతింపఁజేయుమా.

చ. అనవుడు సత్యభామ హృదయంబున లజ్జయు సమ్మదంబునుం
బెనఁగొనఁ బ్రాణవల్లభునిఁ బ్రేమ రసాలవీక్షణంబునం
గనుఁగొని మోము వాంచి మధుకైటభమర్దన చిత్తగించితే
మునిపతిమాట నావుడును మోవిపయిం జిఱునవ్వుగుర్వఁగన్. 77

సుగమము.

**సత్య పాణినాథుని నారదునికి ధారవోయుట**

మ. నవచంద్రాలిక నీకు నేల యనుమానం బాగమోక్తంబు గా
న విచారింపక ధార వోయు మనిన నజ్ఞాభరక్రాంత లై
సవతు ల్వాంచిరి వక్త్రిపంకరుహము ల్సంబంధిభూపాలక
ప్రవరు ల్నవ్విరి నర్మగర్భితవచఃప్రాగల్భ్య మేపారఁగన్. 78

(వ్యా) ఆగమోక్తంబు గానన్-శాస్త్రమునందుఁ జెప్పఁబడినది కావున; నర్మ... ప్రాగల్భ్యము-నర్మ-పరిహాసమును; 'పరిహాసవచో నర్మ' అని లక్షణము;

'శృంగారరసభూయిష్ఠః ప్రియచిత్తానురంజకః
అగ్రామ్యపరిహాస స్తు నర్మస్యా త్ర త్రిధామతం'

—అని రసార్ణవసుధాకరము.

గర్భిత-లోపలఁగల్గిన; వచఃప్రాగల్భ్యము-మాటలచమత్కారము; (ప్రాగల్భ్యం-ప్రౌఢో క్తివైచక్షణ్యం) 'నిస్సాధ్వసత్వం ప్రాగల్భ్యం ప్రయోగేష్వపిసర్వతః' అని తల్లక్షణము; ఏపారఁగన్-అతిశయింపఁగా; సంబంధిభూపాలకప్రవరుల్-వియ్యంకు లగు రాజులు; నవ్వారి.

చ. మునిపనియానతిం జకితముగ్ధమృగీతరలాక్షి ప్రాణనా
థునిఁ గనకాంబరాంచలముతోఁ గుసుమాయుధవాగురానిబం
ధనమునుబోని క్రొవ్వీరులదండఁ దగుల్కొనఁ జుట్టె వేడ్కఁ గ
ల్పనగముఁ గూడఁ గంకణ ఝుళంఝుళమంజులదోర్యుగంబునన్. 79

(వ్యా) చకిత.... తరలాక్షి-చకిత-భయపడిన;ముగ్ధ-సుందరమైన;మృగీ-ఆఁడుజింకయొక్క (నేత్రములవలె); తరల-చలించుచున్న; అక్షి-కన్నులు కలది; (అగు సత్యభామ); కుసుమాయుధ వాగురానిబంధనమును—కుసుమాయుధ-మన్మథుని యొక్క; వాగురానిబంధనమును బోని-వలక్రాఁటివంటి; క్రొవ్వీరుల దండన్-పూలహారముచేత;కంకణ...దోర్యుగంబునన్—కంకణ-చేతివలయములయొక్క;ఝుళఁఝుళ-ఝుళంఝుళమనుశబ్దముతోఁ గూడిన; మంజుల-అందమైన; దోర్యుగంబునన్-బాహుద్వయముచేత; కల్పనగముఁ గూడన్-కల్పతరువుఁ జేరునట్టుగా; ప్రాణనాథునిన్-కృష్ణుని; తగుల్కొనఁ జుట్టుకొన-చేర్చి కట్టెను.

తే. పరమమునిమానసాలానబంధనమునఁ
గుదురుపడకుండు యాదవకుంజరంబు
వికచరాజీవనేత్రచే వేల్పుమానఁ
గమ్మఁబూవులదండచేఁ గట్టువడియె. 80

(వ్యా) పరమ.....బంధనమునన్-పరమముని-మునీంద్రులయొక్క; మానస-మనస్సులనెడు; ఆలాన-ఏనుఁగులఁ గట్టెడుకొయ్యయందు; బంధనమునన్-కట్టుటచేతను; కుదురుపడకుండు నిలువకుండు (అణఁగకుండ); యాదవకుంజరంబు-

కృష్ణుఁ డనెడు గజము; వికచరాజీవనేత్రచేన్-ఱంగన యగు సత్యభామచే; వేల్పు ప్రానన్-కల్పతరువునఁదు; కమ్మపువ్వులదండచేఁ గట్టువడియె నని యన్వయము.

అలంకారము—అతిశయోక్తి; విరోధము.

చ. బలిదనుజేంద్రుఁ గిట్టి తని పల్కఁగ విందుము గాని నేఁడు మా
చెలి యిడె పుష్పదామకముచే నినుఁ గట్టఁగఁ గంటి మింక నె
మ్మెలు పచరింవ రా దనుచు మేలము లాడెడుసత్యబోట్ల స
న్నల నెసకొల్పుచుం గెలన నవ్విరి ధర్మజ భీమ ఫల్గునుల్. 81

(వ్యా) ఎమ్మెలు-టక్కులు; పచరింపరాదు-ప్రకటింప వలనుపడదు; మేల ముఁగాడెడు-గేలిచేసెడు; సత్యబోట్లన్-సత్యభామచెలికత్తెలను; సన్నలన్-సంజ్ఞలతో; ఎసకొల్పుచున్-పురికొల్పుచు; వెఱపియు గేలిసేయుఁడని ప్రోత్సాహపఱచుచు ననుట; ధర్మజభీమఫల్గునుల్-యుధిష్ఠిరభీమార్జునులు; కెలనన్-పార్శ్వమునఁదు; నవ్వి రని యన్వయము.

ఈపద్యమునందు హాస్యరసము వర్ణితము.

'గెలనన్'-ఆనుపదమును సరళాదిగానే పరించిన గెల్లనన్ అనుపదముయొక్క రూపాంతరముగా భావింపవచ్చు; అప్పుడు కల్కలమని (నవి రని) యర్థము. అయి నను గెలనన్ అనుటకుఁ బ్రయోగాంతరములు కానంబడలేదు.

మ. నమయజ్ఞుం డయి గర్గసంయమి మహాసంకల్పముం జెప్పఁ గ
ల్పమహీజంబు సదక్షిణాకము నిజప్రాణేశుఁ గూడ న్నుప
ర్వమునిశ్రేష్ఠున కిచ్చె దానముగ ధారాపూర్వ మవ్వేళఁ దు
భ్య మహం సంప్రపదే నమో నమ యటం చద్దేవి మోదంబునన్. 82

(వ్యా) సమయజ్ఞుండయి-ముహూర్తమును దెలిసికొనినవాఁడై; గర్గసంయమి-గర్గుఁడను మునీంద్రుఁడు; మహాసంకల్పమున్-దేశకాలాదులను నివారింప సుద్దేశించిన దురితాదులను విపులముగా నడ్డాటించెడు గొప్పసంకల్పమును; సుపర్వమునిశ్రేష్ఠునకున్-నారదునకు; తుభ్యమహం...నమ యటంచున్—తుభ్యం-నీకొఱకు; అహం-నేను; సంప్రపదే-ఇచ్చుచున్నాను; నమోనమఃనమస్కారము, నమస్కారము; అటంచున్-అని పలుకుచు; 'తుభ్యమహఁసంప్రపదేనమమ' అని సామాన్యముగాఁ బాఠము; (దానియర్థము) నమమ-(ఇఁకను నీవస్తువు) నాదికాదు; స్వత్వనివృత్తిపూర్వకపరస్వత్వాపాదనము దాన మనంబడును. ఇయ్యది దానకాలమునఁ జెప్పెడుమంత్రము.

అటంచున్-ఇం దరసున్న పెట్టఁదగదు. సతులఁట-అనుచో నటశబ్దము ప్రసిద్ధా
శ్చర్యసూచకము-కావున నరసున్న గలదు.

నారదుండు శ్రీకృష్ణునిచేఁ బనులు గొనుట

ఆ. ధారవోసి మఱియుఁ దద్వ్యతాంగంబుగా
దాన మిచ్చె నపుడు తలిరుఁబోఁడి
మణిసువర్ణ ధాన్యమయపర్వతంబులు
గోసహస్రవాజికుంజరములు. 83

సుగమము.

క. ఇవ్విధమున దానము గొని
చివ్వలయోగిరపుఁదపసి చెట్టును గూడం
బువ్వులసరులం జుట్టిన
యవ్విభునిచెఱంగు విడిచి యల్లన నగుచున్. 84

(వా) చివ్వలయోగిరపుఁదపసి.కలహాశనముని; చివ్వ-కలహము; యుద్ధము; ఓగిరము-అశనము; తపసి-ముని; చెఱఁగు విడిచి-కొంగు (కట్టు)ను వదల్చి; అల్లనన్-మృదువుగా.

క. సత్యముగ నిన్ను నిప్పుడు
సత్యాసతి మాకు నిచ్చె సకలామ్నాయ
స్తుత్య యీఁక మా యభీప్సిత
కృత్యంబులు సలుపు మనుచుఁ గేళిపరుం డై. 85

(వ్యా) సకలామ్నా యస్తుత్య-సమస్తవేదములచేతను బొగడఁదగినయాదేవా; మాయభీప్సితకృత్యంబులు-మేము కోరినపనులు.

'మా' యనుబహువచనముచే నిట నారదుఁడు తన కప్పుడు కృష్ణునిపైఁ గలిగిన స్వామ్యమును దానంగలిగిన యాధిపత్యమును సూచించెనని యెఱుంగునది; కేళిపరుండై-వేడుకయం దిచ్చ గలవాఁడై.

సీ. మేళవించినవి సుమ్మి దీనిమె ట్లని
మాంసలాంసంబున మహతిఁ జేర్చి

మిన్నేటిజలము సుమ్మి తొలంకెడు నని
డాచేత మణికమండలు వొసంగి
యిది జపోచితము సుమ్మి జతనం బని
వలచేతఁ బద్మాక్షవలయ మిచ్చి
యీశానుఁ డిచ్చెఁ జుమ్మి మాకు నిది యని
శార్దూలచర్మంబుఁ జంకఁ జొనిపి

తే. పొమ్మి పొ మ్మని యొకకొంత పోవఁ బోవ
రమ్మి ర మ్మని మరలఁ జేరంగఁ బిలిచి
కపటనటనాపరుం డై నకంసవైరిఁ
బరమమునినవ్వుటాలకుఁ బనులు గొనియె. 86

(వ్యా) దీని మెట్లు—ఈమహతి యను నాపీఁటయొక్కమెట్లు; మేళవించినవి సుమ్మి యని-తత్తద్రాగస్వరముల కనుకూలముగా నమర్పఁబడియున్నవి చూడుమా; మాంసలాంసంబునన్-మాంసల+ఆంసంబునన్-(కృష్ణుని) బలిసినభుజమునందు;మహతిన్-మహతియును పేరుగల తనవీఁటెను; చేర్చి-ఉంచి; మిన్నేటిజలము-ఆకాశగంగోదకము; తొలంకెడు నని-తొణఁతఁబోవును జుమా యని; నీరు చిందకుండఁ జూచుకొను మని భావము; డాచేతన్;-ఎడమచేత; జపోచితము-జపకాలమునం దర్హమైనది;

జప మనఁగా దేవత నుద్దేశించిన మంత్రముయొక్క పురశ్చరణము.
'జ కారో జన్మవిచ్ఛేదః పాపనాశనః
జన్మకర్మహరో యస్మాత్తస్మాజ్జప ఇతిస్మృతః

—అని జపశబ్దార్థము

జతనంబు-జాగ్రత్తగా నుంచికొనుమనియనుట; వలచేతఁ-కుడిచేతియందు; పద్మాక్ష వలయము-తామరపూసలదండను;పొమ్మిపొమ్మని చేరంగఁబిలిచి; ఈవాక్యము కేవలము హాస్యరసోత్పాదకము;నవ్వుటాలకున్ - నవ్వులాటయొక్క రూపాంతరము; అనఁగాఁ బరిహాసమునకైయని యర్థము.

మ. నిగమాంతప్రతిపాద్య నాద్య నభవు న్నిత్యు న్గుణాతీతు వి
శ్వగురుఁ జిన్మయు నవ్యయుం బరము నిశ్శంకం బనుల్గొంచు మౌ
నిగరిష్ఠుండు కృతార్థుఁ డయ్యె నన సందేహింపఁగా నేల భ
క్తగణాధీనుఁ డనంగ నవ్విభుఁడు లోకఖ్యాతిఁ బెంపొందఁడే. 87

(వ్యా) నిగమాంతప్రతిపాద్యున్- వేదాంతములందు నిరూపింపఁబడిన వాఁడును;

'తం త్వాపనిషదం పురుషం పృచ్ఛామి'

—అవి బృహదారణ్యకోపనిషత్తు.

'తద్వేదగుహ్యోపనిషత్సు గూఢం తద్బ్రహ్మా వేదతే బ్రహ్మయోనిం
యేపూర్వందేవాఋషయశ్చ తద్విదు స్తేతన్మయా అమృతావై బభూవుః'

—అని శ్వేతాశ్వతరోపనిషత్తు.

'ఉపనిషదం భో బ్రూహీత్యుక్తాత ఉపనిషద్బ్రాహ్మంవావత
ఉపనిషద మబ్రూమేతి,

—అని తలవకారోపనిషత్తు (కేనోపనిషత్తు).

'సర్వవేదాంతప్రత్యయం చోదనాద్యవి శేషాత్'

అని శారీరకమీమాంసా సూత్రము.

'వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః'

అని భగవద్గీత.

ఆద్యున్ -జగత్తులకు మొదటి వాఁడును;

'సదేవసోమ్యేదమగ్ర ఆసీ దేకమే వాద్వితీయం బ్రహ్మ'

—ఆని ఛాందోగ్యోపనిషత్తు,

'బ్రహ్మవా ఇదమగ్ర ఆసీ త్తదాత్మానమేవావై త్'

—ఆని బృహదారణ్యకోపనిషత్తు.

సర్గాణా మాది రంతశ్చ మధ్యం చై వాహ మర్జున,
తమేవచాద్యం పురుషంప్రపద్యేయతః ప్రవృత్తిః ప్రసృతాపురాణీ,

—ఆని భగవద్గీత.

అభవున్ -పుట్టుక లేనివాఁడును;

'సవా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽ మృతోఽభయో
బ్రహ్మాభయంవై'

—అని బృహదారణ్యకోపనిషత్తు,

'అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణంః'
'యో మా మజ మనాదించ వేత్తి లోకమహేశ్వరమ్'

—అని భగవద్గీత.

నిత్యున్ -శాశ్వతముగా నుండువాఁడును;
'నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా
మేకో బహూనాం యోవిదధాతి కామాన్
తత్కారణం సాంఖ్యయోగాధిగమ్యం
జ్ఞాత్వాదేవం ముచ్యతే సర్వపాశైః'

—అని శ్వేతాశ్వతరోపనిషత్తు.

'నిత్య స్సర్వగతస్థాణు రచలోయం సనాతనః'

—అని భగవద్గీత.

గుణాతీతున్ -నిర్గుణుఁడును;
'ఏకో దేవ స్సర్వభూతేషు గూఢ సర్వవ్యాపీ స్సర్వభూతాంతరాత్మా
కర్మాధ్యక్ష స్సర్వభూతాధివాస స్సాక్షిచేతా కేవలో నిర్గుణశ్చ'

—అని శ్వేతాశ్వతరోపనిషత్తు.

'అనాదిత్వా న్నిర్గుణత్వాత్పరమాత్మాయ మవ్యయః
శరీరస్థోపి కౌంతేయ న కరోతి నలిప్యతే'

—అని భగవద్గీత-

'సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితం
అసక్తకం సర్వభృచ్చైనన నిర్గుణం గుణభోక్తృచ'

—అని భగవద్గీత.

విశ్వగురున్ -లోకములకుఁ బ్రభువును;
'ఏషసర్వేశ్వర ఏషసర్వజ్ఞ ఏషోంతర్యా మ్యేషయోని స్సర్వస్య
ప్రభవావ్యయౌహి భూతానాం'

—అవి చాందోగ్యోపనిషత్తు.

'ఏషసర్వేశ్వర ఏషభూతాధిపతి ఏషభూతపాలః'

—అని బృహదారణ్యకోపనిషత్తు.

'యస్మాత్పరం నా పర మస్తికించి
ద్యస్మా న్నాణీయో నాజ్యాయో స్తి కశ్చిత్'

—అని శ్వేతాశ్వతరోపనిషత్తు,

(ఆర్ధాంతరము) లోకములకు జనకుఁడును;

'యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి
యత్ప్రయంత్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ'
—ఆని తైత్తిరీయోపనిషత్తు.

'పితామహస్య జగతో మాతా ధాతా పితామహః'
—అని భగవద్గీత.

లోకములకు జ్ఞానోపదేష్ట యనియు నర్థము; విరించ్యాదులకును బ్రహ్మ విద్యోపదేష్టయని భవము—

'యో బ్రహ్మాణం విదధాతిపూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతితస్మై
తగ్ంహదేవ మాత్మబుద్ధిప్రకాశం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే
—అని మంత్రవర్ణము.

గురుశబ్దార్థము వివరింపఁబడుచున్నది:—

'గుకార స్త్వంధకారస్స్యా ద్రుకార స్తన్నిరోధకః
అంధకారనిరోధత్వా ద్గురు రిత్య భిధీయతే'
'గుకారస్సదితిప్రోక్తో రుకారో జ్ఞానవాచకః
బ్రహ్మజ్ఞానైకరూపత్వా ద్గురు రిత్యభిధీయతే'

చిన్మయుఁడు-జ్ఞానస్వరూపుఁడును,

'ప్రజ్ఞానం బ్రహ్మ'
—అని యైతరేయోపనిషత్తు.

'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ'
—అని తైత్తిరీయోపనిషత్తు.

'విజ్ఞాన మానందం బ్రహ్మరాతే ర్దాతుః పరాయణమ్'
—అని కౌషీతక్యుపనిషత్తు.

అవ్యయుఁడు-నాశరహితుఁడును;

'అశబ్దమస్పర్శ మరూప మవ్యయం
తథా రసం నిత్య మగంధవచ్చ యత్
అనా ద్యనంతం మహతః పరం ధ్రువం
నికాయ్య తన్మృత్యు ముఖా త్ప్రముచ్యతే'
—అని కఠోపనిషత్తు.

'ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః
యో లోకత్రయ మావిశ్యబిభర్త్యవ్యయ ఈశ్వరః'
'న జాయతే మ్రియతే వా కదాచిత్'
'అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమాత్మాఽయ మవ్యయః'

—అని భగవద్గీత.

పరమున్-సర్వోత్తముఁడును; (ఆగుపరమేశ్వరుని)

'దివ్యోహ్యమూర్తః పురుషస్స బాహ్యాభ్యంతరో హ్యజః
అప్రాణోహ్యమనాశ్శుభ్రో హ్యక్షరాత్పరతఃపరః'

—అని ముండకోపనిషత్తు.

'త మీశ్వరాణాం పరమం మహేశ్వరం
తం దైవతానాం పరమంచ దైవతం
పతిం పతీనాం పరమం పరస్తా
ద్విదామ దేవం భువనేశమీడ్యమ్'

—అని శ్వేతాశ్వతరోపనిషత్తు.

'బూతం సత్యం పరంబ్రహ్మ పురుషం కృష్ణపింగళమ్'
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై నమః'

—అని నారాయణీయము.

'పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణం'

—అని మహాభారతము-ఆనుశాసనికపర్వం.

నిశ్శంకన్ - మనస్సంకోచములేక;కొంకులేక;పనుల్గొంచున్ - సేవలు చేయుం చుకొనుచు;మౌనిగరిష్ఠుండు - మునిశ్రేష్ఠుఁడగు నారదుఁడు;కృతార్థుఁడు-ధన్యుఁడు; అవ్యభుఁడు-సర్వవ్యాపి యగు నాపరమాత్మ ( కృష్ణుఁడు);భక్తగణాధీనుఁడు-భక్తుల సమూహములకు వశుఁడు;అనంగన్—;పెంపొందఁడే-మించివర్తింపఁడే.

ప్రసంగవశంబున నిచట భక్తిస్వరూప మొకించుక వివరింపఁబడుచున్నది;

భక్తి యనంగాఁబూజ్యాలయం దనురాగము;అనఁగా వందనీయులయెడ సలుపు నత్తమప్రేమ;పూజ్యులు దేవబ్రాహ్మణమాతృపితృగురుప్రముఖులు. అట్టివారిదెసనుంచు ప్రేమ మారాధింపవలయునను జ్ఞానముతోఁ గూడినది. అదియే భక్తి యనఁబడును. అది రాగాత్మకమని యహైతుకమని యేకాంతమని మూడువిధములు; ప్రయోజన

మునుగోరి చేయుభక్తి రాగాత్మకము;ప్రయోజనము గోరిక యే కారణము లేకయే చేయుభక్తి యహైతుకము;సర్వకాలసర్వావస్థితులయందును దైలధారవలె సేకాకారముగాను నవిచ్ఛిన్నముగాను దాదాత్మ్యను గలుగునట్లు పరమేశ్వరునియందుఁ జేయు భక్తియేకాంతభక్తి;ఇదియే యనన్యభక్తియు ముఖ్యభక్తియు ననంబడును.

ఇట్టిభక్తి ద్రుతచిత్తులకుఁ గలుగునిగాని యద్రుతచిత్తులకుఁ గలుగదు. ద్రుతచిత్తులనఁగాఁ గరఁగినమనసు గలవారు;అనఁగా ద్రవీభూతమైన మనసుగలవారనుట;ఆట్టివారికిఁ బ్రపంచమంతయు సర్వదా భగవత్స్వరూపముగానే గోచరించును. అట్టియుత్తమభక్తికి జాతి విద్యావయో రూప కుల ధన క్రియాదిభేదములు లేవు. మాంసవిక్రయముచేయు ధర్మవ్యాధుఁడును బాలుఁడైన ధ్రువుఁడును దిర్యగ్గంతువగు గజేంద్రమును నింకను బలువురునుత్తమభక్తి సలిపి భగవత్కృపాపాత్రులై ముక్తులైరని పురాణములు నుడువుచున్నవి.

అట్టిపరమభాగవతులగు మహనీయులను స్మరించుట మహాపుణ్యపదం బని యార్యులు చెప్పియున్నారు.

'ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుక శౌనక భీష్మ దాల్భ్యాన్
రుక్మాంగ దార్జున వసిష్ఠ విభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి"

—అని ప్రాచీనశ్లోకము.

అట్టి భాగవతోత్తములకు భగనంతుఁడు వశుఁడై వారికోర్కెలు దీర్చుచుండును. ప్రహ్లాదుఁడు ప్రార్థింపఁగా శ్రీహరి స్తంభంబున నరసింహరూపుండై యావిర్భవించెను. గజేంద్రుఁడు మొఱవెట్టఁగా లక్ష్మీదేవితో డనుం జెప్పక పరువిడివచ్చి వానిం గాపాడెను. ద్రౌపదికి సభలో మానరక్షణము చేసెను. ఇటు లెన్నియో దివ్యచరిత్రములు గలవు.

(వి) నారదుఁడిట్లు భగవంతుం డగుకృష్ణునిపైఁ దనవీణాదిపరికరములను బెట్టి మోయుమనిచెప్పుట పరిహాసమునకై యని బయటికిఁ గన్పడినను నాదేవర్షి భక్తాగ్రేసరుఁడు గావునఁ దనవస్తువులు భగవంతునిదివ్యశరీరంబు సోఁకెనేని యవి పరమపావనంబులై తదీయసంస్పర్శముచేఁ దనకును భావనత్వసిద్ధి యొదవునను భక్తిభావంబునను నటులొనర్చెనని తెలియనగు.

నారదుఁ డనఁగా నజ్ఞానమును బోఁగొట్టువాడఁడనియుఁ బరమాత్మవిషయకజ్ఞానమును ముముక్షువుల కిచ్చువాఁ డనియు నర్థములు పెద్దలు చెప్పియున్నారు. అతఁడు దేవర్షులలో శ్రేష్ఠుఁడు విభూతియోగంబునఁ జెప్పెను.

'అశ్వత్థ స్సర్వవృక్షాణాం జిపర్షి ణాంచ నారదః
గంధర్వాణాం చిత్రరథ స్సిద్ధానాం కపిలోమునిః."
"అశ్వత్థో వృక్షజాతీనాం బ్రహ్మలోక గురు ర్భనాన్
మేరుస్త్వం పర్వతేంద్రాణాం దేవర్షీ ణాంచ నారదః"
—అని హరివంశమునందుఁ గృష్ణునిగూర్చి మహేశ్వరుని వాక్యము.

భగవంతుండగు శ్రీకృష్ణుఁడు తన కత్యంతప్రియభక్తుల లక్షణము నిట్లు నిరూపించెను:—

'అద్వేష్టాసర్వభూతానాం మైత్రఃకరుణఏవచ
నిర్మమో నిరహంకార స్సమదుఃఖసుఖః క్షమీ
సంతుష్ట స్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః
మయ్యర్పితమనోబుద్ధి ర్యో మద్భక్త స్సమే ప్రియః
యస్మాన్నో ద్విజతేలోకో లోకా న్నో ద్విజతేచ యః
హర్షామర్ష భయోద్వేగై ర్ముక్తో య స్సచమే ప్రియః
అనపేక్ష శ్శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్త స్సమే ప్రియః
యో నహృష్యతి న ద్వేష్టి నశోచతి నకాంక్షతి
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ య స్సమే ప్రియః
సమ శ్శత్రౌచ మిత్రేచ తథా మానావమానయోః
శీతోష్ణ సుఖదుఃఖేషు సను స్సంగవివర్జితః
తుల్యనిందాస్తుతి ర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్
అనికేత స్స్థిరమతి ర్భక్తిమాన్ మే ప్రియో నరః"

అని చెప్పి యట్టియు త్తమభక్తులకు యోగక్షేమములను సమకూర్చుచుందు ననిచెప్పెను.

'అనన్యా శ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే
తేషాంనిత్యాభియుక్తానాం యోగక్షేమంవహామ్యహమ్'

—అని భగవద్గీత.

అట్టియేకాంతభక్తులే పరమభాగవతు లని చెప్పఁబడుదురు.

"సర్వభూతేషు యఃపశ్యే ద్భగవద్భావ మాత్మనః
భూతాని భగవత్యాత్మ న్యేష భాగవతోత్తమః"

'గృహీత్వాపీంద్రియై రర్థా న్యో నద్వేష్టి నహృష్యతి
విష్ణోర్మాయామిదంపశ్యన్ సవై భాగవతోత్తమః'

—అని భాగవతము-స్కంధము 11.

అట్టియుత్తమభక్తులే సాధువు లనంబడుదురు:—
సాధువుల లక్షణమును శ్రీకృష్ణుఁడుద్ధవున కి ట్లుపదేశించెను.

"కృపాళు రకృతద్రోహ స్తితిక్షు స్సర్వదేహినాం
సత్యసారోఽనవద్యాత్మా సమ స్సరోపకారకః
కామైరహతధీ ర్దాంతో మృదు శ్శుచి రకించనః
అనీహో మితభుక్శాంత స్థిరో మచ్శరణో మునిః
అప్రమత్తో గభీరాత్మా ధృతిమాꣳ జితషడ్గుణః
అమానీ మానదః కల్యో మైత్రః కారుణికః కవిః
ఆజ్ఞాయైవం గుణాన్దోషాన్ మయాదిష్టానపిస్వకాన్
ధర్మాన్ సంత్యజ్య యస్సర్వాన్ మాం భజేత్సోపి సత్తమః
జ్ఞాత్వాజ్ఞాత్వాపియేవైమాం యావాన్ యశ్చాస్మి యాదృశః
భజంత్యనన్యభావేన తేవై భక్తతమామతాః'.

—అని భాగవతము-స్కంధము 11.

"వాక్సూనృతాదయా దానం దీనోపగతరక్షణం
ఇతిసంగస్సతాంసాధు హ్యేతత్సత్పురుషవ్రతమ్
యే ప్రియాణి ప్రభాషంతే ప్రయచ్ఛంతిచసత్కృతిం
శ్రీమంతోఽనింద్యచరితాస్తే దేవానరవిగ్రహాః
శుచిరాస్తిక్యపూతాత్మా పూజయే ద్దేవతా స్సదా
దేవతాసద్గురుజన మాత్మవచ్ఛనుహృజ్జనం.
ప్రణిపాతేనహి గురూన్ సంతోఽనూచానచేష్టితైః
కుర్వీతాభిముఖాన్ భూత్యై దేవాన్ సుకృతకర్మణా
ఆత్మప్రశంసా మరణం ఫరనిందా తథైవచ
అనిందా పరకృత్యేషు స్వధర్మపరిపాలనం
కృపణేషు దయాళుత్వం సర్వత్ర మధురాగిరః"

—అని కామందకీయ నీతిసారము.

సత్యా నారదునివలనఁ బ్రాణనాథుని గైకొనుట

చ. అపుడు విరించిసూనుఁడు జనార్దను నెయ్యపు వాలుఁగంటిఁ జూ
చి పడఁతి నీమనోహరునిఁ జేకొను మిచ్చెద నంచుఁ బల్కుచో
నపరిమితప్రమోదభరితానన యై వెస నిచ్చె వేలుపుం
దపసికి నాత్మభూషణవితానము లన్నియు నిష్క్రియంబుగన్. 88

(వ్యా) వాలుఁగంటి-నిడుదలగు (విశాలములగు) కన్నులు గలది; నిష్క్రియంబుగన్-వినిమయముగా (మార్పుగా).

క. ఇచ్చి కయికొనియెఁ బ్రగమ్మఱి
నచ్చిగురుంబోఁడి విభుని నా వైభవముఁ
మెచ్చి కురియించి రపుడు వి
యచ్చరు లచ్చెరువుగాఁగ నలరులవానల్. 89

(వ్యా) అలరులవానల్-పుష్పవర్షములను.

వచ్చినవారిని సత్కరించుట

చ. తనుతరమధ్య యాగమవిధానము దప్పక యుండ మౌనిచే
ననుమతిఁ గాంచి ప్రమొక్క వినయంబున నందఱి నామతించి క
ల్పనగము క్రొవ్విరు ల్కనకపాత్రములం దగ నించి యిచ్చె వా
యనములు రుక్మిణీప్రభృతు లాసవతు ల్పదియాఱువేలకున్. 90

(వ్యా) ఆమతించి-పిలిచి; వాయనములు-బహుమానములు.

నారదుఁడు కృష్ణుని స్తుతించుట

క. ఈచందమున నమానుష
గోచరమహిమాఢ్యుఁ డైనగోవిందుని స
త్యాచంద్రముఖీవరు సుర
వాచంయమివరుఁడు చతురవాచాప్రౌఢిన్. 91

(వ్యా) అమానుష.....మాఢ్యుఁడు-అమానుషగోచర-మనుష్యులకుఁ దెలియరాని; మహిమాఢ్యుఁడు-మహిమచే నొప్పువాఁడు; సురవాచంయమివరుఁడు - దేవర్షి

చంద్రుఁడు; ఈ కర్తృపదమునకు 100వ పద్యమునందలి 'కొనియాడి యరిగె' నను క్రియతో నన్వయము; చతురవాచాప్రౌఢిన్-నేర్పుగలమాటల గారవముతో.

## పాదభ్రమకము

క. ధీర శయనీయశరధీ
మారవిభానుమతమమత మనుభావిరమా
సారసవననవసరసా
దారదసమతారతారతామసదరదా. 92

(వ్యా) ధీర-పండితుఁడా (సర్వజ్ఞుఁడా యనుట) శయనీయశరధీ—శయనీయ-పడకగా నుండెడు; శరధీ-సముద్రముగలవాఁడు; (జలనిధిశయనుఁడనుట); మార.....మమత—మార-మన్మథునియొక్క; విభా-కాంతికి; అనుమత - సమ్మతమైన (సమానమైన); మమత-అభిమానము గలవాడా (శరీరసౌందర్యముగలవాఁడని భావము); మనుభావిరమా—మను - మననముచేత; భావి-కలిగెడు; రమా-సంపద గలవాఁడా; (లేదా) మను-మనుష్యకోటి; భావి-కొనియాడెడు; రమా - లక్ష్మిదే గలవాఁడా యని యర్థాంతరము; సారసవననవసారసా—సార-శ్రేష్ఠమైన; సవన-యజ్ఞమునందు; నవసరసా-(శ్రేష్ఠుఁడైన) రసికుఁడైనవాఁడా (యజ్ఞభోక్తయనుట); దారదసమతారహార—దారద-పాదరసమునకు; సమ-సమానమైన; తారహార - స్వచ్ఛమైన ముత్యాలహారము గలవాఁడా; (అతిధవళమైన ముక్తాహారము గలవాఁడా యనుట).

ఇక్కడఁ బ్రాచీనముద్రితము లగు గ్రంథములలో "తారతార" యను పాఠము కానంబడియెడు. దానికిని నిదే యర్థము. (తార-ముక్తాహారము).

తామసదరదా-తామస-దుష్టులకు; దరదా-భయమును గలిగించువాఁడా.

ఈపద్యమురచన పాదభ్రమక మనంబడును. అనఁగాఁ బ్రతిపాదమును ద్రిప్పి చదివినను నదే పాద మేర్పడును గాన నీపద్యము పాదభ్రమక మనఁబడును.

ఇదియే ప్రతిలోమానులోమపాద మనఁబడును.

(వి) ఇచట శబ్దచిత్రరచనలం గుఱించి యించుక ప్రస్తావింపఁబడుచున్నది.—

యమకము, నిరోష్ఠ్యము, ఏకాక్షరి. ద్వ్యక్షరి, అనులోమవిలోమము, గర్భకవిత్వము, బంధుకవిత్వము మొదలగు శబ్దచిత్రరచన లధమంబు లని యాలంకారికులందఱును జెప్పియున్నారు.

"శబ్దచిత్రం వాచ్యచిత్రమవ్యంగ్యం త్ववరం స్మృతమ్" అని కావ్యప్రకాశిక యందు మమ్మటాచార్యుఁడు.

యమకమును గుఱించి యాచార్యదండికావ్యాదర్శమునందు

"ఆవృత్తిం వర్ణసంఘాతగోచరాం యమకం విదుః
తత్తు నైకాంతమధురం తతః పశ్చాద్విధాస్యతే"

అని చెప్పెను. అనఁగా యమకము కఠంబు మధురంబుగాదనియుఁగావున దానిం బిమ్మట నిరూపింతననియు నర్థము. ఆదికాలంబునుండి సంస్కృతకవులును దదితరకవు లును శబ్దాలంకారములను జిత్రములను గ్వాచిత్కముగాఁ బ్రయోగించుచువచ్చిరి.

వాల్మీకిమహర్షి రామాయణంబున సుందరకాండమునందుఁ బంచమసర్గ మంతయు నంత్యప్రాసనియమంతోఁ జెప్పెను. కాళిదాసుఁడు రఘువంశమున నవమ సర్గమంతయు యమకయుతంబుగా రచియించెను. పిదప భారవి మాఘుఁడు మున్నగు మహాకవులు శబ్దచిత్రంబులగు బెల్లుగాఁ గల్పించిరి.

ఆచార్యదండి యనేకవిధములగు యమకభేదములను విపులముగా నుడివి వాని కుదాహరణము లిచ్చియున్నాఁడు. గోమూత్రికాబంధమును సర్వతోభద్ర బంధమును నేకాక్షరద్వ్యక్షరరచనలను స్వరనియమరచనలను నిరూపించియున్నాఁడు. తనదశకు మారచరిత్రమునం దుత్తరపీఠికయందు సప్తమోల్లాసమంతయు నిరోష్ఠ్యముగా వ్రాసెను.

భారవి తనకిరాతార్జునీయమునందు 15వ సర్గయందు శబ్దచిత్రరచన లనేకములు గావించెను.

"ససాసిసాసుసూసి సాసో యేయా యేయా యయాయయసి
ఉలాలీలాంలలోఽలోలసి శశిశశిశుశిసిశశన్"

ఇది యేకాక్షరపాదము. (15-5)

ననోనన్నున్నోనున్నోనో నానానానానానను
నున్నోనఽనున్నోననున్నేనో నానేనానున్నన్నున్ననుత్"

ఇది యేకాక్షరశ్లోకము. (15-14)

"దేవాకానినికావాదేవాహికా స్వస్వకాహివా
కాకారేభభరే కాకా నిస్వభవ్య వ్యభస్వని"

ఇది సర్వతోభద్రబంధము. (15-25)

"వికాశమీయుర్జగతీశమార్గణాసి
వికాశమీయుర్జగతీ శమార్గణాసి

వికాశమీయుర్జగతీ శమార్గణాః
వికాశమియుర్జగతీ శమార్గణాః"

ఇది సర్వత్రయమకము. (15-52)

మాఘుఁడు తనశిశుపాలవధమహాకావ్యమునందు శబ్దచిత్రరచనలు విచ్చలవిడిఁ గావించెను.

"జజౌజోజాజి జిజ్జాజీ తంతతోఽతితతాతితత్,
భాభోభీభిభూభాభూ రారారిరరిరీరరః"

ఇది యేకాక్షరపాదశ్లోకము (19-3)

"సకారనానాకారకాస కాయసాదదసాయకా
రసాహవావాహసార నాదవాదదవాదనా"

ఇది సర్వతోభద్ర బంధము (19-27)

"సా సేనాగమనారంభో రసేనాసీదనారతా
తారనాదజనామత్త ధీరనాగమనామయా"

ఇది మురజబంధము (19-29)

"నానాజావవజానానా సాజనౌఘఘనౌజసా
పరానిహాఽహానిరాపతాన్వియా తతయాన్వితా"

ఇది ప్రతిలోమానులోమపాద శ్లోకము (19-40)

ఇదియే పాదభ్రమక మనంబడును

"ప్రవృత్తే వికసద్ధ్వానం సాధనేప్య విషాదిభిః
వవృషె వికసద్ధ్వానం యుధమాప్య విషాణిభిః"

ఇది ద్వ్యక్షశ్లోకము. (19-46)

'నీలే నానాలనలిన నిలీనోల్లలనాలినా;
లలనా లాలనేనాలం లీలాలోలేనలాకినా'

ఇది ద్వ్యక్షరశ్లోకము. (19-84)

"డాదదోదుద్దదుద్దాసీ దాదాదో దూదదీదదోఃు
దుద్దాదందదదేదుద్దే దదాదదదదోదదఃు"

ఇది యేకాక్షరశ్లోకము. (19-114)

"సత్వంమానవిశిష్ట మాజిరభసా దాలంభ్య భవ్యఃపురో
లబ్ధాఘక్షయశుద్ధిరుద్దురతర శ్రీవత్సభూమి ర్ముదా

ముక్త్వాకామమపాస్తభీః పరమృగవ్యాధస్సనాదంహరే
రేకౌఘై స్సమకాలమభ్రముదయీరోపై స్తదా తస్తరే"

ఇది చక్రబంధము. (19-120)

శబ్దాలంకారములలో నధమం బని చెప్పిన ధ్వన్యాలోకకర్త యగు నానందవర్ధనాచార్యుడే తన దేవీశతకమునం దనేక చిత్రరచనలు గావించియున్నాడు.

"యయాయాయాయ్యయాయూయంయోయోయంయేయయైయయాం
యయుయాయియయేయాయ యయేఒయాయాయయాయయున్"

ఇది యేకాక్షరశ్లోకము.

"జితానయాయానతాజి తారసాతతసారతా
నసావనానావసాన యాతనారిరినాతయా"
"సావక్షశవర్యానుత విభవితనుర్యావలక్షివభాసా
జానానస్యాశయప్రానవనశినవనప్రాయశస్యానజా
సాతంవర్మాననస్థారహసిరసిహరస్థాననర్మావతంసా
పాయాదక్తారణత్రామతనమనతమత్రాణరక్తాదయాపా"

ఇది ప్రతిపాద ప్రతిలోమానులోమ శ్లోకము.
ఇదియే పాదభ్రమకము.

ఇంకను నుదాహరణంబులు గ్రంథవిస్తరభీతిచే జూపఁబడవయ్యె.

ఆంధ్రమహాకవులును స్వల్పముగా ఛేకయమకాదిశబ్దచిత్రంబులను బ్రయోగించియున్నాడు.

"ద్రోణము గాంచె నిర్ఝరవధూజనమంగళగేయవిస్ఫుర
ద్రాణము దీపరాజిరుచిరస్ఫురదోషధిసత్త్వకల్పిత
త్రాణము రత్నదీధితివిరాజితహాటకసానుమండలీ
కోణము నభ్రచుంబిగురుకూటవికస్వరధాతుశోణమున్"

భాస్కరరామాయణము, యుద్ధకాండము.

మణిఘృణిగణయుతరశనా, ఝణఝుణితాగణితరణిత చరణాంచితభూ
షణఘోషణరచనవిచ, క్షణకంకణకింకిణీకఝుంకృతు లారన్"

భాస్కరరామాయణము, బాలకాండము.

బమ్మెరపోతన భాగవతమునందు శబ్దాలంకారములు బహుళముగా ప్రయోగించి యున్నాడు.

'పావనములు దురితలతా, లావనములు నిత్యమంగళ ప్రాభవసం
జీవనములు లక్ష్మీసం, భావనములు వాసుదేవపదసేవనముల్'

—భాగవతము, స్కంధము 1.

'విరియుఁ గువలయంబు విధపధంబు ఛళించు
నెసఁగుభువనభంగ మీవు ఘొలయ
మలయవలదు పవన జలదవేణికలపై
మలయవలదుపవనవలయభవన'

—వసుచరిత్ర. ఆ 4.

'ఈదండముపరపాదప, వేదండము పరమపటిమవిహసితపురభి
త్కోదండము భవదీయభు, జాదండమునన్ ఘటింప జయమగు నాజిన్'

—వసుచరిత్ర. ఆ.6.

ఆధునికకవులు శబ్దచిత్రరచనలను బహుళముగాఁ గావించియున్నారు. కేవల వేదాంతగ్రంథ మగు సీతారామాంజనేయసంవాదమునంచు:-


'క. నానానూనుని ననిన న్నే నేనన నిన్ను నన్ను నేననుననినన్,
నేనును నేనన్నానా నేనును నిన్నెని నన్ను నిను నేనననా"

అని యేకాక్షరపద్యము గలదు. ప్రబంధరాజశిరోభూషణ వేంకట విజయ విలాస మను కావ్యము సకలవిధము లగు శబ్దచిత్రరచనలతో నిండియున్నది. క్లేశకరం బును సరసార్థభావహీనంబును గేవలశబ్దవై చిత్ర్యమాత్రఫలంబును నగు శబ్దచిత్రరచన యుత్తమకావ్యము కాకున్నను జదువరులకు రుచిభేదము గలుగుటకును గొందఱికదియిష్ట మగుటంజేసియు నిరచనావై చిత్రిని మహాకవులును దమయుత్తుకావ్యములలోఁ గ్వాచిత్కముగాఁ గావించియున్నారనియు నంతమాత్రమున నుత్తుకావ్యత్వమునకు హాని వాటిలఁదనియుఁ దెలియవలయు.

ఇంక దీనిని విస్తరింపనేల.

## గోమూత్రికాబంధము

క. విదళితదైత్య రమాగృహ
పదసారసవినత దేవ పతగేశహయా
చిదమిత చైత్యశమావహ
మదవారణ విమతభావ మతపాశజయా. 93



(వ్యా) విదళితదైత్య-నఱుకఁబడిన రాక్షసులు గలవాఁడా (రాక్షసులను జంపినవాఁడా యనుట); రమాగృహ-లక్ష్మికి నివాసస్థాపనమైనవాఁడా; పదసారసవినతదేవ పదసారస-పాదకమలముల యందు; వినత-నమస్కరించుచున్న; దేవ-దేవతలుగలవాఁడా; పతగేశహయా-పక్షీంద్రమును వాహనముగాఁ గలవాఁడా; చిదమిత—చిత్-జ్ఞానముచేత; అమిత-అప్రమేయుఁడా; (అప్రమేయ జ్ఞానస్వరూపుఁడా యనుట); చైత్యశమావహ—చైత్య-జీవులకు; శమ-శాంతిని; ఆవహ-కలుగఁజేయువాఁడా; మదవారణ-మదమును బోఁగొట్టువాఁడా (అహంకారమును బోఁగొట్టువాఁడనుట); విమత భావమతపాశజయా-విరుద్ధములగు భావములు మతములు పాశములు (బంధములు) వీనినిజయించినవాఁడా;విరుద్ధభావములు-కామక్రోధాదులు;విరుద్ధమతములు-నాస్తికాదులు;

విరుద్ధపాశములు-భయసంశయ జుగుప్సాదులు


ఇది గోమూత్రికా బంధము. దీని యుద్ధారము:—

తే. మొనసి గోమూత్రరేఖలమూఁదు, వలయుపదంబు నాలుగంఘ్రులను ద్రావి
చదివిరేనియు సుకవులు సమ్మదమున, ధాత్రిగోమూత్రికాఖ్యబంధంబు దనరు.

శ్లో. వర్ణానా మేకరూపత్వం య ద్యేకాంతర మర్ధయోః
గోమూత్రికేతి త త్ప్రాహు ర్దుష్కరం తద్విదో విదుః.

—అని కావ్యాదర్శమున దండి.

నాగబంధము



చ. జలదవితాననీల ఖలసాలకులక్షతివారణేశ ని
శ్చలమునివారపాల సురచారణయక్షనవానుకూల కుం
డలివరహారలోల నరనారదతత్పర భూవిధేయ యు
జ్జ్వలమనునీతిశీలితవశంవద శక్రరమానికేతనా. 94

(వ్యా) జలదవితాననీల—జలద - మేఘములయొక్క;వితాన-సమూహముల వలె;నీల-నీలవర్ణుఁడా;ఖల.....వారణేశ—ఖల - దుష్టులనెడు;సాలకుల - చెట్లసమూహములను;క్షతి - నశింపజేయు;వారణేశ - గజేంద్రమా;నిశ్చలమునివారపాల నిశ్చలచలింపని;(అనఁగా నిశ్చలమనస్సులు గల);మునివార-మునిబృందములను;(అనఁగా యోగీశ్వరులను);పాల-రక్షించువాఁడా;

నిశ్చలమునలే యోగులు. యోగ మనఁగాఁజి త్తవృత్తినిరోధము. అనఁగాఁజిత్తైకాగ్ర్యహేతువగు నుపాసనము. యోగి సంకల్పములను సన్న్యసింపవలయు.

'న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన"అని భగవంతుం డగుశ్రీకృష్ణుఁడు చెప్పి యోగిలక్షణములను నిట్లు నుడివెను.

జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మాసమాహితః
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః.
జ్ఞానవిజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః.
సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థద్వేష్యబంధుషు
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే.

—భగవద్గీత. అ. 6.

సుర...కూల—సురలు చారణులు యక్షులు వీరికి హితము సేయువాఁడా;కుండలివరహారలోల—కుండలివర-వాసుకిని:హార-హారముగాఁగలపరమశివునియందు;లోల-ఆసక్తుఁడా;(హితుఁడా యనుట);(కుండలి - సర్పము);నరనారదతత్పర-నరుఁడు నారదుఁడను ఋషులయెడ నాదరము గలవాఁడని భావము:భూవిధేయ-భూమికి విధేయుఁడా;(అనఁగా భూదేవికి వశుఁడనుట);ఉజ్జ్వల...వశంవద—ఉజ్జ్వల - ప్రకాశించుచున్న;మనునీతి-మనువుయొక్క హితోపదేశములందు;(అనఁగా వాని నాచరించుటయం దనుట);శీలిత-స్వభావముగలవారికి; వశంవద-విధేయుఁడా;(అనఁగా నట్టివారికిఁ బ్రసన్నుఁడని భావము);శక్రరామా-దేవేంద్రునియైశ్వర్యమునకు;నికేతనా-స్థానమైనవాఁడా;(అనఁగా దేవేంద్రునిపంటిభోగము కలవాఁడా.)

ఇది నాగబంధము. దీని యుద్ధారము:—

ఇలతో నెనుబదినాలుగు, నిలయంబులు నగుఁ బయోవనిభ్రనీలాంగా

మెలిగొన్నపామువలె వెలు,ప లగున్ దలతోఁక నాగబంధంబునన్.

—అని అప్పకవీయము.


చ. సరిగా నల్ నవకోష్ఠముల్ నెఱపి దాసందళరీతిం బర
స్పరరేఖల్ గదియించి పార్శ్వము లధోభాగంబు కోణఁబులుం
బరివేష్టింపఁగఁ జుట్టి పుచ్చముఖముల్ ప్రాగ్రేఖలం దీర్చిస్ర
గ్ధరయో చంపకమాలయో యొగి నిడంగా నాగబంధంగున్.

—అని ప్రబంధసంబంధబంధనిబంధనగ్రంథము.

## భూరికాబంధము

క. శ్రీవర వరవరహృతభవ
భావన వనజాయతాక్ష పాలితవిబుధా
ధావితదనుభవ నియమిస
భావనచతురాసముద్ధ్వతార్ణవవసుధా. 95

(వ్యా) శ్రీవర-లక్ష్మీదేవికి మగఁడా;వర-భావన—వర-శ్రేష్ఠమైనఁ(మహిమ వంతమైన);వర-దేవతాప్రాప్తము లగు ప్రసాదములచేత;హృత - హరింపఁబగిన;భవ భావన-సంసారచింతలు కలవాఁడా;(అనఁగా భక్తులకు వరము లొసంగి వారిసంసృతి క్లేశములను బోఁగొట్టువాఁడని భావము;వనజాయతాక్ష-కమల ములవలె విశాలములగు కన్నుగలవాఁడా;పాలితావిబుధా-రక్షింపఁబడిన దేవతలు కలవాఁడా;ధావిత దనుభవ-



ధావిత-తఱుమఁబడిన; దనుభవ - రాక్షసులు కలవాఁడా; నియమి... చతురా— నియమి-మునులయొక్క,సభా-మొత్తములను;అవన-రక్షించుటయందు; చతురా-సమర్థుఁడైనవాఁడా;సముద్ధృతార్ణవవసుధా —సముద్ధృత-పైకెత్తఁబడిన; ఆర్ణవవసుధా - సముద్రమందలి భూమి కలవాఁడా;(అనఁగాసముద్రమున మునిగిఁనభూమిని బైకెత్తినవాఁడా యనుట);వరాహోత్తారకథ యిచట సూచితము.

ఇది ఛురికాబంధము. (ఛురికా-కత్తి) దీని యుద్ధారము —

చరణాంత్యవర్ణమొక్కటి, చరణయుగాద్యంఁబు జేసి సరసులు మున్మా
రిరుగడలమధ్యమొకటిగఁ, బఱుజులగదియింప ఖడ్గబంధం బొనరున్.


--అప్పకవి.

ఈపద్యమున మొదటి పాదమున 'శ్రీవర వరపదహృత' యనియే యన్నిగ్రంథములలోను పాఠము కానంబడుచున్నది. పదహృత యని యన్నచో ఛురికాబంధమున వక్షరవ్యావృత్తి భంగమగును గాన 'వరహృత' యనియే కవి వ్రాసియుండనోపు నని యూహించి యట్లు సవరించితి.

## చక్రబంధము

శా. చిత్రాకృత్యభినందితవ్రజమృగాక్షీమధ్యగా యక్షరా
మిత్రోష్ణద్యుతిదిగ్ధచక్ర జనివల్మీకర్ష్ణ పా కృష్ణభా
సత్రారాధ్య నుతింతు నిను జగదీశా విక్రమాతిస్థిరా
రాత్రీనాంచితభామితాబ్జ సదయా రాధానుభావాకరా. 96

(వ్యా) చిత్రా.....మధ్యగా—చిత్రాకృతి - చిత్రమైన యాకారములచేత; అభినందిత-సంతోషపెట్టఁబడిన; వ్రజమృగాక్షీ-గొల్లవనితలయొక్క; మధ్యగా-మధ్యమును బొందినవాఁడా; (వారిచేతనుండువాఁడా యనుట); అక్షరా-నాశరహితుఁడా; మిత్రో...చక్రమిత్ర - సూర్యునియొక్క; ఉష్ణద్యుతి - తీక్ష్ణకాంతులచేత; దిగ్ధ - పూయఁబడిన; చక్ర-చక్రాయుధముఁగలవాఁడా; అనఁగా-సూర్యకాంతులవలెఁ దేజరిల్లుచక్రము గలవాఁడా యనుట; జనివల్మీకర్ష్ణపా—జని—సంసారమనెడు; వల్మీక-పుట్టలకు; ఋక్షపా-భల్లూకపతియైనవాఁడా; (నశింపఁజేయువాఁడాయనుట); కృష్ణభా-నల్లనికాంతి గలవాఁడా; సత్రారాధ్య - యాగములఁదుఁ బూజింపఁదగినవాఁడా; జగదీశా-లోకనాయకా; విక్రమాతిస్థిరా - పరాక్రమచేత మిక్కిలి ధీరుఁడా; రాత్రీ ...తాబ్జ—రాత్రీన (రాత్రి+ఇన) చంద్రునియొక్క; అంచిత-అందమైన; భా-కాంతులచేత; మిత-కొలువఁబడిన (అనఁగా బోల్పఁబడిన); అబ్జ-శంఖము గలవాఁడా; (అనఁగా జంద్రునికాంతులవలె ధవళమగుశంఖము గలవాఁడా యనుట); సదయా-దయతోఁగూడినవాఁడా; రాధానుభావాకరా—రాధా—రాధాదేవియొక్క; అనుభవ-



విభవములకు; మహిమములకు; ఆకరా-స్థానమైనవాఁడా; నిన్ను -నుతింతున్.

ఇది చక్రబంధము. ఉద్ధారము :- —

మ. పయిఁబై గాఁ బదిచుట్లునాఁ బుదళములో ప్రాగ్రేఖలం దీర్చి స్వా
హ్వాయపత్యాహ్వయముఖ్యచిహ్నములు గన్పట్టంగఁ బాదత్రయా
శ్రయరేఖాంత్యపదాశ్రయాదివృతిగా శార్దూలవిక్రీడితా
హ్వాయవృత్తంబు యథాక్రమంబుగ లిఖింపం జక్రబంధం బగున్.

ఈ పద్యము రెండవపాదమున నన్నిపుస్తకములలోను 'జనివల్లీకర్షణా, యనియే పాఠ మున్నది. అట్లున్నచో యతిభంగ మగును గావున 'జనివల్మీకర్షణా' యని సవరించితి.

ఇందు మూఁడవచుట్టు 'కష్ణరాయకృతి' యనియును నాఱవచుట్టు నంది తిమ్మనకవి; యనియు వచ్చునట్లు కృతిపతిపేరును గవి పేరును బొందింపఁబడియున్నవి.

## ద్వ్యక్షరి

క. మనమున ననుమానము నూ
నను నీనామ మను మనుమననమును నేమ
మ్మున మావ నన్ను మన్నన
మను మను నానామునీనమానానూనా. 97

(వ్యా) నానామునీనమానానూనా—నానా - సకల; మునీన - మునిశ్రేష్ఠుల యొక్క; మాన-ప్రమాణములకు; అనా-అధికుఁడా; (అనఁగా ఋషులకందఱికును నప్రమేయమైనమహిమ కలవాఁడనట; మనమునన్-మనస్సునందు; అనుమానమున్-సందేహమును; ఊనను-పెట్టను; 'సంశయాత్మా వినశ్యతి' అని భగవద్గీత; నీనామమను-నీపేరనెడు; మను-మంత్రముయొక్క; మననమును-ధ్యానమును; నేమమ్మునన్-నియమముతో; మానన్-వదలను; నన్నున్-ఱట్టి ఏకాంతభక్తుఁడ నగునన్ను; మన్ననన్-ప్రీతితో; మనుమను-మనుము + అను-జీవింపు మని చెప్పము; అనఁగా ననుగ్రహింపుమా యనుట.

ఇది ద్వ్యక్షరకందము.

## ద్వికంద క్రౌంచపద వృత్తము

అంకురితశ్రీసంగభుజాంకా హరిహయమణిమదహారతనువర్ణా
సంకటకృద్దైత్యాశయశంకాజననిజచరిత శయధృతశంఖా
పంకజనాభా భంజితపంకా పరమపురుష భవపరిభవనామా
శంకరభావా కిసలయసంకాశపదయుగ కలశశరనిధిశయనా. 98

(వ్యా) అంకురిత...భుజాంకా—అంకురిత-మొలచిన; శ్రీ-లక్ష్మియొక్క; సంగ-కూడికవలని; భుజాంక-భుజచిహ్నము గలవాఁడా; అనఁగా లక్ష్మిదేవితోడి సంగముచే శుభరేఖలు భుజములయందుఁ గలవాఁడా యని భావము. శ్రీసంగ-సంపదయొక్క కూడికగల యనియు నర్థము చెప్పవచ్చును. హరి...తనువర్ణా—హరిహయమణి - ఇంద్రనీల మణులయొక్క; మద - గర్వమును; హర - పోగొట్టు; తనువర్ణా - దేహకాంతిగలవాఁడా; అనఁగా నీలవర్ణముగల శరీరకాంతిగలవాఁడా

యని భావము; సంకట...చరిత—సంకటకృత్-కష్టములను గలిగెంచెడు; దైత్య-రాక్షసులయొక్క; ఆశయ-కోరికలకు; శంకాజనన-సందేహమును బుట్టించు; నిజ చరిత-స్వకీయవృత్తాంతము గలవాఁడా;అనఁగా రాక్షసుల యాటోపము బోఁగొట్టు నడవడి గలవాఁడా యనుట; శయ-హస్తమునందు; ధృత ధరింపబడిన; శంఖా-శంఖ ము కలవాఁడా; పంకజనాభా - తమ్మిబొడ్డు కలవాఁడా; భంజితపంకా—భంజిత - పోఁగొట్టఁబడిన; పంకా-పాపము కలవాఁడా; పరమపురుషా-పురుషోత్తముఁడా భవపరి భవనామా—భవ-సంసారమును; పరిభవ-తిరస్కరించెడు; నామా-పేరు కలవాఁడా; అనఁగాఁ గృష్ణుని దివ్యనామమును వచించినంతమాత్రముననే జనులపాపములు నశించు నని భావము.

హరి ర్హరతి పాపాని దుష్టచిత్తైరపి స్మృతః
అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవహి పావకః

శంకరభావా-శివుఁడుభావమునందుఁ గలవాఁడా; (శివునిధ్యానించువాఁడనుట;) కిసలయ...పదయుగ—కిసలయ చిగుళ్లతో; సంకాశ-సమానమైన; పదయుగ-పాద ములు గలవాఁడా; కలశ...శయనా—కలశశరనిధి-క్షీరసముద్రమునందు; (శరనిధి-జలనిధి;) శయనా-పవ్వళించువాఁడా.

ఇది ద్వికందక్రౌంచపదవృత్తము

క్రౌంచపదవృత్త లక్షణము.

ప్రతి పాదమునకు భ మ స భ న న న య గణములును బదునొకండవయక్షర మును బందొమ్మిదవ యక్షరమును యతిస్థానములనుగలది. ఇందు రెండుకందపద్యము లిమిడియున్నని. రెండేసిపాదము లొక్కొక్క కందపద్యముగాఁ జదువనగును. ఇట్లు రచించుట గర్భకవిత్వ మనఁబడును.

భుజంగప్రయాత గర్భ స్రగ్విణి

వాసుదేవా ఘనస్వచ్ఛ కాంతీ రమా
వాస వంశస్వరవ్యక్త వేదక్రమా
రాసలాస్యప్రకారప్రవీణోద్యమా
వాసవాదిస్తుతవ్యక్తనామా నామ. 99

(వ్యా) వాసుదేవా - వసుదేవుని పుత్రుఁడా;ఘనస్వచ్ఛకాంతీ—ఘన-మేఘ మువంటి;స్వచ్ఛ - శుద్ధమైన;కాంతి - కాంతికలవాఁడా;రమావాస - లక్ష్మీదేవికి నివాస

స్థానమా;వంశ...క్రమా — వంశ.పిల్లనగ్రోవియొక్క;స్వర - నాదముచేత;వ్యక్త స్పష్టమైన;(తెలియఁబఱుపఁబడిన)వేదక్రమా-వేదములయొక్క వరుస కలవాఁడా; అనఁగా నద్దేవుని పిల్లనగ్రోవిస్వరములు వేదతుల్యములై యొప్పు నని భావము; రాస లాస్య.....ద్యమా—రాసలాస్య - రాసక్రీడయను నర్తనవిశేషముయొక్క;ప్రకార-విధమునందు;ప్రవీణ - చతురమైన;ఉద్యమా - ప్రయత్నముగలవాఁడా;(అతిసతుర ముగా రాసక్రీడలు సలుపువాఁడా యని భావము);వాస .. నామా—వాసవాది-ఇంద్రుఁడు మొదలగువారిచేత;స్తుత-పొగడఁబడిన;వ్యక్త - స్పష్టమైన;నామ - నామ దేయము కలవాఁడా;నమః-నమస్కారము.

ఇది భుజంగప్రయాతగర్భ స్రగ్విణి.

స్రగ్విణీవృత్తలక్షణము—

ప్రతిపాదమునకు నాలుగు రగణములును సప్తమాక్షరము యతిస్థానమును గలది.

భుజంగప్రయావృత్తలక్షణము—

ప్రతిపాదమునకు నాలుగు యగణములను సప్తమాక్షరము యతి స్థానమును గలది.

(నమో యనుపదము మొదలుగాఁ జదివిన భుజంగప్రయాత మగును.)

క. అని చిత్రగతుల నవ్విభుఁ
గొనియాడి మునీంద్రుఁ డరిగె గోపవధూటీ
జనతావల్లభుఁడును మి
త్రనికాయముతోడ నిజపురంబున కరిగెన్. 100

(వ్యా) చిత్రగతులన్ - నానాప్రకారములుగా; కొనియాడి - స్తుతించి; స్తుతి యనఁగా గుణసంకీర్తనము, కేవల భగవన్నామోచ్చారణరతిని స్తుతియందుఁ జేరును.

(వి) ఇచ్చట విష్ణునామసంకీర్తనమహిమమ్మంగూర్చి యించుక లిఖింపఁ బడుచున్నది:-

హరినామసంకీర్తనము సర్వపాపహరంబనియు సర్వశుభప్రదాయకం బనియుఁ బురాణములు వక్కాణించుచున్నవి.

'ధ్యాయన్కృతే యజన్యజ్ఞై స్త్రేతాయాంద్వాపరేఽర్చయన్
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్యకేశవమ్,

—అని విష్ణుపురాణము.

మఱియుఁ బురాణవచనములు:—

ధ్యాయేన్నారాయణం దేవం స్నానాదిషు చ కర్మసు
ప్రాయశ్చిత్తం హి సర్వస్య దుష్కృతస్యేతి వై శ్రుతిః
అతిపాతకయుక్తోఽపి ధ్యాయ న్నిమిష మచ్యుతమ్
భూయ స్తపస్వీభవతి సంక్తిపావనపావనః
హరిర్హరతి పాపాని దుష్టచిత్తైరపి స్మృతః
అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవ హి పావకః
జ్ఞానతోఽ జ్ఞానతోవాపి వాసుదేవస్య కీర్తనాత్
తత్సర్వం విలయఁయాతి తో యస్థం లవణం యథా
హరే ర్నా మైవనామైన నామైవ మమజీవనం
కలౌ నాస్యేవ నాస్యేవ గతి రన్యథా
స్తుత్వా విష్ణుం వాసుదేవం విపాపో జాయతే నరః
విష్ణోస్సఁపూజనా న్నిత్యం సర్వపాపం ప్రణశ్యతి,

హరినామసంకీ ర్తనధ్యాననమస్కారాదులు హింసాదిరహితముగాఁ జేసిననే ఫల వంతమగు. అట్లు చేయువాఁడే వైష్ణవుఁడు.

'నచలతి నిజవర్ణధర్మతోయ, స్సమమతిరాత్మసుహృద్విపక్షపక్షే
నహరతి నచహంతి కించుదుష్టై, స్స్నితమనసం తమవేహి విష్ణుభక్తమ్'
'ఏమలమతి రమత్సరః ప్రశాంత, శ్శుచిచరితోఽఖిలసత్త్వమిత్రభూతః
ప్రియహితవచనో స్తమానమాయో, వసతిసదాహృది తస్య వాసుదేవః

—అని భాగవతమున వైష్ణవలక్షణము చెప్పఁబడినది.

హరిసమర్చనము సర్వకామప్రదం బనుటకు మఱియుఁ గొన్ని పురాణవచన లుదాహరింపఁబడుచున్నవి:—

'యం యం కామ మభిధ్యాయే త్తం త మాప్నో త్యసంశయమ్
సర్వా కామా నవాప్నోతి సమారాధ్య జగద్గురుమ్'
అపశేనాపి య న్నామ్ని కీర్తితే సర్వపాతకైః
పుమా న్విముచ్యతె సద్య స్సింహత్రస్తై ర్మృగైరివ
సకృత్ స్మృతోఽపి గోవిందో నృణాం జన్మశతైః కృతమ్
పాపరాశిం దహత్యాశు తూలరాశి మివానలః
ఏకోఽపి కృష్ణస్య కృతప్రణామో

దశాశ్వమేధావభృథేన తుల్యః
దశాశ్వమేధీ పునరేతి జన్మ
కృష్ణప్రణామీ న పునర్భవాయ'
కావునన్ మహాభారతమునందుఁ గడపట
'ఆద్యో సర్వశాస్త్రాణి విచార్య చ పునఃపునఃఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణ స్సదా'

అని భగవంతుఁ డగు వ్యాసుఁడు నుడివి యమ్మహాతిహాసమును ముగించెను.

చ. నిజపురి కేగుదెంచి ధరణీధరుఁ డప్పుడు భోజరాజధ
ర్మజకరునాథముఖ్యమహిమండలనాథులఁ దక్కుఁగల్గు బం
ధుజనులఁ గల్పకద్రుమజనూతనదివ్యవిభూషణాంబర
వ్రజము లొసంగి పీడ్కొని నిరంతరసౌఖ్యరసైకలోలుఁ డై. 101

సుగమము.

క. తలిరులతుదఁ జినుకులు జల
జల వడియఁగఁ దడిసి మెలఁగుచలికరువలి ను
న్నొలపమున విరియుపరువపుఁ
దొలు మొగడలవలపుదెలుపు తోఁటలలోనఁ. 102

(వ్యా) తలిరులతుదన్-చిగుళ్ల కొననలనుండి; చినుకులు-జలబిందువులు; జల జలన్-జుఁజులమని; వడియఁగన్-రాఁగా; తడిసి; మెలఁగు-సంచరించు; చలికరువలి-చల్లని మలయమారుతముయొక్క; నున్నొలపమునన్-మృదుప్రసరణముచేత; విరియు-వికసించుచున్న; పరువపు-ప్రాయము గల; తొలుమొగడల-మొదట వేసిన మొగ్గలయొక్క; వలపు-పరిమళమును; తెలుపు-ప్రకటించు; తోఁటలలోనన్-ఆరామములందును.

ఈ వాక్యమునకు 105 వ పద్యమునందలి 'యోలలాడుచుండె' నను క్రియాపదముతో నన్వయము.

ఈపద్య మంతయు నచ్చ తెలుఁగుపదములతోడను సర్వలఘువులతోడను మనోహరముగాఁ గూర్పఁబడినది.

అలంకారము—వృత్త్యనుప్రాసము.

కావ్యగుణములు: ప్రసాదము-మాధుర్యము-సౌకుమార్యము.

క. దరదళదంబుజముకుళో
దరదళమిళదళికులచ్ఛదప్రహతిసర
త్సరసరసజోధూసరపరి
సరసరసీతీరకుంజసదనస్థలులన్. 103

(వ్యా) దర-కొంచెముగా; దళత్-వికసించిన; అంబుజముకుళ-తామరమొగ్గలయొక్క; ఉదరదళ-నడురేకులయందు; మిళత్-కూడుకొనిన; అళికుల - తుమ్మెదలకూటువలయొక్క; ఛద-ఱెక్కలయొక్క; ప్రహతి-ప్రహతి-తాకుడులచేత (కొట్టుటచేత) సరత్ - జాఱుచున్న; సరస - రసవంతమైన:రజః - పరాగముచేత; ధూసర - బూడిదవర్ణముగా నైన: పరిసర-చుట్టుప్రక్కలనుండు; సరసీతీర-కొలకులగట్టులందలి; కుంజసదనస్థలులన్-పొదరింటిప్రదేశములందును. ఇది యొకటెసకూసము.

ఈ వాక్యమునకును 105 వ పద్యమునందలి 'యోలలాడుచుండె' నను క్రియాపదముతో నన్వయము. ఇది కేవలసంస్కృతపదములతో మనోజ్ఞముగారచింపబడినది. అలంకారములు కావ్యగుణములు పైయట్లు;యమకమును నరయునది.

క. మరకతగోమేదకపు
ష్యరాగవిద్రుమవిదూరసంభవముక్తా
హరినీలవజ్రకురువిం
దరత్నమయకృతకభూమిధరకందరలన్. 104

(వ్యా) విద్రుమ-పగడము;విదూరసంభవ-వైదూర్యము;కురువింద - కెంపు
కృతకభూమిధర-కృతకాద్రులయొక్క;కందరలన్-గుహలయందు

ఈ వాక్యమునకును 105 వ పద్యమునందలి 'యోలలాడుచుండె' నను క్రియాపదముతో నన్వయము.

సీ. భోజకన్యాసరిద్రాజహంసము సత్య
భామాళుకీకేళిపంజరంబు
జాంబవతీనిశా చంద్రోదయంబు కా
ళిందీసరోజినీందిందిరంబు

భద్రాకలాపినీప్రావృడంబుదము సు
దంతారసాలలతాపికంబు
మిత్రవిందావనీచైత్రాగమము లక్ష
ణాహారయష్టికానాయకంబు
తే, షోడశసహస్రకామినీస్తోమధేను
కారిరంసామదోత్కటవారణేంద్ర
మనఁగ సౌఖ్యాంబునిధి నోలలాడుచుండెఁ
గృష్ణుఁ డఖిలావనైకవర్తిష్ణుఁ డగుచు. 105

(వ్యా) భోజకన్యా-రుక్మిణియనెడు; సరిత్-నదికి;రాజహంసము - రాయం చయగువాఁడును;సత్యభామా - సత్యభామయనెడు;కుకీ - ఆఁడుచిలుకకు;కేళిపంజరంబు - క్రీడించు గూఁడగువాఁడను;జాంబవతీ - జాంబవతియనెడు;నిశా - రాత్రికి; చంద్రోదయంబు - చంద్రోదయమగువాఁడును;కాళిందీ - కాళింది యనెడు;సరోజినీ-తమ్మితీఁగకు;ఇందిందిరంబు-తుమ్మెదయగువాఁడును;భద్రా - భద్ర యనెడు; కలాపినీ- ఆఁడునెమలికి;ప్రావృడంబుదము - వర్షాకాలపు మేఘ మగువాఁడును; సుదంతా-సుదంతయనెడు; రసాలలతా-తియ్యమామిడితీఁగకు (చెట్టునకు); పికంబు-కోయిలయగువాఁడును; మిత్రవింద-మిత్రవింద యనెడు; వనీ-వనమునకు; చైత్రాగమము-వసంతునిరాకయగువాఁడును; లక్షణా-లక్షణ యనెడు; హారయష్టికా-ముత్యాలహారమునకు;(ఇష్టి-కొయ్య;కొయ్యవలెఁ బొడువుగా నుండుటవలనహారయష్టియనిపేరు); నాయికంబు-నాయకమణియగువాఁడును; షోడశ.....వారణేంద్రము — షోడశసహస్రపదాఱుపేవురైన; కామినీ-యలపుగల యువతులయొక్క; స్తోమ-గుంపులనెడు; ధేనుకా-ఆఁడేనుఁగులతోడ; 'కరిణిధేనుకా వళా"యనియమరుఁడు;రిరంసా-(రంతుమ్ + ఇచ్ఛా; సన్నంతము)క్రీడింపవలయునని యిచ్ఛగలిగిన;మదోత్కట-మదాతిరేకముగల;వారణేంద్రము-గజేంద్ర మగువాఁడును; అనఁగన్-వినునట్లు; కృష్ణుఁడు-; అఖిలా..... డగుచున్—అఖిల. ఎల్లవారిని; అవ-రక్షించుటయందు; ఏక - ముఖ్యముగా; వర్తిష్ణుఁడగుచున్-వర్తించుస్వభావము కలవాఁడై; సౌఖ్యాంబునిధిన్ - సుఖసాగరమునందు; ఓలలాడుచుండెన్ - తెలియాడుచుండెను; వినోదముగా విహరించుచుండెను. అనఁగా నిరవధి కానందమును జెందుచుండె నని భావము.

అలంకారము. రూపకాంతర్గతరూపకము.

వర్తిష్ణు వనుటకు నుదాహరణము—

నిరాకరిష్ణూ వర్తిష్ణూ వర్ధిష్ణూ పరితోరణమ్
ఉత్పతిష్ణూ సహిష్ణూచ చేరతుః ఖరదూషణౌ.

—అని భట్టికావ్యము-సర్గము 5.

సీ. కౌశికగోత్రవిఖ్యాతుఁ డాపస్తంబ
సూత్రుఁ డార్వేలపవిత్రకులుఁడు
నందిసింగామాత్యునకును దిమ్మాంబకుఁ
దనయుండు సకలవిద్యావివేక
చతురుఁడు మలయమారుతకవీంద్రునకు మే
నల్లుండు కృష్ణరాయక్షితీశ
కరుణాసమాలబ్ధఘనచతురంతయా
నమహాగ్రహారసన్మానయుతుఁడు
తే. తిమ్మయార్యుండు శివపరాధీనమతి యు
ఘోరశివగురుశిష్యుండు పారిజాత
హరణ మనుకావ్య మొనరించె నంధ్రభాష
నాదివాకరతారసుధాకరముగ. 106

(వ్యా) మలయమారుతకవీంద్రునకున్-మలయమారుతుఁ డను కవివరునకు; మేనల్లుఁడు-భాగినేయుఁడు; కృష్ణరాయ.....యుతుఁడు — కృష్ణరాయక్షితీశ-కృష్ణరాయమహీపతియొక్క; కరుణా-దయవలన; సమాలబ్ధ-పొందఁబడిన; ఘన--గొప్పవియగు; చతురంతయాన-పల్లకీలు; మహాగ్రహార-గొప్పయగ్రహారములు;(అనెడు) సన్మాన-బహుమతులతో;యుతుఁడు - కూడినవాఁడు; అగ్రహారశబ్దమునకు వ్యుత్పత్తి — అగ్ర-బ్రాహ్మణభోజనమునకై; హార-రాజులు తమభూములనుండి హరించిన (అనఁగా వేర్పఱచిన) భూమి.

ఈ యగ్రహారనామ మెద్దియో మనకుఁ దెలియరాకున్నది.

తిమ్మయార్యుండు-తిమ్మయ యనుపేరుగల పూజ్యుఁడు; శివపరాధీనమతి-శివుని యందు వశమైనమనస్సు గలవాఁడు; (శివభక్తుఁ డనుట); 'శివపదాధీనమతి'యనిపాఠాంతరము దానికి పరమశివునిచరణములయం దధీనమైన మనస్సు కలవాఁడని యర్థము.

అఘోరశివగురుశిష్యుడు - అఘోరశివాచార్యులనెడివారికి శిష్యుఁడు; ఆదివాకరతారాసుధాకరముగన్-సూర్యుఁడు చంద్రుఁడు నక్షత్రములును నున్నంతకాలము; శాశ్వతముగా నుండునట్లు; ఆంధ్రభాషన్-తెలుఁగుభాసయందు; పారిజాతహరణ మను కావ్య మొనరించెన్, అని అన్వయము.

శా. వీకచ్ఛత్రితసర్వభూతల నృసింహేంద్రద్రుమాభ్యర్థితప్ర
పాకద్యోతితరూప మౌక్తికతులాభారప్రదానోన్నతా

కోక స్తన్యసమాస్రసన్నిభ హరితూక్కలంకషోద్యద్యశ
శ్శ్రీకర్ణాటమహీశ వైరికరిరాట్సింహప్రతాపోదయా. 107

(వ్యా) ఏకచ్ఛత్రిత-ఏకచ్ఛత్రముగలదిగాఁ జేయఁబడిన—అనఁగా నేకచ్ఛత్రాధిపత్యమునకు లోఁబడిన; సర్వభూతల-సమస్తభూమండలములు గలవాఁడా; ఏకచ్ఛత్రాధిపతియనుట);నృసింహ.....రూప—నృసింహోంద్రక్షమాభృత్ - నరసింహరాజుయొక్క;తపఃపాక - తపండుటచే;ద్యోతిత - ప్రకాశించుచున్న;రూప - రూపము గలవాఁడా; (నరసింహయొక్క కుమారుఁడనుట): మాక్తిక...ప్రదానోన్నతా—మౌక్తిక - ముత్యములయొక్క;తులాభారప్రదాన - తులాభారమును దానము చేయుటచే;ఉన్నతా-మహనీయుండా;కోక..... సన్నిభ — కోకస్త్రీ - వనితలకు; (చక్రవాకములవంటి వట్టువలగు స్తనములు గలది);అసమాస్త్రిసన్నిభ-మన్మథునితో సమానమైనవాఁడా;హరిత్—దిక్కులందు;కూలంకష - ఒరయుచున్న;(వ్యాపించుచున్న);ఉద్యత్ - అతిశయించుచున్న;యశశ్శ్రీ-కీర్తిసంపదలుకల్గిన; కర్ణాటమహీశ - కర్ణాటదేశాధిపతి;వైరి ..దయా—వైరి - శత్రులనెడు;కరిరాట్ - గజశ్రేష్ఠములకు;సింహపరాక్రమస్ఫూర్తి కలవాఁడా.

ఈ పద్యమునందు స్ఫురించు ధ్వనులు వివరింపఁబడుచున్నవి:—

"మౌక్తికతులాభార ప్రదానోన్నతా' - అనుటచే సత్యభామ పుణ్యకవ్రతమునాచరించినపుడు కృష్ణసహితంబుగాఁ గల్పద్రుమమును నారదమహర్షికి దానమిచ్చిన కథ స్ఫురించెడు.

'వైరికరిరాట్సింహప్రతాపోదయా'-అనుటచేఁ గృష్ణుఁడు శత్రుత్వముంబాటించుచునఁ దనతో యుద్ధముచేసిన దేవేంద్రుని జయించి విజయముఁ గాంచిన విషయము స్ఫురించెడు.

క. భువనవిజయాఖ్యసంస
న్నవరత్నవిభాప్రభాతనలినాప్త రమా
ధవచరణకమలసేవా
ప్రవణమతీ వీరరుద్రపర్వతవర్ధీ. 108

(వ్యా) భవన...నలినాప్త —భువనవిజయమను పేరుగల;సంపత్-సభయందలి;నవరత్నవిభా - నవరత్నములయొక్క కాంతులకు;ప్రభాతనలినాప్త - బాలసూర్యుఁడా;బాలసూర్యాతపము మంచును శోభింపఁజేయు స్వభావము గలది కావున

రత్నపరీక్ష చేయువారు సూర్యోదయసమయమునందు రత్నగుణములఁ బరీక్షింతురు.

అనఁగా బాలసూర్యుఁడు రత్నమును బ్రకాశింపఁజేయునట్లు కృష్ణరాయమహారాజు భువనవిజయ మను పేరుదల తనకొలువుకూటమునందలి సభాసదుల మనంబులను వికసింపఁజేయువాఁడని భావము;రమా . . . . మతీ—రమాధవ-విష్ణువుయొక్క;చరణ కమల-పాదారవిందములను;సేవా-భజించుటయందు; ప్రవణ-చతురమైన; మతీ-బుద్ధి కలవాఁడా; విష్ణుభక్తుడఁని భావము); వీర . . . . . వజ్రీ—వీరరుద్ర—వీరరుద్రుఁడనెడు; పర్వత-కొండకు; వజ్రీ-దేవేంద్రుఁడగువాఁడా.

'భువనవిజయాఖ్యసంసత్"-అనుటచేఁ గృష్ణుఁడు సర్వలోకములను జయించి సర్వోత్కృష్టుఁడైవర్తించుట సూచితము.

## మంగళమహాశ్రీవృత్తము.

చిత్తజభిదంఘ్రియుగచింతనకళాధిగతజిష్ణుసమవైభవవిశేషా
విత్తరమణామరగవీతరణిభూజలదవిశ్రుతకరాంబురుహ గోష్ఠీ
నృత్తమణిరంగతల నీతిమనురాజనిభ నిర్భరదయారసపయోధీ
మత్తగజయూథమదమగ్నసుఖితాళిరవమాన్యగృహమంగళమహాశ్రీ.

(వ్యా) చిత్తజ. . . . . విశేషా — చిత్తజభేత్ - పరమశివునియొక్క;అంఘ్రి యుగ - పాదద్వంద్వములను;చింతనకళా - ధ్యానించువిద్యచేత;అధిగతి - పొందఁబడిన;జిష్ణుసమ - ఇంద్రునికి సమానమైన;వైభవవిశేషా-భోగాతిశయము గలవాఁడా; విత్త. . . . . కరాంబురుహా—విత్తరమణ - కుబేరుఁడు;అమరగవీ - కామధేనువు,తరణిభూ-(సూర్యునికొడకగు)కర్ణుఁడు;జలద - మేఘము;(వీరివలె);విశ్రుత - ప్రసిద్ధమైన;కరాంబురుహ - కరకమలములు గలవాఁడా;అనఁగా వారివలె హేరాళముగ దానముచేయువాఁడాయని భావము;గోష్ఠీ . . . రంగతల—గోష్ఠీ - సభలయొక్క (విద్వాంసుల సభలయొక్క);నృత్త-నర్తనమునకు;మణిరంగతల-రత్నమయమైన నాట్యస్థలమైనవాఁడా;అనఁగా విద్వాంసులితని నాశ్రయించి యితనితో సరసల్లాపక్రీడలు గావించుచుందురని భావము;నీతిమనురాజనిభ — నీతి - ధర్మములవిషమై;మనురాజనిభ - మనురాజుతో సమానమైనవాఁడా;నిర్భరదయారసపయోధీ—నిర్భర - అధికమగు;దయారస - కరుణారసమునకు;పయోధీ - సముద్రమువంటివాఁడా;మత్త . . . మంగళమహాశ్రీ—మత్తగజయూథ - మదపుటేనుఁగుల గుంపులయొక్క;మద - మద జలఘునందు;మగ్న-మునిఁగినవై;సుఖిత - సుఖించుచున్న;అళి - తుమ్మెదలయొక్క రవ - శబ్దములచేత;మాన్య - పొగడఁదగిన;గృహ - భవనమునయొక్క;మంగళ-శుభమైన మహాశ్రీ-గొప్పసంపదకలవాఁడా.

అనఁగాఁ గృష్ణదేవరాయల గృహమునందు మదపుటేనుఁగులు కట్టఁబడియున్న వనియు వానిమదజలమునకై మధుకరనికరములు ముసరుచు సొంపుగ ఝుంకారములు సేయుచు సొగియుచుండుననియు నది సకలసంపచలచే విలసిల్లుచు నెప్పుడును మంగళములతోఁ జెలువారుచుండు ననియు భావము.

ఇందలి ధ్వనులు వివరింపఁబడుచున్నవి:—

'చిత్ర జభిదంఘ్రియుగచింతనకళాధిగతజిష్ణుసమవైభవవిశేషా" — అనుటచేఁ బరమశివచరణస్మరణంబుచేయు భక్తులకు వాసవసమభోగములు చేకూరు నని ధ్వని స్ఫురించెడు.

'నిర్భరదయారసపయోధీ"-అనుటచేఁ గృష్ణస్వామి శరణాగతుఁడైన యింద్రుని తప్పులుమన్నించి కల్పవృక్షమును దీసికొనుమనిచెప్పి తన యపారకృపారసంబును బ్రకటీకరించెనను ధ్వని స్ఫురించెడు,

"మత్తగజయూథమదమగ్న సుఖితాశిరవమాన్య గృహమంగళమహాశ్రీ'-అనుటచే సత్యభామయుఁ గృష్ణుఁడును గృతకృత్యులై యవాప్తసకలకాములై వారును నెల్ల వారును దమ గృహంబులు సకలమంగళములతో నెల్లసిరులతో నొప్పార నిరంతర సుఖానుభవంబులఁ జొక్కుచు నలరారుచుండిరని ధ్వని స్ఫురించుచున్నది.

(వి) 'చిత్ర జభిదంఘ్రియుగ.....విశేషా"—

దీనిచేఁ గృష్ణరాయమహారాజు వైష్ణవమతావలంబియైనమ శివద్వేషము బొత్తిగా లేనివాఁ డగుటయేకాక శంభుసేవాతత్పరుఁడనియుఁ దెలియవచ్చెడు. కావుననే యమ్మహిపాలుఁడు విరూపాక్షము, శ్రీకాళహస్తి, చిదంబరము, రామేశ్వరము మున్నగు సుప్రసిద్ధ మహాశిక్షేత్రములలోని దేవాలయములలో గోపురనిర్మాణము నైవేద్య దీపారాధనాదికైంకర్యములు నిరంతముగా జరుగుటకై భూదానములు మొదలగు ననేక కైంకర్యములుచేసెను ఆ వృత్తాంతము లందందుఁ గానంబడు శిలాశాసనములవలనను దామ్రశాసనములవలనను దెలియవచ్చుచున్నవి.

ఈవృత్తము మంగళమహాశ్రీ యను పేరుకలది. ప్రతిపాదమునకు భ జ స న భ జ స న గ గ గణములును దొమ్మిది పదు నేడవయక్షరములు యతిస్థానములును గలది, ఈవృత్తము పేరును దీనికడపటఁ గవి పొందుపఱచియుండుట చమత్కారము.

ఇదియుంగాక గ్రంథాంతమునందుచు మంగళము సేయుట శుభప్రదము కావున మంగళమహాశ్రీయను పదములఁ బ్రయోగించి యిచట సరసకవికులతిలకుం డగు తిమ్మ

నార్యుఁడు తనకును గృతీశ్వరునకును జదువరులకును శుభంబు లొదవునటుల మంగళము చేసియున్నాఁడు.

దీనికిఁ బ్రమాణము:—

'అంతేకావ్యస్య నిత్యత్వాత్కార్యా దాశిషముత్తమామ్
సర్వత్ర వ్యాప్తయే విద్వా న్నాయకేచ్ఛానురూపిణీమ్'

—అని సారస్వతాలంకారము.

"మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని శాస్త్రాణి ప్రథంతే
వీరపురుషా ణ్యాయుష్మత్పురుషాణిచిభవంతి అధ్యేతారశ్చ ప్రవక్తారోభవంతి'

—అని పాతంజలమహాభాష్యము.

ఈ కావ్యమునందు మొదటను గడపటను శ్రీకారము నెలకొలుపఁబడియుండుటచే నిది శ్రీకారసంపుటిత మనఁబడును. సర్వశుభప్రదము.

శ్రీ కృష్ణార్పణ మస్తు.

ఓం తత్సత్.

## గద్యము

ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధ సారసారస్వతాభినంది నందిసింగయామాత్యపుత్ర కౌశికగోత్రపవిత్ర సుజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతం బైన పారిజాతాపహరణం బను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము

సంపూర్ణము.

———

ఆ. ధరణిఁ బారిజాతహరణంబుచేఁ గల్గు
సహ్యాదయులకుఁ జాలసంతసంబు
కరమురసమైన పరిమళో ల్లాసంబు
గదుర మదులు సొగియుఁగాదె మిగుల.

క. కృతికర్తను గృతిపతినిం
గృతినిం గృతివివృతికరుని గృతిపాఠకులం
గృతివివృతిని గృతసుకృతులఁ
గృతకృత్యులఁజేసి మనుపు కృపతోఁ గృష్ణా.

క. శ్రీపదాబ్జసత్యాధవ
నీపాదయుగంబుఁ గొలుతు నిచ్చలు నన్నుం
జేపట్టి కరుణఁ బ్రోవుము
నాపాలిటి పారిజాతనగమయి కృష్ణా.

## వ్యాఖ్యాతృగద్యము

ఇది శ్రీపరమేశ్వరీసనాథ నిరంతరభజన నాగపూడిగ్రామాభిజన
భారద్వాజగోత్ర సామగబ్రాహ్మ్యాయణసూత్ర పవిత్రచరిత్ర
యజ్ఞేశ్వరార్యపుత్త్రి సూక్తిపరితోషితార్య కుప్పుస్వా
మ్యార్యప్రణీతం బైన పారిజాతాపహరణ
మహాకావ్యవ్యాఖ్యావికాసం బగు
పరిమళోల్లాసంబునందుఁ
బంచమాశ్వాసము

శ్రీ

పారిజాతాపహరణకావ్యమునందలి

# పద్యముల యకారాద్యనుక్రమణిక


| పద్యములు | సంఖ్య | ఆశ్వాస సం. | పద్య సంఖ్య |
|---|---|---|---|
| అంకరిత శ్రీసంగ | 344 | 5 | 98 |
| అంగన కనుంగొను | 164 | 2 | 94 |
| అంగసుగంధముల్ | 274 | 4 | 82 |
| అంతకుమున్న | 176 | 3 | 3 |
| అంతట నొక్కనాఁడు | 30 | 1 | 43 |
| అంతటఁ బారిజాత | 62 | 1 | 110 |
| అంతలోనన | 49 | 1 | 78 |
| అంతిపురమున | 90 | 2 | 22 |
| అందఅలోన | 46 | 1 | 69 |
| అంబరచారి | 239 | 4 | 15 |
| అంబుధరజాల | 145 | 2 | 79 |
| అకట య దేమియో | 48 | 1 | 73 |
| అచ్చరవువ్వఁబోండ్లు | 166 | 2 | 96 |
| అచ్చరలేమ | 292 | 5 | 20 |
| అటులైనను | 91 | 2 | 26 |
| అట్టియెడ | 319 | 5 | 75 |
| ఆడిగినయంతలో | 44 | 1 | 61 |
| ఆతనికి సత్యభామయు | 88 | 2 | 17 |
| అతులమహోనుభావ | 51 | 1 | 84 |
| అతులితతావకీన | 307 | 5 | 55 |
| అత్తఱిందత్తకంబు | 266 | 4 | 66 |
| అదితి మొఱంగి | 92 | 2 | 28 |
| ఆదియును నామర | 209 | 3 | 41 |
| అనలుండంజలి | 178 | 3 | 7 |
| అనలుఁడు రెండు | 293 | 5 | 22 |
| అన విని మానినీ | 70 | 1 | 124 |
| అన విని వ్రేటు | 50 | 1 | 82 |
| అనవుడు సత్యభామ | 320 | 5 | 77 |
| అని కొనియాడి | 209 | 3 | 39 |
| అనికైనం బతి | 91 | 2 | 25 |
| అని చిత్రగతుల | 346 | 5 | 100 |
| అనినం గైటభ | 238 | 4 | 12 |
| అని నాకపుర | 170 | 2 | 101 |
| అని పలికిన | 268 | 4 | 59 |
| అని పలికి శౌరి | 91 | 2 | 27 |
| అనిపలుకునంబుద | 75 | 1 | 137 |
| అని పౌలోమి | 264 | 4 | 61 |
| అనిమిషపుర | 186 | 3 | 21 |
| అని యనుమానించుచు | 60 | 1 | 107 |
| అని యిట్లు | 37 | 1 | 52 |
| అని యివ్విధంబునన్ | 141 | 2 | 71 |
| అని వగల | 56 | 2 | 98 |
| అని వినయంబు | 92 | 2 | 29 |
| అని సత్యభామ | 48 | 1 | 74 |
| అనుచుం గాంతలు | 243 | 4 | 17 |
| అనుచు నారదుఁడాడిన | 46 | 1 | 68 |

| పద్యములు | ఫుట సంఖ్య | ఛాన్స సం. | పద్య సంఖ్య |
|---|---|---|---|
| అనుచుఁ బ్రియాంస | 229 | 3 | 58 |
| అనుటయు నంత | 144 | 2 | 76 |
| అపు డాబద్ధ | 265 | 4 | 64 |
| అపుడు జగత్పతి | 246 | 4 | 24 |
| ఆపుడు రుక్మిణి | 34 | 1 | 46 |
| అపుడు విరించి | 332 | 5 | 88 |
| అప్పుడు తాంబూలఁబులు | 90 | 2 | 21 |
| అప్పుడు శౌరి | 179 | 3 | 11 |
| అభ్యుదయాపరంపరా | 27 | 1 | 34 |
| అమరవిభుండుదూరమునఁ | 176 | 3 | 4 |
| అమరవిభుండుసేరి | 209 | 3 | 40 |
| అమరవిహితంబు | 283 | 5 | 7 |
| అమరారాతి | 233 | 4 | 3 |
| అమరులబోనపుట్టిక | 103 | 2 | 41 |
| అమరుఁ డమృతాంబు | 102 | 2 | 40 |
| అమ్మృతం బాసవ | 108 | 2 | 47 |
| అమ్మాదేమని | 48 | 1 | 75 |
| అరదము నెక్కి | 59 | 1 | 104 |
| అరవిందానన | 194 | 3 | 35 |
| అర్చిష్మద్రూపమ | 229 | 3 | 59 |
| అర్వారోహణ | 276 | 4 | 87 |
| అలకలు నాసికా | 253 | 4 | 38 |
| అలదినచందనంబు | 180 | 3 | 12 |
| అలనాటినన్ను | 295 | 5 | 27 |
| అలపణిభోగ | 16 | 1 | 20 |
| అలరుంబోడుల | 45 | 1 | 64 |
| అలికులరావముల్ | 47 | 1 | 72 |
| అలికులవేణి | 183 | 3 | 17 |
| అలిసీలాలక | 44 | 1 | 60 |
| అలుకం గంస | 295 | 5 | 28 |
| అలుక బలంబ | 195 | 3 | 36 |
| అలుగులదట్టమై | 294 | 5 | 25 |

| పద్యములు | ఫుట సంఖ్య | ఛాన్స సం. | పద్య సంఖ్య |
|---|---|---|---|
| అవతంసిత | 251 | 4 | 33 |
| అవధరింపుము.....గగన గంగా | 175 | 3 | 2 |
| అవధరింపుము.....దైవ సైన్యంబు | 281 | 5 | 2 |
| అవధరింపుము.....పారి జాతంబు | 81 | 2 | 2 |
| అవధరింపుము.....వన విహారంబు | 232 | 4 | 2 |
| అనె దివ్యర్షి | 165 | 2 | 95 |
| అసురహరు | 315 | 5 | 60 |
| అసుహృదసు | 24 | 1 | 30 |
| ఆకమలాయతాక్షి | 282 | 5 | 4 |
| ఆకుసుమంబు | 49 | 1 | 79 |
| ఆతపగ్లాని | 246 | 4 | 23 |
| ఆదనుజాపహర్త | 177 | 3 | 6 |
| ఆదరమున | 187 | 3 | 23 |
| ఆననసీమ | 275 | 4 | 84 |
| ఆనరసమహీ | 12 | 1 | 14 |
| ఆనలి నాయతాక్షు | 114 | 2 | 51 |
| ఆమహిజాతము | 303 | 5 | 45 |
| ఆమాటల్విని | 263 | 4 | 60 |
| ఆయతతేజముల్ | 92 | 2 | 39 |
| ఆయతభూర్ణ | 159 | 2 | 90 |
| ఆయమృతాంశు | 8 | 1 | 7 |
| ఆయుధగర్భితంబు | 275 | 4 | 85 |
| ఆయెడ సిద్ధ | 179 | 3 | 10 |
| ఆరణభోజను | 50 | 1 | 81 |
| ఆరమణీలలామమది | 74 | 1 | 124 |
| ఆరమణీలలామముల | 28 | 1 | 39 |
| ఆరాత్రి సత్య | 258 | 4 | 48 |
| ఆరామప్రియ | 218 | 3 | 42 |

| పద్యములు | పుటసంఖ్య | ఆశ్వాససంఖ్య | పద్యసంఖ్య |
|---|---|---|---|
| ఆరీతి న్నియమిం చి | 313 | 5 | 60 |
| ఆవిహగావతంసము | 144 | 2 | 77 |
| ఆసరసీరుహాక్షి | 53 | 1 | 92 |
| ఇం కిటు నిన్ను | 71 | 1 | 126 |
| ఇంచినవేడ్క | 82 | 2 | 6 |
| ఇందునిభాస్య | 64 | 1 | 115 |
| ఇచ్చి కయికొని | 332 | 5 | 89 |
| ఇట్లనియె | 90 | 2 | 23 |
| ఇతని కితండె | 296 | 5 | 29 |
| ఇది భోజాత్మజ | 39 | 1 | 54 |
| ఇనకరతాప | 257 | 4 | 26 |
| ఇన్నిదినంబులున్...గడు | 52 | 1 | 88 |
| ఇన్నిదినంబులున్ .....నల సత్య : | 45 | 1 | 65 |
| ఇనుదెసఁ జూడ | 93 | 2 | 31 |
| ఇరుగ్రేవల | 145 | 2 | 78 |
| ఇవ్విధంబున | 306 | 5 | 53 |
| ఇవ్విధమున | 323 | 5 | 84 |
| ఈచందమున | 332 | 5 | 91 |
| ఈతరుశాఖల | 235 | 4 | 6 |
| ఈనయగారపు | 71 | 1 | 125 |
| ఈపగిది న్మురారి | 238 | 4 | 13 |
| ఈపగిదిన్నాత్రాజితి | 58 | 1 | 102 |
| ఈలలితాంగి | 61 | 1 | 109 |
| ఈసునఁ బుట్టి | 74 | 1 | 133 |
| ఉదయాద్రి | 19 | 1 | 23 |
| ఉన్నతసౌధ | 182 | 3 | 15 |
| ఉల్వీశమౌళి | 8 | 1 | 8 |
| ఉవిద యెవ్వతె | 73 | 1 | 131 |
| ఎంతకు లేఁదు | 49 | 1 | 80 |
| ఎలదేఁటుల్దను | 233 | 4 | 14 |
| ఎవ్వానివిజయుంబు | 10 | 1 | 12 |

| పద్యములు | పుటసంఖ్య | ఆశ్వాససంఖ్య | పద్యసంఖ్య |
|---|---|---|---|
| ఏకచ్ఛత్రిత | 351 | 5 | 107 |
| ఏడుకరంబులన్ | 272 | 4 | 78 |
| ఏణీశాలవిలోలనేత్ర | 160 | 2 | 91 |
| ఏతద్వ్యస్తు | 313 | 5 | 61 |
| ఏమేమి కలహాశ | 51 | 1 | 83 |
| ఏయేవేళల | 28 | 1 | 40 |
| ఏవంవిధ | 21 | 1 | 25 |
| ఒకభృంగంబు | 94 | 2 | 33 |
| ఒకయెడఁ జక్రవాక | 245 | 4 | 22 |
| ఓచెలి శౌరికిచ్చె | 53 | 1 | 90 |
| ఓ ర్వాకయింత | 63 | 1 | 112 |
| ఓలలితేంద్రనీల | 74 | 1 | 135 |
| కంపనలీల | 84 | 2 | 9 |
| కడఁకనేచలి | 106 | 2 | 45 |
| కనకగిరీంద్ర | 303 | 5 | 43 |
| కనకపంజర | 60 | 1 | 106 |
| కనకమహీధరేంద్రు | 167 | 2 | 97 |
| కనఁ దిలకంబు | 237 | 4 | 10 |
| కని నెమ్మోమున | 300 | 5 | 36 |
| కని సత్యారమణి | 189 | 3 | 25 |
| కనుఁగవఁ బిన్ననవ్వు | 39 | 1 | 55 |
| కనుగవ భ్రమాన్పడఁగ | 245 | 4 | 21 |
| కనుఁగొంటె సకలేందు | 162 | 2 | 92 |
| కనుఁగొన వేడ్కలఁ | 187 | 3 | 22 |
| కనుపట్టె నొకచోట | 221 | 3 | 46 |
| కమలదళాక్షుని | 146 | 2 | 81 |
| కమలాప్తోన్నమదంశు | 138 | 2 | 69 |
| కమలినీజృంభిక | 135 | 2 | 67 |
| కమ్మకసురి | 133 | 2 | 64 |
| కలకంఠకంఠి | 43 | 1 | 57 |
| కలకాల మొక్క | 54 | 1 | 93 |
| కలలోన నైన | 54 | 1 | 94 |

| పద్యములు | సంపుటసంఖ్య | పుటసంఖ్య | పద్యసంఖ్య |
|---|---|---|---|
| కలికినిడువాలు | 85 | 2 | 13 |
| కాంచి చేరంగ | 247 | 4 | 27 |
| కామిసీమాన | 112 | 2 | 50 |
| కారణములేక | 268 | 4 | 70 |
| కార్కొన్నకటకి | 98 | 2 | 37 |
| కాళియభేది | 182 | 3 | 14 |
| కినిసి బిడౌజు | 296 | 5 | 30 |
| కిన్నరకంఠి | 158 | 2 | 89 |
| కుంతలేశ్వరుఁడు | 12 | 1 | 13 |
| కులమును రూపము | 29 | 1 | 42 |
| కులవసుధా | 298 | 5 | 33 |
| కువలయనేత్ర | 309 | 5 | 57 |
| కువలయపత్రనేత్రకనుఁ గొంటివె | 147 | 2 | 85 |
| కువలయపత్రనేత్ర నెఱి గొప్పన | 44 | 1 | 62 |
| కృతకాద్రి | 54 | 1 | 95 |
| కెరలిచీఁకటి | 101 | 2 | 39 |
| కేళిగతి మీఱి | 88 | 2 | 8 |
| కొందఱు మంతనంబులను | 61 | 1 | 108 |
| కొమ్మ వేగిర | 289 | 4 | 16 |
| కొలకొల మంచు | 139 | 2 | 70 |
| కోణపరంపరా | 264 | 4 | 63 |
| కోదండద్రోణునకు | 24 | 1 | 29 |
| కోపసపదహతి | 69 | 1 | 122 |
| కౌశికగోత్ర | 350 | 5 | 106 |
| ఖగకులనాథు | 146 | 2 | 82 |
| గంధర్వోరగ | 302 | 5 | 41 |
| గట్టివచేతలున్ | 71 | 1 | 127 |
| గతి మ్రుచ్చిలఁగ | 270 | 4 | 76 |
| గరుడునిపెక్క | 261 | 4 | 55 |
| గలితశృంఖల | 267 | 4 | 67 |
| గిరితటము | 291 | 5 | 15 |
| గురివెందఁ జైత్రు | 223 | 3 | 48 |
| గొనయంబు నెక్క | 268 | 4 | 71 |
| ఘనకుచ | 249 | 4 | 30 |
| ఘనదోర్దండ | 193 | 3 | 34 |
| ఘనసాంద్యరాగ | 256 | 4 | 45 |
| ఘోరముగ మింట | 295 | 5 | 26 |
| చండతర | 278 | 4 | 91 |
| చండస్థూల | 271 | 4 | 77 |
| చందన హరిచందన | 219 | 3 | 43 |
| చక్కనిదాన | 45 | 1 | 66 |
| చక్రవర్తి | 15 | 1 | 19 |
| చనుగారుత్మత | 89 | 2 | 18 |
| చనుఁగవ వేఁకము | 247 | 4 | 25 |
| చనుదెంచి యమ్మురారికి | 48 | 1 | 76 |
| చనుదెంచెఁ గలహా | 88 | 2 | 16 |
| చరమాద్రి | 129 | 2 | 59 |
| చిత్రజదభిదంఘ్రి | 353 | 5 | 109 |
| చిత్రాకృత్యభినందిత | 342 | 5 | 96 |
| చిలుకతెరు | 96 | 2 | 35 |
| చిలుకలు వాఁడి | 226 | 3 | 54 |
| చుక్కలరాణి | 285 | 5 | 10 |
| చూడుము నన్ను | 293 | 5 | 21 |
| చూడ్కికి వ్రేఁకమై | 315 | 5 | 67 |
| చెంద్రికపూవన్నె | 85 | 2 | 12 |
| చెలువ ల్గొందఱు | 84 | 2 | 11 |
| చోద్యమప్పుడు | 286 | 5 | 11 |
| జడిగొని | 177 | 3 | 5 |
| జనమేజయ | 27 | 1 | 35 |
| జయగోవింద | 128 | 2 | 56 |
| జలకం బాడ | 86 | 2 | 14 |
| జలజాక్షి యిది | 42 | 1 | 58 |

| పద్యములు | పుటసంఖ్య | ఆశ్వాస సం. | పద్య సంఖ్య | పద్యములు | పుటసంఖ్య | ఆశ్వాస సం. | పద్య సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| జలజాతోసన | 66 | 1 | 121 | తామసవృత్తి | 8 | 1 | 9 |
| జలదవితాన | 339 | 5 | 94 | తారకాధీశు | 110 | 2 | 48 |
| జలరుహనాభు | 261 | 4 | 54 | తిగిచి శరాసన | 282 | 5 | 5 |
| జలరుహనేత్రు | 185 | 3 | 20 | తిరుమళదేపి | 172 | 2 | 105 |
| జలరుహపత్రనేత్రమువి | 318 | 5 | 73 | తూఁగెంజల్లని | 244 | 4 | 20 |
| జలరుహపత్రనేత్రుఁడు | 254 | 4 | 41 | తెలతెలవాఱి | 307 | 5 | 56 |
| జలరుహమిత్రు | 130 | 2 | 60 | తొడలపైఁ జూఁచిన | 188 | 3 | 24 |
| జీర్ణపర్ణద్రు | 148 | 2 | 86 | తొడవులు పుచ్చి | 248 | 4 | 28 |
| డాసి పురోహరి | 268 | 4 | 69 | తొలుమలఱాతి | 108 | 2 | 45 |
| తక్కినవీళా | 179 | 3 | 9 | త్రిపుర స్త్రీల | 195 | 3 | 37 |
| తగునె యదుప్రవీర | 262 | 4 | 56 | త్వరితాధరితానిల | 278 | 4 | 92 |
| తనదంతాగ్రము | 4 | 1 | 3 | దనుజవిరోధి | 185 | 3 | 19 |
| తనదుకోదండ్ర | 72 | 1 | 130 | దయమానాక్షి | 76 | 1 | 138 |
| తనపాదుజలము | 235 | 4 | 7 | దరదళదంబుజ | 348 | 5 | 103 |
| తనమనోవల్లభు | 251 | 4 | 35 | దరమీలన్న యనంబు | 132 | 2 | 61 |
| తనమృదుగీతికా | 6 | 1 | 5 | దానవభేది | 316 | 5 | 68 |
| తనళ్ళంగార | 47 | 1 | 71 | దానవవైరి | 251 | 4 | 34 |
| తనుఁగనుఁ బ్రాపి | 228 | 3 | 57 | దారుణభంగి | 276 | 4 | 89 |
| తనుతరమధ్య | 332 | 5 | 90 | దినదిన ఘట్లు | 309 | 5 | 58 |
| తనువున నంధకారపు | 93 | 2 | 32 | దినపరిణామ | 106 | 2 | 44 |
| తరుణీ యీతరు | 234 | 4 | 4 | దినరాజత్రతీ | 254 | 4 | 42 |
| తఱిగొని యంత | 298 | 5 | 31 | దినవారిరాశి | 95 | 2 | 34 |
| తలలు వీడంగ | 301 | 5 | 87 | ద్రౌపదియన్ | 318 | 5 | 72 |
| తల వాంచి మగుడ | 62 | 1 | 111 | ద్వారకవైకుంఠ | 37 | 1 | 51 |
| తలిరాకుగుత్తి | 228 | 3 | 49 | ధనకనక | 318 | 5 | 62 |
| తలిరాకుఁబోడి | 82 | 2 | 5 | ధన మిచ్చి | 56 | 1 | 97 |
| తలిరాకుమెఱుఁగు | 227 | 3 | 56 | ధరియించిన | 46 | 1 | 67 |
| తలితులతుద | 318 | 5 | 102 | ధారవోసి | 328 | 5 | 83 |
| తళతళని | 145 | 2 | 80 | ధీరశయనీయ | 333 | 5 | 92 |
| తానపె పారిజాత | 264 | 4 | 62 | నందప్రియ | 226 | 3 | 52 |
| తామఁదోయిలో | 84 | 2 | 10 | నగముల నదుల | 315 | 5 | 64 |
| తామరలవేటు | 250 | 4 | 33 | నతిసేసె | 146 | 2 | 83 |


| పద్యములు | పుట సంఖ్య | ఆశ్వా సం. | పద్య సంఖ్య | పద్యములు | పుట సంఖ్య | ఆశ్వా సం. | పద్య సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| ననుభవదీయ | 70 | 1 | 123 | పలుకులఁదేనె | 65 | 1 | 117 |
| నను ననిసేయ | 269 | 4 | 74 | పలుదెఱఁగు | 51 | 1 | 85 |
| నను నాకశ్యప | 193 | 3 | 33 | పాటలగంధి | 66 | 1 | 120 |
| నను నెవ్వతి | 73 | 1 | 132 | పాదపనూతనాంబు | 227 | 3 | 55 |
| నఁకూబర | 274 | 4 | 83 | పునరాగతుఁడగు | 292 | 5 | 19 |
| నలినాప్తుండు | 127 | 2 | 54 | పురబహిర్ద్వార | 303 | 5 | 44 |
| నవచంద్రాలిక | 320 | 5 | 78 | పూనికొనిమేలు | 53 | 1 | 91 |
| నాగమాంబా | 172 | 2 | 106 | పెకలియజాండ | 192 | 3 | 31 |
| నాగాంబికా | 23 | 1 | 27 | పెరిఁగినహార | 252 | 4 | 37 |
| నామొగమోట | 53 | 1 | 89 | పొందుగఁబశ్చిమాబ్ధి | 104 | 2 | 42 |
| నారదుఁడు | 314 | 5 | 63 | పొరిఁబొరినెయు | 267 | 4 | 68 |
| నావినిసత్య | 282 | 4 | 57 | పొలంతుల్గొగిబ | 3 | 1 | 2 |
| నావుడుశౌరికి | 35 | 1 | 48 | ప్రతివర్ష | 77 | 1 | 139 |
| నావుడుసత్య | 237 | 4 | 11 | ప్రపన్నవిలోచనా | 78 | 1 | 140 |
| నిగమాంత | 324 | 5 | 87 | ప్రాణవిభు | 305 | 5 | 50 |
| నిజపురికేగు | 348 | 5 | 101 | ప్రామినుకులదొంగ | 36 | 1 | 49 |
| నిర్భగ్నశృంగుఁడై | 286 | 5 | 12 | ప్రామినుకులపూఁబోఁడుల | 83 | 2 | 7 |
| నీయనుజన్ముఁడఁ | 265 | 4 | 65 | ప్రొడతనంబులు | 250 | 4 | 32 |
| నెఱులఁదడి | 254 | 4 | 40 | బలిదనుజేంద్రు | 322 | 5 | 81 |
| నెలకొనికృష్ణరాయ | 18 | 1 | 22 | బలివిధ్వంసి | 253 | 4 | 39 |
| చెలకొనివేసవి | 45 | 1 | 63 | బాణద్విణ్మథి | 277 | 4 | 90 |
| పట్టఁదలంచేనేని | 269 | 4 | 72 | బాహాసంభృత | 272 | 4 | 79 |
| పడఁతీసీమధు | 65 | 1 | 119 | బాహుసౌభక్రీడ | 20 | 1 | 24 |
| పతగవిభుండు | 170 | 2 | 102 | బిసరుహపత్ర | 57 | 1 | 100 |
| పతిసీవై విహరింప | 91 | 2 | 24 | బెడిదమగు | 244 | 4 | 19 |
| పతిప్రాణసదృశ | 55 | 1 | 96 | బెరసెస్మేన | 304 | 5 | 46 |
| పరమముని | 321 | 5 | 80 | భద్రేభంబుల | 317 | 5 | 71 |
| పరమాచార | 309 | 5 | 59 | భిన్నాసురాస్ర | 283 | 5 | 6 |
| పరికింపరు | 52 | 1 | 87 | భీమాకారులు | 273 | 4 | 80 |
| పరిపంథి | 26 | 1 | 33 | భుగ్నభ్రూకుటి | 298 | 5 | 32 |
| పరిమళము | 44 | 1 | 59 | భువనవిజయాఖ్య | 352 | 5 | 108 |
| పరువంబుగాఁగ | 224 | 3 | 51 | భోజకన్యా | 349 | 5 | 105 |

| పద్యములు | పుటసంఖ్య | ఖండసంఖ్య | పద్యసంఖ్య |
|---|---|---|---|
| మంచునఁదోఁగిన | 133 | 2 | 63 |
| మకరకుళీర | 274 | 4 | 81 |
| మగమీల | 40 | 1 | 56 |
| మరవతియొకతె | 184 | 3 | 18 |
| మదవతీకర | 317 | 5 | 70 |
| మదినొక్కించుక | 291 | 5 | 17 |
| మనమరయందలంచి | 64 | 1 | 116 |
| మనమునననుమాన | 343 | 5 | 97 |
| మనమంమాటలన్ | 65 | 1 | 118 |
| మరకతగోమేదక | 349 | 5 | 104 |
| మరలకజన్య | 168 | 2 | 99 |
| మరుదంభోరుహ | 248 | 4 | 29 |
| మరుద్వృధా | 231 | 3 | 61 |
| మరుదీశద్వీప | 256 | 4 | 46 |
| మఱియునమ్మధు | 288 | 5 | 13 |
| మఱియురుక్మిణి | 28 | 1 | 88 |
| మలయసమీరణ | 224 | 3 | 50 |
| మలయానిల | 223 | 3 | 47 |
| మహిభృద్భేది | 220 | 3 | 45 |
| మాత్సర్యఘన | 86 | 2 | 15 |
| మానంబెఱఁడవు | 72 | 1 | 129 |
| మానవతి యిట్లు | 64 | 1 | 114 |
| మానసవేగ | 270 | 4 | 75 |
| మానినిదీని | 234 | 4 | 5 |
| మాసినచీక | 57 | 1 | 99 |
| మిన్నందివేగ | 49 | 1 | 77 |
| మున్ననునుండి | 143 | 2 | 73 |
| ముందలవట్టి | 301 | 5 | 38 |
| మునినాకిచ్చిన | 58 | 1 | 102 |
| మునిపతియానతిన్ | 321 | 5 | 79 |
| మునిపతిరాక | 143 | 2 | 74 |
| మునిపతివచ్చి | 72 | 1 | 128 |
| మునియేనిసేయు | 52 | 1 | 86 |
| మునికొనికొండపీటి | 18 | 1 | 21 |
| మురమర్దనుఁడివ్విధమున | 147 | 2 | 24 |
| మురహరబల | 294 | 5 | 24 |
| మేనిమిరి | 189 | 3 | 26 |
| మేల్కనుముదేవ | 128 | 2 | 58 |
| మేళవించినవి | 323 | 5 | 86 |
| మొగుడుఁదమ్మల | 253 | 4 | 49 |
| మొనసినదీపికా | 97 | 2 | 36 |
| యఱులుపిరలో | 163 | 2 | 93 |
| యదుతిలక | 197 | 3 | 38 |
| యదువృష్ణి | 314 | 5 | 64 |
| యాదవత్వమున | 13 | 1 | 17 |
| యామవతీకళత్రు | 100 | 2 | 38 |
| యామినీసమయాను | 135 | 2 | 67 |
| రంభామహోరోజ | 219 | 3 | 44 |
| రక్కసిమగువల | 87 | 1 | 50 |
| రాజులనెత్తుటన్ | 9 | 1 | 10 |
| రాజుపీడెత్తి | 155 | 2 | 66 |
| రాధాతనయా | 22 | 1 | 26 |
| లీంగనుమోఁత | 291 | 5 | 16 |
| లెమ్ముసురేంద్ర | 302 | 5 | 39 |
| వంచనఁబొంచి | 150 | 2 | 87 |
| వచ్చితిమింక | 282 | 5 | 3 |
| వచ్చినమునిపతి | 33 | 1 | 45 |
| వచ్చియరదంబు | 59 | 1 | 105 |
| వజ్రాంబునకు | 141 | 2 | 72 |
| వదలినసీవి | 244 | 4 | 18 |
| వనజశ్రీధన | 257 | 4 | 47 |
| వనితకుచ | 63 | 1 | 113 |
| వనితయొకర్తు | 181 | 3 | 13 |
| వనితా జనతా | 26 | 1 | 32 |

| పద్యములు | సూచిక సంఖ్య | భాగము సంఖ్య | పద్య సంఖ్య |
|---|---|---|---|
| వరభక్తిదేవికి | 305 | 5 | 49 |
| వలిపముగట్టి | 114 | 2 | 52 |
| వలిమలయల్లువాఁడు | 6 | 1 | 6 |
| వామనేత్రా | 89 | 2 | 20 |
| వామలోచన | 75 | 1 | 136 |
| వారణయానలు | 249 | 4 | 31 |
| వారణరాజ | 236 | 4 | 8 |
| వారలలోఁదిప్పాంబి | 13 | 1 | 15 |
| వారింజూచి | 178 | 3 | 8 |
| వారిలోపల | 47 | 1 | 70 |
| వాలముతాఁకున | 190 | 3 | 28 |
| వాసవుతోడి | 302 | 5 | 42 |
| వాసుదేవా | 345 | 5 | 99 |
| వికచాబ్జనేత్ర | 320 | 5 | 76 |
| విదళితకాళింగ | 230 | 3 | 60 |
| విదళితదైత్య | 338 | 5 | 93 |
| వినయయ్యెన్ | 134 | 2 | 65 |
| వినవేర్చిరి | 304 | 5 | 47 |
| వినయంబు | 39 | 1 | 53 |
| వినుఁడు సురేశ్వరు | 262 | 4 | 58 |
| వినుమింతుల్ | 236 | 4 | 9 |
| విరహులమై | 110 | 2 | 49 |
| విరివిగానొకవేళ | 306 | 5 | 52 |
| విలయోల్బణ | 191 | 3 | 30 |
| విస్మయముగ | 304 | 5 | 48 |
| వీరుఁడవౌదు | 299 | 5 | 34 |
| వీరశ్రీనరసింహ | 13 | 1 | 16 |
| వెండియుఁదుపిన | 226 | 2 | 53 |
| వెండియునప్పసిండి | 150 | 2 | 88 |
| వెడవెడకన్ను | 58 | 1 | 101 |
| వేడుకసీకె | 183 | 3 | 16 |
| వేల్పుగట్టు | 255 | 4 | 44 |
| వేల్పుఁజిగురాకు | 255 | 4 | 43 |
| వేల్పుబ్రమాని | 293 | 5 | 23 |
| వైంధ్యద్వీప | 25 | 1 | 31 |
| వైతాళికులప్పుడు | 127 | 2 | 55 |
| వ్రతకల్పోచిత | 316 | 5 | 69 |
| శతధారాజాయ | 299 | 5 | 35 |
| శరధిక్రోడ | 128 | 2 | 57 |
| శాకపాకంబుల | 89 | 2 | 19 |
| శాశ్వతవిజయము | 10 | 1 | 11 |
| శారిఁ దె | 260 | 4 | 52 |
| శ్రీమదికిన్ | 1 | 1 | 1 |
| శ్రీమహితగేహ | 175 | 3 | 1 |
| శ్రీరఁగేశ్వర | 14 | 1 | 18 |
| శ్రీలఁజెలంగు | 188 | 2 | 98 |
| శ్రీసరవర | 341 | 5 | 95 |
| శ్రీవర్ణసీయ | 281 | 5 | 1 |
| శ్రీవేంకటగిరి | 233 | 4 | 1 |
| శ్రీసదన | 81 | 2 | 1 |
| సంతసమంది | 143 | 2 | 75 |
| సకలసురైక | 260 | 4 | 51 |
| సటలిట | 192 | 3 | 32 |
| సతులఁట | 305 | 4 | 51 |
| సతులుపదాలు | 318 | 5 | 74 |
| సత్యముగనిన్ను | 328 | 5 | 85 |
| సమయకృత్యంబు | 82 | 2 | 4 |
| సమయజ్ఞుఁడయి | 322 | 5 | 82 |
| సమయవిలాసి | 105 | 2 | 34 |
| సమయాభీర | 132 | 2 | 62 |
| సమ్మర్దక్షీమ | 171 | 2 | 104 |
| సరసపుటల్క | 5 | 1 | 4 |
| సరసబిసవిసర | 171 | 2 | 103 |
| సరసాలాపము | 82 | 2 | 3 |

| పద్యములు | సంపుట సంఖ్య | పత్ర సంఖ్య | పద్య సంఖ్య | పద్యములు | సంపుట సంఖ్య | పత్ర సంఖ్య | పద్య సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| సరసిజనేత్ర | 226 | 3 | 53 | సొమ్మనసెద్ది | 302 | 5 | 40 |
| సంగమపథని | 30 | 1 | 44 | హరినరకాసురున్ | 28 | 1 | 37 |
| సర్గమొనర్తు | 189 | 3 | 27 | హరిబాణ | 283 | 5 | 8 |
| సర్వతోముఖ | 284 | 5 | 9 | హరియపుడు | 280 | 4 | 50 |
| సామర్ష దళిత | 23 | 1 | 28 | హరియిట్లు | 29 | 1 | 41 |
| సారంగాక్షుల | 169 | 2 | 100 | హరివంశకథ | 27 | 1 | 36 |
| సురనికరంబు | 191 | 3 | 29 | హరిహయుఁ డాగ్రహో జ్జ్వలితుఁడై | 290 | 5 | 14 |
| సురలోకాభిమత | 280 | 4 | 53 | హరిహయుఁ డాహరిన్ | 276 | 4 | 86 |
| సురవీరుఁడొకఁడు | 269 | 4 | 73 | హేమధరాధరంబు | 276 | 4 | 88 |
| సురసంయమి | 34 | 1 | 47 | హేమనిభగాత్రి | 307 | 5 | 54 |
| సైఁకలెల్ల | 291 | 5 | 18 | | | | |











BCI

KABB 133B 147



## మువ్వ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | KABB133B147 |
| పుస్తకం పేరు | పారిజాతాపహరణము |
| తారీఖు | 14 June 2024 |
| ముందు అట్ట | |
| వెనుక అట్ట | |
| మొత్తం పేజీలు | |
| పెద్ద సైజు పేజీలు | |
| కొత్త పేజీలు | |
| లేని పేజీలు | |
| తయారు చేసినది | |
| పేజీలు విడదీసినది | |
| స్కాన్ చేసినది | |
| పరీక్ష చేసినది | |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | |

431

nazma